# రాజకీయ–నిర్మాణ సమీక్ష

ఫిబ్రవరి 2007

భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

*ఇందులో సీపీఐ (మావోయిస్టు) రాజకీయ–నిర్మాణ సమీక్షను ఇస్తున్నాం. ఇది ఐక్యతా కాంగ్రెస్–9వ కాంగ్రెస్‌లో ఏకగ్రీవంగా ఆమోదించబడింది. నక్సల్బరీ సాయుధ రైతాంగ తిరుగుబాటు నుంచి మొదలుకొని 2007 ఫిబ్రవరిలో సీపీఐ (మావోయిస్టు) కాంగ్రెస్ జరిగేంత వరకూ ఈ సమీక్ష ఉంటుంది. ఈ సమీక్ష ఈ కాలంలో ప్రజాయుద్ధ అభివృద్ధి గురించిన ఒక సమగ్ర చిత్రాన్ని ఇస్తుంది.*

# విషయసూచిక


| | | | |
|---|---|---|---|
| 1. (i) | మునుపటి ఎంసీసీఐ రాజకీయ–నిర్మాణ సమీక్ష–రిపోర్టు | .... | 5 |
| (ii) | పార్టీ చరిత్రలో కొన్ని అంశాలు | .... | 106 |
| 2. | మునుపటి సీపీఐ (ఎంఎల్) (పీపుల్స్‌వార్) రాజకీయ–నిర్మాణ సమీక్ష | .... | 123 |
| 3. | భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) రాజకీయ–నిర్మాణ సమీక్ష | .... | 318 |

# **మునుపటి** మావోయిస్టు కమ్యూనిస్టు సెంటర్ ఆఫ్ ఇండియా రాజకీయ నిర్మాణ సమీక్ష

# మావోయిస్టు కమ్యూనిస్టు సెంటర్ ఆఫ్ ఇండియా రాజకీయ నిర్మాణ సమీక్ష

## ముందు మాట

ప్రస్తుత దేశీయ అంతర్జాతీయ పరిస్థితి విప్లవానికి అత్యంత అనుకూలంగా ఉంది. ఇటువంటి పరిస్థితిలో మనం విప్లవం కోసం నిర్దిష్టంగా స్వీయాత్మక సన్నాహాలు చేయడం అవసరం. ఈ కర్తవ్యాన్ని ముందుకు తీసుకువెళ్లడం ఈ నిర్మాణ నివేదిక లక్ష్యం.

మన నిర్మాణ సమీక్షలోకి వెళ్లే ముందు రాజకీయ అంశాల గురించి అవలంబించిన వైఖరులను గురించి చెప్పుకోవడం అవసరం.

మార్క్సిజం, లెనినిజం మావోయిజం ఆదేశాల వెలుగులో మన రాజకీయ సైనిక పంథాను పురోగమింపచేసే క్రమంలో నిమగ్నమవుతూనే అంతర్జాతీయ దేశీయ రంగాలలో ఎప్పటికప్పుడు జరుగుతున్న మార్పులను లోతుగా పరిశీలిస్తూ వచ్చాం. ఈ మార్పులను సరిగా విశ్లేషించి మనం కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నాం. దాని ప్రకారం ఈ విషయాల పట్ల మన వైఖరి ఈ విధంగా ఉంది -

చైనా కమ్యూనిస్టు పార్టీలో డెంగ్ ముఠా చేసిన తిరుగుబాటు వెలుగులోనూ డెంగ్ రివిజనిజం వెలుగులోనూ, మహనీయ మావో మరణానంతరం సోషలిస్టు చైనా పెట్టుబడిదారీ దేశంగా దిగజారిపోవడం నేపథ్యంలో మనం చైనా పార్టీని రివిజనిస్టు బూర్జువా పార్టీగానూ చైనాను పెట్టుబడిదారీ దేశంగానూ వర్ణించాం. తీవ్రతరమవుతున్న తీవ్ర సంక్షోభం వల్ల, ఆనాడు సోవియట్ సోషల్ సామ్రాజ్యవాదం తన సోషలిస్టు ముసుగు తొలగించేసింది. దీన్ని సోషల్ సామ్రాజ్యవాదం అనడానికి బదులుగా కేవలం సామ్రాజ్యవాదం అన్నాం. బలహీన అగ్రశక్తిగా పేర్కొనలేదు. ముఖ్యంగా ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్ ల మీద అమెరికా దాడి చేసినప్పుడు రష్యా ఏ మాత్రం మాట్లాడలేదు. బలహీన అగ్రశక్తి పాత్ర

కూడా వహించలేదు. అప్పుడు మనం రష్యా గురించి బలహీన అగ్రశక్తి అన్న విశ్లేషణను ఉపసంహరించుకున్నాం. దాన్ని అణ్వాయుధాలు కలిగి ఉన్న బలమైన సామ్రాజ్యవాదంగా పేర్కొన్నాం.

అంతర్జాతీయ స్థాయిలో మౌలిక వైరుధ్యాలలో మనం నాలుగో వైరుధ్యం, అంటే, సోషలిస్టు వ్యవస్థకూ సామ్రాజ్యవాద వ్యవస్థకూ మధ్య ఉన్న వైరుధ్యం ఇక ఎంత మాత్రం రెండు పరస్పర విరుద్ధ వ్యవస్థల మధ్య వైరుధ్యంగా లేదన్నాం (నిజానికి ఇది సామ్రాజ్యవాద వ్యవస్థకూ సోషలిస్టు శక్తులకూ మధ్య వైరుధ్యంగా ఉంది). 1917లో రష్యా విప్లవ విజయం కాలం నుంచీ మహనీయ మావో మరణించే వరకూ ఈ వైరుధ్యం ఉన్నదని, అందువల్ల ఇప్పుడు ఏదన్నా దేశంలో విప్లవం జరిగితే, ఈ వైరుధ్యం మరోసారి మౌలిక వైరుధ్యంగా ముందుకు వస్తుందనీ మనం స్పష్టం చేసాం.

యుగానికి సంబంధించిన ప్రశ్నకు వస్తే, ప్రారంభం నుంచీ మనం సీపీసీ 9వ కాంగ్రెస్ అవలంబించిన సూత్రీకరణను పరిగణిస్తున్నాం - *ప్రస్తుత యుగం సామ్రాజ్యవాదం పూర్తిగా కూలిపోయిన యుగం. సోషలిజం ప్రపంచవ్యాప్తంగా విజయం పొందిన యుగం* అన్న సూత్రం వ్యూహాత్మక ప్రాధాన్యత కలిగి ఉన్నదన్నాం. అలాగే దీన్ని మార్క్సిజం లెనినిజం మావోయిజం యుగం అని కూడా అన్నాం. ఆ రోజుల్లో, మునుపటి భాకపా(మాలె) కూడా ఈ విషయంలో ఈ వైఖరిని ఎత్తిపట్టింది. ప్రస్తుతానికి, విప్లవ ఐక్యతకు ఉన్న విసాల ప్రయోజనాల దృష్టిలో దీన్ని సామ్రాజ్యవాద, కార్మికవర్గ విప్లవాల యుగంగా వర్ణించాలని తీర్మానించుకున్నాం. ఈ కాలంలో రెండో ప్రపంచ యుద్ధం తరువాత అంతర్జాతీయ దేశీయ స్థాయిలలో రాజకీయ ఆర్థిక రంగాలలో అపారమైన మార్పులు జరిగాయి. అలాగే, మనం ఇంకా సీపీసీ 9వ కాంగ్రెస్ చేసిన పై విశ్లేషణను సరైన వ్యూహాత్మక సూత్రంగా భావిస్తున్నాం.

జరుగుతున్న వర్గ పోరాట స్థాయిని పెంపొందించేందుకు 2000 జనవరిలో అత్యంత ఆధునిక రివిజనిజం మావో ఆలోచనా విధానం ముసుగులో మావో ఆలోచనను వ్యతిరేకిస్తున్నదని స్పష్టంగా విభజన రేఖ గీయాలని అనుకున్నాం. ఈ అవగాహనతోనే మనం మార్క్సిజం లెనినిజం మావో ఆలోచన స్థానంలో మార్క్సిజం లెనినిజం మావోయిజం అన్న పదం వాడాలని నిర్ణయించుకున్నాం. మనకు మార్గదర్శకంగా ఉన్న సిద్ధాంతం, ఆదేశిక సూత్రాలను వర్ణించడానికి ఈ పదాన్ని ఉపయోగిస్తూ ఉన్నాం. ఇలా ఒక పక్క భాకపా(మాలె)లిబరేషన్ మొదలయిన వాటి అత్యంత ఆధునిక రివిజనిజాన్ని స్పష్టంగా గుర్తించవలసిన అవసరం ఉన్నదని భావించాం. మరో పక్క, దేశీయ, అంతర్జాతీయ

స్థాయిలలో నిజమైన మావోయిస్టులతో ఐక్యమయ్యే అవకాశం ఉన్నదని గుర్తించాం. నిజానికి మన సంస్థ ప్రారంభం అయిన నాటి నుంచీ కూడా మన నేత కామ్రేడ్ కనయ్ ఛటర్జీ చేసిన విశ్లేషణను అత్యంత ముఖ్యమైనదిగా పరిగణిస్తూ వచ్చాం. సారంలో మావో ఆలోచనకూ మావోయిజానికి విభేదం లేదన్నదే ఈ విశ్లేషణ. ఈ రెండింటి మధ్యనూ చైనా గోడ వంటిది ఏమీ లేదనీ ఆలోచన, ఇజం రెండూ ఒక్కటేననీ భావించాం. ఈ పర్స్పెక్టివ్ తోనే మనం ఇవాళ మావోయిజం అన్న పదం వాడుతున్నాం. ఇలా చేయడం ద్వారా జరుగుతున్న వర్గ పోరాట స్థాయిని పెంపొందించవచ్చునని మన అనుభవం ద్వారా గుర్తించాం.

ఇలా ఎప్పటికప్పుడు కొన్ని అవసరమైన మార్పులు అవలంబిస్తూ, మనం అంతర్గత, బహిర్గత పోరాటాన్ని కొనసాగించాలి. సైద్ధాంతిక, నిర్మాణ వ్యవహారాలలో రివిజనిజంతో స్పష్టమైన విభజన రేఖ గీసుకోవాలి. సైద్ధాంతికంగా రాజకీయంగా చక్కని వ్యవస్థీకృత పార్టీని నిర్మించాలి. అంతర్జాతీయ దేశీయ స్థాయిలలో నిజమైన మావోయిస్టు కమ్యూనిస్టు విప్లవకారులతో ఐక్యం కావడంలో మనం విజయం సాధించాం. 2000 సంవత్సరం నుంచీ పార్టీలోనూ బయటా అవకాశవాదులను ఓడించడంలో మన రాజకీయ సైనిక పంథాను పెంపొందించడంలో ముందుకు సాగాం. జాతీయ స్థాయిలో మావోయిస్టు విప్లవకారులతో ఐక్యం కావడానికి సంబంధించినంత వరకూ 2003 ప్రారంభం నుంచీ గుణాత్మక గెంతుకు సూచనలు కనిపించాయి. ఆర్సీసీఐ(ఎం)తోనూ ఆర్సీసీ(ఎం)తోనూ ఎంసీసీ 2003 జనవరిలో ఐక్యమయింది. భాకపా(మాలె)(పీపుల్స్ వార్)తో ఐక్యతకు సంబంధించి అనేక ముఖ్యమైన ప్రశ్నలు పరిష్కరించుకున్నాం. ఏప్రిల్ 22వ తేదీన పీఎల్జీఏను స్థాపించుకున్నాం. భాకపా(మాలె)(సెకండ్ సీసీ)తో మే నెలలో ఐక్యమయాం. ఆర్సీసీఐ(మాలెమా)తో సెప్టెంబరులో ఐక్యమయాం. ఇవన్నీ ఇందుకు స్పష్టమైన ఉదాహరణలు. ఏనాటి నుంచో ఎదురు చూస్తున్న చొరవలు ఆనాటి నుంచీ ప్రారంభమయాయి. ఎంపిక చేసుకున్న గెరిల్లా జోన్లను (వ్యూహాత్మక ప్రాంతాలను) బేస్ ఏరియాలుగా మార్చడం, ప్రజా సైన్యం, బేస్ ఏరియాల పట్ల మన అవగాహనకు నిర్దిష్ట రూపం ఇవ్వడం, వివిధ విప్లవ శక్తులను సమీకరించి విప్లవ రైతాంగ కమిటీలతో కలిపి విప్లవ ప్రజా కమిటీల ఏర్పాటు చేయడం, పీఎల్జీఏను పీఎల్ఏగా అభివృద్ధి చేయడం సరైన ప్రక్రియ, పద్ధతుల ద్వారా ఐక్యసంఘటన నిర్మాణం ప్రారంభమయాయి.

మౌలిక పంథాకు కట్టుబడి, దాన్ని అమలులో పెట్టడం ద్వారా అభివృద్ధి కావడం, విస్తరించడంలో మన సంస్థకు సుదీర్ఘ చరిత్ర ఉంది. అంతేకాక, మన అభివృద్ధి, విస్తరణ క్రమమంతటా ఎగుడుదిగుడుల

గురించి, బలహీన, బలమైన అంశాల గురించీ నష్టాలు, విజయాల గురించీ విమర్శలూ స్వయం విమర్శల గురించీ ఎప్పటికప్పుడు అనేక డాక్యుమెంటులను ప్రచురిస్తూ వచ్చాం. వ్యూహం ఎత్తుగడల వంటి ముఖ్యమైన డాక్యుమెంటులు, సాయుధ వ్యవసాయ యుద్ధం, సైన్య నిర్మాణం, బేస్ ఏరియా నిర్మాణం, ఎన్నికల గురించి మన దృష్టి, జాతుల రాజ్యం గురించి, కమ్యూనిస్టుల కర్తవ్యాల గురించీ, ప్రజాపంథా గురించీ, నిర్దిష్టంగా చెప్పాలంటే వీటన్నింటి గురించీ ప్రస్తావించవలసింది. ఇలా అనుకున్న తరువాత, ప్రస్తుత రాజకీయ నిర్మాణ సమీక్ష నివేదిక ప్రధాన లక్ష్యం మన పంథాను ఆచరించే క్రమంలో పొందిన అనుభవాల వెలుగులో, రెండు స్రవంతులు, ఎంసీసీఐ, భాకపా(మావె)(పీపుల్స్ వార్)ల విలీనం వెలుగులో మన ఐక్య పార్టీ భవిష్యత్తు క్రమాన్ని శక్తివంతం చేయడానికి సహకరించే మౌలిక సమస్యలనూ సామర్థ్యాలనూ ఎత్తిపట్టడం.

## ప్రజా సైన్యం - బేస్ ఏరియాల నిర్మాణం గురించి మన అవగాహన, మన పని అభివృద్ధి, విస్తరణ

1964లో సీపీసీ ఏడో కాంగ్రెస్ జరిగిన తరువాత కనయ్ ఛటర్జీ సమర్ధ నేతృత్వంలో మన సంస్థ చరిత్ర ప్రారంభమయిందని తెలిసిన విషయమే. దాని వెలుగులో చింతా, దక్షిణ్ దేశ్ గ్రూపుగా కొంతకాలం పని చేసిన తరువాత, అంతిమంగా 1969లో కామ్రేడ్స్ కనయ్ ఛటర్జీ, అమూల్యా సేన్, చంద్రశేఖర్ దాస్ ల నాయకత్వంలో మన సంస్థ మావోయిస్టు కమ్యూనిస్టు సెంటర్ అనే నిర్దిష్ట రూపం తీసుకుంది. ఎంసీసీ ఏర్పాటుకు కొద్ది కాలం ముందు, 1969 మే నెలలో కామ్రేడ్ కనయ్ ఛటర్జీ రాసిన మౌలిక డాక్యుమెంటు వ్యూహం ఎత్తుగడలు మన సంస్థకు మౌలిక రాజకీయ పునాది అయింది. మొట్టమొదటిసారిగా ఈ డాక్యుమెంటులోనే కామ్రేడ్ కనయ్ ఛటర్జీ *మొత్తంగా రివిజనిస్టులతో స్పష్టమైన విభజన రేఖ గీయడం అవసరం* అన్న అభిప్రాయం ముందుకు వచ్చింది. ఆ తరువాత, వ్యూహం ఎత్తుగడలు డాక్యుమెంటుకు అనుగుణంగా కామ్రేడ్ కేసీ మరో అమూల్యమైన వ్యాసం రాసారు - *సాయుధ వ్యవసాయ విప్లవంతో కొనసాగండి. సైన్యం, బేస్ ఏరియాల నిర్మాణ కర్తవ్యాన్ని తీవ్రతరం చేయండి.* ఇది 1974లో ప్రచురితమయింది. మన ఆచరణాత్మక పనికి ఇది ఒక దృష్టిని కల్పించింది. *దక్షిణ్ దేశ్, లాల్‌పతాక* ప్రథమ ప్రత్యేక సంచికలో ప్రచురితమయిన ఈ డాక్యుమెంటులో ముఖ్యమైన అంశం భారత విప్లవాన్ని సరిజంగా పురోగమింపచేయడం. ఎక్కడా కూడా పని స్పాంటేనియస్‌గా జరగకూడదు. సైన్యం, బేస్ ఏరియాల నిర్మాణానికి అత్యంత

అనుకూలమైన ప్రాంతాలకు - వ్యూహాత్మక ప్రాంతాలుగా పేర్కొన్న ప్రాంతాలను మన పనికి ఎంపిక చేసుకోవాలి. మన పనికి సంబంధించినంత వరకూ, ఈ దృష్టితోనే మనం మొదటి వ్యూహాత్మక ప్రాంతాన్ని, అస్సాం, త్రిపుర ప్రాంతాన్ని పరిగణించాం. రెండో వ్యూహాత్మక ప్రాంతంగా మునుపటి బీహారం, పశ్చిమ బెంగాల్లో ప్రత్యేక ప్రాంతంగా వ్యాపించి ఉన్న విశాల ప్రాంతాన్ని తీసుకున్నాం.

మనకు, మొత్తంగా విప్లవకారులకూ కామ్రేడ్ కేసీ రాసిన మరో ముఖ్యమైన వ్యాసం పార్లమెంటిస్టు ఆలోచనలతోనూ భారతదృంలో నూతన, పాత రివిజనిస్టుల పంథాతోనూ స్పష్టమైన విభజన రేఖ గీసుకోవడం. లాల్ పతాక 12వ సంచికలో *పార్లమెంటిస్టు రాజకీయాలతోనూ లొంగుబాటుతనానికి వ్యతిరేకంగానూ పూర్తి శక్తితో పోరాడండి. దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పతాకాన్ని ఎత్తిపడదాం* అన్న పేరుతో ప్రచురించిన ఈ వ్యాసం అమూల్యమైన ఆస్తి. ఎన్నికల గురించి మన దృష్టికి సంబంధించి మన మౌలిక పంథాను ఇది తెలియజేస్తుంది. ఈ పంథా ఆధారంగానే మన యావత్తు సంస్థా పార్లమెంటరిస్టు పంథాను వ్యతిరేకించింది. పార్లమెంటరీ ఎన్నికలను బహిష్కరించింది. ఇవాళటికీ ఈ పంథాకు గట్టిగా కట్టుబడి ఉంది. సాయుధ పోరాట పంథాను ముందుకు తీసుకువెళుతున్నది. క్రమంగా మాట్లాడుతూ, వ్యవసాయ విప్లవ గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేయాలి. ఈ పంథాకు గట్టిగా కట్టుబడి ఉండడం ద్వారా మాత్రమే మనం భారత విప్లవాన్ని అంతిమ విజయం వైపుగా తీసుకువెళ్లగలుగుతామని అనుభవం మనకు నేర్పింది.

మరో మాటల్లో చెప్పాలంటే, రివిజనిస్టులతో పంథా గురించిన విషయంలో మనం స్పష్టమైన విభజన రేఖ గీసుకున్నాం. మన యావత్తు పనిలోనూ ప్రజా సైన్య నిర్మాణం, బేస్ ఏరియా నిర్మాణం ప్రధానంగా కేంద్ర అంశం అయింది. ఈలోగా, వ్యూహం ఎత్తుగడల గురించిన మన డాక్యుమెంటులో, 1947 నుంచీ మన దేశం నయా వలస రకం నుంచీ అర్ధ వలస, అర్ధ భూస్వామ్య వ్యవస్థగా మారిందనీ, ఏ రకమైన స్వతంత్రం గానీ అణుమాత్రపు ప్రజాస్వామ్యం కానీ లేదనీ పేర్కొంది. భారత విప్లవ ప్రస్తుత దశ మౌలిక లక్ష్యం సామ్రాజ్యవాదాన్నీ, దాని అంగరక్షకులైన భూస్వామ్యం, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ విధానాన్నీ పెకిలించివేయడం. విప్లవం జాతీయ, ప్రజాస్వామిక విప్లవం కావచ్చు. దీన్ని నూతన ప్రజాస్వామిక విప్లవంగా పేర్కొనాలి. వ్యవసాయ విప్లవం ఈ నూతన ప్రజాస్వామిక విప్లవానికి పునాదిగానో ఇరుసుగానో ఉంటుంది. గ్రామీణ ప్రాంతాలు విప్లవానికి ముఖ్యమైన కేంద్రాలుగా ఉంటాయి. ఇదే సమయంలో పట్టణ ప్రాంతాలలో పనికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పించడం అవసరం.

మన శత్రువు సాపేక్షికంగా పెద్దా శక్తివంతంగా ఉన్నాడు. ప్రజల విప్లవ శక్తులు బలహీనంగా ఉన్నాయి. అయితే, ఈ బలం, బలహీనతా శాశ్వతం కావు. కొంచెం కొంచెంగా శత్రు బలం బలహీనతగానూ విప్లవ శక్తుల బలహీనత బలంగానూ పెంపొందుతుంది. దాని స్వభావం రీత్యా, మన యుద్ధంలో విజయం ఒక్కసారిగా రాదు. దానికి దీర్ఘకాలిక స్వభావం ఉంటుంది. వ్యవసాయ విప్లవ గెరిల్లా యుద్ధం ఈ యుద్ధంలో చివరి వరకూ వ్యూహాత్మక లక్షణంగా ఉంటుంది. ప్రారంభంలో వ్యూహాత్మక రక్షణ స్థితిలో విప్లవ శక్తులు బలహీనంగా ఉంటాయి. అప్పుడు అవి క్రమేపీ పురోగమించి శత్రువుతో ప్రతిష్టంభనా దశకు చేరకుంటాం. చివరికి వాళ్లు మరింత శక్తివంతులై వ్యూహాత్మక దాడి దశకు చేరుకుంటారు. ఈ యుద్ధంలో గెరిల్లా యుద్ధం ప్రధాన లక్షణంగా ఉంటుంది. ఆది నుంచీ అంతం వరకూ ఇలాగే ఉంటుంది. అయితే, నిర్ణయాత్మక యుద్ధానికి రెగులర్ , చలన యుద్ధం కూడా అవసరం. స్థావర యుద్ధ దశ ఆ తరువాత కాలంలో మాత్రమే ముందుకు వస్తుంది. అది కొద్ది కాలం మాత్రమే ఉంటుంది.

ఈ వ్యూహాత్మక సూత్రాల వెలుగులో వ్యవసాయ విప్లవం, ప్రజా సైన్యం, బేస్ ఏరియాల మధ్య పరస్పర సంబంధం గురించి అధ్యయనం, ఈ సంబంధాన్ని ఎలా వ్యవహరించాలన్న దాని గురించి ఎంసీసీ అవగాహనా, దాని సైనిక పంథాల గురించి సైన్యం, బేస్ ఏరియాల గురించిన కామ్రేడ్ కేసీ డాక్యుమెంటులో నిర్దిష్టంగా ప్రస్తావించారు.

*వ్యవసాయ విప్లవం లేకుండా ప్రజాసైన్యం నిర్మించడం సాధ్యం కాదు. ఆ తరువాత ప్రజాసైన్యం లేకుండా బేస్ ఏరియా నెలకొల్పడం సాధ్యం కాదు. ఇదే సమయంలో, బేస్ ఏరియా లేకుండా ప్రజాసైన్యాన్ని నిలబెట్టడం సాధ్యం కాదు. ప్రజాసైన్యం, బేస్ ఏరియాలు లేకుండా వ్యవసాయ విప్లవాన్ని చివరి వరకూ తీసుకువెళ్లడం సాధ్యం కాదు.*

ప్రధానంగా వ్యవసాయ అర్ధ వలస, అర్ధ భూస్వామ్య దేశంగా అసమానతతో ఉన్న దేశంలో వ్యవసాయ విప్లవం మౌలిక ప్రశ్న అన్న విషయం స్పష్టమవుతుంది. ఈ విషయాన్ని నిర్లక్ష్యం చేసి ఏ రకమైన విప్లవం గురించి కానీ మార్పు గురించి కానీ మాట్లాడడం అర్థం లేనిది అవుతుంది. నిజానికి ఈ విషయాన్ని పరిష్కరించడమే ఇటువంటి దేశాలలో విప్లవాలకూ మార్పులకూ పునాది కల్పిస్తుంది. ఈ విషయాన్ని పరిష్కరించకుండా సామ్రాజ్యవాదం నుంచీ విముక్తి పొందడం కానీ భూస్వామ్య ప్రభువుల, దళారీ నిరంకుశ బూర్జువా వర్గాల దోపిడీ నుంచీ విముక్తి పొందడం కానీ

జాతుల విముక్తి కానీ పరిష్కారం కాదు.

వ్యవసాయ విప్లవ సమస్య కేవలం రైతాంగానికి సంబంధించిన సమస్య కాదు. ఇది దేశంలో విశాల ప్రజానీకపు సమస్య. కార్మికవర్గ నాయకత్వంలో కార్మిక కర్షక మైత్రి లేకుండా దీన్ని పరిష్కరించలేం. కార్మికవర్గం, దానికి నాయకత్వం వహిస్తున్న కమ్యూనిస్టు పార్టీ మొట్టమొదటి కర్తవ్యం కార్మిక కర్షక మైత్రి పునాదిని సంఘటితం చేయడం, చక్కగా క్రమబద్ధీకరించడం. ఇందుకోసం, మనం ఎంపిక చేసుకున్న వ్యూహాత్మక ప్రాంతాలలో తగిన నిర్ణయాత్మకతతో పథకం ప్రకారం పనిని ప్రారంభించాలి. మన బలంతోనూ సామర్థ్యంతోనూ దాన్ని అభివృద్ధి చేయాలి.

ఈ ఆలోచనను ఆచరణలో పెట్టడానికే మన సంస్థ ఈ నినాదాన్ని లేవనెత్తింది - *మంచి విప్లవకారులారా గ్రామాలకు తరలండి.* ఈ నినాదంతో మన వృత్తి విప్లవకారులలో అత్యంత మంచివారిలో అత్యదిక భాగాన్ని నగరాల నుంచీ గ్రామీణ ప్రాంతాలకు పంపసాగింది.

గ్రామీణ ప్రాంతాలలో మన పని 24 పరగణాల జిల్లాలో కోల్ కత్తాకు దగ్గరలో డీహీ - సోనార్పూర్ ప్రాంతంలో ప్రారంభమయింది. సోనార్‌పూర్‌లో మనం కొన్ని మిలిటెంటు పోరాటాలను నిర్మించగలిగాం. అయితే ఈ పోరాటాలు ఎక్కువగా ముందుకు తీసుకువెళ్లలేకపోయాం. ఈ పోరాటం ద్వారా మనం గ్రామీణ ప్రాంతాలలో కొన్ని అనుకూల అనుభవాలు సంపాదించగలిగాం. ఈ అనుభవాలను సంశ్లేషించడం ద్వారా, గ్రామీణ ప్రాంతాలలో మన పని కోసం కచ్చితమైన నిర్దిష్ట ఆదేశాలు రూపొందించుకోగలిగాం. దాని ప్రకారం, మన బలం, సామర్థ్యాలను బట్టి, 24 పరగణాలు, మిడ్నాపూర్, మాల్డా, బుర్ద వాన్లకే కాక అస్సాం, త్రిపురలకూ మునుపటి బీహార్‌లో ధన్బాగ్, హజారీబాగ్, గయలలోనూ యూపీలో గోరఖ్పూర్‌లలో మారుమూల, అటవీ ప్రాంతాలకూ పంపించాం.

గ్రామాలలో వ్యవసాయ విప్లవోద్యమాలూ వ్యవసాయ విప్లవ గెరిల్లా పోరాటాలూ నిర్మించడం, వాటిని క్రమేపీ అభివృద్ధి చేయడం, ఈ ప్రక్రియను ముందుకు తీసుకువెళ్లడం, పార్టనీ ప్రజాసైన్యాన్నీ విప్లవ రైతాంగ కమిటీనీ నిర్మించడానికి కావలసిన అంశాలను అభివృద్ధి చేయడం మన లక్ష్యం. ఈ కర్తవ్యం ఉద్యమాల ద్వారానో అవకాశవాద రివిజనిస్టు, పార్లమెంటిస్టు స్రవంతి ద్వారానో కాక, కేవలం విప్లవ సిద్ధాంతం, రాజకీయాలు ఉండి, చైతన్యవంతులయిన సాయుధ సంస్థల ద్వారా మాత్రమే, సాయుధ పోరాట లక్ష్యంతో మాత్రమే సాధించవచ్చు. ఇందుకోసం, ప్రారంభం నుంచీ వ్యవసాయ విప్లవ రాజకీయాలను ప్రచారం చేయడం అవసరం. ఇలా చేయకుండా రైతాంగ ప్రజలను వ్యవసాయ

విప్లవ పోరాటంలోకి సమీకరించడం సాధ్యం కాదు. అంతేకాక, కేడర్ విప్లవ పోరాటాల కొలిమిలో నలగకండా నిరంతరం విప్లవోద్యమాలనూ పోరాటాలనూ నిరంతరం అభివృద్ధి చేసే సంఘటిత, చక్కగా వ్యవస్థీకృతమయిన పార్టీ నిర్మాణం చేయడం సాధ్యం కాదు.

అందుకని, ఈ ప్రక్రియను కొనసాగిస్తూనే మనం ప్రచారం, పోరాటం, నిర్మాణ అంశాలను జోడించాలి. ఇలా ఈ సంబంధాన్ని వ్యవస్థీకృతం చేయవచ్చు. కొద్ది మంది కామ్రేడ్స్ పట్టణ పనిలో కొద్దిగా శిక్షణ పొందారు. ఆనాటి పరిస్థితులలో వారిని గ్రామాలకు పంపించాం. ప్రజలను గెరిల్లా యుద్ధంలో చేరే విధంగా ఏం చేయాలన్నది వారికి ఆదేశాలు ఇచ్చాం. ఈ కర్తవ్యం దృష్టిలో ఉంచుకుని గ్రామాలలో మౌలిక సమస్యల గురించి తెలుసుకోమని వారికి చెప్పాం. రైతాంగంతో, ముఖ్యంగా భూమిలేని పేద రైతాంగంతో సమైక్యమవుతూ, విప్లవ రైతాంగ పోరాటానికి కార్యక్రమం తీసుకోవాలి. తక్షణ, మౌలిక సమస్యలను రూపొందిస్తూనే ప్రజలను ప్రస్తుతం ఉన్న ఆయుధాలతో సాయుధం చేయాలి. ఈ కార్యక్రమం పునాదిగా ప్రజలను విప్లవ రాజకీయాలతో చైతన్యపరచడానికి పథకం తయారు చేసాం. వారిని అన్ని రకాల పనులకూ అలవాటు చేసాం. ప్రారంభం నుంచీ రహస్య పద్ధతిలో ఎలా పని చేయలో చెప్పాం. ఈ రకంగా అత్యంత చురుకైన, పురోగామి సెక్షన్‌లను పార్టీకి వెన్నుదన్నుగా సాయుధ ప్రచారకులుగా ఆర్గనైజర్లుగా సమీకరిస్తూనే వారిని విప్లవ రైతాంగ కమిటీ పతాకం కింద కూడా సంఘటితం చేస్తున్నాం. దాని నాయకత్వంలో విప్లవ రైతాంగ ఉద్యమాన్ని, సాయుధ ప్రతిఘటనా పోరాటాలను మౌలికంగా రహస్యం, చట్టవ్యతిరేక, సాయుధ పద్ధతులలో ప్రారంభించాలి. ఈ లక్ష్యంతో కామ్రేడ్‌లను ఇతర అనేక నినాదాలతో పాటుగా రెండు మౌలిక నినాదాలను లేవనెత్తమని కోరాం. ఆ రెండు నినాదాలూ ఇవి -

1. నిజమైన రైతాంగానికే భూమి

2. విప్లవ రైతాంగ కమిటీలకు అధికారం

ఇతర నినాదాలు -

1. విప్లవ రైతాంగ కమిటీలనూ ఆత్మరక్షణ, ప్రజా మిలీషియా దళాలనూ గెరిల్లా దళాలనూ గ్రామ గ్రామానా ప్రతీ ఏరియాలోనూ నిర్మించాలి.

2. అధికారం లేనిదే ప్రజలకు ఏమీ లేదు.

ఈ నినాదాల పునాదిగా విప్లవ రాజకీయాలతో ప్రజలను చైతన్యపరచడం ప్రాథమిక కర్తవ్యం. అలాగే చైతన్యవంతమైన ప్రత్యక్ష ఉద్యమాలనూ విప్లవ రైతాంగ పోరాటాలనూ నిర్వహించడం కూడా. ఇందులో పని చేసిన దానిని బట్టి ఆ వ్యక్తులతో విప్లవ రైతాంగ కమిటీలను స్థానిక అధికారం గుంజుకోవడానికి పరిణామాత్మక సంస్థగా ప్రారంభించాలి. అలాగే ఆత్మ రక్షణా దళాలనూ ప్రజా మిలీషియా దళాలనూ గెరిల్లా దళాలనూ గ్రామ గ్రామానా ప్రతీ ఏరియాలోనూ ప్రారంభించాలి.

ఈ ఆదేశాలకు అనుగుణంగా మన పనిని పశ్చిమ బెంగాల్ లో 24 పరగణాల జిల్లాలో కొన్ని పోలీసుస్టేషన్‌ల పరిధిలోనూ బుర్దవాన్ జిల్లాలో కాంక్సా - బుడ్బుడ్ - ఆస్గ్రామ్లోనూ కొత్తగా ప్రారంభించాం. త్వరలోనే విప్లవ రైతాంగ పోరాటాన్ని ప్రారంభించాం. నూతన అనుభవాలు పొందాం. ముఖ్యంగా 24 పరగణాలలో పోరాటం నుంచీ పొందిన పాఠాలతో ఆ వెలుగులో కాంక్సా - బుడ్బుడ్ - ఆస్గ్రామ్లో పోరాటం నిర్వహించాం. గతంలో కంటే మరింత తాజా తిరుగుబాటు మరింత అభివృద్ధి చెందిన స్థాయిలో జరిగింది. 1973 - 76 మధ్య కాలంలో (ఇది అత్యవసర పరిస్థితి ఉన్న కాలం) భారతదేశం అంతటా చుట్టివేత అణిచివేతతో పాటుగా విప్లవ రైతాంగ పోరాటాలు క్రూరమైన దాడులకు గురయింది. ఎంసీసీ నాయకత్వంలో కాంక్సాలో విప్లవ రైతాంగ పోరాటం శత్రువు అమలు చేసిన నిర్బంధాన్ని ధైర్యంగా ఎదుర్కొంది. వ్యవసాయ విప్లవ పతాకను ఎత్తిపట్టింది. ఈ అనుభవం నిస్సందేహంగా భారత విప్లవ పోరాట చరిత్రలో మహత్తర అధ్యాయంలో స్థానం సంపాదించుకుంటుంది. మన అభివృద్ధికి సంబంధించినంత వరకూ వ్యవసాయ విప్లవంలో నిజమైన పనికి సంబంధించిన అనేక మౌలిక అంశాల పట్ల మనం అత్యంత అనుకూల, సుసంపన్న అనభవాన్ని సంపాదించాం. ఇందులో ప్రజాపంథా, వర్గ పంథాను స్థిరంగా అమలు చేయడానికి ఉన్న ప్రాధాన్యత, భూమిలేని, పేద రైతాంగం నుంచీ కేడర్లను తయారు చేయడానికి ఉన్న ప్రాధాన్యత, వారిని నాయకత్వ స్థాయి వరకూ తీసుకురావడం, విప్లవ రైతాంగ కమిటీలు వివిధ పార్టీ స్థాయిల ఏర్పాటుకు ఉన్న ప్రాధాన్యత, వారి కార్యక్రమాలు నిర్వహించడం, కింది స్థాయి నుంచీ సైనిక నిర్మాణం పెంపొందించడానికి ఉన్న ప్రాధాన్యతా, అంటే, ఆత్మరక్షణా దళాల నుంచీ రెగులర్ గెరిల్లా దళాల వరకూ నిర్మించే దళాలు, వివిధ విప్లవ ప్రజా సంఘాల నిర్మాణానికి ఉన్న ప్రాధాన్యతలను గుర్తించాం.

శత్రు భారీ దాడులకు దీటుగా మన రాజకీయ నిర్మాణ (స్వీయాత్మక) సన్నాహాలు లేకపోవడం వల్లనూ గెరిల్లా యుద్ధ విన్యాసాలకు ఏరియా తగినంత విశాలంగా ఉండకపోవడం వల్లనూ కాంక్సా

పోరాటం తప్పనిసరిగా వెనక్కి తగ్గవలసి వచ్చింది. అయితే కాంక్సా పోరాటం నుంచీ పొందిన అనుభవాలు బీహార్ - జార్ఖండ్ - బెంగాల్ స్పెషల్ ఏరియాలో వ్యవసాయ విప్లవ గెరిల్లా పోరాటం ఈ రోజు మనం చూస్తున్న స్థాయికి ముందుకు తీసుకువెళ్లడానికి పునాదిగా ఏర్పడింది. ఎంసీసీ నాయకత్వంలో చేస్తున్న సుదీర్ఘ సాయుధ పోరాట క్రమంలో కాంక్సా పోరాటం మన రెండో పునాదిగా భావించవచ్చు.

ఈ అనుభవాన్ని సాధారణీకరించి సుసంపన్నం చేయడం ద్వారానూ గతంలో కంటే ఎక్కువగా మన పంథానూ పని పద్ధతినీ అమలు చేసే క్రమంలోనూ మాత్రమే మన పోరాట ప్రాంతాలను విస్తరించుకోగలిగాం. వ్యవసాయ విప్లవ పోరాటాల ద్వారా గొప్ప ప్రజా పునాదిని అభివృద్ధి చేసుకున్నాం. ప్రధానంగా బూమిలేని, పేద రాతాంగం నుంచీ స్దానిక నాయకత్వాన్ని పెంపొందించుకునాం. సెల్స్‌తో మొదలుకుని పై స్దాయిల వరకూ పార్టీని నిర్మించాం. ఆత్మ రక్షమా దళాల నుంచీ ప్రజా మిలీషియా దళాల వరకూ, స్థానిక రెగులర్ గెరిల్లా దళాల వరకూ, ప్లటూన్ల నుంచీ కంపెనీలు మొదలయిన వాటి వరకూ సైనిక నిర్మాణాలు పెంపొందించాం. పీఎల్జీఏను పీఎల్ఏగా అభివృద్ధి చేయాలని ప్రకటించాం. ఇలా మనం గ్రామ స్థాయి నుంచీ ఏరియా, జిల్లా సరిహద్దు, డివిజన్, రాష్ట్రి స్థాయిల వరకూ విప్లవ రైతాంగ కమిటీలు నిర్మించడానికి చట్రం తయారుచేసుకున్నాం. ప్రస్తుతం జరుగుతున్న గెరిల్లా బేస్ ఏరియాల నిర్మాణ క్రమంలో వాటిని క్రమశిక్షణాయుత, సాయుధ ప్రజల విప్లవ కమిటీలుగా గుణాత్మకంగా అభివృద్ధి చేయడానికి, వారిని విప్లవ రాజకీయాలతో చైతన్యవంతులను చేయడానికీ, అంటే విప్లవ ప్రజా కమిటీలుగా పెంపొందించడానికి కృషి చేస్తున్నాం. ఈ క్రమానికీ పద్ధతికీ గట్టిగా కట్టుబడి ఉండడం వల్లనే బీహార్-జార్ఖండ్-బెంగాల్ స్పెషల్ ఏరియాతో సహా మన ప్రాంతాలన్నీ ముందుకు సాగగలిగాయి.

## పార్టీ నిర్మాణాన్ని సంఘటితం చేయడం క్రమబద్ధం చేయడం

పార్టీ నిర్మాణాన్ని పెంపొందించేప్పుడు, మార్క్సిజం లెనినిజం మావోయిజం సిద్ధాంతం, ఆచరణలతో ముందుకు సాగేప్పుడు, అంటే, దాని విధానం, వైఖరుల గురించి మాట్లాడేప్పుడు మన నిర్మాణానికి సవాలు వంటి కర్తవ్యం ఉన్నది. ఈ పంథా చాలా కాలం క్రితమే నిర్ణయమయింది. ఒకసారి ఇది నిర్ణయమయిన తరువాత ఈ అంశాన్ని ఆచరణలోకి తీసుకువచ్చాం. కామ్రేడ్స్‌ను వివిధ ప్రాంతాలకు పంపించాం. ఆచరణ ద్వారా సిద్ధాంతం పట్ల వ్యక్తి అంకితత్వం, సిద్ధాంతం

సరైనదా కాదా అన్న విషయం కూడా తేలతాయి. ప్రస్తుత దశలో భారత విప్లవ లక్ష్యం సాయుధ వ్యవసాయ గెరిల్లా యుద్ధం ద్వారానూ దీర్ఘకాలిక ప్రజాయుద్ధం ద్వారానూ సైన్యం, బేస్ ఏర్యాల నిర్మాణ కర్తవ్యాన్ని నెరవేర్చవలసి ఉంది. ప్రస్తుత అర్ధ వలస, అర్ధ భూస్వామ్య వ్యవస్థను ధ్వంసం చేసి నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని నెరవేర్చవలసి ఉంది. ఈ దృష్టితోనూ మూడు అద్భుత ఆయుధాలు - పార్టీ, సైన్యం, ఐక్య సంఘటనలతోనూ కచ్చితమైనపంథాలో పురోగమించడం ద్వారానే మనం ఈ లక్ష్యాన్ని నెరవేర్చగలుగుతాం. విప్లవంలో తక్షణ, అంతిమ లక్ష్యాలను పరిపూర్తి చేయడం కోసం కచ్చితమైన పంథాను అవలంబించనిదే విప్లవంలో ఉండే వివిధ అంశాలను పటిష్టం చేయలేం. కేంద్రీకరించలేం. విస్తరించలేం. మన సుదీర్ఘ ఆచరణ అనుభవం ద్వారా ఈ వాస్తవం ముందుకు వచ్చింది. మనం 36 సంవత్సరాల క్రితం పెంపొందించుకున్న రాజకీయ సైనిక పంథాలు ఈనాటికీ వర్తిస్తాయని కూడా ఈ క్రమంలో తేలింది. ఈ పంథాలో ముందుకు సాగడం ద్వారానే మనం ఆచరణలో ఈ లక్ష్యాలను సాధించగలిగాం. సాధిస్తూ ఉన్నాం. అంతేకాక, విప్లవం గురించి మాటల్లో మాట్లాడుతూ పోవచ్చు. కానీ ఈ మాటలు ఒప్పుకున్న తరువాత ఈ సిద్ధాంతాన్ని ఆచరణలో పట్టడం, అంటే, మాటలకూ చేతలకూ మధ్య పరస్పర సంబంధాన్ని నెలకొల్పడం అన్నది ఎన్నడూ తేలికపాటి కర్తవ్యం కాదు. అందుకని, ఇది అందరూ నెరవేర్చగలిగిన విషయం కాదు. విప్లవ సిద్ధాంతం పట్ల స్థిరంగా ఉండి, ఒక కాలం పాటు దాన్ని ఆచరణలో పెట్టడం ద్వారానే నిజమైన విప్లవకారులుగా గుర్తింపు పొందగలుగుతారు.

కామ్రేడ్ కనయ్ ఛటర్జీ, కామ్రేడ్ అమూల్యా సేన్, కామ్రేడ్ చంద్రశేఖర్ దాస్ మన సంస్థ వ్యవస్థాపకులు, నాయకులూ ఉపాధ్యాయులూ అన్న విషయం, కామ్రేడ్ కనయ్ ఛటర్జీ మన సంస్థకు ప్రధాన కార్యదర్శి అన్న విషయం జగమెరిగినవే. వీరు మన సంస్థకు సిద్ధాంత, రాజకీయ నిర్మాణ, ఆచరణల పంథాకు ఒక దృష్టిని కల్పించారు. 1969 నవంబరులో ఎంసీసీ ఏర్పాటు తరువాత కొద్ది కాలానికి మన వ్యవస్థాపకులు, నాయకులు, ఉపాధ్యాయులలో ఒకరైన చంద్రశేఖర్ దాస్ ను సీపీఐ గూండాలు చంపివేసారని గుర్తించాలి. ఆ తరువాత, కామ్రేడ్ కనయ్ ఛటర్జీ, కామ్రేడ్ అమూల్యా సేన్లు నాయకత్వంలో ఉన్నారు. 1978లో పరస్పర సంప్రతింపులతో ఈ కామ్రేడ్స్ మొత్తం సీసీని పునర్ స్థాపించారు. బీహార్-బెంగాల్ స్పెషల్ ఏరియా, పశ్చిమ బెంగాల్, అస్సాం, త్రిపుర మొదలయిన రాష్ట్రాలో మన ఆచరణలో నిగ్గు దేలిన వారితో ఈ కమిటీలను ఏర్పరిచారు. కామ్రేడ్ అమూల్యా సేన్ 1981 మార్చిలోనూ, కామ్రేడ్ కనయ్ ఛటర్జీ 1982 మార్చిలోనూ మరణించారు.

వారి తరువాత వారు ఏర్పాటు చేసిన సీసీ సైద్ధాంతిక, రాజకీయ, ఆచరణాత్మక దృష్టిని కల్పించింది.

ప్రజాసైన్యం, బేస్ ఏరియాలు నిర్మించే అవగాహన పునాదిగా మన స్రవంతి ప్రారంభించి, అభివృద్ధి చేసిన పని గురించి ఇంతవరకూ చెప్పినది క్లుప్తంగా తెలియజేస్తుంది.

ఇప్పుడు పార్టీని పటిష్టం చేయడానికి అవలంబించిన చర్యల గురించి తెలుసుకుందాం.

**రాజకీయ పంథాను ఆచరణలో పెట్టే దృష్టితో మాత్రమే నిర్మాణ పంథానూ స్వరూపాన్నీ రూపొందించి నిర్మించాలి**

సాయుధ వ్యవసాయ పోరాటం, దీర్ఘకాలిక ప్రజాయుద్ధాల ద్వారా మాత్రమే మన దేశంలో ప్రస్తుత విప్లవ దశ అయిన నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం అవుతుందని మనం ఇప్పటికే చెప్పి ఉన్నాం. ఇందుకోసం, సైన్యం, బేస్ ఏరియాలను నిర్మించడం మాత్రమే మౌలిక, ప్రధాన, కేంద్ర, తక్షణ కర్తవ్యంగా నిర్ణయించుకున్నాం.

అయితే ఇప్పుడు ఈ కర్తవ్యాన్ని నెరవేర్చడానికి మన పార్టీ స్వరూపం ఎలా ఉండాలన్న ప్రశ్న ముందుకు వస్తుంది. అది రష్యా నమూనాలో ఉండాలా (అంటే తిరుగుబాటు వ్యూహానికి అనుగుణంగా ఉండాలా) లేక చైనా నమూనాలో ఉండాలా. మన విశ్లేషణను బట్టి, భారతదేశం వంటి దేశాలలో పార్టీ స్వరూపం చైనా నమూనాలో ఉండాలని మనం చెప్పుకున్నాం. అంటే, నిర్మాణ స్వరూపం ప్రస్తుత ప్రభుత్వ స్వరూపానికి (అంటే, రాష్ట్రం, జిల్లా మొదలయినవి) అనుగుణంగా ఉండవు. అందుకు బదులుగా, అది స్పెషల్ ఏరియా లేక స్పెషల్ జోన్, జోన్, సబ్ జోన్ మొదలయిన రూపాలలో యుద్ధ దృష్టి, యుద్ధ అవసరాలు, సైన్యం, బేస్ ఏరియాల నిర్మాణానికి తగిన విధంగా ఉండాలి.

ఈ దృష్టి నుంచీ చూస్తే, ప్రారంభం నుంచీ కూడా మనం వ్యూహాత్మక ప్రాంతపు నిర్మాణ రూపాన్ని అవలంబించాం. దీన్ని స్పెషల్ ఏరియా కమిటీ అన్నాం. దీని తరువాత రీజినల్, జోనల్, సబ్ జోనల్, ఏరియా కమిటీలు, సెల్ మొదలయిన పేర్లు ఇచ్చాం. స్పెషల్ ఏరియా (లేక స్పెషల్ జోన్) అన్న అవగాహన లేకుండా సైన్యం, బేస్ ఏరియా నిర్మాణం అన్న ప్రశ్న రాదు. ఇది ఉత్త మాటగా మిగిలిపోతుంది. ఎన్నటికీ ఆచరణలోకి రాదు.

ఈ అవగాహన మేరకు, 1989లో మొదటి 1996లో రెండో కేంద్ర మహాసభల ద్వారా మనం కేంద్రీకృత ప్రజాస్వామ్యం అవగాహన ఆధారంగా సంస్థను అత్యున్నత కమిటీ నుంచీ అతి కింది

స్థాయి కమిటీ వరకూ, అంటే, మౌలిక యూనిట్ వరకూ వ్యవస్థీకరించాం. ప్రస్తుతం కేంద్రకమిటీ మన సంస్థకు అత్యున్నత కమిటీగా ఉంటుంది. దీని కింద వరుస క్రమంలో స్పెషల్ ఏరియా, రాష్ట్ర, రీజినల్ (మూడు, లేదా నాలుగు జోనల్ కమిటీలు కలిపి), జోనల్, సబ్ జోనల్, ఏరియా కమిటీలు ఉంటాయి. సెల్స్ అన్నింటి కంటే కింది స్థాయిలో ఉండి మౌలిక యూనిట్లుగా ఉంటాయి. అంతేకాక, కేంద్ర స్థాయిలో సెంట్రల్ మిలిటరీ కమిషన్ (సీఎంసీ), కమిటీలూ కొన్ని ప్రత్యేక శాఖలు చూస్తున్నారు. అంతేకాక, కొద్ది కాలం క్రితం మనం సీసీ సభ్యులతో కేంద్ర రీజినల్ బ్యూరోను ఏర్పాటు చేయాలని ప్రయత్నించాం. ఒక్కొక్కరూ విశాల ప్రాంతానికి బాధ్యత తీసుకుంటారు.

### అంతర్గత పోరాటంలో సరైన పంథా గెలుపు పొందడంతో పార్టీ ముందుకు సాగుతుంది

1969 అక్టోబరు 20వ తేదీ నుంచీ మన సంస్థ ఎంసీసీగా పేరులోకి వచ్చింది. మొదటి అంతర్గత పోరాటం 1974-75ల మధ్య జరిగింది. ఈ పోరాటంలో కేంద్ర అంశం ఇప్పుడు *నగరాలకు దగ్గరలో ఉన్న గ్రామీణ ప్రాంతాలలో సాయుధ పోరాటం చేయడం అనే విధానం ఎంత వరకూ సరైనదన్న విషయం మనం పునరాలోచించాలి. ఆ మాటకు వస్తే, మారుమూల ప్రాంతాలలో కూడా చేయగలమా లేదా అన్నది ఆలోచించాలి. సీఎం పంథా మాదిరిగానే ఎంసీసీ పంథా కూడా వామపక్ష పెడధోరణే-* ఇంకా ఇలాంటి అంశాలు ఉన్నాయి.

రివిజనిస్టు ధోరణులు ఉన్న తప్పుడు ఆలోచనకు వ్యతిరేకంగా సహజంగానే తీవ్రమైన రాజకీయ, భావజాల, సైద్ధాంతిక పోరాటాలు జరిగాయి. అంతిమంగా, ఈ తప్పుడు పంథా మొత్తంగా రాజకీయంగా బహిర్గతం పూర్తిగా అయేప్పటికి కొద్ది మంది ప్రతినిధులు పోరాట ప్రాంతాల నుంచీ వెళ్లిపోయారు. సంస్థ నుంచీ విడిపోయారు. ఈ అంతర్గత పోరాటం వల్ల పంథా గురించి సంస్థలో విభజన లేదు. రివిజనిస్టు ధోరణులు ఉన్న వాళ్లు ఒంటరులు కావడంతో సంస్థ గతంలో కంటే మరింత గట్టిగా సంఘటితంగా తయారయింది.

ఇది జరిగిన తరువాత కూడా ఒక్కోసారి సంస్థలో కొన్ని అంశాల మీద వాద వివాదాలు ఉన్నాయి. అయితే, ఇవి అంతర్గత రాజకీయ పోరాటం ద్వారా చర్చ ద్వారా రాజకీయ బోధన ద్వారా ఈ అంశాలను పరిష్కరించే వీలు ఉన్నది. తద్వారా సంస్థను మరింతగా పటిష్టం చేయవచ్చు.

1999 ఆగస్టు నుంచీ సీసీసమావేశంలో ఒక విషయం గురించి చర్చ ముందుకు వచ్చింది - మన నాయకత్వం చిత్రపటాలను ఏ వరుసలో పెట్టాలి. ఇలా చేయడానికి మార్క్సిస్టు లెనినిస్టుట

పద్ధతి ఏమిటి. ఏడురోజుల చర్చ తరువాత, సీసీలో వాద ప్రతివాదాల తరువాత, మొదటి చిత్రపటం మన పంథాను నిర్ణయించి, ఆచరణలో పెట్టి, అతి గొప్ప దోహదం చేసిన వారిది కావాలని నిర్ణయమయింది. రాతపూర్వక తీర్మానాన్ని ఆమోదించాం. సీసీ సభ్యులందరూ దీని మీద సంతకం పెట్టారు (మనకు ముందుగా కా.కేసీ చిత్రపటం ఉండాలి. ఆ తరువాత కా.అమూల్యా సేన్, కా.చంద్రశేఖర దాస్ లవీ ఉండాలి. అయితే, ఆ తరువాత బా, భ ఈ తీర్మానానికి వ్యతిరేకంగా పార్టీలో ఒక ముఠా తయారు చేసారు. దాంతో ఈ పరిష్కారంతో వారికి ఏకీభావం లేదన్న విషయం అర్థమయిపోయింది. అందుకని రెండు పంథాల మధ్య పోరాటం అనివార్యమయింది.

ఈలోగా, ద్రోహి డెంగ్ ముఠా అంతర్జాతీయ స్థాయిలో మావో సే టుంగ్ ఆలోచనను తక్కువ చేసింది. దాన్ని మార్క్సిజం లెనినిజానికి పురోగమనంగా చూడడం మానివేసింది. భారతదేశంలో లిబరేషన్ గ్రూపు దాన్ని గట్టిగా అనుసరిస్తున్నది. మావో ఆలోచనకు ఉన్న చారిత్రక, అంతర్జాతీయ ప్రాధాన్యతను ఇప్పటికే పూర్తిగా వ్యతిరేకిస్తున్నారు. అది ఇప్పటికే పైకి వచ్చింది. ఆనాటి నుంచీ మన సీసీ మావో ఆలోచన గురించి తప్పుగా అన్వయిస్తున్న వారితో గట్టిగా తేడా చూస్తూ వచ్చింది. ఈ రకంగా ఆలోచించే క్రమంలో 1997-98 కాలం నుంచీ సీసీలో ఒక అభిప్రాయం ముందుకు వచ్చింది. మావో ఆలోచనా విధానం అన్న పదం కంటే మావోయిజం అని వాడడం సరైనదని భావించసాగాం. ఈ క్రమంలోనే 2000 జనవరి సీసీ సమావేశంలో ఈ అభిప్రాయానికి నిర్దిష్ట రూపం ఇచ్చాం. ఆరు రోజుల చర్చ, వాదాల తరువాత, ఒక ముఖ్యమైన తీర్మానాన్ని ఆమోదించాం. మావో ఆలోచన అన్న విశ్లేషణను ముందుకు తీసుకువచ్చే అత్యంతాధునిక రివిజనిజంతో స్పష్టమైన విభజనరేఖ గీసుకోవడం కోసం మావోయిజం అన్న పదాన్నివాడడం శాస్త్రీయంగా, సరిగా, తగిన విధంగా ఉంటుందని ఈ తీర్మానం పేర్కొంది. ఈ విషయంలో కూడా సీసీలో తీవ్ర విభేదాలు ఉన్నాయి. దీన్ని పరిష్కరించడానికి కూడా రెండు పంథాల మధ్య పోరాటం అనివార్యమయింది.

రెండోసారి, సంస్థలో రెండు పంథాల మధ్య పోరాటం ప్రారంభమయింది. మౌలికంగా ఈ రెండు అంశాల మీదనూ చాలా తీవ్రంగా గట్టిగా ఈ పోరాటం జరిగింది. ఆ తరువాత మరో రెండు అంశాలు వీటికి తోడయాయి. అవి -

1. పీడబ్ల్యుతో ఘర్షణలను ఏకపక్షంగా మానివేయడం సరైనదేనా.

2. రిమ్‌లో చేరడం సరైనదా కాదా

తీవ్రమైన, గట్టి పోరాటం, అంటే, రెండు పంథాల మధ్య పోరాటం ప్రారంభమయింది. మావోయిజం అన్న పదం అవలంబించడం మీద ఇది దృష్టి కేంద్రీకరించింది. ఇతర మూడు అంశాలో మంచీ చెడూ నిర్ణయించవలసిన అవసరం కూడా ముందుకు వచ్చింది. బా, భలకు వ్యతిరేకంగా జరిగిన ఈ రెండు పంథాల మధ్య పోరాటంలో అంతిమంగా సరైన పంథా గెలిచింది. అన్ని రాష్ట్రాలలోనూ యావత్తు సభ్యులు మనతో ఉన్నారు. పశ్చిమ బెంగాల్లో ఇద్దరు ముగ్గురు ఒంటరులయిన అవకాశవాదులు మాత్రం రారలేదు. మొత్తం మీద చూసుకున్నప్పుడు మనం ఈ పోరాటంతో ఒక గెంతు ముందుకు వెళ్లాం. ప్రత్యర్థులు బా, భ ముఠా వెనక్కి పోయింది. సాయుధ పోరాట రంగం నుంచీ పలాయనం చేసింది. సాయుధ పోరాటంతో ఎటువంటి సంబంధాలూ పెట్టుకోలేదు. సాయుధ పోరాటం గురించి అబద్ధాలు ప్రచారం చేయడం తప్ప మరేమీ చేయని వ్యక్తులుగా దిగజారిపోయారు.

ఈ రెండు పంథాల మధ్య పోరాటం నుంచీ విజయవంతంగా ఆవిర్భవించిన తరువాతనే మన సీసీ మన కర్తవ్యాలను పరిపూర్తి చేసేందుకు ముందుకు సాగగలిగింది. మన విజయాలు కీ కింది విధంగా ఉన్నాయి -

1. అత్యాధునిక, లేదా అత్యంత ఆధునిక రివిజనిజానికి వ్యతిరేకంగా పోరాటాన్ని ముందుకు తీసుకువెళ్లే లక్ష్యంతోనూ విప్లవ సాయుధవర్గ పోరాట స్థాయిని పెంచేందుకూ మనం మార్క్సిజం లెనినిజం మావోయిజాన్ని సైద్ధాంతిక ఆయుధంగా అవలంబించాం. మన పంథాను వెలిగించుకున్నాం. దాన్ని మరింతగా మెరుగుపరుచుకున్నాం.

2. నిజమైన మావోయిస్టు విప్లవకారులతో దేశీయ అంతర్జాతీయ స్థాయిలలో ఐక్యత సాధించడంలో విజయవంతమయాం.

3. ఎంసీసీ నాయకత్వంలో ఉన్న సాయుధ పోరాటం సరిగా ఏ దశలో ఉన్నద నిర్దిష్టంగా విశ్లేషించగలిగాం. ఈ పునాదిగా మనం సైన్యం, బేస్ ఏరియా ఎలా ఏర్పడుతుందన్న దానికి పథకం రూపొందించుకోగలిగాం.

4. మన ప్రస్తుత పోరాట స్థాయిని వ్యవసాయ విప్లవ గెరిల్లా యుద్ధంగా నిర్వచించాం. అలాగే మనసైనిక నిర్మాణాన్ని ఏర్పరచుకోగలిగాం. మన ప్రస్తుత స్థాయి ప్రకారం, దాన్నిప్రజా విముక్తి గెరిల్లా సైన్యం అన్నాం.

3. విప్లవ రైతాంగ కమిటీల పనిని ముందుకు తీసుకువెళ్లాం. విప్లవ రైతాంగ కమిటీలను ఎప్పుడు, ఏ క్రమంలో ఏర్పరచుకోవాలన్న దాని గురించి మన భావాలను క్రమబద్ధం చేసుకోగలిగాం.

4. మనం ఆచరణకు పథకం అవలంబించాలి. అద్భుత ఆయుధంగా ఐక్యసంఘటనను ఏర్పరచుకునే క్రమాన్నీ ప్రక్రియనూ ముందుకు తీసుకువెళ్లాలి.

ఈ విజయాల వల్ల మనం ముందంజ వేయగలిగాం.

**పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేయకుండా మౌలిక, ప్రధాన, తక్షణ, లేదా మరే ఇతర కర్తవ్యాన్నీ కూడా ముందుకు తీసుకువెళ్లలేం.**

విప్లవం చేయడానికి మనకు విప్లవ కమ్యూనిస్టు పార్టీ అవసరం అన్న విషయాన్ని వేరే చెప్పనక్కరలేదు. విప్లవ శైలి, పద్ధతితో, మార్క్సిజం లెనినిజం మావోయిజం పునాదిగా ఏర్పడి ఉండాలి. ఇతర లక్షణాలు కూడా ఉండాలి. ఇవన్నీ సైద్ధాంతిక అంశాలు. ఈ విషయంలో ఇప్పటికే చాలా చర్చించి ఉన్నాం.

ఇంకా చర్చిస్తాం. అయితే పార్టీ పరిస్థితులను చర్చించేటప్పుడు మనం కేవలం సూత్రాలను వల్లిస్తే సరిపోదు. మనం నేడు మనలను ఎదుర్కొంటున్న అంశాలన్నింటినీ చర్చించాలి. పార్టీని పటిష్టం చేయాలి. అందుకని పార్టీ గురించి ఆచరణాత్మక వైఖరి నుంచీ మాట్లాడడం ఫలవంతంగా ఉంటుంది.

ఇవాళ మనకు ఏం కావాలి. మనం సైన్యాన్నీ బేస్ ఏరియాలనూ నిర్మించి, వ్యవసాయ విప్లవ గెరిల్లా యుద్ధాన్ని, అంటే, ప్రజాయుద్ధాన్ని విస్తరించడం ద్వారా భారత నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయం వైపుగా తీసుకువెళ్లాలి. ఈ సమయంలో, సైన్యం, బేస్ ఏరియాల నిర్మాణం విషయం గురించి మనకు సరిగా కావలసినది ఏమిటి. మనం మనకంటూ లోకల్ రెగులర్ గెరిల్లా స్క్వాడ్స్ నూ, ప్లటూన్ లనూ కంపెనీలనూ సాధ్యమయినంత పెద్ద సంఖ్యలో నిర్మించాలనుకుంటున్నాం. ప్రజా మిలీషియానూ చక్కగా క్రమబద్ధం చేయాలనుకుంటున్నాం. విప్లవ రైతాంగ కమిటీలను క్రమబద్ధం చేయాలనుకుంటున్నాం. వాటితో ఆర్పీసీలను ఏర్పాటు చేయాలనుకుంటున్నాం. ప్రజలను వివిధ సంస్థలలో సమీకరించాలనుకుంటున్నాం. వ్యవసాయ విప్లవ గెరిల్లా యుద్ధాన్ని విశాల ప్రాంతంలో ఏర్పరచాలనుకుంటున్నాం. ఈ క్రమంలో మనం బలమైన బేస్ ఏరియా నిర్మించేందుకు స్థిరమైన అడుగులు తీసుకోవాలనుకుంటున్నాం.

ఈ కర్తవ్యాలన్నింటినీ నిర్వహించడానికి మన పార్టీ క్రమబద్ధంగా సమర్థవంతంగా తయారయిందా. లేదు. నిజానికి మన పార్టీ నిర్మాణం ఇంకా మన వ్యవసాయ విప్లవ గెరిల్లా పోరాట స్థాయిని తీవ్రతరం చేయడానికీ పెంపొందించడానికీ కావలసినంత బలంగా తయారు కాలేదు. పెద్ద సంఖ్యలో మన ఆత్మరక్షణా దళాలనూ ఏరియా మిలీషియా దళాలనూ లోకల్ రెగులర్ గెరిల్లా దళాలనూ ప్లటూన్లనూ కంపెనీలనూ నిర్మించడానికీ మన విప్లవ రైతాంగ కమిటీలను సమర్థవంతమైన నిర్మాణంగా పటిష్టం చేయడానికీ, అంటే అధికారం గుంజుకునేందుకు పిండ రూపంలో నిర్మాణంగా తయారు చేయడానికీ దాన్ని ప్రజా ప్రభుత్వ రూపం, అంటే, విప్లవ ప్రజా కమిటీలుగా పురోగమింపచేయడానికీ, వివిధ సమస్యల మీద సాధ్యమయినంత విశాల విప్లవ ప్రజా ఉద్యమాలనూ ప్రజా ప్రతిఘటనా ఉద్యమాలనూ నిర్మించడానికీ విశాల ప్రజానీకాన్ని వివిధ రకాల ప్రజా సంఘాలలోకి సమీకరించడానికీ కావలసినంత బలం లేదు. మన పోరాట ప్రాంతాలను నిరంతరం విస్తరించడానికీ ఈ కర్తవ్యాలన్నింటినీ సమర్దవంతమైన పద్దతిలో పరిపూర్తి చేయడానికీ కావలసినంత బలం లేదు.

అందుకని పార్టీని పటిష్టం చేయడానికి నిరంతరం కృషి చేయడం మన తక్షణ కర్తవ్యం.

### పెటీబూర్జువా సిద్ధాంతం, దాని వ్యక్తీకరణల మీద పోరాటం ద్వారా పార్టీని పటిష్టం చేయండి

భారతదేశం అర్థ వలస, అర్థ భూస్వామ్య దేసం కాబట్టి, మనకు పెద్ద పెటీబూర్జువా జనాభా ఉంటుంది. మన పార్టీలో కూడా చాలా ఎక్కువ సంఖ్యలోనే ఉన్నారు.

అందుకని, ఒక్కోసారి మనకు రాజకీయాలలో అతివాద లేదా మితవాద పెడధోరణుల రూపంలో నిర్మాణ అంశాలలోనూ ఒంటెత్తుపోకడ రూపంలోనూ పెటీబూర్జువా సిద్ధాంతం ప్రతిబింబాలు కనిపిస్తాయి.

పెటీబూర్జువా జీవన విధానం ఆలోచనలలో స్వీయాత్మకతకు దారితీస్తుంది. ఏకపక్షతత్వం వల్ల పెటీబూర్జువా రాజకీయ దృష్టి అతివాదానికీ మితవాదానికీ మధ్య ఊగిసలాడుతుంటుంది లేదా స్తబ్దతకు దారితీస్తుంది.

వారి జీవన విధానంలో పరిమితంగా ఉండడం వల్లనూ, సాధారణంగా పెటీబూర్జువా ఆలోచనా పద్ధతి, ముఖ్యంగా వెనుకబడ్డ, ఆర్థికంగా రాజకీయంగా అసమాన, వికేంద్రీకృత సామాజిక వాతావరణంగా, వారి నిర్మాణపర జీవితంలో పెటీబూర్జువా వ్యక్తులు వ్యక్తివాదంలోనూ ఒంటెత్తుపోకడలోనూ కొన్ని అలవాటులలోనూ ఇరుక్కుపోతారు. దీని వల్ల, వాళ్లు సాధారణ ప్రజల

నుంచీ ఒంటరులవుతారు. పార్టీలో పెటీబూర్జువా ధోరణి ప్రతిబింబించినప్పుడు నిరంకుశత్వం, పితృస్వామిక ఆధిపత్యం, వ్యక్తివాదం, వీరత్వం, అర్ధ అరాచకవాదం, ఉదారవాదం, అతి ప్రజాస్వామ్యం, తమకు కావలసిన మనుషుల పట్ల పక్షపాతం, గ్రూపిజం మొదలయిన ఆలోచనా పద్దతులు పుట్టుకువస్తాయి. దీని ఫలితంగా, ఒక పక్క, పార్టీకి ప్రజలతో ఉండే సంబంధాలలో దూరాలు పెరుగుతాయి. మరో పక్క, పార్టీ అంతర్గత ఐక్యత దెబ్బతింటుంది.

పెటీబూర్జువా సిద్ధాంతంలో మూడు అంశాలు ఆటంకం కలిగిస్తాయి. అవి, సిద్ధాంతంలో స్వీయాత్మకత, రాజకీయాలలో *అతివాతం,* మితవాద పెడధోరణులు. ఇవన్నీ మన సంస్థలో కూడా ఏదో ఒక స్థాయిలో ఉన్నాయి. ఇవి మార్క్సిజం లెనినిజం, మావోయిజానికి కచ్చితంగా వ్యతిరేకమైనవి. పెటీబూర్జువా సిద్ధాంతానికి ప్రతిబింబాలు.

పార్టీ, ప్రజల ప్రయోజనం దృష్ట్యా, పెటీబూర్జువా సిద్ధాంత ఆటంకాలన్నింటినీ అధిగమించడం చాలా అవసరం. తద్వారా పార్టీని కార్మికవర్గ సిద్ధాంతంతో బోధనా పద్ధతిలో చైతన్యపరచగలుగుతాం.

## కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్నీ నాయకత్వంలో సరైన పద్ధతినీ స్థిరంగా ఆచరించండి

ప్రజల నుంచీ ప్రజలకు అని మావో సే టుంగ్ అన్నాడు. ఇది మనం అవలంబించవలసిన సరైన రాజకీయ పంథా. ఈ పంథా నిజంగా ప్రజల నుంచీ వస్తే, పైగా ప్రజల వద్దకు వెళితే, అది పార్టీకీ ప్రజలకూ మధ్య (అంటే, వర్గాలకూ ప్రజలకూ మధ్య) లోతైన సంబంధాన్ని తీసుకువస్తుంది. పార్టీ నాయకత్వ సంస్థలకూ పార్టీ సభ్యులకూ మధ్య (అంటే, ఆర్గనైజర్లకూ, కేడర్కూ, సాధారణ కార్యకర్తలకూ మధ్య) లోతైన సంబంధం ఉండడం ప్రాధమిక ప్రాధాన్యత కలిగినది. రెండో విషయం, సరైన నిర్మాణపర విధానాలు కూడా ముఖ్యమే.

మనం పార్టీలో ఈ విధానాన్ని కచ్చితంగా ఆచరణలో పెట్టాలి. కష్టమైన పరిస్థితులలో కూడా ఈ విధానాన్ని ఆచరించడంలో మనం సమర్ధులమయి ఉండాలి.

మన పార్టీ సాయుధ పోరాటంలో నిమగ్నమయిన రహస్య పార్టీ అని ప్రతీ ఒక్క కామ్రేడుకూ తెలిసిన విషయమే. చుట్టివేత అణిచివేతతో సహా మనం నిరంతరం శత్రువు బహుముఖ దాడులకు గురవుతుంటాం. ఇటువంటి పరిస్థితిలో పార్టీ కచ్చితంగా రహస్యంగా ఉండకపోతే, శత్రువు చేసే ప్రతీ దాడినీ ఎదుర్కొంటూ సాయుధ పోరాటాన్ని పురోగమింప చేయలేదు. రహస్య పార్టీలో సహజంగానే కేంద్రీకృత ప్రజాస్వామ్యంలో అన్ని సూత్రాలనూ పాటించడం కష్టమైన కర్తవ్యం. ముఖ్యంగా శత్రువు

నిరంతరం భారీ దాడులు చేస్తూంటే, ప్రజాస్వామ్యాన్ని అమలుచేయడంలో కొన్ని చిన్న కష్టాలు ఎదురవుతాయి. అయినప్పటికీ ప్రస్తుత దశలో, సాధ్యమయినంత వరకూ మనం ప్రజల నుంచీ ప్రజలు అన్న విధానాన్ని ఆచరించాలి. అలాగే, మనం సాధ్యమయినంత వరకూ ప్రజాస్వామ్యంలో, పార్టీకి పార్టీ బయట ప్రజలకూ నాయకత్వ సంస్థలకూ మధ్య లోతైన సంబంధాలనూ, కేడర్‌కూ సాధారణ కార్యకర్తలకూ మధ్య సంబంధాలనూ మొదలయిన వివిధ అంశాలను అమలు చేయాలి. నిబంధనావళి ప్రకారం ప్రతినిధులు సంబంధిత మహాసభలలో తప్పనిసరిగా వివిధ పార్టీ కమిటీలను ఎన్నుకోవాలి. ఒక్కోసారి, తీవ్ర అంశాల గురించి సీనియర్ కామ్రేడ్లతో సర్వసభ్య సమావేశాలు, ప్రత్యేక సమావేశాలు లేదా ప్లీనాలు కూడా ఏర్పాటు చేయవచ్చు. ఈ రకంగా ఉన్న పరిస్థితులలో సాధ్యమయినంత వరకూ ప్రజాస్వామ్యాన్ని ఆచరించడానికి నిరంతరం కృషి చేయాలి.

కేంద్రీకృతత్వానికి సంబంధించినంత వరకూ అది ప్రజాస్వామ్యం మీద ఆధారపడ్డ కేంద్రీకృతత్వం అవుతుంది. కేంద్రకమిటీ నుంచీ అతి కింద స్థాయి నాయకత్వ నిర్మాణాల వరకూ పోరాట రంగంతోనూ దాని సమస్యలతోనూ ముడిపడి ఉంటే, అప్పుడు కేంద్రీకృతత్వానికీ ప్రజాస్వామ్యానికీ మధ్య అంతస్సంబంధం సజీవంగా ఉంటుంది. లేకపతే, అది కేంద్రీకృతత్వం పేరు మీద నిరంకుశత్వం, అధికారతత్వం అవుతుంది. ప్రజాస్వామ్యానికి బదులుగా క్రమబద్ధంగా లేని, స్పాంటేనియస్ పద్దతులు అవుతాయి.

అందుకని మనం ప్రజాస్వామ్యానికీ కేంద్రీకృతత్వానికీ మధ్య చక్కని సంబంధాన్ని తీసుకురావడానికి సాధ్యమయిన కృషినంతా చేయాలి. పరిస్థితుల దృష్ట్యా నిర్దిష్టంగా, సజీవమైన పద్ధతిలో ఈ పని చేయాలి.

అంతేకాక, మన వాస్తవ పనిలో మనం కామ్రేడ్ మావో ఆదేశించినట్టుగా నాయకత్వ పద్దతిని ఆచరించాలి. నాయకత్వం కర్తవ్యం కేవలం ఆదేశాలు ఇవ్వడానికి కాదు, కామ్రేడ్స్ ఎదుర్కొంటున్న అసలు సమస్యలను పరిష్కరించేందుకు.

అందుకని పార్టీని పటిష్టం చేయడానికి ప్రధాన అంశం సరైన నాయకత్వ పద్దతిని అవలంబించడం, కేంద్రీకృత ప్రజాస్వామ్యంలో ఉన్న అన్ని అంశాలనూ పార్టీలో సజీవ పద్దతిలో అమలు చేయడం.

పార్టీ కార్యకర్తల రాజకీయ స్థాయిని పెంపొందించకుండా పార్టీ బలంగా తయారు కాలేదు.

మావోయిస్టు కమ్యూనిస్టు సెంటర్ నాయకత్వంలో కొన్ని రాష్ట్రాలలో విప్లవ కృషి, ఒకటి, రెండు

రాష్ట్రాలలో తీవ్ర విప్లవ వర్గ పోరాటం జరుగుతున్న విషయం సాధారణంగా అందరికీ తెలిసిన విషయమే.

కేంద్రకమిటీ, దాని కింద బీహార్-జార్ఖండ్ స్పెషల్ ఏరియా కమిటీ ఉత్తర బీహార్-ఉత్తర యూపీ-ఉత్తరాఖండ్ స్పెషల్ ఏరియా కమిటీ, లోయర్ అస్సాం జోనల్ కమిటీ, బెంగాల్ రాష్ట్ర కమిటీ, ఒరిస్సా రాష్ట్ర కమిటీ మొదలయినవి మౌలికంగా విప్లవ వర్గ పోరాటాలకు నాయకత్వం అందిస్తూ ఉన్నాయి. అలాగే, యూపీ, రాజస్తాన్, తమిళనాడు, కర్నాటకలలో జోనల్, ఏరియా స్థాయిలలో కొన్ని కమిటీలు ఉన్నాయి.

మొత్తం మీద ఎంసీసీ పార్టీ సభ్యులు దాదాపు 6,000 మంది ఉన్నారు. వీరిలో దాదాపు 70 శాతానికి పైగా మంది భూమిలేని పేద రైతాంగం. పదిహేను మంది మధ్యతరగతి రైతాంగం. దాదాపు రెండు శాతం సంపన్న రైతాంగం. దాదాపు ఐదు శాతం కార్మికవర్గం. దాదాపు ఎనిమిది శాతం పెటీబూర్జువా వర్గం. ఆదివాసులు, దళితులూ మన పార్టీ సభ్యత్వంలో ముఖ్యమైన భాగం.

వర్గ పంథా దృష్టి నుంచీ చూసుకున్నప్పుడు ఇది కచ్చితంగా అనుకూల అంశం. మనం భవిష్యత్తులో కచ్చితంగా ఈ అంశాన్ని నిలబెట్టుకోవాలి. వర్గపంథా మీద స్థిరంగా నిలబడకుండా విప్లవం విజయవంతం కాలేదు.

అయితే, మనకు ఎదురయే అసలు సమస్య ఏమంటే, మన కార్యకర్తలలో అత్యధిక మంది రైతాంగ కుటుంబాల నుంచీ వచ్చిన వాళ్లు. ఆదివాసులు, దళితులు. వాళ్లు సాధారణంగా నిరక్షరాస్యులు. దీని వల్ల వాళ్లు పుస్తకాల ద్వారా నేర్చుకోవడం చాలా కష్టం. మరో పక్క, అవసరాలతో పోల్చుకుంటే, పార్టీలో మేధో వృత్తిపర కామ్రేడ్స్ సంఖ్య చాలా తక్కువ. ఈ కారణం వల్ల పార్టీలో పెద్ద సంఖ్యలో ఉన్న కార్మిక రైతాంగ కార్యకర్తలకు మార్క్సిస్టు బోధన గరపడం మనకు ఎదురవుతున్న సమస్య. అంతేకాక, నిరంతర చుట్టివేత అణిచివేత క్యాంపెయిన్ వల్ల మన పోరాట ప్రాంతాలలో పార్టీ తరగతులు మరీ ఎక్కువగా నిర్వహించడం కష్టంగా ఉంటుంది. ఈ అన్ని కారణాల వల్లనూ సాధారణ కార్యకర్తల రాజకీయ స్థాయి వర్గ పోరాట నిర్దిష్ట పరిస్థితితో పాటుగా భుజం భుజం కలిపి సాగడం లేదు. దాని వల్ల, పోరాటం ముందుకు సాగింది కానీ పోరాటానికి నాయకత్వం వహించే పార్టీ కొంత వెనకబడిందేమో అనిపిస్తుంది. ఈ లోపాన్ని సాధ్యమయినంత త్వరగా తిప్పుకోవాలి. కార్యకర్తల రాజకీయ స్థాయిని పెంచడం ద్వారా మాత్రమే ఈ పని చేయగలం. మన పార్టీ కార్యకర్తల రాజకీయ

స్థాయిని పెంపొందించడానికి తీసుకోగలిగిన నిర్దిష్ట చర్యలు -

1. ఒక నిర్దిష్ట రాష్ట్రంలో ప్రధాన నాయకత్వ కమిటీ నిర్ణయించిన సిలబస్ ప్రకారం అక్కడి నిర్దిష్ట పరిస్థితుల ప్రకారం, సీనియర్, సాధారణ కార్యకర్తలకు పార్టీ పాఠశాలలు నిర్వహించడం.
2. తరగతుల అంశాలను ముందుగానే నిర్ణయించాలి. ఎవరు తరగతులు చెప్పాలన్నది నిర్ణయించాలి.
3. మార్క్సిజంలో వివిధ అంశాలకు తోడుగా భూ భౌతికశాస్త్రం, చరిత్ర, సైన్సు మొదలయిన వాటిని కూడా సిలబస్‌లో భాగం చేయాలి.
4. పార్టీ పాఠశాల నిర్వహించిన ప్రతీసారీ అది కొద్ది రోజుల పాటైనా నడవాలి. ఎంపిక చేసుకున్న కామ్రేడ్సుకు ప్రత్యేక పార్టీ క్లాసులు నిర్వహించడం చాలా అవసరం. కేంద్రకమిటీ గైడెన్సులో ప్రస్తుత సమయంలో అఖిల భారత ప్రజా సంఘాలతో సహా వివిధ ప్రజా సంఘాల సీనియర్ కామ్రేడ్సుకు తరగతులు నిర్వహించడం ఎంతో అవసరం. ఈ తరగతులలో మనం కొన్ని అభివృద్ధి చెందిన అంశాలనూ అలాగే, పంథాకూ మన పని శైలికీ సంబంధించిన అంశాలనూ చర్చించాలి.

అంతేకాకుండా, యావత్తు పార్టీ రాజకీయ స్థాయిని పెంపొందించడం కోసం అత్యున్నత కమిటీ వరకూ, పై స్థాయి కమిటీల కామ్రేడ్స్, తమ రాజకీయ స్థాయిని సాధ్యమయినంత వరకూ పెంపొందించుకోవడానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలి. తమ అనుభవం మీద మాత్రమే ఆధారపడి ఉండకూడదు. ప్రస్తుతం గందరగోళాలు కలిగిస్తున్న వివిధ సైద్ధాంతిక, రాజకీయ పంథాలను నిర్ణయాత్మకంగా ఓడించడానికి వాళ్లు వ్యక్తిగతంగానూ సమిష్టిగానూ మన గొప్ప మహోపాధ్యాయుల రచనలు అధ్యయనం చేయడం అవసరం. ఇటువంటి అధ్యయనం లేకుండా మనం ప్రస్తుత ఆధునిక రివిజనిస్టులు చేస్తున్న సైద్ధాంతిక చర్యలను ఓడించలేం.

కొంత వరకూ, ఇవాళ పార్టీలో ఉన్న పరిస్థితిని మెరుగుపరచగలిగాం. పైన పేర్కొన్న కర్తవ్యాలను పరిపూర్తి చేయగలిగితే మనం మరింత బలంగా ముందుకు రాగలుగుతాం.

అయితే పార్టీ కార్యకర్తలకు బోధన గరపడానికి సంబంధించి, మనకు ఒక రకమైన బలహీనతలు ఉన్నాయి. మొట్టమొదటగా, కార్యకర్తలకు బోధన గరపడం అనే సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ

కొన్ని నాయకత్వ పార్టీ కమిటీలు దీని గురించి తీవ్రంగా తీసుకోవడం లేదు. రెండోది, పార్టీ తరగతులు ఎప్పుడో ఒకసారి నిర్వహించినప్పటికీ క్రమబద్ధంగా జరగడం లేదు. మూడో విషయం, అన్ని చోట్లా, అన్ని సమయాలలోనూ ఏదో ఒక అంశం మీద చర్చలు నిర్వహించే ధోరణి లోపించింది. ఈ బలహీనత పార్టీలో వివిధ స్థాయిలలోనూ దళాలలోనూ కూడా ఉన్నది.

మన పార్టీ కార్యకర్తల రాజకీయ స్థాయిని నిజంగా పెంపొందించడానికి మనం తీవ్రంగా ఆలోచించాలి. ఏదో ఒక అంశం మీద చర్చ నిర్వహించాలి. పార్టీలోనూ దళాలలోనూ విజ్ఞానం పొందడానికి తపనను పెంచాలి. పార్టీ, దళాలంతటా రాజకీయ వాతావరణాన్ని సృష్టించాలి. రాజకీయ బోధన కోసం తరగతులు నిర్వహించాలి.

మన సాధారణ కార్యకర్తల సైద్ధాంతిక రాజకీయ స్దాయి పెరగకపోతే, మనం రివిజనిజానికి, ముఖ్యంగా సీపీఐ, సీపీఎం, లిబరేషన్, ఇతర ఇలాంటి వాటికి వ్యతిరేకంగా రాజకీయ పోరాటం చేయలేం. అంతేకాక, వివిధ రకాల తప్పుడు ధోరణులూ తప్పుడు పని పద్ధతులూ పార్టీలో రావడానికీ పెరగడానికీ అవకాశం ఉంటుంది. అలాగే సమర్దవంతమైన కేడర్‌లను సైద్ధాంతికంగా, ఆచరణాత్మకంగా తయారు చేయలేకపోతే, సైన్యాన్నీ విప్లవ రైతాంగ కమిటీనీ లేదా ప్రజా సంఘాలనూ ఐక్య సంఘటననూ నిర్వహించలేం. అందుకని ఇటువంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే, మనం మన సాధారణ కార్యకర్తల రాజకీయ స్థాయిని పెంపొందించడానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఈ కర్తవ్యం పట్ల యధాలాప వైఖరిని అవలంబించడం అత్యంత ఆటంకంగా ఉండవచ్చు.

వివిధ రాష్ట్రాలలో మన పార్టీ ప్రస్తుత హోదా గురించి క్లుప్తంగా

మనం పని చేస్తున్న వివిధ రాష్ట్రాలలో మన పార్టీ హోదా ఈ విధంగా ఉంది -

**1. బీహార్ - జార్ఖండ్ - బెంగాల్ స్పెషల్ ఏరియా కమిటీ**

గతంలో బీహార్-జార్ఖండ్-బెంగాల్ స్పెషల్ ఏరియా మనం ప్రధానంగా తీసుకున్నవాటిలో రెండో స్థానం ఉంది. ఈశాన్యంలో మనం ఆశించిన అవకాశాలు రాకపోవడంతో ఇది మన మొదటి ప్రాధాన్యత అయింది. ఈ స్పెషల్ ఏరియాలో ఆనాటి బీహార్ (నేటి జార్ఖండ్‌తో కలిపి), ముఖ్యంగా గంగకు దక్షిణానా, పశ్చిమ బెంగాల్‌లో జార్ఖండ్ కు ఆనుకుని ఉన్న పురూలియా, బంకూరా, మిడ్నాపూర్లలోనూ, బీర్భూం, బర్ద్వాన్ జిల్లాలలో చిన్న ప్రాంతాలూ మొదలయిన అనేక ప్రాంతాలనూ కలుపుకుని ఉంది. యావత్తు ప్రాంతాన్నీ వివిధ ప్రాంతాలుగా విభజించి, కార్యకర్తలను మోహరించాం.

ఎంపిక చేసిన ప్రాంతాలలో, గెరిల్లా యుద్ధం చేయడానికి అద్భుతమైన టెర్రయిన్ ఉంది. అంతేకాక, ఈ ఏరియాలో సుసంపన్న మైన సహజ వనరులు ఉన్నాయి. అయితే ఇది ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా వెనుకబడినది. చాలా కాలం క్రితం, జార్ఖండ్‌ను కేంద్రంగా తీసుకుని దాని చుట్టూ గణనీయమైన విస్తార ప్రాంతాన్ని కలుపుకుని స్పెషల్ ఏరియా రూపొందించాం. ఇందులో కేంద్ర బీహార్ విశాల మైదాన ప్రాంతాలు కూడా ఉన్నాయి. ఆనాడు ఉన్న పరిస్థితులలో మన నాయకుల రూపొందించుకున్న పర్స్పెక్టివ్ నిర్దిష్ట అంశాలు, ముందుచూపూ ఇలా ఉంది - ఏరియాను సరిగా ఎంపిక చేయడం, కార్యకర్తలను సరిగా మొహరించడం, మన కార్యకర్తలను ఉద్యమాన్నీ పోరాటాన్నీ నిర్మించడంలో అవగాహన కలిగించడం, రివిజనిజంతో స్పష్టమైన విభజన రేఖ కీయడం. దాదాపు అన్ని ప్రాంతాలలోనూ కార్యకర్తలు పోరాటం నిర్మించేందుకు కృషి ప్రారంభించారు.

అంతిమంగా మనం సుదీర్ఘ కాలం పాటు వ్యవసాయ విప్లవ గెరిల్లా పోరాటంతో కొనసాగాం. స్పెషల్ ఏరియా కమిటీ నుంచీ సబ్ జోనల్, జోనల్, రీజినల్ కమిటీ మొదలుగా ఏరియా కమిటీ,సెల్ స్థాయిల వరకూ వివిధ స్థాయిలలో పార్టీ కమిటీలు ఏర్పరచగలిగాం.

వివిధ ప్రాంతాలను అనుసంధానం చేసే క్రమంలో పొరుగు ప్రాంతాలకు వ్యాపించేప్పుడు బీహార్-జార్ఖండ్ స్పెషల్ ఏరియా మూడు రాష్ట్రాలకు, ఇంతకు ముందు ఎంపిక చేసిన ప్రాంతాలకూ పరిమితం కాలేదు. ఈ ఏరియా జార్ఖండ్ , దక్షిణ బీహార్ లలో అనేక జిల్లాలకు వ్యాపించింది. ఉత్తరప్రదేశ్ , చత్తీస్‌గఢ్ , ఒరిస్సాలకు వ్యాపించింది. అక్కడ చక్కని నిర్మాణపర బేసును పెంపొందించింది. మొత్తంగా గెరిల్లా జోన్ లో పనిచేస్తూ ప్రజాసైన్యం, బేస్ ఏరియాలను నిర్మించడం మౌలిక, ప్రధాన, తక్షణ కర్తవ్యంగా చేపట్టాం. మన వ్యవసాయ విప్లవ గెరిల్లా యుద్ధం పురోగమించింది. భూస్వాముల, వారి ప్రైవేటు సైన్యాల దాడులను తిప్పికొట్టింది. గట్టిగా ఓడించింది. ముఖ్యంగా 1987 మే నెలలో దలేల్చాక్-బఘౌరాలలోనూ 1992 ఫిబ్రవరిలో బీహార్‌లో బారాలోనూ 1992 మేలో జార్ఖండ్‌లో ఖుబ్రాలోనూ వేలాది రైతాంగ ప్రజానీకం సమీకృతులయిన గొప్ప సంఘటనలు జరిగాయి. ప్రతీఘాతుకతకు బలమైన కేంద్రాల మీద భారీ దాడులు చేయడం రేగుతున్న విప్లవ పోరాటంలో ఒక లక్షణంగా ముందుకు వచ్చింది. బ్రహ్మర్షి సేన, సన్ లైట్ సేన, సవర్ణ లిబరేషన్ ఫ్రంట్ వంటి భూస్వాముల కుల సైన్యాలనూ ఇతర విప్లవ ప్రతీఘాతుక సైన్యాలనూ ధ్వంసం చేసాం. వ్యవసాయ విప్లవ ఎర్ర అగ్నితో ముంచెత్తాం. ఇటువంటి పోరాటమే ఇప్పుడు పెద్ద ఎత్తున రణవీర్ సేనను ధ్వంసం చేయడానికి సాగుతున్నది. కొద్ది సంవత్సరాల క్రితం అన్ని కులాలతోనూ ఏర్పడిన సంయుక్త

సైన్యం ఇది. రణవీర్ సేనకు బలమైన కేంద్రంగా ఉన్న సేనారి మీద విప్లవ ప్రజానీకం ప్రారంభించిన తీవ్ర దాడి ఇటువంటి ఇటీవలి ఉదాహరణ.

అంతేకాక, ఇవాళ మనకు ఉన్న నిర్దిష్ట విజయాలు ... కూడా సాధ్యమయాయి. అంతేకాక, నేటి నిర్దిష్ట ప్రయోజనాలు యుద్ధం ద్వారానూ ఒకదాని తరువాత ఒక రాజ్య యంత్రాంగం, దాని పోలీసు, పారా మిలిటరీ బలగాల క్రూర భారీ క్యాంపెయిన్‌ను ఓడించడం ద్వారానూ సాధించాం. ఈ నేపథ్యంలోనే బీహార్-జార్ఖండ్-బెంగాల్ స్పెషల్ ఏరియా కమిటీ నాలుగో మహాసభ తరువాత రెండో సమావేశంలో మనం గట్టిగా ఆలోచించి, పరిస్థితిని విశ్లేషించాం. మన పోరాట స్థాయి సరిగ్గా ఏ స్థాయికి చేరుకున్నదన్న విషయం, దీనికి సంబంధించిన వివిధ అంశాల గురించీ ఆలోచించాం. ఇలా మనకు బీహార్-జార్ఖండ్-బెంగాల్ స్పెషల్ ఏరియాలో 80 - 85 శాతం వరకూ గెరిల్లాజోన్ స్థాయికి చేరుకుందని మనకు అర్థమయింది. దాని ప్రకారం, మనం తరువాత ముఖ్యమైన కర్తవ్యాలు నిర్ణయించుకున్నాం. ఈ కర్తవ్యాల కేంద్ర దృష్టి గెరిల్లా ఏరియాను సాధ్యమయినంత త్వరగా బేస్ ఏరియాగా మార్చే లక్ష్యం కలిగి ఉంటుంది. కామ్రేడ్ మావో చెప్పినట్టుగా యావత్తు వ్యూహం ఎత్తుగడలను ఇక్కడ అమలు చేయసాగాం. కొనసాగిస్తున్నాం. ముఖ్యంగా శత్రువుకు వ్యతిరేకంగా చుట్టివేత వ్యతిరేక విధానం గురించి ఆలోచించాం. ఇది మనకు అత్యంత ఉపయోగకరంగా ఉన్నది. ఇప్పటికీ ఉంది.

ఎంసీసీఐ కింద ఉన్న వివిధ స్థాయిల కమిటీలలో ఎంతో గొప్ప విప్లవ వర్గ పోరాటం, అంటే, బీహార్‌లో బీహార్-జార్ఖండ్-బెంగాల్ స్పెషల్ ఏరియా కమిటీ నాయకత్వంలో ఉన్న వ్యవసాయ విప్లవ గెరిల్లా పోరాటం మన సంస్థ నిర్వహిస్తున్న పోరాటాలన్నింటిలోకీ నాయకత్వ పాత్ర వహిస్తున్నది. నిజానికి సామాజిక ఆర్థిక స్వరూపం, బీహార్ జార్ఖండ్ లలో భూస్వామ్య దోపిడీ పీడనల నేపథ్యం ఇక్కడ జరుగుతున్న వర్గ పోరాటాన్ని వర్గ పోరాట రంగంలో నాయకత్వ పాత్ర వహించేట్టు చేసింది. కచ్చితంగా ఒక నిర్ణయం తీసుకున్న తరువాత అనేక సంవత్సరాల క్రితం, ఉత్తర బీహార్ ను స్పెషల్ ఏరియాగా నిర్మించేందుకు ఉత్తర బీహార్-ఉత్తర యూపీ-ఉత్తరాఖండ్ స్పెషల్ ఏరియా కమిటీని రెండు మూడు సంవత్సరాల క్రితం లాంఛనంగా ప్రారంభించినప్పుడు దాని నాయకత్వంలో తీవ్ర విప్లవ వర్గ పోరాటం మన సంస్థ నాయకత్వంలో నడిచే పోరాటాలలో ముఖ్యమైన కేంద్రం అయింది. నిజానికి బీహార్ జార్ఖండ్‌లో ధైర్యవంతమైన కామ్రేడ్స్, రైతాంగ ప్రజలూ కలిసి బీహార్ భూస్వాములూ వారి ప్రైవేటు సైన్యాలూ చాలా కాలంగా పీడిత, అణిచివేయబడుతున్న పేదల

మీద చేస్తున్న ఏకపక్ష దాడులకు వ్యతిరేకంగా ప్రతిఘటనకు ప్రజా చర్యలు నిర్వహించి సరైన పంథాను రూపొందించారు. ఈ పంథాను చేపట్టడం ద్వారా బీహార్‌లో భూస్వాములు చేస్తున్న ఏకపక్ష దాడులను ఇప్పుడు సరైన పద్ధతిలో ఎదుర్కోవచ్చు. ఇటువంటి ఆదర్శవంతమైన ప్రతీఘాత ప్రజా చర్యలు అనేకం జరిగాయి. అంతేకాక, భూస్వాములకు చెందిన వేలాది ఎకరాల (దాదాపు....ఎకరాలు) భూమిని భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాలలో స్వాధీనం చేసుకున్నారు.

యావత్తు జార్ఖండ్ ఏర్యాలోనూ బెంగాల్‌లో మేదినీపూర్ , బంకూరా, పురూలియాలోనూ, మన స్వతంత్ర చొరవతోనూ స్వతంత్ర ఎజెండాతోనూ ఆదివాసీ, ఆదివాసీయేతర ప్రజానీకంలో ఎంసీసీ పట్టును పటిష్ఠం చేయడం, తద్వారా వ్యవసాయ విప్లవ గెరిల్లా పోరాట క్రమాన్ని పురోగమింపచేయడం, వేలాది ఆదివాసీ, ఆదివాసీయేతర ప్రజానీకాన్ని వర్గ పోరాట దృక్పథంతో సమీకరించడం, జాతి ఉద్యమాన్ని పురోగమింపచేసే పునాదిగా జార్ఖండ్ ను లాల్‌ఖండ్‌గా మార్చే లక్ష్యం జరుగుతున్న వర్గ పోరాటంలో నిర్దిష్ట లక్షణంగా ఉంది. బీహార్-జార్ఖండ్-బెంగాల్ స్పెషల్ ఏరియాకి బీహార్-జార్ఖండ్-బెంగాల్ స్పెషల్ ఏరియా కమిటీ నాయకత్వం వహించింది. ఈ కమిటీ నాయకత్వంలో పురోగమిస్తూ పోరాటం స్థిరంగా బీహార్ అవతల ప్రాంతానికీ ఆనుకుని ఉన్న ఉత్తరప్రదేశుకూ వ్యాపించింది. జార్ఖండ్ అవతల చత్తీస్ గఢ్‌కూ కొంతవరకూ ఒరిస్సాకూ వ్యాపించింది. ప్రస్తుతం, బీహార్-జార్ఖండ్-బెంగాల్ స్పెషల్ ఏరియా కమిటీ కింద రెండు రీజినల్ కమిటీలు ఉన్నాయి. అవి -

1. బీహార్-జార్ఖండ్-ఉత్తరప్రదేశ్-చత్తీస్‌గఢ్ సరిహద్దు రీజినల్ కమిటీ. దీన్ని సాధారణంగా బీహార్ రీజినల్ కమిటీ అంటున్నాం. 2. జార్ఖండ్-బీహార్-బెంగాల్-ఒరిస్సా సరిహద్దు రీజినల్ కమిటీ. దీన్ని సాధారణంగా జార్ఖండ్ రీజినల్ కమిటీ అంటున్నాం. ఈ రెండు రీజినల్ కమిటీల కిందనూ నాలుగు జోనల్ కమిటీలు ఉన్నాయి.

బీహార్ రీజినల్ కమిటీ కింద -

1. ఉత్తర జోనల్ కమిటీ

2. దక్షిణ జోనల్ కమిటీ

3. బీహార్-యూపీ సరిహద్దు జోనల్ కమిటీ, లేదా సోనె-గంగా జోనల్ కమిటీ

4. చత్తీస్‌గఢ్-జార్ఖండ్ సరిహద్దు జోనల్ కమిటీ.

జార్ఖండ్ రీజినల్ కమిటీ కింద -

1. ఉత్తర ఛోటా నాగ్‌పూర్ జోనల్ కమిటీ

2. దక్షిణ ఛోటా నాగ్‌పూర్ జోనల్ కమిటీ

3. బంకా-జముయీ-భగల్‌పూర్ జోనల్ కమిటీ

4. మేదినీపూర్-బంకూరా-పురూలియా జోనల్ కమిటీ

ప్రతీ జోనల్ కమిటీ కిందనూ ఐదు నుంచీ ఏడు సబ్ జోనల్ కమిటీలు ఉన్నాయి. ప్రతీ సబ్ జోనల్ కమిటీ కిందనూ ఆరు ఏడు ఏరియా కమిటీలు ఉన్నాయి. ఈ స్పెషల్ ఏరియాలో దాదాపు .... మంది పార్టీ సభ్యులు ఉన్నారు. వీరిలో 70 శాతం భూమిలేని, పేద రైతాంగ వర్గాలు. దాదాపు 20 మంది మహిళలు. మహిళలను సాధ్యమయిన ప్రతీ మార్గంలోనూ ముందుకు తీసుకువెళ్లడానికి సంబంధించి, మనం మహిళా పార్టీ సభ్యులు సంఖ్యను పెంచేందుకు ప్రత్యేకంగా చొరవ చేయడం అవసరం. ... లక్షల చదరపు కిలోమీటర్ల ప్రాంతంలో 8 కోట్ల మంది ప్రజలకు నాయకత్వం వహిస్తున్న ఈ ఎస్ఏసీ ప్రస్తుతం రాజ్యాధికారానికి వ్యతిరేకంగా ఆయుధాలు పట్టిన ముఖ్యమైన కమిటీ. అందుకని మనకు మరింత మంది పార్టీ సభ్యులు అవసరం. ఇందుకోసం, మనం వృత్తి విప్లవకారులకు మాత్రమే కాక వృత్తిగా చేపట్టని వారికి కూడా పార్టీ సభ్యత్వం ఇవ్వాలి. గ్రామ స్థాయిలోనూ వృత్తి స్థాయిలోనూ పార్టీ కమిటీలు ఏర్పరచడం మీద శ్రద్ధ వహించాలి. అన్ని నాయకత్వ కమిటీలనూ కేవలం వృత్తిపర కార్యకర్తలతో మాత్రమే ఏర్పరచే విధానంలో మనం సడలకూడదు. స్థిరంగా ఉండాలి.

అంతేకాక, ఈ ఎస్ఏసీకి పట్టణ ప్రాంతాలలో పార్టీనీ పోరాటాలనూ నిర్మించడం మీద సరైన పట్టు లేదు. ఇది తీవ్ర సమస్యయ ఈ లోపాన్ని అధిగమించకుండా ప్రస్తుత పరిస్థితులలో మనం విప్లవ ప్రతీఘాతుకత మీద సమర్థవంతంగా పోరాడలేం. అందుకని మనం ఆలస్యం చేయకుండా నగరాలలోనూ పారిశ్రామిక ప్రాంతాలలోనూ బలమైన పార్టీ పునాదిని ఏర్పరిచే కర్తవ్యాన్ని ముందుకు తీసుకువెళ్లాలి.

2002 సంవత్సరం చివరిలో సీసీ పోరాట విస్తరణ అవసరాల దృష్ట్యా చత్తీస్‌గఢ్-జార్ఖండ్ సరిహద్దు రీజినల్ కమిటీ కింద విశేష, స్వతంత్ర శేరియాను పెంపొందించడానికి నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం, నిర్దిష్ట పథకాన్ని కూడా తయారు చేసారు. ఆ ప్రకారంగా ఈ జోన్‌లో పనీ పోరాటం

పురోగమిస్తూ ఉంది. అయితే ఈ జోన్ నుంచీ జిల్లా స్పెషల్ జోన్ ను ఏర్పరచడం సాధ్యం కాలేదు.

ఉత్తర బీహార్-ఉత్తరప్రదేశ్-ఉత్తరాఖండ్‌లు కలుపుకుని 3యూ పేరుతో మరో స్పెషల్ ఏరియాను ఏర్పరచం భారత విప్లవాభివృద్ధికి అత్యంత ముఖ్యమైన ఘటన.

పైన చెప్పినట్టుగా సైన్యం, ఎర్ర బేస్ ఏరియాల నిర్మాణ దృష్టితో బీహార్-బెంగాల్ (ఇప్పుడు బీహార్-జార్ఖండ్-బెంగాల్) స్పెషల్ ఏరియాను స్పషల్ ఏరియాగా ఎంపిక చేసాం. మన పనీ పోరాటంలో చాలా వరకూ దక్షిణ బీహార్‌లో పురోగమిస్తూ ఉంది. 1990 నుంచీ ఉత్తర బీహార్‌లో మన పనీ పోరాటం పురోగమిస్తూ ఉంది. ఈ పథకాన్ని అమలు చేయడంలో ఫలితాలు రావడంతో ఉత్తర బీహార్‌లో తూర్పు, కేంద్ర, పశ్చిమ భాగాలు వ్యవసాయ విప్లవ గెరిల్లా పోరాటానికి పెద్ద ఏరియాగా ఆవిర్భవించాయి. సెకండ్ సీసీతో విలీనం తరువాత, ముఖ్యంగా ఉత్తర బీహార్ , తూర్పు బీహార్‌లలో మన బలం అపారంగా పెరిగింది. ఇప్పటికి ఉత్తర బీహార్‌లో దాదాపు యావత్తు తూర్పు ప్రాంతం అంతటిలోనూ మనం పని చేస్తున్నాం.

ఉత్తర బూరీహార్‌లో క్రూరమైన పెద్ద భూస్వామ్య ప్రభువులకు వ్యతిరేకంగా జరుగుతున్న తీవ్రమైన విశాల వ్యవసాయ విప్లవ పోరాటం ఇప్పుడ తీవ్రతరమవుతున్నట్టు కనిపిస్తున్నది. చెరువులూ తోటలతో సహా వేలాది ఎకరాల భూమిని పెద్ద భూయజమానుల నుంచీ స్వాధీనం చేసుకున్నాం. ఈ క్రమంలో ఆత్మరక్షణా దళాలు, ఏరియా మిలీషియా దళాలు, ఎల్ఆర్‌జీఎస్లను మిలిటరీ నిర్మాణంగా ఏర్పరిచాం. ఇటీవల సైనిక నిర్మాణాలను ప్లటూన్ స్థాయికి తీసుకువెళ్లడానికి నిర్ణయించుకున్నాం. ఆయుధాలు స్వాధీనం చేసుకోవడం వంటి కార్యక్రమాలు, క్రూరమైన భూస్వామి ఇంటి మీద దాడులు కొన్ని ముఖ్యమైన దాడులు ఆంబుష్‌లూ అమలయాయి. జూలై నెలలో సిమ్రహానీ పోలీసు కాంపు మీద అద్భుతమైన దాడి జరిగింది. ఈ దాడిలో అనేక ఆయుధాలు మొదలయినవి స్వాధీనం చేసుకున్నాం. పోలీసులందరూ లొంగిపోయారు. వివిధ స్థాయిలలో విప్లవ రైతాంగ కమిటీలను కూడా ఏర్పరిచారు. మహిళా, విద్యార్థ, యువజన, మేధావి, సాంస్కృతిక రంగాలను పటిష్టం చేసే క్రమం కొనసాగుతున్నది. అంతేకాక, ఉత్తర బీహార్‌లో మౌలిక సమస్య, వరదలు మొదలయిన మరి కొన్ని కార్యక్రమాలు చేపట్టడానికి వేదిక రూపంలో ఒక సంస్థ కూడా ఏర్పడింది.

1996లో మన రెండో కేంద్ర మహాసభ వెలుగులో మనం మన పనిని దేశంలో ఇతర ప్రాంతాలకు విస్తరించడానికి ఒక పథకాన్ని అవలంబించాం. దాని ప్రకారంగా ఉత్తరాఖండ్‌లో (అంటే, కుమావాన్

ప్రాంతం) పనిని పురోగమింపజేయడానికి కృషి జరిగింది. ఈ సమయంలో ఉత్తరాఖండ్ లో గతంలో కేంద్ర టీంకు అనుబంధంగా ఉన్న కొందరు చురుకైన కార్యకర్తలు ఎంసీసీఐలో చేరారు. అందుకని పోరాటాన్ని చేపట్టి, దాన్ని నిలబెట్టడానికి అవకాశం ఎక్కువగా ఉన్న కొన్ని జిల్లాలను ఎంపిక చేసుకున్నప్పుడు మనం ప్రజాసైన్యం, బేస్ ఏరియాలు నెలకొల్పే లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఇక్కడ పనిని ముందుకు తీసుకువెళ్లడానికీ పోరాటం నిర్మించడానికీ ఒక నిర్దిష్ట పథకాన్ని అవలంబించాం. ఈ పథకం ప్రకారం, పని అభివృద్ధి కాసాగింది. విస్తరించసాగింది. కొంత పోరాటం జరిగిన చిన్న ప్రాంతాన్ని కూడా అవలంబించాం. ప్రచారం, పోరాటం, నిర్మాణం అనే ఈ మూడు క్రమాలలో నుంచీ వెళుతున్నప్పుడు మనం పార్టీ సెల్ తో ప్రారంభించవచ్చు. అంతిమంగా ఏరియా సబ్ జోన్ కమిటీలు, ఇప్పుడు జోనల్ కమిటీ ఏర్పరచవచ్చు. ఇటీవల జూన్ లో గొప్ప స్ఫూర్తితో జోనల్ కమిటీ మొదటి మహాసభ జరిగింది. పార్టీలో వివిధ స్థాయిలతో పాటుగా రెగులర్ గెరిల్లా దళం, ఎల్ఆర్జీఎస్ కూడా ఏర్పరిచాం. కొన్ని గ్రామాలు ప్రాంతాల ఆధారంగా విప్లవ రైతాంగ కమిటీ కూడా ఏర్పరిచాం. అంతేకాక, విద్యార్థి, యువజన, మహిళా, సాంస్కృతిక సంఘం వంటి వివిధ ప్రజాసంఘాలు కూడా ఉన్నాయి. ప్రస్తుతం పని ముందుకు సాగుతున్నది. ఏరియా మరింతగా సంఘటితం అవుతున్నది. గతంలో కంటే ఎక్కువ స్థాయిలో కొంత పోరాటం నిర్వహించే లక్ష్యాన్ని ఏర్పరుస్తున్నది.

ఈలోగా ఉత్తర బీహార్‌లో మన పనీ పోరాటం ఈ ప్రాంతానికి ఆనుకుని ఉన్న యూపీలో కొన్ని ప్రాంతాలకు విస్తరించసాగింది. ఆ తరువాత మనకు ఉత్తరాఖండ్లో లఖింపూర్, ఖేరీలలో కూడా మనకు సంబంధాలు ఏర్పడ్డాయి. అలాగే పిలిభిత్ ఏరియా. ఇక్కడ పని ప్రారంభమయింది.

ఈ పరిస్థితిలో కేంద్రకమిటీ ఉత్తర బీహార్‌లోనూ ఉత్తర యూపీ, ఉత్తరాఖండ్‌లోనూ పనిని, ఆ యావత్తు ప్రాంతంలోనూ సైన్యం, బేస్ ఏరియా ఏర్పరిచే అవకాశాన్ని గురించీ సమీక్షించింది. మన దృష్టిలో ఈ స్పెషల్ ఏరియాకు ఈ కింది లక్షణాలు ఉన్నాయి -

1. అనేక ప్రాంతాలలో వర్గ వైరుధ్యాలు తీవ్రంగా ఉన్నాయి. అందుకని వర్గ పోరాటం వేగంగా వ్యాపించవచ్చు.
2. ఈ ఏరియాలో జనాభా పల్చగా ఉంటారు. ఇది భారత రాజకీయాలను ప్రభావితం చేసే ఏరియా. మనం ఇక్కడ సాయుధ విప్లవ వెల్లువను ప్రారంభించగలిగితే, అది కేంద్ర,

కొంతవరకూ ఉత్తర, తూర్పు భారతం మీద గొప్ప ప్రభావం వేస్తుంది.

3. ఈ ప్రాంతం సీపీఎన్(మావోయిస్టు) నాయకత్వంలో తీవ్ర ప్రజాయుద్ధం జరుగుతున్న నేపాల్‌కు ఆనుకుని ఉన్నది.

అయితే 3యూ స్పెషల్ ఏరియా కింద ఉన్న యావత్తు ప్రాంతాన్నీ సమైక్యం చేయడం సాధ్యం కాలేదు. అందుకని మనం దీని మీద కేంద్రీకరించాలి. ఒక గడువు లోపుగా లక్ష్యం చేరుకోవడానికి స్థిరమైన కృషి చేయాలి.

ఈ స్పెషల్ ఏరియా కింద ఉత్తర బీహార్ జోనల్ కమిటీ కింద ఉన్న ప్రాంతంలో పని, పోరాటానికి సంబంధించి విస్తారమైన పెరుగుదల ఉన్నది. ఈ ప్రాంతం ఉత్తర బీహార్‌లో తూర్పు ప్రాంతం నుంచీ పశ్చిమ ప్రాంతం వరకూ, యూపీలో కొన్ని ప్రాంతాలను కలుపుకుని ఉంది. ఈ ప్రాంతంలో మన పెరుగుదల కోసం దీన్ని మూడు జోనల్ కమిటీ ఏరియాలుగా విభజించాలని నిర్ణయించాం. వాటి మీద ఒక రీజినల్ కమిటీని ఏర్పరచాలనుకున్నాం. ఇలా 3యూ ప్రాంతంలో కింది స్థాయిలో మనకు ఈ కింది పార్టీ కమిటీలు ఉన్నాయి -

1. ఉత్తర బీహార్ జోనల్ కమిటీ
2. ఉత్తరాఖండ్ జోనల్ కమిటీ
3. తూర్పూ ఉత్తర యూపీ సబ్ జోనల్ కమిటీ

**2. పశ్చిమ బెంగాల్**

ఇంతకు ముందు చెప్పినట్టుగా పశ్చిమ బెంగాల్‌లో 24 పరగణాల జిల్లా సోనార్ పూర్ పోలీసు స్టేషన్ పరిధిలో డీహీ గ్రామ ప్రాంతంలో మన గ్రామీణ పని మొట్టమొదటగా ప్రారంభమయింది. అందుకని సోనార్‌పూర్ అనుభవం నుంచీ పాఠాలు తీసుకుని మనం సుందర్‌బన్స్, 24 పరగణాలు హౌరా-హుగ్లీ, మాల్డా, బీర్భూం, కాంక్సా-బుడ్‌బుడ్ - బర్ద్వాన్‌లో ఆస్గ్రాం, మిడ్నాపూర్ , బంకూరా, పురూలియాలలో కొన్ని ప్రాంతాలలోనూ హౌరా-హుగ్లీ పారిశ్రామిక ప్రాంతాలలో కార్మికులలోనూ పనిని విస్తరించాం.

కోల్‌కత్తా నగర కమిటీని ఏర్పరచాలనీ హౌరా-హుగ్లీ పారిశ్రామిక ప్రాంతంలో ఒక కమిటీని ఏర్పరచాలనీ మన పర్స్పెక్టివ్. మనం పని చేస్తున్న ఇతర ప్రాంతంలో గెరిల్లాజోన్ అభివృద్ధి

చేయాలని మన పర్స్పెక్టివ్. ఇక్కడ మనం వివిధ జోన్‌లను ఏర్పరిచాం - 24 పరగణాలు, హౌరా-హుగ్లీ-మిడ్నాపూర్ జోన్, బర్ద్వాన్-బీర్భూం-నాడియా జోన్ మొదలయినవి. విప్లవ రైతాంగ ఉద్యమాన్నీ గెరిల్లా పోరాటాన్నీ నిర్వహించడానికి పనిని ప్రారంభించాం. ఆ తరువాత, మన పనిని మరింతగా విస్తరించే క్రమంలో మనం దినాజ్‌పూర్, డార్జిలింగ్, జల్పాయిగురి, అంటే ఉత్తర బెంగాల్ అరియాను మన పని పరిధిలోకి తెచ్చుకున్నాం.

పని పెంపొందే క్రమంలో నాయకత్వ సెక్షన్లతో వివిధ జోనల్ ఆర్గనైజింగ్ కమిటీలు, పశ్చిమ బెంగాల్ రాష్ట్ర కమిటీ ఏర్పరిచాం.

1975లో మనం దేశవ్యాప్తంగా ఆనాటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ అత్యవసర పరిస్థితి విధించింది. అయితే, 1970-71 తరువాత కాలంలో విప్లవ పోరాటం వెనక్కి తగ్గింది. అత్యవసర పరిస్థితి కాలంలో భారీ రాజ్య భీభత్సం ఉంటే కూడా సాయుధ వ్యవసాయ విప్లవం కాంక్షాలో రేగసాగింది. ఆ తరువాత జనతా పార్టీ అధికారంలోకి రావడం, పశ్చిమ బెంగాల్‌లో వామపక్ష ప్రభుత్వం ఏర్పడడంతో, అంటే 1977-78 మధ్య కాలంలో 24 పరగణాలలో సుందర్‌బన్స్ ఏరియాలో కొంత మేరకు విప్లవ రైతాంగ పోరాటం తీవ్రతరమయింది. అయితే ఆ తరువాత మనం శత్రువు చుట్టివేత అణిచివేత క్యాంపెయిన్‌ను తగినంతగా ప్రతిఘటించలేకపోయాం. ఈ పోరాటం కూడా పురోగమించలేకపోయింది. ఈ కాలంలో మన పని ప్రత్యేక తేదీలలో కొన్ని సందర్భాలను పాటించడానికీ కొన్ని తేలికపాటి కార్యక్రమాలను నిర్వహించడానికీ పరిమితమయింది. దీని అనివార్య ఫలితంగా పోరాటాన్ని నివారించే మనస్తత్వం, యాంత్రిక పని పద్ధతులూ స్దబ్ద స్థితిలో ఇరుక్కుపోవడం ముఖ్య సమస్యలుగా ఆవిర్భవించాయి.

ఆ తరువాత కాలపు చరిత్ర, దక్షిణ్దేశ్ మొదటి సంచికలో చెప్పినట్టుగా, ఆనాటి పశ్చిమ బెంగాల్ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బా సాయుధ వ్యవసాయ విప్లవ నిర్మాణానికి ఎంసీసీ మౌలిక పంథాను ఆచరణలో పెట్టకపోవడమే. సీసీ నుంచీ బా-భ ముఠాను బహిష్కరించిన తరువాతనే పశ్చిమ బెంగాల్‌లో పరిస్థితి మారింది.

2002లో బా నాయకత్వంలో ఉన్న పశ్చిమ బెంగాల్ రాష్ట్ర కమిటీ రద్దయింది. దాని స్థానంలో నూతన తాత్కాలిక కమిటీ ఏర్పడింది. ఆ తరువాత 2003 జనవరిలో ఎంసీసీఐ ఆర్‌సీసీఎంతోనూ 2003 మేలో సెకండ్ సీసీతోనూ ఐక్యం కావడంలో నిర్మాణం పటిష్టమయింది. 2003 జులైలో

పశ్చిమ బెంగాల్ రాష్ట్ర కమిటీ మహాసభ విజయవంతంగా జరిగింది. ఆ తరువాత నూతన ఎస్‌సీని ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీ రూపొందించుకున్న పథకం ప్రకారం ఇటీవల నాలుగు జోనల్ కమిటీలు ఏర్పడ్డాయి. అవి -

1. హౌరా-హుగ్లీ-మేదినీపూర్ జోనల్ కమిటీ

2. బర్ద్వాన్-బీర్ భూం-నాడియా-ముర్షిదాబాద్ జోనల్ కమిటీ

3. ఉత్తర బెంగాల్ జోనల్ కమిటీ

4. గ్రేటర్ కోల్‌కత్తా నగర కమిటీ (జోనల్ కమిటీతో సమానం) మొదలయినవి.

ఈ కమిటీలకు తోడుగా హౌరా-హుగ్లీ పారిశ్రామిక ఏరియా పార్టీ కమిటీ కూడా ఉంది.

ప్రతీ జోనల్ కమిటీ కిందనూ కొన్ని సబ్ జోనల్, ఏరియా కమిటీలూ, సెల్స్ ఉన్నాయి. ఈ కమిటీలు ఇటీవలి కాలంలో కొంత పోరాటం చేపట్టాయి. ఈ కమిటీల నాయకత్వంలో కొన్ని ఆత్మరక్షణ దళాలు, ప్రజా మిలీషియా, ఎల్‌ఆర్‌జీఎస్ మొదలయినవీ, కేకేసీ గ్రామ, ఏరియా స్థాయి కమిటీలూ ఏర్పడ్డాయి. ప్రతీఘాతుక శత్రువులను నిర్మూలించడానికి కొన్ని విజయవంతమైన చర్యలూ కార్యక్రమాలూ కూడా విజయవంతంగా జరిగాయి. వీటితో పాటుగా ప్రజా సంఘాల ద్వారా ప్రజా ఉద్యమాల కార్యక్రమాలు కూడా జరిగాయి.

ఇటువంటి పరిస్థితిలో పశ్చిమ బెంగాల్ కోసం కొన్ని ముఖ్యమైన పథకాలు రూపొందించాం. అత్యంత అవకాశం ఉన్న ప్రాంతంలో తక్షణం పోరాటం చేపట్టాలని నిర్ణయమయింది. రాష్ట్రంలో స్థిరమైన పోరాటం నిర్వహించడానికి మన వ్యూహాత్మక ప్రాంతం, అందుకోసం మనం చేపట్టవలసిన కర్తవ్యాలూ కూడా కూడా ఎంతో కొంత నిర్ణయమయాయి. అయినప్పటికీ యాంత్రిక పని విధానం, యాంత్రిక ఆలోచనా స్థిరమైన పట్టుదల లేకపోవడం, స్తబ్దతను బద్దలు చేయవలసి రావడం పశ్చిమ బెంగాల్‌లో ముఖ్య సమస్య కాసాగింది.

### 3. అస్సాం - త్రిపుర

భౌగోళికంగా కష్టతరంగా ఉండి, ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడి ఉండి, సామాజికంగా స్వయంనిర్ణయం కోసం పోరాడే ఆత్రుతలో ఉండి, ఆయుధాలు చేపట్టిన ఈ ప్రాంతం సామ్రాజ్యవాదానికీ భూస్వామ్యానికీ వ్యతిరేకంగా సాయుధ వ్యవసాయ విప్లవ గెరిల్లా పోరాటాన్ని

ప్రారంభించడానికీ నిలబెట్టడానికీ  అత్యంత అనుకూలంగా ఉంది. ఈ పర్స్పెక్టివ్‌తోనే ప్రారంభం నుంచీ మన సంస్థ వ్యూహాత్మక ప్రాంతాలన్నింటిలోకీ ఈ ప్రాంతాన్ని మొట్టమొదట ప్రాధాన్యత కలిగిన ప్రాంతంగా ఎంపిక చేసింది. భారతదేశంలో అన్ని ఈశాన్య రాష్ట్రాల ప్రత్యేక సామాజిక లక్షణాలూ, ఎర్ర చైనా సమీపంలో ఉండడం కూడా మనం ఈ ప్రాంతానికి మొదటి ప్రాధాన్యతను ఇవ్వడానికి ప్రేరేపించింది. ఈ పునాది మీద మనం ఎంపిక చేసిన అత్యుత్తమ విప్లవకారులలో కొందరిని ఇక్కడికి పంపించాం. త్రిపుర స్థానిక నాయకులలో ముగ్గురు అమరులు కూడా అయారు. అయితే, మనం వెంటనే అనుకూల ఫలితాలు సాధించలేకపోయాం. ఇందుకు అనేక కారణాలు ఉన్నాయి. అయితే, ప్రజలతో సమైక్యం కావడానికి ఓపికగా పని చేసి చిన్నవో పెద్దవో వారి సమస్యలు తీసుకుని ఏదో ఒక రకమైన ఉద్యమాన్ని పెంపొందించకుండా మనం పోలీసు, సాయుధ బలగాలు చేపట్టిన విస్తృతమైన చుట్టివేత అణిచివేత క్యాంపెయిన్‌ను ఎదుర్కోవలసి వచ్చింది. ఇది  ప్రధాన కారణం. అందుకని మనం తక్షణం అనుకూల ఫలితాలు సాధించలేకపోయాం.

మనం చూస్తున్న పద్ధతులలో పనిని అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం కనిపించక మనం కొద్ది మందిని మినహా అనేక మంది కేడర్‌ను ఉపసంహరించుకున్నాం. వారిని వేరే ప్రాంతాలలో నియమించాం.

గత పనిని సమీక్షించుకుని, పాఠాలు తీసుకుని సీసీ మరోసారి అక్కడ 1990లో పని ప్రారంభించింది. అస్సాంను మూడు భాగులగా విభజించింది - అప్పర్ అస్సాం, లోయర్  అస్సాం, బారక్  వేలీ. బారక్  వేలీకీ అస్సాంలో కచర్  ప్రాంతానికీ ఆనుకుని ఉన్న త్రిపురలో ప్రాంతాలను కలిపి మరో ప్రాంతాన్ని ఏర్పరచుకుందామని మనం భావించాం. గత అనుభవాల నుంచీ, ఇతర జాతిలో మన పని అనుభవం నుంచీ నేర్చుకుని వాటిని అస్సాంకు అన్వయించాం. మంచి ఫలితాలు సాధించాం. లోయర్  అస్సాంలో అనేక జిల్లాలలో సంస్థ స్థిరమైన పట్టుతో అభివృద్ధి కాసాగింది. క్రమేపీ కొందరు స్థానిక యువజనులు మన సంస్థలో పీఆర్‌లుగా క్రియాశీలంగా తయారయారు. స్థానిక కమిటీలు, కేకేసీలు, ఆత్మరక్షణా దళాలు, ఏరియా స్థాయి ప్రజా మిలీషియా దళాలు, ఎల్‌ఆర్‌జీఎస్‌లూ రూపొందసాగాయి. క్రూరమైన వడ్డీ దోపిడీ, భూస్వామ్య పీడనలు ప్రారంభమయాయి. ఈ పోరాటాన్ని భాష, బోధనా, సంస్కృతి వంటి సమస్యలతోనూ జాతి సమాన హక్కు, సమాన హోదాల సమస్యలతోనూ ముడిపెట్టే క్రమం ప్రారంభమయింది. అలాగే దొంగతనం, బందిపోటుతనాలకు వ్యతిరేకంగానూ అత్యాచారం వంటి సామాజిక దురాచారలకు వ్యతిరేకంగానూ పోరాటం ప్రారంభమయింది. ఈ పోరాటాల క్రమంలోనే మన కామ్రేడ్  ముకుల్ వడ్డీ వ్యాపారులూ గూండా శక్తుల దాడిలో అమరుడయాడు.

ఈ నష్టానికి ప్రతీకారం తీర్చుకోవడానికి మనం చర్య తీసుకున్నాం. దీంతో పోరజల ఉత్సాహం మరింతగా పెంపొందింది.

ఇప్పుడు మనకు మహాసభలో ఎన్నుకున్న జోనల్ కమిటీ ఉంది. ఇందులో రెండు సబ్ జోనల్ కమిటీలు నాలుగు ఏరియా కమిటీలతో పార్టీ వ్యవస్థ ఉంది. సైనిక నిర్మాణంలో భాగంగా, మనకు ఆత్మరక్షణా దళాలు, ప్రజా మిలీషియా దలాలు రెండు ఎల్ఆర్జీఏస్లూ ఏర్పరిచాం. అలాగే గ్రామ, ఏరియా స్థాయిలలో కేకేసీలు ఉన్నాయి. ప్రజా సంఘాల నిర్మాణ వ్యవస్థ, మహిళా సంస్థ, విద్యార్థి, యువజన సంస్థ, సాంస్కృతిక సంస్థ, ప్రతిఘటనా వేదిక వంటి సంస్థ ఉన్నాయి. అయితే, ఈ ప్రజా సంఘాల పరిస్థితి కోరుకున్నంత మంచిగా లేదు.

2004 జనవరిలో మన పోరాటాన్ని ముందుకు తీసుకువెళ్లడంలో భాగంగా, ఎస్డీఏస్తో కలిసి మన ఎల్ఆర్జీఏస్ ఫోరెస్ట్ సెక్యూరిటీ గార్డుల నుంచీ నాలుగు రైఫిళ్లు, ఒక స్టెన్ గన్నూ గుంజుకున్నాయి. అస్సాంలో మావోయిస్టు సంస్థ నుంచీ ఆ జాతి స్థానిక నాయకత్వం నిర్వహించిన ఈ ఘటన ముఖ్యమైనది. ఈ ఘటనతో ప్రభావితమై ఉల్ఫా శుభాకాంక్షలు పంపింది. ఉమ్మడి శత్రువుకు వ్యతిరేకంగా కలిసి పోరాడదామంటూ ప్రతిపాదించింది. మన స్వంత స్వతంత్ర ఈ శక్తులతో స్నేహపూర్వ సంబంధాలు పెంపొందించుకోవడం సాధ్యమని ఇది రుజువు చేసింది.

త్రిపురలో మనకు పెద్దగా పని లేదు. కొద్ది మంది బలమైన సానుభూతిపరులూ కొన్ని పరిచయాలూ ఉన్నాయి. ఈ ప్రారంభ విజయం తరువాత, మన తరువాతి అడుగు, ఇంకా తీసుకోవలసినది ఏమంటే, నెరవేర్చవలసిన ముఖ్యమైన అవసరమైన కర్తవ్యం. పోరాటాన్ని అభివృద్ధి చేయడం, దాన్ని నిలబెట్టుకోవడం, గెరిల్లా జోన్గా పెంపొందించడం. ఇందుకోసం, సమయబద్ధంగా పథకాలు అమలు చేసే పద్ధతి అవలంబించడం ముఖ్యం. సమయాన్ని నిర్దిష్టంగా చెప్పాలి. ఇలా పార్టీ, సైన్యం, కేకేసీ, ఇతర ప్రజా సంఘాలను పటిష్టం చేయడం మీద నొక్కి చెప్పవలసిన అవసరం ఉంది. అదే సమయంలో పోరాట ప్రాంతాన్ని విస్తరించాలి.

**4. ఒరిస్సా**

ఇది భారతదేశంలో వెనుకబడిన రాష్ట్రాలలో ఒకటి. ఇక్కడ చాలా వరకూ చరించలేని కొండలు, అడవులూ ఉంటాయి. ఈ రాష్ట్రంలో అత్యంత పేదరికం, ప్రభుత్వ నిర్లక్ష్యం ఉన్నాయి. ఇక్కడ కటక్, జగత్సింగ్పూర్ మొదలయిన జిల్లాలలో మన పని ప్రారంభమయింది. ఈ జిల్లాల నుంచీ

కొందరు పీఆర్‌లు ముందుకు వచ్చారు. కొందరు కార్యకర్తలను నోవాపారా, బోలాంగిర్ మొదలయిన ప్రాంతాలలో పని ప్రారంభించడానికి పంపించాం. ఆ తరువాత కాలంలో సంబల్‌పూర్ , డియోగఢ్ , మయూర్‌భంగ్, కియోన్‌ఝర్, సుందర్‌గఢ్ మొదలయిన జిల్లాలలో పని ప్రారంభమయింది. ఈలోగా, సంబల్‌పూర్ జియోగఢ్ ప్రాంతంలో పోరాటంలో వర్గ శత్రువును నిర్మూలించడం, శత్రువు నుంచీ ఆయుధాలు గుంజుకోవడం వంటి కొంత కార్యక్రమం విజయవంతంగా నడిచింది. ఈ రకంగా మన పని మైదానాలకూ అటవీ ప్రాంతాలకూ కూడా విస్తరించింది. ప్రస్తుతానికి రాష్ట్ర ఆర్గనైజింగు కమిటీ ఇక్కడ పని చేస్తున్నది. కొన్ని ఏరియా కమిటీలు కింద పని చేస్తున్నాయి. కొన్ని ప్రాంతాలలో కొన్ని కేకేసీ యూనిట్లు గ్రామ స్థాయిలో పని చేస్తున్నాయి. డియోగఢ్-సంబల్‌పూర్ ప్రాంతంలో ఎల్‌ఆర్‌జీఎస్ ఏర్పరిచాం. దీనికి తోడుగా మహిళలలో, విద్యార్థి, యువజనులు, సాంస్కృతిక కార్యకర్తలు, మేధావులలో కృషి చేయడం కోసం ప్రజా సంఘాలు ఉన్నాయి. ప్రతిఘటన వేదిక వంటి సంస్థ కూడా ఇక్కడ పని చేస్తున్నది.

### 5. పంజాబ్

పంజాబ్‌కు సామ్రాజ్యవాదం, భూస్వామ్య రాజులు, నవాబులకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేసిన మహత్తర వారసత్వం ఉన్నదని మనకు తెలిసిన విషయమే. అందుకని ఇవాళ దేశంలో రేగుతున్న ప్రజాయుద్ధ నక్షలో పంజాబ్ ఒక ముఖ్యమైన స్థానం ఆక్రమించుకుంది. ముఖ్యంగా దళారీ పాలక వర్గాలు హరిత విప్లవ విజయం గురించి బూకరిస్తున్నప్పుడు, పంజాబ్‌లో మావోయిస్టు పార్టీ, విప్లవ పోరాటం పెరగడం, విస్తరించడం భారత విప్లవం మీద గొప్ప ప్రభావం ఉన్న పరిణామం.

పంజాబ్‌లో ఆర్‌సీసీఐ(మావోయిస్టు) విప్లవ కృషి చేస్తున్న విషయం మనకు తెలిసినదే. నాలుగు జిల్లాలలో కొంత వరకూ తీవ్రంగా పని ఉన్నది. మరొక అన్ని జిల్లాలలో కొంత ప్రభావం వేయగలిగేటంత పని ఉన్నది. ఇప్పుడు ఈ గ్రూపుతో ఎంసీసీ ఐక్యమై ఎంసీసీఐ ఆవిర్భవించడంతో పంజాబ్ రాష్ట్ర కమిటీ ఏర్పడింది. అక్కడి సామాజిక ఆర్థిక పరిస్థితుల గురించి అవగాహన ఉండి, పంజాబ్ నిర్దిష్టతల ప్రకారం ఉద్యమాలను నిర్మించి, నడిపించగల అనుభవం కొంత ఉన్న ఆ రాష్ట్ర నాయకత్వ కామ్రేడ్స్ కొందరితో ఈ కమిటీ ఏర్పడింది. ఈ కమిటీ కింద, కొన్ని ఏరియా కమిటీలు, కొన్ని సెల్స్ రూపంలో పార్టీ నిర్మాణ వ్యవస్థ ఉన్నది. అంతేకాక, కొన్ని జిల్లాలలో కార్మిక రైతాంగ ప్రజానీకంలో పార్టీ చెప్పుకోతగ్గ ప్రభావం వేసింది. అలాగే బలమైన రైతాంగ కార్మిక

నిర్మాణం పని చేస్తున్నది. ... వేదిక పేరుతో ప్రజా సంఘం బహుళంగా తెలుసు. విస్తృతమైన ప్రభావం ఉన్నది. అలాగే మహిళలు, యువజనులు, మేధావులలో పని చేస్తున్న కొన్ని ప్రజా సంఘాలు కూడా ఉన్నాయి. పట్టణ కార్మికులలో పని చేసేందుకు కృషి జరుగుతున్నది. అయితే  ఇంకా ఫాక్టరీలో కార్మికుల సంఘం అంటూ ఏర్పరచలేదు. అలాగే విద్యార్థులలో కూడా ఎటువంటి పనీ చేయలేకపోయాం.

పంజాబ్‌లో విప్లవ పోరాటాన్ని నిర్మించడం, వ్యాపింపజేయడం అన్న సమస్య మీద మనం *పంజాబ్ లో సాయుధ విప్లవం కానీ సాయుధ పోరాటం కానీ ఉండదు,* కొన్ని ప్రజా ఉద్యమాలు మాత్రమే *ఉంటాయి* అన్న ఆలోచనను ఎదుర్కొంటూ పురోగమించాలి. ఈ ఆలోచనతో మనం తీవ్రంగా పోరాటం చేయాలి. మన అవగాహన ప్రకారం పంజాబ్‌లో పెట్టుబడిదారీ విధానం పేరుతో జరిగిన పరిమాణం ఏదైనా కానీ వక్రీకరించిన పెట్టుబడిదారీ విధానం. వివిధ రూపాలలో అక్కడ అర్ధ భూస్వామ్య పునాది ఇంకా ఉన్నది. నిజానికి, రైతాంగానికి భూమి సమస్య ఇంకా పరిష్కారం కాలేదు. రైతాంగంలో భూమి కోసం బలమైన ఆకాంక్ష ఉంది. మన దృష్టిలో పంజాబ్‌లో వక్రీకరించిన పెట్టుబడిదారీ విధానం కొంత వరకూ అభివృద్ధి చెందింది. కానీ అర్ధ భూస్వామ్య ఉత్పత్తి విధానం ఇంకా ప్రభావాన్నీ అదుపునూ కొనసాగిస్తున్నది.

అందుకని, పంజాబ్ రాష్ట్రంలో నిర్దిష్ట ఆర్థిక రాజకీయ సామాజిక అంశాలను పరిగణనలోకి తీసుకుని, దీర్ఘకాలిక ప్రజాయుద్ధ వ్యూహంలో భాగంగా, సాయుధ పోరాటాన్ని అభివృద్ధి చేయడం వ్యాపింపజేయడం సాధ్యం. ఈ శ్లేషణ ప్రకారం మనం పంజాబ్‌లో పని కోసం పథకం రూపొందించాం. పంజాబ్ నిర్దిష్టత ప్రకారం, ప్రజా ఉద్యమాలనూ విప్లవ ఉద్యమాలనూ అభివృద్ధి చేసే కార్యక్రమంతో ఇది ప్రారంభమవుతుంది. సాయుధ పోరాటానికి విశాల ప్రాంతాన్ని ఏర్పచడం ద్వారా సాయుధ పోరాట కార్యకలాపాలనూ లోకల్ రెగులర్ గెరిల్లా స్క్వాడ్స్ (ఎల్ఆర్‌జీఎస్)నూ క్రమేపీ పెంపొందిస్తాం. దీన్ని తక్షణ లక్ష్యంగా తీసుకుని పంజాబ్‌లో ... ప్రాంతాన్ని వ్యూహాత్మక ప్రాంతంగా నిర్మించి, పోరాటాన్ని నిలబెట్టాలని నిర్ణయించాం. ఈలోగా కొంతవరకూ విస్తృతమైన ప్రజా పునాది ఉన్నది. ఇప్పటివరకూ కొన్ని పోరాటాలు చేసాం. ఇటువంటి ప్రాంతంలో ఒక ఎల్ఆర్‌జీఎస్ ఏర్పడింది. దాని సంఖ్యరీత్యా బలం పెంచడానికి నిర్ణయం తీసుకున్నాం.

అయితే వృత్తి విప్లవకారులు లేకపోవడం మనకు ముఖ్య సమస్యగా ఉంది. అందుకనే మనం

ప్రస్తుతం పీఆర్ మనస్తత్వాన్ని పెంపొందించడానికి పీఆర్‌లను అభివృద్ధి చేసుకోవడానికి అత్యంత శ్రద్ధ వహిస్తున్నాం. అనుకూల ఫలితాలు ప్రారంభమయాయి. అంతిమంగా, పంజాబ్ నిర్దిష్ట పరిస్థితిలో సాయుధ పోరాటాన్ని ఏ రకంగా ముందుకు తీసుకువెళ్లాలో, దీన్ని దేశంలో అఖిల భారత పార్టీ అవలంబించిన యావత్తు దీర్ఘకాలిక ప్రజాయుద్ధ వ్యూహంలో భాగంగా ఎలా సమన్వయించాలో నిర్ణయించాలి. దీనికి ఆచరణాత్మక రూపం అందించడం భారత దేశంలో కమ్యూనిస్టు విప్లవకారుల ముందు ఉన్న సవాలు. విప్లవకారులందరూ ఆమోదించవలసినది.

6. ఢిల్లీ

ఇది దేశ రాజధాని. పాత, కొత్త భారత, విదేశీ, డబ్బు సంచుల దోపిడీ పాలక వర్గాలకు కేంద్రం. ఇది దేశంలో పాత, కొత్త కళా రూపాలకు కూడా కేంద్రం. ప్రతీఘాతకుల ఈ బలమైన ఛేదించలేని కోట మీద విప్లవకారులు కన్ను వేయకపోవడం వారి ఏకపక్షత్వాన్ని తెలియజేస్తున్నది. అందుకని ఢిల్లీని తెలుసుకోవడానికీ అక్కడ విప్లవ కృషి చేయడానికీ నిన్ను నువు తెలుసుకో, నీ శత్రువును తెలుసుకో అన్న గతితార్కిక నియమం విప్లవకారులకు అవసరం. అప్పుడు వాళ్లు అవకాశం ఉన్న సమయంలో ఈ కోటలోకి చొచ్చుకుపోగలుగుతారు. ఢిల్లీ భారతదేశ రాజధాని కావడం వల్లనూ, కేంద్ర స్థాయిలో దేశవ్యాప్తంగా అధికారం గుంజుకోవడానికి సంబంధించినది కావడం వల్లనూ, కచ్చితమైన రహస్య పని పద్ధతులకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ మన పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేయడం మన యావత్తు పనికీ మౌలిక ముందు షరతు.

ఇవాళ కూడా ఢిల్లీలోనూ దాని చుట్టూతానూ భూస్వామ్య ప్రభావం ఉంది. ప్రజలు అత్యంత క్రూరమైన భూస్వామ్య అత్యాచారాలు, దోపిడీల కింద నలిగిపోతున్నారు. ఈ ప్రాంతంలో బూర్జువా అభివృద్ధి భూస్వామ్య ఆధిపత్యంతోనూ సంప్రదాయంతోనూ ముడిపడి ఉండి, అత్యంత విషపూరిత రూపం తీసుకుంది.

ఢిల్లీలో మన పని కార్మికవర్గం మీద ఆధారపడి ఉంది. మనం కార్మికవర్గంలో పార్టీ కృషిని అంతగా వ్యాపింపచేయలేకపోయినప్పటికీ కార్మికులలో మనకు ఇంకా పార్టీ సెల్స్ ఉన్నాయి. అలాగే కార్మికులలో కార్మిక సంఘం కూడా ఉంది. నిజానికి మనం కార్మికులలోనూ కొన్ని ఫాక్టరీలలోనూ కార్మికోద్యమం చేస్తున్నాం. ఇక్కడ మనకు నగర కమిటీ (జోనల్ కమిటీతో సమానమైనది) ఉంది. అలాగే, అనేక ప్రజా సంఘాల రాష్ట్ర కమిటీలు కూడా చురుకుగా ఉన్నాయి. అన్నింటి కంటే ముఖ్యంగా

ఇటీవల మహాసభ ద్వారా ఢిల్లీ నగర (జోనల్) కమిటీని ఏర్పరుచుకున్నాం. దీనికి తోడుగా, అఖిల ఢిల్లీ స్థాయిలో యువజన సంఘాన్ని ఏర్పరిచాం.

ఇక్కడి నుంచీ పొరుగున ఉన్న హర్యానా, రాజస్తాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన జిల్లాలలో కొన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

7. ఉత్తరప్రదేశ్-మధ్యప్రదేశ్-రాజస్తాన్ సరిహద్దు ప్రాంతం

ఈ ప్రాంతంలో మనకు జోనల్ ఆర్గనైజింగు కమిటీ ఉంది. ఇది చాలా ప్రాథమిక దశలో ఉంది.

తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర, హర్యానా మొదలయినవి.

తమిళనాడు - మనం కొన్ని పరిచయాల ద్వారా గడచిన ఐదు సంవత్సరాలుగా తమిళనాడులో మన పని కొనసాగిస్తున్నాం. ముఖ్యంగా పాదుకొట్టయ్, ఆరంగ్‌టంగి, దిండిగల్, మధురై, ధర్మపురి జిల్లాలలో కొంత పెరుగుదల ఉన్నది. విద్యార్థులు, రైతాంగం, కార్మికులలలో కొన్ని సంబంధాలు ఏర్పడ్డాయి. వారిలో నుంచీ వృత్తి విప్లవకారులనూ, ప్రజా మిలీషియానూ సంఘటితం చేయడానికి కృషి జరుగుతున్నది. ఇక్కడ పని జోనల్ కమిటీ (నిర్మాణపరమైన) నేతృత్వంలో జరుగుతున్నది. తొమ్మిది మంది సభ్యుల ప్రజా మిలీషియా కూడా ఇక్కడ ఏర్పడింది.

కర్నాటక - కర్నాటకలో గడచిన ఐదు సంవత్సరాలుగా వివిధ ప్రాంతాలలో మనం కొన్ని పరిచయాలు సంపాదించాం. బెంగుళూరు, గడక్, బెల్గాం, వాయువ్య ప్రాంతంలో కొన్ని చోట్లా రైతాంగం, విద్యార్థి, యువనులలో కొన్ని సంబంధాలు ఉన్నాయి. ఇక్కడ కూడా జోనల్ కమిటీ (నిర్మాణపరమైన) నేతృత్వంలో పని జరుగుతున్నది. ఏడుగులు సభ్యులతో ప్రజా మిలీషియా ఉంది.

మహారాష్ట్ర - ముంబయి, కొత్త ముంబయి, మరాట్వాడా, మహారాష్ట్రలో షోలాపూర్‌లలో గడచిన ఐదు సంవత్సరాలుగా మనకు విస్తృతమైన సంబంధాలు ఉన్నాయి. రైతాంగం, విద్యార్థి, మేధావులలో మన సంబంధాల నిర్మించుకోవడం, విస్తృతం చేసుకోవడం ద్వారా ఇక్కడ పార్టీ పనిని ముందుకు తీసుకువెళ్లడానికి కృషి జరుగుతున్నది. ఇక్కడ అనేక పార్టీ సెల్స్ ఏర్పరచి వాటి ద్వారా పార్టీ పనిని నిర్దేశిస్తున్నాం.

హర్యానా - గడచిన నాలుగు సంవత్సరాలుగా హర్యానాలో కొన్ని ప్రాంతాలలో సంబంధాలు

కొనసాగించడం ద్వారా మనం పని చేస్తున్నాం. ఇక్కడ మనకు రైతాంగం, కార్మికులు, విద్యార్థి, యువజన, మేధావి వర్గాలలో సంబంధాలు ఉన్నాయి. ఫరీదాబాద్ , రోహటక్ , హిస్సార్ , సోనేపట్ మొదలయిన జిల్లాలలో ఏరియా కమిటీ ద్వారానూ కొన్ని సెల్స్ ద్వారానూ మన పనిని విస్తరించడానికి కృషి చేస్తున్నాం.

**పట్టణ పనికి సంబంధించి**

పట్టణాలు శత్రువుకు బలమైన కేంద్రాలని మనకు తెలుసు. అంటే, పట్టణాలు సామ్రాజ్యవాదానికీ భూస్వామ్యానికీ దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ □ధానానికీ బలమైన కేంద్రాలు. శత్రువు ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, సైనిక అధికారానికి నగరాలు మౌలిక కేంద్రాలు. పట్టణాలతో పోల్చుకుంటే శత్రువు గ్రా□ణ ప్రాంతాలలో సాపేక్షికంగా బలహీనంగా ఉన్నాడు. □ప్లవంలో అగ్రగా□ కార్మికవర్గం కూడా పట్టణాలలోనే ఉంటుంది. భారతదేశంలో నూతన ప్రజాస్వా□క □ప్లవాన్ని పరిపూర్తి చేసి, ప్రజల ప్రజాస్వా□క నియంతృత్వాన్ని నెలకొల్పినప్పుడు మాత్రమే కార్మికవర్గం, దాని అగ్రగా□ సంస్థా, అంటే, కమ్యూనిస్టు □ప్లవ సంస్థ, లేక పార్టీ దాని అంతిమ □జయానికి, అంటే, కార్మికవర్గ నియంతృత్వాన్ని నెలకొల్పడం ద్వారా వర్గ రహిత, దోపిడీ రహిత సమాజాన్ని నిర్మించడం కోసం జరుగుతున్న పోరాటాన్ని □జయవంతం చేయగలవన్న హా□ ఇవ్వగలవు. ఇందుకోసం అది గ్రా□ణ ప్రాంతంలో సాయుధ వ్యవసాయ □ప్లవ గెరిల్లా పోరాటానికీ దీర్ఘకాలిక ప్రజాయుద్ధానికీ నాయకత్వం వహించాలి. వ్యవసాయ □ప్లవ గెరిల్లా పోరాటానికీ లేదా దీర్ఘకాలిక ప్రజాయుద్ధానికీ నాయకత్వం వహించే కర్తవ్యం కేవలం రైతాంగం కర్తవ్యం మాత్రమే కాదనీ పట్టణ కార్మికులు, □ద్యార్థులు, మేధావులు, పట్టణాలలో □ధ ప్రజల బాధ్యత అనీ స్పష్టం అవుతుంది. మన పోరాటానికి గ్రా□ణ ప్రాంతాన్ని కేంద్రం చేసుకోవడం అన్న సమస్య ఇక్కడే ముందుకు వస్తుంది. అయితే, పట్టణ పనికి తక్కువ శ్రద్ధ వహించాలని దీని అర్థం కాదు. నిజానికి ఈ పనికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్న □ధానాన్ని మనం ప్రకటించి ఉన్నాం. 1969లో మన మౌలిక డాక్యుమెంటు, భారత □ప్లవంలో వ్యూహం ఎత్తుగడలు లో ఉన్న దృక్పథం ఇదీ - *గ్రా□ణ ప్రాంతంలో □ప్లవం యుద్ధాన్ని నిర్మించడం, ప్రజా సైన్యాన్ని నెలకొల్పడం, ఎర్ర బేస్ ఏరియాలు నెలకొల్పడం కేవలం రైతాంగం, గ్రా□ణ ప్రజానీకం నిర్వహించవలసిన కర్తవ్యం మాత్రమే కాదు. పట్టణాల నుంచీ కార్మికులు, □ద్యార్థులు, యువజనులూ ఆర్గనైజర్ల రూపంలోనూ సైనికుల రూపంలోనూ ఈ కర్తవ్యంలో పాలు పంచుకోవాలి.* పట్టణంలో కార్మికవర్గం, పార్టీ, డబ్బులు వసూలు చేయడం, ఆయుధాలు మందులు,

ఆహార వస్తువులు, ఇతర ప్రాంతాలను గ్రామీణ ప్రాంతానికి అందించేందుకు సహాయపడే కర్తవ్యానికి తోడుగా శత్రు బలగంలో అత్యధిక భాగాన్ని యుద్ధంలోకి దింపి, శత్రు సైనిక చర్యలలో ఆటంకాలు సృష్టించే లక్ష్యంతో ఎర్ర ప్రతిఘటనా పోరాటాన్నీ విప్లవ పోరాటాన్నీ కొనసాగించాలి. శత్రు సైనికుల వాహనాల మీదనూ వారి రవాణా వ్యవస్థ మీదనూ నిరంతరం ఆంబుష్ లు నిర్వహించడం, వారి కమ్యూనికేషన్ లనూ సరఫరా వ్యవస్థనూ బలహీనపరచడం, సైనిక కాంపుల మీదనూ ఆయుధాల ఫాక్టరీల మీదనూ సరఫరా డిపోల మీదనూ దాడులు చేయడం వారికి ఉన్న ముఖ్యమైన కర్తవ్యం. ఇలా చేయకపోతే, శత్రువు తన బలగాలన్నింటినీ గ్రామీణ ప్రాంతానికి పంపిస్తాడు. ఇది విప్లవానికి హానికరంగా ఉంటుంది.

కార్మికవర్గానికీ అలాగే పట్టణాలలో ఉండే విద్యార్థులు, యువజనులు, ఉపాధ్యాయులు, ఆచార్యులు, వైద్యులు, న్యాయవాదులు, ఇంజినీర్లూ, పాత్రికేయులూ సాహిత్యకారులూ ఉద్యోగినులు, డ్రైవర్లూ, క్లీనర్లు, చిన్నపాటి దుకాణదారులు, దుకాణ సహాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు మొదలయిన వివిధ పెటీ బూర్జువా సెక్షన్ లకూ సాయుధ వ్యవసాయ విప్లవ గెరిల్లా పోరాటం గురించి వివరించవలసిన ప్రాధాన్యత ఉన్నదని ఇది స్పష్టం చేస్తున్నది. ఇందుకోసం, పట్టణాలలో అన్ని వర్గాల వారినీ వివిధ వర్తమాన అంశాల మీద ఆందోళనలకు సంఘటితం చేయడంతో పాటుగా పార్టీనీ గెరిల్లా దళాలనూ సంఘటితం చేయడానికి కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలి. గ్రామీణ ప్రాంతంలో పని చెప్పుకోతగ్గ స్థాయికి చేరుకున్నప్పుడు, మన బలం ఒక కచ్చితమైన దశకు పెంపొందినప్పుడు, అప్పటికే పోరాడుతున్న బలగం పట్టణాన్ని స్వాధీనం చేసుకోవడానికి అంతగా కష్టపడకపోవచ్చు.

పట్టణాలలో కావలసినంతగా పనిని అభివృద్ధి చేయడంలో మనం వెనకబడి ఉన్నామన్నది మన పనిలో చెప్పుకోవలసిన బలహీన అంశం. ఈ పరిస్థితిని అధిగమించడం కోసం, అంటే పట్టణ పనిలో మన బలహీనతలను అధిగమించడం కోసం, మన పార్టీ పరిస్థితిని పటిష్టం చేసుకోవడానికి కొన్ని అంశాల పట్ల శ్రద్ధ పెట్టాలి.

1. మొట్టమొదటగా పట్టణాలు శత్రువుకు బలమైన బేస్ కాంపు అన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. సామ్రాజ్యవాదులు, దళారీ బూర్జువా వర్గం నుంచీ తీవ్ర దోపిడీ, అన్యాయాలూ పట్టణాలలో జరుగుతున్నాయనీ అలాగే, అన్ని రకాల ప్రతీఘాతుక, రివిజనిస్టు పార్టీల కార్యకలాపాలు కూడా జరుగుతున్నాయనీ మనం దృష్టిలో ఉంచుకోవాలి. అందుకని మనం

పట్టణాలలో దోపిడీకీ నిర్బంధానికీ వర్గ శత్రువుకూ దళారీ పార్టీలకూ బానిసత్వానికీ అవకాశం ఇవ్వకూడదు. దాని కంటే నగరాలలో విప్లవ కార్యకలాపాలను పెంపొందించడానికి ప్రాధాన్యత ఇవ్వాలి.

2. పట్టణ పని కొనసాగించడానికి ఎంసీసీఐ పంథా ఏంటన్న విషయంలో మనకు లోతైన అవగాహన ఉండాలి. అలాగే మన ఎత్తుగడలు డాక్యుమెంటులో పట్టణ పని గురించిన అధ్యాయం కూడా అధ్యయనం చేయాలి. అంతేకాక, మనం లెనిన్ వ్యాసాలు, *ఏం చేయాలి*, చైనాలో విప్లవకర కార్మికోద్యమం గురించిన డాక్యుమెంటు *ఆర్థికవాదానికి వ్యతిరేకంగా* ఇంకా అన్న డాక్యుమెంటునూ చదవాలి. ఈ అధ్యయనం ద్వారా మనం పట్టణాలలో కార్మికవర్గంలో పని పట్ల దృష్టికీ పని పద్ధతికీ ఉన్న ప్రాధాన్యత గురించి సరైన అవగాహనకు రావాలి.

3. అన్ని వ్యవహారాలలోనూ మనం తెలిసిన రివిజనిస్టులకూ నక్సలైట్లకు అనుకూలంగా ఉండే వారికీ మధ్య స్పష్టమైన విభజన రేఖ గీసుకోవాలి. రాజకీయ నిర్మాణపర దృష్టినీ పని పద్ధతినీ కూడా స్పష్టంగా చూడాలి. మన వాస్తవ పనిలో ఈ విభజన రేఖను స్పష్టంగా గీసుకోవడానికి సృజనాత్మక, తీవ్ర కృషి చేయాలి.

4. పట్టణాలలో మన పని అత్యంత వేగంగా ముందుకు సాగే ప్రాంతాలను ఎంపిక చేసుకోవడానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. అలాగే, దీన్ని అమలు చేయడానికి స్థిరమైన కేడర్ విధానానికి పథకం అవలంబించాలి.

5. దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథా, నగరాలలో పనీ పోరాటం అన్న మౌలిక సూత్రానికి సంబంధించిన సమస్య. తప్పుడు విధానాన్ని అవలంబించే ముందు, పట్టణాలను గ్రామీణ ప్రాంతాల నుంచీ చుట్టుముట్టే వరకూ నగరంలో *తిరుగుబాటుకూ* లేదా *ఆఖరి పోరాటానికీ* విఫలయత్నాలు చేయడం విప్లవ శక్తులకు అత్యధిక నష్టాలు కలిగిస్తుంది. పట్టణాలలో పోరాటం గ్రామీణ ప్రాంతంలో పోరాటానికి లోబడి ఉండేట్టు చేయాలి.

6. గ్రామీణ ప్రాంతాన్ని విముక్తి చేసిన తరువాత గ్రామీణ ప్రాంతం నుంచీ పట్టణాలను చుట్టుముట్టే అవకాశం వచ్చినప్పుడు పట్టణాల విముక్తికి ముందస్తు సన్నాహాలు చేయాలి.

7. పట్టణాలలో కార్మికవర్గం, పార్టీలు నిర్వహించవలసిన మరో ముఖ్యమైన కర్తవ్యం పోరాట బలగాలను సంఘటితం చేయడం, క్రియాశీలంగా చేయడం, వివిధ మార్గాలలో శత్రువుకు

వ్యతిరేకంగా ప్రజల సృజనాత్మకతను పెంపొందించడం. ఇది వివిధ ప్రతిఘటనా రూపాలలోనూ గెరిల్లా పోరాట రూపాలలోనూ వివిధ ఇతర పద్ధతులలోనూ ఉండాలి. పట్టణాలలో శత్రు బలగాలలో అత్యధిక భాగాన్ని నిమగ్నం చేయాలి. శత్రు సైనిక కార్యకలాపాలకు ఆటంకం కలిగించాలి. తద్వారా శత్రువును గ్రామీణ ప్రాంతంలో గెరిల్లా బలగాలకు తన పూర్తి బలగాన్ని కానీ దాదాపు పూర్తి బలగాన్ని కానీ దింపలేడు. శత్రు సైనిక వాహనాల మీదనూ రవాణా వ్యవస్థ మీదనూ క్రమబద్ధంగా గెరిల్లా పద్ధతిలో దాడి చేయడం, శత్రు కమ్యూనికేషన్ లనూ సరఫరా వ్యవస్థలనూ కుంటుపరచడం, అవకాశం ఉన్న సమయాలలో శత్రు సైనిక కాంపుల మీదా ఆయుధ ఉత్పత్తి కేంద్రాల మీదా సరఫరా డిపోల మీదా దాడి చేయడం, ఇంకా ఇతర రకాల కర్తవ్యాలు నిర్వహించడం గెరిల్లా పోరాటంలో భాగం.

8. గ్రామీణ ప్రాంతం నుంచీ పట్టణాలను చుట్టుముట్టేంత వరకూ మనకు పట్టణాలలో పెద్దగా పని ఉండదనీ, కేవలం అప్పుడప్పుడూ ఊరేగింపులు, సదస్సులు, సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలూ మాత్రమే జరుగుతాయని భావించడం తప్పు. పైగా మనం కార్మికవర్గ సమస్యల గురించీ ఇతర శ్రామిక ప్రజానీకపు సమస్యల గురించీ ముందుగా చిన్నవీ, ఆ తరువాత పెద్ద ఉద్యమాలను నిర్మించాలి. చిన్నవే అయినప్పటికీ వర్తమాన స్థానిక సమస్యలను తీసుకోవాలి. నిరుద్యోగం, పెరుగుతున్న ధరలు, వడ్డీ, వ్యసనం, అశ్లీలతా లంచగొండితనం మొదలయిన సాధారణ సమస్యలను చేపట్టాలి. ఇటువంటి ప్రజా ఉద్యమాలను ప్రతిఘటనా ఉద్యమంగా పెంపొందించాలి. పరిస్థితి కోరినప్పుడు మన మౌలిక దృక్పధానికి అనుగుణంగా రెడ్ గార్డ్ మూవ్మెంట్ కోసం, ఇతర గెరిల్లా చర్యల కోసం, ప్రారంభం నుంచీ సన్నాహాలు చేయాలి. పోలీసు, గూండాలు, మాఫియా గాంగులను ధ్వంసం చేయడానికి మనం అప్రమత్తంగా ఉండాలి. కదలడం, అక్కడా ఇక్కడా ఉండడం అన్న గెరిల్లా శైలిని కచ్చితంగా అన్వయించాలి. మనం ప్రకటించిన విధానం ప్రకారం, ఇతర కార్యక్రమాలకు తోడుగా నగర కమిటీ ఏడు దళాలను నిర్మించాలి.

9. కార్మికుల మురికిపేటల (బస్తీలు)లోనూ శ్రామిక ప్రజల నివాసిత ప్రాంతాలలోనూ ఉంటూ, మనం పట్టణ పనిని ముందుకు తీసుకువెళ్లాలి. కార్మికుల వద్దకు వెళ్లడం, వారితో కలిసి తినడం, వారితో ఉండడం, వారి సమస్యలను అర్థం చేసుకోవడం, కార్మికోద్యమంలో భాగం పంచుకోవడం, కార్మికులకు గెరిల్లా రాజకీయాలు బోధించడం - ఈ రకంగా మనం కార్మికులతో

సమైక్యమయే క్రమాన్ని అవలంబించాలి.

10. పట్టణంలో బలమైన పార్టీ, పార్టీ కమిటీ వ్యవస్థలను నిర్మించడం పైన ప్రత్యేక శ్రద్ధ పెడుతూనే వివిధ రంగాలలో, ముఖ్యంగా కార్మికుల, విద్యార్థి, యువజన, మేధావి, సాంస్కృతిక, మహిళా రంగాలలో పనికి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి.

ఇలా చేయడం ద్వారా మన ప్రస్తుత బలహీనతలను అధిగమించగలమనీ అక్కడ మన పార్టీ పనికి ఉన్న ప్రస్తుత పరిస్థితిని పెంపొందించగలుగుతామనీ ఆశిస్తాం.

పట్టణ పనిని వేగంగా ముందుకు తీసుకువెళ్లడంలో మన అశక్తత గ్రామీణ ప్రాంతంలో మన పోరాటానికి నష్టం చేస్తుందనీ రిట్రీట్ కావలసిన పరిస్థితి వస్తుందనీ మనం గుర్తుంచుకోవాలి. ఎట్టి పరిస్థితిలోనూ మనం ఇలా జరగాలనుకోవడం లేదు.

మన సైనిక పంథా తప్పనిసరిగా సరైన రాజకీయ పంథాకు అనుగుణంగా ఉండడం అవసరం.

భారతదేశంలో ప్రజా సాయుధ ప్రతిఘటనా పోరాటం పురోగమించినప్పుడు రాజకీయ పోరాటానికి ఆచరణాత్మక రూపంగా సైనిక పోరాటపు పాత్ర క్రమేపీ ముఖ్య పాత్ర వహిస్తుందనీ ఇలా వహించడం కొనసాగుతుందన్న దానిలో సందేహం లేదు. అందుకని సరైన రాజకీయ పంథా అవసరం మాత్రమే కాక, రాజకీయ పంథాకు అనుగుణంగా సరైన సైనికపంథాను నిర్ణయించడం కూడా అవసరం. మన సైనిక పంథా మౌలికంగా రెండు మౌలిక అంశాల నుంచీ పురోగమిస్తుంది. మొట్టమొదటిది, మన సైన్యం ఒకటే రకానిది. అంటే, కార్మికవర్గ నాయకత్వం కింద ఆయుధంగా ఆవిర్భవిస్తుంది. ప్రజా పోరాటాలలో నిమగ్నం అవుతుంది. ఎర్ర బేస్ ఏరియాను నిర్మిస్తుంది. రెండోది, మన యుద్ధం ఒకటే రకానిది. అంటే, శత్రువు పెద్దగా శక్తివంతంగానూ మనం చిన్నగా బలహీనంగానూ ఉన్నామని అంగీకరించాలి. ఈ యుద్ధంలో మనం ఐక్యంగా ఉండాలి. అందుకని ఈ యుద్ధంలో మనం శత్రువు బలహీన అంశానికి వ్యతిరేకంగా మన బలమైన అంశాన్ని వినియోగించాలి. మొత్తంగా ప్రజల బలం పైన ఆధారపడాలి. తద్వారా సైనిక అభివృద్ధినీ సుస్థిరతనూ విస్తరణనూ విజయాన్నీ సాధించాలి.

అన్ని వ్యవహారాలలోనూ మన సాయుధ దళాలు శుద్ధ సైనిక వైఖరిని వ్యతిరేకించాలి. సైన్యం రాజకీయాల గురించి పట్టించుకోదన్న ఆలోచనను మనం వ్యతిరేకించాలి. రాజకీయాలు మాత్రమే సైన్యాన్ని నిర్దేశిస్తాయన్న సూత్రాన్ని నిరాకరించే తిరుగుబోతుల సిద్ధాంతాన్ని మనం గట్టిగా వ్యతిరేకించాలి.

## సైనిక నిర్మాణం - పీఎల్ జీఏ నిర్మాణం

ప్రజా సైన్యం లేకుండా ప్రజలకు ఏ[illegible] లేదు. మన [illegible] కృషి ప్రారంభమయిన నాటి నుంచీ ఈనాటి వరకూ ఈ అవగాహన మేరకు, ప్రజా సైన్యాన్నీ బేస్ ఏరియానూ నిర్మించడం [illegible]నే మన యావత్తు [illegible] కృషి కేంద్రీకరించి ఉంది. ఇంతవరకూ మనం పీఎల్ జీఏ ను నిర్మించడంలో [illegible]యవంతం అయాం. ప్రస్తుతం గెరిల్లా జోన్ లను కొన్ని ప్రాంతాలలో బేస్ ఏరియాలుగా అభివృద్ధి చేయడంలో నిమగ్నమయాం.

*కొంతవరకూ [illegible]ల ప్రాంతాలలో సాధారణ ప్రజానీకాన్ని చైతన్యవంతులను చేసి సంఘటితం చేయండి, ఒకటొకటిగా ఎర్ర ప్రతిఘటనా పోరాటాన్ని పెంపొందించడానికీ భూస్వామ్యాన్ని పెంపొందించడానికీ పోరాటం ప్రారంభించండి. ఈ న్యాయ పోరాట క్రమంలో ఒక పక్క క్రమేపీ పటిష్టమై, సంఘటితమై పార్టీనీ గెరిల్లా సైన్యాన్నీ సంఘటితం చేయాలి. [illegible]ంచాలి (ఆత్మరక్షణా దళాలు, స్థానిక ప్రజా [illegible]లీషియా, స్థానిక రెగులర్ గెరిల్లా సైన్యం). మరో పక్క పోరాట ప్రాంతాన్ని క్రమేపీ పటిష్టం చేసి, సంఘటితం చేసి [illegible]ంచాలి. వ్యవసాయ [illegible]న్ని మరింత తీవ్రతరం చేస్తూ, క్రమేపీ స్థానిక రెగులర్ (గెరిల్లా) సైన్యాన్ని కేంద్రీకరిస్తూ, రెగులర్ కేంద్ర గెరిల్లా సైన్యాన్ని నిర్మించాలి* (- రెడ్ ఫ్లాగ్ - 1).

ఆ తరువాత జరగవలసిన పని గురించి ఇలా చెప్పాం - *పోరాటం పెరిగి ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడు....., ఈ స్థానిక రెగులర్ సైన్యాలు (స్థానిక రెగులర్ గెరిల్లా దళాలు) ఒంటరిగా శత్రు దాడులకు వ్యతిరేకంగా పోరాడజాలవు. ఈ పరిస్థితులలో.... కేంద్రంగా ఈ బలగాలను స[illegible]రించడం, సంఘటితం చేస్తూ ఒక సెంట్రల్ రెగులర్ గెరిల్లా సైన్యాన్ని ఏర్పరచాలి....ఈ సెంట్రల్ రెగులర్ గెరిల్లా సైన్యం రెగులర్ ఎర్ర సైన్యానికి ప్రాథ[illegible] రూపంగా ఉంటుంది (రెడ్ ఫ్లాగ్* -

*1).* ఇంకా ఇలా ఉంది - *సాధారణంగా చెప్పాలంటే, ఒక్క గెంతులో స్థిరమైన బేస్ ఏరియాను నిర్మించలేం. ఏదో ఒక ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోవడం, లేదా దాని [illegible] అదుపును సాధించడం అన్న[illegible]త్రు సమర్ధవంతమైన అధికారాన్ని ధ్వంసం చేయడం ద్వారా మాత్రమే సాధించగలం. నిశ్చయాత్మక పోరాటం ద్వారా మాత్రమే తాత్కాలిక బేస్ ఏరియాను నిర్మించగలం. అధికారం అనేక సార్లు చేతులు మారిన తరువాత మాత్రమే తాత్కాలిక బేస్ ఏరియాను స్థిరమైన బేస్ ఏరియాగా*

*మార్పుగలం (రెడ్ ఫ్లాగ్ - 1).*

ఈ అవగాహన నిర్దేశించిన □ధంగా మనం బీహార్ - జార్ఖండ్ - బెంగాల్ లో □ాల ప్రాంతంలో వ్యవసాయ □ గెరిల్లా పోరాటం, భూస్వామ్యాన్ని పెకిలించే పోరాటం నిర్వహించాం. ఈ పోరాట క్రమంలో సాగడం ద్వారానే మనం ఆత్మరక్షణా దళాలనూ ఏరియా స్థాయి ప్రజా □లీషియా దళాలను (పునాది బలగం), లోకల్ రెగులర్ గెరిల్లా స్క్వాడ్స్ నూ స్పెషల్ గెరిల్లా స్క్వాడ్స్ నూ (మధ్యంతర బలగం), ప్లటూన్ లూ, కంపెనీ (ప్రధాన బలగం)లనూ నిర్మించగలిగాం. ఈ పరిణామం పునాదిగానే మనం 2003లో ఈ మూడు రకాల బలగాలూ - పునాది, మధ్యంతర, ప్రధాన బలగాల నుంచీ పీఎల్ జీఏను ఏర్పరచగలిగాం. అంతేకాక, మన పోరాటాన్ని గెరిల్లా ఏరియా స్థాయికి తీసుకువెళ్లగలిగాం. బేస్ ఏరియా నిర్మించడానికి గెరిల్లా ఏరియా నుంచీ గెరిల్లా బేస్ ఏరియాగా పురోగ□ంచే క్రమానికి పథకాన్ని అవలంబించాం.

ఈ సైన్యం ఆహారం, ఆయుధాలు, మందుగుండు, ఇతర అనేక పదార్థాలూ సరఫరా చేస్తున్నది. ఈ సైన్యంతో స్వతంత్ర చొరవతో దీర్ఘకాలిక యుద్ధం నిర్వహించగలదని అనవచ్చు. పేదరికానికి వ్యతిరేకంగా జరిగే ఈ పోరాట క్రమంలో ఈ సైన్యం వనరులు సంపాదించుకుంటున్నది. ఏ□ లేని దగ్గర నుంచీ పోరాటం, సైనిక నిర్మాణం ప్రారంభమయాయి. ఆయుధాలతో తమ్ము తాము సాయుధం చేసుకుంటున్నాయి. ఇందుకోసమే ఈ సైన్యానికి ప్రతికూల పరిస్థితులలో కూడా పోరాడి నిలబడగలిగే గట్టిదనం ఉన్నది. ఈ సైన్యం కామ్రేడ్ మావో చెప్పిన *□ బలగాలను పరిరక్షించుకోండి, శత్రు బలగాలను ధ్వంసం చేయండి* అన్న మౌలిక సూత్రాన్ని స్థిరంగా గ్రహించడం ద్వారా సైన్యం యుద్ధం చేస్తుంది. □ ఆదర్శాలు, ప్రజలతో సమైక్యం కావడం, ప్రజల పట్ల సేవా, అంకిత స్ఫూర్తి, గెరిల్లా యుద్ధం చేసే కళా ఈ సైన్యానికి బలమైన పునాది. ఈ సైన్యం కామ్రేడ్ మావో ఎర్ర సైన్యం గురించి చెప్పిన అంశాలను కలిగి ఉంది - ఎర్ర సైన్యం *□ంలో రాజకీయ కర్తవ్యాలను అమలు చేసే సాయుధ నిర్మాణం.* ముఖ్యంగా ప్రస్తుతం, ఎర్ర సైన్యం పోరాటానికి పరి□తం కాకూడదు. శత్రు సైనిక బలాన్ని ధ్వంసం చేయడానికి పోరాడడంతో పాటుగా ప్రజలలో ప్రచారం చేయడం, ప్రజలను సంఘటితం చేయడం, వారిని సాయుధం చేయడం, □ రాజకీయాధికారాన్ని నెలకొల్పడంలో వారికి సహాయపడడం, పార్టీ నిర్మాణాలను నెలకొల్పడం మొదలయిన పనులను భుజాలకు ఎత్తుకోవాలి. ఎర్ర సైన్యం కేవలం పోరాటం కోసం పోరాటం చేయదు. ప్రజలలో ప్రచారం నిర్వహిస్తుంది. వారిని సంఘటితం చేస్తుంది. సాయుధం చేస్తుంది. □ రాజకీయాధికారాన్ని

నెలకొల్పడానికి సహాయపడుతుంది. ఈ లక్ష్యాలు లేకుండా పోరాటం చేయడం అంటే ఎర్ర సైన్యం ఉనికికి అర్థం లేకుండా పోతుంది (మావో, *పార్టీలో తప్పుడు భావాలను సరిదిద్దడం).*

ప్రస్తుతం ప్రజా □ముక్తి గెరిల్లా సైన్యం అన్న దాన్ని ముందుగా ప్రకటించాం. ఇది హఠాత్తుగా జరిగినది కాదు. అనేక చిన్న, పెద్ద పోరాటాలు నిర్వహించడం వంటి □ధపరీక్షలలో నెగ్గిన కామ్రేడ్స్‌తో, ప్రజలను చైతన్యపరచి, సంఘటితం చేసి, సాయుధం చేసి, వారితో కలిసి జీ□మిన కామ్రేడ్స్‌తో ఇది ఏర్పడింది. ఈ కామ్రేడ్స్ ప్రజలను పోరాటాలలో నిమగ్నులను చేసారు. వారి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తూ వారి పక్షాల ఉండి వారి హృదయాలను గెలుచుకున్నారు. శత్రువు నుంచీ ప్రతీ దాడినీ ఎదుర్కొంటూ, మన గట్టి ప్రతిఘటన ద్వారా వాడిని రిట్రీట్ కు నెడుతూ, చిన్నపాటి నుంచీ ప్రధాన పోరాటాలకు పురోగ□స్తూ, వెనుకబడ్డ, అభివృద్ధి చెందని ఆయుధాల నుంచీ శత్రువు నుంచీ ఒకదాని తరువాత ఒకటిగా గుంజుకున్న ఆధునిక, ఉన్నత ఆయుధాలు సమకూర్చుకుంటూ చిన్న దాని నుంచీ పెద్ద రంగానికి □ంచే కష్టమైన, కఠినమైన సుదీర్ఘ క్రమంలో సైన్యం ఆ□□ంది. అభివృద్ధి చెందింది. □ంచింది. గొప్ప రాజకీయ లక్ష్యాన్ని సాధించడానికి అది పోరాటం చేస్తున్నది. పోరాట రంగం నుంచీ అది తనకు కావలసిన అన్ని ఇతర పదార్థాలనూ కూడా సమకూర్చుకుంటున్నది.

గడచిన కొద్ది సంవత్సరాల సాయుధ పోరాటం నుంచీ మనం పొందిన అనుభవాన్ని క్లుప్తంగా ఇలా క్రోడీకరించవచ్చు -

1. అది ఆత్మరక్షణా దశ అయినా, స్తబ్ద దశ అయినా, లేదా దాడి దశ అయినా, ఏ స్థితిలోనైనా ప్రధాన అంశం దాడి అవుతుంది. ప్రతీ స్థితిలోనూ దాడి చర్యలలో పరిమాణాత్మక తేడాలు ఉంటాయి.

2. దాడిని ప్రధాన అంశంగా దృష్టిలో పెట్టుకోవడం ద్వారానే మనం యుద్ధ పథకాన్నీ చొరవనూ దాని అమలునూ మన చేతులలో పెట్టుకోగలుగుతాం. సైన్యాన్ని వెసులుబాటుతో మొహరించడం ద్వారా చురుకైన ప్రతిఘటననూ లేదా ప్రతిఘటనా చర్యలనూ □యవంతంగా నిర్వహించగలుగుతాం.

3. సరైన పథకం, పూర్తి సన్నాహం లేకుండా మనం ఎన్నడూ పోరాటంలోకి దిగకూడదు. సరైన పథకం, పూర్తి సన్నాహం, కార్యక్రమం మాత్రమే □యానికి హా□స్తాయి.

భారతదేశంలో వ్యవసాయ □ప్లవ గెరిల్లా యుద్ధాన్ని పెంచడానికీ వ్యాపింపచేయడానికీ పీఎల్ జీఏ నిజానికి మహత్తర పాత్ర వహిస్తున్నది. కామ్రేడ్ మావో సూచనను అమలు చేస్తూ - □మార్గంలో *□రు పోరాడండి. మా మార్గంలో మేం పోరాడతాం. గెలవగలమని అనుకున్నప్పుడే మేంయుద్ధ ంచేస్తాం. గెలిచే అవకాశం లేనప్పుడు మేం ఉపసంహరించుకుంటాం.* పీఎల్ జీఏ కమాండర్లూ పోరాటయోధులూ ఒక దాని తరువాత ఒకటి సాహసోపేత, అద్భుత దాడులూ ఆంబుష్లూ నిర్వహించారు. గెరిల్లా యుద్ధంలో ఉన్నత నైపుణ్యాలను ప్రదర్శించారు. శత్రు చుట్టివేత అణిచివేత ను ధ్వంసం చేసారు. ఇటీవలి కాలంలో తమ సైనిక □వ్యాసాలలో భాగంగా జార్ఖండ్ , బీహార్, చత్తీస్‌గఢ్ (ఉత్తర భాగం) యూపీ (తూర్పు ప్రాంతం), అస్సాం, పశ్చిమ బెంగాల్ మొదలయిన ప్రాంతాలలో అనేక ఉదాహరణీయమైన మహత్తర, □దిత దాడులూ ఆంబుష్ లూ నిర్వహించారు. గెరిల్లా యుద్ధాన్ని మెట్టు మెట్టుగా అభివృద్ధి చేసారు. టేకారీ, ప్రత్ శీలా (గయ - బీహార్ ), దేవ్ కులి ధం (శివ్ హార్ - బీహార్ ), సింరానీ (పశ్చిమ చెపారన్, బీహార్ ), ఖోరాదీ (□ర్జాపూర్ , యూపీ), మటారీ, దుధుమానియా, కటారస్, బనియాదీ, బగోదర్ , నవాదీ, తీస్రీ, గొర్హార్ , తుండీ, టాప్చాంచీ, చంద్రపురా, డెంబోటాండ్ , బారా జమ్దా (ఇవన్నీ జార్ఖండ్ లో ఉన్నాయి), ఒక అటు□కార్యాలయం (కామ్ రూప్, అస్సాం) లలో దాడులు, చుర్చూ, పలామూ, సత్బార్వా, సరండా (డిసెంబర్ 2002), పల్మా, తుండీ మొదలయిన ప్రాంతాలలో ఆంబుష్ లూ ఇటువంటి కొన్ని అద్భుతమైన యుద్ధ చర్యలు. ఈ క్రమంలో భాగంగా 2004 ఏప్రిల్ 7వ తేదీన సరండాలో ఉన్నత స్థాయిలో అద్భుతమైన సాహసోపేతమైన ఆంబుష్ చేసి పీఎల్ జీఏ భారతదేశంలో వ్యవసాయ □ప్లవ గెరిల్లా యుద్ధాన్ని అభివృద్ధి చేయడానికి ఒక సూచన ఇచ్చింది. అలాగే కోరాపుట్ లో పీపుల్స్ వార్ నాయకత్వంలో పీజీఏ నిర్వహించిన చారిత్రక దాడి ఈ రంగంల మహత్తర గెంతుకు ఒక సూచన. ఇటువంటి కార్యక్రమాల వల్ల ఈ రెండు గెరిల్లా సైన్యాలూ పూర్తిగా అభివృద్ధి చెందిన పీఎల్ఏగా సంఘటితమయే దిశలో వేగంగా సాగుతున్నాయి.

పీఎల్ జీఏను పటిష్టం చేసి సంఘటితం చేయడానికి ఒక సెంట్రల్ క□షన్, స్పెషల్ ఏరియా □లిటరీ క□షన్ లు, రీజినల్ □లిటరీ క□షన్ లూ ఏర్పడ్డాయి. □టిలో సైనిక వ్యవహారాలలో నిపుణులూ సంబంధిత క□టీ కార్యదర్శులూ ఉన్నారు. కింది స్థాయిలో అన్ని □లిటరీ క□షన్ లూ సెంట్రల్ □లిటరీ క□షన్ ల మార్గదర్శకం కింద పని చేస్తున్నాయి. ఏరియా, సబ్ జోనల్, జోనల్ స్థాయిలలో కమాండులు కూడా ఏర్పడతాయి. ఏరియా కమాండులో మనకు ఏరియా క□టీ

నుంచీ ప్రతినిధి, ఆ ప్రాంతంల ఎల్ఆర్ జీఎస్ కమాండరు, డిప్యూటీ కమాండరూ ఉంటారు. సబ్ జోనల్ కమాండులో సబ్ జోనల్ కమిటీ నుంచీ ఒకరు కానీ ఇద్దరు కానీ సభ్యులు, ఎల్ఆర్ జీఎస్, ఎస్ఆర్ జీఎస్ కమాండర్లూ ఉంటారు. జోనల్ కమిటీ నుంచీ ఒకరు, ప్లటూన్ కమాండరు, డిప్యూటీ కమాండరు, రీజినల్ మిలిటరీ కమిషన్ ప్రతినిధీ ఉంటారు.

నేడు పీఎల్ జీఏ ఎదుర్కొంటున్న గట్టి, ప్రధాన సవాళ్లు ఇవి:

1. పీఎల్ జీఏ ఏర్పాటుకూ అభివృద్ధికీ ఎదుర్కొంటున్న మొట్టమొదటి సవాలు ఏమంటే, కామ్రేడ్ మావో అందించిన నిర్దేశం, దృక్పథం పునాదిగా నిజమైన ఎర్ర సైన్యాన్ని, అంటే, బీజరూపంలో ప్రజా విముక్తి సైన్యాన్ని ఏర్పరచడం. అంటే, అన్నింటికీ మించి, పీఎల్ జీఏ ప్రజలకూ దేశానికీ అంకితమయే, నూతన ప్రజాస్వామ్యపు, సోషలిజం, కమ్యూనిజం మహత్తర లక్ష్యాలున్న నిజమైన ప్రజా సైన్యంగా నిర్మితం కావాలి. అందుకని, మనం సరైన మావోయిస్టు సిద్ధాతం, రాజకీయ పునాదుల మీద పీఎల్ జీఏని నిర్మించడానికి అత్యంత శ్రద్ధ వహించాలి. ఇలా చేయడం కోసం, సైనిక నిర్మాణాలలో పార్టీ శాఖల నిర్మాణం మీదనూ వారి నిరంతర కార్యక్రమం మీదనూ ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

2. శత్రు సైనిక శక్తితో పోల్చుకుంటే అది సంఖ్య రీత్యా చిన్నగా ఉంటుంది. దాని నిర్మాణపరమైన పరిమాణం ఇప్పటి వరకూ కొన్ని ప్లటూన్ లూ కొన్ని కంపెనీల వరకూ మాత్రమే నిర్మితమయింది. ఈ స్థాయిని సాధ్యమయినంత తక్కువ సమయంలో కనీసం బెటాలియన్ నిర్మాణం వరకూ ఎలా పెంపొందించవచ్చునన్న విషయం పరిగణించాలి.

3. దాని పునాది బలగాలు చాలా పరిమిత పరిధిలో సంఘటితం అయాయి. వ్యవస్థీకృతం అయాయి. ఎక్కడ ఏర్పడితే అక్కడ వాటి గురించిన సరైన సమాచారం (యూనిట్ల సంఖ్య, ఆయుధాలు, మందుగుండు మొదలయిన వివరాలను సరిగా ఉంచడం లేదు). సాధ్యమయినంత త్వరగా క్రమబద్ధంగా ఈ పని పూర్తిగా చేయాలి.

4. రోజువారీ ఉపయోగానికీ, ఆహార పదార్థాలు, బట్టలూ, యూనిఫారాలు, షూలు, గొడుగులూ, బాగులు, టార్చిలు, సబ్బు, నూనె, మందుగుండు, ఆయుధాలూ మొదలయిన వస్తువుల సరఫరా కోసం ఏర్పాట్లు గెరిల్లా సైన్యం స్వయంగా చేసుకోవాలి. అన్నింటినీ పోరాటంలో శత్రువు నుంచీ స్వాధీనం చేసుకోవడం ద్వారా ఏర్పాటు చేసుకోవాలి. అంతేకాక, గెరిల్లా

బేస్ ఏరియాలలో ఉత్పత్తిని ఏర్పాటు చేసుకోవాలి.

5. పీఎల్ జీఏలో మూడు బలగాల, ముఖ్యంగా పునాది బలగాల రాజకీయ, సైనిక శిక్షణ చాలా తక్కువగా ఉంది. సమయానుకూలంగా క్రమం తప్పకుండా ఇందు కోసం ఏర్పాట్లు చేయాలి.

6. □ రైతాంగ క□టీలు, □ ప్రజా క□టీల ఏర్పాటుకు అవసరమైన అనేక ఇతర అంశాలను సంఘటితం చేసుకోవడానికి పీఎల్ జీఏ తోడ్పడాలి.

7. యుద్ధ స్థాయిని పటిష్టం చేసి, పెంపొందించడానికి మన పెద్ద నిర్మాణాలతో శత్రువు మరింత పెద్ద బలగాల □ దాడి చేసే నైపుణ్యం పెంచుకోవాలి.

8. గెరిల్లా జోన్ ను వెల్లువలలో □ంచాలి. గెరిల్లా జోన్ ను బేస్ ఏరియాగా మార్చడం కోసం మనం గెరిల్లా జోన్ లలో శత్రు సైనిక బలగాలను పూర్తి సంసిద్ధతతో ధ్వంసం చేయాలి.

9. అన్ని రకాలుగా చూసుకుంటే, పీఎల్ జీఏ □ పార్టీ నాయకత్వం, అదుపూ సంఘటితం చేయాలి. కల్పించాలి. కామ్రేడ్ మావో ఎర్ర సైన్యం గురించి చెప్పిన దాన్ని మనం తూచా తప్పకుండా పాటించాలి. ఎర్ర సైన్యం పార్టీ, క్రమశిక్షణ కింద, తుపాకీని రాజకీయాలు కమాండ్ చేసే □గా ఉండాలి. ఎటువంటి

పరిస్థితిలో కూడా తుపాకీ రాజకీయాలనూ పార్టీనీ కమాండ్ చేసేందుకు అవకాశం ఇవ్వరాదు.

□టరీ క□షన్ లూ, సంబంధిత పార్టీ క□టీలూ, ముఖ్యంగా కేంద్ర క□టీ పీఎల్ జీఏ ఈ సవాళ్లను ఆమోదించే □గా ప్రత్యేక చొరవ తీసుకోవాలి. పీఎల్ జీఏను పెంపొందించేప్పుడు సమస్యలు ఎదుర్కొంటామనీ అయితే అవకాశాలు అపారంగా ఉన్నాయనీ మనం చెప్పవచ్చు.

ప్రారంభం నుంచీ మన కేంద్ర క□టీ సైనిక పంథా గురించిన అవగాహనను అభివృద్ధి చేయగలిగింది. పరిణామాలను స□ంచిన పునాదిగా సైనిక మాన్యువల్ తయారు చేసింది. ఆనాటి నుంచీ సైనిక పంథాకు సంబంధించిన మన అవగాహనలనూ ఆచరణనూ తెలియజేసాం. రష్యా, చైనా అనుభవాలను సంశ్లేషించాం. ముఖ్యంగా చైనా □ం, ఎర్ర సైన్యం, ప్రస్తుత నేపాల్, పెరూ, ఫిలిప్పీన్స్ అనుభవాలనూ, ఇంకా ముఖ్యంగా నేపాల్, భారతదేసంలో భాకపా(మాలె)(పూడబ్ల్యు) అనుభవాలను సంశ్లేషించడం ఒక మంచి అంశం.

తప్పుడు అభిప్రాయాలకు వ్యతిరేకంగా పోరాడుతూ 2000, ఆ తరువాతా తీసుకున్న నిర్ణయాలు, చర్యల నిర్దిష్ట వ్యక్తీకరణగా మన ఈ అభివృద్ధిని చెప్పుకోవచ్చు. ఈ అంశాలన్నీ గతంలో కూడా ఉన్నప్పటికీ మనం గతంలో ఈ అభివృద్ధిని తీసుకురాలేకపోయాం. పార్టీ వ్యతిరేక బా - భ ముఠాను అంతిమంగా పూర్తిగా ఓడించిన తరువాతనే ఈ విజయం సాధించగలిగాం.

అయితే ఈ రంగంలో మనం ఇంకా చాలా చేయవలసే ఉంది. కేంద్ర కమిటీ, సెంట్రల్ మిలిటరీ కమిషన్ లు ఇప్పుడు ఈ మిగిలిన కర్తవ్యాలను నెరవేర్చడానికి అన్ని రకాలుగానూ కృషి చేయాలి.

జాయింట్ ఆపరేషనల్ కమాండ్ అమలు చేస్తున్న చుట్టివేత అణిచివేత క్యాంపెయిన్ ను ఓడించడానికి తగిన ఎత్తుగడలను అవలంబించండి

ప్రజా వర్గ పోరాటాన్ని, అంటే, వ్యవసాయ ప్రజా గెరిల్లా పోరాటాన్ని అణిచేవేసే క్రూర పథకాలతో శత్రువు చుట్టివేత అణిచివేత క్యాంపెయిన్ నిర్వహిస్తున్నాడన్నది స్పష్టమే. జార్ఖండ్ లో కానీ బీహార్ లో కానీ చత్తీస్గఢ్ , పశ్చిమ బెంగాల్, అస్సాం, యూపీ, ప్రజా వర్గ పోరాటం ఉన్న ఎక్కడైనా శత్రువు క్రూర అత్యాచారాలు అమలు చేస్తున్నాడు. నిజానికి శత్రువు కేవలం తుపాకీ ద్వారా తన పాలనను అమలు చేయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాడు. సాయుధ బలం, లేదా తుపాకీ వాస్తవం అనీ, మిగిలినదంతా, అంటే ప్రజాస్వామ్యం, స్వాతంత్రం గురించి మాట్లాడేదంతా ద్వంద్వ వైఖరీ బూటకం అన్నది పగటి వెలుగంత స్పష్టం.

జార్ఖండ్ , బీహార్ , పశ్చిమ బెంగాల్, చత్తీస్ గఢ్ , అస్సా మొదలయిన చూస్తే, ఈ వాస్తవం స్పష్టంగా ఆవిర్భవిస్తుంది. ఉన్నతి కోసం, స్వేచ్ఛ, భూమి అన్ని రకాల ఆర్థిక రాజకీయ హక్కుల కోసం పోరాడుతున్న ప్రజలకు వ్యతిరేకంగా ఇక్కడ ప్రజాస్వామ్యం పేరు మీద వివిధ పేరులతో క్రూర నిర్బంధ క్యాంపెయిన్ అమలవుతున్నది. ఈ నిర్బంధ క్యాంపెయిన్ లు ఇప్పటికీ ఏదో ఒక పేరు మీద కొనసాగుతూనే ఉన్నాయి. వివిధ రాష్ట్రాలకు చెందిన సీఆర్ పీఎఫ్, బీఎస్ఎఫ్, కమాండో బలగం, ఎస్టీఎఫ్ మొదలయిన సాయుధ బలగాలు ఈ ఆపరేషన్ లలో పాలు పంచుకుంటున్నాయి. అత్యంత ఆధునిక ఆయుధాలతో శక్తివంతమైన సాయుధ బలగాల మీద శత్రువు ఇంకా ఇంకా ఆధారపడవలసి వస్తున్నదన్నది సుస్పష్టం. మరో పక్క, శత్రు బలగాలతో ప్రజా శక్తులు పోటీ పడి పురోగమిస్తున్నాయన్నది కూడా స్పష్టమే.

ఈ ఆపరేషన్ లన్నింటినీ నిర్వహించడానికి పారా మిలిటరీ బలగాలు ఉగ్రవాద ప్రభావితం అని

వర్ణిస్తున్న జిల్లా హెడ్ క్వార్టర్స్ లో పెద్ద ఎత్తున మోహరిస్తున్నారు. ఆ తరువాత, పోలీసు ఐజీలు, డీఐజీలూ ఎస్ పీలు, డీఎస్ పీల ప్రత్యక్ష కమాండ్ కింద సాయుధ బలగాలు, సాయుధ కమాండో బలగాలూ ఆధునిక ఆయుధాలతో గ్రామాలను చుట్టుముడుతున్నాయి. పగలైనా రాత్రైనా ప్రజలను, ముఖ్యంగా యువజనులను పెద్ద ఎత్తున అరెస్టు చేస్తున్నాయి. ఒకసారి ఒక గ్రామాన్నో లేక అనేక గ్రామాలనో చుట్టుముడుతున్నారు. అంతేకాక, ప్రజలను అరెస్టు చేస్తూ చిత్తం వచ్చినట్టుగా క్రూరమైన అత్యాచారాలు చేస్తున్నారు. ప్రజలను కొడుతున్నారు. మహిళల ద అత్యాచారం చేస్తున్నారు. గృహపర వస్తువులను లూటీ చేస్తున్నారు. బూటకపు ఎదురుకాల్పులలో కార్యకర్తలనూ ప్రజానీకాన్నీ చంపివేస్తున్నారు.

భాజపా నేతృత్వంలో ఎన్ డీఏ ప్రభుత్వ పాలనలో అమెరికా సామ్రాజ్యవాదం నిర్దేశం కింద కేంద్ర గృహ మంత్రి పర్యవేక్షణలో అన్ని రకాల పోరాటాల దనూ తమైన క్రూర నిర్బంధాన్ని అమలు చేసారు. జార్ఖండ్, బీహార్, ఆంధ్ర, చత్తీస్గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్కలుపుకుని తొమ్మిది రాష్ట్రాల సీనియర్ అధికారులూ కేంద్ర ఇంటిలిజెన్స్ ఏజెన్సీలు, ముఖ్య కార్యదర్శులు, డీజీపీలతో ఏరేపడిన జాయింట్ ఆపరేషనల్ కమాండ్ కేంద్ర పథకం ప్రకారం ఈ నిర్బంధం అమలయింది. కాంగ్రెస్ నేతృత్వంలో యూపీఏ ప్రభుత్వ పాలన కింది ఇది నిరంతరం, క్రూరంగా కొనసాగుతుంది.

నక్సలిజాన్ని నిర్మూలించడం, అంటే, పోరాటాన్ని అణిచివేయడం ఇప్పుడు ఈ తొమ్మిది రాష్ట్రాల ప్రభుత్వాలకూ ఏక సూత్ర పథకంగా మారింది. ఇలా తమ తమ రాష్ట్రాలలో నక్సలైటు ఉద్యమాన్ని అణిచివేయడంలో అవలంబించిన అనుభవాలను పంచుకుని, ఈ తొమ్మిది రాష్ట్రాల మధ్యనూ రాష్ట్రాలకూ కేంద్రానికీ మధ్యనూ సజీవ సంబంధాన్ని నిలబెట్టుకోవడం ద్వారానూ నక్సలైట్ల గురించి రకాల సమాచారాన్ని పంచుకోవడానికి ఆధునిక సాంకేతికతను అమలు చేయడం ద్వారానూ వారు ఉమ్మడి అవగాహనకు వచ్చారు. పథకం ప్రకారం సాగే ఈ నిర్బంధ క్యాంపెయిన్ కోసం కేంద్రం చెప్పుకోతగ్గ మొత్తాన్ని కేటాయించింది.

అందుకని ఈ పరిస్థితి నేపథ్యంలో ఇప్పుడు మనం శత్రువు దుష్ట పథకాలను చిత్తు చేయడానికి తగిన ఎత్తుగడలు అవలంబించడం చాలా ముఖ్యం. మావో మాట ప్రకారం ఈ తగిన పథకం ఇలా ఉంటుంది - *శత్రువు పురోగమించినప్పుడు మనం రిట్రీట్ అవుతాం. శత్రువు విశ్రాంతి తీసుకున్నప్పుడు*

*మనం వేధిస్తాం. శత్రువు అలిసిపోయినప్పుడు వాడి మీదకు ఉరుకుతాం. శత్రువు రిట్రీట్ అయినప్పుడు వాడి వెంటపడతాం.* దీని ప్రకారం, మనం శత్రువు చుట్టివేత అణిచివేత అమలు చేయడానికి మన ఏరియాలోకి చొచ్చుకు వచ్చినప్పుడు శక్తివంతమైన ఆంబుష్ రూపంలో వాడి మీద ప్రతిదాడి చేయడం మీద గొప్ప శ్రద్ధ పెట్టాలి. ఇటువంటి ఎత్తుగడలు ఇంత వరకూ మంచి ఫలితాలు ఇచ్చాయి.

## విప్లవ రైతాంగ కమిటీ

*రాజకీయాధికారం లేనిదే ప్రజలకు ఏమీ లేదు* అన్న దాని పునాదిగా రివిజనిజంతో స్పష్టమైన విభజన రేఖ గీసుకోవడం మనకు ప్రధానమైన విషయం. ప్రారంభం నుంచీ ఈ కోణం నుంచీ విప్లవ రాజకీయాల ప్రచారాన్ని నిర్వహించకపోతే, ప్రజలను చైతన్యవంతులను చేయడం కష్టం. వారిని ఇతర పార్లమెంటరీ రాజకీయ పార్టీలకూ రివిజనిస్టు పార్టీలకూ గ్రూపులకూ వ్యతిరేకంగా సంఘటితం చేయడం సాధ్యం కాదు. ఇక ప్రజలను చైతన్యవంతులయి, సంఘటితం అయి, విప్లవ రాజకీయాలతో సాయుధం అయి రాజకీయాధికారాన్ని నెలకొల్పుకునేదెప్పుడు. విప్లవంలో ఇది మౌలిక, అవసరమైన ప్రశ్న. మనం దాని గురించి లోతుగా ఆలోచించాం. అధికారాన్ని గుంజుకునేందుకు ప్రస్తుత అధికారాన్ని పెకిలించివేయడం తప్ప మరో మార్గం లేదని మనం అర్థం చేసుకోవాలి. రెండు అధికారాలు ఒకేసారి మనలేవు. ప్రస్తుత అధికారాన్ని ఒకే దెబ్బతో పెకిలించి స్థిరమైన ప్రజాధికారాన్ని స్థాపించడం సాధ్యం కాదు. ఒకరి నుంచీ ఒకరు అధికారాన్ని గుంజుకునే దశ ఒకటి ఉంటుంది. ప్రజాధికారం మొదటగా కొన్ని ప్రాంతాలలో తాత్కాలికంగా నెలకొల్పుతాం. అది క్రమేపీ స్థిరమైన ప్రజాధికారంగా రూపొందుతుంది. ఈ దశలోనే బేస్ ఏరియా అన్న అవగాహన ముందుకు వస్తుంది.

ఈ అవగాహన మీద నిలబడితే, సమస్యకు పరిష్కారం ఆలస్యం అవుతుంది. అప్పుడు ముందుకు వచ్చే ప్రశ్న ఏమంటే, ప్రసుత్త అధికారం [illegible]ంచుకున్న తరువాత మాత్రమే తాత్కాలికంగానైనా లేక కొద్ది రోజుల కోసమైనా ప్రజాధికారం నెలకొల్పుతారా. ఒక అధికారాన్ని పెకిలించి, మరో అధికారం ముందుకు వచ్చే మధ్య కాలం అధికారం లేనిదవుతుందా. లేదా అది ఎలా ఉంటుంది. ఈ విషయాల గురించి తీవ్ర చర్చ తరువాత, మనం శత్రువు అధికారం మీద ఎప్పుడు ఏ రకంగా దెబ్బ కొడితే, అప్పుడు, ఆ రకంగా మనం అధఇకారాన్ని అమలు చేయగలుగుతాం. అప్పుడు అధికారాన్ని అమలు చేసే నిర్మాణ రూపం ఏంటన్న ప్రశ్న ముందుకు వస్తుంది. పార్టీ నిర్మాణం తనంతట తాను ఈ పని నిర్వర్తిస్తుందా, లేక అది సైనిక నిర్మాణం బాధ్యత అవుతుందా, లేక వివిధ రకాల ప్రజల

నిర్మాణాలు ప్రారంభం నుంచీ కలిసి వచ్చి ఈ పని చేస్తారా. సహజంగానే ఇటువంటి అనేక ప్రశ్నలు ముందుకు వచ్చాయి.

ఈ రకమైన అనేక ప్రశ్నల గురించి □ధ కోణాల నుంచీ క్షుణ్ణంగా చర్చ జరిగిన తరువాత మనం అధికార రూపం గురించీ నిర్మాణ రూపం గురించీ నిర్దిష్ట నిర్ధారణకు రాగలిగాం. అంతిమ □శ్లేషణలో □ప్లు□ం అధికార సమస్యతో ముడిపడి ఉంది. □ప్లు□ం సమస్య ఉత్పత్తి శక్తులకూ ఉత్పత్తి సంబంధాలకూ మధ్య వైరుధ్యంతోనూ ఈ వైరుధ్య పరిష్కారంతోనూ ముడిపడి ఉంది. ఉత్పత్తి శక్తులలో ఉత్పత్తి సాధనాలతో పాటుగా శ్రమ నిర్ణయాత్మక పాత్ర వహిస్తుంది. నూతన ప్రజాస్వా□క ఉత్పత్తి శక్తులలో కార్మికవర్గం, రైతాంగం శ్రమ పాత్ర వహించే రెండు మౌలిక శక్తులు. వారి ఐక్యత మాత్రమే వెనుకబడ్డ ఉత్తత్తి సాధనాలను అభివృద్ధి చెందిన ఉత్పత్త సాధనాలుగా పరిణామం చెందిస్తుంది. సమాజ అభివృద్ధిలో మొత్తం □ద అవసరం ప్రకారం ఉత్పత్తి చేసేందుకు అవకాశం కలిగిస్తుంది. ఉత్పత్తి సాధనాల □దనూ ఉత్పత్తి □దనూ తన యాజమాన్యాన్ని, పంపిణీ సాధనాల □దనూ పంపిణీ వ్యవస్థ □దనూ యాజమాన్యం నెలకొల్పడం ద్వారా మాత్రమే నూతన ప్రజాస్వా□క వ్యవస్థను నెలకొల్పగలుగుతాం. ఉత్పత్తి శక్తులు రాజకీయాధికారం □ద తమ పాలనను నెలకొల్పినప్పుడు మాత్రమే ఇది సాధ్యం అవుతుంది. ప్రస్తుతం వ్యవసాయ □ప్లు□ం నూతన ప్రజాస్వా□క □ప్ల□నికి ఇరుసు. వ్యవసాయ □ప్ల□నికి మౌలిక శక్తి రైతాంగం. ముఖ్యంగా పేద, భూ□□ీని రైతాంగం. అంటే, ఈ వర్గంలో పురోగా□□క్షన్ అధికారం స్వాధీనం చేసుకునే లక్ష్ ంతో ప్రధాన బాధ్యత నిర్వహించాలి. ఈ నిర్ధిరణకు వచ్చిన తరువాత మనం రైతాంగ క□□ికి రెండు నినాదాలను నిర్ణయించాం. *నిజమైన రైతాంగానికి భూ□, □ప్లవ రైతాంగ క□□ీకే సమస్త రాజకీయాధికారం.* ఈ నినాదాల పునాదిగా □ప్లవ రైతాంగ క□□ీ □ద రెండు కర్తవ్యాలు నెలవేర్చవలసిన బాధ్యత పడింది. ఒకటి భూ□□మస్య పరిష్కారం కోసం రైతాంగాన్ని కి□□ంచడం. రెండోది, ఈ అధికారాన్ని అమలు చేయడానికి అధికారం గుంజుకోవడం, దాని చట్టాన్ని నెలకొల్పడం.

భారత కమ్యూనిస్టు ఉద్యమ ప్రారంభం నుంచీ రైతాంగ ఉద్యమానికి అధికార స్వాధానంతో పని లేదన్న రి□□ిస్టు అవగాహన ఉన్నది. రైతాంగ పోరాటాల కేంద్రం భూ□□మస్య మాత్రమే కావాలనీ కొన్ని స్వల్పమైన డిమాండులు లేవనెత్తడం మాత్రమే కావాలనీ అన్నారు. మనం ఈ రి□□ిస్టు అవగాహనకు వ్యతిరేకంగా పోరాడాం. భూ□□మస్యను రాజకీయాధికార సమస్యతో

ముడిపెట్టాం. విప్లవ రైతాంగ పోరాటానికి అధికార సమస్యను ప్రధాన ఎజెండాగా చేసాం. ఈ అవగాహనతోనే మనం విప్లవ రైతాంగ కమిటీని ప్రధాన నిర్మాణ రూపంగా తీసుకువచ్చాం. ఈ రకంగా మనం పాత అధికారాన్ని, చట్టాన్నీ దాని రాజ్య యంత్రాంగాన్నీ వ్యవసాయ విప్లవ గెరిల్లా పోరాటాల ద్వారా ధ్వంసం చేసే సమస్యను ముఖ్యంగా ప్రవేశపెట్టాం. ఇలా చేయడం ద్వారా విప్లవ రైతాంగ కమిటీ అధికారాన్ని నిర్మించాం. దాన్ని మెట్టు మెట్టుగా పటిష్టం చేసాం.

ఈ అవగాహనతో మనం రైతాంగ కమిటీలను ఏర్పరిచే క్రమాన్ని ప్రారంభించినప్పుడు రైతాంగంలో మన కృషిలో మన రాజకీయ ప్రచారంలో ప్రారంభం నుంచీ ఈ విషయంలో మన అవగాహన మీద కేంద్రీకరించాం. ఇలా ప్రారంభం నుంచీ కూడా మనం మావోయిస్టు వర్గ పంథానూ ప్రజా పంథానూ ఆచరించడానికి తీవ్ర చైతన్యయుతమైన కృషి చేసాం. మనం భూమిలేని పేద రైతాంగం మీద ఆధారపడ్డాం. వారి చొరవను పెంపొదిస్తూ మధ్య తరహా రైతాంగంలో ఐక్యతను తీసుకువచ్చాం. ధనిక రైతాంగంలో ఒక సెక్షన్ ను గెలుచుకున్నాం. ఈ రకంగా ప్రారంభం నుంచీ కూడా భూమిలేని, పేద రైతాంగం నాయకత్వంలో భూస్వామ్య భూస్వాములకు వ్యతిరేకంగా వర్గ పునాది మీద ఐక్య సంఘటనను నిర్మించడానికి అన్ని రకాలుగానూ కృషి చేసాం. ఈ రాజకీయ పునాది మీద పార్టీ, సైన్యం, విప్లవ రైతాంగ కమిటీల నిర్మాణ క్రమం ప్రారంభమయి ఏరియాలలో ముందుకు సాగింది. పార్టీ మాదిరిగా ఈ నిర్మాణ రూపం పూర్తిగా రహస్యంగా లేదు. అయితే అది ప్రాథమికంగా రహస్య నిర్మాణ రూపంగా ఉనికిలోకి వచ్చింది. దాని నిర్మాణ స్వరూపం, సంఘటితం అయే క్రమం చాలా రహస్య శైలిలో, శత్రువు

రాజ్యాంగబద్ధ నియమాలకూ చట్టాలకూ అనుగుణంగా లేని విధంగా నిర్వహించాం. అంతేకాక, అది వ్యవసాయ పోరాటంలోనూ ఇతర రకాల సామాజిక పోరాటాలతోనూ ప్రత్యక్ష లింకులు నెలకొల్పుకుంది. పార్టీతో, సైనిక నిర్మాణాలతో, అధికార స్వాధీనం కోసం పోరాటంతో సన్నిహితంగా ముడిపడి ఉంది. వారితో ప్రత్యక్షంగా సహాయాన్నీ సహకారాన్నీ పంచుకుంది.

దేశంలో వివిధ ప్రాంతాలలో - బీహార్ - జార్ఖండ్ - బెంగాల్ స్పెషల్ ఏరియా, ఉత్తర బీహార్ - యూపీ - ఉత్తరాఖండ్ స్పెషల్ ఏరియా, పశ్చిమ బెంగాల్, అస్సాం, చత్తీస్ గఢ్, యూపీ - ఎంపీ - రాజస్తాన్ సరిహద్దు ప్రాంతం, పంజాబ్ - హర్యానా మొదలయిన ప్రాంతాలలో ఇవాల విప్లవ రైతాంగ కమిటీ పేరూ దాని రెండు నినాదాలూ గణనీయమైన ప్రచారాన్ని సంపాదించాయి.

నిర్మాణం □ధ గ్రామాలకూ □ల ప్రాంతాలకూ వ్యాపించింది. బీహార్ - జార్ఖండ్ - బెంగాల్ స్పెషల్ ఏరియాలో గ్రామ, ఏరియా (పోలీసు స్టేషన్ - సరిహద్దు), బ్లాక్ (జిల్లా సరిహద్దు), డి□ (క□నరీ) స్థాయిలలో మాత్రమే కాక, రాష్ట్రీ స్థాయిలో ఏర్పరచాలని నిర్ణయించాం. ఇతర ప్రాంతాలన్నింటిలోనూ దీన్ని పై నుంచీ కింది వరకూ నెలకొల్పడం, సంఘటితం చేయడం, అన్ని స్థాయిలలోనూ దాన్ని చురుకుగా శక్తివంతంగా తయారుచేయడం తక్షణావసరం అయింది.

దాని నాయకత్వంలో వేలాది హెక్టార్ల భూ□ స్వాధీనం చేసుకుని పంపిణీ చేసాం. తోటలూ చెట్లూ భూములూ మొదలయిన □ంజుకున్నాం. బావులూ, చెరువులూ చెక్ డాంలూ బడులూ వంటి ప్రాజెక్టులు చేపట్టాం.

దీన్ని అభివృద్ధి చేసి, సంఘటితం చేయడానికి □ధ స్థాయిలలో పార్టీ క□లు ఆలస్యం లేకుండా ఈ కింది సమస్యలు పరిష్కరించడానికి పూనుకోవాలి.

1. ఈ సంస్థకు తనకంటూ ఒక రాజ్యాంగం, నిబంధనలూ ఉన్నాయి కనక, దాని ప్రకారంగా ఎన్నికయిన ప్రతినిధులతో ఒక వర్క్ షాప్ నిర్వహించడం అవసరం. సంస్థను నిర్మించడానికి ఆశాయలు, లక్ష్యాలు, పద్ధతులూ వర్క్ షాప్ లో □ంచాలి. నిర్ణీత సమయంలో □ధ స్థాయిలలో క□లు నెలకొల్పేట్టు చూడాలి. ఈ క్రమం పై నుంచీ మొదలుకావాలి.
2. రాష్ట్రీ స్థాయి అంగాన్ని ప్రచురించే □యం గురించి ఆలోచించాలి.
पर बिल्कुल ही पुरानी संशोधनवादी पद्धति से को-ऑर्डिनेशन कमिटी का गठन करने के चलते अधिकांश राज्यों में ही मुख्यतः सी.पी.आई.(एम) के नेतृत्व से आए सुपरिचित नीतिभ्रष्ट अवसरवादियों को ही को-ऑर्डिनेशन के ऊंचे स्तर की नेतृत्वकारी कमिटियों में घुसने का मौका मिला। को-ऑर्डिनेशन के नेतृत्व पर काबिज ये मुट्ठीभर अवसरवादी बिल्कुल शुरू से ही उपरोक्त सही कार्यनीतिगत लाइन का विरोध करते रहे।

एक तरफ तो को-ऑर्डिनेशन के नेतृत्व पर काबिज मुट्ठीभर अवसरवादियों के

अवसरवादी क्रियाकलाप और दूसरी ओर, उदारतावादियों की समझौतापरस्ती की नीति– इन दोनों के चलते उपरोक्त कार्यनीतिगत लाइन का अनुसरण करना तो दूर की बात रही, यहां तक कि को–ऑर्डिनेशन में लिए गए ढेरों सटीक निर्णयों को भी लागू नहीं किया जा सका।

जो को–ऑर्डिनेशन कमिटी समूचे भारत के कम्युनिस्ट क्रांतिकारियों को एकताबद्ध करने और क्रांतिकारी पार्टी व क्रांतिकारी संघर्ष का निर्माण करने के लिए गठित हुई थी उसी को–ऑर्डिनेशन के नेतृत्व पर काबिज होकर जब अवसरवादीगण इस किस्म के उल्टे–सीधे क्रियाकलाप जारी रखे हुए थे, तब बिल्कुल स्वाभाविक रूप से ही कम्युनिस्ट क्रांतिकारियों की ओर से इसका विरोध होता रहा और क्रमशः यह विरोध और भी तीखा रूप लेता रहा।

इस निरंतर बढ़ते जा रहे विरोध का सामना करने और अपनी गलत नीतियों व तौर–तरीकों को जारी रखने के लिए अवसरवादीगण एक ओर तो को–ऑर्डिनेशन के अंदर ही विभिन्न जगहों में अघोषित ग्रुपों व गुटों में गोलबंद होते रहे और दूसरी ओर, हमारे खिलाफ 'गुटबाजी' करने का आरोप लगाना भी उन्होंने जारी रखा। यहां उल्लेख किया जा सकता है कि कुछ साथियों की सलाह पर हम एक बार अपने संगठन को तोड़कर को–ऑर्डिनेशन के नेतृत्व में आ जाने और 'दक्षिण देश' पत्रिका को को–ऑर्डिनेशन के हाथों में सौंप देने को राजी हो गए थे। पर हमारी कुछ शर्तें थीं, मसलन एक सही पॉलिसी को मानकर चलना होगा; को–ऑर्डिनेशन की प्रथम घोषणा के अनुसार कार्यक्रम का मसौदा प्रस्तुत करना होगा; देहातों में सशस्त्र संघर्ष का निर्माण करने के लिए खुद की सीमित शक्ति के विन्यास की योजना लेनी होगी और सिर्फ एक आम आह्वान करके इसे स्वयंस्फूर्तता पर छोड़ देने की इजाजत नहीं दी जा सकती; (वस्तुतः यदि ऐसा किया जाता तो दक्षिण और उत्तर भारत में श्रीकाकुलम जैसे और भी संघर्षों का निर्माण किया जा सकता था); को–ऑर्डिनेशन के अंदर आलोचना और आत्मालोचना की पद्धति और केन्द्रीय रूप से विचारधारात्मक संघर्ष संचालित करने की पद्धति को लागू करना होगा; को–ऑर्डिनेशन की पत्रिकाओं के संपादक मंडल में "दक्षिण देश" के संपादक मंडल में से कम से कम एक साथी को शामिल करना होगा या संयुक्त संपादक मंडल का गठन करना होगा; और यदि किसी बुनियादी उसूल के सवाल पर मतभेद दिखाई दें, तो उसे छिपाए रखने या दबा देने की इजाजत नहीं दी जा सकती बल्कि उसे संगठन के अंदर विचार–विमर्श के लिए जारी करना होगा तथा संगठन में विचार–विमर्श के जरिए जो लाइन गृहीत होगी, उसे सबों

को मानकर चलना होगा। पर उन्होंने उस समय इसका कोई जवाब नहीं दिया।

ऐसी एक परिस्थिति में, खासकर जबकि अवसरवादीगण को-ऑर्डिनेशन के अंदर और बाहर संगठित थे और विभिन्न अघोषित गुटों व ग्रुपों में गोलबंद थे तथा सबसे बड़ी बात, जहां आलोचना व आत्मालोचना और विचारधारात्मक संघर्ष संचालित करने की पद्धति चालू ही नहीं थी, वहां उस वक्त एकतरफा रूप से हमारे संगठन को भंग कर देने एवं "दक्षिण देश" पत्रिका को बंद कर देने का मतलब वस्तुतः अवसरवादियों के सामने पूरी तरह आत्मसमर्पण कर देना ही होता।

इस परिस्थिति में को-ऑर्डिनेशन के नेतृत्व पर काबिज मुट्ठीभर अवसरवादियों ने एक अजीबो-गरीब (पुरानी संशोधनवादी पार्टी से विरासत के रूप में प्राप्त) फूटपरस्त सांगठनिक नीति का सहारा लिया और जिन लोगों ने उनकी अवसरवादी लाइन का विरोध किया, उन सभी को, खासकर "दक्षिण देश" की लाइन के समर्थकों को छांटकर (खासकर पश्चिम बंगाल, बिहार और असम में) को-ऑर्डिनेशन कमिटी को पुनर्गठित करने की लाइन ली।

इसी तरह उदारतावादियों के प्रत्यक्ष व परोक्ष समर्थन से और अवसरवादियों के षड्यंत्रों के चलते ही हमारे साथ को-ऑर्डिनेशन कमिटी का अलगाव हो गया। यह बताना गैरजरूरी है कि तभी से हम एक ओर को-ऑर्डिनेशन के साथ और बाद के काल में सी. पी.आई.(एम-एल) के साथ एकता का दरवाजा खुला रखना, (उनकी सही नीतियों व कार्यों का समर्थन करना, गलत नीतियों और कार्यों का विरोध करना और अवसरवादियों के साथ समझौताहीन संघर्ष जारी रखना) तथा दूसरी ओर एक सही नीति के आधार पर एवं सही लाइन पर काम करने के दौर से उन तमाम लोगों को एकताबद्ध करना जिन्हें कि एकताबद्ध करना संभव है और योजना के मुताबिक काम करने की स्वाधीन पहलकदमी लेना– इन्हीं नीतियों का अनुसरण करते आए हैं।

वस्तुतः इसके पहले तक को-ऑर्डिनेशन से पूरी तरह स्वतंत्र रूप से योजना के मुताबिक कार्यक्रम लेने पर बल देने का कोई सवाल ही हमारे सामने नहीं था। यह 1968 के अंतिम दिनों की बात है। नक्सलबाड़ी संघर्ष से लेकर उस समय तक के हमारे कामकाज और हमारी सफलता व विफलता, ये सारी चीजें मुख्यतः को-ऑर्डिनेशन के साथ ही हर तरह से जुड़ी रही हैं।

# सी.पी.आई.( एम-एल ) का गठन और हमारी भूमिका

जो भी हो, को-ऑर्डिनेशन के साथ संबंध-विच्छेद होने के कई माह बाद को-ऑर्डिनेशन के कामकाज का कोई यथार्थपरक मूल्यांकन किए बिना ही अचानक सी.पी.आई.(एम-एल) पार्टी के गठित होने की घोषणा की गई। 1969 की पहली मई को कलकत्ता के शहीद मैदान की विशाल जनसभा में कानू सन्याल ने घोषणा की कि विगत 22 अप्रील को महान लेनिन के जन्म दिन के अवसर पर भारतवर्ष में एक नई पार्टी सी.पी.आई.(एम-एल) का गठन किया गया है। साथ ही उन्होंने यह भी ऐलान किया कि इसके बाद भी जो लोग पार्टी के बाहर रहेंगे उन्हें पार्टी-विरोधी शक्ति माना जाएगा।

इतने कुछ के बावजूद, पार्टी के गठन की घोषणा के बाद भी हमने यही आशा बनाए रखी थी कि नव गठित पार्टी का नेतृत्व समूची परिस्थिति की समीक्षा करेगा। हमने तब भी यही चाहा था कि यथार्थपरक समीक्षा और आलोचना-आत्मालोचना के दौर से नये आधार पर नई एकता गठित हो। इसी आकांक्षा के साथ तत्कालीन सी.पी.आई.(एम-एल) के नेतृत्व के पास हमारी ओर से चिट्ठी भी दी गई थी।

पर यहां तक कि शिष्टाचार के नाते भी हमारी चिट्ठी का जवाब देना तो दूर की बात रही, समूची परिस्थिति और को-ऑर्डिनेशन के कामकाज की आत्मालोचनामूलक समीक्षा किए बिना ही को-ऑर्डिनेशन कमिटी की, मुख्यत: अवसरवादियों की प्रभाव वाली, उच्च स्तर की कमिटियों को ही थोक भाव में नवगठित पार्टी की सांगठनिक कमिटी के रूप में स्वीकृति दे दी गई। सांस्कृतिक क्रांति को केन्द्रित कर महान चीन की पार्टी ने 'जाने-माने नीतिभ्रष्टों' को पार्टी में घुसने देने के खिलाफ जो सारी चेतावनियां दी थीं, उनकी शिक्षाओं को साफ ठुकरा दिया गया। इसी के परिणामस्वरूप ऊंचे स्तरों की अधिकांश सांगठनिक कमिटियों में ही अवसरवादियों का प्रभाव और उनकी प्रमुखता बरकरार रही।

साथ ही यह भी सही है कि नव गठित सी.पी.आई.(एम-एल) को एक क्रांतिकारी पार्टी के रूप में मान्यता देने के बाद भी पार्टी का गठन करने की शैली व पद्धति पर उस समय दक्षिण देश ग्रुप ने कुछ आलोचना रखी थी। पार्टी में एकताबद्ध होने की आकांक्षा के साथ अपने ग्रुप को भंग कर देने से पहले मतभेद के बिन्दुओं पर बातचीत करने का आह्वान करते हुए नवगठित सी.पी.आई.(एम-एल) के नेतृत्व के पास चिट्ठी भी भेजी गई थी। पर पार्टी नेतृत्व ने उसका कोई जवाब नहीं दिया। उसने मौखिक रूप से, ग्रुप तोड़कर पार्टी में शामिल होने को कहा। दक्षिण देश ग्रुप ने इस प्रक्रिया को पार्टी-जनवाद के लिए

खतरनाक और आत्मसमर्पण की धमकी के रूप में देखा और सामयिक रूप से उस पार्टी से अलग रहने का निर्णय लिया।

वस्तुतः सी.पी.आई.(एम-एल) के गठित होने के बाद और उनके साथ एकताबद्ध होने की प्रचेष्टा के विफल होने के बाद पैदा हुई परिस्थितियों के चलते ही हमने 1969 में 20 अक्टूबर को "माओवादी कम्युनिस्ट केन्द्र" के रूप में स्वतंत्र केन्द्र गठित किया। उस समय ऐसा करना ऐतिहासिक रूप से ही अनिवार्य हो गया था। बाद में 1970 में आयोजित सीपीआई (एम-एल) की आठवीं पार्टी-काँग्रेस के समय भी ये स्थितियां जारी रहीं और एकता की हार्दिक आकांक्षा के बावजूद तथा इस पार्टी-काँग्रेस को मान्यता देने के बावजूद हम उस काँग्रेस में एकताबद्ध नहीं हो सके।

## कम्युनिस्ट क्रांतिकारियों की एकता के बारे में

भारत की नव जनवादी क्रांति को सफल करने के लिए निश्चित रूप से सच्चे क्रांतिकारियों को एक ही केन्द्र में एकताबद्ध होना होगा। यह इतिहास की मांग है, क्रांतिकारियों की मांग है और कार्यकर्ताओं व जनता की मांग है।

वस्तुतः 1969 में जब हमने स्वतंत्र रूप से क्रांतिकारी केन्द्र का गठन किया, उसके बाद भी हम अपनी स्वाधीन पहलकदमी से कामकाज को जारी रखने के साथ ही साथ सच्चे क्रांतिकारियों से एकताबद्ध होने की बात कहते आ रहे हैं और इसके लिए प्रयास भी करते आ रहे हैं। पर हमने कभी भी एकताबद्ध होने को मात्र एक आवेग या नारे के रूप में नहीं देखा है। एकताबद्ध होना एक व्यावहारिक मामला है जिसे सिर्फ एक सही प्रक्रिया, पद्धति और हार्दिक कोशिशों के दौर से ही हासिल किया जा सकता है। आज एकताबद्ध होने की विषय-वस्तु महज पुराने सवालों तक ही सीमित नहीं रह सकती। आज की परिस्थिति में जो महत्वपूर्ण सवाल सामने हैं, वे हैं : (क) आज के युग और माओवाद के बारे में; (ख) आज के दौर की कार्यनीतिक लाइन या रास्ता और कार्यनीतिगत नारे; (ग) संसद व विधानसभा में 'भाग लेने' या उनके 'बहिष्कार' के सवाल पर सही नीति; (घ) संघर्ष के विभिन्न रूपों और पद्धति (कानूनी व गैर-कानूनी, खुले व गुप्त, शांतिपूर्ण व सशस्त्र आदि) के इस्तेमाल के मामले में तथा कार्यनीतिक सवालों पर सही दृष्टिकोण; (ङ)जनआंदोलन और जन संगठन के लक्ष्य, उसके तौर-तरीके या दिशा (orientation); (च) किसान संघर्ष का कार्यक्रम और उसकी पद्धति व कार्यनीति; (छ) संयुक्त मोर्चा के गठन का लक्ष्य और उसकी पद्धति; (ज)प्रचार आंदोलन व उसकी कार्यपद्धति और (झ) नेतृत्व की पद्धति।

पार्टी के कई हिस्सों में विभाजित हो जाने और 'इमर्जेन्सी' के खत्म हो जाने के बाद 1976-77 में सी.पी.आई.(एम-एल) के कुछ ग्रुपों ने हमारे साथ सम्पर्क किया और एकताबद्ध होने की अपील की। हमने भी उनकी अपील पर यथोचित प्रतिक्रिया दिखाई। इसके बाद के दौर में सी.पी.आई.(एम-एल) के करीब सभी छोटे-बड़े ग्रुपों के साथ हमारी एकता-वार्ता चली।

पर अधिकांश ग्रुपों ने ही एकता-वार्ता को, सिद्धांतों का गुब्बार खड़ा करके, उसे एक किस्म की विलासिता की मजलिस में अध:पतित कर डाला। उन्होंने एक ठोस योजना के तहत इलाके के आधार पर सत्ता दखल के लिए गरीब और भूमिहीन किसानों के बीच लगे रहकर काम करना, इसके लिए कार्यकर्ता नियुक्त करना, शहरी काम को देहाती कार्यों के मातहत और उसके अधीन के रूप में देखना, युद्ध का निर्माण करने के लक्ष्य से जन आंदोलन और जन संगठन के रूपों व पद्धति को निर्धारित करना और नेतृत्व की पद्धति का निर्धारण करना आदि सवालों पर यानी, व्यावहारिक सवालों पर अस्पष्ट व उल्टी-सीधी बातें पेश कीं। उन्होंने एकताबद्ध होने के लिए विरोध के बिन्दुओं को सामने लाने और उन पर आम सहमति बनाने के बदले, जिन सारे सैद्धांतिक सवालों पर मोटे तौर पर सहमति है, सिर्फ उन्हीं पर बल देना जारी रखा और चाहे जैसे भी हो, एकता का निर्माण करने की ओर वे लुढ़कते रहे। एंगेल्स ने इस किस्म की एकता की तुलना उस 'गरम खिचड़ी' से की है जिसके ठंढे होने के साथ ही साथ उसके दाने अलग-अलग पड़े दिखाई देने लगते हैं। स्वाभाविक रूप से उनके साथ हमारे मतभेद दिखाई पड़े और एकता-वार्ता बिना किसी ठोस परिणाम के विफल हो गई। उसी समय हमने सी.पी.आई.(एम-एल) (यूनिटी ऑर्गेनाइजेशन) के साथ घनिष्ठता महसूस की और उनके साथ दोस्ताना संबंध बन उठे और दोनों की सहमति से इलाका विभाजन कर बिहार में अपना-अपना कामकाज आगे बढ़ाने का निर्णय भी लिया गया था। बाद में 'यूनिटी ऑर्गेनाइजेशन' ने दूसरे एक ग्रुप के साथ एकताबद्ध होकर सी.पी.आई.(एम-एल)(पी.यू) के नाम से काम शुरू किया। 1979-80 के करीब पी.यू. से एकता-वार्ता शुरू हुई और कई वर्षों तक बिरादराना संबंध बनाए रखते हुए जारी रही। बाद में कुछ राजनीतिक व सांगठनिक सवालों पर गंभीर मतभेद सामने आने के बाद एकता-वार्ता टूट गई और 1990 से दोनों संगठनों के बीच आपसी संबंध में तनाव व कटुता पैदा होने लगी। बाद में इसने आपसी टकराव का रूप ले लिया।

# सी.पी.आई.( एम-एल ) ( पी.डब्लू. ) के साथ एकताबद्ध होने की प्रक्रिया और भारत में मार्क्सवाद-लेनिनवाद-माओवाद की रोशनी में अखिल भारतीय क्रांतिकारी कम्युनिस्ट पार्टी का गठन

1981 के अक्टूबर में सी.पी.आई.(एम-एल)(पी.डब्लू.) और एम.सी.सी. के बीच सर्वोच्च प्रतिनिधियों के स्तर पर एकता-वार्ता शुरू हुई। उस समय तत्कालीन दोनों मुख्य नेताओं कामरेड कन्हाई चटर्जी और कोंडापल्ली सीतारमैय्या के बीच अत्यंत सौहार्दपूर्ण माहौल में आठ दिनों तक लम्बी बातचीत चली। बातचीत के बाद दोनों नेताओं ने ही यह स्वीकार किया कि दोनों संगठनों के बीच एकताबद्ध होने का वास्तविक आधार मौजूद है। उस बैठक के तीन-चार माह बाद के.एस. के गिरफ्तार हो जाने के चलते वार्ता बंद रही। बाद में पी.डब्लू. के नेता सत्यमूर्ति के नेतृत्व में वार्ता जारी रही। और फिर के.एस. की रिहाई के बाद पुनः बातचीत शुरू हुई तथा विभिन्न किस्म के क्रियाकलाप जारी रहे। तत्पश्चात पी.डब्लू. की केन्द्रीय कमिटी में संकट दिखाई पड़ा, फलतः एकता-वार्ता बंद रही। संकट की अवधि में पी.डब्लू. की केन्द्रीय कमिटी टूट गई। उसके बाद 1987-88 से के.एस. के नेतृत्व वाली पी.डब्लू. के साथ की एकता-वार्ता के दौरान ढेर सारे राजनीतिक व सांगठनिक सवालों पर एकता बन उठी। नतीजे के तौर पर राष्ट्रीय स्तर पर जन संगठनों के क्षेत्र में एकताबद्ध क्रियाकलापों का प्रसार हुआ। 1990 के करीब पार्टी एकता के मामले में नई पार्टी के नाम, पार्टी के मुखपत्र, नेताओं की तस्वीरों का क्रम और पार्टी कांग्रेस के लिए एकताबद्ध दस्तावेजों को तैयार करने जैसे सवालों पर सहमति कायम हुई। हालांकि दोनों संगठन मिलने के करीब तक आ गए थे, पर तभी पी.डब्लू. पार्टी में पुनः संकट दिखाई पड़ा। अतः एकता-वार्ता बंद हो गई। बाद में पी.डब्लू. के नेतृत्व की ओर से के.एस. को उनके पार्टी विरोधी कार्यों के चलते पार्टी से निकाल दिया गया।

तदोपरांत 1992 से कामरेड गणपति के नेतृत्व वाली सी.पी.आई.(एम-एल) (पी. डब्लू.) के साथ पुनः एकता-वार्ता शुरू हुई। संयुक्त क्रियाकलापों के मामले में दोनों संगठनों ने पहलकदमी ली और A3 का गठन हुआ। बाद में बातचीत के क्रम में कई अंतर्राष्ट्रीय व राष्ट्रीय सवालों पर गंभीर मतभेद सामने आए। कई बार की बातचीत के जरिए चूंकि दोनों संगठन इन मतभेदों को हल नहीं कर सके, अतः 1995 के मई माह में एकता-वार्ता टूट गई। बाद के काल में एम.सी.सी. की केन्द्रीय कमिटी ने इस एकता-वार्ता और उसमें आए ठहराव की समीक्षा की तथा 2002 की नवम्बर बैठक में सर्वसम्मति से इस निष्कर्ष पर पहुंची कि उस एकता-वार्ता के संबंध में निर्णय लेते समय हमने पर्याप्त

धैर्य नहीं बरता था और जल्दीबाजी के शिकार हुए थे। निश्चित रूप से उस समय की उस टूट का देश की और बाहर की क्रांतिकारी शक्तियों व जनता पर कुछ-न-कुछ नकारात्मक प्रभाव पड़ा था। बाद में सी.पी.आई.(एम-एल)(पी.डब्लू.) और सी.पी.आई.(एम-एल)(पी.यू.) के बीच एकता-वार्ता शुरू हुई और 1998 में दोनों पार्टियां एक हो गईं।

पी.डब्लू. और पी.यू. के बीच एकता होने के बाद नव गठित पी.डब्लू. के साथ भी यह टकराव जारी रहा। भारतीय क्रांति का यह एक काला अध्याय था। दोनों संगठन इसे नियंत्रित करने में विफल रहे, फलतः टकरावों की यह परिस्थिति जारी रही। अंततः 7 जनवरी, 2000 को एम.सी.सी. ने एकतरफा रूप से इस टकराव को बंद करने की घोषणा की और पी.डब्लू. ने भी यथोचित प्रतिक्रिया व्यक्त की। हालांकि इसमें RIM व अन्यान्य बिरादराना संगठनों की भी एक भूमिका रही। दोनों ही पार्टियों ने एक के बाद एक की गई कई बैठकों के जरिए इसकी पद्धति व इसका तौर-तरीका निर्धारित किया कि कैसे अब टकरावों को नहीं होने दिया जाए। धीरे-धीरे परिस्थिति स्वाभाविक होती चली गई और पुनः बिरादराना संबंध कायम हुए। इस नई परिस्थिति में एम.सी.सी. ने पुनः एकता-वार्ता शुरू करने का प्रस्ताव दिया और पी.डब्लू. के नेतृत्व ने उसे सादर स्वीकार किया।

अंततः पिछले 2003 की फरवरी में दोनों पार्टियों के सचिवों की उपस्थिति में केन्द्रीय स्तर के उच्चतर प्रतिनिधिमंडलों के बीच एकता-वार्ता शुरू हुई। अत्यंत हार्दिक और गरमजोशी से भरे-पूरे क्रांतिकारी माहौल में लगातार दस दिनों तक वार्ता चलती रही। दोनों पार्टियां ही अंतर्राष्ट्रीय व राष्ट्रीय और सांगठनिक सवालों सहित अन्यान्य सवालों पर अपने बीच के मतभेदों का काफी हद तक समाधान कर परस्पर सहमति पर पहुंची।

पिछले कई वर्षों से जो तीखा टकराव चल रहा है और जिसके चलते अच्छे-खासे बेशकीमती कामरेडों ने अपनी जान गंवाई है और सिर्फ इतना ही नहीं बल्कि जिसके चलते भारतीय क्रांति को भी भारी नुकसान उठाना पड़ा है, इसके लिए दोनों पार्टियों के नेतृत्व ने गहरी वेदना का इजहार किया और तीखी, गहरी व हार्दिक आत्मालोचना की। इस गहरी अनुभूति और परस्पर आस्था व विश्वास से भरपूर माहौल में दोनों पार्टियों के नेतृत्व ने, पुनः जिससे कि ऐसी परिस्थिति का उद्भव नहीं हो, इसके लिए क्रांतिकारी शपथ ग्रहण किया।

मार्क्सवाद-लेनिनवाद-माओवाद के आदर्श और सर्वहारा लाइन की विजय की इस बेला में आज भारत के क्रांतिकारी कम्युनिस्ट आंदोलन में बहु आकांक्षित क्रांतिकारियों के

बीच की एकता की संभावना और एक अखिल भारतीय एकताबद्ध पार्टी का निर्माण मुहाने पर आ पहुंचा है। देश और दुनिया के क्रांतिकारियों की तथा हमारे वर्ग और व्यापक जनता की जो मांग थी उसे पूरा करने के मामले में दोनों पार्टियां दृढ़ संकल्पित हैं और इससे आनन्दित भी। ठीक उसी प्रकार साम्राज्यवाद-सामंतवाद, संशोधनवाद और समूचा प्रतिक्रियावादी व प्रतिक्रांतिकारी खेमा भी इस मिलन की प्रक्रिया से आतंकित है।

भारतीय क्रांति के हित में दोनों पार्टियों द्वारा संकीर्णतावादी, कठमुल्लावादी, व्यक्तिवादी, दादासुलभ दृष्टिकोण और ग्रुप मानसिकता आदि को पराजित करने और सर्वहारा लाइन की जीत के चलते एकताबद्ध पार्टी के निर्माण की जो मिसाल कायम हुई है उसका प्रभाव काफी दूरगामी होगा। महान नक्सलबाड़ी आंदोलन की इस युगसंधि बेला में दो स्वतंत्र रूप से सामने आईं व विकसित हुईं क्रांतिकारी धाराओं का वास्तविक अस्तित्व आज इस महामिलन के दौर से जिस नई क्रांतिकारी महाधारा का सृजन करने जा रहा है, वह महाधारा निश्चित रूप से महान शहीद साथियों के सपनों को साकार करने के कर्तव्यों को पूरा करेगी और भारत की छाती से साम्राज्यवाद, सामंतवाद और संशोधनवाद का नामोनिशान मिटा देगी। यह एकताबद्ध पार्टी नये सूर्य की रोशनी से जगमगा उठेगी और एक नये भारत की रचना करेगी इतना तो तय है।

* * *

# మునుపటి సీ.పీ.ఐ. (ఎంఎల్) [పీపుల్స్‌వార్]
# రాజకీయ నిర్మాణ సమీక్ష

మన దేశంలో గడచిన మూడున్నర దశాబ్దాలుగా మావోయిస్టు ఉద్యమం జరుగుతున్నది. ఈ క్రమంలో సీపీఐ(ఎంఎల్) కఠినతర మార్గంలో ప్రయాణించింది. దోపిడీ లేని స్వేచ్ఛా సమాజాన్ని సృష్టించే ఒక గొప్ప ఆశయం కోసం వేలాది మంది అమరవీరులను అందించింది. ఈ కాలంలో ఎగుడు దిగుడు దారిలో ప్రయాణించింది. మహత్తర పురోగమనాలూ తీవ్ర వెనకడుగులూ చవి చూసింది. అయినా ఈ సుదీర్ఘ కాలంలో గణనీయంగా పురోగమించింది. గడచిన ముప్పై ఐదేళ్ల కాలంలో రాజ్యం క్రూర నిర్బంధాన్ని తిప్పి కొడుతూ వేలాది మంది ప్రజలను ప్రభావితం చేసింది. 1972లో తీవ్ర వెనకడుగు ఎదుర్కొన్నప్పటికీ, తిరిగి పైకి లేచింది. మితవాద, అతివాదాలను, ముఖ్యంగా, యావత్తు ఉద్యమాన్నీ మళ్లించాలని చూసిన మితవాద అవకాశవాదాలను తిప్పి కొట్టింది. గత కాలపు అతివాద తప్పులను సరిదిద్దింది. ఈ కాలంలోనే దేశంలో ప్రపంచంలో కమ్యూనిజానికి ప్రధాన సైద్ధాంతిక ప్రమాదంగా ఉన్న అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో ఆధునిక రివిజనిజానికి వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్త పోరాటంలో భాగంగా అది దేశంలో ఆధునిక రివిజనిజానికి వ్యతిరేకంగా పోరాడడంలో ప్రధాన పాత్ర నిర్వహించింది. అత్యంత అంకిత స్వభావంతో ఆత్మత్యాగం చేసిన భారత సమాజపు ఆణిముత్యాల వంటి కామ్రేడ్‌ల నెత్తురుతో తడిసిన మావోయిజం ఎర్ర పతాకను భారత గడ్డ మీద నిలిపింది.

దేశంలో విప్లవోద్యమ పురోగమన క్రమంలో అది ప్రజల సాయుధ శక్తులను నిర్మించింది. భారత విప్లవ చరిత్రలో మొట్టమొదటిసారిగా ప్రజా సైన్యం క్రమబద్ధంగా నిర్మాణమై పీజీఏ నిర్మాణానికి దారి తీసింది. భారత దేశ చరిత్రలో గతంలో ఎన్నడూ ఒక ప్రజా సాయుధ బలగం ప్రతీఘాతక భారత రాజ్య బలగాలతో ఇంత సుదీర్ఘంగా రెండు దశాబ్దాలకు పైగా సాయుధ పోరాటం చెయ్యలేదు. పైగా ఈ పోరాటం బేస్ ఏరియాలు నెలకొల్పే లక్ష్యంతో సాయుధ వ్యవసాయ విప్లవాన్ని ముందుకు తీసుకువెళ్లింది. ఈ క్రమంలో పార్టీ కూడా సంఘటితమయ్యింది.

అంతేకాక మనం ఉద్యమం నుంచీ పొందిన లాభాలను సంఘటితం చేసుకుని కమ్యూనిస్టు పార్టీ అంటేనే తెలియని నూతన ప్రాంతాలకు విస్తరించాం. మొట్టమొదటిసారిగా దేశంలో అనేక ప్రాంతాలలో విప్లవ ప్రజా సంఘాలు ఏర్పరిచాం. పటిష్టపరిచాం. తద్వారా పార్టీకి గాఢమైన ప్రజా పునాదిని నిర్మించాం.

ఎంసీసీ చరిత్ర కూడా ఇటువంటిదే. ఇప్పుడు భారతదేశంలో ఈ రెండు ప్రధాన ప్రవంతులూ విలీనమై, శత్రువులందరినీ తుడిచిపెట్టేసే ఒక మహా నదిగా రూపొందడానికి రంగం సిద్ధమయ్యింది. సోషలిజంలోకీ ఆ తరువాత కమ్యూనిజం లోకీ చెయ్యవలసిన ఒక సుదీర్ఘ ప్రయాణంలో ఒక ముందడుగుగా నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని పరిపూర్తి చెయ్యడానికి ఇది నడుం కట్టింది. ఇది ఒక భారీ కర్తవ్యం. అపారమైన బాధ్యతలున్నాయి. మన దేశ పరిమాణం, జనాభా, క్లిష్టత, భూరాజకీయ పరిస్థితుల దృష్ట్యా భారతదేశంలో ప్రజాస్వామిక విప్లవ విజయం సామ్రాజ్యవాద గొలుసును తీవ్రంగా నాశనం చేస్తుంది. ఆసియాలోనే కాక ప్రపంచవ్యాప్తంగా బలాబలాల సమతూకంలో మార్పు తీసుకువస్తుంది.

ఈ బాధ్యతతోనూ స్వయం విమర్శనా వైఖరితోనూ మొత్తంగా నేటి వరకూ సీపీఐ(ఎంఎల్) రాజకీయ నిర్మాణ సమీక్షను పార్టీ ముందు పెడుతున్నాం.

## విహంగవీక్షణం

ప్రపంచాన్ని కుదిపివేసిన 1960 గొప్ప దశాబ్దంలో భారతదేశంలో సైతం మార్క్సిజం లెనినిజం మావో సే టుంగ్ ఆలోచనతో ప్రేరణ పొందిన నిజమైన కమ్యూనిస్టు విప్లవకారులు రివిజనిస్టుల మీద పోరాటం ప్రారంభించారు. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో కృశ్చేవ్ ఆధునిక రివిజనిజానికి వ్యతిరేకంగా మావో సే టుంగ్ నాయకత్వంలో చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రారంభించి, నిర్వహించిన మహత్తర వాదోపవాదాలు భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమంలో ఈ నూతన ప్రారంభాన్ని స్పష్టంగా సూచించాయి.

ఈ నేపథ్యంలోనే అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో అనేక అద్వితీయ, అగ్రగామి నాయకులతో సహా కామ్రేడ్స్ సీఎం, కేసీ వంటి అనేక మంది ప్రముఖ, నిజమైన, బలమైన కమ్యూనిస్టు విప్లవ శక్తులు రివిజనిజానికి వ్యతిరేక యుద్ధంలో ముందుకు రాసాగారు. 1964లో జరిగిన సీపీఐ(ఎం) ఏడో కాంగ్రెస్‌లో రెండు పరస్పర విరుద్ధ మార్గాలు - పార్లమెంటరిజం మార్గం, దీర్ఘకాలిక ప్రజాయుద్ధ మార్గాల మధ్య పోరాటంలో ప్రతిబింబించాయి. ఆ తరువాత మహత్తర శ్రామిక వర్గ సాంస్కృతిక విప్లవంలో జరిగిన కుదిపివేసిన సంఘటనలు భారతదేశంలో రాజకీయ వాతావరణాన్ని మరింతగా వేడెక్కించాయి. కా.సీ.ఎం మహత్తర నక్సల్బరీ ఉద్యమానికి ఇచ్చిన గొప్ప పిలుపు చైనా కమ్యూనిస్టు పార్టీ వర్ణించినట్టుగా 'భారతదేశంలో వసంత మేఘగర్జన' వంటిది. సీపీఐ, సీపీఐ (ఎం) రకపు రివిజనిస్టు నాయకత్వపు అసహ్యకరమైన మొహాన్ని బహిర్గతం చేసింది. 'చైనా మార్గమే మా మార్గం', 'మావో సే టుంగ్ ఆలోచనా విధానమే మా ఆలోచనా విధానం' మొదలయిన బలమైన నినాదాలు భారతదేశం నలుమూలలకే కాక ఉపఖండంలో నలుమూలలకూ వ్యాపించాయి. తద్వారా భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమంలో ఎంతో కాలంగా ఉన్న రివిజనిజం నుంచీ నక్సల్బరీ ఒక గుణాత్మకమైన విభజన తీసుకువచ్చింది. మాలెమా విశ్వజనీన సత్యాన్ని స్థిరంగా నెలకొల్పింది. ఆనాటి నుంచీ భారతదేశంలో రివిజనిస్టులకీ నిజమైన విప్లవకారులకీ మధ్య మార్క్సిజం లెనినిజం మావో ఆలోచనా విధానం ఒక విభజన రేఖ అయ్యింది. 'నక్సల్బరీ మార్గమే భారతదేశ విప్లవ ఏకైక మార్గం' అన్న నినాదం నిరంతరం ప్రతిధ్వనిస్తూ వచ్చింది. ఈ ఉద్యమం మరింతగా ప్రేరణను అందించి, కార్మిక, రైతాంగ, విద్యార్థి, యువ, మహిళా రంగాలలో పూర్తిగా ఒక నూతన తరం విప్లవ కమ్యూనిస్టు శక్తులను మార్క్సిజం లెనినిజం మావోయిజం (అప్పుడు దానిని మార్క్సిజం లెనినిజం మావో ఆలోచనా విధానం అనేవాళ్లు. ఇకపై మార్క్సిజం లెనినిజం మావోయిజం - మాలెమా అందాం) ఆకర్షించింది.

యూఎస్ఎస్ఆర్‌లో పెట్టుబడిదారీ విధానం పునరుద్ధరించడంతో సోవియట్ యూనియన్ అమెరికా అగ్ర శక్తిని సవాలు చేస్తూ ఒక నూతన అగ్ర శక్తిగా, సోషల్ సామ్రాజ్యవాద దేశంగా ఎదిగింది. చాలా పార్టీలు ఆధునిక రివిజనిస్టులతో కలిసిపోవడంతో ప్రపంచంలో కమ్యూనిస్టు ఉద్యమం చీలిపోయింది. మావో నాయకత్వంలో చైనా కమ్యూనిస్టు పార్టీ ఈ నూతన విప్లవ ప్రతీఘాత కేంద్రాన్ని సైద్ధాంతికంగానూ రాజకీయంగానూ సవాలు చేసి, ప్రపంచంలో, ముఖ్యంగా ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలలో నిజమైన విప్లవ శక్తులను చైనా అనుకూల

శిబిరంలోకి వర్గీకరించింది. ఇదే సమయంలో వియత్నాంలో జాతి విముక్తి ఉద్యమం నుంచీ అమెరికా అగ్ర శక్తి భారీ దెబ్బలు తింటున్నది. ఇది ప్రపంచ వ్యాప్తంగా సమస్త సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులను జాగృతం చేసింది. ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలలో జాతి విముక్తి ఉద్యమాలు రాజుకున్నాయి.

బృహత్తర వాదోపవాదాలతో మొదలుకుని మహత్తర శ్రామికవర్గ సాంస్కృతిక విప్లవంతో ముగిసిన 1960 దశకంలో జరిగిన కుదిపివేసిన సంఘటనలు ప్రపంచవ్యాప్తంగా ఎంఎల్ శక్తులలో ఒక నూతన వర్గీకరణను ముందుకు తీసుకువచ్చాయి. మాలెమాను మార్గదర్శక సిద్ధాంతంగా తీసుకున్న నూతన మాలె పార్టీలు ఆవిర్భవించసాగాయి.

భారత ప్రజాస్వామిక విప్లవ చరిత్రలో 1967 నాటి నక్సల్బరీ సాయుధ రైతాంగ విప్లవం ఒక గొప్ప మూల మలుపు. 1951లో తెలంగాణాలో రివిజనిస్టు నాయకత్వం విద్రోహం చేసిన తరువాత నక్సల్బరీ సాయుధ రైతాంగ విప్లవంలో మూల మలుపుగా ఉంది. తెలంగాణా, పున్నప్రా, వాయలార్, బెంగాల్‌లో తెభాగా ఉద్యమం వంటి వీరోచిన సాయుధ రైతాంగ పోరాటాలకు వారసులుగా సాయుధ రైతాంగ విప్లవాన్ని ప్రారంభించి, కొనసాగించడం సీపీఐ(ఎంఎల్) కు గర్వకారణం. తెలంగాణా పోరాటం నుంచీ నక్సల్బరీ పోరాటం ఒక గెంతు. ఎందుకంటే వేళ్లూనుకున్న రివిజనిస్టు నాయకత్వానికి వ్యతిరేకంగా జరిగిన తీవ్ర సైద్ధాంతిక పోరాటం, తిరుగుబాటుల ఫలితంగా జరిగిన పోరాటం ఇది.

కాన్సర్‌లా వ్యాపించి ఉన్న రివిజనిజం మీద మాలెమా మార్గదర్శకత్వంలో నక్సల్బరీలో ప్రారంభమైన సాయుధ రైతాంగ విప్లవ పోరాటం మొదటి దెబ్బ. అందుకనే రివిజనిస్టులూ కాంగ్రెస్ పాలకులూ సాయుధ రైతాంగ విప్లసవాన్ని రక్తపు మడుగులలో ముంచడానికి రంగంలోకి దూకారు. రైతాంగ విప్లవం దేశంలో ఒక యావత్తు తరాన్నీ ఎంతగా ఉత్తేజితులను చేసిందో పాలక వర్గాలను అంతగా భయపెట్టింది. నక్సల్బరీ నిప్పురవ్వ శ్రీకాకుళం, ముషాహరీ, దేబ్రా, గోపీ వల్లభపూర్, లఖింపూర్-ఖేరీ, బీర్‌భూం మొదలయిన దేశం నలుమూలలకూ వ్యాపించింది. భారత సమాజంలో ఆణిముత్యాల వంటి వేలాది మంది అమరవీరులు విప్లవం కోసం తమ ప్రాణాలు అర్పించారు.

ఆ తరువాత విప్లవోద్యమం తాత్కాలికంగా కొంత వెనకడుగు వేసినప్పటికీ మాలెమా ప్రకాశవంతమైన ఎర్ర పతాకా, నక్సల్బరీ జ్వాలలూ దేశంలో వివిధ ప్రాంతాలలో మెరవసాగాయి. ఇప్పటికి భారత భూభాగం మీద మాలెమా బీజాలు లోతుగా నాటుకున్నాయి. మితవాద అవకాశవాదం, అతివాద పెడధోరణులకు వ్యతిరేకంగా పోరాడుతూ విప్లవోద్యమం తిరిగి బలం పుంజుకుంది. 1972 నాటి కంటే మరిన్ని స్థాయిలకు పురోగమించసాగింది. శత్రు తూటాలకు బలైన వారి వీరోచిత త్యాగాలు వృథా పోలేదు. శత్రు దాడిపూర్వక యుద్ధాన్ని తిప్పికొట్టి, ఉద్యమం మరింత ఉన్నత స్థాయిలో పెరగసాగింది.

సీపీఐ(ఎంఎల్)(పీపుల్స్‌వార్) సీపీఐ(ఎంఎల్)(పీయూ)ల ఆవిర్భావం, అభివృద్ధి ఈ తుఫాను కాలంతో విడదీయలేని విధంగా ముడిపడి ఉంది. గడచిన ముప్పై ఐదేళ్ల చరిత్రలో మనం మెరుస్తున్న మాలెమా పతాకాన్ని పైకి ఎత్తిపట్టడమే కాకుండా, దాన్ని భారతదేశ నిర్దిష్ట పరిస్థితులలో విప్లవ ఆచరణకు అన్వయించసాగాం. ఈ ఆచరణ క్రమంలో మాలెమా పునాది మీద మన

ఉద్యమాలలో అనుకూల, ప్రతికూల అనుభవాలను విశ్లేషించి, సంశ్లేషించి ఒక విప్లవ పంథాను మనం పెంపొందించాం. ఈ వెలుగులో, రైతాంగ ప్రజల, ముఖ్యంగా పేద, భూమిలేని రైతాంగాన్ని సమీకరించి, వారిపై ఆధారపడి గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ విప్లవ గెరిల్లా యుద్ధాన్ని అభివృద్ధి చెయ్యడం ద్వారా దీర్ఘకాలిక ప్రజా యుద్ధాన్ని కొనసాగించడంలోనూ అభివృద్ధి చెయ్యడంలోనూ మనం ఎన్నో చెప్పుకోదగ్గ విజయాలు సాధించాం. సామ్రాజ్యవాద మద్దతుతో ప్రతీఘాతక పాలక వర్గాలు అమలు చేసిన నిరంతర తీవ్ర నిర్బంధాన్నీ అనేక అణిచివేత కాంపెయిన్‌లనూ ప్రతిఘటించడం ద్వారా మనం ఈ పోరాటం కొనసాగించాం.

ప్రజాయుద్ధాన్ని పురోగమింపజేసే, ప్రజా సైన్యాన్ని నిర్మించి బేస్ ఏరియాలను నెలకొల్పే క్రమంలో నక్సల్బరీ, సీపీఐ (ఎంఎల్) ల వారసత్వాన్ని కొనసాగించిన సీపీఐ(ఎంఎల్) పీపుల్స్‌వార్, సీపీఐ(ఎంఎల్)(పీయూ) లు 1998 ఆగస్టులో ఐక్య సీపీఐ(ఎంఎల్)(పీపుల్స్‌వార్)గా విలీనమయ్యాయి. ఈ రెండు పార్టీలూ కూడా 1969లో ఏప్రిల్ 22న ఏర్పడిన సీపీఐ(ఎంఎల్) లో భాగంగా ఉన్నాయి. ఐక్య సీపీఐ(ఎంఎల్) 8వ కాంగ్రెస్‌ల లేక పునరుద్ధరించిన విప్లవ కార్మిక వర్గ పార్టీ, అంటే సీపీఐ(ఎంఎల్) ప్రథమ కాంగ్రెస్ అవలంబించిన విప్లవ పంథాను అవి కొనసాగించాయి. ఈ రెండు పార్టీలూ 8వ కాంగ్రెస్ ఆమోదించిన పార్టీ కార్యక్రమం, నిబంధనావళిలను అవలంబించాయి. నక్సల్బరీ రైతాంగ తిరుగుబాటు తరువాత సీపీఐ(ఎంఎల్) అనుభవాలను క్రోడీకరించాయి. గత అనుభవాల సంశ్లేషణ నుంచీ పొందిన పాఠాల పునాదిగా విప్లవ ఆచరణ కొనసాగించాయి.

పూర్తి స్థాయి ప్రజా విముక్తి సైన్యాన్నీ ఆంధ్ర, ఝార్ఖండ్, బీహార్, దండకారణ్యం, ఒరిస్సా రాష్ట్రాల విశాల గ్రామీణ ప్రాంతాలలో బేస్ ఏరియాలను నెలకొల్పే దిశగా పని చేసే ఒక గెరిల్లా సైన్యం అంటే పీజీఏనూ అలాగే గెరిల్లా జోన్‌లనూ పెంపొందించడంలో ఈ నూతన పార్టీ విజయవంతమయ్యింది. గ్రామీణ ప్రాంతం నుంచీ పట్టణాలను చుట్టుముట్టే వ్యూహం ద్వారా వ్యవసాయ విప్లవం ఇరుసుగా నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని పరిపూర్తి చేసే దిశగా మన పార్టీ దీర్ఘకాలిక ప్రజాయుద్ధానికి నాయకత్వం వహిస్తున్నది. ప్రస్తుతం చేస్తున్న ఈ ముప్పై ఐదేళ్ల మహత్తర విప్లవ చరిత్ర క్రోడీకరణను ఈ నేపథ్యం నుంచీ చూడాలి.

ఈ మూడున్నర దశాబ్దాల కాలంలో మన పార్టీ, ఇతర మావోయిస్టు సంస్థలకు చెందిన వేలాది మంది కామ్రేడ్‌లు దేశంలో విప్లవోద్యమం కోసం తమ ప్రాణాలు అర్పించారు. ఇందులో ఈ పార్టీల అనేక మంది సీనియర్ నాయకులూ మేధావులూ ఉన్నారు. తీవ్ర శత్రు అణిచివేతను ప్రతిఘటిస్తూ విప్లవోద్యమం బేస్ ఏరియాల అభివృద్ధి వైపుగా సాగుతున్నది. ఎప్పటికప్పుడు ప్రపంచ పరిస్థితిని నిర్దిష్టంగా విశ్లేషిస్తూ పార్టీ సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణపర, సైనిక పంథాను పెంపొందించింది. దేశంలో మొదటిసారిగా ప్రజా గెరిల్లా సైన్యాన్నీ, నూతన ప్రజాస్వామిక ప్రభుత్వానికి స్థానిక స్థాయిలో పిండ రూపమైన విప్లవ ప్రజా రాజకీయాధికారాన్నీ నెలకొల్పింది. ఈ క్రమంలో వరుస ప్లీనాలూ, మహాసభలూ, ఇతర సమీక్షా సమావేశాలలో పార్టీ అభివృద్ధి చెందింది. అంతిమంగా 9వ కాంగ్రెస్ జరిగింది. దేశంలో మావోయిస్టు విప్లవకారులను ఐక్యం చెయ్యడానికి నిరంతర కృషి చేస్తూ చెప్పుకోదగ్గ విజయాన్ని సాధించింది. ముఖ్యంగా రెండు ప్రధాన సీపీఐ(ఎంఎల్) పార్టీల విలీనం సాధించింది. అంతర్జాతీయంగా వివిధ మావోయిస్టు పార్టీలతో సన్నిహిత సంబంధాలను నెలకొల్పడంలో కూడా ఇది అనుకూల పాత్ర వహించింది.

1970 కాంగ్రెస్ నాటి నుంచీ, వివిధ మూల మలుపులలో, పథకాల గురించి చర్చించడానికి

యావత్తు పార్టీనీ ఈ పంథాను అమలు చేసే విధంగానూ మనం ప్లీనాలూ మహాసభలూ నిర్వహించాం. అంతిమంగా కాంగ్రెస్‌లో పార్టీ పంథాను నెలకొల్పడానికీ సుసంపన్నం చెయ్యడానికీ ఇది దారి తీసింది. ఈ మౌలిక డాక్యుమెంటులు నిర్దిష్ట పరిస్థితికి మాలెమాను అన్వయించడానికి దోహదం చేసాయి. దానిని మరింత అభివృద్ధి చేసాయి. ఈ మహాసభలూ, ప్లీనాలూ ఈ ముఖ్యమైన సమయంలో రాజకీయ నిర్మాణ సమీక్షలను తీసుకువచ్చాయి. గత ఆచరణను విశ్లేషించి, మన విజయాలూ లోపాల నుంచీ గుణపాఠాలు తీసుకున్నాయి. ఈ కాలమంతటా, పార్టీ, లెనిన్ సూచించిన మార్క్సిస్టు లెనినిస్టు స్వయం విమర్శనా పద్ధతిని అవలంబించడాన్ని నొక్కి చెప్పింది-

'పార్టీ నిజాయితీని నిర్ణయించడానికీ ఆచరణలో తన వర్గం పట్లనూ శ్రామికవర్గం పట్లనూ ఆచరణలో ఎలా పరిపూర్తి చేస్తున్నదీ నిర్ణయించడానికి తమ తప్పుల పట్ల ఎటువంటి వైఖరి కలిగి ఉన్నదన్నది ఒక అత్యంత ముఖ్యమైన, కచ్చితమైన పద్ధతి. పొరపాటును నిర్మొహమాటంగా అంగీకరించడం, దానికి కారణాలను నిర్ధారించడం, అందుకు దారి తీసిన పరిస్థితులను విశ్లేషించడం, దాన్ని సరిదిద్దుకోవడానికి మార్గాలను క్షుణ్ణంగా చర్చించడం, ఇదీ ఒక గట్టి పార్టీ ప్రత్యేకత. తమ కర్తవ్యాలను నిర్వహించే పద్ధతి ఇదే. ఈ పద్ధతిలోనే అది తన వర్గానికీ ఆ తరువాత ప్రజలకూ బోధించుకోవాలి. శిక్షణనివ్వాలి.'

ప్రస్తుత రాజకీయ నిర్మాణ సమీక్ష మన పార్టీ పుట్టుక, అభివృద్ధిలనూ, భారతదేశంలో దీర్ఘకాలిక ప్రజాయుద్ధంలో ప్రధాన మూలమలుపులనూ స్థూలంగా చెబుతుంది. ఉద్యమంలో అనుకూల, ప్రతికూల అంశాలనూ, మూడున్నర దశాబ్దాలకు పైగా పొందిన సంపన్న అనుభవాల నుంచీ నేర్చుకోవలసిన గుణపాఠాలనూ తెలియజేస్తుంది. ఈ రాజకీయ నిర్మాణ సమీక్షలో ఒక పక్క పునరుద్ధరించిన సీపీఐ(ఎంఎల్) పార్టీ అనుభవాలనూ రెండు పార్టీల (పీయూ, పీవా)ల అనుభవాలనూ సంశ్లేషిస్తుంది. మరో పక్క ఐక్య సీపీఐ(ఎంఎల్)(పీపుల్స్‌వార్) అనుభవాలనూ సంశ్లేషిస్తుంది.

గడచిన మూడున్నర దశాబ్దాలలో మన పార్టీ ఐదు దశల గుండా ప్రయాణించింది. ప్రతీదీ ఉద్యమంలో ఒక మూలమలుపుతో ముగిసింది. ఇటువంటి విభజన వల్ల దేశంలో విప్లవోద్యమాన్ని పురోగమింపజెయ్యడానికి, ప్రతీ మూల మలుపులోనూ మనం మన లోపాలను ఏ విధంగా విశ్లేషించామో, పంథాను ఎలా సుసంపన్నం చేసామో మరింత బాగా అర్థం చేసుకోవడం సాధ్యమవుతుంది. ఈ ఐదు దశలనూ ఈ విధంగా వర్గీకరించవచ్చు -

1. 1964 -'67 : మహారంభం - దేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవ పునరుజ్జీవనానికి సైద్ధాంతిక రాజకీయ సన్నాహాలు.
2. 1967 -'72 : సాయుధ ప్రజా వెల్లువ, పార్టీ నిర్మాణం.
3. 1972 -'77 : 1972 తరువాత వెనకడుగు, ఒక నూతన వెల్లువ కోసం క్రోడీకరణ, సన్నాహాలు.
4. 1977-2001 మార్చి : ప్రజాయుద్ధం పునరుజ్జీవనం, వ్యాప్తి
5. 2001 నుంచీ : బేస్ ఏరియాల నిర్మాణం కర్తవ్యంతో గెరిల్లా యుద్ధం తీవ్రతరం

చెయ్యడం, దేశంలో ఏకైక, ఏకీకృత, విప్లవకర, కార్మికవర్గ పార్టీ నిర్మాణ క్రమం.

# అధ్యాయం -1

# మహదారంభం (1964-67)

1969 ఏప్రిల్‌లో పునర్నిర్మితమైన మన విప్లవ శ్రామికవర్గ పార్టీ, అంటే భా.క.పా. (మా-లె) ఏర్పాటు తర్వాత గత 35 సంవత్సరాల అనుభవాల మదింపు బాధ్యతను చేపట్టబోయే ముందు ఏ నేపథ్యంలో పార్టీని పునర్నిర్మించి 8వ కాంగ్రెస్ నిర్వహించినదీ, ఆ కాలంలో దేశీయ, అంతర్జాతీయ పరిస్థితి, ఆ తరువాత మాలె శిబిరంలో చోటు చేసుకున్న చెప్పుకోదగ్గ మార్పులు - వీటి గురించి సూక్ష్మంగా పరిశీలిద్దాం.

మన దేశంలో నిజమైన విప్లవకారులు 50 దశకంలోనూ, 60వ దశకం తొలినాళ్లలోనూ సి.పి.ఐ.లో పాతుకుపోయి ఉన్న రివిజనిజానికి వ్యతిరేకంగానూ, ఆ తర్వాత సి.పి.ఎం.లో నయా రివిజనిస్టులకు వ్యతిరేకంగా పార్టీలో ఆంతరంగిక పోరాటాన్ని పట్టు వదలకుండా కొనసాగించారు. వివిధ దేశాలలో నిజమైన విప్లవకారులు, ప్రత్యేకించి కామ్రేడ్ మావో మార్గదర్శకత్వం కింద చైనా కమ్యూనిస్టు పార్టీ అంతర్జాతీయ రివిజనిజానికి వ్యతిరేకంగా, ప్రత్యేకించి సోవియట్ కమ్యూనిస్టు పార్టీ అనుసరిస్తున్న ఆధునిక రివిజనిజానికి వ్యతిరేకంగా రాజీలేని పోరాటాన్ని కొనసాగించాయి. చైనాలో పెట్టుబడిదారీ విధాన పునరుద్ధరణకు ప్రయత్నాలను ఓడించడానికి శ్రామికవర్గ మహత్తర సాంస్కృతిక విప్లవం ఆరంభించారు. ఈ నేపథ్యంలోనే భారత పీడిత ప్రజారాశులకు నిజమైన విముక్తి మార్గాన్ని చూపుతూ నక్సల్‌బరీ సాయుధ పోరాటం ఆరంభమైంది.

ఆ ఘటనలను మరోసారి సూక్ష్మంగా చెప్పుకుందాం.

## కా. సి.ఎమ్. రాసిన ఎనిమిది డాక్యుమెంట్లు కొత్త విప్లవ పంథాకు సిద్ధాంత రాజకీయ పునాదిని అమర్చాయి:

1965 జనవరి - 1967 మధ్యకాలంలో ప్రచురితమైన కామ్రేడ్ చారుమజుందార్ రాసిన చరిత్రకెక్కిన 8 డాక్యుమెంట్లు భారత కమ్యూనిస్టు ఉద్యమంలో ఉన్న విప్లవ వాహిని రివిజనిస్టులతో గుణాత్మకంగా తెగతెంపులు చేసుకోవడానికి సిద్ధాంత రాజకీయ పునాది వేశాయి. మహత్తర నక్సల్‌బరీ తిరుగుబాటు ఆరంభానికి బాట వేసాయి. ఈ డాక్యుమెంట్లు భారతదేశంలో నిర్దిష్ట పరిస్థితికి మా-లె-మావో ఆలోచనా విధానపు సృజనాత్మక అన్వయింపే. ఇప్పటి నుంచీ పార్లమెంటరీ క్రెటినిజంతో ఖరాఖండిగా తెగతెంపులు చేసుకోవడం ఆరంభమైంది. ఆ కాలందాకా భారత కమ్యూనిస్టు ఉద్యమంలో ఊడలు దిగి ఉన్న రివిజనిజాన్ని ఎదిరించి పోరాడే విప్లవ రాజకీయాలు నిశ్చయాత్మకంగా ముందుకు తేబడ్డాయి. ఈ దృష్ట్యానే ఈ డాక్యుమెంట్లు చారిత్రాత్మకమైనవని అన్నాం. ఈ డాక్యుమెంట్లలో ప్రస్తావించిన కొన్ని ముఖ్యాంశాలను సూక్ష్మంగా పరిశీలించినా అవి ఈ కఠిన పోరాటాన్నీ కొత్త పార్టీకి వేస్తున్న పునాదినీ కళ్లకు కడతాయి.

ఈ డాక్యుమెంట్లలో మొదటిది "ప్రస్తుత పరిస్థితిలో మన కర్తవ్యాలు" అనే శీర్షిక కింద 1965 జనవరి నాటికే ప్రచురితమైంది. ఇందులో ఆయన రహస్య నిర్మాణ అవసరాన్ని గురించీ రైతాంగ ప్రజారాశులను సాహసంతో జాగృతం చేయడం ద్వారా వ్యవసాయ విప్లవాన్ని మునుముందుకు

తీసుకెళ్లడాన్ని గురించీ నొక్కి చెప్పారు.

1966 ఆగస్టులో రాసిన వ్యాసంలో కా. సి.ఎమ్. మరోసారి ఇలా సూచించారు : "....ఈ పార్టీ నాయకత్వం భారత ప్రజాస్వామిక విప్లవ బాధ్యతను స్వీకరించడానికి నిరాకరిస్తోంది, దాని ఫలితంగా వారు ఆధునిక రివిజనిస్టుల నక్క జిత్తుల నాటకాలాడుతున్నారు, అంటే, మాటల్లో విప్లవకారులుగా ఉంటూ, చేతల్లో బూర్జువాల తోకల్లాగా అవడం .... నేటి పార్టీ వ్యవస్థను, దాని ప్రజాస్వామిక నిర్మాణ చట్రాన్ని ధ్వంసం చేయడం ద్వారానే విప్లవ పార్టీ ఆవిర్భవించగలదు. అందుచేత, ఈ పార్టీ "రూపం" లేదా "నియమ నిబంధనావళి చట్రం"గా పిలిచే దానికి కట్టుబడి ఉండడం అంటే మార్క్సిస్టు-లెనినిస్టులను పనికి మాలిన వారిగా చేయడం, రివిజనిస్టు నాయకత్వానికి సహకరించడమూను."

ఆయన ఇంకా ఇలా సూచించారు. "లీగల్ కార్మికసంఘం లేదా రైతు సంఘాల ఉద్యమాన్ని నడిపించడం అన్నది విప్లవ కాడర్ల ప్రధాన కర్తవ్యం ఎన్నడూ కాబోదు. కార్మికసంఘం లేదా రైతు సంఘాల ఉద్యమాలు నేటి విప్లవ వెల్లువ కాలంలో ప్రధాన అనుబంధ బలగాలు కాజాలవు. అయితే కార్మికసంఘాలకూ రైతు సంఘాలకూ కాలం చెల్లిపోయిందని అర్థం చేసుకుంటే అది తప్పు. ఏమంటే, కార్మిక సంఘాలు, రైతు సంఘాలు మౌలికంగా అటు మార్క్సిస్టు - లెనినిస్టు కేడర్లకు, ఇటు కార్మికవర్గం, రైతాంగ ప్రజారాశుల మధ్య ఐక్యతను నిర్మించే నిర్మాణాలు. మార్క్సిస్టు-లెనినిస్టు కేడర్లు కార్మికవర్గం, రైతాంగ ప్రజారాశుల నడుమ విప్లవ ప్రతిఘటనోద్యమ ఎత్తుగడలతో విప్లవ పార్టీ నిర్మించే కృషిలో ముందుకు నడిచినప్పుడే ఈ ఐక్యత పటిష్టమవుతుంది. విప్లవ కార్మికవర్గం, మార్క్సిస్టు-లెనినిస్టు కాడర్లు రైతాంగ పోరాటాల విషయంలో ప్రతిఘటన ద్వారా గానీ, "పార్టిజాన్" పోరాటాల ద్వారా గానీ రైతాంగ పోరాటాలకు క్రియాశీల నాయకత్వాన్ని అందించడానికి మునుముందుకు వెళ్లాలి."

"ఈ అవకాశాన్ని చేజిక్కించుకోండి" అనే మరో వ్యాసంలో ఇలా రాసారు :

"ప్రస్తుత శకంలో మన కర్తవ్యం మూడు ప్రధాన నినాదాల పునాదిపై ఉంటుంది. మొదటిది, కార్మిక, కర్షక ఐక్యత.

రెండవది, విప్లవ ప్రతిఘటనోద్యమం, సాయుధ పోరాటం.

మూడవది, విప్లవ పార్టీని నిర్మించడం

మూడు మౌలిక అంశాలు ఇవి, 1) కార్మికవర్గ నాయకత్వం కింద కార్మిక-కర్షక ఐక్యత 2) ప్రజాపునాదిపై చైతన్యపూర్వకంగా సాయుధ పోరాటాన్ని వ్యవస్థితం చేయడం, 3) కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన్ని దృఢంగా నెలకొల్పడం."

"రివిజనిజంతో పోరాడడం ద్వారా రైతాంగ పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లండి" అనే శీర్షిక కింద ఈ కాలంలోని చివరి వ్యాసంలో ఆయన ఐక్యసంఘటనకు సిద్ధాంత పునాదులను చాలా స్పష్టమైన, సరళమైన పద్ధతిలో ఈ విధంగా రూపొందించారు : "రష్యా విప్లవ విజయానికి ఐక్యసంఘటన ఎత్తుగడల సరైన అన్వయింపే ప్రధాన కారణం. భారతదేశంలో సైతం ఐక్యసంఘటన ఎత్తుగడల సమస్యకు అంతే ప్రాముఖ్యత ఉంది. అయితే భారత ప్రజాస్వామిక విప్లవ ఎత్తుగడలు రూపంలో భిన్నంగా ఉంటాయి. భారతదేశంలో కూడా నాగా, మిజో, కాశ్మీర్ తదితర ప్రాంతాలలో పెటీబూర్జువాల నాయకత్వం కింద పోరాటాలు నడుస్తున్నాయి. అందుచేత, ప్రజాస్వామిక

*విప్లవంలో కార్మికవర్గం వారితో ఐక్యసంఘటనను ఏర్పర్చి ముందుకు కదలాల్సి ఉంటుంది. ఇతర అనేక కొత్త ప్రాంతాలలో బూర్జువా లేదా పెటీ బూర్జువా పార్టీల నాయకత్వం కింద పోరాటాలు చెలరేగుతాయి. కార్మికవర్గం వారితో కూడా మైత్రి కడుతుంది. సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం, స్వయం నిర్ణయాధికార హక్కు అన్నవే ఈ మైత్రికి ప్రధాన ప్రాతిపదికలు. కార్మికవర్గం విడిపోవడానికి హక్కుతో సహా ఈ హక్కును ఆవశ్యకంగానే ఆమోదిస్తుంది."*

*నేటి పాలకవర్గాలు ఇచ్చిన ఐక్యతా నినాదం ఎలా గుత్తపెట్టుబడి చేసే దోపిడీ కోసం ఐక్యతగా ఉంటుందో ఆయన వివరించారు : "కాశ్మీరు భారతదేశం నుండి విడగొట్టజాలని భాగం" అనే నినాదాన్ని దోపిడీ ప్రయోజనాల రీత్యానే పాలకవర్గాలు ఇచ్చాయి. ఏ మార్క్సిస్టు ఈ నినాదాన్ని సమర్థించజాలడు. ప్రతి ఒక్క జాతి స్వయం నిర్ణయాధికార హక్కును ఆమోదించడం మార్క్సిస్టులకు ఒక ఆవశ్యక బాధ్యత. కాశ్మీర్, నాగా వగైరా సమస్యలపై ప్రతి మార్క్సిస్టు పోరాడుతున్న వారికి అనుకూలంగా తన మద్దతును ప్రకటించాలి."*

ఆ విధంగా, ఏర్పడబోయే కొత్త పార్టీ విప్లవ పంథాకు చెందిన పలు అంశాలను కామ్రేడ్ సి.ఎమ్. 8 డాక్యుమెంట్లలో కనుగొనవచ్చు. ఈ డాక్యుమెంట్లను సి.పి.ఐ., సి.పి.ఎమ్‌ల లోపల సిద్ధాంత, రాజకీయ పోరాట క్రమంలో రాశారు. అవి చారిత్రాత్మక నక్సల్‌బరీ పోరాటానికి సిద్ధాంత పునాదులుగా పనిచేశాయి. ఈ డాక్యుమెంట్లు కొత్తపార్టీ ఏర్పాటుకు, విప్లవోద్యమ ఇతోధిక పెరుగుదలకు కూడా రాజకీయ, సిద్ధాంత పునాదిగా ఉపకరించాయి. అంతేకాదు, కామ్రేడ్ సి.ఎమ్. కృశ్చేవ్ రివిజనిజానికి వ్యతిరేక పోరాటంలో అంతర్జాతీయ వాదోపవాదాలకు కూడా ఆయన తన సేవల నందించారు. సోవియట్ యూనియన్‌ను సోషల్ సామ్రాజ్యవాదంగా వర్గీకరించిన మొట్టమొదటి వారిలో ఆయన ఒకరు. ఇతరులు మరికొందరితో కలిసి ఆయన శ్రామికవర్గ మహత్తర సాంస్కృతిక విప్లవానుభవాలను ఇతర దేశాలకు వ్యాపింపజేసే కృషికి పునాది వేశారు.

## నక్సల్‌బరీ తిరుగుబాటు చెలరేగడం, దాని చారిత్రక ప్రాముఖ్యత

1967 మార్చి 18న జరిగిన రైతాంగ సదస్సుతో మొదలై నాలుగు నెలల పాటు డార్జిలింగ్ జిల్లాలోని సిలిగురి సబ్ డివిజన్ రైతాంగం తిరుగుబాటు చేశారు. వారు రైతు కమిటీలను ఏర్పరచారు. సాయుధులయ్యారు. నిజానికి 1965-'66లో తెరాయ్ ప్రాంతంలో గెరిల్లా యుద్ధాన్ని ప్రారంభించమంటూ సీపీఐ(ఎం) 'సిలిగురి గ్రూపు' రైతాంగానికి పిలుపిస్తూ కరపత్రాలు తీసుకురావడంతోనే సాయుధ తిరుగుబాటులకు పునాది ఏర్పడింది. 1966లో విల్లూ బాణాలూ కొన్ని రైఫిళ్లూ జమ చేసారు. 1966 చివరి కాలంలో సిలిగురిలో విప్లవ రైతాంగ కమిటీ నిర్మాణమయ్యింది. బడా భూస్వాములు, జోతేదార్ల నుండి భూముల్ని, పంటల్ని స్వాధీనపర్చుకునే ఉద్యమాన్ని చేపట్టారు. 1967 మార్చి 3వ తేదీన కొంతమంది రైతులు ఒక పొలంలో ఎర్రజెండాలు పాతి పంట నూర్చారు. ఎర్రజెండాల సముద్రం భూస్వాముల గుండెలలో వణుకు పుట్టించింది. 'సాయుధ రైతాంగ విప్లవ మార్గంలో మునుముందుకు సాగుదాం' అన్న నినాదం గ్రామీణ ప్రాంతంలో ప్రతిధ్వనించింది. భూస్వాములూ వారి ముఠాలూ ఏ మాత్రం ప్రతిఘటించినా దానిని ధ్వంసం చేసారు. వారి భూములనూ తిండి గింజలనూ జప్తు చేసుకున్నారు. 1967 మే నెల నాటికి అది రాజ్య వ్యతిరేక సాయుధ రైతాంగ తిరుగుబాటు రూపం సంతరించుకుంది. మే

23న ఝూరుగావ్ గ్రామంలో ఒక ఇన్‌స్పెక్టర్‌ను హతమార్చారు. 25వ తేదీన పోలీసు కాల్పుల్లో 9 మంది మహిళలు, పిల్లలు చంపబడ్డారు. ఈ తిరుగుబాటు జులై దాకా కొనసాగింది. ఇక అప్పుడు కేంద్ర పారా మిలటరీ బలగాలు పెద్దయెత్తున పాశవిక దమనకాండతో ఉద్యమాన్ని అణచివేయడంలో విజయం సాధించగల్గారు.

ఈ తిరుగుబాటు స్వల్పకాలంలోనే అణచివేయబడినప్పటికీ, అది భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో బ్రహ్మాండమైన ప్రాముఖ్యతను సంతరించుకుంది. అది భారత రాజకీయాలలో ఒక మూల మలుపుగా నిలిచింది. నక్సల్‌బరీ తరువాత భారత రాజకీయాలు మరెన్నడూ పూర్వంలా లేవని చెప్పితే అది అతిశయోక్తి కాబోదు, ఏమంటే, అది ఏ రంగాన్ని వదలకుండా అన్నింటిపైనా తన ప్రభావాన్ని చూపింది. నక్సల్‌బరీ నిప్పురవ్వ అనతికాలంలోనే శ్రీకాకుళం, బీర్‌భూం, దేబ్రా-గోపీవల్లభపూర్, ముషాహరి, లఖింపూర్-ఖేరి మొదలైన గ్రామీణ భారతంలో విశాల ప్రాంతాలను ఆవరించిన దావానలమైంది. ఆ తర్వాత కొద్ది సంవత్సరాల కాలంలోనే సాయుధ రైతాంగ పోరాటం డజనుకు పైగా రాష్ట్రాలకు వ్యాప్తి చెందింది.

చైనా కమ్యూనిస్టు పార్టీ నక్సల్‌బరీ తిరుగుబాటును "భారత దేశంపై వసంత మేఘ ఘర్జన" అని కీర్తించింది. 1967 జూన్ 28న పెకింగ్ రేడియో దీనిని "భారత ప్రజలు ఆరంభించిన విప్లవ సాయుధ పోరాట పంథా"గా అభివర్ణించింది. చైనా కమ్యూనిస్టు పార్టీ దినపత్రిక పీపుల్స్ డైలీ 1967 జులై 5 నాడు "డార్జిలింగ్ ప్రాంత రైతాంగ తిరుగుబాటు"ను "ఒక విప్లవ తుఫాను" తిరుగుబాటుగానూ, "భారత ప్రజల విప్లవ పోరాటాలలో అపార ప్రాముఖ్యత గల పరిణామం" గాను వర్ణించింది. ఆ పత్రిక "భారత విప్లవం రైతాంగంపై ఆధారపడడం, గ్రామీణ ప్రాంతాలలో విముక్తి ప్రాంతాలను నెలకొల్పడం, దీర్ఘకాల సాయుధ పోరాటాన్ని పట్టు వదలకుండా కొనసాగించడం, పట్టణాలను చుట్టుముట్టి అంతిమాన కైవసం చేసుకోవడం అనే బాటను తప్పనిసరిగా నడవాలి" అని సరిగానే వ్యాఖ్యానించింది.

'సాహసంతో రైతాంగ ప్రజారాశులను ఉత్తేజపరచండి, విప్లవ సాయుధ బలగాలను నిర్మించి, విస్తరింపజేయండి, ప్రజాయుద్ధపు పట్టువిడుపులతో కూడుకుని ఉండే వ్యూహం-ఎత్తుగడలు మొత్తాన్ని వినియోగిస్తూ తాత్కాలికంగా విప్లవశక్తుల కంటే బలోపేతంగా ఉన్న సామ్రాజ్యవాదుల, అభివృద్ధి నిరోధకుల సాయుధ అణచివేతను ఎదుర్కోండి' అని భారత విప్లవ కమ్యూనిస్టులకు పిలుపునిచ్చింది. 'డార్జిలింగ్ లోని నిప్పురవ్వ ఒక దావానలాన్ని సృష్టిస్తుంది, భారతదేశ విశాల ప్రాంతాలను కచ్చితంగానే కార్చిచ్చులను రగులుస్తుంది. అంతిమంగా భారతదేశపు నలుమూలల్ని ఒక విప్లవ సాయుధ పోరాట పెను తుఫాను ఆవరిస్తుందనేది ఖాయం" అంటూ భవిష్యవాణిని పలికింది.

నక్సల్‌బరీ తిరుగుబాటు 1960 దశకం మలి భాగంలోని ప్రపంచవ్యాప్త విప్లవ పెను వెల్లువలో విడదీయరాని అంతర్భాగమే. కా. మావో నాయకత్వంలో చైనా కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలోని సైద్ధాంతిక, రాజకీయ తీవ్ర పోరాట ఫలతం నక్సల్‌బరీ తిరుగుబాటు. కా. మావో నాయకత్వంలో విప్లవ చైనా కమ్యూనిస్టు పార్టీ ఒక పక్షాన, రెనెగేడ్ కృశ్చెవ్ నాయకత్వంలో రివిజనిస్టు సిపిఎస్‌యు మరో పక్షానా, సాగిన బృహత్తర వాదోపవాదాలు ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీలలో ఒక కొత్త కేంద్రీకరణ క్రమాన్ని ఆరంభించాయి. కమ్యూనిస్టునని చెప్పుకునే ప్రతి పార్టీకి సి.పి.ఎస్.యు. రివిజనిస్టు పంథాకు మద్దతునివ్వడమో లేదా చైనా కమ్యూనిస్టు పార్టీ

విప్లవ పంథాకు మద్దతునివ్వడమో గానీ ఒక స్పష్టమైన సైద్ధాంతిక వైఖరి తీసుకోవాల్సి వచ్చింది. చైనాలో అప్పుడే మొదలైన కార్మికవర్గ మహత్తర సాంస్కృతిక విప్లవం సైతం రివిజనిస్టులకు, విప్లవ మావోయిస్టులకు మధ్య విభజన రేఖ అయింది.

ప్రపంచంలోని ఇతర దేశాలలో వలెనే భారతదేశంలో కూడా ఈ పోరాటం కమ్యూనిస్టు శిబిరంలో తారాస్థాయికి చేరింది. ఆ విధంగా, నక్సల్‌బరీ అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో ఎంతగానైతే రివిజనిజానికి విప్లవానికి మధ్య సునిశిత పోరాటానికి ప్రాతినిధ్యం వహించిందో, అంతగాను భారత కమ్యూనిస్టు ఉద్యమంలోనూ ఆ సునిశిత పోరాటానికి ప్రాతినిధ్యం వహించింది. అది సి.పి.ఐ., సి.పి.ఎం.లలోని విప్లవ శక్తుల సమీకరణ స్థానం అయింది. ఆ శక్తులు కొత్త విప్లవ పార్టీ ఏర్పాటు క్రమానికి చొరవ చేయనారంభించారు. సీపీఐ(ఎం) లో విప్లవకారులు కలకత్తాలో 'నక్సల్బరీ రైతాంగ పోరాట సహాయ కమిటీ' ని ఏర్పరిచారు. నూతన పార్టీకి ఇదే కేంద్రకం అయ్యింది. సాయుధ పోరాటాన్ని భారత విప్లవ ఎజెండాలోకి మరోసారి తేవడం ద్వారా అవి ఈ ఉపఖండంలోని మావోయిస్టులకు పిలుపునందించే శంఖారావం అయింది.

నక్సల్‌బరీ, దేశ ప్రజలకు ఆచరణాత్మక పద్ధతులలో కూడా సాయుధ పోరాట బాటను అందించడానికి సాయపడింది. అది రివిజనిజంతో సిద్ధాంతపరంగా పూర్తిగా తెగతెంపులు చేసుకోవడమే గాక, ఆచరణలో బాటను కూడా చూపింది. తద్వారా అది భవిష్యత్తులోని ప్రజాయుద్ధానికి సాయుధ బలం ద్వారా అధికారాన్ని చేజిక్కించుకునే బాటకు విత్తులు నాటింది. భారతదేశంలోనే కాక దక్షిణాసియా అంతటా నిజమైన విప్లవకారులకు 'నక్సల్బరీ ఏక్‌హీ రాస్తా' నినాదమయ్యింది. నక్సల్బరీ నిప్పురవ్వ శ్రీకాకుళం, బీర్‌భూం, దేబ్రా గోపీవల్లభపూర్, ముషాహరీ, లఖింపూర్-ఖేరీలలో పోరాటాలు రేపింది. పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్, బీహార్, పంజాబ్, యూపీ, తమిళనాడు రాష్ట్రాలలో నక్సల్బరీ ప్రేరేపిత పోరాటాలు ఒక వెల్లువలా వచ్చాయి. భారతదేశంలో దాదాపు ప్రతీ రాష్ట్రంలోనూ మావోయిస్టు నిర్మాణాలు మొలకలెత్తాయి.

నక్సల్‌బరీ తిరుగుబాటు చారిత్రక ప్రాధాన్యత ఇంతటిది. అది రివిజనిజానికి, విప్లవానికి మధ్య విభజన రేఖ అయింది. కామ్రేడ్ మావో నాయకత్వంలోని చైనా కమ్యూనిస్టు పార్టీ ముందుగానే గ్రహించిన విధంగానే ఆ నిప్పురవ్వ త్వరలోనే యావత్ భారత ఉపఖండాన్ని ఆవరించిన దావానలం అయింది.

# అధ్యాయం -2

# వెల్లువ, పార్టీ ఏర్పాటు (1967-72)

నక్సల్‌బరీ తిరుగుబాటు, శ్రీకాకుళం తదితర రైతాంగ సాయుధ పోరాటాల మూలంగా దేశంలో ఉత్పన్నమైన వెల్లువ దేశంపై ప్రభావాన్ని చూపాయి. ఆ ప్రభావం భారత రాజకీయ ఆర్థిక వ్యవస్థ స్వరూపాన్నే మార్చివేసింది.

మొదటిది, పార్టీ నాయకత్వం కింద విముక్తి ప్రాంతాల భవిష్య లక్ష్యంతో ప్రజల రాజకీయాధికార బీజరూపాన్ని నెలకొల్పడం ద్వారా ప్రామాణిక ఎన్నికల బాటతో తెగతెంపులు చేసుకొని, దేశాన్ని విముక్తి చేయడానికి ఒక కొత్త బాటను ఈ పోరాటాలు ప్రదర్శించాయి.

రెండోది, ఈ పోరాటాలు శత్రు బలగాల నుండి ఆయుధాలను చేజిక్కించుకొని గెరిల్లా బలగాలను, ప్రజాసైన్యాన్ని బీజరూపంలో నిర్మించుకోవడానికి ప్రజలకు ఒక బాటను చూపాయి.

మూడోది, అవి, ప్రజాయుద్ధ రాజకీయాలతో కార్మిక, కర్షక, విద్యార్థి, యువజనులు, మేధావులు, మహిళలు, దళితులు, ఆదివాసీలు మొదలైన వారిని వేలాది మందిని జాగృతం చేశాయి.

నాలుగోది, ఆ పోరాటాలు శ్రామికవర్గ పార్టీ రూపంలో నాయకత్వాన్ని నెలకొల్పడం ద్వారా ఈ వెల్లువను సంఘటితం చేయాలని ప్రయత్నం చేశాయి. ఏ.ఐ.సి.సి.ఆర్. ఏర్పాటుతో మొదలుకొని 1969లో పార్టీ ఏర్పాటు దాకా ఈ కృషి అంచెలంచెలుగా సాగింది. ఉద్యమాన్ని విప్లవ బాట నుండి పక్కదారి పట్టించాలని చూసిన అన్ని రూపాలలో అవకాశవాదంతోనూ, పోకడలతోనూ పోరాడడం వల్లనే ఇది సాధ్యమయ్యింది.

అంతిమంగా, ఈ కాలం దేశ ప్రజలను వీర త్యాగాలతో ఉత్తేజపర్చింది. వేలాదిమంది అసమాన ధైర్య సాహసాలతో క్రూర చిత్రహింసలను అనుభవించారు, జైళ్లలో మగ్గారు, అమరులయ్యారు. సమాజాన్ని ఇలా విప్లవాత్మకంగా పరివర్తన చెందించాలంటే ఇదో తప్పనిసరి అవసరమే.

## పార్టీ ఏర్పాటు

దేశంలో పలు రాష్ట్రాలలో నక్సల్‌బరీ తరహా పోరాటాలు వ్యాప్తి చెందిన నేపథ్యంలో దేశంలో ఒక సమన్వయ కమిటీ, రహస్య, కేంద్రీకృత విప్లవ పార్టీ, ఒక కొత్త తరహా లెనినిస్టు పార్టీ తక్షణ అవసరంగా ముందుకు వచ్చింది.

కొత్త పార్టీని ఏర్పాటు చేసే ప్రక్రియకు నక్సల్‌బరీ తిరుగుబాటు చెలరేగిన తరువాత రెండేళ్లకాలం పట్టింది. అయితే, విప్లవ పార్టీని ఏర్పరచడానికి సిద్ధాంత రాజకీయ పోరాటం మాత్రం 1964లోని 7వ కాంగ్రెస్ నుండే మొదలైంది. పైన చెప్పుకున్న విధంగానే 1964-67 మధ్యకాలంలో కా. సి.ఎం. రాసిన 8 డాక్యుమెంట్లు అటువంటి ఒక పార్టీకి సిద్ధాంత రాజకీయ ప్రాతిపదికను ఏర్పరిచాయి. నక్సల్‌బరీ, దాని వెన్నంటి వచ్చిన అదే తరహా ఉద్యమాలు విప్లవ పార్టీ ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేశాయి. 1967 నవంబర్‌లో అఖిల భారత కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటుతో, కొత్త పార్టీ ఏర్పాటు దిశగా నిర్మాణపరమైన మొదటి అడుగు వేయడం జరిగింది.

7 రాష్ట్రాల నుంచి వచ్చిన విప్లవ కామ్రేడ్స్ కలకత్తాలో 1967 నవంబర్ 12, 13 తేదీల్లో సమావేశమై అఖిల భారత సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ జారీ చేసిన ప్రకటనను లిబరేషన్ పత్రిక తన 1967 నవంబర్ సంచికలో ప్రచురించింది. అఖిలభారత సమన్వయ కమిటీ ఏర్పాటును పెకింగ్ (బీజింగ్) రేడియో ప్రశంసించింది. అది ఆ ప్రకటనను కూడా ప్రసారం చేసింది.

నక్సల్‌బరీ తిరుగుబాటు తర్వాత చెలరేగిన వివిధ రైతాంగ ఉద్యమాలను సమన్వయించాల్సిన సత్వర అవసరం ఉందని కమిటీ భావించింది. ఈ సమన్వయం ఒక కొత్త తరహా పార్టీ ఏర్పాటుకు సన్నాహకంగా ఉంటుంది. అది ఆ ప్రకటనలో చాలా సరిగ్గానే ఇలా పేర్కొంది :

'దేశంలోని పలు ప్రాంతాలలో విప్లవ రైతాంగ పోరాటాలు ఇప్పుడు చెలరేగుతున్నాయి, లేదా చెలరేగనున్నాయి. ఈ పోరాటాలను సాధ్యమైనంత మేరలో అభివృద్ధి చేసి నాయకత్వాన్ని అందించడం అన్నది కార్మికవర్గ అగ్రగామి దళంగా మనకు తప్పనిసరి విప్లవ బాధ్యత. ఆ లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుంటూ, పార్టీ లోపల, వెలుపలా ఉన్న విప్లవ శక్తులన్నీ నేడు దేశంలోని వివిధ ప్రాంతాలలో ఎక్కడికక్కడ ఒంటరిగా ప్రజాపోరాటానికి చెందిన వేరు వేరు రంగాలలో పనిచేస్తున్నా - తప్పనిసరిగా తమ కార్యకలాపాలను సమన్వయపరచుకోవాలి, మార్క్సిజం-లెనినిజం-మావో ఆలోచనా విధానం మార్గదర్శిగా ఉండే ఒక విప్లవ పార్టీని నిర్మించడానికి తమ బలగాలను ఏకం చేయాలి. మధురైలో జరిగిన చివరి, నిర్ణయాత్మక వెన్నుపోటు తర్వాత పరిస్థితి ఏమాత్రం జాగును సహించలేని స్థితిలో ఉంది. అందువల్లనే సమన్వయం ఇంత సత్వర అవసరంగా ముందుకు వచ్చింది.'

అందుచేత, వివిధ రాష్ట్రాలకు చెందిన కామ్రేడ్స్‌మైన మేము, పై పంథాలో ఆలోచిస్తూ, ఆ పంథాకనుగుణంగా పనిచేస్తున్న మేము, కలకత్తాలో సమావేశమై అఖిల భారత సమన్వయ కమిటీని ఏర్పరచాలని నిర్ణయించాం. కమిటీ తరపున దాని ప్రధాన కర్తవ్యాలు తెలియజేస్తున్నాము.

1) అన్ని స్థాయిలలోనూ సమరశీల, విప్లవ పోరాటాలను, ప్రత్యేకించి నక్సల్‌బరీ తరహా రైతాంగ పోరాటాలను కార్మికవర్గ నాయకత్వం కింద అభివృద్ధి చేసి, సమన్వయపర్చడం;

2) కార్మికవర్గం, తదితర శ్రమజీవుల సమరశీల, విప్లవ పోరాటాలను అభివృద్ధి చేయడం, ఆర్థికవాదాన్ని ఎదిరించి పోరాడడం, ఈ పోరాటాలను వ్యవసాయ విప్లవం దిశగా నడిపించడం;

3) రివిజనిజం, నయా రివిజనిజాలకు వ్యతిరేకంగా రాజీలేని సిద్ధాంత పోరాటాన్ని నడపడం, నేటి శకపు మార్క్సిజం-లెనినిజమైన మావో ఆలోచనా విధానాన్ని బహుళ ప్రాచుర్యంలోకి తేవడం, ఈ పునాదిపై పార్టీ లోపల, వెలుపల ఉన్న విప్లవశక్తులన్నిటిని ఏకం చేయడం;

4) కామ్రేడ్ మావో ఆలోచనా విధానం వెలుగులో భారత దేశ పరిస్థితిని నిర్దిష్ట విశ్లేషణపై ఆధారపడుతూ ఒక విప్లవ కార్యక్రమం, ఎత్తుగడల పంథాకై సన్నాహాలను చేపట్టడం.

ఈ కమిటీ ఆరు నెలల తర్వాత, నక్సల్‌బరీ రైతాంగ తిరుగుబాటు మొదటి వార్షికోత్సవ సందర్భంగా 1968 మే 14 నాడు, తన మొదటి సమావేశ తదనంతర పరిణామాలను సమీక్షించింది. మారిన పరిస్థితి దృష్ట్యా ఒక కొత్త ప్రకటనను జారీ చేయాలని, తన పేరును కూడా కమ్యూనిస్టు విప్లవకారుల అఖిల భారత సమన్వయ కమిటీగా మార్పు చేయాలని నిర్ణయించింది. దీనికి కామ్రేడ్ సుసీతల్ రాయ్ చౌదరి కన్వీనర్‌గా ఉన్నారు. విప్లవకారులు ఇంగ్లీషులో 'లిబరేషన్' అనీ బెంగాలీలో 'దేశబ్రతి' అనీ రాజకీయ పత్రికలు తీసుకువచ్చారు.

అప్పటికి బర్ద్వాన్ ప్లీనం జరిగింది. ఆంధ్ర, జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రాల కామ్రేడ్స్ అందులో పాల్గొన్నారు. బర్ద్వాన్ ప్లీనం నాటికే పశ్చిమ బెంగాల్‌లోని విప్లవకారులను సి.పి.ఎం. నాయకత్వం బహిష్కరించింది. ఈ రెండు ప్రతినిధి బృందాలు ప్లీనం ముసాయిదాను నిరాకరించి, ఒక ప్రత్యామ్నాయ ముసాయిదాను ప్రతిపాదించాయి. అయితే ప్లీనం పాత రివిజనిస్టు పంథానే ఆమోదించింది. ఈ నేపథ్యంలోనే భారతదేశ మంతటా ఉన్న నిజమైన విప్లవకారులు సి.పి.ఎమ్. నుండి బయటకు వచ్చారు. ఏ.ఐ.సి.సి.ఆర్.ను ఏ.ఐ.సి.సి.సి.ఆర్.గా మార్పు చేశారు. కొత్త పార్టీ ఏర్పాటుకు సన్నాహాలు మొదలు పెట్టారు. నక్సల్‌బరీ తిరుగుబాటు తదనంతరం విప్లవకారులు

సి.పి.ఎం. నాయకత్వానికి వ్యతిరేకంగా తిరగబడ్డారు, దానినుండి బయటకు వచ్చారు. సమన్వయ కమిటీలో చేరారు.

భారత విప్లవానికి మిత్రులు, దాని లక్ష్యాల గురించి దేశ విముక్తికి బాట గురించి ఏ.ఐ.సి.సి.సి.ఆర్. ప్రకటన చాలా సరిగానే ఇలా వివరించింది : ''నేడు అమెరికా సామ్రాజ్యవాదం, సోవియట్ రివిజనిజం, భారత బడా భూస్వాములు, దళారీ నిరంకుశ బూర్జువా వర్గం - ఇవే భారత ప్రజల ప్రధాన శత్రువులు, మన శ్రమజీవి ప్రజారాశుల మూపులపై పెను భారాలుగా తయారైన నాలుగు పర్వతాలు.

'ఈ బద్ధశత్రువుల ప్రత్యక్ష, పరోక్ష పాలనను కూలదోయడం ద్వారానే ప్రజల ప్రజాస్వామిక విప్లవం విజయవంతం కాగలదు. ఈ విప్లవ ప్రధాన బలగమైన రైతాంగం కార్మికవర్గ నాయకత్వం కింద, గ్రామీణ ప్రాంతాలలో విప్లవ బేస్ ఏరియాలను ఏర్పాటు చేయాలి, దీర్ఘకాలిక సాయుధ పోరాటాన్ని నడపాలి, గ్రామీణ ప్రాంతాల నుండి నగరాలను చుట్టుముట్టాలి. అంతిమాన వాటిని చేజిక్కించుకోవాలి, దేశవ్యాప్త అంతిమ విజయాన్ని సాధించాలి. కార్మికవర్గానికి, రైతాంగానికి మధ్య దృఢ మైత్రి ఐక్య సంఘటనకు పునాదిగా ఉంటుంది. ఈ ఐక్యసంఘటనలో కార్మికవర్గం, రైతాంగం, పెటీ బూర్జువాలు, జాతీయ బూర్జువాలు ఉంటారు.'

''భారత ప్రజల శత్రువులను కూలదోయాలంటే కుట్ర పద్ధతులను కాక, కేవలం ప్రజాపంథానే అనుసరించి తీరాలి'' అని అది సూచించింది.

నూతన ప్రకటన ఇలా పునరుద్ఘాటించింది. 'అన్ని రకాల రివిజనిస్టులు - డాంగే రివిజనిస్టులు, నయా రివిజనిస్టు ముఠా - అమెరికా సామ్రాజ్యవాదం, సోవియట్ నయా వలసవాదం, దేశంలో అభివృద్ధి నిరోధకుల తైనాతీలని రుజువైంది. వీరు భారత ప్రజల శత్రువులనేదాంట్లో సందేహమే లేదు. బర్ద్వాన్‌లో నయా రివిజనిస్టు నాయకులు మార్క్సిస్టు వ్యతిరేక, రివిజనిస్టు సిద్ధాంత-రాజకీయ పంథాకు తమ అంతిమ ఆమోదముద్ర వేశారు. విప్లవకారుల, ప్రజల ప్రతిఘటన ఎదురవడంతో వారు ఇంకా పెద్ద జిత్తులమారలుగా తయారయ్యారు. మార్క్సిజం-లెనినిజం, ఛైర్మన్ మావో ఆలోచనా విధానాన్ని తిరస్కరించే వైఖరిని తీసుకొని పార్లమెంటు బాటకోసం వెంపర్లాడుతూ హింసాత్మక విప్లవ బాటను తిరస్కరించిన ఈ పార్టీలో అవకాశవాదులు మాత్రమే కొనసాగగలరే గానీ మార్క్సిస్టు-లెనినిస్టులు అందులో ఉండలేరు. ద్రోహి డాంగే మాదిరిగానే నయా రివిజనిస్టులు కూడా ప్రతీఘాత విప్లవ శిబిరంలో చేరిపోయారు, మార్క్సిజాన్ని నామమాత్రంగా గౌరవిస్తూ చెలరేగుతున్న వ్యవసాయ విప్లవానికి చాలా చురుకుగా వెన్నుపోటు పొడుస్తున్నారనేది బర్ద్వాన్ తర్వాత చాలా స్పష్టంగా తెలుస్తోంది. పార్టీలో ఆంతరంగిక పోరాటానికి అవకాశం ఇంకా ఉందని భావిస్తున్న వారు రివిజనిస్టు వ్యతిరేక పోరాటయోధుల శ్రేణులలో గందరగోళ బీజాలను విత్తుతున్నారు, తమని తాము సంఘటితపర్చుకోవడంలో ఆ యోధులకు అడ్డు తగులుతున్నారు' అని ఆ ప్రకటన మళ్లీ నొక్కి చెప్పింది.

ఒక కొత్త పార్టీని నిర్మించడానికి బలగాలన్నింటిని ఏకం చేయాలని విప్లవకారులందరికీ అది పిలుపునిచ్చింది. 'భారత విప్లవ విజయం మరింత చేరువయ్యేందుకు వీలుగా తమ బలగాలన్నింటిని ఏకం చేసి, తమ పోరాటాలను సమన్వయపర్చుకోవాలని దేశమంతటాగల ఛైర్మన్ మావో ఆలోచనా విధానాన్ని ఆమోదించే విప్లవకారులందరికీ ఈ చారిత్రక తరుణంలో మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాం. ఛైర్మన్ మావో యొక్క ఎర్రబావుటా కింద మనందరం కదులుదాం,

భారతదేశ నిర్దిష్ట పరిస్థితులకు ఆయన ఆలోచనా విధానాన్ని అన్వయిద్దాం, నక్సల్‌బరీ తరహా విప్లవ పోరాటాల క్రమంలో నిజమైన భారత కమ్యూనిస్టు పార్టీని నిర్మిద్దాం. ఏమంటే, ఒక విప్లవ పార్టీ లేకుండా విప్లవం విజయవంతం కాజాలదు.' 'చైర్మన్ మావో ఆలోచనా విధానంపై దృఢ విశ్వాసం ఉండి, రివిజనిస్టు, నయా రివిజనిస్టు నాయకత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసినా, ఇప్పటికీ విడివిడి గ్రూపులుగా కొనసాగుతున్న విప్లవకారులందరూ తమ గ్రూపులను రద్దు చేసుకొని అఖిల భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమన్వయ కమిటీలో తమల్ని తాము సంఘటితం చేసుకోవాలి. ఈ సమయంలో విడివిడి గ్రూపులు ఉనికిలో ఉండడం భారత విప్లవాశయానికి చాలా హానికరం' అని కూడా కోరింది.

ఏఐసీసీసీఆర్ నాయకత్వంలో దాదాపు పదమూడు రాష్ట్రాలలో రాష్ట్ర సమన్వయ కమిటీలు ఏర్పడ్డాయి. ఇవి ఆయా రాష్ట్రాలలో సాయుధ వ్యవసాయ పోరాట వెల్లువలను సమన్వయించి, నాయకత్వం వహించాయి.

ఈ ఉద్యమాలకు మార్గదర్శకత్వాన్ని అందించిన కా. చారు మజుందార్ నాయకత్వం కింద ఒక నూతన తరహా పార్టీ నిర్మించడానికి ఏఐసీసీసీఆర్ పార్టీ నిర్మాణం గురించి ఒక తీర్మానం చేసింది. భా.క.పా.(మా-లె) 1969 ఏప్రిల్ 22న ఉదయించింది. ఇది కామ్రేడ్ లెనిన్ నూరో జన్మదిన వార్షికోత్సవం. పార్టీ నిబంధనావళిని తయారు చేసి పార్టీ కాంగ్రెస్‌కు సంసిద్ధం కావడానికి ఒక సమన్వయ కమిటీ ఏర్పడింది. కలకత్తాలో జరిగిన ఒక భారీ ప్రదర్శనలో పార్టీ ఏర్పాటును ప్రకటించారు. సరిగ్గా పార్టీ ఏర్పాటుకు ముందు కలకత్తా విద్యా సంస్థలలో విద్యార్థి ఉద్యమం ఒక వెల్లువలా వచ్చింది. మావోయిస్టు విద్యార్థి సంఘం, ది ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ కోఆర్డినేషన్ కమిటీ (ప్రగతిశీల విద్యార్థి సమన్వయ కమిటీ) కలకత్తాలోనూ దాని చుట్టుపక్కలా దాదాపు అన్ని విద్యా సంస్థలలోనూ విద్యార్థి సంఘాలు చేజిక్కించుకుంది. ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటగా గుంటూరు వైద్య కళాశాల విద్యార్థులు నక్సల్బరీకి మద్దతుగా ముందుకు వచ్చి నక్సల్బరీ సంఘీభావ కమిటీ ఏర్పరిచారు. దేశంలోని వివిధ ప్రాంతాలలో పలు పోరాటాలను నిర్వహించి, అఖిల భారత స్వభావాన్ని సంతరించుకున్న తరువాత 1970 మే నెలలో పార్టీ 8వ కాంగ్రెస్‌ను నిర్వహించింది. కామ్రేడ్ సి.ఎం. కేంద్ర కమిటీ కార్యదర్శి అయ్యాడు.

## పార్టీ 8వ కాంగ్రెస్

పార్టీ 8వ కాంగ్రెస్ 1970 మే 15, 16 తేదీలలో కలకత్తాలో జరిగింది. వేళ్లూనికుని ఉన్న రివిజనిస్టు ధోరణులకు వ్యతిరేకంగా 1965 జనవరిలో కామ్రేడ్ చారు మజుందార్ మొదటి డాక్యుమెంటు ప్రచురణతో ఆరంభమై ఎడతెగకుండా కొనసాగిన సైద్ధాంతిక రాజకీయ పోరాటానికి ఇది ముగింపు. సాయుధ రైతాంగ ఉద్యమాలను నడపడంలోనూ, రివిజనిజానికి, ఆర్థికవాదానికి వ్యతిరేకంగా వారు సాగించిన పోరాటాల్లో వివిధ రాష్ట్రాల విప్లవకారులు గడించిన అనుభవాన్ని అది సంశ్లేషించింది.

భారతదేశ నిర్దిష్ట పరిస్థితులకు ఎం.ఎల్.ఎం. సిద్ధాంతాన్ని నిర్దిష్టంగా అన్వయించడం ద్వారా కాంగ్రెస్ భారత సమాజ స్వభావాన్ని అర్ధవలస, అర్ధ భూస్వామ్య సమాజంగా సరిగానే విశ్లేషించింది. సోషలిస్టు పర్‌స్పెక్టివ్‌తో కూడుకొని ఉన్న నూతన ప్రజాస్వామిక విప్లవ సాధారణ పంథాను ప్రతిపాదించింది. గ్రామీణ ప్రాంతాల నుండి నగరాలను చుట్టుముట్టి దీర్ఘకాలిక ప్రజాయుద్ధ

వ్యూహాత్మక పంథాను ముందుకు తీసుకువెళ్లింది. పార్టీ కార్యక్రమాన్ని, నియమ నిబంధనావళిని ప్రవేశపెట్టి ఆమోదించింది. దీనికి అదనంగా కా. సి.ఎం. తన పరిచయ ప్రసంగంలో రాజకీయ నిర్మాణ నివేదికను కూడా ప్రవేశపెట్టారు. విప్లవానికి నాయకత్వం వహించడానికై ఒక కేంద్ర కమిటీని ఎన్నుకొని తద్వారా నిర్దిష్ట నిర్మాణ స్వరూపం కూడా ఇవ్వబడింది. దేశం మొత్తం మీద నుంచీ 35 మంది ప్రతినిధులు కాంగ్రెస్‌కు హాజరయ్యారు. ఇరవై ఒక్క మంది సభ్యుల కేంద్ర కమిటీని ఎన్నుకున్నారు. సీసీ తొమ్మిది మంది సభ్యుల పొలిట్‌బ్యూరోను ఎన్నుకుని ప్రాంతీయ బ్యూరోలను ఏర్పాటు చేసింది.

భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర పుటల్లో ఈ చరిత్రాత్మక కాంగ్రెస్ ఒక గుణాత్మక మూల మలుపు. అది దశాబ్దాల రివిజనిస్టు ఆచరణను ముగించి వేసింది. భారత విప్లవానికి ఒక కొత్త విప్లవ బాటను రూపొందించింది. అది సి.పి.ఐ.లో ఉన్న కృశ్చెవైట్ రివిజనిజాని, సి.పి.ఐ.(ఎం) నయా రివిజనిజాన్ని - 1964లో 7వ కాంగ్రెస్ తర్వాత సి.పి.ఎస్.యు, సి.పి.సి. రెంటికి సమాన దూరంలో ఉండడం అనే పేరిట ఆ పార్టీకి ఇది ఒక లక్షణమైంది - రెంటినీ తిరస్కరించింది. సి.పి.ఐ.గానీ, అటు తర్వాత సి.పి.ఎం. గానీ భారత విప్లవానికి ఒక విప్లవ కార్యక్రమాన్ని, బాటను, వ్యూహాన్ని, ఎత్తుగడలను రూపొందించడంలో ఘోరంగా విఫలమయ్యాయి. పార్లమెంటరీతత్వం, వర్గసామరస్యాలలో పీకల లోతు కూరుకుపోయాయి. తద్వారా భారత విప్లవానికి వెన్నుపోటు పొడిచాయి.

భారతదేశ నిర్దిష్ట పరిస్థితుల, మొత్తం ప్రపంచ పరిస్థితుల నిర్దిష్ట విశ్లేషణ తర్వాత భారత విప్లవానికి మౌలికంగా సరైనదైన కార్యక్రమాన్ని, బాటను, వ్యూహాన్ని, ఎత్తుగడల పంథాను మొట్టమొదటి సారిగా రూపొందించిన పార్టీ భా.క.పా. (మా-లె)యే. భా.క.పా.(మా-లె) కార్మికవర్గపు అత్యంత అభివృద్ధి చెందిన శాస్త్రీయ సిద్ధాంతమైన మార్క్సిజం-లెనినిజం-మావోయిజంతో సాయుధమై ఉంది గనుకనే ఇది సాధ్యమైంది. ఎం.ఎల్.ఎం. సిద్ధాంతాన్ని సి.పి.ఐ. వెర్రిగా వ్యతిరేకించింది. సి.పి.ఐ.(ఎం) ఆ సిద్ధాంతాన్ని కార్యాచరణకు మార్గదర్శిగా ఆమోదించడానికి నిరాకరించింది. భా.క.పా.(మా-లె) ఒక కొత్త తరహా పార్టీ. రహస్య పార్టీ. ఈ పార్టీ పార్లమెంటరీ బాటను తిరస్కరించింది, అన్ని రకాల రివిజనిజాన్ని తిరస్కరించింది. గ్రామీణ ప్రాంతాల్లో అధికారాన్ని చేజిక్కించుకొని అంతిమంగా నగరాలను చుట్టుముట్టడం, దేశవ్యాప్త విజయం సాధించడం అనే దీర్ఘకాల ప్రజాయుద్ధ పంథాకు దృఢంగా కట్టుబడి ఉంది.

ఈ కారణం వల్లనే 1970లో జరిగిన మన పార్టీ కాంగ్రెస్ భారత విప్లవ పథ నిర్దేశకురాలిగా గొప్ప ప్రాధాన్యతను సంతరించుకుంది. అది సి.పి.ఐ.(ఎం) లోపలనే ఒక విప్లవ ప్రవంతిగా ఉంటూ సి.పి.ఎం. రివిజనిజాన్ని తోసిపుచ్చిన తర్వాత మొదట ఏ.ఐ.సి.సి.సి.ఆర్. గానూ, తర్వాత 1969లో భా.క.పా. (మా-లె) గాను పునస్సంఘటితమైన ప్రవంతి స్వీకరించిన పంథాను, విధానాలను పటిష్టపర్చింది.

ఆ కాంగ్రెస్ భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో మొట్టమొదటిసారిగా విప్లవ కార్యక్రమాన్ని రూపొందించిన చారిత్రాత్మక పార్టీ కార్యక్రమాన్ని ఆమోదించింది. అది మావో సే టుంగ్ ఆలోచనా విధానాన్ని ప్రస్తుత కాలపు మార్క్సిజం లెనినిజంగా గుర్తించింది. భారత విప్లవాన్ని శ్రామికవర్గ మహత్తర సాంస్కృతిక విప్లవంలో భాగంగా గుర్తించింది. భారత విప్లవం నూతన ప్రజాస్వామిక దశ, సోషలిస్టు దశ అనే రెండు దశలను దాటాల్సి ఉంటుందని స్పష్టంగా

చెప్పింది. నక్సల్‌బరీ తిరుగుబాటు నాటి నుండి విప్లవకారులు చేపట్టిన దీర్ఘకాల ప్రజాయుద్ధ పంథాయే నూతన ప్రజాస్వామిక విప్లవ దశలో భారత విప్లవ బాట అని నొక్కి చెప్పింది. భూస్వామ్య విధానం, దళారీ నిరంకుశాధికార పెట్టుబడిదారీ విధానం, అమెరికా సామ్రాజ్యవాదం, సోవియట్ సోషల్ సామ్రాజ్యవాదం అనేవే కూలదోయవలసి ఉన్న నాలుగు పెద్ద పర్వతాలుగా గుర్తించింది. నూతన ప్రజాస్వామిక విప్లవ దశలో నాలుగు విప్లవ వర్గాలుగా కార్మికవర్గం, రైతాంగం, పెటీ బూర్జువాలు, జాతీయ బూర్జువాలను సరిగానే గుర్తించింది. ఈ నాలుగు వర్గాలతో కార్మికవర్గ నాయకత్వం కింద కార్మిక కర్షక మైత్రి పునాదిగా వ్యూహాత్మక విప్లవ ఐక్యసంఘటనను ఏర్పరచాలని సరిగానే గుర్తించింది. భారత సమాజ బహుళ స్వభావాన్ని గుర్తించింది. స్వయం నిర్ణయాధికారం కోసం జాతులు సాగించే అన్ని ధర్మ పోరాటాలకు మద్దతు నివ్వాలని పిలుపునిచ్చింది. దేశంలో విప్లవానికి నాయకత్వాన్ని అందించడానికి రహస్య పార్టీ ప్రాధాన్యత గురించి నొక్కి చెప్పింది.

నిజంగానే, అది దేశంలో ఒక కొత్త విప్లవ పంథాను గొప్ప స్పష్టతతో నెలకొల్పిన చారిత్రక కాంగ్రెసే. పునర్నిర్మించబడిన భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ మొదటి కాంగ్రెస్‌గా, అన్ని రకాల రివిజనిజాలతోనూ శాశ్వతంగా పూర్తిగా తెగతెంపులు చేసుకున్న కాంగ్రెస్‌గా, భారత విప్లవానికి కొత్త విప్లవ పంథాను నెలకొల్పిన కాంగ్రెస్‌గా ఈ 8వ కాంగ్రెస్ అనుపమానమైనదిగా నిలుస్తుంది. భారత విప్లవ చరిత్రలో శాశ్వత స్థానాన్ని పొందుతుంది.

## ఉద్యమ వ్యాప్తి - రాజుకున్న నిప్పురవ్వ

అనతికాలంలోనే నక్సల్‌బరీ బాటను అనుసరిస్తూ శ్రీకాకుళం, బీర్‌భూం, ముషాహరి, దేబ్రా-గోపీవల్లభపూర్, తెరాయ్‌ల్లోనూ, పంజాబ్, ఆంధ్ర, పశ్చిమ బెంగాల్‌లలోని ఇతర ప్రాంతాలలో, తమిళనాడు, కేరళ, ఉత్తర ప్రదేశ్ వగైరా దేశంలోని ఇతర ప్రాంతాలలోనూ రైతాంగ సాయుధ పోరాటాలు చెలరేగాయి. ఆ విధంగా సాయుధ విప్లవ రైతాంగ పోరాటాలు నక్సల్‌బరీ నుండి దేశంలోని పలు ప్రాంతాలకు వ్యాపించాయి. ఈ ఉద్యమానికి బొడ్డురాయి వంటి పశ్చిమ బెంగాల్ లోనే కాక, ఆంధ్ర, బీహార్ రాష్ట్రాలలో గట్టి పునాదిని ఏర్పరిచాయి.

వీటిలో అతి ముఖ్యమైనది శ్రీకాకుళ సాయుధ పోరాటం. 1967 అక్టోబర్ 31 నాడు కామ్రేడ్స్ కోరన్న, మంగన్నలను గిరిజన సంఘ సమావేశానికి వెళుతుండగా లేవిడి గ్రామ భూస్వాములు హత్య చేసారు. ఈ ఘటన జరిగిన వెంటనే ఈ పోరాటం మొదలయ్యింది. శ్రీకాకుళ సాయుధ రైతాంగ పోరాటం మూడేళ్లపాటు కొనసాగింది. రైతులు గెరిల్లా దళాలుగా సంఘటితమయ్యారు. పోలీసుల పైనా, భూస్వాముల పైనా దాడులు చేశారు. భూస్వాముల భూములను, పంటలను, ఆస్థులను స్వాధీనం చేసుకున్నారు. పార్వతీపురం ఏజెన్సీ ప్రజా ప్రభుత్వం ఏర్పడి కొంతకాలం పాటు పని చేసింది. కాని, 1970 చివరికి సి.ఆర్.పి.ఎఫ్.కు చెందిన బలగాలను పెద్దయెత్తున మోహరించి, వందలాది గిరిజన గ్రామాలలో ఫాసిస్టు దమనకాండకు పాల్పడి, ఈ ఉద్యమాన్ని అణిచివేశారు. వెంపటాపు సత్యం, ఆదిభట్ల కైలాసం, పంచాది క్రిష్ణమూర్తి, నిర్మల, సుబ్బారావు పాణిగ్రాహి, చాగంటి భాస్కర్‌రావు, దేవినేని మల్లిఖార్జున్ వంటి పలువురు నాయకులు ఈ ఉద్యమ క్రమంలో అమరులయ్యారు.

ఉత్తర ప్రదేశ్‌లోని తెరాయ్ ప్రాంతానికి చెందిన లఖింపూర్-ఖేరిలో 1968 తొలిభాగంలో

రైతాంగం క్రూర భూస్వాములకు వ్యతిరేకంగా తిరగబడసాగారు. తీవ్ర పోలీసు దమనకాండ ఉన్నప్పటికీ ఉద్యమం విస్తరించింది. పలువురు భూస్వాములకు గ్రామాలు వదిలి పారిపోక తప్పలేదు.

బీహార్‌లోని ముజఫర్‌పూర్ జిల్లాలోని ముషాహరిలో 1968 మలిభాగంలో భూ పోరాటాలు మొదలయ్యాయి. పంటల స్వాధీనం ఒక పెద్ద ఉద్యమంలా సాగింది. భూస్వాముల, పోలీసుల దాడులను ఎదుర్కోవడానికి గెరిల్లా యూనిట్లను నెలకొల్పడం జరిగింది.

మిడ్నాపూర్ జిల్లాలో దేబ్రా గోపీవల్లభపూర్‌లో కలకత్తా విశ్వవిద్యాలయం విద్యార్థులూ కొందరు మేధావులూ 1968 లో రైతాంగాన్ని సంఘటితం చెయ్యసాగారు. 1969 నాటికి సాయుధ రైతాంగ గెరిల్లా పోరాటం ప్రారంభించారు. దీంతో అనేక మంది భూస్వాములు గ్రామాలు విడిచి వెళ్లవలసి వచ్చింది. 1971 ప్రారంభం నాటికి పోలీసు కాంపుల మీద కూడా దాడులు సాగించారు. దేబ్రాలో భూస్వాములకు వ్యతిరేకంగా వేలాది మంది రైతాంగాన్ని సమీకరించారు. ఇది మరింతగా మిడ్నాపూర్ సరిహద్దుల బీహార్‌లో సింగ్‌భూంకూ ఒరిస్సాలో మయూర్‌భంజ్‌కూ వ్యాపించింది. రైతాంగాన్ని, ముఖ్యంగా భూమిలేని, పేద రైతాంగాన్ని భూస్వాములకు వ్యతిరేకంగానూ రాజ్య యంత్రాంగం మీద దాడి చెయ్యడానికీ సంఘటితం చేసారు. సాయుధ రైతాంగ దళాలు ఏర్పడ్డాయి. భూస్వాముల భూములూ ఆస్తులూ గుంజుకున్నారు. క్రూర భూస్వాములను చంపివేసారు. సాయుధ గెరిల్లా పోరాటాన్ని ప్రారంభించారు.

పోరాట ప్రాంతాలకు ఆనుకుని ఉన్న ఖరగ్‌పూర్ డివిజన్‌లో రైల్వే కార్మికులను సంఘటితం చేసి కార్మికోద్యమానికి నాయకత్వం వహించారు. కార్మికులలో ఒక సెక్షన్ రైతాంగ పోరాటంలో పాల్గొంది.

బీర్‌భూమ్‌లో, నక్సల్‌బరీతో ఉత్తేజితులైన విద్యార్థి యువజనులు, ఈ జిల్లాలోని భూస్వాములకు వ్యతిరేకంగా రైతాంగాన్ని సంఘటితం చేసే కర్తవ్యాన్ని తమ భుజాలకు ఎత్తుకోవడంతో, ఇక్కడి పోరాటం 1968 మధ్య కాలం నుండి వ్యాప్తి చెందనారంభించింది. గెరిల్లా దళాలు ఏర్పడ్డాయి. భూస్వాములు, పోలీసుల నుండి ఇంచుమించుగా 200 తుపాకులను గుంజుకున్నారు. 1971 మలి భాగం నుండి ఈ ఉద్యమంపై పోలీసు, పారా మిలటరీ బలగాలు పెద్దయెత్తున దమనకాండకు పూనుకోవడంతో అది చల్లబడనారంభించింది.

ఈ ఉద్యమాల ఫలితంగా విప్లవ రైతాంగ కమిటీల ఏర్పాటుతో ప్రజల విప్లవాధికారం బీజరూపంలోనే అయినా దేశంలో మొట్టమొదటి సారిగా నెలకొల్పబడింది. ఇది ప్రత్యేకంగా శ్రీకాకుళం, బీర్‌భూమ్‌లలో మాత్రమే కాక ఇతర ప్రాంతాలలో సైతం కొట్టొచ్చినట్టు కనపడింది. అంతేకాదు, మొట్టమొదటి సారిగా శత్రు బలగాల నుండి భూస్వాముల నుండి ఆయుధాలు గుంజుకున్నా. ప్రజాసైన్యపు పిండ రూపంగా గెరిల్లా నిర్మాణాలు ఏర్పరిచారు. ఈ కారణం చేతనే దీర్ఘకాల ప్రజాయుద్ధ మార్గం సిద్ధాంత రూపంలోనే కాక, పై పోరాటాల నిర్దిష్ట ఆచరణ ద్వారా కూడా ఉనికి లోకి వచ్చింది.

కలకత్తా, దాని చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు నక్సల్బరీ రైతాంగ తిరుగుబాటుకు మద్దతుగా దృఢంగా ముందుకు వచ్చారు. కొద్ది కాలంలోనే నక్సల్బరీ తిరుగుబాటు ఇచ్చిన విప్లవ పిలుపు ఆ ప్రాంతమంతటా వ్యాపించింది. ప్రజల ఉత్సాహానికి హద్దు లేదు. విద్యార్థులూ, యువతా, కార్మికులూ మేధావులూ పెద్ద సంఖ్యలో రివిజనిజం ప్రభావం నుంచీ బయటకు వచ్చి, తమ

సంఘీభావం తెలిపారు. 'నక్సల్బరీ కృషక్ సంగ్రామ్ సహాయక్ సమితి' ని ఏర్పరిచి, దాని పతాక కింద వేలాది మంది ప్రజలను సమీకరించారు. విప్లవ ప్రజల ఐక్యతను తీసుకురావడంలో ఇది ఒక చారిత్రక అడుగు.

ఈ తిరుగుబాటును అణిచివెయ్యడానికి ప్రభుత్వం చేస్తున్న చర్యలకు నిరసనగా విద్యార్థులూ, యువతా, కార్మికులూ మేధావులూ కలకత్తా వీధులను ముంచెత్తారు. ఎన్‌కేఎస్ఎస్ఎస్ పిలుపుతో వేలాది మంది ప్రజలు కదిలి యూఎఫ్ ప్రభుత్వ క్రూర అత్యాచారాలకు నిరసనగా బహిరంగ సభలు పెట్టారు. నక్సల్బరీ తిరుగుబాటుకు తమ సంఘీభావం తెలియజేసారు. రైతాంగ తిరుగుబాటుతో ప్రేరణ పొందిన కార్మికులు తమ ప్రజాస్వామిక హక్కులు సాధించుకోవడానికి జరుగుతున్న 'ఘెరావ్' కార్యక్రమాలను తీవ్రతరం చేసారు. ఇది పారిశ్రామిక ప్రాంతాలంతటానూ అధికారులూ, యజమానులూ బడా వ్యాపార సంస్థల అదుపులో ఉన్న కార్యాలయ ప్రాంతాలలోనూ వ్యాపించింది.

సీపీఐ(ఎం), సీపీఐ వంటి రివిజనిస్టు పార్టీలకూ రివిజనిస్టు నాయకత్వంలో ఉన్న ఏఎస్ఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐలకూ వ్యతిరేకంగా విద్యార్థి రంగం తిరగబడింది. పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టూడెంట్ ఫెడరేషన్ (పీజీఎస్ఎఫ్, విద్యార్థి సమాఖ్య) ముందుకు వచ్చి, పెద్ద ఎత్తున విద్యార్థులనూ యువతనూ సమీకరించింది. విప్లవ రాజకీయాలను వ్యాపింపచెయ్యడంలో చారిత్రక పాత్రను నిర్వహించింది. వాళ్లు మహత్తర శ్రామికవర్గ సాంస్కృతిక విప్లవ రాజకీయాలను ప్రచారం చేసారు. ప్రజా బాహుళ్యం చేసారు. వాళ్లు లేవనెత్తి ఆచరణలోకి తీసుకువచ్చిన ప్రముఖ నినాదాలు ఇవీ -

**1.** గ్రామాలకు తరలండి

ఈ పిలుపుకు స్పందనగా విద్యార్థులూ యువతా వేలాదిగా నగరాలూ పట్టణాలూ వదిలి, పశ్చిమ బెంగాల్, దాని చుట్టుపక్కల బీహార్, ఒరిస్సాలలో గ్రామీణ ప్రాంతాలన్నింటికీ వెళ్లారు. భూమి లేని, పేద రైతాంగంతో మమేకమయ్యారు. విప్లవ రాజకీయాలు బోధించారు. నక్సల్బరీ తిరుగుబాటు ప్రాముఖ్యతను వివరించారు. భూస్వామ్య పోరాటాన్ని పెంపొందించడానికి రైతాంగాన్ని సమీకరించారు.

**2. గత చరిత్ర సమీక్ష**

గత చరిత్రను సమీక్షించి, ప్రజల, ముఖ్యంగా రైతాంగం చేసిన సామ్రాజ్యవాద వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక పోరాటాలను తెలియజేయవలసిందిగా వాళ్లు మేధావులకూ, ముఖ్యంగా చరిత్రకారులకూ సాంఘిక శాస్త్రవేత్తలకూ సామాజిక శాస్త్రవేత్తలకూ పిలుపిచ్చారు. స్వేచ్ఛా, జనతా ప్రజాస్వామ్యాలను సాధించడానికి తాము చేసిన నిరంతర పోరాటాల గురించి ప్రజలు తెలుసుకోగలిగారు.

**3. విగ్రహ ధ్వంస ఉద్యమం**

బెంగాల్ పునరుద్ధరణగా చెప్పుకుంటున్న దాని వీరుల విగ్రహాల మీద దాడి జరిగాయి. ఎందుకంటే వాళ్లు బ్రిటిషువాళ్ల, భూస్వాముల క్రూర అణిచివేత కాంపెయిన్‌కు వ్యతిరేకంగా వాళ్లు ఏమీ మాట్లడలేదు. వాళ్లల్లో కొందరు వలస పాలకులకూ వారి చెంచాలకూ మద్దతు కూడా ఇచ్చారు. అధికారిక చరిత్రకు వ్యతిరేకంగా ఈ తిరుగుబాటు విగ్రహ ధ్వంస ఉద్యమ రూపం తీసుకుంది. గత చరిత్ర అధ్యయనంలో శాస్త్రీయ దృష్టిని కలిగించింది.

**4. ఆయుధ స్వాధీన కాంపెయిన్**

వర్గ శత్రువుల నుంచీ, పోలీసుల నుంచీ ఆయుధాలు స్వాధీనం చేసుకోవడం ఒక పెద్ద

కాంపెయిన్‌గా చేపట్టారు. ఇందులో విద్యార్థులూ యువతా ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ విప్లవ పోరాటాలూ కార్యకలాపాలూ కూడా ఎంతో మంది నాటక సంస్థలనూ నవలాకారులనూ రచయితలనూ సంగీతకారులనూ మేధావులనూ ప్రభావితం చేసింది. వందలాది విప్లవ నాటకాలు ప్రదర్శించారు. పాటలు కట్టారు. నవలలూ కథలూ రాసి, ప్రచురించారు. రాష్ట్రమంతటా విప్లవ సంస్కృతి అలరారింది. ఈ సాంస్కృతిక కార్యకర్తలలో కొద్ది మంది గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి విప్లవ రైతాంగ పోరాటాలను పటిష్టం చేసారు. పాలక దోపిడీ వర్గాల, వారి ప్రభుత్వ అత్యాచారలన్నింటినీ ధిక్కరించారు.

కలకత్తాలో పోరాటాలూ కాంపెయిన్‌లూ ప్రజలను ఉత్తేజితులను చేసినప్పటికీ పట్టణ గెరిల్లా యుద్ధం మీద అతిగా శ్రద్ధ పెట్టడం వల్ల అది క్రమేపీ క్షీణించిపోయింది.

## కా. సి.ఎమ్. అమరత్వం

క్రూర చిత్రహింస ద్వారా ఒక కొరియర్ నుంచీ రాబట్టి, కా. సి.ఎమ్.ను 1972 జులై 16న కలకత్తాలో ఒక షెల్టర్‌లో అరెస్టు చేసారు. అరెస్టయిన సమయంలో ఆయన కార్డియాక్ ఆస్త్మా జబ్బుతో బాధపడుతున్నాడు. పన్నెండు రోజుల పాటు పోలీసు కస్టడీలో ఉన్నప్పుడు ఆయనను చూడడానికి ఎవ్వరినీ అనుమతించలేదు. అదే నెల 28 తెల్లవారి ఆయన పోలీసు కస్టడీలో అమరుడయ్యాడు.  ఆయన చనిపోయిన తరువాత కూడా పోలీసులు ఎంతో భయపడ్డారు. ఆ ప్రాంతమంతా చుట్టుముట్టేసారు. కుటుంబ సభ్యులు మినహా ఎవ్వరినీ ఆయన మృతదేహం దగ్గరకు రానివ్వలేదు.

ఆయన మరణం భారత విప్లవానికి, ప్రపంచ విప్లవానికి గొప్ప నష్టం. ఆయన అమరత్వం దశాబ్దాల తరబడి రివిజనిస్టు విద్రోహం తర్వాత గట్టి సిద్ధాంత రాజకీయ పునాది మీద ఆరంభించిన విప్లవోద్యమానికి, పునర్నిర్మించబడిన భా.క.పా. (మా-లె) చరిత్రలో మొట్టమొదటి మహత్తర అధ్యాయానికి ముగింపు పలికింది.

# అధ్యాయం - 3

# 72 తర్వాత వెనుకంజ - కొత్త వెల్లువకు సన్నాహాలు (1972-77)

ఈ కీలక కాలాన్ని నాలుగు ప్రధాన అంశాల పునాదిగా విశ్లేషించవచ్చు.

మొదటిది, అది భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో కమ్యూనిస్టు విప్లవకారులు ఎదుర్కొన్న అతి గడ్డుకాలం. మార్క్సిస్టు లెనినిస్టు మావోయిస్టు శిబిరంలో ఉన్న ప్రతి కమ్యూనిస్టు ఒక పరీక్షను ఎదుర్కోవాల్సి వచ్చింది. శత్రుదాడిని తట్టుకొని నిలబడగలిగే వారెవరు, లొంగిపోయేవారెవరు, పీడిత ప్రజారాశులతో దృఢంగా ఎవరు నిలబడతారు, శత్రు శిబిరానికి ఎవరు లొంగిపోతారు, వారు ఎటువంటి గుణపాఠాలు నేర్చుకుంటారు, మార్క్సిస్టు-లెనినిస్టు గుణపాఠాలా, రివిజనిస్టు పాఠాలా? ప్రజాయుద్ధం కోసం ప్రజలను పునఃసంఘటితం చేయడానికి ఎవరు నిజంగా చొరవ చేస్తారు, ఎవరు శుష్కవాదోపవాదాలకే పరిమితమవుతారు, ఎవరు నిజమైన, సమర్థులైన నాయకులుగా నిలబడతారు, ఎవరు బూటకపు నాయకులుగా తేలిపోతారు అన్నదే ఆ పరీక్ష.

రెండోది, అది రాజ్య బలగాల భారీ దమనకాండ నడుమ రాజకీయ, సిద్ధాంత గందరగోళం నెలకొన్న కాలం. వెన్ను చూపడాలు, విద్రోహాలు, చీలికలు, క్రియాశూన్యత్వం, పై దానికి తోడయ్యాయి.

మూడోది, అది, గొప్ప వీరోచిత త్యాగాలను, ఏటికి ఎదురీదడంలో అపార సాహసాలను, గొప్ప విప్లవ స్ఫూర్తితో సాయుధ పోరాటాన్ని కొన్ని పాకెట్లలో కొనసాగించడాన్ని కూడా చవి చూసిన కాలం అది.

చివరిది, గతాన్ని విశ్లేషించి, గుణపాఠాలు రాబట్టడానికి, కమ్యూనిస్టు విప్లవకారుల ఐక్యతకు, పునరేకీకరణ కృషికి ప్రయత్నాలు ఆరంభించడానికి, ఒక వైపున కొత్త వెల్లువకు, సన్నాహాలకు, మరో వైపున అవకాశవాద శక్తులను ఎండగట్టడానికీ చాలా ముఖ్య కాలం అది.

## ఉద్యమ వెనుకంజ, పార్టీ చీలిక

ఎత్తుగడలపూర్వకమైన తప్పులతో సహా ఇతర రాజకీయ, నిర్మాణ బలహీనతలు, తీవ్ర దమనకాండ, భారీ నష్టాలు, అనుభవరాహిత్యం, అంతర్గతంగా మితవాద అవకాశవాదుల విచ్ఛిన్నకర చర్యలు, వీటి ఫలితంగా వెనుకంజ, రాజకీయ సిద్ధాంత గందరగోళం మొదలయినవాటన్నింటి కారణంగా పార్టీ చీలిపోసాగింది. ఎస్.ఎన్.ఎస్. విద్రోహంతో పార్టీలో మొదటి చీలిక 1971 నవంబర్‌లో చోటు చేసుకుంది. కామ్రేడ్ సి.ఎం. అమరులైన ఏడాదిలోనే పార్టీ చీలికలు, పేలికలైంది. 8వ కాంగ్రెస్ తర్వాత కేవలం రెండేళ్ల వ్యవధిలోనే పెద్ద సంఖ్యలోనే కేంద్ర కమిటీ సభ్యులు అమరులయ్యారు. కొందరు అరెస్టు కాగా ఇతరులు ద్రోహం చేశారు. మిగిలిన ఇద్దరు కేంద్ర కమిటీ సభ్యులు కా. శర్మ, కా. సునీతికుమార్ ఘోష్‌లకు రాష్ట్ర కమిటీలతో సజీవ సంబంధాలు లేవు.

భారతదేశ విప్లవోద్యమంలో 72 తర్వాత ఘట్టం ఈ విధంగా పార్టీ అనేక చిన్న గ్రూపులుగా చీలిపోవడాన్ని చవిచూసింది. ఈ గ్రూపులలో కొన్ని క్రమంగా తమ స్వంత పంథాలు, ఆచరణలతో స్వతంత్ర పార్టీలుగా పటిష్టమయ్యాయి. వాటిలో కొన్ని 1967-72 కాలపు గొప్ప పోరాటాల విప్లవ వారసత్వానికి నిజ వారసులమని చెప్పుకుంటూ కొత్త కేంద్ర కమిటీలను ఏర్పరచుకోగా, మరి కొన్ని గ్రూపులు విప్లవ శక్తులన్నింటి ఏకం చేయాలని, భా.క.పా. (మా-లె) పునస్సంఘటితం చేయాలనే తమ ఆకాంక్షను వ్యక్తం చేశాయి.

1972 వెనుకంజ, పార్టీ అనేక చీలిక గ్రూపులుగా ఛిద్రమవడం మన పార్టీ చరిత్రలో అతి చీకటి అధ్యాయం. కేంద్ర కమిటీ విచ్ఛిన్నమయిన కారణంగా భారత విప్లవానికి కేంద్రం లేకపోవడం, సహజంగానే 1980 దాకా పరిమిత ప్రాంతాలకు /రాష్ట్రాలకు పరిమితమై పనిచేసే గ్రూపులు, పార్టీలకు జన్మనిచ్చింది.

ఒక వంక, మునుపటి పీపుల్స్‌వార్, పార్టీ యూనిటీల కొత్త కేంద్రాల నాయకత్వంలోనూ, మరో వంక ఎం.సి.సి. నాయకత్వంలోనూ దేశంలో కొన్ని ప్రాంతాలలో ఉద్యమ పునరుద్ధరణ విప్లవ ప్రజారాశులలో కొత్త ఆశలను చిగురించింది. 1980 నాటికి భా.క.పా.(మా-లె)కు చెందిన కొన్ని ఫ్యాక్షన్లు అంతరించాయి. కొన్ని ఇంకా చీలికలకు గురయ్యాయి, మరికొన్ని రివిజనిస్టుగా మారాయి.

## టి.ఎన్.-డి.వి.-సి.పి.ఆర్. గ్రూపు

గ్రేట్ డిబేట్ ప్రభావంతో డి.వి, టి.ఎన్., సి.పి.ఆర్.లు సి.పి.ఎం. నాయకత్వంలో కొంత మేరలో ఆంతరంగిక రాజకీయ పోరాటం సాగించారు. నక్సల్‌బరీ పోరాటం తర్వాత వారు 1968 ఫిబ్రవరిలో జరిగిన పాలకొల్లు ప్లీనంలోనూ, 1968 ఏప్రిల్‌లో జరిగిన బర్ద్వాన్ ప్లీనంలోనూ ఆధునిక రివిజనిజాన్ని వ్యతిరేకిస్తూ ప్రత్యామ్నాయ డాక్యుమెంట్లను ప్రవేశపెట్టారు. డి.వి., టి.ఎన్., సి.పి.ఆర్.లు నక్సల్‌బరీని సమర్థించినప్పటికీ సోవియట్ కమ్యూనిస్టు పార్టీని రివిజనిస్టు పార్టీగా గుర్తించలేదు. వారికి ఈ కింది విషయాలపై స్పష్ట వైఖరి లేదు - 1) ప్రపంచ సోషలిస్టు విప్లవ కేంద్రంగా చైనా, 2) మా-లె-మా మార్గదర్శక సిద్ధాంతంగా స్వీకరించడం, 3) దీర్ఘకాల ప్రజాయుద్ధాన్ని భారత విప్లవ బాటగా ఆమోదించడం, 4) ఎన్నికల బహిష్కరణ. వీటిపై స్పష్ట వైఖరి లేకపోవడమే కాక సి.పి.ఎం. నుండి బయటకు రాకూడదనే బలమైన అభిప్రాయం వారికుంది. అంతకుముందు సి.పి.ఎమ్.లో ఒక రహస్య రాష్ట్ర కమిటీని ఏర్పరచిన డి.వి, టి.ఎన్, సి.పి.ఆర్. తదితరులకు కొన్ని సంఘటనల వల్ల సి.పి.ఎమ్. నుండి బైటకు రావాల్సి వచ్చింది.

తమకు మార్గదర్శకత్వాన్నిచ్చి, ఉద్యమాన్ని పురోగమింపజేయడానికి సాయపడమని శ్రీకాకుళం జిల్లా కమిటీ నాయకత్వం మీద ఎంతో ఒత్తిడి చేసింది. ఉద్యమానికి నాయకత్వం వహించడానికి నాయకత్వం అర్ధమనస్కంగానే ఒప్పుకుంది. అయితే పోరాటాన్ని పురోగమింపజేయడానికి దారిలో ఎన్నో అడ్డంకులు పెట్టింది. వారి ఏ.ఐ.సి.సి.సి.ఆర్.లో చేరడానికి తటపటాయించారు. శ్రీకాకుళం కామ్రేడ్స్ అపార ఒత్తిడి కారణంగానూ, 'నక్సల్‌బరీ సంఘీభావ కమిటీ' అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటూనూ, డి.వి. నాయకత్వంలోని రాష్ట్ర కమిటీ ఒకే ఒక ఓటు మెజారిటీతో ఏ.ఐ.సి.సి.సి.ఆర్.లో చేరాలని నిశ్చయించింది. వారు చివరికి 1968 నవంబర్‌లో చేరారు. ముమ్మర చర్చల తర్వాత వారు ఏ.ఐ.సి.సి.సి.ఆర్. మౌలిక అంశాలను అంగీకరించినప్పటికీ, వారికి ఎన్నికల బహిష్కరణ సమస్య పైనా, విప్లవ పరిస్థితి ఉనికిలో ఉండడం పైనా, ప్రజాయుద్ధానికి సంబంధించిన ఎత్తుగడల పైనా, పార్టీ ఏర్పాటు పద్ధతి పైనా మొదలయిన అనేక అంశాలలో రిజర్వేషన్లు ఉన్నాయని తరువాత పరిణామాలు రుజువు చేశాయి.

డి.వి - టి.ఎన్. - సి.పి.ఆర్.ల ఆచరణ, వారి స్వీయ అంచనాలు, భావాలకు అనుగుణంగానే కొనసాగింది. దాని ఫలితంగా ఏ.ఐ.సి.సి.సి.ఆర్.కు ఆంధ్ర రాష్ట్ర కమిటీతో సంబంధాలను బంద్ చేసుకోవలసి వచ్చింది. ఏ.ఐ.సి.సి.సి.ఆర్. రాజకీయ అవగాహనకు వ్యతిరేకంగా 1) టి.ఎన్, కేరళ విప్లవకారులు పోలీసు స్టేషన్‌పై చేసిన రెయిడ్‌ను ఖండించారు. 2) శ్రీకాకుళ సాయుధ పోరాటానికి నామమాత్ర మద్దతు నందించారు. 3) ఆంధ్రా అసెంబ్లీకి తన రాజీనామాను సమర్పించడంలో టి.ఎన్. ఊగిసలాడాడు.

ఈ ముగ్గురు ఏ.ఐ.సి.సి.సి.ఆర్. మౌలిక అవగాహనకు వ్యతిరేకంగా ఉన్నారు కాబట్టి ఏ.పి.సి.సి.ఆర్.తో తెగతెంపులు చేసుకుంటూ అఖిల భారత విప్లవకారుల సమన్వయ కమిటీ 1969 ఫిబ్రవరిలో ఒక లేఖ రాసింది. దీని తర్వాత డి.వి, టి.ఎన్, సి.పి.ఆర్.లు వేరే ఏ.పి.సి.సి.ఆర్.ను ఏర్పాటు చేశారు.

కొద్ది కాలానికే వాళ్లు శ్రీకాకుళంలో సాయుధ పోరాటాన్ని వ్యతిరేకించ సాగారు. భూస్వాములకు వ్యతిరేకంగా ఆత్మరక్షణకే పరిమితమవ్వాలని, రాజ్య బలగాలకు వ్యతిరేకంగా దాన్ని చేపట్టకూడదని

వారు వాదించారు. ఫార్మేషన్లను కేవలం గ్రామ ఆత్మరక్షణా యూనిట్లకే పరిమితం చేయాలి, సాయుధ గెరిల్లా దళాలను ఏర్పరచరాదనీ, గెరిల్లా యుద్ధ నిర్వహణకు శత్రువు నుండి ఆయుధాలను స్వాధీనం చేసుకోకూడదనీ వాదించారు. 1969 ఏప్రిల్‌లో తమ 'తక్షణ కార్యక్రమాన్ని' ప్రకటించారు.

టి.ఎన్., డి.వి, సి.పి.ఆర్. గ్రూపు గోదావరి లోయలో సాయుధ ఆత్మరక్షణా దళాలను ఏర్పాటు చేశారు. అయితే చివరికి భూస్వాముల నుండి తక్షణం ఆయుధాలు గుంజుకునే సమస్యపై చీలిపోయారు. సి.పి.ఆర్. తన స్వంత పార్టీని ఏర్పరిచాడు. సాయుధ ఆత్మరక్షణా దళాలను ఏర్పాటు చేశాడు.

## మావోయిస్టు కమ్యూనిస్టు సెంటర్

ఎంసీసీ నక్సల్బరీ పోరాటానికి మద్దతు ఇచ్చినప్పటికీ పార్టీ నిర్మాణ పద్ధతికి సంబంధించి కొన్ని ఎత్తుగడల విభేధాలు ఉన్న కారణంగా సీపీఐ(ఎంఎల్)లో చేరలేదు. దాని చరిత్రను మూడు దశలుగా చెప్పుకోవచ్చు.

1964 నుంచీ 1968 వరకూ మొదటి దశ అనవచ్చు. సీపీఐ(ఎం) ప్రథమ కాంగ్రెస్‌లో రివిజనిస్టు పంథా అప్పుడే ప్రారంభమయ్యింది. 'దక్షిణ్ దేశ్ గ్రూప్' గా (అది నడుపుతున్న బెంగాలీ పత్రిక పేరు మీద) పని చేస్తూ అది రివిజనిస్టు పంథాకు వ్యతిరేక తిరుగుబాటుకు నాయకత్వం వహించింది. విప్లవ పంథాను పెంపొందించడానికి ఒక రహస్య విప్లవ కేంద్రాన్ని నెలకొల్పింది. దీనికి అమూల్యా సేన్, కన్హాయ్ ఛటర్జీలు ఇద్దరు ప్రధాన వ్యవస్థాపకులు. ఇది ప్రధానంగా సైద్ధాంతిక పోరాటాలు నడిచిన కాలం. ఈ విధంగా పని చేస్తూ, ప్రధాన కామ్రేడ్‌లు అప్పటికే కార్మిక సంఘంలోనూ విద్యార్థి సంఘంలోనూ యువ రంగంలోనూ నాయకత్వ పాత్ర వహిస్తున్నారు. నాయకత్వ కామ్రేడ్‌లు కూడా కార్మిక రైతాంగ ఉద్యమంలో ముడిపడి ఉన్నారు. ఈ కాలంలో ముందుకు వచ్చిన సైద్ధాంతిక అంశాలు ఏమంటే - (i) రాజకీయ, నిర్మాణ రంగాలలో రివిజనిస్టులతో స్పష్టమైన విభజన రేఖ గీయడం (ii) భారత విప్లవ రోజువారీ విప్లవాచరణను సిద్ధాంతానికి జోడించడం (iii) రాజకీయ, ఎత్తుగడల పంథాను కేవలం లాంఛనంగా పెంపొందించడం కాకుండా వివిధ కార్యకలాపాల రంగాలలో దానికి ఒక నిర్దిష్ట స్వరూపాన్ని కల్పించడం (iv) ఈ విప్లవ విధానాలు, శైలీ, పద్ధతుల మీద ఆధారపడి, విప్లవ పోరాటాల క్రమంలో, విప్లవ సిద్ధాంత మార్గదర్శకత్వంలో విప్లవ పార్టీని నిర్మించడం.

రెండో దశ 1969 నుంచీ 1978 వరకూ. ఈ కాలంలో పార్టీ పంథానూ విధానాలనూ పథకాలనూ అమలు చేసారు. 'ఎర్ర వ్యవసాయ విప్లవ ప్రతిఘటనా యుద్ధా' న్ని నెలకొల్పే దిశగా ఆచరణాత్మక అనుభవం సాధించడం. దక్షిణ్ దేశ్ (హిందీలో లాల్ పతాక) లో 'భారత విప్లవ దృక్పథం', 'భారత విప్లవ ఎత్తుగడల పంథా - పర్స్‌పెక్టివ్' అన్న రెండు వ్యాసాలతోనూ 1969 అక్టోబరు 20వ తేదీన ఎంసీసీ ఏర్పాటుతోనూ ఇది ప్రారంభమయ్యింది. ఈ పునాదిగా సుందర్‌బన్స్, 24 పరగణాలూ, హుగ్లీ, మిడ్నాపూర్, క్లక్సా, గయా హజారీబాగ్‌లలో పని ప్రారంభమయ్యింది. ఈ అనుభవాలన్నింటిలోకీ కంక్సా హజారీబాగ్‌లలో జరిగినవి అత్యంత ఉత్సాహభరితమైనవి. ఇక్కడ కూలీ పెంపు కోసం, పంటల స్వాధీనం కోసం, ఎరువుల సమస్య మీదా, భూస్వాముల నుంచీ తిండి గింజల జప్తు కోసం, వివిధ రకాల రాజకీయ, సామాజిక

పీడనకు వ్యతిరేకంగానూ విశాల ఉద్యమం నిర్మితమయ్యింది. అలాగే ఒక విశాల ప్రజా ఉద్యమం నిర్మాణమయ్యింది. కొందరు క్రూర భూస్వాములను శిక్షించారు. శత్రువును నిరాయుధం చేసి, ప్రజలను సాయుధం చేసే దిశగా చర్యలు తీసుకున్నారు. కొన్ని గెరిల్లా దళాలూ ఆత్మరక్షణా దళాలూ నిర్మించారు. కంక్సా పోరాటాల ద్వారా విప్లవ రైతాంగ కమిటీల గురించిన సూత్రం మొదటిసారిగా పెంపొందింది. 1972-'77 మధ్య కాలంలో ఉద్యమం ఎంతో నిర్బంధాన్ని ఎదుర్కొంది.

1979-1988 వరకూ మూడో దశ. రెండో దశలో అనుకూల ప్రతికూల పాఠాలను తీసుకుని ఈ కాలంలో సిద్ధాంతాన్నీ ఆచరణనూ సుసంపన్నం చేసారు. ఈ దశలో ఎంసీసీ బీహార్ మీద శ్రద్ధ పెట్టింది. ప్రజా సైన్యాన్నీ బేస్ ఏరియానీ నిర్మించే దృక్పథంతో బీహార్-బెంగాల్ స్పెషల్ ఏరియా కమిటీని నెలకొల్పారు. 'విప్లవ రైతాంగ పోరాటల సన్నాహక కమిటీ' ఏర్పరిచారు. త్వరలోనే విప్లవ రైతాంగ సమితులు ఆవిర్భవించారు. ఈ దశలో మిలిటెంటు పోరాటాలు పెంపొందాయి భూస్వాముల అధికారం ధ్వంసమయ్యింది. వేలాది ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుని భూమి లేని వారికి పంచి పెట్టారు. భూస్వాముల ఆస్తిని స్వాధీనం చేసుకుని పంచారు. అయితే ఇదే కాలంలో ఈ సంస్థ వ్యవస్థాపక సభ్యులు అమూల్యా సేన్ 1981 మార్చిలోనూ కన్హాయ్ ఛటర్జీ 1982 జులైలోనూ మరణించారు.

ఇప్పుడు ఉద్యమం బీహార్‌లో హజారీబాగ్, గిరిఢ్, గయా, ఔరంగాబాద్ మొదలయిన జిల్లాలన్నింటికీ వ్యాపించింది. ఇవాళ బీహార్‌లో ఎంసీసీ ఒక గణనీయమైన శక్తి.

## మార్క్సిస్టు లెనినిస్టు శిబిరంలో మూడు ధోరణులు

ఈ పీరియడ్‌లో భా.క.పా. (మా-లె)కి చెందిన, ఇతర కమ్యూనిస్టు విప్లవకారులకు చెందిన శక్తులు 1970ల చివరకు మూడు విశాల ధోరణుల కింద వర్గీకృతమయ్యాయి.

మొదటి ధోరణి, దీనిలో విప్లవ ద్రోహులు ఎస్.ఎన్.ఎస్., కాను సన్యాల్, అషీమ్ ఛటర్జీ ప్రాతినిధ్యం వహించిన రివిజనిస్టులు, టి.ఎన్-డి.వి, సి.పి.ఆర్. వగైరా మితవాద పెడ ధోరణికి చెందిన వారు ఉన్నారు. వీళ్లందరూ నక్సల్‌బరీ ఉద్యమం పైనా, కామ్రేడ్ చారుమజుందార్ పైనా విషం కక్కుతూ దాడులు చేశారు. వారు పార్టీ మౌలిక పంథా, కార్యక్రమాల నుండి పక్కదారి పట్టారు. 1970 దశకం చివరికి ఈ పార్టీలన్నీ ఎన్నికలలో పాల్గొన నారంభించాయి. వీటిలో కొన్ని సాయుధ దళాలను నడిపినప్పటికీ అవి సంస్కరణవాద ఆచరణలో పీకల దాకా కూరుకు పోయాయి. రాజకీయాధికారం స్వాధీనం చేసుకోవాలనే లక్ష్యం గల నిర్దిష్ట కార్యక్రమమేదీ వాటికి లేదు. (గత రెండు దశాబ్దాల కాలంలో ఈ ధోరణికి చెందిన గ్రూపులు నిరంతరంగా చీలికలకు గురై ఫలితంగా అంతరించడం, విచ్ఛిన్నమవడం, క్రియాశూన్యత్వం లేదా విద్రోహాల దాకా కూడా వెళ్లాయి) కాలక్రమాన నిజమైన విప్లవ సెక్షన్లు/శక్తులు అనేకం మూడవ ధోరణిలో చేరాయి.

రెండవ ధోరణి : రెండవ ధోరణికి సంబంధించి, మహదేవ్ ముఖర్జీ తదితర లిన్‌పియావో ముఠాలు, కామ్రేడ్ జోహార్ అమరత్వం తర్వాత కొద్ది సంవత్సరాల పాటు వినోద్‌మిశ్రా గ్రూపు వంటి కొన్ని లిన్ వ్యతిరేక అతివాద ఒంటెత్తు పోకడ గ్రూపులు ఉన్నాయి. వినోద్‌మిశ్రా గ్రూపు 80వ దశకం తొలిరోజుల నాటికి పార్లమెంటరీ పంథాను చేపట్టి అంతకు ముందటి స్థితికి పూర్తిగా విరుద్ధ స్థితికి చేరుకుంది. ఈ అతివాద దుస్సాహసికవాద గ్రూపులు సాయుధ పోరాటం

తప్ప మరే ఇతర పోరాట నిర్మాణ రూపాన్నైనా చేపట్ట నిరాకరిస్తూ గత తప్పుల నుండి ఎటువంటి గుణపాఠాలనైనా నేర్చుకోనిరాకరిస్తూ పిడివాదంతో నిర్మూలనా ఎత్తుగడలను సమర్థించాయి. ఈ ధోరణికి చెందిన వారిలో అనేకులను పోలీసులు చంపేశారు, మరి కొందరు నిష్క్రియాపరులయ్యారు. మిగిలినవారు మొదటి ధోరణిలోగానీ, మూడవ ధోరణిలో గానీ చేరారు. అందువల్ల ఈ ధోరణి ఇప్పుడు ఉనికిలో ఉండీ లేనట్టుగా ఉంది.

మూడవ ధోరణి : గతాన్ని మౌలికంగా మార్క్సిస్టు-లెనినిస్టు దృక్పథం నుండి సమీక్షించి, నక్సల్‌బరీ ఉద్యమంలోని, భా.క.పా.(మా-లె) పంథాలోని పాజిటివ్ అంశాలనన్నింటినీ స్వీకరించి, అతివాద ఒంటెత్తు పోకడ ఎత్తుగడలను తోసిపుచ్చి ప్రజాపంథాతో శ్రద్ధాపూర్వక విప్లవాచరణలో నిమగ్నమైన ఎం.ఎల్. శక్తులు ఈ ధోరణికి ప్రాతినిధ్యం వహిస్తాయి. కె.ఎస్. నాయకత్వంలో భా.క.పా.(మా-లె) ఆంధ్ర రాష్ట్ర కమిటీ, పంజాబ్‌లో కా. శర్మ, పశ్చిమ బెంగాల్‌లో కా. సునీతి కుమార్ ఘోష్, అటు తర్వాత భా.క.పా.(మా-లె)(పి.యు.), మరికొన్ని ఇతర గ్రూపులు ఈ ధోరణికి చెందుతాయి. ఇవన్నీ కూడా తొలి భా.క.పా.(మా-లె)కు చెందినవే.

భా.క.పా.(మా-లె) కాక, ఎం.సి.సి. మూడో ధోరణికి చెందిన మరో ముఖ్యమైన సంస్థ. వెనకడుగు తరువాత కొంత కాలం పాటు ఇవి సాపేక్షికంగా చిన్నవే అయినప్పటికీ దీర్ఘకాల ప్రజాయుద్ధం అనే సరైన పంథాను అనుసరిస్తూ, పైన పేర్కొన్న అన్ని ధోరణులకు చెందిన విప్లవశక్తులను ఏకం చేస్తూ, చివరకు మావోయిస్టు శిబిరంలో రెండు ప్రధాన స్రవంతులుగా తేలాయి - భా.క.పా.(మా-లె) కు ప్రతినిధిగా భా.క.పా.(మా-లె)[పీడబ్ల్యూ], ఎం.సి.సి.ఐ.

8వ కాంగ్రెస్‌లో ఎన్నుకున్న కేంద్ర కమిటీ విచ్ఛిన్నం అయిన తర్వాత ఒక కొత్త కేంద్ర కమిటీ ఏదీ లేకపోవడంతోనూ, 9వ కాంగ్రెస్ నిర్వహణకు అవకాశమే లేకుండింది. రష్యా, చైనా విప్లవాల చరిత్రలో ఎన్నడూ కానరానటువంటి ఒక ప్రత్యేక పరిస్థితి ఇది. వెనుకంజ తరువాత దీర్ఘకాలం పాటు నాయకత్వ కొనసాగింపు లేదు. కేంద్ర కమిటీ లేకపోవడంతో అఖిల భారత స్థాయిలో పార్టీని ఏకం చేయడమనేది చాలా కాలం పాటు స్వీయాత్మక ఆకాంక్షగానే మిగిలిపోయింది.

1972 తదనంతర కాలంలో గ్రూపులు, వ్యక్తులు చీలిపోవడం, ఏకమవడం అన్నది భారత విప్లవ రాజకీయాలకు ఒక ప్రత్యేక లక్షణం అయింది. ఎం.ఎల్.ఎం. సిద్ధాంతానికి సంబంధించిన విషయాలలో పిడివాదం, నిర్మాణ విషయాల్లో సంకుచిత ఒంటెత్తువాదం, నాయకత్వంలో అతివాద లేదా మితవాద అవకాశవాదం, పెటీ బూర్జువా అహంభావం - వీటి వల్ల ఏ రెండు గ్రూపులూ చిరకాలం మన్నే విప్లవ ఐక్యతను సాధించలేక పోయాయి.

## వెనుకంజ, దాని గుణపాఠాల మదింపు

1980ల తర్వాత మన ఉద్యమాన్ని సమీక్షించి సముచితమైన గుణపాఠాలను రాబట్టే ముందు మనం తప్పనిసరిగా నక్సల్‌బరీ తిరుగుబాటు విజయాలు, లోపాలు, గుణపాఠాల గురించి, నక్సల్‌బరీ తరువాత దేశవ్యాప్తంగా వచ్చిన వెల్లువ గురించి, అటు తర్వాత వచ్చిన వెనుకంజ గురించి మరోసారి గుర్తు చేసుకోవాల్సి ఉంటుంది. దీనిని ''మన ఆత్మవిమర్శ నివేదిక'' (గతాన్ని సమీక్షించుకుందాం, సాయుధ పోరాట బాటలో విజయవంతంగా ముందుకు సాగుదాం) లో సమీక్షించుకున్నాం. ఇది పార్టీ ఏర్పడిన నాటి నుండి 1972 దాకా పార్టీ చరిత్రకు సంబంధించిన ముఖ్య డాక్యుమెంటు. దీన్ని ఆంధ్ర రాష్ట్ర కమిటీ, అది సి.ఓ.సి.లో ఉన్న కాలంలో

1974లో రాసింది. దీన్ని భా.క.పా.(మా-లె)(పీపుల్స్‌వార్) ఏర్పడిన సమయంలో 1980లో మరింత సుసంపన్నం చేయడం జరిగింది. 8వ కాంగ్రెస్ పాజిటివ్ విజయాలను ఆ ఎస్.సి.ఆర్.లో ఈ విధంగా పేర్కొనడం జరిగింది.

1. భారత సమాజ స్వభావం గురించి సరైన అంచనా.
2. భారత సమాజంలోని మౌలిక వైరుధ్యాలు, ప్రధాన వైరుధ్యం గురించి సరైన విశ్లేషణ.
3. నడుస్తోన్న భారత విప్లవం దశ, స్వభావాల గురించి సరైన అంచనా.
4. రాజకీయ వ్యూహంపై అంటే మన మిత్రులెవరు, శత్రువు లెవరు అనే విషయంపై సరైన అంచనా.
5. భారత విప్లవ బాట గురించి సరైన అవగాహన.
6. రివిజనిస్టు పార్టీల ప్రభావాన్ని తుడిచిపెట్టనిదే భారత ప్రజాస్వామిక విప్లవంలో ప్రజల విజయం అసాధ్యం అనే వాస్తవాన్ని గుర్తించడం.
7. సోవియట్ సోషల్ సామ్రాజ్యవాదం సైతం కమ్యూనిజం ముసుగులో ప్రపంచ ప్రజలకు ప్రమాదకరమైన శత్రువుగా ముందుకు వచ్చిందని గుర్తించడం.
8. అన్ని జాతుల ప్రజలకు విడిపోయే హక్కుతో సహా స్వయం నిర్ణయాధికారం కోసం ఏకం చేయడం అనే లక్ష్యంతో జాతుల సమస్యను లెనినిస్టు సిద్ధాంతానికి అనుగుణంగా పరిష్కరించవలసిన అవసరాన్ని గుర్తించడం.
9. విప్లవం సాయుధ పోరాటం ద్వారానే సాధ్యమని, ప్రజాసైన్యం లేకపోతే ప్రజలకుండేదేమీ లేదని గుర్తించడం.
10. మార్క్సిజం-లెనినిజం-మావో ఆలోచనా విధానాన్ని మార్గదర్శక సిద్ధాంతంగా గుర్తించడం.

అందుకని, ఈ పాజిటివ్ అంశాల కారణంగా భారత రాజకీయ వాతావరణంలో ఈ కింది అంశాలు సువ్యవస్థితమయ్యాయనే నిర్ధారణకు ఆ "ఆత్మవిమర్శనా నివేదిక" వచ్చింది. 1) రివిజనిజంపై గట్టి దెబ్బ కొట్టాం, 2) సాయుధ పోరాటం ఎజెండాలోకి వచ్చింది, 3) నడుస్తోన్న సాయుధ పోరాటం దోపిడీకి గురవుతున్న ప్రజారాశుల ఆలోచనల్లో మొత్తం మీద చూసినప్పుడు యువజనుల ఆలోచనల్లో ఒక విప్లవాత్మక మార్పుకు దారితీసింది, 4) తీవ్ర పోరాటాలు జరుగుతున్న ప్రాంతాలలో ప్రజలు సమరాల్లో కాకలు తీరారు 5) దేశమంతటా మరింత సమరశీలమైన పోరాట రూపాలను, బూర్జువా నాయకత్వం విధించిన హద్దులకు కట్టుబడి ఉండడానికి తిరస్కరించిన సమరశీల పోరాటరూపాలకు తావిచ్చింది. 6) దేశవ్యాప్తంగా పార్టీ ప్రతిష్ట నానాటికి పెరుగుతూ ఉండడం.

అయితే, భారత విప్లవ స్వభావం, దశల గురించిన, దాని రాజకీయ, సైనిక వ్యూహం గురించిన అవగాహన సరైనదే అయినప్పటికీ, వ్యూహాన్ని అమలుచేయడానికి వినియోగించే ఎత్తుగడలు, పని పద్ధతి, శైలి ఎం.ఎల్.ఎం.కు అనుగుణంగా లేవు. కాంగ్రెస్ సమయంలో పార్టీ అవగాహనలోని ఈ లోపాల ఫలితంగా అనేక నష్టాలు కలిగాయి. ఎస్‌సీఆర్ ప్రకారం ఆనాటి మన అవగాహనలో నెగెటివ్ అంశాలను క్లుప్తంగా చెప్పుకోవాలంటే –

1) శక స్వభావం గురించి తప్పుడు అవగాహన.

2) ఆ కాలంలో అంతర్జాతీయ, దేశీయ పరిస్థితిపై తప్పుడు అంచనా.
3) పార్టీ నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేయడం. మరో మాటలో చెప్పాలంటే విప్లవ పరిస్థితి ప్రాబల్యంలో ఉండడమొక్కటే విప్లవ విజయానికి సరిపోతుందనే వైఖరి.
4) పై తప్పుడు అవగాహన, అంచనాలకు అనుగుణంగా పోరాటంలో అపరిపక్వ పిలుపులనూ, నినాదాలనూ ఇవ్వడం.
5) పోరాటంలో వర్గ శత్రు నిర్మూలన ఏకైక రూపమని, ప్రజలలో విప్లవోత్సాహాన్ని కలిగించడానికి ఏకైక మార్గమని ఆలోచించడం.
6) ప్రజాసంఘాలను, ప్రజా పోరాటాలను నిర్మించడాన్ని రివిజనిజంతో సరిపోల్చే తప్పుడు దృక్పథం.
7) జాతీయ బూర్జువాలు, ధనిక రైతులు, ఐక్య సంఘటనల విషయంలో తప్పుడు వైఖరి.
8) నగరాల్లో గెరిల్లా యుద్ధంపై అనవసరపు వక్కాణింపు.
9) అన్ని స్థాయిల నాయకత్వంలోనూ పెత్తందారీతత్వం.
10) ఏదో ఒక వ్యక్తికి విప్లవ అథారిటీ ఉండాలనే తప్పుడు దృక్పథం.

## గుణపాఠాలు - నూతన కర్తవ్యాలు

1. మార్క్సిజం-లెనినిజం మావో ఆలోచనా విధానం మన ఆలోచనకు మార్గదర్శియైన సిద్ధాంత పునాది
2. రివిజనిజాన్ని కడకంటా ఎదిరించి పోరాడాలి.
3. పార్టీ సాధారణ పంథా పట్ల దృఢంగా ఉండాలి.
4. మన అవగాహనలో పాత తప్పులను తుడిచి పెట్టేయాలి, అతివాద పెడ ధోరణిని దృఢంగా ఎదిరించి పోరాడాలి.
5. ఐక్య సంఘటన కృషి గురించి నొక్కి చెప్పింది. ఐక్యసంఘటన విషయంలో "ఒంటెత్తు పోకడ ధోరణులను వ్యతిరేకించే పేరిట మితవాద పెడ ధోరణికి బలయ్యే ప్రమాదం ఉంది" అని హెచ్చరించింది.
6. "ప్రజాసంఘాలను, ప్రజా పోరాటాలను" నిర్మించాలి, "ప్రజలను విప్లవానికి సంఘటితం చేయడం" అన్నదే ప్రధాన లక్ష్యం.
7. ఒక కొత్త తరహా పార్టీని నిర్మించడం, "పార్టీలో అంతరంగిక పోరాటాన్ని మార్క్సిస్టు మార్గంలో నిర్వహించడం"
8. పార్టీలో బోధనను ప్రత్యేకించి మార్క్సిజం-లెనినిజం-మావోయిజం (అప్పుడు మావో ఆలోచనా విధానం అనే వారు)పై సమగ్ర బోధనను నిర్వహించడం
9. అన్ని నిజమైన మార్క్సిస్టు-లెనినిస్టు పార్టీ నిర్మాణాలు, గ్రూపులను ఏకం చేయడం కోసం కృషి చేయడం
10. పాక్షిక పోరాటాలను మొత్తానికి మొత్తంగా తోసి పుచ్చకూడదు, వాటిని సాయుధ పోరాటానికి జోడించాలి.

11. ఎర్రసైన్యాన్ని, బేస్ ఏరియాలను నిర్మించాలి.

మొత్తం మీద ఎస్‌సీఆర్ విప్లవోద్యమ పునరుద్ధరణలో ప్రధాన పాత్ర నిర్వహించింది. భారతదేశంలో నిజమైన కమ్యూనిస్టు విప్లవకారులను తిరిగి ఐక్యం చెయ్యడానికి పునాది ఏర్పరిచింది.

మొత్తం మీద భారతదేశంలో విప్లవోద్యమాన్ని పునరుద్ధరించి, నిజమైన కమ్యూనిస్టు విప్లవకారుల పునరేకీకరణ చెయ్యడంలో ఎస్‌సీఆర్ ముఖ్య పాత్ర వహించింది. మొట్టమొదటగా, పార్టీ గత అతివాద దుస్సాహసిక ధోరణి నుంచీ బయటకు రావడానికి సహాయపడింది. ఉద్యమాన్ని పునర్నిర్మించడానికి నూతన శక్తులను తయారు చేసుకుంది. పార్టీని సరైన పునాది మీద పునర్నిర్మించడానికి దోహదం చేసింది. రెండోది, ముఖ్యంగా మితవాద అవకాశవాదానికీ (వెనుకంజ కాలంలో ప్రబలంగా ఉన్నది), అలాగే అతివాద ఒంటెత్తువాదానికీ, వ్యతిరేకంగా జరిగిన చర్చకు దోహదం చేసింది. మూడోది, ఉద్యమ పునరుజ్జీవానికి సైద్ధాంతిక పునాదిని ఏర్పరచింది. నాలుగోది, గత కాలపు విజయాలను బలంగా ఎత్తిపట్టడం ద్వారా, విమర్శనాత్మకంగానే అయినా కమ్యూనిస్టు విప్లవకారుల పునరేకీకరణ క్రమాన్ని సుగమం చేసింది. చివరిగా, కామ్రేడ్ సీఎం పాత్ర గురించి సమతుల్యమైన వైఖరి తీసుకోవడంతో అది కమ్యూనిస్టు ఉద్యమంలో నాయకత్వ పాత్ర గురించిన హేతుబద్ధ అవగాహనకు దోహదం చేసింది.

## భారత విప్లవంలో కామ్రేడ్ సి.ఎం. పాత్ర

కామ్రేడ్ చారు మజుందార్ అమరులైన వెను వెంటనే కమ్యూనిస్టు విప్లవకారుల శిబిరంలో మౌలికంగా తప్పుడివి అయిన రెండు ధోరణులు పొడసూపాయి. ఆయన మీద విషం కక్కి, ఏర్పడిన వెనుకంజకు ఆయన్నే ఏకైక బాధ్యునిగా చేసే ధోరణి ఒకటి కాగా, జరిగిన తప్పుల్లో ఏ ఒక్కదాన్నైనా తరచి చూడ నిరాకరించే ధోరణి మరొకటి. "ఆత్మవిమర్శ రిపోర్టు" రెండు ధోరణులను తిరస్కరించింది.

### కా.సీఎం ముఖ్య దోహదాలు

కా. సి.ఎం.ను ప్రజాయుద్ధ రాజకీయాలను మొట్టమొదటిసారిగా దేశానికి తెచ్చిన గొప్ప మార్క్సిస్టు-లెనినిస్టుగా ఆత్మవిమర్శనా రిపోర్టు వర్ణించింది. ఆయన పాజిటివ్ అంశాలను వివరిస్తూ ఆత్మవిమర్శనా రిపోర్టు ఇలా చెప్పింది. "గత 40 ఏళ్లుగా పార్టీలో దృఢంగా వేళ్లూనికొని ఉన్న రివిజనిజానికి వ్యతిరేకంగా తిరగబడిన వారిలో ఆయన అందరికంటే ముందున్నారు." గ్రేట్ డిబేట్‌లో చైనా బాటను అనుసరించడంలో భారత విప్లవ నిర్దిష్ట ఆచరణకు ఎం.ఎల్.ఎం.ను అన్వయించడంలో కామ్రేడ్స్‌కు ఆయనే నాయకత్వం వహించాడని కూడా అది చెప్పింది. ఈ పాజిటివ్ సేవలను ఎత్తిపట్టినప్పుడే ఉద్యమం తన్ను తాను పునర్నిర్మించుకొని తిరిగి బలాన్ని పుంజుకోవడం సాధ్యమవుతుంది.

కామ్రేడ్ సి.ఎం ప్రాథమికంగా 1940 నుంచీ జల్‌పాయ్‌గురి రైతాంగంలో పని చెయ్యనారంభించాడు. వారికి పేరు పొందిన నాయకుడయ్యాడు. ఆయనను అరెస్టు చెయ్యడానికి వారెంటు జారీ కావడంతో అజ్ఞాతంలోకి వెళ్లాడు. రెండో ప్రపంచ యుద్ధం బద్దలు కావడంతో పార్టీ నిషేధానికి గురయ్యింది. దాంతో రైతాంగంలో రహస్య నిర్మాణ కృషి చేసాడు. 1942లో భా.క.పా జల్‌పాయ్‌గురి జిల్లా కమిటీ సభ్యుడయ్యాడు.

1943 నాటి గొప్ప కరువు కాలంలో ఆయన జల్‌పాయ్‌గురిలో పంటల స్వాధీనానికి సంఘటితం చేసాడు. 1946లో తెభాగా ఉద్యమంలో పాల్గొన్నాడు. ఉత్తర బెంగాల్‌లో రైతుల మిలిటెంటు పోరాటాలను సంఘటితం చేసాడు. ఈ ఉద్యమం ఆయన మీద గొప్ప ప్రభావం వేసింది. సాయుధ రైతాంగం విప్లవోద్యమాన్ని పెంపొందించడం పట్ల ఆయన అవగాహనకు ఒక రూపం ఇచ్చింది. ఆ తరువాత ఆయన డార్జిలింగ్ జిల్లాలో టీ తోటల కార్మికులలో పని చేసాడు.

1956లో పాల్‌ఘాట్ కాంగ్రెస్ తరువాత పార్టీతో ఆయనకు సైద్ధాంతిక విభేధాలు మరింత పెరిగాయి. ఇండో చైనా యుద్ధం కాలంలో ఆయనను జైల్లో పెట్టారు. చీలికలో ఆయన భా.క.పా(మార్క్సిస్టు) లో చేరినప్పటికీ నాయకత్వం కీలకమైన సైద్ధాంతిక సమస్యలను నానుస్తున్నదని ఆయన గ్రహించాడు. అప్పుడే ఆయన 'చరిత్రాత్మకమైన ఎనిమిది డాక్యుమెంటులు' రాసాడు. భారతదేశంలో మావోయిస్టు ఉద్యమ ఆవిర్భావానికి ఇవి రాజకీయ సైద్ధాంతిక పునాది వేసాయి.

ఎల్లప్పటికీ పెరిగే విప్లవ పరిస్థితికి ప్రతీకగానూ భూస్వామ్య, దళారీ బూర్జువా వర్గాల నుంచీ రాజ్యాధికారాన్ని గుంజుకునే లక్ష్యం ఉన్న భారతదేశ రైతాంగ సాయుధ విప్లవానికి ముందు షరతుగానూ గుర్తించి, నక్సల్బరీ రైతాంగ తిరుగుబాటును ప్రారంభించిన కొద్ది మంది విప్లవకారులలో ఆయన ఒకడు.

భారత ప్రజాస్వామిక విప్లవానికి మార్క్సిజం లెనినిజం మావోయిజాన్ని అన్వయించడంలోనూ విప్లవానికి సరైన పంథాను రూపొందించడంలోనూ ముఖ్య పాత్ర వహించాడు. బృహత్తర వాదోపవాదాలలో ఆధునిక రివిజనిజం మీద పోరాడడంలోనూ చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రతిపాదించిన పంథాను సమర్థించడంలోనూ చురుకైన పాత్ర వహించాడు. దేశంలోకి మావోయిస్టు సిద్ధాంతాన్ని తీసుకువచ్చిన ప్రప్రథమ కామ్రేడ్‌లలో ఒకరు.

వివిధ ప్రాంతాలలో రగులుతున్న సాయుధ రైతాంగ విప్లవ పోరాటాన్ని సమన్వయించడానికీ మరింతగా పురోగమింపజెయ్యడానికీ ఏఐసీసీసీఆర్‌ను నెలకొల్పడంలో చొరవ చేసాడు. నక్సల్బరీ ప్రేరణతో రైతాంగ విప్లవంలో పాలు పంచుకోవడానికి సిద్ధమైన వాళ్లందరినీ కలుపుకు రావడంలోనూ భా.క.పా(మాలె) ను నెలకొల్పడంలోనూ ఆయన ముఖ్య పాత్ర వహించాడు.

ఈ పాజిటివ్ పాత్ర ఉన్నప్పటికీ కా.సీఎంలో కొన్ని తీవ్ర లోపాలున్నాయి. ఆత్మ విమర్శనా రిపోర్టు ఈ లోపాల గురించి సరిగానే ఇలా చెప్పింది - "ఏ.ఐ.సి.సి.సి.ఆర్. ఏర్పరచిన తరువాత నక్సల్‌బరీ జ్వాలలు దేశంలోని పలు ప్రాంతాలకు వ్యాపించగా, పోరాట క్రమంలో విజయాల పరంపరతో కామ్రేడ్ సి.ఎం.లో అహంభావం కూడా కొంత మేరలో అభివృద్ధి చెందింది. ఆయన చుట్టూ ఉన్న కామ్రేడ్స్‌లో కొందరి అనవసర పొగడ్తలు, వారు అందించిన తప్పుడివి, గోరంతల్ని కొండంతలు చేసినవి అయిన రిపోర్టులు, దాన్ని మరింత పెంచింది. తద్వారా ఆయనకు సమిష్టి నిర్ణయం కంటే తన వ్యక్తిగత నిర్ణయాల పైననే విశ్వాసం మరింతగా పెరిగింది. అది ఆయనను మార్క్సిస్టు-లెనినిస్టు మార్గం నుండి, గతితార్కిక ఆలోచనా మార్గాల నుండి మరింతగా పక్కకు తొలగడానికి దోహదపడింది. దాని వల్ల కేంద్ర కమిటీ కార్యకలాపాల నిర్వహణ కూడా దెబ్బతింది, కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రాల ఉల్లంఘన జరిగింది. పార్టీ లోపల, బయటా ఆత్మవిమర్శతో ముందుకు రావడానికీ, ఆత్మవిమర్శ చేసుకోవడానికీ ఆయనకు అహంభావం అడ్డు తగిలింది. ఇది ఆయన్ని ఇంకా నిరంకుశునిగా తయారు చేసింది. పార్టీ తప్పుడు పంథా ఇంకా కొనసాగడానికి

దోహదపడింది'.

అయినా, భారత విప్లవానికి ఆయన అపార సేవలను దృష్టిలో ఉంచుకున్నప్పుడు 'ఆయన ప్రధానంగా ఒక మార్క్సిస్టు-లెనినిస్టు, గొప్ప విప్లవకారుడు, దోపిడీకి గురవుతున్న ప్రజారాశుల ప్రియతమ నాయకుడు, ఆయన భారత విప్లవాన్ని సరైన బాటపై కెక్కించాడు" అని ఆత్మవిమర్శ రిపోర్టు నిర్ధారించింది.

## పార్టీని పునర్నిర్మించడానికి ప్రయత్నాలు

1972 నవంబరు నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీలో ఒక్కరే మిగిలారు. మిగిలిన వాళ్లు చనిపోయారు. లేదా అరెస్టయ్యారు. కామ్రేడ్ కొండపల్లి సీతారామయ్య రాష్ట్రంలో మరి కొందరు నాయకత్వ సభ్యులతో కలిసి చితికిపోయిన అనేక యూనిట్లను పునర్నిర్మించాడు. 1972 మార్చి ప్రారంభానికి రాష్ట్ర కమిటీలో మిగిలి ఉన్న ముగ్గురు సభ్యులు (వీరిలో ఇద్దరు నవంబరులో అరెస్టయ్యారు) నక్సల్బరీ కాలంలో జరిగిన పొరపాట్లను దాని విప్లవ సారం నిలబెట్టడం ద్వారా సరిదిద్దాలని ప్రయత్నించారు. ప్రజా సంఘాలను నిర్మించాలనీ ప్రజల వర్గ పోరాటాలను చేపట్టాలనీ సాధ్యమయిన చోటనల్లా ప్రజా సంఘాల నిర్మాణం ద్వారా నూతన ప్రాంతాలను విస్తరించాలనీ ఈ కమిటీ నిర్ణయించింది. వర్గ పోరాటంలో భాగంగా మాత్రమే వర్గ శత్రువుల నిర్మూలన చెయ్యాలని కూడా ఇది నిర్ణయించింది.

1973 ఆగస్టులో పార్టీ విప్లవ శక్తులను సమీకరించడానికి 'పిలుపు' పేరుతో రాజకీయ పత్రిక ప్రారంభించింది. జాతీయ అంతర్జాతీయ అంశాల మీద తన వైఖరిని తెలియజేయడమే కాకుండా ఈ పత్రిక భా.క.పా(మాలె) లోనూ ఏఐసీసీసీఆర్ బయటనూ మితవాద అవకాశవాదుల దాడులను తిప్పికొట్టడానికి సైద్ధాంతిక రాజకీయ పోరాటం నిర్వహించింది. సీఎం పంథాకు మద్దతు ఇవ్వడంలోనూ ఆనాడు ఉద్యమంలో ప్రబలంగా ఉన్న మితవాద అతివాద పెడధోరణులను తిప్పికొట్టడంలోనూ `పిలుపు' ముఖ్య పాత్ర వహించింది. ఉద్యమం సరైన పంథాలో ప్రయాణించడానికి దోహదం చేసింది.

ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర కమిటీ లేకపోవడంతో 1974 ఆగస్టులో ముగ్గురు సభ్యులతో కమిటీ పునర్నిర్మించాలని నిర్ణయించారు. ఇందులో కా.కె.ఎస్ (తెలంగాణకు ప్రాతినిధ్యం వహిస్తూ), అప్పుడే జైలు నుంచీ తప్పించుకు వచ్చిన కా.అప్పలసూరి (కోస్తా ఆంధ్రకు ప్రతినిధిగా), రాయలసీమ ప్రతినిధిగా అప్పుడే బెయిల్ మీద వచ్చిన కా.మహదేవన్ ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో పార్టీని పునర్నిర్మించడమే కాకుండా, కెఎస్ నాయకత్వం వహించిన ఆంధ్రప్రదేశ్ ప్రావిన్సియల్ కమిటీ (ఎపిపిసి) కా.సి.ఎం అమరుడయిన తరువాత పశ్చిమ బెంగాల్ మొదలయిన రాష్ట్రాల నుంచీ కేంద్ర కమిటీ సభ్యులను కలవడానికి ప్రయత్నాలు చేసింది. తన నాయకత్వంలో కేంద్ర కమిటీని ఏర్పరచిన కా.మహదేవ్ ముఖర్జీని కలిసింది. అతని తీవ్ర ఒంటెత్తుపోకడ వల్ల కనీసం సంభాషణకు కూడా అవకాశం లేదు. ఇక సీసీ మొదలయిన వాటి పునర్నిర్మాణాల గురించి విస్తారమైన చర్చ చేసే ప్రసక్తి లేదు. 1970 కాంగ్రెస్‌లో ఎన్నికైన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నలుగురు కేంద్ర కమిటీ సభ్యులలో ఇద్దరు చనిపోతే, ఇద్దరు జైల్లో ఉన్నారు. 1974 జనవరిలో కా.కేఎస్ పునర్నిర్మించిన కేంద్ర నిర్వాహక కమిటీ సమావేశానికి హాజరయ్యాడు. ఈ కమిటీలో పంజాబ్ నుంచీ కా.శర్మ (సీఓసీకి ఎన్నికైన కార్యదర్శి), బెంగాల్ నుంచీ కా.సునీతీ

కుమార్ ఘోష్, బీహార్ నుంచీ కా.రామ్‌నాథ్‌లు ఉన్నారు. వీరిలో కామ్రేడ్‌లు శర్మ, సునీతీ ఘోష్‌లు 1970 కాంగ్రెస్‌లో ఎన్నికైన సీసీ సభ్యులు.

సాధ్యమయినంత వరకూ అన్ని చీలిక గ్రూపులనూ ఏకం చెయ్యడానికీ ఎత్తుగడలను రూపొందించడానికీ గతాన్ని ఆత్మ విమర్శనాత్మకంగా అంచనా వెయ్యాలనీ ఆ తరువాత కేంద్ర కమిటీని ఎన్నుకోవడానికి కాంగ్రెస్ నిర్వహించాలనీ సీఓసీ తీర్మానించింది. మొత్తంగా మూడు ఆత్మ విమర్శనాత్మక రిపోర్టులు ఉన్నాయి. ఈ మూడు వేర్వేరు సమీక్షల మీద సీఓసీ ఏ రకంగానూ ఏకాభిప్రాయానికి రాలేకపోయింది. 1975 సెప్టెంబరు సమావేశంలో ఈ సమీక్షలను ఉపసంహరించుకుని వాటికి బదులుగా ఒక ఎత్తుగడల పంథాను తీసుకురావాలని నిర్ణయించారు. ఈ ఎత్తుగడల పంథా ఆచరణ ద్వారా ఐక్యతను పటిష్టం చేసి ఉమ్మడి ఆత్మ విమర్శనా సమీక్షకు పునాదిగా వ్యవహరిస్తుందని ఆశించారు. 'విప్లవానికి మార్గం' పేరుతో వచ్చిన ఈ ఎత్తుగడల పంథా తీవ్ర చర్చ తరువాత తయారయినప్పటికీ ఐక్యతకు ఉపయోగపడలేదు. 1977 మే సమావేశంలో బీహార్ ప్రతినిధి రామ్‌నాథ్, పశ్చిమ బెంగాల్ ప్రతినిధి సునీతీ ఘోష్‌లు రాజీనామా చేసారు. కెఎస్ అరెస్టు వల్ల ఎపి ప్రతినిధి హాజరు కాలేదు. రాజకీయ విభేధాల వల్ల సీఓసీ ఒకే నిర్మాణంగా రూపొందలేకపోయింది. కేంద్రాన్ని పునర్నిర్మించడానికి మొట్టమొదటి ప్రయత్నం కూలిపోవడంతో ఆంధ్రప్రదేశ్ కామ్రేడ్‌లు బలమైన వ్యవసాయ విప్లవోద్యమాన్ని నిర్మించడం మీద కేంద్రీకరించారు.

# రెండో భాగం

# ప్రజాయుద్ధ పునరుజ్జీవనం, వ్యాప్తి (1977-2001)

## అధ్యాయం - 4

1977 నుంచీ ఇరవై ఐదు సంవత్సరాల కాలంలో సాయుధ వ్యవసాయ విప్లవం ఆంధ్రప్రదేశ్, దండకారణ్యం, ఒరిస్సా, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర మొదలయిన ప్రాంతాలకు వ్యాపించింది. ఆంధ్రప్రదేశ్‌లో విప్లవోద్యమ కేంద్రం శ్రీకాకుళం నుంచీ ఉత్తర తెలంగాణాకు మారింది. ఈ కాలంలోనే భా.క.పా.(మాలె)[పీపుల్స్‌వార్], భా.క.పా.(మాలె)[పీయూ] ఏర్పాటయ్యాయి. వాటి నాయకత్వంలో విప్లవోద్యమం పెరిగింది. భా.క.పా(మాలె) గ్రూపులు చాలా వరకూ సంస్కరణవాదంలోకో, పార్లమెంటరీ పార్టీలుగానో మితవాద అవకాశవాదంలోకో దిగజారిపోయాయి.

1972లో వెనుకంజ నెదుర్కొన్న పిదప, ఒక సమగ్ర సమీక్ష తర్వాత గత కాలం నుండి గుణపాఠాలు తీసుకున్న తర్వాత, మా-లె-మా వెలుగులో, పార్టీ, ప్రధానంగా మునుపటి భా.క.పా.(మా-లె), భా.క.పా. (మా-లె) (పి.యు)ల నాయకత్వం కింద క్రమంగా తిరిగి బలాన్ని పుంజుకుంది. మొత్తం పార్టీ కొత్త అవగాహనతో ఎడ్యుకేట్ చేయబడి క్రమపద్ధతిలో పటిష్టపర్చబడి, విస్తరించింది. ఆ క్రమంలో అది మరికొన్ని నిజమైన శక్తులతో ఐక్యతను పెంపొందించుకొని ఇంకా బలమైన కేంద్రాలను నెలకొల్పింది. పార్టీ ప్రభావం మెల్లమెల్లగా దేశంలోని అనేక ప్రాంతాలలో పెరగసాగింది. అంతర్గతంగా కూడా, అది తలయెత్తిన మితవాద అవకాశవాద

పంథాలను ఓడించి సంక్షోభాలను అధిగమించగల్గింది, తద్వారా రాజకీయపరంగా, సిద్ధాంతపరంగా ఇంకా బలపడింది. అది విదేశాలలో సోదర పార్టీలతో సంబంధాలను పెంపొందించుకుని బాగా దృఢతరమైంది. అంతిమంగా భా.క.పా. (మా-లె)కు చెందిన రెండు ప్రధాన స్రవంతులు ఒక కేంద్ర కమిటీ గల ఒక ఉమ్మడి పార్టీని ఏర్పాటు చేస్తూ విలీనమయ్యాయి. ఈ విలీనం సందర్భంలో ఇతర అనేక నిజమైన విప్లవకారులు కూడా ఈ క్రమంలో చేరారు.

ఈ రెండు దశాబ్దాల కాలంలో పార్టీ ప్రజాపునాది భూస్వామ్య వ్యతిరేక రైతాంగ సాయుధ పోరాటంలో కొత్త మలుపును తెస్తూ చెప్పుకోదగ్గంత అభివృద్ధి చెందింది. పార్టీ, విద్యార్థులు, యువజనులు, మహిళలు, దళితులు, మేధావులపై కూడా తన పలుకుబడిని విస్తరింపజేసుకుంది. అది ప్రచారం, ఆందోళన, పోరాటాల ద్వారా దేశంలోని సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాన్ని కూడా ఇంకా పెంపు చేయగల్గింది. మొత్తం మీద పార్టీ ప్రజాపునాదిని పటిష్టం చేసుకుని కొత్త ప్రాంతాలకు వ్యాప్తి చెందింది.

ఈ రెండు దశాబ్దాలలో విప్లవోద్యమం అనేకానేక మెలికలు, మలుపుల గుండా పురోగమించింది. దేశంలోనూ, అంతర్జాతీయంగానూ, ఉద్యమంలోనూ చోటు చేసుకున్న మార్పులను విశ్లేషిస్తూ పార్టీ తదనుగుణంగా ఎత్తుగడలను సవరించుకుంది. అంతర్జాతీయ శ్రామిక వర్గ ఉద్యమంలో భాగంగా దేశంలోని విప్లవోద్యమాన్ని పురోగమింపజేసింది.

ఈ రెండు దశాబ్దాల కాలంలో, శత్రువు నుండి ఆయుధాలను గుంజుకుని తన్ను తాను సాయుధం చేసుకుంటూ సాయుధ గెరిల్లా దళాలను అభివృద్ధి చేసింది. సాయుధ నిర్మాణాలు క్రమంగా బలం పుంజుకున్నాయి. శత్రు దాడిని ఎదుర్కోగలిగాయి. తద్వారా ఈ మొత్తం కాలంలోనూ సాయుధ పోరాటాన్ని కొనసాగించగలిగాయి. దీని ద్వారా అది దేశంలో కొన్ని వ్యూహాత్మక ప్రాంతాలలో పీజీఏనూ ప్రజల అధికార అంగాల బీజ రూపాలను ఏర్పాటు చేయగల్గింది.

చివరగా, అది రివిజనిజం, నయా రివిజనిజాలకు వ్యతిరేకంగా సోవియట్ రకం, డెంగ్ రకం రెంటికి వ్యతిరేకంగా పోరాడుతూ నిరంతరంగా సిద్ధాంత రాజకీయ పోరాటాన్ని నడిపింది. దేశం లోపల అది అన్ని రూపాలలోని మితవాద అవకాశవాదానికి ఎదురు నిల్చింది. మార్క్సిజం-లెనినిజం-మావోయిజాన్ని, దీర్ఘకాల ప్రజాయుద్ధ పంథాను బహుళ ప్రాచుర్యంలోకి తెచ్చింది.

## మునుపటి పీపుల్స్‌వార్ పునస్సంఘటితీకరణ, అభివృద్ధి

1970వ దశకంలో ఆంధ్ర రాష్ట్ర కమిటీలో పలు మార్పులు జరిగినప్పటికీ అది ఆత్మవిమర్శనా రిపోర్టుపై ఆధారపడుతూ పార్టీ కాడర్లను అతివాద దుస్సాహసిక వాదం నుండి బైటకు తీసుకురావడానికి తీవ్ర ప్రయత్నాలు చేసింది.

1977లో సి.ఓ.సి. డీఫంక్ట్ అయిన తరువాత, ఆంధ్ర రాష్ట్ర కమిటీ ఇతర విప్లవ గ్రూపులతో ఏకమవడానికి వెంటనే ప్రయత్నాలు చేయలేదు. చెప్పుకోదగ్గ ఉద్యమాన్ని నిర్మించకుండా కేవలం గత సమీక్ష పైనే ఆధారపడి ఏకీకరణకు ప్రయత్నాలు చేయడం నిష్ప్రయోజనమని గత అనుభవం రుజువు చేసింది. అందుకని, ఆత్మవిమర్శనా రిపోర్టుపై ఆధారపడి, ఆంధ్రలో ఒక విస్తృత విప్లవోద్యమాన్ని నిర్మించడం పైననే ఆంధ్ర రాష్ట్ర కమిటీ కేంద్రీకరించింది. దీని ఫలితంగా అది విద్యార్థులు, యువజనులలోనూ, సాహిత్య, సాంస్కృతిక రంగాలలోనూ శక్తివంతమైన రాష్ట్ర

వ్యాప్త ఉద్యమాలను నిర్మించగలిగింది. అంతేకాదు, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలలో రైతాంగ ఉద్యమాలను కూడా అభివృద్ధి చేసింది. వీటిని కేవలం ఆంధ్ర రాష్ట్రంలోనే కాక, దేశమంతటా కూడా శక్తివంతమైన భూస్వామ్య పోరాటాలుగా గుర్తించారు. ఇక అప్పుడు మాత్రమే ఆంధ్ర రాష్ట్ర కమిటీ విజయవంతంగా జరిగిన ఉద్యమ అభివృద్ధిపై ఆధారపడుతూ ఐక్యతా చర్చలకు ప్రయత్నాలు చేసింది. ఉద్యమ అభివృద్ధి ఆత్మవిమర్శనా రిపోర్టు సవ్యతను రుజువు చేసింది. ఇక ఇది ఐక్యతా ప్రయత్నాలకు ప్రాతిపదికగా ఉంటుంది. అందుకని, ఆత్మవిమర్శనా రిపోర్టుపైనా, రాబట్టిన గుణపాఠాలపై, నిర్మించిన ఉద్యమంపైనా ఆధారపడుతూ పార్టీ యూనిటీ, భా.క.పా. (మా-లె) తమిళనాడు రాష్ట్ర కమిటీ వంటి ఇతర ఎం.ఎల్. గ్రూపులతో వారు కా.కె.ఎస్. నాయకత్వంలో ఆంధ్ర రాష్ట్ర కమిటీని సంప్రదించినప్పుడు ఐక్యతా ప్రయత్నాలు మొదలయ్యాయి.

## రాజకీయ వాదోపవాదాలు

72 తదనంతర పీరియడ్‌లో భారతదేశంలోని మా.లె. శిబిరంలో రాజకీయ వాదోపవాదాలు తీవ్ర స్థాయిలో చెలరేగాయి. పార్టీ పంథా పైనా, కా. సి.ఎం పైనా తమ దాడిని ఎక్కుపెట్టిన ఎస్.ఎన్.ఎస్., కానూ సన్యాల్, అషీమ్ ఛటర్జీ, నాగభూషణ్ పట్నాయక్ తదితరులకు వ్యతిరేకంగా మనం పోరాడాం.

అందుకని, ఈ చారిత్రక తరుణంలో, ఒక వైపు నక్సల్‌బరీ తదితర ఉద్యమాల చారిత్రక ప్రాధాన్యతను, భా.క.పా. (మా-లె) ప్రాతినిధ్యం వహిస్తున్న పంథానూ తోసిపుచ్చుతూ అదే సమయంలో విప్లవకారులమని చెప్పుకుంటున్న రివిజనిస్టులు, మితవాద అవకాశవాదులను ఎండగట్టడం అన్నది సరైన విప్లవకారుల ప్రప్రథమ కర్తవ్యం అయింది. కె.ఎస్. నాయకత్వం కింద ఉన్న ఆంధ్ర రాష్ట్ర కమిటీ ఒక వంక గతాన్ని ఆత్మవిమర్శనాపూర్వకంగా అంచనా వేసే కృషిని నిర్వహిస్తూనే మరోవంక భా.క.పా.(మా-లె) విప్లవ పంథాను సంరక్షించడం తన కర్తవ్యమని భావించింది. అది 1972 నుండి మొదలుకొని తన పత్రిక 'పిలుపు' ద్వారానే ప్రధానంగా ఈ రాజకీయ వాదోపవాదాలను నిర్వహించింది.

ఈ వ్యాసాలలో మనం టి.ఎన్-డి.వి, సి.పి.ఆర్. గ్రూపుల మితవాద అవకాశవాద పంథాను, రాజ్యానికి వ్యతిరేకంగా సాయుధ పోరాటాన్ని దీర్ఘకాలం పాటు పక్కకుపెట్టి, దాటవేసి, పోరాటాన్ని భూస్వామ్య వ్యతిరేక సమరశీల ప్రజా పోరాటాలకే పరిమితం చేసే "ప్రతిఘటనా పోరాటాల" భావనను ఎండగట్టాం. వారి "ఫేజుల సిద్ధాంతాన్ని", వారి లీగలిస్టు ధోరణులనూ ఖండించాం. ఇవన్నీ చివరికి వారు పార్లమెంటరీ ఎన్నికల్లో పాల్గొనడానికే దారితీస్తాయని నొక్కి చెప్పాం. ఈ గ్రూపులు 1973 కల్లా తమ పార్లమెంటరీ ప్రయాణాన్ని ప్రారంభించడంతో మనం సరిగానే చెప్పామని రుజువైంది. మూడవ ధోరణిలాగే మితవాద అవకాశవాదులు కూడా ప్రజాపంథా అమలు పేరిట అతివాద పంథాపై దాడి చేశారు. అయితే ప్రజాయుద్ధం, సాయుధ బలం ద్వారా రాజకీయాధికారాన్ని స్వాధీనం చేసుకోవడం అనే కీలకాంశాన్ని తోసిపుచ్చడం ద్వారా వారు ఒక సంస్కరణవాద, రివిజనిస్టు మార్గంలో పై దాడిని నిర్వహించారు. చివరికి వారి ప్రతిఘటనా పోరాటం కూడా అధికార స్వాధీనం, విముక్తి ప్రాంతాల ఏర్పాటుతో జోడించి ఉన్నది కాదు.

మహదేవ్ ముఖర్జీ నాయకత్వంలో లిన్ అనుకూల ముఠా, వినోద్‌మిశ్రా నాయకత్వంలో లిన్ వ్యతిరేక ముఠా, ఈ రెండింటి అతివాద దుస్సాహసిక ధోరణిని కూడా మనం ఎండగట్టాం.

వర్గ శత్రు నిర్మూలన పేరిట ప్రజాసంఘాలను, ప్రజా ఉద్యమాలను తిరస్కరించడం ఎంత తప్పో మనం వివరించాం. వర్గశత్రు నిర్మూలన పోరాట రూపాలలో ఒకటనీ రెండవ సి.సి. నొక్కి చెప్పినట్టుగా అదే 'ఏకైక రూపం' లేదా పంథా కాజాలదని మనం భావించాం.

సంస్కరణవాదులను, మితవాద అవకాశవాదులను వ్యతిరేకించిన, విప్లవ శక్తులు కాగలిగే అవకాశం ఉన్న వారిలో అధికుల్ని నాశనం చేయడానికి ఉపయోగపడ్డాయి కనుక ఈ అతివాద ఒంటెత్తు పోకడ గ్రూపులు ఉద్యమానికి అపార నష్టాన్ని కలుగజేశాయి. లిన్ అనుకూల, లిన్ వ్యతిరేక గ్రూపులు మా.లె. శిబిరంలో అత్యుత్తమ శక్తులను ఆకర్షించగలిగాయి కానీ, ఆ గ్రూపుల ఒంటెత్తు పోకడ పంథా, రాజకీయాల మూలంగా, వారిని పురోగమింపజేసి, రీగ్రూపు చేయలేకపోయాయి. వాస్తవానికి ఈ గ్రూపులు, నష్టాలు, చీలికలు, విచ్ఛిన్నమవడం ద్వారా ఈ శక్తులను దెబ్బతీయడానికి ఉపయోగపడ్డాయి.

సారాంశంలో, ఈ మితవాద ధోరణీ, అతివాద ధోరణీ కూడా విప్లవ ప్రజాపంథాను నెగేట్ చేశాయి. అవి మొదట సంస్కరణవాదంలోకి, రివిజనిజంలోకి, అటు తరువాత విచ్ఛిన్నత వైపుగా పయనించాయి.

మితవాద, అతివాద ధోరణులు రెంటితోను, ప్రధానంగా మితవాద అవకాశవాద ధోరణితో పోరాడుతూ మన ఆత్మవిమర్శనా రిపోర్టు సమీక్షించిన విధంగా పార్టీ పంథాలోని పాజిటివ్, నెగెటివ్ అంశాలను ఆమూలాగ్రంగా బేరీజు వేసుకొని, తగిన గుణపాఠాలు తీసుకున్న తర్వాత మనం మన పంథాను సుసంపన్నం చేసుకున్నాం, "మన ఎత్తుగడల పంథా"లో సరైన ఎత్తుగడలు రూపొందించుకున్నాం.

### తెలంగాణా ప్రాంతీయ మహాసభ

1977 ఫిబ్రవరిలో, పార్టీ పంథా మీద చర్చను ముగించడానికీ విప్లవ మార్గాన్నీ ఆత్మవిమర్శనా డాక్యుమెంటులనూ రూపొందించుకోవడానికీ తెలంగాణా ప్రాంతీయ మహాసభ జరిగింది. చెదిరిపోయి ఉన్న విప్లవ శక్తులను పునర్సంఘటితం చెయ్యడానికీ నక్సల్బరీ శ్రీకాకుళం సాయుధ పోరాటాలకూ, కామ్రేడ్ చారు మజుందార్‌కూ భా.క.పా.(మాలె) ఎనిమిదో కాంగ్రెస్ విప్లవ పంథాకు మద్దతుగానూ ఐదు సంవత్సరాల పాటు జరిగిన వాదోపవాదాలకు ఇది ఒక ముగింపు.

పెరుగుతున్న తెలంగాణా ఉద్యమాన్ని ఈ మహాసభ సమీక్షించి, నాయకత్వాన్ని ఎన్నుకుంది. ఈ మహాసభలో మూడు ప్రధాన నిర్ణయాలు తీసుకున్నారు. - 1. ప్రజలలో పార్టీ పునాదిని విస్తరించడం 2. పెద్ద ఎత్తున వస్తున్న నూతన కాడర్‌కు శిక్షణనివ్వడానికి వరుస రాజకీయ తరగతులు నిర్వహించడం 3. సాయుధ పోరాటం ప్రారంభించడానికి అడవిలోకి దళాలు పంపడం. అంతిమంగా తెలంగాణాలో హైదరాబాద్ మినహా ఎనిమిది జిల్లాలను రెండు రీజియన్‌లుగా విభజించి రెండు రీజినల్ కమిటీలను ఎన్నుకున్నారు.

## ఎత్తుగడలలో మార్పు - 1977 ఆగస్టు తీర్మానం

1977 మార్చిలో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఫాసిస్టు ఇందిర ఘోర పరాజయం పాలయింది. జనతా పార్టీ అధికారంలోకి వచ్చింది. ఎమర్జెన్సీని ఎత్తివేయడం జరిగింది. జనతా పార్టీ ఎమర్జెన్సీని వ్యతిరేకిస్తూ, ప్రజాస్వామిక హక్కుల కోసం ఎన్నికల్లో ప్రచారం చేస్తూ,

అధికారంలోకి వచ్చింది. విప్లవకారులను బెయిల్‌పై విడుదల చేసింది. సమావేశాలపై నిషేధం ఎత్తివేయబడింది. మారిన పరిస్థితిని సద్వినియోగపర్చుకోవడానికి, 1977 జనవరిలో జరిగిన తెలంగాణా మొదటి మహాసభ తీర్మానాల అమలు కోసం, ఎత్తుగడలను మారుస్తూ "ప్రస్తుత రాజకీయ పరిస్థితి, మన కర్తవ్యాలు" అనే డాక్యుమెంటును తయారు చేయడం జరిగింది. "ఆగస్టు తీర్మానం"గా పేరొందిన ఈ డాక్యుమెంటును వివిధ జిల్లాలలో విస్తృత చర్చల తర్వాత ఆమోదించడం జరిగింది. అది పార్టీ కార్యకలాపాలకు మార్గదర్శకత్వాన్నందించింది.

రాష్ట్ర కమిటీ సభ్యుడైన కా. మహదేవ్‌ను శత్రువు 1976లో హతమార్చాడు. 1977 మార్చిలో రాష్ట్ర కమిటీ కార్యదర్శి కా. కె.ఎస్. అరెస్టయ్యాడు. ఇక కా. అప్పలసూరి మాత్రమే రాష్ట్ర కమిటీలో మిగిలాడు. అందుచేత 1977 ఆగస్టులో రాష్ట్ర కమిటీలోకి మరో ముగ్గురు సభ్యులను తీసుకుంటూ పునస్సంఘటితం చేసారు. అయితే కా. అప్పలసూరి ఆగస్టు తీర్మానంతో కాపీతో సహా అనతి కాలంలోనే అరెస్టయ్యారు. తాను "ఆగస్టు తీర్మానం"తో విభేదిస్తున్నానని ప్రకటించారు. నాయకత్వం ఎత్తుగడల మార్పు పేరిట సాయుధ పోరాటాన్ని వదిలేస్తోందని విమర్శిస్తూ కామ్రేడ్ రవూఫ్ జైలులో ఉండగానే మరికొందరితో కలిసి పార్టీని వదిలి వెళ్లాడు.

మారిన పరిస్థితులు, అప్పటి ఉద్యమ నిర్దిష్ట పరిస్థితుల కనుగుణ్యంగా ఆగస్టు తీర్మానంలో రూపొందించబడిన ఎత్తుగడల మార్పు సరైనదేనని చరిత్ర రుజువు చేసింది. భిన్న కోణాల నుండి తీర్మానాన్ని వ్యతిరేకించిన కామ్రేడ్ రవూఫ్, కామ్రేడ్ అప్పలసూరిల అభిప్రాయాలు రెండూ తప్పని రుజువయింది. ఆగస్టు తీర్మానంలో రూపొందించిన మారిన ఎత్తుగడలకు అనుగుణంగా అప్పటి పరిస్థితిని వినియోగపెట్టుకోవడం ద్వారానే పార్టీ ఎమర్జెన్సీ తర్వాత కాలంలో గణనీయమైన శక్తిగా ఎదిగిందని చెప్పుకుంటే అది అతిశయోక్తి కాబోదు. ఈ పునర్వికాసం అప్పటి ఎత్తుగడల నుండి ఉద్భవించిన సృజనాత్మక ఎత్తుగడల ఫలితమే. మారిన ఎత్తుగడలు సాయుధ పోరాటానికి హాని చేయకపోగా మారిన ఎత్తుగడలు సాయుధ పోరాటానికి తిరిగి శక్తిని అందించడానికి ఒక విశాల ప్రజాపునాదిని అభివృద్ధి చేశాయి. కా. అప్పలసూరి పిడివాదమూ, కా. రవూఫ్ ఒంటెత్తు పోకడ పార్టీకి హాని చేసాయే కాని వారి వారి పార్టీల అభివృద్ధికి దారితీయలేదు.

అయితే ఆగస్టు తీర్మానంలో 'సాయుధ పోరాట తాత్కాలిక నిలిపివేత' అన్న మాట వాడడం పొరపాటు. ఇది పార్టీలోనూ మాలె శిబిరంలోనూ అనవసరపు భయాలనూ గందరగోళాన్నీ సృష్టించింది.

మారిన ఎత్తుగడలకు అనుగుణంగా రాష్ట్ర కమిటీ 'క్రాంతి' అనే పక్ష పత్రికను తన అధికార పత్రికగా ఆరంభించి, విప్లవ సాహిత్యాన్ని బహిరంగంగా ప్రచురించనారంభించింది. "రాడికల్ మార్చ్" పత్రిక, ఆర్.ఎస్.యు, ఆర్.వై.ఎల్.ల అధికార మాసపత్రికగా లీగల్‌గా ప్రచురించడం జరిగింది. ఈ పత్రికలు పార్టీ శ్రేణులు, విద్యార్థి యువజనులను రాజకీయంగా ఎడ్యుకేట్ చేయడంలో ఒక కీలకపాత్ర పోషించాయి.

'విశాల ప్రాతిపదికన ఐక్య ప్రజా సంఘాలు నిర్మించే పేరుతో ప్రజా సంఘాలలో విప్లవ రాజకీయాలను నీరుకార్చకండి', "ఆర్.ఎస్.యు. కార్యవర్గ సభ్యులకు లేఖ" – ఈ డాక్యుమెంట్ల ద్వారా ప్రజాసంఘాలకు సరైన విప్లవ దిశా నిర్దేశం అందింది. రాడికల్ విద్యార్థి, యువజన సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్మించారు. రాడికల్ అనే పదం విప్లవకారులకు సమానార్థకమైంది. 1978 ఫిబ్రవరి, జూన్‌లలో ఆర్.ఎస్.యు, ఆర్.వై.ఎల్.ల రాష్ట్ర మహాసభలు జరిగాయి. 1978

జనవరిలో రాష్ట్ర కమిటీ "రానున్న అసెంబ్లీ ఎన్నికలు, మన కర్తవ్యాలు" అనే డాక్యుమెంటును తెచ్చి, ఎన్నికల బహిష్కరణ కాంపెయిన్‌ను నిర్వహించింది. "బూటకపు అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరించండి - వ్యవసాయ విప్లవానికి సన్నద్ధం కండి" అనే పిలుపు రాష్ట్రమంతటా పీడిత ప్రజారాశులను ఉత్తేజపర్చింది.

1978 వేసవి సెలవులలో గ్రామీణ పేదలతో మమేకం కావడానికీ నూతన ప్రజాస్వామిక విప్లవ రాజకీయాలనూ, దాని ఇరుసుగా ఉండే సాయుధ వ్యవసాయ విప్లవాన్నీ ప్రచారం చెయ్యడానికి 'గ్రామాలకు తరలండి' అంటూ విద్యార్థులకూ యువతకూ ఎన్‌సీ పిలుపిచ్చింది. ఆనాటి నుంచీ 1984 వరకూ విద్యార్థులూ యువతా అరెస్టులనూ పోలీసు వేధింపులనూ ఎదుర్కొంటూ ఈ కాంపెయిన్‌ను చేపట్టారు. 1978లో మొదటి కాంపెయిన్‌లో వంద మంది విద్యార్థులు పాల్గొన్నారు. 1984 నాటికి ఈ సంఖ్య 1100కు పెరిగింది. వీరు 150 ప్రచార బృందాలుగా 2419 గ్రామాలలో వ్యవసాయ విప్లవ రాజకీయాలను ప్రచారం చేసారు.

ఆంధ్రప్రదేశ్ విప్లవ విద్యార్థి ఉద్యమం వేగంగా పెరగడం, విద్యార్థులూ యువతా రాడికలీకరణ చెందడం, గ్రామీణ రైతాంగ ప్రజలతో మమేకం కావడం పాలక వర్గాలను వణికించింది. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం ఇరవై ఒక్క జిల్లాలలో పద్దెనిమిది జిల్లాలకు ఆర్ఎస్‌యూ వ్యాపించింది. విద్యార్థుల వివిధ సమస్యల మీద రాష్ట్రవ్యాప్త సమ్మెలు నిర్వహించింది. రాష్ట్రంలో అనేక కళాశాలలో విద్యార్థి సంఘాలలో గెలిచింది. సామ్రాజ్యవాదానికీ యుద్ధానికీ మతోన్మాదానికీ కార్మికవర్గానికీ రైతాంగానికీ జాతుల ఉద్యమాలకూ మద్దతుగానూ రాజకీయ ఉద్యమాలు నిర్వహించింది. 'ఎన్నికల బహిష్కరణ కాంపెయిన్' లలో చురుకుగా పాల్గొంది. ఏఐఆర్ఎస్ఎఫ్ ఏర్పాటుకు చొరవ చేసింది. 1985 ప్రారంభానికల్లా పాలక వర్గాలు విద్యార్థి, యువజన సంఘాల మీదనూ రైతాంగ కార్మికవర్గ ఉద్యమం మీదనూ పూర్తి స్థాయిలో దాడి ప్రారంభించాయి. ఆనాటి నుంచీ ప్రజా సంఘాలు పూర్తిగా రహస్యంగా పని చెయ్యనారంభించాయి. 1977 సెప్టెంబరు నుంచీ జేఎన్ఎం కూడా రాష్ట్ర వ్యాప్త కాంపెయిన్ నిర్వహించింది. విద్యార్థి యువజన రంగాలలో ఈ కాలంలో జరిగిన రాజకీయ కాంపెయిన్, పోరాటం, నిర్మాణ కార్యక్రమాలూ 1978 మధ్య కాలంలో రైతాంగ పోరాటాల సన్నాహక భూమిక అయ్యింది.

కార్మికవర్గం, రైతాంగం, విద్యార్థి, యువజన రంగాల పోరాటాల వెల్లువనూ సాంస్కృతిక సాహిత్య సంస్థల భారీ కాంపెయిన్‌లనూ రాష్ట్రమంతటా తీసుకువచ్చి పార్టీ ఎమర్జెన్సీ తరువాత కాలాన్ని వినియోగించుకుంది. ఎమర్జెన్సీకి ముందూ అది ఎత్తివేసిన వెంటనేనూ పౌర హక్కుల ఉద్యమం కూడా పుంజుకుంది. వివిధ సెక్షన్ ప్రజలలో విప్లవ ప్రజా పునాదిని సంఘటితం చేసి విస్తరించడం ద్వారా విప్లవోద్యమాన్ని పునరుద్ధరించడానికీ మరింత పై స్థాయిలో సాయుధ పోరాటానికి సన్నాహాలు చెయ్యడానికీ ఈ కాలంలో పార్టీ చేపట్టిన ఎత్తుగడలు ఎంతగానో దోహదం చేసాయి. బహిరంగ, రహస్య పోరాట రూపాలూ నిర్మాణాలూ సమర్థవంతంగా జోడించారు. పార్టీ తన రహస్య స్వరూపాన్ని జాగ్రత్తగా కాపాడుకుంది. లీగల్ సెమీ లీగల్ రహస్య ప్రజా సంఘాల ద్వారానూ శత్రు ఎత్తుగడలను బట్టి వీటి జోడింపు ద్వారానూ పార్టీ బహిరంగ అజ్ఞాత ప్రజా కార్యకలాపాలు సంఘటితం చేసింది.

## కరీంనగర్-ఆదిలాబాద్ పోరాటాల విస్ఫోటనం

1978 జూన్‌లో జగిత్యాల రైతాంగ పోరాటం పెను తుఫానులా పెల్లుబికింది. మూడు నెలల కాలంలోనే ప్రభుత్వం పాశవిక దమనకాండను చేపట్టి, జగిత్యాల, సిరిసిల్లా తాలూకాలను కల్లోల ప్రాంతాలుగా ప్రకటించింది. ఆంధ్ర రాష్ట్ర కమిటీ నిర్బంధకాండ నడుమనే ఈ పోరాటాలను విస్తరింపజేయడానికి సవివరమైన పథకాన్ని తయారుచేసింది. దాని ఫలితంగా స్వల్ప కాల వ్యవధిలోనే కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎల్లెడలా రైతాంగ పోరాటాలు చెలరేగాయి. 1979 చివరి నాటికి, విద్యార్థి, యువజన, కార్మిక, రైతాంగ, సాహిత్య రంగాలలో పార్టీ కృషి రాష్ట్రంలో నలుమూలలకూ పాకింది. కరీంనగర్, ఆదిలాబాద్ రైతాంగ పోరాటాల వెల్లువ దీర్ఘ ప్రయత్నాల ఫలితమే. అది 1972 ఫిబ్రవరి, మార్చి నెలల్లో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశ తీర్మానాలు, 1974 నాటి ఆత్మ విమర్శనా రిపోర్టు, 1977లో జరిగిన తెలంగాణా మొదటి ప్రాంతీయ మహాసభ, ఆగస్టు 1977 తీర్మానాల ద్వారా జరిగిన ప్రయత్నాల ఫలితమే.

విప్లవ కార్యకలాపాలు విస్తరించడంతో రిక్రూట్‌మెంట్ పెరిగింది. జైళ్లలో ఉన్న కామ్రేడ్స్ బయటకు వచ్చారు. వారిలో అధికులు వేరు వేరు పోరాటాలలో నుంచి ముందుకు వచ్చినవాళ్లు. ఎక్కువ మంది కమ్యూనిస్టు పార్టీకి కొత్త. రాష్ట్ర కమిటీ 1978 జులైలో ఒక కన్సాలిడేషన్ కాంపెయిన్‌ను మొదలుపెట్టింది. ఈ కాంపెయిన్ పార్టీని కన్సాలిడేట్ చేయడంలో విజయవంతమైనప్పటికీ అది పార్టీ టైమర్స్‌తో, స్థానిక స్థాయి పార్టీ యూనిట్లను నిర్మించడంలో విఫలమైంది. ఈ లోపం ఉన్నప్పటికీ, పార్టీ నిర్మాణం 1978-79 మధ్యకాలంలో వేగంగా విస్తరించింది. 1979 నాటికి మన పార్టీలో 120 మంది పి.ఆర్.లు పనిచేస్తున్నారు. సత్యమూర్తి 1978లోనూ, కె.ఎస్. 1979లోనూ జైళ్ల నుండి బయటకు వచ్చారు. వీళ్లను రాష్ట్ర కమిటీలోకి తీసుకున్నారు.

1979 చివరి నాటికి, కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాలను గెరిల్లా జోన్‌గా అభివృద్ధి చేసి, దీర్ఘకాల ప్రజాయుద్ధానికి పునాదులు వేయడం ఒక తక్షణ కర్తవ్యంగా పార్టీ ముందుకు వచ్చింది. ఆంధ్రలో ఉద్యమం నాలుగు స్థాయిల్లో ఉన్నది : 1) పై నాలుగు జిల్లాల్లో రైతాంగ పోరాటాలను ఆర్గనైజ్ చేసి, వాటిని గెరిల్లాజోన్‌గా మార్చాలి; 2) తెలంగాణాలోని మిగతా జిల్లాలు, రాయలసీమ ప్రాంతాల్లో భూస్వామ్య వ్యతిరేక పోరాటం అప్పటికే మొదలైంది; 3) లీగల్ అవకాశాలను ఉపయోగించుకొని ప్రచార కార్యక్రమాలను చేపడుతున్న జిల్లాలు; 4) దీర్ఘకాల ప్రజాయుద్ధ పంథా వ్యూహానికి అనుగుణంగా పట్టణాలు నగరాలలో పని మొదలైంది.

## పీపుల్స్‌వార్ పార్టీ ఏర్పాటు

భా.క.పా.(మా-లె)(పీపుల్స్‌వార్)ను, ఆంధ్ర రాష్ట్ర కమిటీని, తమిళనాడు రాష్ట్ర కమిటీని విలీనం చేయడం ద్వారా 1980 ఏప్రిల్ 22 నాడు ఏర్పరచడం జరిగింది. అటు తర్వాత మే నెలలో మహారాష్ట్రలో ఒక నిజమైన విప్లవ శక్తుల గ్రూపు భా.క.పా. (మా-లె) (పీపుల్స్‌వార్)లో చేరింది. పార్టీకి అప్పుడు కర్నాటకలో కొద్దిమంది సభ్యులుండేవారు. ఈ రాష్ట్రాలలో ఆ సమయానికి పార్టీ స్థితి ఇలా ఉండింది.

తమిళనాడులోని ఉద్యమం, తమిళనాడు రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా 1969 డిసెంబర్‌లో ఎన్నికైన కామ్రేడ్ అప్పు అటు తర్వాత ఒక సంవత్సర కాలానికే అమరుడైన పిదప (కా. అప్పు

8వ కాంగ్రెస్‌లో సి.సి.ఎం.గా కూడా ఎన్నికయ్యాడు) పలువురు నాయకులు అరెస్టవడం, నష్టపోవడం వల్ల అక్కడి ఉద్యమం అభివృద్ధి కాలేదు. తమిళనాడు రాష్ట్ర కమిటీ 1969 డిసెంబర్‌లో జరిగిన రాష్ట్ర మహాసభ నుండి 1980 దాకా, ఈ మధ్యకాలానికి సంబంధించిన ఉద్యమ సమీక్ష ఏదీ చేయలేదు.

1970 దశకం కాలంలో తమిళనాడులో పార్టీ నాలుగు గ్రూపులుగా చీలిపోయింది. ఒక ముఠా వినోద్ మిశ్రా గ్రూపులో చేరింది, మరొకటి ఎస్.ఎన్.ఎస్. పంథాననుసరించింది. మూడో గ్రూపు సీఎం పంథాను అనుసరించింది. ఈ గ్రూపు 1979 నాటికి ప్రజాసంఘాల ఆవశ్యకతను కొంత మేరకు గుర్తించింది. అయితే అది ప్రధానంగా ఒంటెత్తు పోకడ దృక్పథాన్నే అనుసరించింది. ఈ గ్రూపు 1977లో మరోసారి చీలింది, ఒక ముఠా కా. కన్నమణిని అనుసరించగా, రెండవది కా. మాణిక్యం నాయకత్వం కింద సమీకృతమైంది. ఈ రెండవ గ్రూపు 1980 ఏప్రిల్‌లో పీపుల్స్‌వార్ పార్టీని ఏర్పరుస్తూ ఆంధ్ర రాష్ట్ర కమిటీతో ఏకమయింది.

పీపుల్స్‌వార్ పార్టీ ఏర్పాటైన సమయంలో తమిళనాడులో పార్టీ శ్రేణుల, ప్రజల విశ్వాసాన్ని చూరగొన గల నాయకత్వమేదీ లేదు. నాయకత్వానికి తమిళనాడులో పరిస్థితి మీద పట్టులేదు. తమిళనాడులోని ఉద్యమం 1977-1979 మధ్యకాలంలో పునరుద్ధరణ క్రమంలో ఉంది. ఇంకా చెప్పుకోతగ్గ శక్తిగా లేదు. ఆ సమయంలో తమిళనాడులోని పరిస్థితి అలా ఉండింది.

మహారాష్ట్రలో నక్సల్‌బరీ, శ్రీకాకుళం పోరాటాల పట్ల ఆకర్షితులైన కొందరు కామ్రేడ్స్ ఏకమవడంతో 1972లో కొన్ని పార్టీ యూనిట్లు ఏర్పడ్డాయి. 1975లో మహారాష్ట్ర నాయకత్వం ఎస్.ఎన్.ఎస్.-సి.పి.ఆర్. విలీనంలో పాల్గొనడంతో దాన్ని వ్యతిరేకించిన కొందరు కామ్రేడ్స్ ఒక విడి యూనిట్‌ను ఏర్పరచుకున్నారు. కరీంనగర్-ఆదిలాబాద్ పోరాటాల వల్ల ప్రభావితమైన ఈ యూనిట్ ఆంధ్ర రాష్ట్ర కమిటీతో సంబంధంలోకి వచ్చి పీపుల్స్‌వార్‌లో చేరింది. 1980 జూన్‌లో బాంబే నగర మహాసభ జరుపుకుంది. ఆ సభ పార్టీ మౌలిక డాక్యుమెంట్లను ఆమోదించింది.

1977 మేలో సి.ఓ.సి. డీఫంక్ట్ అయ్యే వరకూ ఆంధ్ర రాష్ట్ర కమిటీ దానిలో ఒక ప్రధాన భాగస్వామి. ఆంధ్ర రాష్ట్ర కమిటీ వెనుకంజ తర్వాత 1974లో తయారైన ఆత్మవిమర్శనా రిపోర్టుపై ఆధారపడుతూ ఆంధ్రలో పార్టీని పునస్సంఘటితం చేయనారంభించింది. ఈ ఆత్మవిమర్శనా రిపోర్టు నక్సల్‌బరీ వెనుకంజ నుండి గుణపాఠాలు తీస్తూ గతాన్ని సమీక్షించింది. 77-80 మధ్య మూడు సంవత్సరాల కాలం భా.క.పా.(మా-లె) ఆంధ్ర రాష్ట్ర కమిటీ, ఆంధ్రలో అత్యధిక భాగానికి విస్తరించిన బలమైన ప్రజా ఉద్యమాన్ని, ప్రత్యేకించి, కరీంనగర్-ఆదిలాబాద్ జిల్లాల్లో 1980లో పీపుల్స్‌వార్ ఏర్పాటు నాటికి శక్తివంతమైన వ్యవసాయ విప్లవ ఉద్యమాన్ని నిర్మించింది. అది తెలంగాణా ప్రాంత రైతాంగంలోనూ, ఆంధ్రప్రదేశ్ అంతటా విద్యార్థి యువజనులలోనూ చెప్పుకోదగ్గ విశాలమైన ప్రజాపునాదిని నిర్మించింది.

సంక్షిప్తంగా, 1980 వరకూ మన పార్టీ చరిత్ర ఇదీ. 1980లో పీపుల్స్‌వార్ ఏర్పాటు తర్వాత ఉద్యమం తెలంగాణా అంతటానూ, ఉత్తరాంధ్రలోనూ, దండకారణ్యానికీ విస్తరించింది.

## విముక్తి ప్రాంతాలలో భాగంగా గెరిల్లా జోన్ల నిర్మాణానికి పర్‌స్పెక్టివ్

మునుపటి పీపుల్స్‌వార్, గ్రామీణ ప్రాంతాల్లో తన పనిని, వెనుకబడిన ప్రాంతమైన ఉత్తర తెలంగాణాను గెరిల్లాజోన్‌గా పరివర్తన చెందించడం, దాని సరసనే ఉన్న దండకారణ్య ప్రాంతాన్ని

సాయుధ పోరాటాన్ని ఉధృతం చేసే క్రమంలో విముక్తి ప్రాంతంగా పరివర్తన చెందించే లక్ష్యంతో, ఆ ప్రాంతాన్ని వెనుకతట్టు ప్రాంతంగా అభివృద్ధి చేయడం అనే నిర్దిష్ట ప్రణాళికతోనే మొదలు పెట్టింది. అటువంటి పర్‌స్పెక్టివ్‌ను కె.ఎస్. నాయకత్వంలోని ఆంధ్ర రాష్ట్ర కమిటీ పెరుగుతున్న నిర్బంధాన్ని దృష్టిలో ఉంచుకొని 1980 లోనే రూపొందించింది.

వాస్తవానికి , రాజ్య నిర్బంధం 1978 సెప్టెంబర్‌లోనే, అంటే రైతాంగ పోరాటాలు మొదలైన కొద్ది నెలల కాలంలోనే మొదలైంది. జగిత్యాల, సిరిసిల్ల తాలూకాలను కల్లోలిత ప్రాంతాలుగా ప్రకటించారు. పెద్ద యెత్తున పోలీసు క్యాంపులు పెట్టసాగారు. శత్రు సాయుధ బలగాలు పెద్ద యెత్తున దాడికి పూనుకునే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని. పార్టీ మొదట జగిత్యాల పర్స్‌పెక్టివ్‌నీ ఆ తరువాత, 'కరీంనగర్ ఆదిలాబాద్ రైతాంగ పోరాటాలను నూతన దశకు తీసుకువెళ్లడం' అన్న పేరుతో గెరిల్లా జోనం పర్స్‌పెక్టివ్‌నూ రూపొందించింది. ఏన్‌టీనీ డీకేనీ బేస్ ఏరియాలు నెలకొల్పే లక్ష్యంతో గెరిల్లా జోన్‌లుగా మార్చడానికి ఒక నిర్దిష్ట పథకాన్ని తీసుకువచ్చింది. పార్టీ గెరిల్లాజోన్ పర్‌స్పెక్టివ్‌ను రూపొందించింది. దానిని నిజమైన చిత్తశుద్ధితో అమలుచేయసాగింది. తదనుగుణంగానే, ఉత్తర తెలంగాణా, ఆంధ్రలోని తూర్పు కనుమలు, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ సరిహద్దు (ఇప్పుడు ఈ ప్రాంతం చత్తీస్‌ఘడ్ అయింది)లకు సాయుధ రైతాంగ దళాలను పంపడం జరిగింది. క్రమంగా ఒక ప్రణాళికకు అనుగుణంగానే దండకారణ్యంలో విశాలమైన ప్రజాపునాది నిర్మించబడింది, 1987 ఫిబ్రవరిలో ఆంధ్రలో ఆదిలాబాద్, ఈస్ట్ డివిజన్ (విశాఖపట్నం, తూర్పు గోదావరి జిల్లాలు), మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలలోని భాగాలను కలిపి ఒక ప్రత్యేక ఫారెస్టు కమిటీని ఏర్పరిచారు.

ఈ పర్‌స్పెక్టివ్, పై కమిటీల నిర్దిష్ట ప్రణాళిక, నిరంతర పర్‌స్యూయేషన్, ప్రత్యక్ష నాయకత్వ పాత్రల వల్లనే మనం సాయుధ పోరాటాన్ని విశాలమైన కంటిగ్యుయస్ ప్రాంతానికి విస్తరింపజేయగలాం. ఉత్తర తెలంగాణా, దండకారణ్యం, ఏ.ఓ.బి. ప్రాంతాలలో ఒక క్రమంలోనే మూడు గెరిల్లాజోన్లను నిర్మించగల్గాం. ఇది ఇతర రీజియన్ల, రాష్ట్రాలలోని పోరాటాలపై అపార ప్రభావాన్ని చూపింది. సాయుధ పోరాటం దక్షిణ తెలంగాణా ప్రాంతానికి, రాయలసీమకు, అటు తర్వాత దక్షిణ కోస్తా జిల్లాల్లోని కొన్ని వెనుకబడిన పాకెట్లకు పాకింది. 2001లో తొమ్మిదో కాంగ్రెస్ నాటికి ఆంధ్రలోని దక్షిణ తెలంగాణా, నల్లమల రీజియన్లలో కూడా గెరిల్లాజోన్‌లు ఉనికిలోకి వచ్చాయి. బేస్ ఏరియాలు నెలకొల్పే లక్ష్యంతో ఎన్.టి., డి.కె.ల కోసం అభివృద్ధిపరిచిన గెరిల్లాజోన్ ప్రణాళిక మునుపటి పీపుల్స్‌వార్ నాయకత్వంలోని భారత విప్లవోద్యమంలో ఒక మూలమలుపుగా నిలిచింది.

## పార్టీలో రెండు ప్రధాన ఆంతరంగిక సంక్షోభాలు

పీపుల్స్‌వార్ ఏర్పడిన నాలుగేళ్ల అనంతరం కేంద్ర కమిటీలో ఒక సంక్షోభం మొదలైంది. వాస్తవానికి 1980 ఏప్రిల్‌లో కేంద్ర కమిటీ ఏర్పాటు తర్వాత ఒక సంవత్సర కాలం లోపునే 9వ కాంగ్రెస్ నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. అయితే టి.ఎన్. నుంచి కేంద్ర కమిటీ సభ్యులైన వీరాస్వామి - మాణిక్యంలు రాష్ట్ర పి.ఓ.ఆర్.ను రాసి ఆ రాష్ట్ర మహాసభను నిర్వహించడంలో ఉద్దేశ్యపూర్వకంగానే జాగు చేయడంతో కాంగ్రెస్ వాయిదా పడింది. 1984 మేలో జరిగిన సి.సి. సమావేశంలో అంతర్జాతీయ పరిస్థితులలో మార్పుల కారణంగా ఒక రాజకీయ తీర్మానాన్ని

ఆమోదించిన తరువాత, 1985 సంవత్సరం మొదటి మూడు నెలల్లో కాంగ్రెస్ జరపాలని నిర్ణయం జరిగింది. అయితే 1985 తొలినాళ్లలో సత్యమూర్తి, (ఎస్ఎం) వీరాస్వామిల నాయకత్వంలో అవకాశవాద ముఠా పార్టీలో సంక్షోభం సృష్టించడంతో, కాంగ్రెస్ జరగలేదు. తద్వారా, 1980 ఏప్రిల్‌లో ఏర్పాటు చేయబడి 1985 దాకా పనిచేసిన మునుపటి పీపుల్స్‌వార్ మొదటి కేంద్ర కమిటీ 1985-87 కాలంలోని సంక్షోభ సమయంలో కాళ్లు చేతులు ఆడని స్థితిలో ఉన్నది. చివరికి 1987లో తనని తాను రద్దు చేసుకుంది.

ఈ సంక్షోభానికి ప్రధాన కారణాలను, ఉద్యమం ఎదర్కొంటున్న సమస్యల పరిష్కారంతో ముడిపెట్టి చూడాల్సి ఉంటుంది. ఉద్యమం ఆనాడు సాయుధ పోరాటాన్ని ఇంకా పురోగమింపజేయడానికి చేపట్టాల్సిన ఎత్తుగడలకు సంబంధించిన పలు ప్రశ్నలను ఎదుర్కొంటోంది. పార్టీ నాయకత్వం ఈ ప్రశ్నలకు సరైన పరిష్కారాలను కనుగొన గల్గే స్థితిలో లేదు. కేంద్ర నాయకత్వంలోని ఒక సెక్షన్ ఈ సమస్యల పరిష్కారాన్ని శ్రద్ధగా చేపట్టడానికి మారుగా కుట్ర పద్ధతుల ద్వారా 1985లో పార్టీలో సంక్షోభం సృష్టించారు. ఉద్యమాన్ని పురోగమింపజేయడంలో తమ లోపాలను కప్పి పుచ్చుకోవడానికి, తమ వైఫల్యాలపై ఆత్మవిమర్శ చేసుకోవడానికి తమల్ని సిద్ధం చేసుకోక సి.సి.లోని సత్యమూర్తి-వీరాస్వామి ముఠా, "అతివాద" పదజాలం ముసుగులో వాస్తవానికి మితవాద సారాంశం ఉన్న ప్రత్యామ్నాయ పంథాను ప్రవేశపెట్టారు. అయితే ఈ లిక్విడేషనిస్టు-అవకాశవాద ముఠా అనుసరించిన పార్టీ వ్యతిరేక పద్ధతులు, వారి పంథాకు వ్యతిరేకంగా సమగ్రమైన రెండు పంథాల మధ్య పోరాటం జరగకుండా అడ్డుకున్నాయి. ఈ పార్టీ వ్యతిరేక ముఠాను ఓడించిన తర్వాతనే ఉద్యమం ముందుకు వెళ్లగలదు. పార్టీ పార్టీ పంథా చుట్టూ మరింత దృఢంగా సమైక్యమయింది.

ఏ.ఐ.ఎస్.సి. పి.ఓ.ఆర్.లో ఈ సంక్షోభానికి కారణాలను ఈ విధంగా సమీక్షించడం జరిగింది.

“సంక్షోభం తలెత్తడానికి కావలసిన పరిస్థితులు సీసీ ఏర్పాటులో ఉన్నాయని స్పష్టమవుతుంది. విప్లవకారులను ఐక్యం చేయడానికి ప్రయత్నించడం సరైనదే అయినా, సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణ సన్నాహాలలో ఈ తప్పులు జరిగాయి –

1. సీసీ నిర్మాణానికి ముందే

ఏ. రాజకీయ తీర్మానం డాక్యుమెంటును రూపొందించకపోవడం.

బి. 1970 పార్టీ కాంగ్రెస్ డాక్యుమెంట్స్ అయిన పార్టీ కార్యక్రమం, పార్టీ నిబంధనావళికి అవసరమన సవరణలు చేసి విడుదల చేయకపోవడం.

సీ. 1970 దశకంలోని కార్యాచరణను సమీక్షిస్తూ తమిళనాడు పొలిటికల్–ఆర్గనైజేషనల్ రిపోర్టును సిద్ధం చేయకపోవడం.

డీ. పార్టీ నిబంధనావళిపై ఆధారపడి ఐక్య పార్టీకి అవసరమైన నిర్మాణ మార్పుల గురించి నిర్ణయాలు చేయకపోవడం.

2. సమైక్య పార్టీని ఏర్పరచే ముందు ఐక్య డాక్యుమెంట్స్‌ని కింది వరకు అందించి,

సీసీలోకి పంపాల్సిన సభ్యుల గురించి తమిళనాడు రాష్ట్రంలో తరువాతి ర్యాంక్ క్యాడర్ల ఆమోదానికి పెట్టకపోవడం.

3. సంవత్సరంలోగా పార్టీ కాంగ్రెస్ జరపాలని నిర్ణయించినందువల్ల ఆనాడు కేంద్రకమిటీకి బదులు కాంగ్రెస్ ఆర్గనైజింగ్ కమిటీని ఏర్పరచకపోవడం."

ఆంధ్ర, తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్రల రాష్ట్ర కమిటీలు మూడేళ్ల కాలంపైగా కేంద్ర నాయకత్వం లేకుండా విడివిడిగా పనిచేసిన పిదప, 1990లో జరిగిన కేంద్ర ప్లీనంలో ఒక కొత్త కేంద్రం - సి.ఓ.సి.ని ఎన్నుకున్నారు. రెండేళ్ల కాలంలో కాంగ్రెస్ నిర్వహించాలని తీర్మానం జరిగింది.

అయితే, అవకాశవాద కె.ఎస్., బండయ్య ముఠా మూలంగా పార్టీలో 1991 మధ్యకాలంలో మళ్లీ సంక్షోభం మొదలైంది. ఈ ముఠా తగు ఎత్తుగడలను చేపట్టడం ద్వారా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లలేక పోయింది. కె.ఎస్., బండయ్య ముఠా తమ వైఫల్యాలను కప్పిపుచ్చి, కొన్ని సమస్యలపై తమ స్వీయాత్మక అంచనాను, మితవాద అవకాశవాద ఎత్తుగడలను పార్టీపై రుద్దడానికై అరాచకవాద, అతి ప్రజాస్వామిక పద్ధతులకు దిగింది. పార్టీని చీల్చడానికి శాయశక్తులా కృషి చేసింది. ఈ ముఠాకు వ్యతిరేకంగా సూత్రబద్ధ పోరాటం జరపడానికై వేళ్ల మీద లెక్కించగల అవకాశవాదులు మినహా మొత్తం పార్టీ సమైక్యంగా నిలబడింది. ఆ ముఠా విచ్ఛిన్నకర పన్నాగాలను ఓడించింది. ఈ సంక్షోభం ఇంచుమించుగా ఒక సంవత్సరం పాటు, ఈ ముఠాను 1992 జూన్‌లో పార్టీ నుంచి బహిష్కరించే వరకూ కొనసాగింది.

పార్టీలోని రెండో ఆంతరంగిక సంక్షోభం, దానితో పోరాడడానికి చేపట్టిన పద్ధతులు గొప్ప ఎడ్యుకేషన్ కాంపెయిన్‌లా ఉపకరించాయి. పార్టీ పనిశైలిని సరిదిద్దాయి. కేంద్ర కమిటీలో సమిష్టి నాయకత్వాన్ని, టీం ఫంక్షనింగ్‌నూ అభివృద్ధి చేశాయి. అన్ని పార్టీ కమిటీల కార్యకలాపాలు కేంద్రీకృత ప్రజాస్వామ్యంపై ఆధారపడి నడిచేలా, ఫంక్షనింగ్‌ను బలపర్చాయి. అది మొత్తం పార్టీ యొక్క సిద్ధాంత రాజకీయ స్థాయిని పెంపు చేసింది, కొత్త కర్తవ్యాలను రూపొందించింది.

ఒక్క మాటలో చెప్పాలంటే, మునుపటి పీపుల్స్‌వార్ రెండు ప్రధాన అంతర్గత సంక్షోభాలను చవి చూసింది – ఒకటి 1985-87లో, రెండవది 1991-92లో. రెండు సమయాల్లోనూ పార్టీ శ్రేణులు అప్పటి సి.సి. కార్యదర్శుల నాయకత్వంలోని అవకాశవాద ముఠాలకు వ్యతిరేకంగా పోరాడారు. ఆ ముఠాల విచ్ఛిన్నకర పన్నాగాలను ఓడించారు, దృఢంగా సమైక్యంగా నిలబడ్డారు. రెండు సందర్భాలలోనూ, పార్టీ తీవ్ర శత్రు దమనకాండలను ఎదుర్కోవడంలో విజయం సాధించింది. అంతకు ముందు కంటే మరింత బలాన్ని పుంజుకుంది. పార్టీ కేడర్లకు అందజేసిన రాజకీయ బోధన, బలహీనతలు, పెడ ధోరణులకు వ్యతిరేకంగా పార్టీలో చేపట్టిన దిద్దుబాటు కాంపెయిన్‌లు, పార్టీ శ్రేణుల యొక్క ఉన్నత స్థాయి విప్లవ విధేయత, సాయుధ పోరాటానికి వారు దృఢంగా కట్టుబడి ఉండడం, వీటివల్లనే ఇది సాధ్యమైంది.

ఉదాహరణకు, అన్యవర్గ ధోరణులకు వ్యతిరేకంగా ఎడతెగని పోరాటం సాగుతూనే ఉంది. 1981లో పెత్తందారీతత్వానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటం, 1984లో అవకాశవాద కూటములు, పెత్తందారీతత్వం, లీగలిజం, టెక్ నియమాల ఉల్లంఘనలు, విచ్చలవిడి ఖర్చులు, మహిళా కామ్రేడ్స్ పట్ల తప్పుగా ప్రవర్తించడం అనే 'ఆరు చెడుల'కు వ్యతిరేక పోరాటం వంటి

పోరాటాలు ఇందుకు నిదర్శనాలు. ఆంధ్ర రాష్ట్రంలో 1984-87 మధ్య కాలంలో 'ఆరు చెడుల'కు వ్యతిరేకంగా దిద్దుబాటు ఉద్యమం నడిచింది. ఈ దిద్దుబాటు ఉద్యమంలో భాగంగా మొత్తం పార్టీ కేడర్లకు పార్టీ చరిత్ర నుండి నేర్చుకొని, 'ఆరు చెడుల'ను దిద్దుబాటు చేసుకోవడానికై, చరిత్రపై రాజకీయ తరగతులు, చర్చ గోష్టులు నిర్వహించారు. పార్టీ చరిత్రకు సంబంధించిన డాక్యుమెంట్లను ఐదు సంపుటాలుగా ప్రచురించారు. ఆంధ్రలో మొత్తం పార్టీ అంతటా ఎడ్యుకేషన్ అందించారు.

## పార్టీ ఆంతరంగిక సంక్షోభాల నుండి నేర్చుకోవాల్సిన గుణపాఠాలు

1. విప్లవ పార్టీలను సమైక్యం చేయడానికి కావలసిన సైద్ధాంతిక రాజకీయ నిర్మాణ సన్నాహాలను పూర్చి చేయాలి. ఈ సన్నాహాలలో జరిగే లోపాలు ఎంత లోతుగా ఉంటే నూతనంగా నిర్మించే పార్టీలో అన్ని అవకాశవాద పెడధోరణలు తలెత్తుతాయి.

2. నాయకత్వం కేంద్రీకృత ప్రజాస్వామిక పద్ధతికి కట్టుబడి పని చేయాలి. సమిష్టి పని విధానం, వ్యక్తిగత పని బాధ్యత సరిగ్గా ఉండడమే కమిటీ పనిలో కేంద్రీకృత ప్రజాస్వామ్యానికి అర్థం. పెటీబూర్జువా తప్పుడు ధోరణులను సరిదిద్దుకోవడానికి ప్రజలతో మమేకంకావాలి, వర్గ పోరాటానికి నాయకత్వం వహించాలి, విమర్శ–ఆత్మవిమర్శలను సక్రమంగా నిర్వహించాలి.

3. పార్టీ నాయకత్వంలోని ఒక భాగం లేదా వ్యక్తుల్లో తలెత్తే అవకాశవాదానికి వ్యతిరేకంగా మిగతా నాయకత్వం పోరాడాలంటే వారు తప్పనిసరిగా సరైన పద్ధతులను అనుసరించాలి. తప్పుడు భావాల ప్రభావానికి గురైన శ్రేణులను లెనినిస్టు పద్ధతుల ద్వారా సవరించాలి. ఈ పద్ధతి వల్లనే పార్టీ నుండి అవకాశవాదులను, లిక్విడేషనిస్టులను వేరు చేసి, వారి ప్రభావంలో ఉన్న అత్యధికులను పార్టీ పంథాలో సమైక్యంగా నిలబెట్టడం సాధ్యమవుతుంది. ఇందుకు హాని కలిగించే పెటీబూర్జువా ఒంటెత్తు పోకడలన్నింటిని వదులుకోకుండా ఎవరైనా ఈ పోరాటంలో తగిన ఫలితం సాధించలేరు లేదా ఓడిపోవచ్చు కూడా.

4. పార్టీకి, ప్రజలకూ విప్లవానికి హాని చేసే చర్యలకు పై నాయకులతో సహా ఎవరు పూనుకున్నా వ్యతిరేకించి, వారికి వ్యతిరేకంగా పోరాడడంలో పార్టీ సమైక్యతను కాపాడడంలో పార్టీ శ్రేణులన్నీ విమర్శనాత్మక దృష్టితో సమస్యలను పరిశీలించాలి. ఏకపక్షత, పైపైన చూడడం, యాంత్రిక దృష్టిని గతితార్కిక చారిత్రక భౌతికవాద దృష్టితో తుత్తునియలు చేయాలి.

5. పార్టీ శ్రేణులను మార్క్సిజం–లెనినిజం–మావో ఆలోచనా విధానంతో చైతన్యపరచటానికి తీవ్ర కృషి చేయాలి. వర్గపోరాటాల్లో ఆచరణాత్మక తర్ఫీదును అందించడానికి తీవ్ర ప్రయత్నాలు చేయాలి. దీని మీద ఆధారపడుతూ మనం మన పార్టీలో ఆంతరంగిక పోరాటాన్ని పార్టీ ఎలా నిర్వహించాలి అన్న దానిపై నియమ నిబంధనావళిలో కొన్ని మార్పులు, చేర్పులు చేశాం.

## కామ్రేడ్ కొండపల్లి సీతారామయ్యపై అంచనా

కె.ఎస్. భారత విప్లవ కమ్యూనిస్టు ఉద్యమ రాజకీయాలలో ఇంచుమించుగా ఐదు దశాబ్దాల పాటు, ప్రత్యేకించి కా. చారు మజుందార్ 1972లో అమరుడైన తర్వాత చాలా ప్రముఖ పాత్రనే నిర్వహించాడు. మన పార్టీలో సిద్ధాంతపరంగా, రాజకీయపరంగా, నిర్మాణపరంగా రెండు దశాబ్దాల పాటు నాయకత్వ పాత్రను పోషించిన ఆయన అంతిమాన బహిష్కరించబడ్డాడు.

ఉద్యమాలపై గానీ, ఉద్యమాల నాయకులపై గానీ సరిగా అంచనా వేయాలంటే మనం వాటిని /వారిని గతి తార్కిక, చారిత్రక భౌతికవాద దృక్పథంతో విశ్లేషించాలి. కె.ఎస్. పాత్రను చరిత్రపరంగా పరిశీలిస్తే, మనం ఆయన విప్లవ పాత్రను, అంతేకాక అవకాశవాద, లిక్విడేషనిస్టు పాత్రను సైతం చూడగలం. కేవలం ఆ విధంగానే మనం ఆయన పాజిటివ్ పాత్ర దృష్ట్యా ఆయన నెగెటివ్ పాత్రను సమర్థించే, ఆయన నెగెటివ్ పాత్ర వెలుగులో పాజిటివ్ పాత్రను తిరస్కరించే తప్పును నివారించుకోగలం, సరైన విశ్లేషణ చేయగలం, ఏ ఘట్టం (ఫేజ్)లో ఏ ధోరణి ప్రముఖంగా ఉందో గమనించగలం.

సేవలు : 1970 చివరకు ఆంధ్ర రాష్ట్ర కమిటీలో ప్రధాన భాగాన్ని నష్టపోయి, కేంద్ర కమిటీ ఉనికిలో లేక, పార్టీలోనూ, బయటా మితవాద అవకాశవాదులు, రివిజనిస్టుల దాడులను, చీలికలను ఎదుర్కొంటున్న సమయంలో కె.ఎస్. పార్టీ ఐక్యతను సంరక్షించాడు. నక్సల్‌బరీ, శ్రీకాకుళ పోరాటాల సంప్రదాయాన్ని, కర్తవ్యాలను మునుముందుకు తీసుకొని పోవడంలో రాజకీయ దార్శనికతను ప్రదర్శించాడు. ఆయనకు మాలెమా మీద అపారమైన విశ్వాసం ఉంది. నక్సల్‌బరీ, శ్రీకాకుళం తదితర పోరాటాలను ఫాసిస్టు శత్రు నిర్బంధం ఒక దాని తరువాత మరో దాన్ని అణచివేస్తుండగా వేలాది పార్టీ కార్యకర్తలు అమరులవుతుండగా, పలువురు నాయకులు విప్లవ శిబిరాన్ని వదిలి వెళ్లి పోతుండగా, చెప్పుకోదగ్గ సంఖ్యలోని వారు దేశవ్యాప్తంగా పలు కారాగారాలలో బందీలుగా ఉన్నప్పుడు,

కా. సి.ఎం.పై ఎస్.ఎన్.ఎస్, తేజేశ్వరరావు, కాను సన్యాల్ వంటి అవకాశవాదులు, దేవులపల్లి వెంకటేశ్వర్రావు, తరిమెల నాగిరెడ్డి, చంద్ర పుల్లారెడ్డి వంటి మితవాద అవకాశవాదులు చేస్తున్న విద్రోహకర దాడులను కె.ఎస్. సమర్థవంతంగా తిప్పికొట్టాడు, విప్లవ పోరాటాలలోని పాజిటివ్ అంశాలను, పార్టీ మౌలిక, ప్రాథమిక పంథాను సమర్థించాడు.

కె.ఎస్. వెనుకంజకు కారణాలైన తప్పులను, చారిత్రకంగా సాధించిన విజయాలను విశ్లేషిస్తూ ఆత్మవిమర్శ రిపోర్టును తయారు చేశాడు. ఆయన నెగెటివ్ అంశాలను తిరస్కరిస్తూ పాజిటివ్ అంశాలను సమర్థించాడు. పార్టీ శ్రేణులను ఎడ్యుకేట్ చేసి, తర్ఫీదు నందించడానికి 1972 నుండి 1977 వరకు ప్రయాసభరితమైన ఓపికతో కూడిన ప్రయత్నాలు చేశాడు. పార్టీని మళ్లీ వికసింపజేయడానికి పునాది వేశాడు. ఆయన 'విప్లవానికి బాట' (అటు తర్వాత మన ఎత్తుగడల పంథా/ వ్యూహం-ఎత్తుగడలుగా అభివృద్ధి చేయబడింది)ను రాసి కేడర్లకు స్పష్టత కలిగించడానికి ఎర్రజెండాలో సవివరమైన వ్యాసాలు వ్రాశాడు. అది విప్లవోద్యమాన్ని ఎలా సంఘటితం చేయాలి అన్న విషయాన్ని అర్థం చేసుకోవడానికి కొత్త కేడర్లకు ఉపకరించింది.

విప్లవ యుద్ధంలో ప్రజారాశులకు నాయకత్వం వహించడానికి విప్లవ ప్రజాసంఘాల పాత్రను ఆయన గుర్తించాడు. ప్రజాసంఘాల నిర్మాణానికై కా.చారు మజుందార్‌ను సైతం

ఆయన ఒప్పించాడు. ఆంధ్రలో విప్లవోద్యమాన్ని పునరుజ్జీవింపజేయడంలో ఇదే ఆయన అతి గొప్ప సేవ.

ఆత్మ విమర్శనా రిపోర్టు వెలుగులో విప్లవ పోరాటాలకు నాయకత్వం వహిస్తూ, ఉద్యమాన్ని విస్తరింపజేస్తూ ప్రజలే పునాది గల విప్లవ సమరశీల పార్టీని నిర్మించడంలో కె.ఎస్. గొప్ప నిర్మాణ దక్షతను ప్రదర్శించాడు. ఆయన ఉత్తర తెలంగాణా ఉద్యమాన్ని గైడ్ చేశాడు. పార్టీ మౌలిక పంథా మార్గదర్శకత్వంలో ఉండే గెరిల్లా జోన్ పర్స్పెక్టివ్‌ను రూపొందించాడు. దండకారణ్యా ఉద్యమానికి పునాది వేశాడు. పార్టీ మౌలిక పంథాను నిర్దిష్ట పరిస్థితులకు అన్వయించడంలో కె.ఎస్. సాధించిన ప్రధాన విజయాల్లో ఇది ఒకటి.

1980లో భా.క.పా. (మా-లె) (పీపుల్స్‌వార్) కేంద్ర కమిటీ స్థాపనలో ప్రధాన ఖ్యాతి కె.ఎస్.దే. ఆయన మన దేశంలో జాతుల సమస్య గురించి ఆచరణలో సరైన వైఖరి తీసుకోవడాన్ని గురించి మార్క్సిస్టు-లెనినిస్టు దృక్పథంతో పార్టీని ఎడ్యుకేట్ చేశాడు. 1973-1982 మధ్యకాలంలో దేశంలో వివిధ అవకాశవాదులు ఎం.ఎల్.ఎం. ముసుగులో ముందుకు తెచ్చిన వాదనలను ఓడించడం ద్వారా, ఆయన పార్టీని రాజకీయపరంగా, నిర్మాణపరంగా బలోపేతం చేయడంలో ఆంధ్ర రాష్ట్ర కమిటీకి, కేంద్ర కమిటీకి నాయకత్వాన్నందించాడు.

1980, 1987ల్లో జరిగిన ఆంధ్ర రాష్ట్ర 12వ, 13వ మహాసభల్లోనూ, ఆంధ్ర, దండకారణ్యా ఉద్యమాలను పురోగమింపజేయడానికి ఆ రెంటిని ఏకం చేయడంలోనూ ప్రధాన పాత్ర పోషించాడు. 1985లో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు మొదలు పెట్టిన అప్రకటిత యుద్ధాన్ని తిప్పికొట్టే ఎత్తుగడలను కె.ఎస్. నాయకత్వంలోని ఆంధ్ర రాష్ట్ర కమిటీయే రూపొందించింది.

మెజారిటీ కేంద్ర కమిటీ సభ్యుల ముసుగులో పార్టీని నాశనం చేయ యత్నించిన సత్యమూర్తి -వీరాస్వామి ముఠా అవకాశవాదాన్ని ఆంధ్ర, కర్నాటక పార్టీ యూనిట్లు కా. కె.ఎస్. నాయకత్వంలో విజయవంతంగా ఓడించాయి. ఆ విధంగా 1972 నుండి 1987 దాకా పార్టీ సాధించిన ఇంచు మించు అన్ని విజయాలలోనూ కె.ఎస్. ప్రముఖ పాత్ర పోషించాడు.

నెగెటివ్ అంశాలు : అంతకు ముందు ప్రముఖంగా కనపడని నెగెటివ్ అంశాలు రాను రాను పెరిగిపోయి, ఉద్యమ పురోగతికి అడ్డంకులయ్యాయి. 1980 రెండో సగంలో ఆయన పిడివాదానికి బలయ్యాడు. నిరంతరం మారుతున్న పరిస్థితినీ విప్లవోద్యమాన్నీ గతితార్కిక భౌతికవాద దృక్పథం నుంచీ చూడడంలో విఫలమయ్యాడు.

వ్యక్తిగత పని విధానం కె.ఎస్. విషయంలో ఒక తీవ్ర సమస్యగా అయింది. కె.ఎస్. వ్యక్తిగత పని విధానం ఒక నెగెటివ్ ధోరణిగా మారడానికి చారిత్రక కారణాలున్నాయి. శ్రీకాకుళ పోరాటంలో రాష్ట్ర నాయకత్వం ఇంచుమించుగా మొత్తం తుడిచిపెట్టేయబడింది. 1972 నుండి 1979 దాకా పార్టీని పునర్నిర్మించే క్రమంలో కె.ఎస్.కు అన్ని నిర్ణయాలను తనకు తానుగానే తీసుకోవలసి వచ్చేది. 1980లో ఒక కొత్త రాష్ట్ర కమిటీ ఏర్పడింది కాని, ఎస్.ఎం. మినహా మిగిలిన సభ్యులందరూ నక్సల్‌బరీ, శ్రీకాకుళాల ప్రభావంతో ఉద్యమంలోకి వచ్చిన వారే తప్ప వారికి మార్క్సిజం లెనినిజం మావోయిజం గురించి కానీ వర్గ పోరాటానికి నాయకత్వం వహించడంలో కానీ పెద్దగా అవగాహన లేదు. వారు కేవలం కె.ఎస్.కు అనుచరులుగానే ఉండిపోయారు. కేంద్ర కమిటీ సభ్యుల విషయమూ ఇందుకు భిన్నంగా లేదు. ఈ లోగా ఉద్యమం 1980 నాటికి విశాలంగా విస్తరించింది. పార్టీ సభ్యత్వం పెరిగింది. కమిటీల సంఖ్య

పెరిగింది. అయితే కె.ఎస్. వ్యక్తిగత పని విధానాన్ని ఒదిలించుకోవడానికి క్రమపద్ధతిలో ప్రయత్నాలు చేయలేదు.

ఉద్యమం పురోగమించి, పార్టీ ముందర అనేక తీవ్ర సమస్యల నుంచింది. కమిటీలో చర్చించి వాటిని పరిష్కరించడానికి గానీ, లేదా టీము నాయకుడిగా కొత్త సమస్యలకు 'పరిష్కారాల'ను ఆలోచించి కనుగొనడానికి గానీ కె.ఎస్. సిద్ధం కాలేదు. సమస్యల పరిష్కారంలో పరిమితులు, చాలాకాలం పాటు ఉద్యమం నుండి దూరంగా ఉండడం, వ్యక్తిగత పని విధానం అనే బలమైన నెగెటివ్ ధోరణి, పిడివాదం, స్పాంటేనిటీ, స్వీయాత్మకత, వీటికి తోడుగా నిలిచిన ముసలితనం, అనారోగ్యం విధించిన పరిమితులు, ఈ పరివర్తన వెనుక ఉన్న ప్రధాన కారణాలు ఇవే. ఈ సమస్యలు ఆయనను 1985కు పూర్వం ఏ విధంగానైతే సమస్యలను పరిష్కరించేవాడో ఆ విధంగా పరిష్కరించడంలో నిస్సహాయునిగా చేయడమే గాక ఆయన క్రమంగా పార్టీ ఎదుర్కొంటున్న సమస్యల విషయంలో మార్క్సిస్టు వ్యతిరేక అభిప్రాయాన్ని చేపట్టనారంభించాడు. ఆంధ్ర రాష్ట్ర కమిటీలో ఆయన వ్యక్తిగత పని విధానానికి కొత్తగా ఆవిర్భవిస్తున్న సమిష్టి పని విధానానికి మధ్య వైరుధ్యం తలెత్తింది. అది క్రమంగా ఒక ఘర్షణగా తయారైంది. కె.ఎస్. ఉద్యమ సమస్యలను మార్క్సిస్టు-లెనినిస్టు కార్యనిర్వహణా పద్ధతితోనూ, సమిష్టి నాయకత్వంతోనూ పరిష్కరించకుండా, తన వ్యక్తిగత పని విధానాన్ని కొనసాగించాడు. తనను విమర్శించిన వారిపై ప్రతీకారం తీర్చుకోవాలని చూశాడు. పార్టీలోని అంతర్గత సంబంధాలను శత్రుపూరితం చేశాడు.

అప్పుడే ఆవిర్భవిస్తున్న నాయకత్వం చొరవతో, సమిష్టిగా పనిచేయ నారంభించింది. కె.ఎస్. పితృస్వామిక వైఖరులతో వ్యక్తిగత పని విధానానికి అలవాటు పడి ఉన్నాడు. కాబట్టి ఆయనకు ఇది రుచించలేదు. పరిమితుల కారణంగా వచ్చిన తన వైఫల్యాల మూలంగా ఆయనలో ఆత్మన్యూనతా భావం పెంపొందింది. 1989 నాటికి ఆయన ఏ విమర్శను సహించని స్థితికి వచ్చాడు. తనను విమర్శించిన కామ్రేడ్స్‌పై నిర్మాణ రహిత పద్ధతులలో దాడులకు దిగసాగాడు. ముసలితనం, అనారోగ్యాల వల్ల ఏర్పడిన పరిమితులను ఇతరులపై దాడి చేయడం ద్వారా కప్పి పెట్టాలని చూశాడు. వ్యక్తిగత పని విధానం అనే తీవ్ర లొసుగును ఆయన ఎన్నడూ గుర్తించలేదు, స్వవిమర్శ చేసుకోలేదు.

1991లో ఇరాక్‌పై అమెరికా సైనిక దురాక్రమణతో ప్రపంచయుద్ధం ప్రారంభమైందని కె.ఎస్. భావించాడు. సామ్రాజ్యవాద ప్రపంచ యుద్ధానికి, ఇతర యుద్ధాలకు మధ్య రూపం, విస్తృతి, ఉధృతి, స్వల్పకాలిక, దీర్ఘకాలిక పరిణామాల విషయంలో ఉండే తేడాలను గుర్తించకుండా రెంటిని ఒకే గాటన కట్టాడు.

కె.ఎస్.కు వాస్తవికతతో సంబంధం తెగిపోయింది. పార్టీ నుండి, ప్రజల నుండి విడివడ్డాడు. విషయాలను స్వీయాత్మకంగా చూస్తున్నాడు. వాస్తవికత ఎదురై ఇతరులు ఆయన అంచనాలను ఆమోదించకపోతే తన విప్లవ అథారిటీ కూలిపోతోందన్న మనోభావనతో దాడులకు దిగేవాడు. కెరీరిజం ఆయన సమస్యల్లో మరో సమస్య అయింది. ''రోగాన్ని నయం చేయడం ద్వారా రోగిని కాపాడడం' అనే తీరులో కె.ఎస్.ను కాపాడుకోవడానికి మొత్తం పార్టీ సమీకృతమైంది. ఆయన స్వవిమర్శ చేసుకోవడానికి బదులు, తన పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను ఉధృతం చేశాడు. పార్టీని చీల్చాడు. ఏదిఏమైనా, ఆయన విప్లవాత్మక పాజిటివ్ పాత్రను అనుసరించాల్సిన ఆదర్శంగా తీసుకోవాలి. ఆయన నెగెటివ్ పాత్రను, ముఖ్యంగా ఆ తరువాత కాలంలో ముందుకు

వచ్చినదానిని తిరస్కరించాలి. 80వ దశకం చివరి రోజుల దాకా ఆయన మన నిజమైన నాయకుడు, పాజిటివ్ టీచర్. అటు తర్వాత ఆయన మన నెగెటివ్ టీచర్. కె.ఎస్. చరిత్ర నుండి తీసుకోవాల్సిన అతి గొప్ప గుణపాఠం ఏమిటంటే తీవ్ర తప్పులు చేసిన కామ్రేడ్స్, స్వవిమర్శ ద్వారా తమల్ని తాము సరిదిద్దుకోకపోతే వారు విప్లవంలో కొనసాగలేరు.

## పార్టీ రాజకీయ సైనిక పంథా అభివృద్ధి

భా.క.పా, భా.క.పా(మార్క్సిస్టు) పార్టీల రివిజనిస్టు పంథాతో ఒక నిరంతర రాజీ లేని చర్చా పోరాటం (పొలిమికల్ స్ట్రగుల్) ఫలితంగానూ నక్సల్బరీ శ్రీకాకుళం మొదలయిన సాయుధ తిరుగుబాటుల రూపం తీసుకున్న నిర్దిష్ట వర్గ పోరాటం నుంచీనూ భా.క.పా(మాలె) రాజకీయ సైనిక పంథా రూపొందింది. పాత రివిజనిస్టు పంథాతో పూర్తిగా తెగతెంపులు చేసుకోవడం ద్వారా మాత్రమే నూతన విప్లవ పంథా ఆవిర్భవించింది. దేశంలో వివిధ ప్రాంతాలలో దీర్ఘకాలిక ప్రజాయుద్ధం పెంపొందే సుదీర్ఘ క్రమంలో ఈ పంథా మరింత సుసంపన్నమయ్యింది. వర్గ పోరాటం, సాయుధ పోరాటం, వివిధ రకాల రివిజనిజంతోనూ విప్లవోద్యమంలో మితవాద, అతివాద ధోరణులతో చేసిన చర్చా పోరాటాలు, ఆటుపోటులూ వెనకడుగులూ ముందడుగుల అనుభవాల సంశ్లేషణతో ఈ పంథా రూపొందింది. ఒక్క మాటలో చెప్పాలంటే తొమ్మిదో కాంగ్రెస్‌తో సుసంపన్నమయిన మన పార్టీ ప్రస్తుత పంథా మౌలికంగా 1970లో పార్టీ ఎనిమిదో కాంగ్రెస్ అవలంబించినదే. దేశంలో మూడున్నర దశాబ్దాల పాటు జరిగిన సాయుధ పోరాటం ద్వారా ఇది నిరంతరం పెంపొందింది. విప్లవంలో మూడు మంత్రదండాలు - కార్మికవర్గ పార్టీ, ప్రజా సైన్యం, విప్లవకర ఐక్య సంఘటనలను మలచడంతో ఇది ముడిపడి ఉంది.

ఎప్పటికప్పుడు వివిధ మహాసభలూ ప్లీనాలూ ప్రత్యేక సమావేశాలూ కమిటీ సమావేశాలూ అనుభవాలను నిరంతరం క్రోడీకరిస్తూ వచ్చాయి. ఉద్యమంలో అనుకూల అంశాలను కలుపుకుంటూ ప్రతికూల అంశాలను నిరాకరిస్తూ వచ్చింది. తగిన పాఠాలు తీసుకుంటూ వచ్చింది. వీటిల్లో ముఖ్యమైనవి - 1977లో మొదటి తెలంగాణా రీజినల్ మహాసభ, 1980లో ఆంధ్రప్రదేశ్ పన్నెండో రాష్ట్ర మహాసభ, 1987లో పదమూడో రాష్ట్ర మహాసభ, 1995లో మునుపటి పీపుల్స్‌వార్ అఖిల భారత ప్రత్యేక మహాసభ, 1987, 1993, 1997లలో మునుపటి పీయూ కేంద్ర మహాసభ.

సుదీర్ఘ విప్లవాచరణ క్రమంలో నూతన పరిస్థితి ఎదురైనప్పుడల్లా మనం నూతన ఎత్తుగడలు రూపొందించుకున్నాం. ఎప్పటికప్పుడు మన ఆచరణ నుంచీ క్రోడీకరించుకుంటున్నాం. పార్టీ మహాసభలూ కాంగ్రెస్‌లలో మన మౌలిక డాక్యుమెంటులను సుసంపన్నం చేసుకుంటున్నాం. ఎనిమిదో కాంగ్రెస్ తరువాత మనం అనేక ముఖ్యమైన డాక్యుమెంటులు తయారు చేసాం. అవి - 'ప్రస్తుత పరిస్థితి మన ఎత్తుగడలు' (1977 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ ఆగస్టు తీర్మానం), 1980 నాటి ఆత్మవిమర్శనా రిపోర్టు, 1980 నాటి ఓటీఎల్, 1978 నాటి జగిత్యాల పర్స్‌పెక్టివ్, 1980 నాటి గెరిల్లా జోన్ పర్స్‌పెక్టివ్, 1980 నాటి ఏపీపీఓఆర్, 1983 నాటి సీపీసీ మీద సీసీ తీర్మానం, 1980, '84, '92ల నాటి రాజకీయ తీర్మానాలు, 1995 నాటి ఏఐఎస్‌సీ డాక్యుమెంటులూ, 1985 లో సీసీలో రెండు పంథాల మధ్య పోరాటం గురించిన డాక్యుమెంటులూ, సీసీ, రాష్ట్ర కమిటీలు ఎప్పటికప్పుడు జారీ చేస్తున్న అనేక సర్క్యులర్లూ. ఇవి కాక, దిద్దుబాటు , బోధనా కాంపెయిన్‌లో భాగంగా ఐదు సంపుటాలలో పార్టీ డాక్యుమెంటులు తీసుకువచ్చాం. పీపుల్స్‌వార్

మొదలయిన పత్రికలలో అనేక వాదోపవాదాలూ ముఖ్యమైన దాడులూ ప్రచురించాం. వీటన్నింటితో మన పార్టీ పంథాను పెంపొందించాం. సైద్ధాంతిక రాజకీయ నిర్మాణ సైనిక స్థాయిని మెరుగుపరచడానికి కృషి చేసాం.

కామ్రేడ్ సీఎం ఎనిమిది డాక్యుమెంటులలో రాజకీయ పంథా సారాన్ని అభివృద్ధి చేసాడు. దీనిని ఎనిమిదో కాంగ్రెస్ అవలంబించింది. భారత విప్లవం రెండు దశల గూండా వెళుతుందనీ ప్రస్తుత దశ నూతన వ్యవసాయ విప్లవం ఇరుసుగా ఉన్న ప్రజాస్వామిక విప్లవమనీ, భారత విప్లవ పంథా దీర్ఘకాలిక ప్రజా యుద్ధమనీ ప్రజాస్వామిక విప్లవానికి సామ్రాజ్యవాదం, భూస్వామ్యం, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ విధానం శత్రువులనీ ప్రస్తుత దశలో విప్లవానికి కార్మికవర్గం, రైతాంగం, పెటా బూర్జువా వర్గం, జాతీయ బూర్జువా వర్గం చోదక శక్తులనీ ఈ కాంగ్రెస్ గట్టిగా చెప్పింది. దేశంలో ప్రజా విముక్తి సైన్యం నిర్మాణానికీ వెనుకబడ్డ వ్యూహాత్మక ప్రాంతాలలో బేస్ ఏరియాలు నెలకొల్పడానికీ పిలుపిచ్చింది. పార్లమెంటరీ పంథానూ ఎత్తుగడల పేరుతో పార్లమెంటరీ ఎన్నికలలో పాల్గొనడాన్నీ నిరాకరించింది. ఆరంభం నుంచీ కూడా రహస్య పార్టీ నిర్మాణాన్ని నొక్కి చెప్పింది.

అయితే పార్టీ కార్యక్రమం, వ్యూహం సరిగా ఉన్నప్పటికీ ఎత్తుగడలకు సంబంధించిన తీవ్ర పెడధోరణులు ఉన్నాయి. వివిధ ప్రజా పోరాట రూపాలనూ ప్రజా సంఘాలనూ నిరాకరించడం, వర్గ శత్రు నిర్మూలన ఏకైక పోరాట రూపంగా భావించడం, కార్మిక సంఘాల బహిష్కరణ, పట్టణ గెరిల్లా యుద్ధాన్ని అతిగా నొక్కి చెప్పడం, అతివాద దుస్సాహసిక ఎత్తుగడలతో బూర్జువా విద్యా సంస్థల మీద దాడి చెయ్యడం, బూర్జువా కోర్టులను బహిష్కరించడం మొదలయిన వాటికి సంబంధించి పెడధోరణులు ఉన్నాయి. ఎనిమిదో కాంగ్రెస్‌లో వర్గ శత్రు నిర్మూలన ఎత్తుగడ పంథా స్థాయికి ఎదిగింది. ఇది ఉద్యమానికి ఎంతో నష్టం కలిగించింది. క్రమేపీ విప్లవ శక్తులను ఒంటరులను చేసింది. పథకం ప్రకారం భారీ పోలీసు బలగాన్ని మొహరించడం ద్వారానూ విప్లవ శక్తులలోకి చొచ్చుకుపోవడం ద్వారానూ పార్టీని లోపలి నుంచీ దెబ్బ తీయడం ద్వారానూ శత్రువు ఉద్యమాన్ని సాపేక్షికంగా అణిచివెయ్యగలిగాడు.

1974 నాటి ఆత్మవిమర్శనా రిపోర్టులో పార్టీ రాజకీయ పంథాలో పొరపాట్లను దిద్దారు. ఆంధ్రప్రదేశ్‌లో వెనుకంజ తరువాత ఆచరణలో ఈ నూతన అవగాహన ప్రతిబింబించింది. అనేక ప్రజాసంఘాలు నిర్మించారు. విప్లవ ప్రజా పంథా పునాదిగా పెద్ద ఎత్తున వర్గ పోరాటాలు ప్రారంభమయ్యాయి. ఆంధ్రప్రదేశ్‌లో మిలిటెంటు విప్లవ ప్రజా ఉద్యమాలు ఇతర రాష్ట్రాలకు ఒక నమూనా అయ్యాయి.

1970లలో కానూ సన్యాల్, టీఎన్ డీవీ సీపీఆర్, ఎస్ఎన్ఎస్ పీసీసీ మొదలయిన కొన్ని గత ఎంఎల్ గ్రూపులు ఎనిమిదో కాంగ్రెస్ పంథా 'అతివాద దుస్సాహసికం' అనీ, 'అతివాద ఒంటెత్తుపోకడ' అనీ 'ప్రజావ్యతిరేకం' కూడాననీ ముద్ర వేసి విమర్శించారు. ప్రజా పంథా గురించీ కామ్రేడ్ సీఎం నాయకత్వంలో భా.క.పా.(మాలె) ప్రజా పంథా నుంచీ ఏ విధంగా పెడదోవ పట్టిందన్న దాని గురించి వీళ్లు అంతు లేకుండా మాట్లాడారు. నిజానికి ఈ గ్రూపులన్నీ రివిజనిస్టు పంథాను, మితవాద అవకాశవాద పంథాను ముందుకు తెచ్చాయి. దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథా స్థానంలో ప్రజాపంథాను ముందుకు తీసుకువచ్చారు. సెకండ్ సీసీ, వినోద్ మిశ్రా లిబరేషన్ వంటి కొన్ని ఎంఎల్ సంస్థలు మరో అంచుకు వెళ్లాయి. కామ్రేడ్ సీఎం పొరపాటుల

గురించి ఎటువంటి విమర్శా చెయ్యలేదు. ఆయన 'విప్లవ అధికారం' గురించి విడివాదంగా పట్టుబట్టాయి. ప్రజాసంఘం, ప్రజా పోరాటాల గురించిన ఏ ఒక్క రూపాన్నీ కూడా అంగీకరించలేదు. వర్గ శత్రు నిర్మూలనే 'ఏకైక' పోరాట రూపంగా ఎత్తిపట్టాయి ('లిబరేషన్' గ్రూపు మరో అంచుకు వెళ్లి 1980ల ప్రారంభం నాటికి రివిజనిస్టులతో చేతులు కలిపింది) వివిధ ఎంఎల్ గ్రూపుల ఈ తప్పుడు వైఖరులకు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్, ఆ తరువాత భా.క.పా(మాలె)[పీడబ్ల్యూ] కామ్రేడ్ సీఎం, ఎనిమిదో కాంగ్రెస్ అవలంబించిన పంథాను సమర్థించాయి. వాటి లోపాలను గుర్తించి ధైర్యంతో దిద్దసాగాయి. ఈ మార్క్సిస్టు లెనినిస్టు గతితార్కిక పద్ధతి, వైఖరీ మూలంగానే ఈ పంథా మరింత సుసంపన్నమై ఆచరణలో నిగ్గు తేలింది.

పీపుల్స్‌వార్, పీయూలు భారత సమాజాన్ని మరింత నిర్దిష్టంగా విశ్లేషించాయి. భారతదేశ విప్లవ యుద్ధ ప్రత్యేక లక్షణాలూ విప్లవ పూర్వ చైనా పరిస్థితులతో దానికి ఉన్న పోలికలూ తేడాలూ అధ్యయనం చేసాయి. ఇది రాజకీయ సైనిక వ్యూహం, ఎత్తుగడల అభివృద్ధికి దోహదం చేసింది. కుల సమస్య, జాతుల సమస్య, ఆదివాసీ సమస్య, మహిళా సమస్య, మతపర అల్పసంఖ్యాకుల సమస్య మొదలుగా భారతదేశ ప్రత్యేకతలూ ప్రత్యేక లక్షణాలను అధ్యయనం చేసాయి. వారిని నూతన ప్రజాస్వామిక విప్లవంలోకి సమీకరించడానికి నిర్దిష్ట ఎత్తుగడలు అవలంబించడానికి ఇది సహాయం చేసింది.

## దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథా నిర్దిష్ట అన్వయం

'సాయుధ శక్తుల ద్వారా అధికారం గుంజుకోవడం, యుద్ధం ద్వారా ఈ విషయాన్ని పరిష్కరించడం విప్లవంలో కేంద్ర కర్తవ్యం, అత్యున్నత రూపం. ఈ సూత్రం అంతటా (అన్ని దేశాలలోనూ) ఒకే రకంగా ఉన్నప్పటికీ కార్మికవర్గ పార్టీ దానిని అన్వయించడం దేశ కాల పరిస్థితులను బట్టి ఉంటుంది' అన్నాడు కామ్రేడ్ మావో.

దీర్ఘకాలిక ప్రజాయుద్ధంలో, నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చెయ్యడం కోసం, శత్రువు బలహీనంగా ఉన్న వెనుకబడ్డ గ్రామీణ ప్రాంతంలో ప్రజా సైన్యాన్ని నిర్మించి, విముక్తి ప్రాంతాలను నెలకొల్పడం చాలా కీలకంగా ఉంటుంది. బేస్ ఏరియాలను నెలకొల్పి, గెరిల్లా యుద్ధ నిర్వహించడం కోసం అనుకూల టెర్రయిన్ ఉన్న దండకారణ్యం అటవీ ప్రాంతం వంటి వ్యూహాత్మక ప్రాంతాలను ఎంపిక చేసుకున్నాం. ముందుగా భూస్వామ్య వ్యతిరేక రాజ్య వ్యతిరేక పోరాటాలను తీవ్రతరం చెయ్యడం ద్వారా ఈ ప్రాంతాన్ని గెరిల్లా జోన్‌లుగా మార్చేందుకు నిర్దిష్ట పథకంతో పని ప్రారంభమయ్యింది. గెరిల్లా బలగాలను రక్షించుకోవడానికీ జమ చేసుకోవడానికీ వాటిని ప్రజాసైన్యంగా విస్తరించి మార్చుకోవడానికీ శత్రు బలగాలను ఓడించి నిర్మూలించడానికీ ఈ వ్యూహాత్మక ప్రాంతాలు కీలక ప్రాంతాలుగా పని చేస్తాయి. విప్లవ సైన్యం బతికి బట్ట కట్టడానికీ, అభివృద్ధి కావడానికీ ఈ ప్రాంతాలలో అవసరమైన వనరులు ఉన్నాయి. విముక్తి ప్రాంతం నెలకొల్పడానికి అనుకూల పరిస్థితులు ఉన్నాయి. అందుకని, గెరిల్లా యునిట్లు నెలకొల్పడం ద్వారా వీటిని దృఢమైన గెరిల్లా జోన్‌లుగా పెంపొందించడానికి, అంతిమంగా విముక్తి ప్రాంతాలను ఏర్పరచడానికీ మొట్టమొదటి అడుగు చేపట్టాం.

దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథాను మన దేశ నిర్దిష్ట పరిస్థితులకు అన్వయించే క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ కరీంనగర్ ఆదిలాబాద్‌లలో విస్తరిస్తున్న రైతాంగ పోరాటాలను ఉన్నత దశకు తీసుకువెళ్లాలని నిర్ణయించుకుంది. 'కరీంనగర్ ఆదిలాబాద్ రైతాంగ పోరాటాలను నూతన

దశకు తీసుకువెళ్లడానికి సంసిద్ధులు కండి' అన్న పిలుపిచ్చింది. వర్గ పోరాటం సాపేక్షికంగా తక్కువగా ఉన్న పొరుగున ఉన్న వరంగల్ ఖమ్మం జిల్లాలలో గెరిల్లా జోన్ నిర్మాణం చేపట్టే కర్తవ్యం కూడా చేపట్టింది.

కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం (ఉత్తర తెలంగాణా) జిల్లాలను గెరిల్లా జోన్‌గా నిర్మించే పథకాన్ని అమలు పరిచే దానిలో భాగంగా 1980లో ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ సరిహద్దులలో ఉన్న వ్యూహాత్మక దండకారణ్యం ప్రాంతానికి ఏడు సాయుధ రైతాంగ గెరిల్లా దళాలను పంపించారు.

1980-'84 ప్రాంతంలో ఉత్తర తెలంగాణా దండకారణ్యంలలో వివిధ సెక్షన్ ప్రజల అనేక అంశాలను తీసుకుని రైతాంగ పోరాటాలనూ రాజకీయ ఉద్యమాలనూ నిర్మించాం. నూతన ప్రాంతాలకు విస్తరించి ప్రజల చైతన్యాన్ని పెంచాం. 1983 నాటికల్లా, ఖమ్మంలో పార్టీ తీవ్ర వెనుకంజ చవి చూస్తే, నిజామాబాద్ పోరాట ప్రాంతంగా ఎదిగింది. 1984లో ఆదిలాబాద్‌ను ఉత్తర తెలంగాణా నుంచీ విడదీసి, దండకారణ్య నిర్మాణంలో భాగం చేసాం.

1985లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మన మీద అప్రకటిత యుద్ధం ప్రారంభించారు. ఈ అప్రకటిత యుద్ధాన్ని తిప్పికొట్టడానికి మనం 1985 మే నెలలో ఆత్మరక్షణ ఎత్తుగడలను రూపొందించుకున్నాం. 1985-'87 మధ్య మనకు చీకటి కాలంగా గడిచింది. ఆ కాలంలో మనం ఎన్నో నష్టాలు ఎదుర్కొన్నాం. శత్రువు పై చెయ్యిలో ఉన్నాడు. 1987-'88 మధ్య కాలంలో ప్రజా సంఘాలు పునర్నిర్మించాం. ప్రజా పునాదిని సంఘటితం చేసుకున్నాం. మైదానాలలో అడవులలో నూతన దళాలు నిర్మించాం. వివిధ రూపాలలో ఆయుధాలతో దాడి చెయ్యడం ద్వారా మనం శత్రువును నిలువరించగలిగాం. 1988 మధ్య నుంచీ ప్రారంభమై 1989 చివరి నాటికి ప్రజా ప్రతిఘటనా సాయుధ ప్రతిఘటనా ఉద్యమం పై చెయ్యి సాధించింది. ప్రభుత్వ 'అప్రకటిత యుద్ధా' న్ని ఓడించాం. ఈ కాలంలో సాయుధ పోరాటం తీవ్రంగా ఉన్నది. ప్రభుత్వ బలగాలనూ వారి ఏజెంటులనూ ప్రతిదాడి చెయ్యడం ప్రధాన కార్యక్రమంగా నడిచింది.

శత్రు మొట్టమొదటి ముఖ్య దాడిని 1985-'87 మధ్య బద్దలుగొట్టాం. 1987లో ఈస్ట్ డివిజన్‌లో దారగడ్డ ఆంబుష్, ఆదిలాబాద్‌లో అలంపల్లిలలో ఆంబుష్ చేసాం. ఈ ఆంబుష్‌లలో మొత్తంగా పద్దెనిమిది మంది పోలీసులు తుడిచిపెట్టుకుపోయారు. అనేక రైఫిళ్లు గుంజుకున్నాం. ఈ సాహసోపేతమైన ఆంబుష్‌లు శత్రువు మనోస్థైర్యాన్ని దెబ్బ తీసి కొంత కాలం పాటు ఆపాయి. ప్రజల మనోస్థైర్యాన్ని పెంచాయి. మిలిటెంటు 1988 నుంచీ ప్రజా పోరాటాల, ప్రజల సాయుధ చర్యల వెల్లువను తీసుకువచ్చాయి.

1990లో పాలక వర్గాల మధ్య వైరుధ్యాలను వినియోగించుకుని మనం ఎత్తుగడలు మార్చుకున్నాం. ప్రజా పునాదిని సంఘటితం చేసాం. విస్తృతంగా ప్రజా పోరాటాలను నిర్మించాం. సాయుధ యూనిట్లను విస్తరించి సంఘటితం చేసాం. ఉద్యమాన్ని విస్తరించాం.

కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలలో ప్రారంభించిన మరో అప్రకటిత యుద్ధాన్ని 1990 చివరి నుంచీ ఆత్మరక్షణా ఎత్తుగడలతో ఎదుర్కొన్నాం. ఈ కాలంలో ఆంధ్రప్రదేశ్ నాయకత్వంలో తీవ్ర నష్టాలను ఎదుర్కొన్నాం. 1985లో ప్రారంభించి, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒరిస్సాలలో పోలీసు యంత్రాంగాన్ని గతంలో లేనంతగా ఆధునికమూ ఫాసిస్టు మయమూ చేసారు. మరో పక్క, ప్రజల సాయుధ ప్రతిఘటన కూడా పెరిగింది.

1990 చివరి నుంచీ ఆంధ్రప్రదేశ్‌ల శత్రువు సాయుధ దాడి పెరిగింది. 1992 మే నెలలో భా.క.పా.(మాలె) మీదనూ ప్రజా సంఘాల మీదనూ నిషేధం విధించారు. బూటకపు ఎదురుకాల్పులు సర్వసాధారణమయ్యాయి. ఉత్తర, దక్షిణ తెలంగాణా ప్రాంతాలలోనూ ఈస్ట్ డివిజన్‌లోనూ తెల్ల భీభత్సం రాజ్యం ఏలింది. ఈ క్రూర దాడిని పార్టీ ఆత్మరక్షణా యుద్ధం ద్వారా ధైర్యంగా ఎదుర్కొంది. ఆపర్చునిటీ, డెలిబరేట్ ఆంబుష్‌లూ రెయిడ్‌లూ నిర్వహించింది. కొన్ని ప్రాంతాలలో పోలీసుల మీదనూ రాజ్య సంపదల మీదనూ సాయుధ చర్యలకు ప్రజా మిలీషియా యూనిట్లను సమీకరించింది. పోలీసులతోనూ పారా మిలిటరీ బలగాలతోనూ సాయుధ ఘర్షణలు మరింత తీవ్రమయ్యాయి. ఇవి ఒక ప్రధాన రూపంగా ముందుకు రాగా, స్థానిక శత్రువులతో ఘర్షణలు సెకండరీ అంశాలయ్యాయి. 1990ల కాలంలో పీపుల్స్‌వార్ గెరిల్లా దళాలు పథకం ప్రకారం ప్రతిచర్య ప్రతిఘటనా చేపట్టాయి. అనేక పోలీసు స్టేషన్ల మీదనూ కాంపుల మీదనూ దాడులు చేసి ఆయుధాలు గుంజుకున్నాయి. 1996లో కరకగూడెం, సిర్‌పూర్ (యూ), పోలీసు స్టేషన్ ఏపీఎస్‌పీ, సీఆర్‌పీఎఫ్ కాంపుల మీద వరుస దాడులు జరగడంతో లోతట్టు ప్రాంతాలలో ప్రభుత్వం అనేక కాంపులూ పోలీసు స్టేషన్‌లూ ఉపసంహరించుకుంది. పోలీసులూ పారా మిలిటరీ బలగాలూ లోతట్టు ప్రాంతాలకు రాకుండా ఆంబుష్‌లు నిలువరించాయి. ఇతర రాష్ట్రాల నుంచీ వచ్చిన పంజాబ్ కమాండోల వంటి బలగాలు తీవ్ర దెబ్బలు తిన్నాయి. 1994 డిసెంబరులో లెంకలగడ్డ ఆంబుష్ ఇందుకు ఉదాహరణ. 1995 తరువాత గెరిల్లాలు చేపట్టిన వీరోచిత సాయుధ ప్రతిఘటన ప్రజా ఉద్యమాలకు ఊపునిచ్చింది. వివిధ అంశాల మీద వర్గ పోరాటాలూ భూ ఆక్రమణ పోరాటాలనూ సాధారణమయ్యాయి. ఉత్తర తెలంగాణాలో వివిధ ప్రజా కమిటీలతో పాటు జనతా ప్రజాస్వామిక అధికార అంగాలు ముందుకు వచ్చాయి. పోలీసులకు వ్యతిరేకంగా మనం కొన్ని విజయాలు సాధించడంతో పీడిత ప్రజల చొరవ బయటకు వచ్చింది.

గెరిల్లా యుద్ధం గురించి మావో తీసుకువచ్చిన సూత్రాల ఆధారంగా మనం స్థానిక పరిస్థితుల ప్రకారం వివిధ రూపాలను తీసుకువచ్చాం. చైనాలో మాదిరిగా భారతదేశ విప్లవ యుద్ధంలో ప్రజా సైన్యం లేదు. ఇది ఇక్కడి ప్రత్యేక లక్షణం. చిన్న గెరిల్లా దళాల నుంచీ ప్రారంభించి ఉన్నత సైనిక నిర్మాణాలకు క్రమేపీ విస్తరిస్తూ ప్రజా సైన్యాన్ని నిర్మించాలి. ప్రత్యేక ప్రజా సైన్యం లేకపోవడంతో చాలా కాలం పాటు సాయుధ గెరిల్లా దళాలే నిర్మాణ, సైనిక కర్తవ్యాలూ బాధ్యతలూ చేపట్టవలసి వచ్చింది. అలాగే ఒక బలమైన ప్రజాసైన్యం లేకపోవడం, కేంద్రీకృత భారత రాజ్యం ఆధిక్యతల కారణంగా బేస్ ఏరియాలు నెలకొల్పడానికి ఎక్కువ సమయం తీసుకుంటుంది. గెరిల్లా జోన్‌లు ఎక్కువ కాలం పాటు కొనసాగుతాయి.

'గెరిల్లా జోన్‌లు - మన పర్స్‌పెక్టివ్' 'వ్యూహం - ఎత్తుగడలు' డాక్యుమెంటులలో మనం దేశంలో వివిధ ప్రాంతాలలో పరిస్థితులను విశ్లేషించాం. వ్యూహాత్మక ప్రాంతాలను మూడు రకాలుగా వర్గీకరించాం. ఈ మూడు రకాల ప్రాంతాలలోనూ అవలంబించవలసిన ఎత్తుగడలను రూపొందించాం. ఈ నిర్దిష్ట విశ్లేషణతో గెరిల్లా జోన్‌లూ బేస్ ఏరియాల గురించి మన అవగాహన సుసంపన్నమయ్యింది. బేస్ ఏరియాలు నెలకొల్పే లక్ష్యంతో గెరిల్లా జోన్‌లను పెంపొందించడానికి పర్స్‌పెక్టివ్ ఏరియాలను ఎంపిక చేసుకోవడానికి ఈ అవగాహన వివిధ రాష్ట్ర కమిటీలకు ఉపయోగపడింది.

ఈ కాలంలో మన ఉద్యమం ఉత్తర తెలంగాణా, దండకారణ్యం గెరిల్లా జోన్‌లతో పాటుగా ఆంధ్రప్రదేశ్ అంతటా పెరిగింది. వివిధ ప్రాంతాలలో సామాజిక, భౌగోళిక పరిస్థితులూ వర్గ పోరాట తీవ్రతా ప్రజల చైతన్యాలలో తేడాలున్నాయి. సాయుధ పద్ధతులతో ఉద్యమాన్ని అణిచివెయ్యడం కోసం శత్రువు అన్ని ప్రాంతాలలో నిర్బంధం పెంచడానికి కృషిని తీవ్రతరం చేసాడు. అందుకని 1980ల చివరి నాటికి ఉత్తర తెలంగాణా దండకారణ్యాలలోనే కాక ఆంధ్రప్రదేశ్‌లో ఇతర ప్రాంతాలలో కూడా సాయుధ దళాలు ఏర్పడ్డాయి.

మన పార్టీ నాయకత్వంలో జరిగిన దీర్ఘకాలిక ప్రజాయుద్ధ క్రమంలో మనం పోరాట, నిర్మాణ రూపాలలో సంపన్నమైన అనుభవాలు సంపాదించాం. గెరిల్లా యుద్ధం, ప్రజా సైన్యం, ప్రజల రాజకీయాధికారం, గెరిల్లా జోన్‌లూ గెరిల్లా బేస్‌లూ బేస్ ఏరియాల గురించిన మనకు ఆచరణాత్మక, సూత్రబద్ధ అవగాహన పెరిగింది. గెరిల్లా జోన్‌లలో గెరిల్లా సైన్యం, గెరిల్లా యుద్ధం ప్రధాన నిర్మాణ, పోరాట రూపాలుగా ఉంటాయి. ప్రజా గెరిల్లా సైన్యం సంఘటితమవుతున్న కొద్దీ గెరిల్లా యుద్ధం తీవ్రతరమవుతుంది.

సాయుధ పోరాటం గురించి మన గొప్ప అనుభవాలను సంశ్లేషించి, గెరిల్లా జోన్‌లలో ప్రధానంగా శత్రువుకూ మనకూ రాజకీయాధికారం కోసం పోటీ ఉంటుందని నిర్ధారించుకున్నాం. శత్రు రాజకీయాధికారాన్ని ధ్వంసం చేస్తాం. ప్రజల రాజకీయాధికారాన్ని నిర్మిస్తాం. విధ్వంసం ప్రధానంగా ఉంటుంది. నిర్మాణం సెకండరీగా ఉంటుంది. గెరిల్లా బలగాలు గట్టి పోరాటం చేసి శత్రు బలగాల మీద పై చెయ్యి సాధించినప్పుడు ప్రజల అధికారం నెలకొల్పడం సాధ్యమవుతుంది. మరో పక్క తీవ్ర శత్రు అణిచివేత వల్ల గెరిల్లా బలగాలు రిట్రీట్ కావలసి వచ్చినప్పుడు శత్రువు తన పాలనను పునరుద్ధరించుకుంటాడు. అందుకని గెరిల్లా జోన్‌లలో అధికారం కోసం తీవ్ర పోటీ ఉంటుంది. మరో మాటలో చెప్పాలంటే గెరిల్లా జోన్‌లో గెరిల్లాల సాయుధ బలం, ప్రజల మద్దతులను బట్టీ, శత్రువును బట్టీ రాజకీయాధికారం తరచూ చేతులు మారుతూ ఉంటుంది. సుదీర్ఘ కాలం పాటు, గెరిల్లాలు దాన్ని పూర్తిగా శత్రువు చేతులలో నుంచీ గుంజుకుని బేస్ ఏరియా ఏర్పరచే వరకూ ఇలాగే కొనసాగుతుంది.

అందుకని ఒక ప్రాంతంలో ద్వంద్వ పరిపాలన కొనసాగదు. గెరిల్లాలో శత్రు వర్గాలో అధికారంలో ఉంటారు. అధికారం తరచూ చేతులు మారవచ్చు. కానీ ఒకే చోట ఒకే సమయంలో అధికారం ఇరు వర్గాల చేతుల్లో ఉండదు. అందుకని, గెరిల్లా యుద్ధం పెంపొంది, ప్రజలు విస్తృతంగా యుద్ధ రంగానికి కదిలే క్రమంలో ప్రజా పునాదీ, టెర్రయిన్ మనకు అనుకూలంగానూ శత్రువుకు అననుకూలంగానూ ఉన్న వ్యూహాత్మక ప్రాంతాలలో బేస్ ఏరియాలలో భాగంగా గెరిల్లా బేస్‌లను పెంపొందించడం ఆరంభించాలి. తద్వారా గెరిల్లా జోన్‌లలో ప్రజల రాజకీయాధికారాన్ని సంఘటితం చెయ్యగలుగుతాం.

మైదాన ప్రాంతాలలో గెరిల్లా యుద్ధం మరింత దీర్ఘకాలికంగా ఉంటుంది. అయితే, అనుకూల టెర్రయిన్‌లో రుతువులను అవకాశంగా తీసుకుని మైదాన ప్రాంతాలలో స్వల్ప కాలం పాటు రాజకీయాధికారం పెంపొందించగలుగుతాం. చాలా తాత్కాలిక గెరిల్లా బేస్‌లను ఏర్పాటు చెయ్యగలుగుతాం. ఇదే సమయంలో వ్యవసాయ విప్లవ కార్యక్రమాన్ని కొనసాగించడం ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేసి, పెద్ద ఎత్తున రిక్రూట్‌మెంటు పెంచి, ప్రజా విముక్తి గెరిల్లా సైన్యాన్ని పెంపొందించి గెరిల్లా యుద్ధాన్ని అభివృద్ధి చెయ్యవచ్చు. మైదాన ప్రాంతాలలో

అధికారం నెలకొల్పడం చాలా అస్థిరంగా, కెరటాల మాదిరిగా ఉంటుంది. ప్రజల చైతన్యం పెంపొందిన కొన్ని గ్రామాలలో రాజకీయాధికార అంగాలు ఏర్పడతాయి. అయితే, ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం శత్రువును ఓడించి పెద్ద ఎత్తున రాజ్యం ఏర్పాటు చేస్తే మినహా ఈ రాజకీయాధికార అంగాలు పెంపొందించడం కానీ ప్రజా అధికారం నెలకొల్పడం కానీ సాధ్యం కాదని గుర్తు పెట్టుకోవాలి.

గెరిల్లా జోన్ ప్రాంతాలలో ఉండే పట్టణాలలో కార్మికులూ విద్యార్థులూ యువతా మేధావులను సంఘటితం చెయ్యడాన్ని ముఖ్యమైన కర్తవ్యంగా తీసుకున్నాం. పట్టణ ప్రాంతాలలో రహస్య పని పద్ధతులు పెంపొందించుకున్నాం. గ్రామీణ ప్రాంతాలలో ప్రజాయుద్ధ ప్రయోజనాలకు సేవ చేసే విధంగానూ గ్రామీణ పనితో సన్నిహిత సమన్వయంతోనూ ఈ పనిని రూపొందించాం. పట్టణాలు సరఫరా కేంద్రాలుగానూ కాడర్‌ల రిక్రూటింగు కేంద్రాలుగానూ టెక్నికల్ స్టాఫ్, వైద్య సిబ్బందీ మొదలయిన వాళ్లకు కేంద్రంగానూ గ్రామాలలో జరిగే భూస్వామ్య వ్యతిరేక, సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమానికి సంఘీభావం తెలిపే కేంద్రాలుగానూ పని చేసాయి. ఒక మేరకు సామ్రాజ్యవాద వ్యతిరేక రాజకీయ ఉద్యమాలు పెంపొందాయి. విప్లవోద్యమం పట్ల శత్రువు విషపూరిత ప్రచారాన్ని తిప్పికొట్టడానికి విస్తృతమైన కాంపెయిన్‌లను చేపట్టాం.

అయితే పట్టణ ప్రాంతాల పనిలో అనేక లోపాలు ఉన్నాయి. నాయకత్వ కాడర్‌ను తీవ్రంగా నష్టపోయాం. దీంతో 1990 దశకం మధ్య కాలంలో సాపేక్షికంగా బలంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ పట్టణ ఉద్యమం క్రమేపీ క్షీణించింది.

## అఖిల భారత ప్రత్యేక మహాసభ, పార్టీ పంథాను పెంపొందించడంలో దాని ప్రాముఖ్యత

అఖిల భారత ప్రత్యేక మహాసభ ఎనిమిదో కాంగ్రెస్ జరిగిన నాటి నుంచీ జాతీయంగా అంతర్జాతీయంగా జరిగిన ముఖ్యమైన రాజకీయ, ఆర్థిక, సామాజిక మార్పులను క్షుణ్ణంగా విశ్లేషించింది. గడచిన ఇరవై ఐదు సంవత్సరాల నుంచీ విప్లవోద్యమంలోనూ పార్టీలోనూ పొందిన అనుభవాలను కూడా విశ్లేషించింది. సవరించిన పార్టీ కార్యక్రమం, నిబంధనావళి, వ్యూహం ఎత్తుగడల మీద డాక్యుమెంటులూ, గెరిల్లా జోన్‌లు - మన పర్స్‌పెక్టివ్, నూతన రాజకీయ తీర్మానం (ప్రస్తుతన రాజకీయ పరిస్థితీ మన కర్తవ్యాలు) ఆమోదించింది. అంతేకాక, గతానికి సంబంధించి 1980 ఆత్మ విమర్శనా సమీక్షను ఆమోదించి, దానిని ఒక మౌలిక డాక్యుమెంటుగా తీసుకుంది. గడచిన పదిహేను సంవత్సరాల ఆచరణను రాజకీయ నిర్మాణ సమీక్షల ద్వారా సమీక్షించి, ఒక కేంద్ర రాజకీయ నిర్మాణ నివేదికను తీసుకువచ్చింది. మౌలిక పంథాను ఎత్తిపట్టడం ద్వారా అఖిల భారత ప్రత్యేక మహాసభ పార్టీ రాజకీయ, నిర్మాణ సైనిక పంథాను సుసంపన్నం చేసింది. అదే సమయంలో వివిధ రంగాలలోనూ మన సుదీర్ఘ ఆచరణలోనూ పరిణామాలను విశ్లేషించింది. మార్క్సిజం లెనినిజం మావోయిజం వెలుగులోనే ఇదంతా జరిగింది. ఎనిమిదో కాంగ్రెస్ తరువాత ఈ మహాసభ విజయం మొట్టమొదటిదీ ప్రముఖమైనది.

ఎనిమిదో కాంగ్రెస్ తరువాత సుదీర్ఘ రెండున్నర దశాబ్దాల కాలం తరువాత అపారమైన కష్టాలూ అనేక ఎగుడు దిగుడులూ, విజయాలూ ఓటములూ, 1978 తరువాత ఒక నూతన పునరుద్ధరణా చవిచూసిన తరువాత పార్టీ పునర్నిర్మాణం, కన్సాలిడేషన్, అభివృద్ధీ క్రమంలో

అన్ని స్థాయిలలోనూ నాయకత్వం ఆవిర్భవించింది. అఖిల భారత ప్రత్యేక మహాసభ నిర్వహించే క్రమంలో ఈ నాయకత్వం జిల్లా, రాష్ట్ర, కేంద్ర మహాసభలలో ఎన్నికైంది. ఎనిమిదో కాంగ్రెస్ తరువాత పార్టీ అంతటా ఒక కాంపెయిన్ మాదిరిగా ప్రజాస్వామికంగా ఒక నాయకత్వం ఎన్నిక కావడం ఇదే మొదటిసారి. ఇది మహాసభ సాధించిన రెండో ముఖ్య విజయం.

దీనికి తోడుగా ఈ మహాసభ పార్టీలో వచ్చిన రెండు సంక్షోభాలను క్షుణ్ణంగా చర్చించి, పాఠాలు తీసుకుంది. దీని వల్ల పార్టీలో కేంద్రీకృత ప్రజాస్వామ్యం పునాదిగా ఐక్యతా పోరాటం ఐక్యతా చట్రంలో మరింత స్థాయిలో ఐక్యతను సాధించే లక్ష్యంతో తప్పుడు పంథానూ పెడధోరణులనూ సరిదిద్దే ఓడించే పర్స్పెక్టివ్‌తో సరైన అనుభవాలూ సరైన పంథా పునాదిగా పార్టీని ఐక్యం చెయ్యడానికి, రెండు పంథాల మధ్య పోరాటం ఏ విధంగా నిర్వహించాలన్నదాని గురించి మరింత మెరుగైన అవగాహన ఏర్పడింది. ఇది అఖిల భారత ప్రత్యేక మహాసభ మూడో ముఖ్య విజయం.

దేశీయ అంతర్జాతీయ రంగాలలో పెరుగుతున్న అద్భుత విప్లవ పరిస్థితి దృష్ట్యానూ ఉద్యమ స్థాయి, దిశ, దాని ముందున్న సవాళ్లను దృష్ట్యానూ ఈ మహాసభ పార్టీకి ముఖ్యమైన కర్తవ్యాలు కూడా రూపొందించింది. ముందుకు సాగడం కోసం ప్రజా సైన్యం, బేస్ ఏరియాలూ నిర్మించే లక్ష్యం ప్రధానం చేసుకుని మూడు మంత్ర దండాలను పటిష్టం చెయ్యాలన్నది ఈ మహాసభ నిర్ణయించిన మూడు ముఖ్య కర్తవ్యాలలో ఒకటి. ఈ సాధారణ అవగాహన వెలుగులో ఆ యా రాష్ట్రాలలో నిర్దిష్ట పరిస్థితిని బట్టి రాష్ట్రవ్యాప్త కర్తవ్యాలను ఈ మహాసభ రూపొందించింది. ఇది కూడా ఈ మహాసభ ఒక ముఖ్య విజయం.

ఈ ముఖ్య విజయాల వెలుగులో అఖిల భారత ప్రత్యేక మహాసభ భా.క.పా.(మాలె)[పీపుల్స్‌వార్] చరిత్రలో ఒక మూల మలుపు.

## మునుపటి పీపుల్స్‌వార్ రాజకీయ ఎత్తుగడల సమీక్ష

1969 నుండి 1980 దాకా మన పార్టీకి సంబంధించిన రాజకీయ సమీక్షను ఆత్మవిమర్శనా రిపోర్టు డాక్యుమెంటులో పొందుపరుచుకున్నాం. 1980 తదనంతరం పార్టీ రాజకీయ పంథా, ఆచరణల సమీక్ష చేపట్టబోయే ముందు 8వ కాంగ్రెస్ తదనంతర దేశీయ, అంతర్జాతీయ పరిణామాలను సంక్షిప్తంగా పరిశీలిద్దాం.

8వ కాంగ్రెస్ నాటికి అమెరికా సామ్రాజ్యవాదం, సోవియట్ సోషల్ సామ్రాజ్యవాదం ప్రపంచ ప్రజల ప్రధాన శత్రువులుగా ముందుకు వచ్చాయి. మొదటిది రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత వలస వాదానికి పట్టుకొమ్మగానూ, అభివృద్ధి నిరోధకానికి ముఖ్య కంచుకోటగానూ ఉంటూ ఉండగా, సోవియట్ యూనియన్, దాని సోషలిజం ముసుగు కారణంగానూ, సామ్రాజ్యవాద బరిలోకి ఆలస్యంగా దిగినందువల్లనూ అది ప్రపంచ ప్రజలకు ప్రమాదకర శత్రువుగా ఆవిర్భవించింది.

మన పార్టీ ఎనిమిదో కాంగ్రెస్ తర్వాత రెండు దశాబ్దాల దాకా, ఈ రెండు అగ్ర రాజ్యాలు ప్రపంచాన్ని, ముఖ్యంగా మూడవ ప్రపంచాన్ని యథేచ్ఛగా కొల్లగొట్టాయి. అత్యంత వినాశకారులైన మూకుమ్మడి విధ్వంసక ఆయుధాలతో నఖశిఖ పర్యంతం సాయుధమయ్యాయి. ప్రపంచాన్ని మరో వినాశకర ప్రపంచయుద్ధం అంచులకు తెచ్చాయి. ఇదంతా ప్రపంచాన్ని తమ మధ్య

విభజించుకోవడానికి వారు వేసిన పథకాలలో భాగమే.

సరిగ్గా 1970లో 8 కాంగ్రెస్ జరుగుతున్న వేళలోనే, అమెరికా సామ్రాజ్యవాదులు వియత్నాం, కంపూచియాలపై ఎడతెరిపి లేకుండా బాంబుల వర్షం కురిపిస్తుండినారు.

అగ్ర రాజ్యాల పీడన, దోపిడీ పెరిగినకొద్దీ ప్రపంచ ప్రజల ప్రతిఘటన, పోరాటాలు కూడా ముమ్మరమయ్యాయి. 1980 దశకంలో, అగ్రరాజ్యాలు క్రమ క్రమంగా క్షీణించసాగాయి. 1990వ దశకం ఆరంభం నాటికి సోవియట్ అగ్రరాజ్యం కుప్పకూలింది. అమెరికా అగ్రరాజ్యం ఇతర ప్రధాన సామ్రాజ్యవాద శక్తులపై తన ఆధిపత్యాన్ని చెలాయించే స్థితిలో లేదు. అగ్రరాజ్యాల క్షీణత సామ్రాజ్యవాద సంక్షోభాల లోతును సూచిస్తుంది.

జపాన్, జర్మనీలు ప్రపంచ మార్కెట్‌ను చేజిక్కించుకోవడానికై అమెరికాతో పోటీకి దిగిన సామ్రాజ్యవాద ఆర్థిక శక్తులుగా ఎదగడం అన్నది ఈ రెండు దశాబ్దాల కాలంలో, పై విషయంతో ముడిపడి ఉన్న మరో ప్రముఖ పరిణామం. కుక్కిన పేనుల్లా అమెరికా సామ్రాజ్యవాదానికి లొంగి ఉన్న స్థితి నుండి అవి క్రమంగా తమ ఆర్థిక శక్తిని, రాజకీయ పలుకుబడిని పెంచుకుని స్వతంత్ర శక్తులుగా అయ్యాయి. సోవియట్ యూనియన్ కుప్పకూలిన తర్వాత, అవి అమెరికా సామ్రాజ్యవాదానికి ముఖాముఖి ప్రత్యర్థులైనాయి. మన పార్టీ ఎనిమిదో కాంగ్రెస్ తర్వాత రెండు దశాబ్దాల కాలంలో సామ్రాజ్యవాద ప్రపంచంలో బలాబలాల సమతూకం గణనీయంగా మారింది.

8వ కాంగ్రెస్ తర్వాత ప్రపంచంలోని వస్తుగత విప్లవ పరిస్థితి నానాటికి పెరుగుతూనే ఉన్నప్పటికీ దానికి సరితూగేటట్టు స్వీయాత్మక శక్తుల పెరుగుదల ఏదీ లేదు. పైగా, ఈ కాలంలో విప్లవ శిబిరానికి మరిన్ని నష్టాలు కలిగాయి.

1976లో కామ్రేడ్ మావో మరణం, ఆధునిక రివిజనిస్టు డెంగ్ ముఠా పార్టీలోని, రాజ్యయంత్రాంగంలోని కీలక పదవులను కాజేయడం, సోషలిస్టు చైనాను పెట్టుబడిదారీ దేశంగా మార్చడం, ఇవి ప్రపంచానికి కార్మికవర్గ నాయకత్వం లేకుండా చేశాయి. ఇది ప్రపంచ కార్మికవర్గానికి, పీడిత ప్రజలకు, సమస్త విప్లవశక్తులకు, ప్రపంచ సోషలిస్టు విప్లవానికి తీవ్ర నష్టం.

మన దేశంలో కూడా గత రెండు దశాబ్దాల కాలంలో చెప్పుకోదగ్గ పరిణామాలే ఉన్నాయి. 1971 బంగ్లాదేశ్ యుద్ధంలో భారత పాలకవర్గాలు సోవియట్‌కు అనుకూలంగా చూపిన మొగ్గు 15 ఏళ్ల పాటు కొనసాగింది. కాంగ్రెస్ పార్టీకి 1972 ఎన్నికల్లో తిరుగులేని మెజారిటీని సాధించినప్పటికీ, అది అతి త్వరలోనే తీవ్ర ఆర్థిక రాజకీయ సంక్షోభాన్ని ఎదుర్కోవలసి వచ్చింది. 1975లో దేశవ్యాప్తంగా ఎమర్జెన్సీని విధించాల్సి వచ్చింది. ఇంచుమించుగా మూడు దశాబ్దాల పాటు ఎదురులేని పాలన సాగించిన కాంగ్రెస్ పార్టీ 1977 ఎన్నికల్లో జనతాపార్టీ చేతుల్లో ఓటమి పాలై తన గుత్తాధికారాన్ని కోల్పోయింది. ఇక అక్కడి నుండి రాజకీయ అస్థిరత, కేంద్రంలో ఒక శాశ్వత లక్షణమైంది. కేంద్ర స్థాయిలోనూ, కేంద్రంలో ఉన్నవారికి, రాష్ట్రాలలో ఉన్నవారికి మధ్య, ఒక రాష్ట్రంలోని పాలకవర్గాలలో వేరు వేరు ముఠాల మధ్య సైతం, పాలకవర్గాల లోపల కుక్కల కొట్లాటలు అపూర్వ స్థాయిలకు చేరుకున్నాయి.

8వ కాంగ్రెస్ నాటికి ఈశాన్య భారతంలో కొన్ని భాగాలలో సాగుతుండిన జాతుల పోరాటాలు గత మూడు దశాబ్దాలా కాలంలో దేశంలోని ఇతర ప్రాంతాలకు వ్యాప్తి చెందాయి.

వ్యవసాయ రంగంలో సామ్రాజ్యవాదులు, భారత దళారీ బూర్జువా వర్గాలు హరిత విప్లవం

అనబడే దాని పేరిట ప్రవేశపెట్టిన ఆధునిక పద్ధతులు గ్రామీణ ప్రాంతాల్లోని వైరుధ్యాలను మరింత పదునెక్కించాయి. దేశ ఆర్థిక వ్యవస్థపై సామ్రాజ్యవాదుల ఉక్కు పిడికిలి పట్టు, భారత రాజకీయాలపై కూడా వారి పట్టు గట్టి పడేందుకు దారితీసింది.

1970ల్లో నానాటికి మరింత తీవ్రతరమవుతూ వచ్చిన సంక్షోభాన్ని ఉపయోగపెట్టుకునే స్థితిలో విప్లవ శక్తులు లేకపోయినప్పటికీ విప్లవ పరిస్థితిని కొంతమేరకు ఉపయోగపెట్టుకుంటూ వారు 1980ల కల్లా మరింత బలాన్ని పుంజుకున్నారు. విప్లవోద్యమాలు దేశంలోని కొన్ని ప్రాంతాలలో తలయెత్తాయి అన్నది వాస్తవమే అయినప్పటికీ దేశ స్థాయిలో చూసినప్పుడు విప్లవ శక్తులు ఇప్పటికీ బలహీనంగానే ఉన్నాయి. అవి వివిధ గ్రూపులు, పార్టీలుగా చీలి ఉన్నాయి.

ఈ కాలంలోనే భా.క.పా(మాలె)[పీపుల్స్‌వార్]పార్టీ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రత్యేకించి సోషల్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పెద్ద కాంపెయిన్‌లను నిర్వహించింది. కంపూచియాలో రష్యా జోక్యాన్నీ ఆఫ్ఘనిస్తాన్ మీద దాని దురాక్రమణనూ ఎండగట్టింది. అంతేకాక, దాని తైనాతీలైన సీపీఐ, సీపీఐ(ఎం) మొదలయిన వాటిని కూడా ఎండగట్టింది.

పోరాడుతున్న అస్సామ్, నాగా, మణిపురి, జమ్ము-కాశ్మీర్ మొదలైన జాతులతో సంబంధాలు నెలకొల్పుకోవడానికి పార్టీ చొరవ చేసింది. శ్రీలంకలో తమిళ ఈలం ఉద్యమాన్ని అణచి వేసేందుకు భారత పాలకవర్గాలు చేసుకున్న జోక్యాన్ని గట్టిగా వ్యతిరేకించింది. పోరాడుతున్న జాతుల దృష్టిలో పీపుల్స్‌వార్ ప్రధాన శత్రువుకు వ్యతిరేకంగా ఒక మిత్రుడు, సాయుధ సహచర కామ్రేడ్‌గా గౌరవనీయ స్థానాన్ని పొందింది.

### రాజకీయ లోపాలు

ఈ కాలంలో పార్టీ కొన్ని తీవ్ర పొరపాట్లు చేసింది. ఇవి రాజకీయ ఎత్తుగడలలో ప్రతిబింబించాయి. ప్రాథమికంగా 1991 వరకూ వచ్చిన మూడు తీర్మానాలలో ఈ ఎత్తుగడలు ఉన్నాయి. అవి -

1. 1980 సెప్టెంబరులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పన్నెండో మహాసభ అవలంబించి ఆ తరువాత 1981 మార్చిలో సీసీ ఆమోదించిన సోవియట్ వ్యతిరేక ఐక్య సంఘటన తీర్మానం.
2. 1984 నాటి రాజకీయ తీర్మానం
3. 1990 ఆగస్టులో కేంద్ర ప్లీనం అవలంబించిన తీర్మానం

అగ్ర రాజ్యాలకు సంబంధించిన మూడు ప్రపంచాల సిద్ధాంతం గురించీ ప్రపంచ యుద్ధ ప్రమాదం గురించీ మనకు కొన్ని తప్పుడు అంచనాలూ తప్పుడు అవగాహనా ఉన్నాయి. ప్రపంచ సోషలిస్టు విప్లవానికి మావో దీర్ఘకాలిక ప్రజాయుద్ధాన్ని యాంత్రికంగా అన్వయించాం. ఇంకా ఇలాంటివి ఉన్నాయి. సీపీసీ రివిజనిస్టుగా మారిన చాలా కాలానికి, 1983లో మనం దాని పట్ల ఒక వైఖరి తీసుకున్నాం.

ఎస్ఎన్ఎస్, వీఎం మొదలయిన వాళ్ల మాదిరిగా మనం రివిజనిస్టు ఊబిలోకి దిగజారిపోకుండా మనల్ని మనం కాపాడుకోగలిగాం. అయితే సమకాలిక ప్రపంచ పరిస్థితి గురించిన కొన్ని స్వీయాత్మక అంచనాలు వేసాం. మూడో ప్రపంచ సిద్ధాంతం గురించి సీపీసీకి ఉన్న రివిజనిస్టు అవగాహనలో మనం కొన్ని ముఖ్యమైన మార్పులు చేసినప్పటికీ కొన్ని తప్పుడు అవగాహనలు ఇంకా మిగిలి ఉండిపోయాయి.

**మూడు ప్రపంచాల సిద్ధాంతం, సోవియట్ వ్యతిరేక ఐక్య సంఘటనకు పిలుపు**

పరిస్థితులు పరిపక్వం కాకుండానే మనం సోవియట్ వ్యతిరేక ఐక్య సంఘటనకు పిలుపిచ్చాం.

ఇది ఆచరణాత్మకం కాని పిలుపే కాకుండా పార్టీ కాడర్‌లలో గందరగోళానికి కూడా దారి తీసింది. ఐక్య సంఘటనకు తక్షణం పిలుపు ఇవ్వడానికి యుద్ధ ప్రమాదం గురించి నొక్కి చెప్పడం ఒక ముఖ్యమైన అంశం. సోవియట్ యూనియన్‌ను రెండో ప్రపంచ యుద్ధానికి ముందు హిట్లర్ జర్మనీతో పోల్చి, దాన్ని మరింత దూకుడు కలిగినదిగానూ మరింత ప్రమాదకరమైనదానిగానూ మరింత తీవ్రమైనదిగానూ యుద్ధానికి ప్రధాన వనరుగానూ చిత్రీకరించాం. ప్రపంచ యుద్ధం వచ్చి తీరుతుందనీ యుద్ధాన్ని నివారించడానికి మనం సోవియట్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా అతి విశాలమైన ఐక్య సంఘటన ఏర్పారచాలన్నాం.

మూడు ప్రపంచాల సిద్ధాంతానికి సంబంధించి, సీపీసీ అవగాహనను విమర్శనాత్మకంగా అంచనా వేసాం. కానీ సామ్రాజ్యవాద అగ్రశక్తలకు వ్యతిరేక పోరాటంలో మూడో ప్రపంచ ప్రభుత్వాల పాత్ర గురించి అతి అంచనా వంటి పొరపాట్లు చేసాం. పీపుల్స్‌వార్ ఏర్పాటయిన దాదాపు దశాబ్దం వరకూ ఈ తప్పుడు అవగాహన మన రాజకీయ ఎత్తుగడలలో ప్రతిబింబిస్తూ వచ్చింది.

**ప్రపంచ యుద్ధ ప్రమాదాన్ని గురించి అతిగా నొక్కి చెప్పడం**

రెండు అగ్ర రాజ్యాల మధ్య తీవ్ర వైరుధ్యం వల్ల ప్రపంచ యుద్ధం అనివార్యమనీ మూడో ప్రపంచ యుద్ధం తరువాత మూడో వరుస విప్లవాలు వస్తాయనీ మనం భావించాం. ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలలో విప్లవ పోరాటాలను గురించి మనం నొక్కి చెప్పలేదు. ఈ పోరాటాలు ప్రపంచ విప్లవానికి తుఫాను కేంద్రాలుగా పని చేస్తున్నాయి. సామ్రాజ్యవాదానికి నేరుగా దెబ్బలు ఇస్తున్నాయి. ఇవీ ఇతర అంశాలూ యుద్ధాన్ని నివారిస్తాయనీ లేదా వాయిదా వేస్తాయనీ మనం నొక్కి చెప్పలేదు.

అగ్ర శక్తుల ఆవిర్భావం సామ్రాజ్యవాదానికి పరాకాష్ట అనీ వాటిని యుద్ధం ద్వారానో విప్లవం ద్వారానో ధ్వంసం చేస్తే మినహా అవి నశించవనీ ఆనాడు పీపుల్స్‌వార్ అవగాహన. 1987-'92 మధ్య కాలంలో సోవియట్ యూనియన్‌లో గోర్బచేవ్ అధికారంలోకి వచ్చిన తరువాత జరిగిన మార్పులు, తూర్పు ఐరోపాలో పరిణామాలూ జర్మనీ, జపాన్ మొదలయిన సామ్రాజ్యవాద శక్తులు ఒక బలమైన శక్తులుగా ఆవిర్భవించడం మొదలయిన ప్రపంచ మార్పులను మనం సన్నిహితంగా అధ్యయనం చెయ్యలేదు. విశ్లేషించలేదు. అందుకని సోవియట్ అగ్ర శక్తిగా కూలిపోయిన తరువాత కూడా మనం ప్రపంచ యుద్ధం తక్షణ ప్రమాదంగా ఉన్నదని నొక్కి చెబుతూ వచ్చాం.

అలాగే రెండు అగ్ర రాజ్యాలూ మన దేశం మీద ఆధిపత్యం కోసం తీవ్రంగా పోటీ పడుతున్నాయని కూడా మనం అన్నాం. నిజానికి సోవియట్ యూనియన్‌కు భారతదేశంలో తన ప్రయోజనాలు కాపాడుకోవడం చాలా కష్టంగా ఉన్నది. అమెరికా ఇతర వివిధ సామ్రాజ్యవాద శక్తులు మార్కెట్ మీదనూ భారత రాజ్యం మీదనూ తమ పట్టు పెంచుకోవడానికి పథకాలు మరింత వెయ్యసాగారు.

**సమకాలిక ప్రపంచంలో ప్రదాన వైరుధ్యం గురించి**

మొత్తం మీద మనకు సరైన అవగాహనే ఉన్నప్పటికీ ఒక దశలో , ప్రధాన వైరుధ్యం ఒక పక్క రెండు అగ్రరాజ్యాలూ వాటి తొత్తులకూ మరో పక్క మిగిలిన ప్రపంచానికీ ఉన్నదని మనం అన్నాం. ఇది 1992 రాజకీయ తీర్మానంలో సరిదిద్దుకున్నాం. కానీ మళ్లీ 1995 అఖిల

భారత ప్రత్యేక మహాసభలో మనం ప్రపంచంలో ప్రధాన వైరుధ్యాన్ని వదిలివేద్దామని నిర్ణయించుకున్నాం. సమకాలిక ప్రపంచంలో ఏది ప్రధాన వైరుధ్యమన్నది నిర్ణయించడం సాధ్యం కాదని మనం భావించాం. అలాగే కామ్రేడ్ మావో కూడా ప్రధాన వైరుధ్యాన్ని గుర్తించలేదు. 2001 లో తొమ్మిదో కాంగ్రెస్‌లో ఈ లోపాన్ని సరిదిద్దుకున్నాం. సామ్రాజ్యవాదానికీ పీడిత జాతులూ ప్రజలకూ మధ్య ప్రధాన వైరుధ్యం ఉన్నదని బలంగా నెలకొల్పాం.

**1992 రాజకీయ తీర్మానం**

1992 మే నాటి రాజకీయ తీర్మానంలో ప్రపంచ పరిస్థితి గురించిన ఈ తప్పుడు అవగాహన దిద్దుకున్నాం. ఈ తీర్మానంలో సోవియట్ అగ్ర శక్తి కూలిపోయిన తరువాత ప్రపంచంలో జరిగిన నిర్దిష్ట మార్పుల గురించి విశ్లేషించాం. మొత్తంగా సామ్రాజ్యవాద సంక్షోభం ఎంతగా కూరుకుపోయిందో, ప్రపంచీకరణా ప్రైవేటీకరణ సరళీకరణ వంటి నయా సరళీకరణ విధానాల ద్వారా ముఖ్యంగా 1991 తరువాత ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాద నూతన దాడి ఎలా ఉందో విశ్లేషించాం.

దేశంలో హిందూ ఫాసిస్టు శక్తులు ఎంత ప్రమాదకరంగా పెరిగిపోయాయో, అభద్రతా భావం కలగజెయ్యడానికీ ఫాసిస్టు పాలనను రుద్దడానికీ మతోన్మాదాన్ని ఉపయోగించుకుని భారత పాలక వర్గాలూ సామ్రాజ్యవాదులూ భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ఎంతగా ప్రయత్నం చేస్తున్నారో కూడా 1992 రాజకీయ తీర్మానం సరిగా చెప్పింది. సామ్రాజ్యవాద ప్రపంచీకరణనూ హిందూ ఫాసిస్టు దాడినీ పెరుగుతున్న రాజ్య నిర్బంధాన్నీ న్యాయమైన ప్రజాస్వామిక ప్రజా ఉద్యమాన అణిచివేతనూ ప్రతిఘటించమనీ యావత్తు పార్టీకీ ప్రజలకూ పిలుపునిచ్చింది.

రాజకీయ తీర్మానంలో చెప్పిన ఈ అవగాహన పునాదిగా సామ్రాజ్యవాద ప్రపంచీకరణకూ రాజ్య నిర్బంధానికీ వ్యతిరేకంగా ఇతర విప్లవ శక్తులతోనూ ఇతర సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులతోనూ కలిసి ఐక్య సంఘటనలు ప్రారంభించడానికి కొన్ని చర్యలు తీసుకున్నాం. డంకెల్ డ్రాఫ్ట్‌కూ డబ్ల్యూటీఓకూ వ్యతిరేకంగా ప్రదర్శనలు నిర్వహించాం. 1992 డిసెంబరు 6వ తేదీన భారతీయ జనతా పార్టీ నాయకత్వంలో హిందూ ఫాసిస్టు శక్తులు బాబ్రీ మసీదును కూల్చివేసిన వెంటనే, హిందూ ఫాసిస్టు శక్తులకు వ్యతిరేకంగా వివిధ స్థాయిలలో విశాల ఐక్య సంఘటనలు ఏర్పాటు చెయ్యమంటూ సీఓసీ ఒక సర్క్యులర్ జారీ చేసింది.

జాతుల ఉద్యమాలతో సన్నిహిత సమన్వయం సాధించడానికి కూడా ప్రయత్నాలు జరిగాయి. జాతుల ఉద్యమాలకు మద్దతుగానూ భారత రాజ్యం ఈ ఉద్యమాల మీద అమలు చేస్తున్న ఫాసిస్టు నిర్బంధానికి వ్యతిరేకంగానూ సంఘీభావ సభలు నిర్వహించాం.

అయితే, 1990 దశకం ప్రారంభం నుంచీ నూతన సరళీకరణ ప్రైవేటీకరణ ప్రపంచీకరణ విధానాలూ హిందూ ఫాసిస్టు శక్తులూ వేసిన తీవ్ర ప్రభావం సృష్టించిన అసలు అవసరాలకు ఇవి సరిపోలేదు.

క్లుప్తంగా చెప్పాలంటే, పార్లమెంటు ఎన్నికలు, ఇందిరా గాంధీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ఎన్‌టీఆర్ ప్రభుత్వాన్ని రద్దు చెయ్యడం, బాబ్రీ మసీదు కూల్చివేత, సామ్రాజ్యవాద ప్రపంచీకరణ, సరళీకరణా, ప్రైవేటీకరణ మొదలయిన విధానాలు, జాతుల ఉద్యమాలూ వాటి మీద రాజ్య నిర్బంధమూ, ఆదివాసులు దళితులూ మహిళలూ మతపర అల్పసంఖ్యాకులు ఇతర

సామాజిక సెక్షన్‌లు తమ న్యాయమైన డిమాండుల కోసం చేస్తున్న పోరాటాలు, కార్మిక వర్గ పోరాటాలు మొదలయిన కొన్ని ముఖ్యమైన రాజకీయ పరిణామాలలో జోక్యం చేసుకోవడానికి మనం ప్రయత్నించాం. రాజకీయ పరిస్థితులలో, ముఖ్యంగా 1977 లో అత్యవసర పరిస్థితి కాలంలోనూ, 1990 మొదటి నెలలో నిర్బంధంలో వచ్చిన పాక్షిక వెసులుబాటు కాలంలోనూ, 1995-'96 మధ్య కాలంలోనూ రాజకీయ పరిస్థితిలో వచ్చిన మార్పులను మనం వినియోగించుకున్నాం. ప్రజా యుద్ధంలో మరింత పురోగమనం సాధించడానికి సన్నాహాల కోసం ఈ నూతన పరిస్థితిని మనం ఉపయోగించుకున్నాం. అయితే ఆ కాలంలో దేశంలో జరిగిన అనేక ఘటనలలో రాజకీయంగా జోక్యం చేసుకోవడానికి మనం సమర్ధవంతంగా జోక్యం చేసుకోలేకపోయాం. అన్ని రంగాలలోనూ హిందూ ఫాసిస్టు శక్తులు చేస్తున్న దాడిని ఆపడానికీ ముఖ్యంగా వాళ్లు ముస్లింల మీదనూ ఇతర మతపర అల్పసంఖ్యాకుల మీదనూ చేస్తున్న దాడులకు వ్యతిరేకంగా మన ప్రయత్నాలు చాలా బలహీనంగా ఉన్నాయి. 1991 తరువాత ఏర్పడ్డ నూతన పరిస్థితిలో నిర్దిష్ట రాజకీయ కర్తవ్యాలను మనం సరిగ్గా గుర్తించినప్పటికీ యావత్తు పార్టీ శ్రేణులనూ ప్రజలనూ ఈ ఎత్తుగడలను సమర్ధవంతంగా అమలు చేసే విధంగా సమీకరించడంలోనూ వాళ్లను ఆ దిశగా నడిపించడంలోనూ మనం విఫలమయ్యాం.

## అధ్యాయం - 5

### మునుపటి పీయూ ఏర్పాటూ అభివృద్ధీ

జైలు నుంచీ బయటకు వచ్చిన కొదద్ది మంది కామ్రేడంలు కలిసి 1978 నవంబరులో భా.క.పా(మాలె)[పార్టీ యూనిటీ] ఏర్పాటు చేసారు. జైలులో ఉన్నప్పుడు వాళ్లు విడిగానూ సమిష్టిగానూ గతానికి సంబంధించిన కొన్ని మౌలిక అంశాల గురించి ఒకే రకమైన ఆలోచనలు కలిగి ఉన్నారు. వీళ్లందరూ సీఎం నాయకత్వంలో భా.క.పా.(మాలె) లో చురుకుగా ఉన్నవాళ్లు. తరువాత వాళ్లల్లో కొందరు మహదేవ్ ముఖర్జీ నాయకత్వంలో సెకండ్ సీసీలో చేరారు. జైలు నుంచీ విడుదల అయిన తరువాత, వాళ్లు గత సమీక్ష పునాదిగా ఏ విప్లవ గ్రూపులతోనైనా ఐక్యం కావడానికి ప్రయత్నించారు. కానీ ఆ కృషి విఫలమయ్యింది. గత సమీక్ష పునాదిగా విప్లవ పోరాటాలను పెంపొందించకుండా తమ కృషి వాస్తవ రూపం తీసుకోదని వాళ్లు గుర్తించారు. ఈ గుర్తింపుతో వాళ్లు ఒక సంస్థను ఏర్పాటు చేసి మహాసభ నిర్వహించారు. 1978లో జరిగిన ఈ మహాసభ మూడు డాక్యుమెంటులను ఆమోదించింది - భా.క.పా(మాలె) చారిత్రక ప్రాముఖ్యత గురించీ, ఐక్యత గురించీ నిర్మూలనా పంథా గురించీ. ఏక రూప విప్లవకారులతో ఐక్యం కావడానికి కృషి జరుగుతున్నది. ఈ మహాసభలో ఈ పోరాటాలకు నాయకత్వం వహించడానికి ఒక సంస్థను నిర్మించాలని నిర్ణయించారు. దీని ప్రకారం ఒక నాయకత్వ కమిటీ ఏర్పడింది. వ్యూహాత్మక ప్రయోజనం కోసం ఎంపిక చేసుకున్న ఆనాటి దక్షిణ కేంద్ర బీహార్‌లో విప్లవ రైతాంగ ఉద్యమాన్ని నిర్మించాలని నిర్ణయమయ్యింది. బీహార్‌లో ఇతర ప్రాంతాలలోనూ పశ్చిమ బెంగాల్‌లో నాడియా, ముర్షిదాబాద్ ప్రాంతాలలోనూ కూడా పని ప్రారంభమయ్యింది.

1978లో పీయూ ఏర్పడినప్పుడు మూడు తీర్మానాలు తీసుకుంది. ఒకటి, భా.క.పా(మాలె) మీద. 1970 నాటి పార్టీ కాంగ్రెస్ అవలంబించిన పార్టీ సైద్ధాంతిక, రాజకీయ పంథా, పార్టీ ఏర్పాటు, పార్టీ కార్యక్రమం చేపట్టిన మౌలిక పంథాలను ఈ తీర్మానం ఎత్తిపట్టింది. రివిజనిజం

మీదా నయా రివిజనిజం మీదా పోరాడడంలోనూ భారత విప్లవానికీ సాయుధ పోరాటానికీ సైద్ధాంతిక రాజకీయ పునాదిని నెలకొల్పడంలోనూ నక్సల్బరీ పోరాటానికి నాయకత్వం వహించడంలోనూ పార్టీ ఏర్పాటులోనూ కామ్రేడ్ చారు మజుందార్ వహించిన పాత్రను కూడా ఇది ఎత్తిపట్టింది. పార్టీ కార్యక్రమం మౌలికంగా సరైనదే అయినప్పటికీ యుగం గురించీ ప్రపంచ యుద్ధం గురించీ తప్పుడు అంచనా వెయ్యడం, ఆనాటి అంతర్జాతీయ, జాతీయ పరిస్థితులను అతిగా అంచనా వెయ్యడం, త్వరిత విజయం గురించిన సూత్రం, ప్రజా సంఘాలలో, అంటే కార్మిక సంఘాల కార్యకలాపాలలో, విద్యార్థి సంఘాలలో ఉద్యోగ సంఘాలలో, ఇతర ప్రజా సంఘాలలో, ప్రజా ఉద్యమంలో పాలు పంచుకోవడాన్ని నిరాకరించడం, మొదలయిన కొన్ని లోపాలు ఉన్నాయి. మరో తీర్మానం నిర్మూలనా పంథా గురించి ఆమోదించారు. 1970 కాంగ్రెస్ అవలంబించిన నిర్మూలనా పంథాను ఈ తీర్మానం వ్యతిరేకించింది. విప్లవం ఎదుర్కొంటున్న అన్ని సమస్యలనూ పరిష్కరించే ఒక సాధారణ ఎత్తుగడల పంథాగా దీనిని పరిగణించారు. నిర్మూలనా పంథాను వ్యతిరేకిస్తూనే ఈ తీర్మానం వర్గ శత్రువుల నిర్మూలనను ఒక పోరాట రూపంగా అవలంబించింది. ఇక మూడో తీర్మానం ఐక్యతా పంథా గురించినది. ఇది ఆనాటి మాలె ఉద్యమ పరిస్థితిని అంచనా వేసింది. మాలె ఉద్యమంలో ప్రధానంగా మూడు ధోరణులు ఉన్నాయంది. మొదటిది మితవాద పెడధోరణి - లిక్విడేషనిస్టు పంథా. గత అతివాద తప్పులను సరిదిద్దుకునే పేరు మీద ఈ తీర్మానం నక్సల్బరీ, భా.క.పా.(మాలె) ల విప్లవ సారాన్ని వదిలివేసింది. ఈ పూర్తి రివిజనిస్టు పంథాను ఎస్ఎన్ఎస్, కానూ సన్యాల్, అసిం ఛటర్జీ మొదలయిన వాళ్లు చేపట్టారు. రెండో విషయం ఏమంటే, గత తప్పులను గుర్తించకుండా పాత తప్పుడు విధానాలను కొనసాగించడం. సెకండ్ సీసీ నాయకత్వంలో 'అతివాద' అవకాశవాద పంథాను పెంపొందించారు. గత తప్పులను గుర్తించి వాటిని సరిదిద్దుకోవడానికి చొరవ చేసి తీవ్ర ఆచరణ ద్వారా పంథాను పెంపొందినది.

ఐక్యత మీద డాక్యుమెంటు ఈ మూడో ధోరణిని ఏపీఎస్సీ, సీఓసీ, ఎంసీసీ మొదలైన కమ్యూనిస్టు విప్లవ శిబిరంగా గుర్తించి, వారితో ఐక్యం కావాలన్నది. అంతేకాకుండా, మితవాద అవకాశవాదమూ లిక్విడేటర్లూ నేటి ఉద్యమానికి అతి తీవ్రమైన ప్రధాన ప్రమాదంగా పరిణమిస్తారని గుర్తించింది. మితవాద, అతివాద అవకాశవాదానికీ పిడివాదానికీ వ్యతిరేకంగా పోరాడింది. ఆత్మ విమర్శనా రిపోర్టునూ ఏపీఎస్సీ తయారు చేసిన ఎత్తుగడల పంథా డాక్యుమెంటునూ సుసంపన్నం చెయ్యడంలో దోహదం చేసింది. 1979 చివరి నాటికి ఏపీఎస్సీ పీయూల ఉమ్మడి డాక్యుమెంటులుగా ఇవి తయారైనప్పుడు వాటిలో కొన్ని అంశాలను ఈ డాక్యుమెంటులలో చేర్చారు.

పార్టీ యూనిటీ కమ్యూనిస్టు క్రాంతికారీ సంఘటనతో తన మొదటి ఐక్యతను నెలకొల్పుకుంది. ఈ క్రాంతికారి సంఘటన, ఒక చిన్న నిర్మాణం, అది ఏ.ఐ.సి.సి.సి.ఆర్. బీహార్ శాఖలో సభ్యురాలు. దానికి అప్పటి బీహార్ రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న ఎస్.ఎన్.ఎస్.కు మధ్య విభేదాల కారణంగా అది భా.క.పా. (మా-లె)లో చేరలేదు. ఈ క్రాంతికారి సంఘటన చీలి, అందులో ఔరంగాబాద్, పలాము జిల్లాల సరిహద్దుల్లో పనిచేస్తున్న ఒక సెక్షన్ భా.క.పా. (మా-లె) (పి.యు.)తో విలీనమై 1980లో భా.క.పా. (మా-లె)(యు.ఓ.) ఏర్పడింది.

1980లో ఆంధ్ర రాష్ట్ర కమిటీతో ఐక్యత విఫలమైంది. 1982 జనవరిలో యూవో మరియు కా. శర్మ, అప్పలసూరి నాయకత్వంలో ఉండిన మునుపటి భా.క.పా. (మా-లె)(సి.ఓ.సి.) విలీనమై పార్టీ యూనిటీని ఏర్పరిచాయి. ఈ రెండు సంస్థలకు చైనా రాజ్య స్వభావం వంటి కొన్ని

ముఖ్య సమస్యలపై కొన్ని భేదాభిప్రాయాలున్నప్పటికీ మార్క్సిజం-లెనినిజం-మావో ఆలోచనా విధానానికి సంబంధించిన సిద్ధాంత విషయాల పైనా, భారత విప్లవ వ్యూహం, ఎత్తుగడలపైనా, దేశీయ అంతర్జాతీయ రాజకీయ పరిస్థితి వంటి పలు మౌలిక సమస్యల పైన విస్తృత అంగీకారం ఉంది. సి.ఓ.సి. చైనాను సోషలిస్టు దేశంగా భావిస్తుండగా, పార్టీ యూనిటీ, 80లోనే చైనాను రివిజనిస్టుగా ప్రకటించింది. నిర్మాణంపై, చైనా సమస్యపై అంతిమ నిర్ణయాన్ని అధ్యయనం తర్వాత ఐక్య నిర్మాణం తీసుకుంటుందని నిర్ణయించారు. రెండు నిర్మాణాలు గత పంథాలోని కొన్ని ప్రధాన లోపాల పట్ల నిర్మాణాత్మకమైన ఆత్మవిమర్శనా వైఖరితో ఉన్నాయి.

మరికొన్ని చిన్న నిర్మాణాలు కూడా పార్టీ యూనిటీలో విలీనమైనాయి. పంజాబులోని కోఆర్డినేషన్ సెంటర్ (లేదా సంగ్రామ్ గ్రూపు)గా పేరుపొందిన భా.క.పా. (మా-లె) (సి.టి.)లోని ఒక ఫ్రాక్షన్ 1990లో పార్టీ యూనిటీతో ఏకమయింది. సి.సి.ఆర్.ఐ. (ఎం.ఎల్) బీహార్‌కు చెందిన ఒక సెక్షన్ 1988లో పార్టీ యూనిటీతో ఏకమయింది. ఇది పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఒక చిన్న నిర్మాణం.

పునర్వికాస కాలంలో మునుపటి పార్టీ యూనిటీ ఈ విధంగా ఆవిర్భవించింది.

పార్టీ యూనిటీ 1987లో ఒక సెంట్రల్ కాన్ఫరెన్స్‌ను నిర్వహించింది. రెండు అంశాలలో అది ఘన విజయాన్ని సాధించింది. ఒకటి, అది అప్పటి ప్రధాన కార్యదర్శి ప్రతిపాదించిన మితవాద పెడ ధోరణికి వ్యతిరేకంగా పోరాడింది, అది పార్టీ కొత్త కార్యక్రమాన్ని, నియమ నిబంధనావళిని ఆమోదించింది. ఈ కొత్త కార్యక్రమం, 1970 నాటి కార్యక్రమంలో ముఖ్య లక్షణాలను కొనసాగిస్తూనే కొన్ని ముఖ్యమైన కొత్త అంశాలను అందులో చేర్చింది. అది 1970 మౌలిక పంథాను సమర్థిస్తూనే 1978 తీర్మానాల్లోని అంశాలను, కొన్ని కొత్త భౌతిక పరిస్థితులను కూడా అందులో చేర్చింది. 1987 కార్యక్రమం ముఖ్య అంశాలు – a) భారత సమాజానిది అర్ధవలస, అర్ధ భూస్వామ్య స్వభావం, b) భారత బడా బూర్జువాలది దళారీ స్వభావం, c) బడా దళారీ బూర్జువాలు, బడా భూస్వామ్య వర్గమే భారత పాలకవర్గం, d) విప్లవ టార్గెట్లు – సోషల్ సామ్రాజ్యవాదంతో కలుపుకొని సామ్రాజ్యవాదం, దళారీ బడా బూర్జువా, బడా భూస్వామ్య వర్గం, e) మార్క్సిజం-లెనినిజం-మావో ఆలోచనా విధానమే సిద్ధాంత ప్రాతిపదిక f) దీర్ఘకాల ప్రజాయుద్ధం ద్వారా అధికారాన్ని చేజిక్కించుకోవడం, గెరిల్లాజోన్లు, విముక్తి ప్రాంతాలు, ప్రజా సైన్యాన్ని నిర్మించడం. అది, a) అర్ధవలస, అర్ధ భూస్వామ్య దేశ మొత్తం మీది నిర్మాణ చట్రాలలో వ్యవసాయ రంగంలో కొన్ని మార్పులు, ప్రత్యేకించి పాత జమీందారీ వ్యవస్థ రద్దు, 'హరిత విప్లవం' అనే వాటి ద్వారా కొన్ని మార్పులు వచ్చాయి. సరిగ్గా ఈ అర్ధ భూస్వామ్య నిర్మాణ చట్రం లోపలనే పెట్టుబడిదారీ శక్తుల చొరబాటు ఉంది. దీని ఫలితంగా ఒక రకం పెట్టుబడిదారీ విధానం – వక్రీకరించబడిన, గిడసబారిపోయిన, భూస్వామ్య అవశేషాలు గలది – పంజాబ్ వంటి కొన్ని ప్రాంతాలలో అభివృద్ధి చెందింది. ఈ మార్పు గ్రామీణ ప్రాంతాలలో కొన్ని కొత్త వర్గాల పుట్టుకకు దారితీసింది. b) దళారీ నిరంకుశాధికార బూర్జువా వర్గమే పాలకవర్గం, మనదేశం, విప్లవం అభివృద్ధి చెందే మార్గంలోని అడ్డంకులలో ఒకటి. సామ్రాజ్యవాదానికి అదే ప్రధాన వాహకం. అది విప్లవ లక్ష్యాలలో ఒకటి. అందువల్లనే అది దళారీ నిరంకుశాధికార బూర్జువాకు విశాల ప్రజారాశులకు మధ్య వైరుధ్యాన్ని భారత సమాజంలోని ప్రధాన /మౌలిక వైరుధ్యాలలో ఒకటిగా చేర్చింది. భారత దళారీ నిరంకుశాధికార బూర్జువాని సామ్రాజ్యవాద

గులాముగా మనం స్వాభావీకరించాం. అయితే దానికి ఒక ప్రత్యేక ప్రతిపత్తి (ఐడెంటిటీ) ఉంది. అది సామ్రాజ్యవాదానికి కేవలం ఒక యాంత్రిక కీలుబొమ్మ కాదు. అది మౌలిక పరాధీన చట్రం లోపలనే పెరగాలని వెంపర్లాడుతూనే "సామ్రాజ్యవాదం, సోషల్ సామ్రాజ్యవాదాలతో బేరసారాలాడగల శక్తి, పట్టు విడుపులతో నడుచుకోగల్గడం అనే సాపేక్షిక స్వాతంత్రం ఉంది". ఈ దళారీ గుత్త బూర్జువా తనకు ప్రయోజనం చేకూర్చుకోవడం కోసమే సామ్రాజ్యవాదానికి ఊడిగం చేస్తుంది.

దీనిని ప్రధాన వైరుధ్యంగా నిర్ణయిస్తూ పార్టీ యూనిటీ సీబీబీకి ఉన్న మెనోవరబిలిటీ (వెసులుబాటుతో వ్యవహరించడం)నీ బేరసారాలాడే శక్తినీ గురించి అతిగా అంచనా వేసింది. సీబీబీకి ఉన్న సాపేక్షిక స్వాతంత్రం గురించి అతిగా నొక్కి చెప్పడంతో భారత రాజ్యం గురించి పీయూ అవగాహనకు సంబంధించి కమ్యూనిస్టు విప్లవకారుల శిబిరంలో చాలా అనుమానం సృశష్టించింది. సీబీబీ చిత్రీకరమ ది ఒక 'స్వతంత్ర్య' వర్గమన్న భావం కలుగజేసింది. పీయూ పీడబ్ల్యూ ఎంసీసీ ల మధ్య ఒక ప్రధాన రాజకీయ విభేదం యింది. అందుకని ఐక్యత కోసం ఈ విషయంలో పట్టు విడుపులు కలిగి ఉంటానని అది నిర్ణయించుకుంది. అందుకని 1998లో పీడబ్ల్యూతో ఐక్యతలో అది ఈ వైరుధ్యాన్ని వదులుకోవడానికి చేసిన ప్రతిపాదనను అంగీకరించింది. దీన్ని ఒక ప్రధాన వైరుధ్యంగా నిర్ణయిస్తూనే పార్టీ యూనిటీ, అది కమ్యూనిస్టు విప్లవ శిబిరానికి ఆమోదనీయం కానిదని కూడా అంచనా వేసింది. అందువల్ల, ఐక్యత విషయంలో తాను పట్టు విడుపులతో ఉండాలని నిర్ణయించింది. అటు తర్వాత దీనిని చేర్చడం ఒక "స్వతంత్ర" వర్గమనే అభిప్రాయాన్ని కలుగజేస్తుందనే వాదనతో, పై నిర్ణయం శిబిరంలో కొంత గందరగోళాన్ని కూడా సృష్టించిందని తేలింది. కాబట్టి 1998లో పి.యు.తో ఐక్యత సందర్భంలో అది ఈ వైరుధ్యాన్ని పక్కన బెట్టింది. అదే సమయంలో దళారీ నిరంకుశాధికార బూర్జువాపై అదే వైఖరిని కొనసాగించింది. c) "చిన్న, మధ్య స్థాయి బూర్జువాలలో అత్యధికులు జాతీయ బూర్జువాలే" అని కూడా అది గుర్తించింది. అయితే వారు కొంత మేరలో సామ్రాజ్యవాదం పైనా, దళారీ బూర్జువా వర్గం పైనా ఆధారపడి ఉంటారని చెప్పింది. d) భారత కార్మికవర్గ అభివృద్ధి, దాని పరిమాణం చెప్పుకోదగ్గంత పెద్దదిగా ఉంది కాబట్టి, అది మన విప్లవంలో చైనాలో కంటే ఇంకా ఎక్కువ ప్రాధాన్యత గల పాత్రను పోషిస్తుందని అది గుర్తించింది.

పార్టీ యూనిటీ, 1980వ దశకం మధ్యకాలం నాటికల్లా బీహార్‌లోని మగధ్ ప్రాంతంలో చెప్పుకోదగ్గ భూస్వామ్య వ్యతిరేక పోరాటాన్ని నిర్మించి, కోయిల్-కైమూర్ (పలాము జిల్లా) ప్రాంతానికి విస్తరించనారంభించింది. మగధ్ రీజియన్‌లోని నాలుగు జిల్లాలలోని వేలాది గ్రామాలకు ఉద్యమ ప్రత్యక్ష ప్రభావం వ్యాప్తి చెందింది. సగం గ్రామాలలో ప్రజాసంఘాల – ఎం.కె.ఎస్.ఎస్. – గ్రామ రక్షక దళాలు ఉండినాయి. రెండు వందలకు పైగా గ్రామాలలో గ్రామ రక్షణ దళాలు ఏర్పరచబడ్డాయి. ఫుల్ టైమర్లు, పార్ట్ టైమర్లతో కూడిన నాలుగైదు గెరిల్లా దళాలు అప్పుడు పనిచేస్తుండేవి. భూమి సేన వంటి కుఖ్యాత భూస్వామ్య ప్రైవేటు సేనలను సాయుధ దళాల సాయంతో సాయుధ ప్రజా ప్రతిఘటన ద్వారా ఓడించారు. దళం అడపా దడపా పోలీసు బలగాల నుండి ఆయుధాలను గుంజుకునేది. ఇది మొత్తం మగధ్ రీజియన్‌లోనూ చారిత్రాత్మక ప్రజా వెల్లువకు దారితీసింది. 50కి మించిన ఆయుధాలను భూస్వాముల నుండి కూడా స్వాధీనం చేసుకున్నారు.

రాజ్యం ఎప్పుడో 1983లో తన దమనకాండను మొదలెట్టింది. ఎమ్.కె.ఎస్.ఎస్. రాష్ట్ర

మహాసభపై పోలీసులు సాయుధ దాడిచేశారు. డజన్ల కొద్ది కామ్రేడ్స్ గాయాల పాలయ్యారు. ఈ మహాసభకు కొద్దిగా ముందుగానే పోలీసులు ఎం.కె.ఎస్.ఎస్.కు చెందిన ఒక యాక్టివిస్టును కాల్చి చంపారు, ఇదే మొట్టమొదటి బూటకపు ఎన్‌కౌంటర్. 1985లో బీహార్ ప్రభుత్వం ఉద్యమాన్ని అణచివేయడానికై ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను మోహరించింది. అయితే, ఎస్.టి.ఎఫ్. దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఎల్లెడలా లక్షలాది మంది ప్రజలు కదలడంతో ఈ దమనకాండ ప్రజల నుండి మరింత పెద్దయెత్తున ప్రతిఘటనకు దారి తీసింది. రీజియన్ అంతటా వేలాది మంది పాల్గొన్న పెద్దయెత్తు ఊరేగింపులు, సభలు జరిగాయి. ఇతర ఎం.ఎల్. పార్టీలతో కలిసి సంయుక్తంగా నిర్వహించిన ఇటువంటి ఒక సభలో 50 వేల మంది ప్రజలు పాల్గొన్నారు. దీని తరువాత ఎస్.టి.ఎఫ్.కు గత్యంతరం లేక తాత్కాలికంగా వెనక్కి పోవాల్సి వచ్చింది. అయితే 1986 ఏప్రిల్ 19 నాడు రాజ్యం ఆర్వాల్ సభపై పాశవికంగా దాడి చేసి 23 మందిని ఊచకోత కోసి మరో 70 మందిని గాయపర్చడం ద్వారా మరో చిన్న జలియన్‌వాలాబాగ్‌ను సృష్టించింది. ఈ ఊచకోతకు నిరసనగా వివిధ విప్లవ, ప్రజాస్వామిక సంస్థలు ఇచ్చిన పిలుపుకు ప్రతిస్పందిస్తూ వేలాదిమంది రాష్ట్ర అసెంబ్లీకి నిరసన ఊరేగింపులో కదిలారు. బీహార్ వ్యాప్తంగా 40 వేల మందిని అరెస్టు చేశారు. ఈ ఊరేగింపుకు కొద్ది రోజుల ముందు రాష్ట్ర ప్రభుత్వం ఎం.కె.ఎస్.ఎస్.ను నిషేధించింది.

1985 నాటికల్లా ఎం.కె.ఎస్.ఎస్.కు గ్రామ స్థాయిలో 2000 యాక్టివిస్టు, ఇంచుమించు 20 వేల సభ్యత్వం ఉండింది. భూస్వాముల సాంఘిక బహిష్కరణ, పంటల స్వాధీనం, సమ్మెలు, ప్రజా పంచాయతీల నిర్వహణ, గూండాలను ఖతం చేయడం మొదలైనవి అప్పుడు చేపట్టిన సామాన్య పోరాట రూపాలు. ప్రైవేటు సేనల ఓటమి, రాజ్య దమనకాండ 90వ దశకం దరిదాపుల్లో ప్రజా ఉద్యమం రాజ్య వ్యతిరేక స్వభావం సంతరించుకోసాగింది. మగధ్, కోయిల్ కైమూర్ ప్రాంతాలలో ప్రజా సైన్యాన్ని, విముక్తి ప్రాంతాలను నిర్మించే పర్‌స్పెక్టివ్‌తో మగధ్ రీజియన్‌లో గెరిల్లా జోన్లను నిర్మించాలి, ప్రజా అధికార అంగాలను నెలకొల్పాలనే నినాదం ఇవ్వడానికి కాలం పరిపక్వమైంది. కాని 87 సెంట్రల్ కాన్ఫరెన్స్ కేవలం ఈ విధంగానే సమీక్షించింది : "దక్షిణ-మధ్య బీహారులో రైతాంగ పోరాటాల అభివృద్ధిపై పార్టీ దృష్టి పెట్టాలి." నినాదాలను సకాలంలో ఇచ్చి పోరాటావసరాలకు అనుగుణంగా ఉండే నిర్దిష్ట ప్రణాళికలను రూపొందించడం లోని వైఫల్యం ఉద్యమం గిడసబారిపోయి, అటు తర్వాత క్షీణించడానికి దారితీసింది.

పార్టీ 1978లోనే పలాము జిల్లా వ్యూహాత్మక ప్రాధాన్యతను గుర్తించి, ఆ జిల్లాలోకి అడుగిడినప్పటికీ 1985లోనే పలాములోని మూడు బ్లాకులకు, కోయిల్ - కైమూరు రీజియన్‌లో ఒక బ్లాకుకు పార్టీ కార్యకలాపాలు విస్తరించాయి, రెండు దళాలు పనిచేయసాగాయి. 1988-90 కల్లా కోయిల్ - కైమూర్ రీజియన్‌లో కూడా ప్రజా వెల్లువ వచ్చింది. ఈ కాలంలో కొన్ని దళాలను ఏర్పాటు చేసారు. అయితే, కోయల్ కైమూర్ రీజియన్‌లో గెరిల్లాజోన్‌ను నిర్మించడానికి నిర్దిష్ట ప్రణాళిక లేకపోయి, నాయకత్వంలో మేజర్ సెక్షన్ అరెస్టవడంతో ఆ ఉద్యమం 1991 తరువాత ప్రతిష్టంభన కాలంలోకి అడుగిడింది.

పార్టీ యూనిటీ చరిత్రలో రెండు ప్రధాన పార్టీ ఆంతరంగిక పోరాటాలు జరిగాయి. మొదటిది 1987లో, రెండవది 1997లో. 1987లో ముందుకొచ్చిన ప్రత్యామ్నాయ పంథా,

సరిగ్గా భా.క.పా. (మా-లె) మౌలిక పంథానే సవాలు చేసింది. ఈ పంథా ప్రబోధకులు స్వీయాత్మక అంచనాలు వేసి, వ్యవసాయ రంగంలో పెట్టుబడిదారీ సంబంధాలు అభివృద్ధి చెందిన కారణంగా అర్ధ భూస్వామ్య సంబంధాలలో మౌలిక మార్పులు వచ్చాయని, వ్యవసాయిక విప్లవానికి కాలం చెల్లిందని వాదించారు. ఇలా వాదించిన వారు నిర్దిష్ట ఎత్తుగడలను ప్రతిపాదించలేదు. అయితే సాయుధ సార్వత్రిక తిరుగుబాటే దాని తార్కిక నిర్ధారణ అయి ఉండేది. అయితే ఈ వాదనను పి.యు. 1987 సెంట్రల్ కాన్ఫరెన్స్‌లో ఓడించారు. వ్యవసాయ విప్లవం ఇరుసుగా ఉండే నూతన ప్రజాస్వామిక విప్లవం గల దీర్ఘకాల ప్రజాయుద్ధ పంథాను పునరుద్ఘాటించారు. తద్వారా పార్టీ మరింత ఉన్నత ప్రాతిపదిక పైన సమైక్యపడింది.

ఒక సి.ఓ.సి. సభ్యుడు 1993లో పార్టీ పంథాపై కొన్ని కీలక ప్రశ్నలను లేవదీశాడు. **దాన్ని 1993 కాన్ఫరెన్స్‌లో ప్రవేశపెట్టినప్పటికీ, దాన్ని శ్రద్ధగా పట్టించుకోలేదు.** 1996లో జరిగిన బీహార్ రాష్ట్ర మహాసభ మగధ్ రీజియన్‌లో 1985-'86లో పోరాటాన్ని పురోగమింపజేయడంలో వైఫల్యాలను బేరీజు వేసింది. అయితే సి.ఓ.సి. దాన్ని కూడా తిరస్కరించింది. అది పీపుల్స్‌వార్‌తో ఐక్యతా క్రమంలో భాగంగా 97 సెంట్రల్ కాన్ఫరెన్స్‌లో 18 ఏళ్ల సమీక్షను చేపట్టినప్పుడు ఒక పూర్తి స్థాయి పోరాటంగా ముందుకొచ్చింది. బీహార్ రాష్ట్ర మహాసభలో మెజారిటీ ఆమోదించినప్పటికీ క్రిటిక్ డాక్యుమెంట్‌ను సెంట్రల్ కాన్ఫరెన్స్ ఆమోదించలేదు. క్రిటిక్ డాక్యుమెంటు చేసిన కొన్ని విలువైన, సరైన విమర్శలను సెంట్రల్ కాన్ఫరెన్స్ రాజకీయ నిర్మాణ సమీక్షలో చేర్చింది. 1997లోని రెండు పంథాల మధ్య పోరాటం పార్టీ యూనిటీ పంథా సుసంపన్నమవడానికి దారితీసింది. పార్టీ యూనిటీ, పీపుల్స్‌వార్ మధ్య ఐక్యతా క్రమంపై పాజిటివ్ ప్రభావాన్ని చూపింది.

ఉద్యమాభివృద్ధి క్రమంలో కీలక మలుపుల వద్ద నాయకత్వం తీసుకున్న నిర్ణయాలు, ఎత్తుగడలలోనూ, అవే పాత పోరాట, నిర్మాణ రూపాలను కొనసాగించడంలోనూ మునుపటి పార్టీ యూనిటీలో అన్యవర్గ ధోరణుల ప్రభావం ప్రతిఫలించింది. మగధ్, కోయిల్ కైమూర్ ప్రాంతంలో గెరిల్లా జోన్ నిర్మించమనే నినాదాన్ని సకాలంలో ఇవ్వక పోవడంలోనూ, ఆ కర్తవ్యాన్ని చేపట్టిన తర్వాత దాన్ని నెరవేర్చడానికి నిర్దిష్ట ప్రణాళికలను తయారు చేయక పోవడంలోనూ పార్టీలో స్వీయాత్మకత, మితవాద ధోరణి ప్రత్యేకించి కనబడతాయి. అదే విధంగా, 1980 దశకం మధ్య భాగంలో పశ్చిమ బెంగాల్‌లోని నాడియా జిల్లాలో రైతాంగాన్ని పెద్దయెత్తున పోరాటాలలోకి సమీకరించినప్పటికీ ఆ పోరాటాన్ని మరో ఉన్నత దశకు పురోగమింపజేయక పోవడం అనే అంశం కూడా పార్టీ నాయకత్వంలోని స్వీయాత్మకత, మితవాద ధోరణిని ప్రతిబింబిస్తుంది. చైనా కమ్యూనిస్టు పార్టీని, "లిబరేషన్" గ్రూపును రివిజనిస్టులుగా ప్రకటించడంలో జరిగిన అసాధారణ జాప్యం వంటి కొన్ని రాజకీయ సమస్యల విషయాలలో సైతం నాయకత్వంలో ఉదారవాదం కనపడింది. లీగలిజాన్ని అదుపుచేయక పోవడం, నాన్-ప్రొఫెషనలిజం, కొన్ని ప్రాంతాలలో అతి ప్రజాస్వామ్యం - వీటిలో కూడా ఉదారవాదం కనపడుతుంది. ఈ అన్యవర్గ ధోరణులు ఉద్యమం కొన్ని ప్రాంతాలలో పురోగమించడానికి, గిడసబారి పోవడానికి దారి తీసింది.

స్వీయాత్మకత, పెత్తందారీతత్వం, పురుషాధిపత్యం వంటి అన్యవర్గ ధోరణులు 1997లోని సెంట్రల్ కాన్ఫరెన్స్ నాటికే చాలా బలంగా ఉండినాయి. కాని కేవలం స్పాంటేనిటీ, ఉదారవాదం,

లీగలిజాలనే గుర్తించడం జరిగింది. ఈ తప్పుడు ధోరణులను సరిదిద్దడానికి గట్టి ప్రయత్నాలు ఏవీ జరగలేదు. దాంతో ఉద్యమం మీద ప్రతికూల ప్రభావం పడింది.

**రాజకీయ లోపాలు**

1. ఎంఎల్ గ్రూపుల మధ్య ఐక్యతా అవకాశాల గురించి అతి అంచనా

ఎంఎల్ గ్రూపుల మధ్య ఐక్యతా అవకాశాల గురించి పీయూ తప్పుగా అతి అంచనా వేసింది. ఒక క్రమంలో వివిధ ఎంఎల్ గ్రూపుల దిశా, అభివృద్ధిలను అంచనా వెయ్యడంలో పొరపాటు ఉన్నది. ఈ అతి అంచనాను 1998లో సరిదిద్దుకున్నారు. కమ్యూనిస్టు విప్లవకారులతో ఐక్యం కావడానికి పీయూకు కొలమానం ఏర్పాటు చేసారు. అతి అంచనా కలిగించిన భ్రమల వల్ల ఐక్యతా ప్రయత్నాలు విఫలమయినప్పుడు నిరాశ కలిగింది. ప్రతీ ఎంఎల్ పార్టీ ఆచరణనూ అంచనా వెయ్యలేదు. వారి గతాన్ని గురించిన సమీక్షతో ఏకీభావం ఉంటే సరిపోతుందనుకున్నాం.

2. సీపీసీ, సరళీకరణ, గెరిల్లా జోన్‌లకు సంబంధించి మితవాద ధోరణి

సీపీసీ రివిజనిజాన్ని సకాలంలో ఖండించకపోవడంలోనూ, 'లిబరేషన్' రివిజనిస్టు లక్షణాన్ని సకాలంలో అంచనా వెయ్యకపోవడంలోనూ కొద్ది కాలం పాటు సాయుధ పోరాటాన్నీ సాయుధ నిర్మాణాన్నీ ప్రజా సంఘానికీ ప్రజా ఉద్యమానికీ లోబడి ఉంచడంలోనూ గెరిల్లా జోన్‌ను నిర్దిష్ట పద్ధతిలో అభివృద్ధి చెయ్యడంలోనూ యావత్తు పార్టీనీ ఈ దిశగా సమీకరించడంలోనూ పార్టీ నాయకత్వంలో మితవాద ధోరణి ఉన్నది.

అ. రివిజనిస్టు సీపీసీ మీద ఒక వైఖరి తీసుకోవడంలో వైఫల్యం

1979 నాటికే మునుపటి యూనిటీ సంస్థ సీపీసీ దిగజారుడుకు సంబంధించి సరైన వైఖరి తీసుకుంది. 1980కి చైనాలో రివిజనిస్టులు అధికారంలోకి వచ్చారని ప్రకటించింది. అయితే సీఓసీతో విలీనమయిన తరువాత పీయూగా ఏర్పడిన తరువాత ఈ విషయంలో రాజీ పడింది. డెంగ్ నాయకత్వంలోకి వచ్చిన తరువాత కూడా అది వైఖరి తీసుకోలేదు. మావో ఆలోచనా విధానాన్నీ మహత్తర కార్మిక వర్గ సాంస్కృతిక విప్లవాన్నీ బహిరంగంగా వ్యతిరేకించనారంభించింది. అయితే మహత్తర శ్రామికవర్గ సాంస్కృతిక విప్లవాన్ని ఎత్తిపట్టడానికి నిర్ణయించుకుంది. 1989లో మాత్రమే అది సీపీసీ మీద ఒక స్పష్టమైన వైఖరితో ముందుకు వచ్చింది. యూఓ, సీఓసీల మధ్య ద్వైపాక్షిక ఐక్యతా ఒప్పందంలో, ఐక్యత కోసం చైనా సోషలిస్టు దేశమన్న వైఖరితో కొనసాగాలని నిర్ణయించుకున్నారు. మరింత అధ్యయనం చెయ్యాలనుకున్నారు. కానీ అధ్యయనం చెయ్యడం, వివరంగా ఒక అంచనాకు రావడంలో అసాధారణ ఆలస్యం జరిగింది. 1987 మహాసభ నాటికి కూడా పార్టీ చైనా మీద ఒక నిర్దిష్ట వైఖరికి రాలేకపోయింది. 1987 మహాసభ ముసాయిదా తీర్మానంలో చైనా ఇక ఎంత మాత్రం సోషలిస్టు దేశం కాదనీ రివిజనిస్టులు అధికారంలోకి వచ్చారనీ అంచనా ఉన్నది. అయితే సరిగ్గా దాన్ని ఆమోదించే ముందు చర్చ లేకుండా దానిని వదులుకున్నారు. ఒక వైఖరి తీసుకోవడానికి నాయకత్వం వెనకా ముందూ ఆడడమే ఇందుకు కారణం.

చైనాలో సైతం సోషలిజం వెనక్కి పోయిందన్న వాస్తవం అంగీకరించడానికి ఊగిసలాడడం వల్లనే నాయకత్వం చొరవ తీసుకోలేకపోయింది. అధ్యయనం, చర్చా నిర్వహించలేదు. ఒక నిర్ధారణకు రాలేదు. నిర్ణయం, వైఖరీ తీసుకోవడంలో అధ్యయనం, చర్చా చెయ్యడంలో ఊగిసలాట

నాయకత్వంలో ఉదారవాదాన్ని తెలియజేస్తున్నది. సీపీసీని రివిజనిస్టుగా ప్రకటించడంలో అసాధారణ ఆలస్యం వల్ల పీయూ రాజకీయ గౌరవానికి చాలా నష్టం చేసింది. విప్లవ శిబిరంలో గందరగోళం సృష్టించింది. ఇతర విప్లవ గ్రూపులకు దూరం పెంచింది. మునుపటి పీడబ్ల్యూతో ఐక్యతా క్రమాన్ని కూడా దెబ్బ తీసింది. సీపీసీ మీద సరైన వైఖరి తీసుకోకపోవడంతో 1979-'80లో చర్చలు విఫలమయిన తరువాత పీపుల్స్‌వార్ పీయూతో విలీనం కోసం చర్చల ప్రయత్నాలను నిలిపివేసింది.

ఆ. లిబరేషన్ గ్రూపు పట్ల ఉదారవాద వైఖరి

1981-'82 నాటికే వీఎం నాయకత్వంలో ఉన్న లిబరేషన్ గ్రూపు మితవాద అవకాశవాద పంథాలో ప్రయాణిస్తున్నదనీ త్వరత్వరగా రివిజనిజం వైపుగా పోతున్నదనీ దేశంలో విప్లవ శిబిరానికి స్పష్టమయిపోయింది. 1985 నాటికి అది పార్లమెంటరీ రాజకీయాలలో కూరుకుపోసాగింది. పార్టీని లీగల్ రివిజనిస్టు పార్టీగా మార్చడానికి సిద్ధమవుతున్నది. అవకాశవాద ప్రయోజనాల కోసం కొన్ని సాయుధ దళాలు ఉన్నప్పటికీ సాయుధ పోరాటాన్ని వదిలివేసింది.

ఇటువంటి పార్టీతో ఐక్యత ఎంత మాత్రం సాధ్యం కాదని స్పష్టమయిపోయిన తరువాత కూడా, మునుపటి పీయూ నాయకత్వం లిబరేషన్ గ్రూపు పట్ల ఉదారవైద వైఖరి కొనసాగించింది. దాంతో ఐక్యత సాధ్యాసాధ్యాల గురించి ఆలోచిస్తూనే ఉంది. లిబరేషన్ మితవాద అవకాశవాద రాజకీయాలలోకి దిగజారిపోయిందన్న వాస్తవం కంటే ఎంఎల్ ఐక్యత గురించిన భావనలే ప్రధానమయ్యాయి. ఇది ఒక పెద్ద లోపం. 1987 లో మాత్రమే మునుపటి పీయూ వీఎం గ్రూపు పట్ల సరైన వైఖరి తీసుకుంది. అంటే ఈ విషయంలో ఉదారవాదం ఉన్నది.

ఉద్యమంలో తీవ్ర వెనుకంజ వచ్చిన తరువాత, ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లో చీలికలు నిరాశా వాతావరణం నేపథ్యంలో పీయూ పార్టీ సరైన పంథా, అంటే గతం క్రోడీకరణ, భా.క.ప.(మాలె) మౌలిక విప్లవ అంశాలన్నింటి పరిరక్షణ, సరైన పంథాకు కట్టుబడి ఉండడం పునాదిగా కొన్ని శక్తులతో సాధించింది. దాదాపు మళ్లీ మొట్టమొదటి నుంచీ ఒక నూతన నిర్మాణం పెంపొందింది. దక్షిణ కేంద్ర బీహార్‌లో బీహార్‌లో కేంద్రీకరించాలన్న సరైన చర్యలు తీసుకుంది. అతి కొద్ది కాలంలోనే గుర్తించదగిన స్థాయిలో రైతాంగ సాయుధ పోరాటాన్ని పెంపొందించింది. 1982 నాటికి పీయూ నాలుగు రాష్ట్రాలు - బీహార్, బెంగాల్, పంజాబ్, ఆంధ్రప్రదేశ్‌లకు వ్యాపించింది. పార్టీలో మితవాద పెడధోరణి ఆవిర్భవించినప్పటికీ దీంతో పోరాడిన చరిత్ర కూడా పీయూకు ఉన్నది. 1990 నాటికల్లా పీయూ దృఢమైన ప్రజా పునాదితో విప్లవ శిబిరంలో తనకంటూ ఒక స్థానం సృష్టించుకుంది. పీపుల్స్‌వార్‌తో ఐక్యతా ప్రయత్నాలు ప్రారంభించింది. 1998 ఆగస్టు నాటికి ఒక నూతన పీపుల్స్‌వార్ ఏర్పాటుకు ఇది దారి తీసింది. సరైన పంథా పునాదిగా దాన్ని ఆచరిస్తూ దృఢంగా పని చేస్తే అతి క్లిష్టమైన పరిస్థితులనూ అడ్డంకులనూ కూడా మనం అధిగమించగలమనీ ఒక బలమైన విప్లవ శక్తిగా ఆవిర్భవించగలమనీ పీయూ రుజువు చేసింది.

ఇ. గెరిల్లా జోన్ గురించి నిర్దిష్ట రూపకల్పన

చైనా మార్గమే మన మార్గం అన్నదానిని ఎత్తిపడుతూ పీయూ ఆనాటి చైనాకీ ఈనాటి భారత పరిస్థితికీ మధ్య ఉన్న వివిధ భౌతిక పరిస్థితులను సరిగా నొక్కి చెప్పింది. భారత నిర్దిష్ట

పరిస్థితులను గురించి పునరుద్ఘాటిస్తూ పీయూ నిర్దిష్ట వ్యూహం దేని నుంచీ వస్తుందో చెప్పింది. భారతదేశంలో దీర్ఘకాలిక ప్రజాయుద్ధ నిర్దిష్ట లక్షణాలను పీయూ 1987 మహాసభలో చర్చించింది. కొన్ని వ్యూహాత్మక ప్రాంతాల మీద కేంద్రీకరించాలని కూడా పీయూ సరిగానే చెప్పింది. ఈ అవగాహనతోనే పీయూ పాలామూ ప్రాంతంలోకి ప్రవేశించింది. నాటి దక్షిణ కేంద్ర బీహార్ పోరాటానికి ముందు పీఠీన ఉంటుందని పీయూ పట్టుదలగా వాదించింది - 'దక్షిణ కేంద్ర బీహార్‌లో రైతాంగ పోరాట అభివృద్ధి గురించి పార్టీ గట్టిగా శ్రద్ధ పెట్టాలి. సాయుధ రైతాంగ పోరాటాల నిర్మాణం ప్రకారమే ఇది జరుగుతుంది'. కానీ దీని తరువాత నిర్దిష్ట పద్ధతిలో మన పర్స్‌పెక్టివ్‌ను పెంపొందించడంలో విఫలమయ్యాం.

ఉద్యమం క్రమేపీ భూస్వామ్య వ్యతిరేక లక్షణం నుంచీ రాజ్య వ్యతిరేక లక్షణానికి మారుతున్నదనీ సాయుధ ప్రతిఘటన పర్స్‌పెక్టివ్ నుంచీ గెరిల్లా జోన్‌కూ దాని నుంచీ బేస్ ఏరియాలకూ అభివృద్ధి చెయ్యవచ్చుననీ 1987 మహాసభలో చెప్పాం. అయితే, ఈ ప్రాంతాలను గెరిల్లా జోన్‌లుగా మార్చడానికి నిర్దిష్ట, చైతన్యపూర్వక పథకాలను అభివృద్ధి చెయ్యడంలో నాయకత్వం విఫలమయ్యింది. ఈ పర్స్‌పెక్టివ్‌ను పార్టీ శ్రేణులలో కలిగించడంలో కూడా నాయకత్వం విఫలమయ్యింది. 1987 మహాసభ తరువాత కాలం చక్కని అవకాశం ఉన్నది. ఈ కాలంలో తప్పుడు పంథాను ఓడించి, పార్టీ విజయవంతంగా ఆవిర్భవించింది. శ్రేణులలోకి గెరిల్లా జోన్ నిర్మాణం గురించిన పర్స్‌పెక్టివ్‌ను తీసుకువెళ్లింది. దీని ఫలితంగా మనం స్పాంటేనిటీకి బలయ్యాం. ఉద్యమంలో స్తబ్దత రావడానికి ఇది ఒక ముఖ్య కారణం. గెరిల్లా జోన్ అభివృద్ధి చెయ్యలేకపోవడానికి ఇది ఒక తీవ్ర లోపం. 1993 మహాసభ క్రమంలోనే మనం ఈ సమస్య చేపట్టాం. క్లుప్తంగా చెప్పాలంటే దీర్ఘకాలిక ప్రజాయుద్ధం ద్వారా బేస్ ఏరియాలు నెలకొల్పడం పార్టీ కేంద్ర కర్తవ్యంగా ఉంటుందన్నది మనం ఎత్తిపట్టాం. ఈ విషయం 1970ల నాటి కార్యక్రమంలో ముందుకు తెచ్చినదే. సామాజిక ఆర్థిక పరిస్థితులలో ఎంతో అసమానత ఉండడం వల్ల, ప్రారంభంలో భౌగోళికంగా రాజకీయంగా అనుకూలంగా ఉన్న ప్రాంతాలలోనే గెరిల్లా జోన్‌లు ప్రారంభించవచ్చుననీ ఆ తరువాత అన్ని ప్రాంతాలలో ఏర్పరచవచ్చుననీ చెప్పాం. కానీ నిజానికి మనమే గెరిల్లా బేస్‌ల దృక్పథంతో గెరిల్లా జోన్‌లు అభివృద్ధి చెయ్యడానికి నిర్దిష్ట పథకాన్ని రూపొందించలేకపోయాం.

ఆ తరువాత, 2001లో పార్టీ తొమ్మిదో కాంగ్రెస్ జరిగాక కోయిల్ కైమూర్ ప్రాంతంలో గెరిల్లా జోన్‌నూ గెరిల్లా బేస్‌లనూ అభివృద్ధి చెయ్యడానికి నిర్దిష్ట రూపకల్పన చేసాం.

ఈ ప్రధాన లోపంతో పాటు పార్టీలో లీగలిజం ధోరణులు కూడ ఉన్నాయి. బీహార్, బెంగాల్, ఆంధ్రలో కూడా ఇది ఒక ముఖ్యమైన సమస్యగా ఉన్నది. సీసీలో ఈ ధోరణి మీద తీవ్ర ఆత్మవిమర్శ లేదు. ఈ మితవాద పెడధోరణిని సరిదిద్దుకోవడం ప్రారంభించినప్పటికీ, గెరిల్లా జోన్ నిర్మాణానికి నిర్దిష్ట రూపకల్పన పునాదిగా మన కాడర్‌ను రాజకీయంగా చైతన్యవంతులను చెయ్యడంలో విఫలమవ్వడానికి దారి తీసింది. అలాగే పోరాటాన్ని పై స్థాయిలోకి తీసుకువెళ్లడానికి ఒక స్పష్టమైన రాజకీయ దృష్టిని కలిగించడంలో విఫలమయ్యింది.

3. స్వీయాత్మక దృష్టి మూలంగా 1970 నాటి అతివాద పంథాకు అతిగా స్పందన ఉన్నది.

4. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీతో ఐక్యత సాధ్యం కాకపోయినప్పటికీ ఉమ్మడిగా ఆమోదించిన

ఆత్మవిమర్శనా రిపోర్టునూ ఎత్తుగడల పంథానూ మౌలిక పంథాగా ఆమోదించి ఉండవలసిందని మునుపటి పీయూ కేంద్ర పీఓఆర్‌లో ఆత్మ విమర్శ చేసుకుంది.

5. 1995 తరువాత కాలం యావత్తు పార్టీలో దిద్దుబాటు కాంపెయిన్ నిర్వహించడానికి మంచి సమయం. కానీ అన్యవర్గ ధోరణుల లోతును గ్రహించడంలో మనం విఫలమయ్యాం. పార్టీ అంతటా దిద్దుబాటు కాంపెయిన్‌ను నిర్వహించడానికి నిర్దిష్ట చర్యలు రూపొందించలేదు.

## అధ్యాయం - 6

## పీపుల్స్‌వార్‌కు, పార్టీ యూనిటీకీ మధ్య ఐక్యత

భా.క.పా. (మా-లె)(పీపుల్స్‌వార్), భా.క.పా.(మా-లె) (పార్టీ యూనిటీ) రెండూ మొదటి నుండీ ఐక్యతా సమస్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చాయి. నిజమైన కమ్యూనిస్టు విప్లవ సంస్థల మధ్య – అవి భా.క.పా. (మా-లె)లో భాగమైనా కాకపోయినా – ఐక్యత గురించి రెండూ నొక్కి చెప్పాయి.

70వ దశాబ్దకాలంలో పీపుల్స్‌వార్ నిజమైన ఎం.ఎల్. నిర్మాణాల మధ్య ఐక్యతను ఒక సత్వర కర్తవ్యంగా గుర్తిస్తూ **మన ఎత్తుగడల పంథాలో** ఇలా చెప్పింది: **"బలమైన ఒకే ఒక ఐక్య పార్టీని నిర్మించడం మనం ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్య కనుక నిజమైన ఎం.ఎల్. పార్టీలు, గ్రూపులు, వ్యక్తులతో ఒకే గొడుగు కింద ఏకమవడం మన పార్టీ ప్రధాన కర్తవ్యం."**

ఈ కర్తవ్యాన్ని అమలు చేయడానికై 1980లో ఒక గీటురాయిని రూపొందించడం జరిగింది. అది ఎం.ఎల్. శక్తులను ఎన్నికలలో పాల్గొనేవారు, వాటిని బహిష్కరించేవారుగా విభజించింది.

పై వర్గీకరణకు అనుగుణంగా భా.క.పా. (మా-లె) ఆంధ్ర రాష్ట్ర కమిటీకి, భా.క.పా. (మా-లె) (పి.యు)కి మధ్య 1979-80ల మధ్య ఐక్యతా చర్చలు జరిగాయి. గతాన్ని అంచనా వేయడం, ఎత్తుగడల పంథాలపై అవి ఉమ్మడి అవగాహనకు వచ్చాయి కాని, పార్టీ అనే భావన, కేంద్ర కమిటీ ఏర్పాటు, కాంగ్రెస్ నిర్వహణ విషయాలలో భేదాభిప్రాయాల వల్ల ఐక్యత సాధ్యమవలేదు. వివిధ భా.క.పా.(మా-లె) ఆర్గనైజేషన్లు కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్ని ఆచరిస్తున్నప్పటికీ ఒట్టి గ్రూపులేనని, అవి తొలి భా.క.పా. (మా-లె)లో భాగాలేనని, అందుచేత వాటిని పార్టీలుగా భావించకూడదని పార్టీ యూనిటీ పట్టుబట్టింది. భా.క.పా. (మా-లె)కు చెందిన ప్రధాన విప్లవ గ్రూపులను ఐక్యం చేసిన తర్వాతనే పార్టీని ఏర్పరచగలమని, అప్పుడు మాత్రమే సి.సి.ని ఏర్పరచవచ్చని అది భావించింది.

విలీనం మొదట జరగవచ్చునని, అటు తర్వాత ఏకమైన పార్టీలో కేంద్రీకృత ప్రజాస్వామ్యం ప్రాతిపదికన పై సమస్యపై చర్చలు జరపవచ్చునని పార్టీ యూనిటీ ప్రతిపాదించింది. ఇక ఐక్య పార్టీని, కేంద్ర కమిటీని ఏర్పరచడం అనే భావన ఒక ముఖ్య సమస్య అని కనుక సరిగ్గా కేంద్ర కమిటీ ఏర్పాటు, కాంగ్రెస్ నిర్వహణ అనే సమస్య పైనే తీవ్ర భేదాభిప్రాయం ఉన్నప్పుడు అది రెండు పార్టీల నిజమైన ఐక్యతకు తోడ్పడదని పీపుల్స్‌వార్ భావించింది. 1970వ దశకంలో భా.క.పా.(మా-లె)కు చెందిన గ్రూపులలో జరిగిన పలు ఐక్యతా ప్రయత్నాలు దాని నుండి వచ్చిన చీలికల రికార్డును గుర్తు చేస్తూ పీపుల్స్‌వార్ విలీనానికి ముందే ఈ సమస్యపై బేధాభిప్రాయాన్ని పరిష్కరించుకోవాలని, తద్వారానే కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్ని నిజంగా అమలు

చేయగలమని నొక్కి చెప్పింది. 1980, 90 దశకాలలోని పరిణామాలు మునుపటి పీపుల్స్‌వార్ వైఖరిని సరైనదిగా ధృవపరిచాయి. భా.క.పా. (మా-లె)కు చెందిన అత్యధిక ఫ్యాక్షన్‌లు రివిజనిస్టులుగా దిగజారిపోయాయి లేదా అంతరించిపోయాయి.

భా.క.పా. (మా-లె) ఆంధ్ర రాష్ట్ర కమిటీకి, పార్టీ యూనిటీకి మధ్య ఐక్యతా యత్నాలు విఫలమైన తర్వాత, ఆంధ్ర రాష్ట్ర కమిటీని, తమిళనాడు రాష్ట్ర కమిటీని విలీనం చేయడం ద్వారా 1980 ఏప్రిల్‌లో పీపుల్స్‌వార్ ఏర్పాటుకు ముందుకు కదలాలని నిర్ణయించడమైంది. అటు తర్వాత పార్టీ యూనిటీ కూడా పంజాబ్‌కు చెందిన కా. శర్మ తాలూకు సి.ఓ.సి.లో విలీనమైంది. ఈ పరిణామం తర్వాత లిబరేషన్ గ్రూపు కొన్ని ప్రయత్నాలు కొనసాగించింది గానీ ఆ గ్రూపు తప్పుడు రాజకీయాల వల్ల అవి ఫలప్రదం కాలేదు. ఎస్.ఎన్.ఎస్. ప్రవంతికి చెందిన గ్రూపులు కూడా వాటిలో అవి కొన్ని మైత్రి కూటాలు కట్టాయి గాని అవన్నీ మితవాద శిబిరానికి చెందినవే అయినప్పటికీ మైత్రిని నిలబెట్టుకోలేక పోయాయి.

పీపుల్స్‌వార్, ఎం.సి.సి.లు మొట్టమొదటగా 1981లో కలిశాయి. అప్పటి నుండి రెండు పార్టీల మధ్య సుహృద్భావ సంబంధాలే ఉన్నాయి. క్రమంగా ఈ రెండు పార్టీలు ఐక్యతకు ప్రాతిపదిక ఉందని భావించాయి. కా. కె.ఎస్, కే.సి.లు ఐక్యతా చర్చలను మొదలుపెట్టారు. అందుచేత సహజంగానే రెండు పార్టీలు చర్చల కొనసాగింపుకు ప్రాధాన్యత నిచ్చాయి. పీపుల్స్‌వార్, పార్టీ యూనిటీల మధ్య ఐక్యతా చర్చలు విఫలమైన తర్వాత ఈ రెంటి మధ్యా రెగ్యులర్ సంబంధం ఏదీ లేదు. అటు తర్వాత 80వ దశకం చివర్లో పార్టీ యూనిటీ చైనాపై దృఢ వైఖరి తీసుకున్న తర్వాత రెగ్యులర్ సంబంధాలు పునరుద్ధరించబడ్డాయి. 1991లో మాత్రమే పీపుల్స్‌వార్, పార్టీ యూనిటీతో మరోసారి కలిసి వివిధ సిద్ధాంత రాజకీయ సమస్యలపై అభిప్రాయాల మార్పిడి చేసుకోవాలని నిర్ణయించింది. అయితే అభిప్రాయాల మార్పిడి చేసుకున్నా ఒక ఉమ్మడి దృక్పథానికి రావడానికి బదులుగా కా. కె.ఎస్. నేతృత్వంలో పీపుల్స్‌వార్ ప్రతినిధి బృందం పార్టీ యూనిటీ, ఎం.సి.సి., పీపుల్స్‌వార్‌లతో ఒక ఐక్యతా సదస్సును నిర్వహించి 1992 ఆగస్టు చివరి వరకు ఒక కాంగ్రెస్‌ను నిర్వహించాలనే ఆచరణ సాధ్యం కాని ప్రతిపాదనను పార్టీ యూనిటీ ప్రతినిధి బృందం ముందు ఉంచింది. పార్టీ యూనిటీ కామ్రేడ్స్ కూడా ఈ ప్రతిపాదనకు అంగీకరించినప్పటికీ అది ఆచరణ సాధ్యం కానిది కాబట్టే అది అమలు చేయడం సాధ్యం కాలేదు. అయితే ఈ ప్రతిపాదనను పీపుల్స్‌వార్ సీఓసీ తక్షణమే తిరస్కరించి వెనక్కి తీసుకుంది.

నాలుగు పార్టీల మధ్య (పీపుల్స్‌వార్, ఎం.సి.సి., పార్టీ యూనిటీ, మహారాష్ట్ర పీపుల్స్‌వార్) సమిష్టి కార్యకలాపాలు 1992/93లో మొదలైన తర్వాత ఈ నాలుగింటి మధ్య కొంత పాజిటివ్ అవగాహన వచ్చింది. ఈ తరుణంలో మునుపటి పీపుల్స్‌వార్, ఎం.సి.సి.ల మధ్య ఐక్యతా చర్చలు ముందుకు సాగుతున్నాయి. ఆ సమయంలో త్రైపాక్షిక చర్చలు జరపాలని పార్టీ యూనిటీ ప్రతిపాదించింది. కాని ఆ తరుణంలో పీపుల్స్‌వార్‌కు ఎం.సి.సికి మధ్య చర్చలు నడుస్తున్నాయి కాబట్టి, పార్టీ యూనిటీ ప్రతిపాదనను పరిశీలించడం సాధ్యం కాదని పీపుల్స్‌వార్, ఎం.సి.సి.లు భావించాయి. పార్టీ యూనిటీకి, ఎం.సి.సి.కి మధ్య కొన్ని తీవ్ర రాజకీయ భేదాభిప్రాయాలు ఉన్నాయి. అందువల్లనే త్రైపాక్షిక చర్చలు జరపాలనే పి.యు. ప్రతిపాదనకు పీపుల్స్‌వార్, ఎం.సి.సి.లు అంగీకరించలేక పోయాయి. అందుచేత పీపుల్స్‌వార్, ఎం.సి.సి. మధ్య మాత్రమే విలీన చర్చలు కొనసాగాయి. అయితే ఈ చర్చలు 1995లో విఫలమయ్యాయి. దాని తర్వాత,

దేశీయ, అంతర్జాతీయ పరిస్థితిపై పీపుల్స్‌వార్, పార్టీ యూనిటీ ప్రతినిధుల మధ్య అభిప్రాయాల పరస్పర మార్పిడి క్రమంలో అనేక రాజకీయ అంశాలపై రెండు పార్టీల మధ్య ఉమ్మడి అవగాహన ఉందని అభిప్రాయానికి వచ్చాయి. దాంతో 1996లో ఐక్యతా చర్చలు మొదలయ్యాయి.

దానికి అనుగుణంగానే రెండు పార్టీల మధ్య చర్చలు జరిగాయి. ఐక్యతకు ముందు షరతుగా రెండు పార్టీలు రాజకీయ, నిర్మాణ సమీక్షలను ఆమోదింపజేసుకొని తీరాలని పీపుల్స్‌వార్ పట్టుబట్టింది. పీపుల్స్‌వార్ ఈ పనిని 1995 ప్రత్యేక మహాసభలో పూర్తి చేసింది. కాగా పార్టీ యూనిటీ 1997లో జరిగిన ప్రత్యేక మహాసభలో తన రాజకీయ నిర్మాణ సమీక్షను ఆమోదించింది. అన్ని మౌలిక డాక్యుమెంట్లపై ఐక్యత సాధించిన తర్వాత అవి ఒక సూత్రబద్ధమైన సిద్ధాంత - రాజకీయ-నిర్మాణ ప్రాతిపదిక పైన విలీనమయ్యాయి. తద్వారా ఒక ఐక్య భారత కమ్యూనిస్టు పార్టీ (మా-లె)[పీపుల్స్‌వార్] కేంద్రాన్ని – కేంద్ర కమిటీ (ప్రొవిజనల్) – ను ఏర్పాటు చేసి ఐక్యతా క్రమాన్ని పూర్తిచేశాయి. ఈ క్రమంలోనే 9వ కాంగ్రెస్‌కు సన్నాహాలు ప్రారంభమయ్యాయి.

1972 లో పార్టీ క్షీణించిన తరువాత జరిగిన విలీనాలన్నింటిలోకీ ఈ రెండు పార్టీల మధ్య జరిగిన విలీనం భారత విప్లవంలో అత్యంత ప్రముఖమైనది. ఈ విలీనం దేశంలోనూ బయటా కూడా విప్లవ శిబిరంలో ఉత్సాహం నింపింది. ఈ ఐక్యతతో భా.క.పా.(మా-లె) విప్లవ వారసత్వాన్ని కొనసాగిస్తున్న నిజమైన విప్లవకారులలో చాలా మంది ఇప్పుడు మన పార్టీలో ఐక్యమయ్యారు.

ఒక్క మాటలో చెప్పాలంటే, ఐక్య భారత కమ్యూనిస్టు పార్టీ (మా-లె)[పీపుల్స్‌వార్]ను ఏర్పరచిన మునుపటి ఈ రెండు పార్టీలు నక్సల్‌బరీకి చెందిన అన్ని పాజిటివ్ అంశాలను పొందుపరుచుకుంటూ, 1970 కార్యక్రమాన్ని స్థిరంగా సమర్థించాయి. మావోయిస్టు ముసుగులో ఉంటూ, ఎం.ఎల్. పార్టీలుగా చలామణీ అవుతున్న పార్టీలు – వీటిలో ఎక్కువ పార్టీలు భా.క.పా. (మా-లె)కి నిజమైన వారసులమని చెప్పుకుంటున్నాయి. ఇవి చేస్తున్న వెర్రి దాడులు, విషప్రచారాన్ని ఎదిరిస్తూ భా.క.పా. (ఎం.ఎల్)ను, అది నడిపిన మహత్తర పోరాటాలను అత్యంత దృఢచిత్తంతో సంరక్షించింది. మార్క్సిజం-లెనినిజం-మావోయిజంని దృఢంగా సమర్థిస్తూ నానా రకాల రివిజనిస్టులకు వ్యతిరేకంగా నిశ్చయాత్మక పోరాటాలు నడిపింది. విప్లవ ప్రజాపంథాకు నిలకడగా అంటిపెట్టుకొని ఉండి, ప్రజా పోరాటాలను సాయుధ పోరాటంతో జోడిస్తూ, శక్తివంతమైన ప్రజా పోరాటాలను నిర్మించింది. భారత దేశ నిర్దిష్ట పరిస్థితులకు మావోయిస్టు వ్యూహాన్ని సృజనాత్మకంగా అన్వయిస్తూ దీర్ఘకాల ప్రజాయుద్ధ బాటలో పట్టుదలతో ముందుకు పోతూ, భారత దేశ నిర్దిష్ట పరిస్థితులలో పార్లమెంటరీ పోరాట రూపాన్ని మొత్తానికి మొత్తంగా తిరస్కరించింది. పి.ఆర్.లు కోర్‌గా గల రహస్య యంత్రాంగం ఉన్న రహస్య పార్టీని నిర్మించింది. భారతదేశంలో ప్రజా యుద్ధాన్ని పురోగమింపజేయడంలో వాళ్లకు ఉన్న అనుభవాలతో భా.క.పా. (మా-లె) మొదటి కాంగ్రెస్ ఆమోదించిన రాజకీయ పంథాను సుసంపన్నం చేసింది. అన్నింటికన్నా ముఖ్యంగా ఆంధ్రా, దండకారణ్యా, బీహార్‌లలో శత్రు బలగాల దమనకాండ నడుమనే శక్తివంతమైన విప్లవోద్యమాన్ని నిర్మిస్తూ నక్సల్‌బరీ విప్లవ వారసత్వాన్ని కొనసాగించాయి. వేలాది మంది మన పార్టీ కేడర్లు, ప్రజలు శత్రువును సాహసంతో ఎదుర్కొంటూ తమ ప్రాణాలను త్యాగం చేశారు.

అయితే, భా.క.పా(మాలె) ప్రవంతిలో ఒక ముఖ్య శక్తి ఎంసీసీ బయటనే ఉండిపోవడం వల్ల నిజమైన కమ్యూనిస్టు విప్లవకారుల ఐక్యతా క్రమం పూర్తి కానట్టేనని నూతన పార్టీ గుర్తించింది. అదే సమయంలో సైద్ధాంతిక రాజకీయ అంశాల మీద మార్క్సిస్టు లెనినిస్టు శిబిరంలో వివిధ

సంస్థలతో మనం చర్చలు నిర్వహించాలి. ఉమ్మడి శత్రువుకు వ్యతిరేకంగా ఐక్య కార్యక్రమం కొనసాగించాలి. మన వైఖరినీ వివిధ విప్లవ సంస్థలనూ దృష్టిలో పెట్టుకుని వారితో రాజకీయ చర్చలలో భాగంగా వారి రాజకీయ పంథాను బహిర్గతం చెయ్యాలని మనం నిర్ణయించుకున్నాం.

మన విప్లవోద్యమాన్ని పురోగమింపజేసే క్రమంలో ఇంకా ఉనికిలో ఉన్న నిజమైన విప్లవ సంస్థలూ వ్యక్తులతో ఐక్యం కావడానికి గట్టిగా ప్రయత్నించాలి. ఇంకా విప్లవ స్ఫూర్తి కలిగి ఉన్నవివిధ మితవాద అవకాశవాద ఎంఎల్ సంస్థలలో శక్తులను మన పార్టీ పతాకం కిందకు సమీకరించాలి.

## విప్లవంలో మూడు అద్భుతమైన ఆయుధాలను మలచడం

కామ్రేడ్ మావో వివరించిన విప్లవంలో మూడు సాధనాలూ, లేక మూడు అద్భుతమైన ఆయుధాలను మలచడంలో మనం సాధించినది ఏమిటి? పార్టీ రాజకీయ సైనిక పంథాలో సరైనదీ తప్పుడుదీ ఈ మూడు అద్భుతమైన ఆయుధాలను నిర్మించడంలోనూ దేశంలో మొత్తం మీద ప్రజాయుద్ధాన్ని ముందుకు తీసుకువెళ్లడంలోనూ ఉన్న అభివృద్ధిలో ప్రతిబింబిస్తాయి. ఎనిమిదో కాంగ్రెస్ నుంచీ తొమ్మిదో కాంగ్రెస్ వరకూ జరిగిన పరిణామాలను క్రోడీకరించి వాస్తవ పరిస్థితి గురించిన ఒక వస్తుగత అవగాహనకు వద్దాం.

సంవత్సరాలు గడుస్తున్న కొద్దీ మన పార్టీ నాయకత్వంలో విప్లవోద్యమం దేశంలో తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, పంజాబ్, హర్యానా మొదలయిన వివిధ ప్రాంతాలకు వ్యాపించింది. భారత రాజకీయ రంగంలో గుర్తించ నిరాకరించలేని శక్తిగా ఎదిగింది. మూల భా.క.పా(మాలె) కూ మహత్తర నక్సల్బరీ మహత్తర వారసత్వానికీ నిజమైన వారసత్వం తీసుకున్న పార్టీ భా.క.పా(మాలె). 1970 కార్యక్రమం పునాదిగా భారతదేశంలో ప్రజాయుద్ధాన్ని పురోగమింప చేసే క్రమంలో ఇది ఒక రూపం తీసుకుంది.

## ఒక నిజమైన కార్మికవర్గ పార్టీని నిర్మించడం

1972 జూలైలో కామ్రేడ్ సీఎం అమరత్వం తరువాత కేంద్ర నాయకత్వం, అంటే సీసీ లేదు. పై నుంచీ కింద వరకూ చాలా పార్టీ కమిటీలు నాశనమయ్యాయి. ప్రతీ రాష్ట్రంలోనూ పార్టీ అనేక ముక్కలయ్యింది. విప్లవ వెల్లువ తగ్గింది. రైతాంగ పోరాటాలన్నీ వెనుకంజ వేసాయి. ఈ అతి క్లిష్టమైన కాలంలో దాని నుంచీ బయటకు రావడం, పార్టీని ఆరంభం నుంచీ నిర్మించడం మన మొట్టమొదటి కర్తవ్యం.

అమరవీరుల అపార త్యాగాలతో పొందిన గత పాఠాల నుంచీ మన పార్టీని పునర్నిర్మించసాగాం. ఈ కృషితో పాటు ఒక నూతన వెల్లువను నిర్మించడానికి విప్లవ ప్రజా పంథాను జోడించాం. ఈ పునరుజ్జీవనం కరీంనగర్ ఆదిలాబాద్ రైతాంగ విప్లవ పోరాటాలతో ప్రారంభమై ఆంధ్రప్రదేశ్‌లోఅనేక రంగాలకూ కొద్ది సంవత్సరాలలో దండకారణ్యానికీ వ్యాపించింది.

పునర్నిర్మాణం పునరుజ్జీవనం పార్టీలోకి వివిద రంగాల నుంచీ నూతన తరం ప్రజలను తీసుకువచ్చింది. ఈ పునరుజ్జీవనం ఉద్యమాన్ని నిర్మించడంలోనూ నాయకత్వం వహించడంలోనూ గొప్ప పాత్ర వహించిన అనేక మంది పాత కాడర్‌ను కూడా మలిచింది. కొద్ది సంవత్సరాల పోరాట క్రమంలో వందలాది మంది పార్టీ సభ్యులు శిక్షితులయ్యారు. పార్టీ కమిటీలు ఏర్పాటయ్యాయి.

ఒక నూతన నాయకత్వం, ముఖ్యంగా రాష్ట్ర, జిల్లా స్థాయిలలో ఆవిర్భవించింది.

ఎనిమిదో కాంగ్రెస్ మౌలిక పంథాకు కట్టుబడి ఉండడం వల్లనూ గతం నుంచీ పాఠాలనూ పునరుజ్జీవనం అనుభవాలనూ తీసుకోవడం వల్ల మునుపటి పీపుల్స్‌వార్ పునర్నిర్మాణమయ్యింది. ఇది 1980లో భా.క.పా.(మాలె)[పీపుల్స్‌వార్] ఏర్పాటుకే కాక, ఆ తరువాత జరిగిన నిజమైన విప్లవ కమ్యూనిస్టు శక్తుల విలీనాలకు కూడా పునాదయ్యింది. కొన్ని లోపాలు ఉన్నప్పటికీ భారతదేశంలో నిజమైన కమ్యూనిస్టు విప్లవ శక్తుల ఐక్యతకు మనం పాటించిన పద్ధతులు మౌలికంగా సరైనవి.

మనం మన గత అనుభవం నుంచీనే కాక, ప్రపంచవ్యాప్త విప్లవకారుల అనుభవాల నుంచీ కూడా ఎత్తుగడలు నేర్చుకున్నాం. మార్క్సిస్టు ఎత్తుగడల సూత్రాలకు దృఢంగా కట్టుబడ్డాం. అదే సమయంలో మనం ఈ ఎత్తుగడలను సృజనాత్మకంగా కూడా అభివృద్ధి చెయ్యడానికి కృషి చేసాం. దీర్ఘకాలిక ప్రజాయుద్ధ మౌలిక పంథాకు గట్టిగా కట్టుబడి ఉండడమే కాకుండా మనం 1977 ఆగస్టు నుంచీ ఎత్తుగడలు ధైర్యంగా మార్చుకున్నాం. ఆంధ్రప్రదేశ్‌లో 1990లో మార్చుకున్నాం. అనేక సార్లు అనేక రాష్ట్రాలలో మనం స్పాంటేనియస్ పోరాటాలలో జోక్యం చేసుకున్నాం. వాటిని ముందుకు తీసుకువెళ్లాం. సామాజిక ఆర్థిక రాజకీయ పరిస్థితుల మీదనూ మూడు అద్భుతమైన ఆయుధాలను నిర్మించడం, బేస్ ఏరియాలనూ నెలకొల్పడం లక్ష్యంగా జరుగుతున్న ఉద్యమ స్థాయి మీదనూ ఆధారపడి మనం వివిధ ప్రాంతాలలో వివిధ రంగాలలో వివిధ ఎత్తుగడలు అవలంబించాం. విప్లవం విజయవంతంగా నడపడానికీ క్షుణ్ణమైన విజ్ఞానం కోసమూ ఎత్తుగడల మీద పట్టు కోసమూ ఇది ఒక అవసరమైన పరిస్థితి. ఎత్తుగడలలో కొన్ని విజయాలు సాధించినప్పటికీ విప్లవాన్ని విజయవంతంగా నడపడానికి ఒక బలమైన పార్టీగా ఆవిర్భవించడం అవసరం.

1969 లో మన పార్టీ పుట్టినప్పటి నుంచీ అది రహస్యంగా ఉంది. దోపిడీ పాలక వర్గాలను కూలదోసి రాజకీయాధికారం గుంజుకోవడానికి ప్రజాయుద్ధం చేస్తూ ఉంది. దశాబ్దాల పాటు తీవ్రమైన సాయుధ పోరాట క్రమంలో క్రూర అణిచివేత కాంపెయిన్‌లను ఎదుర్కొంటూ మన పార్టీ అభివృద్ధి చెందింది. ప్రకాశవంతమైన ఎర్రని విప్లవ పంథాను మలుస్తూ అనేక మంది గొప్ప నాయకులతో సహా వేలాది మంది అమరులయ్యారు. రహస్య పని విధానంలో మనం గొప్ప అనుభవం సంపాదించినప్పటికీ కచ్చితమైన అజ్ఞాత పని విధానంలో అనేక పొరపాట్లకు పాల్పడ్డాం. అనేక పెద్ద నష్టాలు ఎదుర్కొన్నాం. మనం మరింత శాస్త్రీయమైన పద్ధతులను పెంపొందించుకోవాలి. రహస్య పని విధాన సూత్రాలకు కచ్చితంగా కట్టుబడి ఉండాలి. బహిరంగ లీగల్ పనినీ రహస్య ఇల్లీగల్ పనినీ సమర్థవంతంగా సమన్వయించాలి. వీటిని క్రమశిక్షణాయుతంగా అమలు చెయ్యడానికి మనలో ఉండే కార్మికవర్గేతర ధోరణులను సరిదిద్దుకోవాలి.

రెండు ప్రధాన అంతర్గత పార్టీ సంక్షోభాలతో మన పార్టీ రాటు దేలింది. మరింతగా అంతర్గత ఐక్యత సాధించింది. విమర్శా ఆత్మవిమర్శ పద్ధతి మన పార్టీ జీవితంలో ఒక అంతర్భాగమయ్యింది. అఖిల భారత ప్రత్యేక మహాసభ సమయంలోనూ ఆ తరువాత తొమ్మిదో కాంగ్రెస్‌లోనూ మనం తప్పుడు ధోరణులను గుర్తించాం. పెటీ బూర్జువా ధోరణులకు వ్యతిరేకంగా నిరంతర పోరాటం చెయ్యడానికి మనం కృషి చెయ్యాలి. వాటిని సకాలంలో సరిదిద్దుకోవాలి.

## పార్టీ నిర్మాణంలో విప్లవకారుల ఐక్యత ఒక ముఖ్యమైన అంశం

మునుపటి పీపుల్స్‌వార్ ఒక పక్క ఆంధ్రప్రదేశ్, దండకారణ్య ఉద్యమాలను పటిష్టం చెయ్యడానికి కేంద్రీకరిస్తూ కృషి చేస్తూ ఉంది. మరో పక్క 1980లలో ఎంసీసీతో ఐక్యతా క్రమానికి ప్రాధాన్యతను ఇచ్చింది. కానీ రెండు అంతర్గత సంక్షోభాలు, శత్రువు తీవ్ర అణిచివేతా ఎదుర్కోవడంతో ఐక్యతా చర్చల నుంచీ పార్టీ దృష్టి మళ్లింది. అలా అని ఐక్యతా లక్ష్యాన్ని విడిచిపెట్టలేదు.

1977 నుంచీ మనం కేవలం డాక్యుమెంటుల ఆధారంగా కాకుండా, ముందు ఉద్యమాన్ని నిర్మించి దాని పునాదిగా విప్లవ శక్తులను ఐక్యం చెయ్యడం గురించి నొక్కి చెబుతూ వచ్చాం. ఈ అవగాహన సరైనదేనని రుజువయ్యింది. 1977లోనూ 1992లోనూ మనం ఆంధ్రప్రదేశ్ దండకారణ్యంలలో నిర్మించిన ఉద్యమం దేశవ్యాప్తంగా విప్లవకారుల దృష్టిని ఆకర్షించింది. అనేక ప్రజా పోరాట రూపాలూ శత్రు ప్రతి దాడిని ఎదుర్కోవడంలో ప్రజల, పార్టీ దృఢత్వం చూసి విప్లవకారులకు పార్టీ పట్ల విశ్వాసం పెంపొందింది. ఆంధ్రప్రదేశ్, దండకారణ్యాలలో రైతాంగ ఉద్యమాన్ని అభివృద్ధి చెయ్యడానికి పార్టీ చేసిన కృషి, ఈ ప్రాంతాలను మరింత ఉన్నత దశకు గెరిల్లా జోన్‌లుగా అభివృద్ధి చెయ్యడం భారతదేశ వ్యాప్తంగా మావోయిస్టు శక్తులను ఆకర్షించింది. ఒక ప్రత్యామ్నాయం కోసం చూస్తున్న అనేక విప్లవ శక్తులు వివిధ మార్గాల ద్వారా పార్టీని కలవనారంభించారు.

1993లో మునుపటి పీపుల్స్‌వార్ సీసీ, 1987 నుంచీ విడిపోయి ఉన్న మహారాష్ట్ర పీపుల్స్‌వార్‌తో చర్చలు నిర్వహించింది. 1994లో మనం మహారాష్ట్ర పీపుల్స్‌వార్‌తో ఐక్యతను పూర్తి చేసాం. విడిపోయి ఉన్నప్పుడు కూడా ఈ రెండింటి మధ్యనూ ఎటువంటి విభేదాలూ లేవు. 1985-'87 లో వచ్చిన అంతర్గత సంక్షోభం పరిష్కరించడానికి అఖిల భారత ప్లీనం నిర్వహించి ఉండి ఉంటే చరిత్ర మరో రూపం తీసుకునేదని అఖిల భారత ప్రత్యేక మహాసభ అభిప్రాయపడింది.

పశ్చిమ బెంగాల్, హర్యానా, బీహార్, మధ్యప్రదేశ్, కేరళ రాష్ట్రాల నుంచీ మితవాద పెడధోరణితో (కొన్ని అతివాద పెడధోరణితో ఉన్నాయి) ఉన్న పార్టీల నుంచీ బయటకు వచ్చిన కామ్రేడ్‌లు మనకు పరిచయం అయిన తరువాత సునిశిత అధ్యయనం ద్వారా పార్టీ పంథాను అర్థం చేసుకోనారంభించారు. ఈ శక్తులను సంఘటితం చెయ్యడం కోసం సీసీ 1993లో ఈ మార్గదర్శక సూత్రాలు తీసుకువచ్చింది.

1. వివిధ పార్టీల నుంచీ వచ్చిన వారితో మనం మన మౌలిక డాక్యుమెంటులు క్షుణ్ణంగా చర్చించాలి. వారి అభిప్రాయాలూ సవరణలూ తీసుకోవాలి.

2. ఆ పార్టీల నుంచీ బయటకు వచ్చి మనతో ఐక్యం కావాలని కోరుకుంటున్న కామ్రేడ్‌లు తాము ఎందుకు బయటకు వచ్చినదీ రాయాలి అలాగే తమ గతానికి సంబంధించి రాజకీయ నిర్మాణ సమీక్ష రాయాలి. ఈ పీటిఆర్‌లను చర్చించి వాటికి తుది రూపం ఇవ్వాలి.

3. వాళ్లకు పార్టీ సభ్యత్వం ఇచ్చి, వారి అభివృద్ధి మీద ఆధారపడి వారి స్థాయిని నిర్ణయించాలి.

4. ఏ స్థాయి పార్టీ కమిటీ అయినప్పటికీ, అందులో పీఆర్‌లు ఉండాలి. ఒక టీం అంటూ

ఉంటే ముందు సమన్వయ టీం ఏర్పరచాలి. రెండు సంవత్సరాల తరువాత, అభివృద్ధి స్థాయిని బట్టి పూర్తి స్థాయి కమిటీలు ఏర్పరచాలి.

5. ఏమైనా చిన్నపాటి విభేదాలు ఉంటే అవి రాసి ఇచ్చిన తరువాత చేరవచ్చుననీ, అయితే మౌలిక అంశాల మీద విభేదాలు ఉంటే ఆగాలనీ సీసీ నిర్దేశాలు అందించింది.

ఈ అవగాహనతోనే 1994-'95ల మధ్య కాలంలో విస్తృతమైన చర్చలు నిర్వహించిన తరువాత, సంబంధిత గ్రూపుల, పార్టీల పీఓఆర్‌లు తెచ్చుకున్న తరువాత, ప్లీనాలు పెట్టిన తరువాత విలీనాలకు తుది రూపం వచ్చింది.

అఖిల భారత ప్రత్యేక మహాసభను విజయవంతంగా నిర్వహించడం, నూతనంగా విస్తరించిన రాష్ట్రాలలో పార్టీని సంఘటితం చెయ్యడంతో మునుపటి పీపుల్స్‌వార్‌కు అఖిల భారత హోదా వచ్చింది. ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌గఢ్ (అప్పుడు మధ్యప్రదేశ్), మహారాష్ట్ర, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, బీహార్ (ప్రస్తుత ఝార్ఖండ్), హర్యానా మొదలయిన రాష్ట్రాలలో పార్టీ యూనిట్లు ఉన్నాయి. పీపుల్స్‌వార్ పీయూల విలీనం ఐక్య పార్టీ హోదాను మరింతగా పెంచింది. ఆ సమయంలో ఎంసీసీతో చర్చలు విఫలం కావడం కచ్చితంగా ఒక ప్రతికూల పరిణామం. మనం ఐక్యం అవుతున్నామని దశాబ్దానికి పైగా ప్రచారం జరిగిన తరువాత చర్చలు విఫలం కావడం విప్లవ శక్తులకు నిజంగా నిరాశాజనకమైన విషయం.

మూడున్నర దశాబ్దాల పార్టీ నిర్మాణ చరిత్ర అనేక అనుకూల విజయాలను తెలియజేస్తుంది. అలాగే అర్ధ వలస, అర్ధ భూస్వామ్య భారతదేశంలో ఒక నిజమైన, కార్మికవర్గ పార్టీని నిర్మించడంలో మనం ఎదుర్కొన్న తీవ్ర సమస్యలను కూడా వెలుగులోకి తెస్తుంది.

**మొదటిది,** భా.క.పా. (మా-లె) ఏర్పాటు భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో ఒక పెద్ద ఆవిష్కరణే. అది ఒక విప్లవ పార్టీ అంటే ఎలా ఉండాలో అనే విషయాన్ని దేశ పీడిత ప్రజలకు చాటి చెప్పింది.

ఖచ్చితంగా రహస్యంగా ఉండే పార్టీ, ఇందులో అత్యంత అంకిత భావంతో పనిచేసే పురోగామి వ్యక్తులు న్యూక్లియస్ లేదా కోర్‌గా ఉంటారు. నిజమైన అర్థంలోని కేంద్రీకృత ప్రజాస్వామ్య ప్రాతిపదికపై పనిచేస్తుంది. వర్గపోరాటాన్ని ఉధృతం చేసే క్రమంలో తన్ను తాను సరిదిద్దుకుంటుంది. వేలాదిమంది పి.ఆర్.లు కోర్‌గా గల విప్లవ పార్టీని నిర్మించడంలో మనం విజయం సాధించినప్పటికీ, ప్రజలలోని వివిధ సెక్షన్లలో విస్తరించి ఉండే పార్ట్ -టైమర్ యంత్రాంగాన్ని నిర్మించడంలో మనం విఫలమయ్యాం. ఆ కాలంలో అది పార్ట్ టైమర్లకు సంబంధించిన భావన, అవగాహనలతో ముడివడి ఉన్న సమస్య. విప్లవం కోసం పూర్తికాలం పనిచేయడానికి వచ్చిన వారికే పార్టీ సభ్యత్వం ఇవ్వబడింది.

తర్వాత కాలంలో ఈ తప్పుడు అవగాహన సరిదిద్దబడి, పార్ట్ టైమర్లకు సభ్యత్వం ఇవ్వబడినప్పటికీ, పార్టీలో పార్ట్ టైమర్ల పాత్ర ఇప్పటికీ అంత చెప్పుకోదగ్గదిగా లేదు. దేశంలో పీడిత ప్రజలపై పార్టీ ప్రభావంతో పోల్చి చూసినప్పుడు పార్ట్ టైమర్ సెల్లులు చాలా కొద్దిగానే ఉన్నాయి. ఆ విధంగా స్థానిక పార్టీ నాయకత్వం ఇంకా బలహీనంగానే ఉంది. తమ సమస్యల సాధనకు లేదా శత్రువును ప్రతిఘటించడానికి ప్రజారాశులు ఇప్పటికీ పి.ఆర్.ల పైనో, దళాల పైనో ఆధారపడుతూనే ఉన్నారు. ఇది పార్టీలో పెత్తందారీతత్వం, వ్యక్తితత్వవాదం, స్వీయాత్మకత

వంటి పలు కార్మికవర్గేతర ధోరణులు తలయెత్తడానికి కూడా దారితీసింది. ఒక నిలకడైన పి.ఆర్.ల న్యూక్లియస్ చుట్టూ అల్లబడిన పార్ట్ టైమర్ల విశాల యంత్రాంగాన్ని నిర్మించడం అనే సమస్య నేటికీ మన పార్టీలో ఏదో ఒక రూపంలో కొనసాగుతూనే ఉంది.

**రెండవది,** భారత విప్లవానికి ఒకే ఒక దిశా నిర్దేశ కేంద్రం ఏర్పాటు సమస్య. ఇది1972లో వెనుకంజ, కా. సి.ఎం. అమరత్వం తరువాత సి.సి. విచ్ఛిన్నమవడం జరిగినప్పటి నుండీ మనల్ని వేధిస్తున్న సమస్య. ఇప్పుడు సమీక్షించిన కాలంలో ఎక్కువ భాగం వివిధ ఎం.ఎల్. ఆర్గనైజేషన్లలో అనేకానేక కేంద్రాలు, చీలికలపై చీలికలు అనే లక్షణాలతో నిండి ఉంది. 1998లో విలీనమయ్యే దాకా పీపుల్స్‌వార్, పార్టీ యూనిటీలు దేనికది స్వతంత్రంగానే వివిధ కమ్యూనిస్టు విప్లవకారులతో ఏకమవడానికి ప్రయత్నించాయి. వేటికవి కొన్ని విజయాలను సాధించాయి.

**మూడవది,** పార్టీ తొలికాలంలో వలే గాక, వివిధ స్థాయిలలో సాపేక్షికంగా బలమైన, సమర్థవంతమైన పార్టీ కమిటీలను నిర్మించడంలో కొంతమేరకు విజయం సాధించింది. కేంద్ర నాయకత్వం పటిష్టపడి, బలాన్ని సంతరించుకోవడం ఒక దీర్ఘకాల పోరాట పార్టీలో అంతరంగిక పోరాటం, వర్గశత్రువులు, వారి ప్రతినిధి అయిన రాజ్య యంత్రాంగానికి వ్యతిరేక సాయుధ పోరాటం - క్రమంలో సాధ్యపడింది.

మనం పార్టీని నిర్మించడంలో, నాయకత్వ కొనసాగింపు లోపించడం అన్నది ఎల్లవేళలా ఒక తీవ్ర సమస్యగానే ఉంది. మొట్టమొదటి సి.సి. 1972లో విచ్ఛిన్నం చేయబడింది. 1980లో మాత్రమే పీపుల్స్‌వార్, పార్టీ యూనిటీ, రెండూ కొత్త కేంద్రాలను నెలకొల్పాయి. కాని రెంటికి అఖిల భారత స్వభావం లోపించింది. ఇక, పీపుల్స్‌వార్ కేంద్ర నాయకత్వ పొందిక, 1992లో స్థిరపడేదాకా ఎడతెగకుండా మార్పులకు లోనయింది. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో మనకు ఇటువంటి కేంద్ర స్థాయిలో నాయకత్వంలో కొనసాగింపు సమస్య చాలా అరుదుగానే కనపడుతుంది.

గత దశాబ్ద కాలంలో ఈ సమస్య మౌలికంగా పరిష్కారమైంది. నాయకులను తీవ్రంగా నష్టపోయినప్పటికీ కేంద్ర నాయకత్వం ఇంకా పటిష్టపడింది, బలపడింది. అది మునుపటి పీపుల్స్‌వార్ పార్టీలో ఎస్.ఎమ్ - వి.ఎస్. ముఠా, అటు తర్వాత కె.ఎస్.-బండయ్య ముఠాల నేతృత్వంలోని అవకాశవాద - విచ్ఛిన్నకర ముఠాలతో పార్టీ అంతరంగిక పోరాట క్రమంలో నుండి, మునుపటి పార్టీ యూనిటీలో అశోక్ కంపెనీ మితవాద అవకాశవాద రాజకీయాలకు వ్యతిరేక పోరాటంలో నుండి ఆవిర్భవించింది.

అయితే, పార్టీలో వివిధ స్థాయిలలో నాయకత్వం కొనసాగింపు సమస్య ఇంకా కొనసాగుతూనే ఉంది. పార్టీ ప్రజాపునాది పరిమిత రాష్ట్రాలకే పరిమితమై ఉన్నందువల్ల, మన సి.సి. నాయకత్వం ప్రభావం, ఆమోదనీయత మనకు ప్రజాపునాది ఉన్న రాష్ట్రాలకే పరిమితమై ఉంది.

**నాలుగవది,** వివిధ కార్మికవర్గేతర ధోరణులు, సిద్ధాంత-రాజకీయ బలహీనతలను వదలగొట్టుకోవడానికి దిద్దుబాటు క్యాంపెయిన్‌ల నిర్వహణ ద్వారా పార్టీని బలోపేతం చేయడానికై సాగిన ప్రయత్నాలు కొన్ని రాష్ట్రాలు, స్పెషల్ జోన్లలో పాజిటివ్ ఫలితాలనిచ్చాయి. పార్టీ నాయకత్వం, కేడర్లు పెడ ధోరణులు, బలహీనతలను మరింత లోతుగా గ్రహించి కొంతమేరకు బైటపడగల్గారు. కాని కొన్ని రాష్ట్రాల్లో నాయకత్వ కమిటీలలోని ఒక సెక్షన్‌లో ఈ సమస్య తీవ్రంగానే కొనసాగుతోంది.

గత కొన్ని సంవత్సరాలలో కొంత మెరుగుదల ఉన్నప్పటికీ స్వీయాత్మకత, ఉదారవాదం, స్పాంటేనిటీ, ఒంటెత్తుపోకడ, పెత్తందారీతత్వం, లీగలిజం మొదలైన సమస్యలు వివిధ స్థాయిల్లో పార్టీని ఇంకా వెంటాడుతూనే ఉన్నాయి. ప్రొఫెషనలిజం లోపించడం అనే సమస్య కూడా ఉంది. ఇది ప్రత్యేకించి మునుపటి పి.యు.లో ఉంది. ఇది సాయుధ పోరాట అభివృద్ధిపై ప్రత్యక్ష ప్రభావం చూపగల సమస్య. పార్టీని ఒక నిజమైన శ్రామికవర్గ పార్టీగా పరివర్తన చెందించాలంటే, ఈ సమస్యతో తలపడడం అన్నది పార్టీ ముందున్న ఒక సత్వర కర్తవ్యం.

**చివరిది,** పార్టీ వర్గపునాది మొదట్లో పెటీబూర్జువా స్వభావం గలదిగా ఉండేది. అది క్రమంగా మౌలికవర్గాల స్వభావానికి చేరుకుంది. క్యాడర్లలో అత్యధిక సంఖ్యాకులు అత్యంత పీడిత సెక్షన్ల - భూమిలేని రైతులు, పేద రైతుల నుండి వచ్చిన వారే కాగా, మధ్య తరగతి రైతులు, పట్టణ పెటీబూర్జువా వర్గం గణనీయమైన సెక్షన్‌గా ఉంది. ప్రత్యేక సామాజిక సెక్షన్ల నుండి క్యాడర్లను రిక్రూటు చేసుకొని, ప్రమోట్ చేయడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిన ఫలితంగా – ప్రత్యేకించి 1995 తర్వాత – పార్టీలో ఇప్పుడు దళితులు, మహిళలు, ఆదివాసీల నుంచి వచ్చిన సభ్యులు మంచి సంఖ్యలోనే ఉన్నారు. అయినా, ఈ పీడిత సెక్షన్లపై, ప్రత్యేకించి వారిని నాయకత్వ స్థానాలకు ప్రమోట్ చేయడంపై ఇతోధిక కేంద్రీకరణ అవసరం ఉంది.

కార్మికవర్గంపై కేంద్రీకరణ లోపించడం అన్నది మన పార్టీని నిర్మించే కృషిలోని ప్రధాన బలహీనత. దాని ఫలితంగా కార్మికవర్గ నేపథ్యం నుండి వచ్చిన కేడర్లు బహుకొద్దిమందే ఉన్నారు. మన లాంటి ఒక అర్ధ వలస సమాజంలో రైతాంగమే రిక్రూట్‌మెంటుకు ప్రధాన వనరు అయినప్పటికీ, సంఘటిత, అసంఘటిత కార్మికవర్గపు అపారసంఖ్య-ఈ మౌలిక చోదకశక్తిపై కేంద్రీకరించి వారిని నాయకత్వ స్థానాలకు ప్రమోట్ చేయాల్సిన అవసరాన్ని చాటి చెబుతుంది. అలా చేయడం ద్వారా వారు విప్లవంలో తమ నాయకత్వ పాత్రను పోషించగల్గుతారు.

## ప్రజాసైన్యాన్ని నిర్మించడం

ప్రజాసైన్యాన్ని నిర్మించడం అన్నది భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో నిరంతరంగా ఎదురవుతున్న సమస్య. రివిజనిస్టులు పెత్తనం చెలాయించిన నక్సల్‌బరీ పూర్వకాలం సంగతి అటుంచి, మాగుర్‌జాన్‌లో ప్రజా గెరిల్లాలు శత్రు బలగాల నుండి ఆయుధాలను గుంజుకున్న తర్వాతనే మనం బీజరూపంలోని ప్రజా విముక్తి సైన్యం ఏర్పడిందని మొట్టమొదటిసారిగా ప్రకటించాం. 1972లో తీవ్ర వెనుకంజ కారణంగా దీన్ని అభివృద్ధి చేయలేకపోయాం.

మనం సైన్యాన్ని ఏమీలేని స్థితి నుండి నిర్మిస్తున్నాం కనుక ప్రజాసైన్యాన్ని నిర్మించే పనిలో చాలా సంక్లిష్టతను ఎదుర్కొంటున్నాము. మన నిర్దిష్ట అధ్యయనంలో లోపాలు, మిలటరీ పంథాపై అవసరమైన సాంకేతిక సిద్ధాంత జ్ఞానం లోపించడం, పార్టీ కమిటీల పనిలో స్పాంటేనిటీ, వీటివల్ల మనం ఎప్పటికప్పుడు అవసరాల ప్రాతిపదికపై దళాల ఏర్పాటుకు సంబంధించిన నిర్ణయాలు తీసుకున్నామే కాని, ప్రజా గెరిల్లా సైన్య ఏర్పాటుకు సమగ్ర ప్రణాళికను రూపొందించుకోలేదు.

సాయుధ పోరాటం ద్వారా రాజకీయాధికారాన్ని స్వాధీనం చేసుకోవడం, యుద్ధం ద్వారా సమస్యలను పరిష్కరించడం అనే వ్యూహాత్మక భావనతోనే మన పార్టీ మొట్టమొదటి నుండి పనిచేస్తూ వస్తోంది. నక్సల్‌బరీ, శ్రీకాకుళ పోరాటాలు వెనుకంజ వేసిన తర్వాత కరీంనగర్,

ఆదిలాబాద్ జిల్లాలలో రైతాంగ వెల్లువకు ముందూ వెనుకా కూడా తెలంగాణాలో దళాలను నిర్మించడానికి మనం ప్రయత్నించాం. మనం గెరిల్లాజోన్ పర్స్పెక్టివ్‌లో భాగంగా 1980లో డి.కె.లో దళాలను నిర్మించ నారంభించాం. మన గెరిల్లాజోన్ పర్స్పెక్టివ్‌గా ఎంచుకున్న ఉత్తర తెలంగాణా జిల్లాలలో మనం 1983 నుంచి మొదలుపెట్టి దళాలను నిర్మించసాగాం. ఈ దళాలు నిర్మాణ, మిలటరీ కర్తవ్యాలు రెంటిని నిర్వర్తించాయి. అప్పటి నుండి మన పార్టీ గెరిల్లా దళాలను, గెరిల్లా యుద్ధాన్ని అభివృద్ధి చేస్తోంది.

బీహార్‌లోని మగధ్ రీజియన్‌లో 1981లో సాయుధ దళాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఇవి భూస్వాములను, వారి ప్రైవేటు సేనలను ఎదుర్కోవడానికి ఏర్పాటు చేయబడిన సాయుధ రైతాంగ దళాలు. వాటిలో గెరిల్లాలు, మిలీషియా సభ్యులు ఇరువురూ ఉన్నారు. ఈ దళాలతో పాటు నిర్మాణపరమైన నిర్బంధపరమైన విషయాలను దృష్టిలో ఉంచుకొని ఆర్గనైజర్లను కలగలపడం ద్వారా తాత్కాలిక దళాలను కూడా అడపా దడపా ఏర్పాటు చేయడం జరిగింది.

ఎన్.టి, డి.కె.లను ఉన్నత స్థాయి గెరిల్లాజోన్లుగా అభివృద్ధి చేయడానికి రూపొందించిన మార్గదర్శక సూత్రాలలో మనం ప్లాటూన్లు సాధారణ రూపం కావాలని, కింది నుండి పై దాకా సెంట్రలైజ్డ్ కమాండు ఏర్పడాలని కొన్ని నిబంధనలను పెట్టుకున్నాం. గెరిల్లా దళాలను రెగ్యులర్ మిలటరీ ఫార్మేషన్లుగా అభివృద్ధి చేయడం, అవసరమైన కమాండ్‌ను ఏర్పాటు చేయడం, ఈ రెంటి మధ్య సంబంధం, రెగ్యులర్ సైన్యానికి, మిలీషియాకు మధ్య సంబంధం; స్థావర ప్రాంతానికి, సైన్యానికి మధ్య సంబంధం; సైన్యానికి రాజకీయాధికారానికి మధ్య సంబంధం మొదలైన పై నిబంధనలను నెరవేర్చడానికి అమలుచేయాల్సిన ప్రణాళిక గురించి మనకు లోతైన అవగాహన లేదు. కనుక 1995లో ప్రజా గెరిల్లా సైన్యాన్ని నిర్మించాలనే నిర్ణయాన్ని తీసుకోలేక పోయాం.

మునుపటి పీపుల్స్‌వార్ ప్రాంతాలలో యుద్ధం మరింతగా తీవ్రమై నిర్బంధం గతంలో కంటే బాగా ఎక్కువైనప్పుడు ప్రతిఘటనా కర్తవ్యం కూడా మరితం ఎక్కువ ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది. నిజానికి కొన్ని ప్రాంతాలలో మనం 1993 నాటికే స్పెషల్ మిలిటరీ స్క్వాడ్స్ ఏర్పాటు చేసాం. అయితే చాలా కాలం వరకూ ఇవి సాధారణ రూపం తీసుకోలేదు. 1995 నుంచీ ఎల్‌జీఎస్‌లూ సీజీఎస్‌లూ ప్లాటూన్‌లూ కూడా ఏర్పరుస్తూ వచ్చాం. అయితే వాటిని ప్రత్యేక సైనిక కమాండ్ కిందకు తీసుకురాలేదు. సైనికం మీద ప్రత్యేకంగా కృషి చెయ్యడానికీ కేంద్రీకరించడానికీ 1996లో ఒక ప్రత్యేక సబ్ కమిటీ, కేంద్ర స్కోమా ఏర్పాటు చేసాం. సైనిక సిద్ధాంతాన్ని మన ఆచరణకు అన్వయించడానికి మనం ప్రయత్నించాం. మన గెరిల్లా బలగాల పోరాట సామర్థ్యాన్నీ మెళకువలనూ పద్ధతులనూ అభివృద్ధి చెయ్యడానికి కృషి చేసాం. కొన్ని రాష్ట్రాలలో కూడా స్కోమా ఏర్పాటు చేసాం. దీంతో సైనిక రంగంలో ప్రత్యేకంగా కృషి చెయ్యడానికి సాధ్యమయ్యింది. మన సాయుధ ప్రతిఘటన మెరుగుపడింది. నిజానికి మునుపటి పీపుల్స్‌వార్ సీసీ రాజకీయ, నిర్మాణ సైనిక పరిస్థితిని సరిగ్గా క్రోడీకరించింది. `గెరిల్లా జోన్‌లు మన పర్స్పెక్టివ్' అన్న డాక్యుమెంటులో ఈ విధంగా అంచనా వేసింది.

`ప్రస్తుత పరిస్థితిలో సైనిక కర్తవ్యంతో పాటుగా రాజకీయ నిర్మాణ కర్తవ్యాలు కూడా ప్రాముఖ్యతను సంతరించుకుంటున్నాయి. మనం తగినంత శిక్షణ పొందిన, అంటే శత్రు దాడిని ఎదుర్కోగలిగిన సాయుధ నిర్మాణాలను పెంపొందించుకోవాలి. ఒక పక్క రాజకీయ, నిర్మాణ కర్తవ్యాలనూ మరో పక్క సైనిక కర్తవ్యాలనూ సమర్థవంతంగా అమలు చెయ్యడానికి దేనికది

ప్రత్యేక నిర్మాణాలు ఏర్పరచడం అవసరం. వీటిని అభివృద్ధి చెయ్యడానికి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి.

1994-'95 మధ్య కాలంలో రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడడానికి స్పెషల్ గెరిల్లా దళాలను ఏర్పరిచాం. కానీ వాటికి ఆ కాలంలో ఒక సాధారణ రూపం ఇవ్వలేదు. 1999లో నిర్మాణ సైనిక దళాలు విడదీసిన తరువాత సైనిక నిర్మాణాలు మరింతగా పెరిగాయి. 1999లోనే సీజీఎస్ వ్యవస్థను రద్దు చేసి ప్లాటూన్‌లూ ఎస్‌జీఎస్‌లూ ఎల్‌జీఎస్‌లూ చేపట్టాం. ఇలా ప్రత్యేకంగా చేపట్టడం ద్వారా సైనిక నిర్మాణ కర్తవ్యాలకు ప్రత్యేక దళాలు ఏర్పడ్డాయి.

అయితే పీజీఏ ఎలా ఏర్పరచాలన్న దాని గురించీ ప్రత్యేక కమాండ్ స్వరూపాల గురించీ మనకు స్పష్టత లేదు. అందుకని 1995 ప్రత్యేక మహాసభ నాటికే పరిస్థితి పరిపక్వం అయినప్పటికీ సీసీలో స్వీయాత్మకతా స్పాంటేనిటీ వల్ల పీజీఏ ఏర్పాటు చేసే కర్తవ్యాన్ని చేపట్టలేదు. 2000 ఆగస్టులో సీసీ పీజీఏ ఏర్పాటు చెయ్యాలని నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం 2000 డిసెంబరు 2వ తేదీన అమలులోకి వచ్చింది.

బీహార్‌లో, మునుపటి పార్టీ యూనిటీ ప్రాంతాలలో 1987లో ఆర్.సి.ల నాయకత్వం కింద "కమాండ్ కమిటీలు" ఏర్పరచబడ్డాయి. వీటిని ఆ తర్వాత 1993లో "సైనిక సంచాలన్ టీములు"గా పరివర్తన చెందించాము. అవి దళాల సైనిక, తదితర అవసరాలను తీర్చాయి. ఇవి సాయుధ దాడులను సమన్వయించాయి. ఇది మొదట మగధ్ రీజియన్‌లోనూ, అటు తరవాత కోయిల్-కైమూర్ లోనూ ఏర్పరిచాం. అయితే వీటిని కమాండ్ అవగాహనతో ఏర్పరచినప్పటికీ, నిర్దిష్ట ప్లానింగు లేకపోవడంతో అవి కమాండ్ దిశలో అభివృద్ధి చెందలేదు. 1997లో మునుపటి పార్టీ యూనిటీ, బీహార్‌లో ఒక మిలటరీ ఎఫైర్స్ కమిటీని ఏర్పాటు చేసింది.

కాని, అభివృద్ధి క్రమంలో మనం ప్రత్యక్ష, పరోక్ష జ్ఞానం, అనుభవాలతో జ్ఞానాన్ని సంపాదించుకున్నాం. అది పి.జి.ఏ. ఏర్పాటుకూ, ప్రజాసైన్యానికి నేరుగా గైడ్‌చేసే నాయకత్వాన్నందించేందుకు ఒక పూర్తి స్థాయి సి.ఎం.సి.ని విడిగా ఏర్పాటు చేసేందుకు దారితీసింది. మనకు అధ్యయనం ఆచరణ ద్వారా అంతిమ స్పష్టత లభించింది. 9వ కాంగ్రెస్‌లో అది మరింత సుసంపన్నమైంది.

ప్రజా గెరిల్లా సైన్యం దాని స్వభావ రీత్యానే దానికి ప్రజలతో గల అవిభాజ్య సంబంధాల ద్వారానే తన అపార బలాన్ని పొందుతుంది. మనుగడ సాగిస్తుంది. ప్రజారాశులతో సన్నిహితంగా మమేకమవడం ద్వారానే అది బలమైన శక్తిగా తయారవుతుంది. పి.జి.ఏ. అందజేసే పెద్దయెత్తు ప్రజా రాజకీయ సమీకరణ, రాజకీయ-మిలటరీ తర్ఫీదుల ద్వారానే ప్రజలు రాజకీయ, సైనిక చర్యలలో క్రియాశీల భాగస్వాములవుతారు.

1995లో మనం ఎన్.టి, డి.కె. గెరిల్లాజోన్ల లోనూ, ఈస్ట్ డివిజన్‌లోనూ ప్రజల రాజకీయాధికార అంగాలను నిర్మించే కర్తవ్యాన్ని చేపట్టాం. ప్రజలను "సమస్త అధికారమూ విప్లవ ప్రజా కమిటీలకే!" అనే నినాదంతో ఎడ్యుకేట్ చేసే కర్తవ్యంపై మొదటి నుంచవక్కాణింపునిచ్చాం. ప్రజాపోరాటాల ఫలితంగా భూస్వామ్య శక్తుల, కుల/తెగ పెద్దల అధికారం దెబ్బతినిపోయి ప్రజల రాజకీయాధికారం బీజరూపంలో నెలకొల్పబడుతున్న సమయంలో ప్రజలకు రాజకీయాధికార అంగాలుగా ఈ జి.ఆర్.సి.లు నాయకత్వాన్నందించాయి. జి.ఆర్.సి.లు కొన్ని గ్రామాలలోనే

నెలకొల్పబడినప్పటికీ మనం వీటి ద్వారా ప్రజలకు నూతన రాజకీయాధికారాన్ని గురించి ఒక అవగాహనను పెంపొందింపజేయసాగాం. గెరిల్లాజోన్లలోని ప్రజల చైతన్యం ఒక కొత్త దృక్పథంతో అభివృద్ధి చెందింది. అయినప్పటికీ ఇది సాపేక్షికంగా చెప్పుకోగల అభివృద్ధి మాత్రమేనని మనం గమనించాలి.

ఎన్.టి. గెరిల్లాజోన్‌లో తీవ్ర శత్రు నిర్బంధం మూలంగా జి.ఆర్.సి.లు డీఫంక్ట్ అయ్యాయి. డి.కె.లో కూడా శత్రు నిర్బంధం తీవ్రంగా ఉన్నా గడ్‌చిరోలి లాంటి ప్రాంతాలలో కూడా జి.ఆర్.సి.లను నిర్మించడం కష్టమవుతోంది. జి.ఆర్.సి.లు సమర్థవంతంగా రాజ్యవ్యతిరేక పోరాటం చేయాలంటే ప్రజా రాశుల చైతన్యాన్ని పెంపొందింపజేయడం అవసరం. ప్రభుత్వ సంస్కరణలను ఓడించడానికి ప్రజల చైతన్యాన్ని పెంపొందించాలి. **జి.ఆర్.సి.లు కొత్త రాజకీయ అధికారాన్ని నిలబెట్టుకొని, శత్రువును సమర్థవంతంగా ఎదుర్కోవాలి అంటే ప్రజల సాయుధ బలగాల ఉనికి అనివార్యమవుతుంది.** మనం కొత్త రాజకీయాధికారాన్ని పి.జి.ఎ.తో జోడించక పోతే అది నిలదొక్కుకొని మరింత అభివృద్ధి కాలేదు. మనం ఈ అంశాన్ని స్పష్టంగా గ్రహించలేదు కాబట్టే జి.ఆర్.సి.లను నిలబెట్టుకోలేక పోయాం.

రాజ్యం, ప్రజాయుద్ధ పురోగమన క్రమంలో గ్రామీణ ప్రాంతాల్లో నానాటికి బలహీనపడుతున్న తన పరిపాలనాంగాలను కాపాడుకోవడానికి ఒక వంక ఫాసిస్టు నిర్బంధకాండకు పూనుకుంటూ, మరోవంక సంస్కరణలను చేపడుతోంది. రాజ్య నిర్బంధాన్ని, సంస్కరణలను ఓడించడం ద్వారా రాజ్య అధికారాన్ని ధ్వంసం చేసే క్రమంలోనే ప్రజల రాజకీయ అధికారాన్ని బలోపేతం చేయగలం.

ప్రజా మిలీషియా ప్రజా గెరిల్లా సైన్యంలో బేస్ ఫోర్స్‌గా ఉంటుంది. ప్రజా మిలీషియా లేకపోతే పి.జి.ఎ. అభివృద్ధి కాజాలదు. మన రెగ్యులర్ సాయుధ బలగాలు శత్రువును సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే ప్రజా మిలీషియా సాయం తప్పనిసరిగా ఉండాల్సిందే. మిలీషియా, స్థానిక దళాలు, రీజినల్ బలగాలు శత్రువుకు వ్యతిరేకంగా గెరిల్లా చర్యలకు దిగి, వేధింపు చర్యలకు పాల్పడినప్పుడు మన రెగ్యులర్ బలగాలపై నేరుగా కేంద్రీకరించి నష్టాలు కలుగజేయడం శత్రువుకు కష్టమవుతుంది. రెగ్యులర్ సైన్యంలోకి పీపుల్స్ మిలీషియాయే ప్రధాన రిక్రూట్‌మెంట్ వనరుగా ఉంటుందని మనం మరవకూడదు. మనం ప్రజా మిలీషియా పాత్రను గుర్తించినప్పటికీ ఒక విస్తృతమైన వ్యవస్థను నిర్మించడంలో పెద్దగా ఏమీ సాధించలేదు. అందువల్లనే మన ప్రతిఘటన కూడా విస్తృతం కాలేదు.

ప్లాటూన్లు, ఎస్.జి.ఎస్.ల వంటి సాయుధ బలగాలు పై స్థాయిలో ఎట్లా తప్పనిసరి అవసరమో, ఏరియా స్థాయిలో ప్రజా మిలీషియా కూడా అంతగానూ తప్పనిసరి అవసరమే. గ్రామాలలో కొత్త రాజకీయాధికారాన్ని నెలకొల్పడానికి జి.ఆర్.సి.ల నేతృత్వంలో శత్రువుపై యుద్ధం చేయడానికై ప్రజలకు ప్రజా మిలీషియా అత్యావశ్యకమవుతుంది. ప్రజా మిలీషియా లేకుండా స్థానిక వర్గశత్రువులను అణచివేయడం, ఇన్‌ఫార్మర్లను అదుపులో ఉంచడం, శత్రువుపై వేధింపు చర్యలు సాగించడం, ప్రజలను సాయుధం చేయడం సాధ్యపడదు. ప్రజల సాయుధ బలగాలు లేకుండా చరిత్రలో ఎక్కడా రాజకీయాధికారాన్ని నిలబెట్టుకోవడం సాధ్యం కాలేదు. భవిష్యత్తులో సైతం అది సాధ్యం కాజాలదు. ఇది చరిత్ర రుజువు చేసిన సత్యం.

## ప్రజలను ప్రజాయద్ధానికి సంసిద్ధం చెయ్యడం

ఏ విప్లవ విజయానికైనా ప్రజాసంఘాలు పరమ ఆవశ్యకమైనవి. ప్రజలు, ప్రజాసంఘాల ద్వారానే సంఘటితులవుతారు, వర్గ పోరాటాలలోకి కదులుతారు, ఈ పోరాటాల ద్వారానే సమస్త దోపిడీ, పీడనల నుండి తమల్ని విముక్తి చేసుకోవడానికై దోపిడీవర్గాల రాజ్యాధికారాన్ని కూలదోసి దాని స్థానంలో తమ స్వంత రాజకీయాధికారాన్ని నెలకొల్పుకోవడం తప్ప వేరే దారి లేదని ప్రజలు గ్రహిస్తారు. 1972 సెట్‌బ్యాక్ వెనువెంటనే మన పార్టీ ప్రజలను విప్లవం కోసం సంఘటితం చేయడంలో ప్రజాసంఘాల ప్రాముఖ్యతను గుర్తించింది. మాలెమా మార్గదర్శకత్వంలో గత అతివాద ఒంటెత్తు పొరపాటులను సరిదిద్దుకున్న తరువాత 1970వ దశకం మధ్య కాలం నుండి వాటిని నిర్మించనారంభించింది.

ప్రజా సంఘం, ప్రజా పోరాటాల ప్రాముఖ్యతను గుర్తిస్తూనే, మొత్తంగా విప్లవంలో యుద్ధమో రాజ్య వ్యతిరేక సాయుధ పోరాటమో ప్రధాన పోరాట రూపంగా ఉంటుందనీ, సైన్యం ప్రధాన నిర్మాణ రూపంగా ఉంటుందనీ మనం ఎల్లప్పుడూ దృష్టిలో ఉంచుకోవాలి.

కామ్రేడ్ మావో ఇలా సూచించాడు :

*"యుద్ధమే ప్రధాన పోరాట రూపం, సైన్యమే ప్రధాన నిర్మాణ రూపం. ప్రజాసంఘాలు, ప్రజా పోరాటాల వంటి ఇతర రూపాలు కూడా అతి ముఖ్యమైనవే. నిజానికి తప్పనిసరి అయినవే. ఎట్టి పరిస్థితులలోనూ నిర్లక్ష్యం చేయరానివి, కాని యుద్ధానికి ఉపకరించడమే వాటి ధ్యేయం. యుద్ధం మొదలవడానికి ముందు, సంఘటితీకరణ, పోరాటం అంతా యుద్ధానికి సన్నద్ధమవడానికే...."*

అంటే, ప్రజాసంఘాలను, ప్రజా పోరాటాలను నిర్మించడానికి మన వైఖరి, పర్‌స్పెక్టివ్, పద్ధతి మొట్టమొదటి నుండి కూడా యుద్ధ సన్నాహానికి ఉపకరించేవిగానే ఉండాలి. ఈ దిశను కోల్పోతే మన ప్రజాసంఘాలు, ప్రజా పోరాటాలు లీగలిజం, ఆర్థికవాదాలలో తప్పనిసరిగా కూరుకుపోతాయి. మనం రాజకీయాధికార స్వాధీనానికి ప్రజలను సన్నద్ధం చేయలేము. అటువంటి పర్‌స్పెక్టివ్ లేకుండా నిర్మించిన ప్రజాసంఘాలు విప్లవాన్ని పురోగమింప చేయడానికి పనికి రావు.

ప్రజాసంఘాలు, ప్రజాపోరాటాలు యుద్ధానికి ఉపకరించగా, యుద్ధం దాని వంతుకది ప్రజా ఉద్యమ పురోగమనానికి తోడ్పాటు నందిస్తుంది. ప్రజా పోరాటానికి, సాయుధ పోరాటానికి మధ్య గల గతితార్కిక అంతస్సంబంధం ఇలా ఉంటుంది. సాయుధ పోరాట పురోగతితో ప్రజాసంఘాల, ప్రజా పోరాటాల రూపాలు నిరంతరం మారుతుంటాయి. సాయుధ పోరాటంలో సాధించిన ప్రతి పురోగతి, తమ పునాదిని విస్తరింపజేసుకొని, ఇంకా లోతుగా వేళ్లూనుకోవడానికి, ప్రజా ఉద్యమాన్ని ఇంకా ముందుకు తీసుకెళ్లడానికి దోహదం చేస్తుంది. మన పార్టీ అనుభవం దీన్ని అనుమానానికి ఏ ఆస్కారం లేని తీరులో రుజువు చేసింది.

దీని ఫలితంగా ప్రజా సంఘాలు గుణాత్మకంగానూ సంఖ్య రీత్యానూ పటిష్టమయ్యాయి. కొద్ది రంగాల నుంచీ అనేక రంగాలకు ఎదిగాయి. వివిధ సెక్షన్‌ల ప్రజలలోకీ నూతన ప్రాంతాలలోకీ నూతన రాష్ట్రాలలోకీ వెళ్లాయి. వివిధ పోరాటాలలోనూ ప్రజా సంఘాలలోనూ ప్రజలను వేలాదిగా లక్షలాదిగా సమీకరించారు. పార్టీకి ఒక మంచి ప్రజా పునాదిని నిర్మించారు. గణనీయ సంఖ్యలో నాయకత్వ కాడర్‌ను సృష్టించారు. వాళ్లను పార్టీకీ ప్రజా గెరిల్లా బలగాలకూ అనేక

రంగాలకూ దోహదం చేసారు. మన విప్లవోద్యమ అభివృద్ధిలో అన్ని ప్రజా సంఘాలూ ప్రముఖ పాత్ర వహించారు. అనేక వందల మంది నాయకులనూ సభ్యులనూ త్యాగం చేసారు. రాజకీయ ప్రతిష్టనూ ప్రభావాన్నీ ప్రచారాన్నీ సాధించారు.

ఈ అవగాహనతో మన ప్రజా సంఘాలు తమ నిర్మాణ రూపాలను మార్చుకున్నాయి - బహిరంగ, అర్ధ బహిరంగ, లీగల్, అర్ధ లీగల్, రహస్య, అర్ధ రహస్య రూపాలు తీసుకువచ్చారు. వర్గ పోరాట స్వభావం, రంగం, పని లక్ష్యం, స్థాయి, ఉద్యమ ఆటు పోటులు, నిర్బంధ స్థాయి, ప్రజల చైతన్యం మొదలయిన అంశాల మీద ఆధారపడి ఒక రూపం నుంచీ మరొకటి మారుతూ వచ్చింది. ఈ అవగాహనతోనే పోరాట రూపాలు కూడా చేపట్టాం. సాధారణంగా సమ్మెలు, భూస్వాధీనం, ప్రదర్శనలూ, ఊరేగింపులూ, సభలూ ధర్నాలూ, సామాజిక బహిష్కరణలూ, ప్రజా కోర్టులూ, కరువు దాడులూ, భూస్వాముల, ఇతర వర్గ శత్రువుల ఆస్తులను స్వాధీనం చేసుకోవడం, బంద్‌లూ మొదలయినవి సాధారణ రూపాలుగా ఉన్నాయి.

మన ప్రజా సంఘాలన్నీ ప్రధానంగా సాయుధ పోరాటం నడుమ రాటుదేలాయి. ప్రజా యుద్ధానికి ప్రజా రాజకీయ బోధనకు కేంద్రాలుగా ఇవి గొప్ప పాత్ర వహించాయి. ప్రజా సంఘాలలో మితవాద అవకాశవాద నాయకత్వంతో రాజకీయ చర్చలలో ప్రజా సంఘాల నాయకత్వం మరింత గొప్ప పాత్ర వహించింది. ఈ గొప్ప పోరాటాలు భూస్వామ్యం పునాదిని కుదిపివేసాయి. వారి పాలకవర్గాలనూ సాయుధ శక్తులనూ వణికించాయి. వేలాది గ్రామాలలోనూ అనేక నగరాలలోనూ జరిగిన పీడిత సెక్షన్‌ల పోరాటాలుపాలక వర్గాల ఆధిపత్యాన్నీ ఆర్థిక, రాజకీయ, సామాజిక పీడననూ దెబ్బ కొట్టాయి. భూస్వాముల సామాజిక ఆర్థిక రాజకీయ ఆధిపత్యాన్ని ధ్వంసం చెయ్యడంలో ఇవి గొప్ప పాత్ర వహించాయి. ప్రజల రాజకీయాధికారంగా నెలకొల్పుకున్నాయి. ఆ తరువాత ఇవి విప్లవ ప్రజా రాజకీయాధికార అంగాలకు, ముఖ్యంగా రైతాంగం, మహిళలూ యువజన ప్రజా సంఘాలకు పునాదిగా ఉండసాగాయి.

ఆంధ్ర, ఉత్తర తెలంగాణా, ఏఓబీలలో 1992-94లో పెద్ద ఎత్తున సాగిన శత్రుదాడి ప్రజలలో మన కృషికి తీవ్ర ఆటంకాలు సృష్టించగా ఏర్పడిన స్తబ్దతను బద్దలు కొట్టడంలో మనం విజయం సాధించాం. మన క్రమంగా ఇబ్బందుల నధిగమించి నైపుణ్యాన్ని సంపాదించుకొని తెల్ల బీభత్సం నడుమనే ప్రజాసంఘాలు, ప్రజా ఉద్యమాలను నిర్మించే ఎత్తుగడలను చేపట్టాం. ఆ విధంగా మన ప్రజాసంఘాలపై నిషేధాన్ని 1995-96 మధ్య స్వల్ప కాలం పాటు నామమాత్రంగా సడలించి అటు తర్వాత 96 జులైలో తిరిగి విధించినప్పటికీ 1997 తొలినాళ్ల నుండి మరింత పెద్దయెత్తున శత్రుదాడి జరిగినప్పటికీ మనం వివిధ సమస్యలపై ప్రజా పోరాటాలను చెప్పుకోదగ్గ స్థాయిలో పురోగమింప చేయగల్గాం.

1995 తదనంతర కాలం పలు రాష్ట్రాలలో మన విప్లవ ప్రజాసంఘాలు లేదా మన చొరవతో ఏర్పాటైన వివిధ కవర్ సంఘాల నాయకత్వం కింద ప్రజా ఉద్యమాలు తిరిగి వికసించాయి. ఆంధ్ర, ఎన్.టి, ఏఓబీ, డి.కె., బీహార్‌లలో పెద్దయెత్తున, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కర్నాటక, పంజాబ్‌లలో అంతకంటే తక్కువ స్థాయిలోనూ రైతాంగ పోరాటాలు నడపబడ్డాయి. ఆంధ్ర, ఎన్.టి., ఏఓబీ, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, పంజాబ్, ఢిల్లీలలో కార్మిక పోరాటాలు నడపబడ్డాయి. ఆంధ్ర, ఎన్.టి., ఏఓబీ, డి.కె., తమిళనాడు, కర్నాటకల్లో మహిళల పోరాటాలు, కొన్ని రాష్ట్రాలలో విద్యార్థి యువజన పోరాటాలు నడిచాయి. ఈ పోరాటాలలో

రైతాంగపు రాజ్య వ్యతిరేక పోరాటాలు అత్యంత ప్రాధాన్యత ఉన్న పోరాటాలు.

అన్ని రాష్ట్రాలలోనూ వివిధ రైతాంగ సమస్యలపై రాజ్య వ్యతిరేక పోరాటాలలో ఒక ఉధృతి ఉండింది. ఎన్.టి, ఏఓబీ, ఆంధ్రా ప్రాంతాలంతటా వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటు ధరల కోసం, ఎరువుల ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా, నాసిరకం, కల్తీ విత్తనాలు, పురుగుమందుల సరఫరాకు వ్యతిరేకంగా, కరెంటు కోతల సమస్య, లో ఓల్టేజీ, అధిక రేట్ల సమస్యలపై, ప్రకృతి వైపరీత్యాలకు బలైన వారికి ఉపశమనం అందజేయడంలో ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా, సబ్సిడీల ఎత్తివేతకు వ్యతిరేకంగా, మద్యపాన నిషేధం సడలింపుకు వ్యతిరేకంగా, వ్యవసాయ ఉత్పాదకాల ధరల్లో పెంపుకు వ్యతిరేకంగా, డబ్ల్యు.టి.ఓ. ద్వారా సామ్రాజ్యవాద దోపిడీకి వ్యతిరేకంగా, టెర్మినేటర్ విత్తనాలకు వ్యతిరేకంగా - ఇలా రైతాంగం పోరాటాలు నడిపింది. వడ్డీ వ్యాపారుల, ఫైనాన్స్ కంపెనీల విపరీత వడ్డీలకు వ్యతిరేకంగా ఫారెస్టు కాంట్రాక్టర్ల, ప్రభుత్వ బ్యూరాక్రాట్ల, పోలీసుల దోపిడీకి వ్యతిరేకంగా మహిళలు, దళితుల, ఇతర వెనుకబడిన కులాల, మత మైనారిటీల అణచివేతకు వ్యతిరేకంగా - ఇలా పలు సమస్యలపై పోరాటాలు నడిచాయి. గ్రామ, మండల, ఏరియా, జిల్లా స్థాయిలో సంఘటితం చేయబడిన ఈ పోరాటాల్లో లక్షలాది మంది ప్రజలు సమీకరించబడ్డారు.

దండకారణ్యంలో రావుఘాట్ ఇనుప ఖనిజ గనుల కోసం ఉద్దేశించబడిన దల్లీ-జగదల్‌పూర్ రైల్వే లైను నిర్మాణానికి వ్యతిరేకంగా, రాజనంద్‌గావ్, బాలాఘాట్‌ల నుండి, బస్తర్‌లోని బైలదిల్లా నుండి రాగి, బాక్సైట్, ఇనుము వంటి వివిధ ఖనిజాల లూటీకి వ్యతిరేకంగా సామ్రాజ్యవాదులు, భారత దళారీ బడా బూర్జువాల ..... దోపిడీని అరికట్టడానికి 'అడివిని కాపాడండి' అనే నినాదంతో ఆదివాసీలను కదిలించడం జరిగింది. ఆదివాసీ ప్రాంతాలలోని బయటి వారి వలసలకు వ్యతిరేకంగా, కరువుకు వ్యతిరేకంగా, ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా తునికాకు రేట్ల పెంపుదలకు, వెదురు కూలీ రేట్ల పెంపుకు, ఇతర అటవీ ఉత్పత్తుల రేట్ల పెంపు కోసం, మహిళలపై అత్యాచారాలకు వ్యతిరేకంగా – ఇలా పలు సమస్యలపై పెద్దయెత్తున పోరాటాలు నడపబడ్డాయి. దండకారణ్య గ్రామీణ ప్రాంతాల్లో భూస్వాధీనాలు జరిగాయి. తునికాకు సేకరణ రేట్ల పెంపుదల కోసం, కరువుకు వ్యతిరేకంగా సాగిన ప్రదర్శనల్లో వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు.

పెద్దయెత్తున శత్రుదాడి సాగుతున్నప్పటికీ ఆంధ్ర, ఎన్.టి, ఏఓబీ, డి.కె., బీహార్, జార్ఖండ్‌లలోనూ, తమిళనాడులోని ధర్మపురి-సేలం, కర్నాటక లోని రాయచూరు, బీహార్-బెంగాల్-ఒరిస్సా సరిహద్దు ప్రాంతం వంటి దేశంలోని ఇతర ప్రాంతాలలోనూ పలు పోరాటాలు నడపబడ్డాయి. అందువల్లనే రాజ్యానికి ప్రత్యేక తర్ఫీదు ఇవ్వబడి, అధునాతన ఆయుధాలతో సాయుధం చేయబడిన బలగాలను ఇంకా ఎక్కువ సంఖ్యలో మోహరించి, తన దాడులను ముమ్మరం చేయాల్సి వచ్చింది. ఆంధ్ర, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒరిస్సా, బీహార్ ఈ ఐదు రాష్ట్రాల మధ్య మరింత మెరుగైన సమన్వయం, సహకారం కోసం ఒక పథకాన్ని రూపొందించింది. 1998లో కేంద్ర హోమ్ శాఖ కార్యదర్శి నేతృత్వంలో ఉండే జాయింట్ కోఆర్డినేషన్ కమిటీని ఏర్పరిచింది. 2000 ఏప్రిల్‌లో జె.ఓ.సి.ని ఏర్పరిచింది. పార్టీ పైనా, ప్రజాసంఘాల పైనా నిషేధాన్ని ఇతర రాష్ట్రాలకు విస్తరింపజేయాలని ఆలోచిస్తోంది. అదే సమయంలో రాజ్యం, ప్రజలను సమరశీల పోరాటాల నుండి దారి మళ్లించడానికై సంస్కరణలు, పందారాల కార్యక్రమాన్ని పెద్దయెత్తున చేపడుతోంది.

ఆరంభంలో మన ప్రజా సంఘాలు కొద్ది కాలం పాటు ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని ప్రాంతాలలో బహిరంగంగా పని చేసినప్పటికీ ప్రధానంగా అవి రహస్యంగానే పని చేసాయి. వర్గ పోరాటం బలహీనంగా ఉన్న కొన్ని ఇతర ప్రాంతాలలో రహస్యంగా పని చేసాయి. దండకారణ్యం లాంటి ప్రాంతాలలో మన ప్రజా సంఘాలు అజ్ఞాతంలో ఉండి ప్రారంభం నుంచీ కూడా రహస్యంగానే పని చేసాయి. 1992లో మొదటిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రజా సంఘాలను అధికారికంగా నిషేధించినప్పటికీ, 1900 నుంచీ ఉత్తర తెలంగాణాలోనూ, 1985 నుంచీ యావత్తు ఆంధ్రప్రదేశ్‌లోనూ ప్రారంభ రోజుల నుంచీ దండకారణ్యంలోనూ అప్రకటిత నిషేధం ఉన్నది. బీహార్‌లో ఎంకేఎస్ఎస్‌ను 1986లో నిషేధించారు. ఇవి ఎలా ఉన్నప్పటికీ ఈ రాష్ట్రాలన్నింటిలోనూ ప్రజలు వేలూ లక్షలలో సభలూ ఊరేగింపులకు హాజరవుతున్నారు.

ఒక నిర్దిష్ట సమయంలో వివిధ రాష్ట్రాలలోనూ ఒక రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలోనూ వివిధ నిర్మాణ పోరాట రూపాలు ఉన్నాయి. అంతేకాక, ఒక ప్రాంతంలోనూ ఒక రాష్ట్రంలోనూ పరిస్థితులు స్తబ్దంగా ఉండవు. నిరంతరం మారుతూ ఉంటాయి. దీనికి అనుగుణంగా నిర్మాణ పోరాట రూపాలు కూడా మారడం అవసరం. నిర్దిష్ట సమయంలో నిర్దిష్ట ప్రాంతంలో గానీ రాష్ట్రంలో గానీ తగిన ఎత్తుగడలు అవలంబించడంలో ఈ ముఖ్యమైన అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. నిర్మాణ పోరాట రూపాల పట్ల గతితార్కిక వైఖరి అవలంబించకపోతే మనం ప్రజా సంఘాలనూ బలమైన ప్రజా ఉద్యమాలను ప్రభావవంతంగా నిర్మించడంలో విఫలమవుతాం.

అయితే ఆచరణ క్రమంలో నూతన పరిస్థితులు ఎదుర్కొన్నప్పుడు మనం కొన్ని తప్పులు చేసాం. ఇవి వాటి అభివృద్ధినీ ఉద్యమాన్నీ ఆటంకపరిచాయి. ఈ సుదీర్ఘ క్రమంలో మన విజయాలు ప్రాథమికమై లోపాలు సెకండరీ య్యాయి. ఈ లోపాలు ఇలా ఉన్నాయి - ఈ పోరాటాలలోకి వచ్చిన శక్తులను సంఘటితం చెయ్యడంలో విఫలమయ్యాం. సభ్యులు తక్కువగా ఉన్నారు. ప్రజా సంఘాలలో నాయకత్వం కొనసాగించడంలో వైఫల్యం. పై కమిటీలకూ కింది కమిటీలకూ మధ్య సమన్వయం లోపం. రహస్య, బహిరంగ పని మధ్య సమన్వయ లోపం. ప్రజా పోరాటాలలో ఒంటెత్తుపోకడ ధోరణులు. 1984లో బహిరంగ పని గురించి అతిగా నొక్కి చెప్పడం. ప్రజా సంఘాలనూ ప్రజా ఉద్యమాన్నీ నిర్మించడంలో స్పాంటేనిటీ. నూతన ప్రాంతాలకు విస్తరించడంలో రూపకల్పనలో లోపం మొదలయిన లోపాలు ఉన్నాయి. ఈ లోపాలు రాష్ట్ర స్థాయి, అఖిల భారత స్థాయి ప్రజా సంఘాలన్నింటికీ వర్తిస్తుంది.

వివిధ స్థాయిల పార్టీ కమిటీలలో ఉన్న బలహీనతల వల్ల స్పష్టత లోపం, స్పెషలైజేషన్, ఒక ప్రత్యేక రంగంలో అనుభవం స్పాంటేనిటీ ఉండడం, కమిటీల మీద ఉన్న అపారమైన పని ఒత్తిడీ వాళ్ళు సమయానుకూలంగా తగిన విధంగా ప్రజా సంఘాల కమిటీలకు ఆ యా స్థాయిలలో గైడెన్సు ఇవ్వడంలో అడ్డు వస్తున్నాయి. ప్రజా సంఘాలకు సన్నిహిత గైడెన్సు ఇవ్వడంలో పార్టీ కమిటీలు ఎదుర్కొనే ఒక ప్రధాన సమస్య ఏమంటే, ఈ ప్రాంతాలలో శత్రు కేంద్రీకరణ ఉండడం. ప్రజా సంఘ నాయకత్వాన్ని తెల్ల భీభత్సంతో ఎదురుకాల్పులలో చంపడం.

పోరాట, నిర్మాణ రూపాల గురించి పార్టీలో కొన్ని యూనిట్లలో యాంత్రిక అవగాహన ఉన్నది. స్థిరమైన పోరాట నిర్మాణ రూపాలు ఉండవు. పరిస్థితులతో పాటుగానూ పోరాట దశతో పాటుగానూ ఇవి మారుతూ ఉంటాయి. ఒక ప్రాంతంలో ఉన్న రూపాలను మరో ప్రాంతంలో

యాంత్రికంగా అనుసరించడం ప్రతికూల ఫలితాలు కూడా ఇస్తుంది. ఒకే ప్రాంతంలో కూడా ఈ రోజు అనుసరించిన రూపాలు రేపు ఉండకపోవచ్చు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఎత్తుగడలను సృజనాత్మకంగా అన్వయించడం, ఒక రూపం నుంచీ మరో రూపానికి వేగంగా మార్చుకోవడం ఒక కళ. వివిధ పార్టీ కమిటీలూ ప్రజా సంఘం నాయకత్వం దీనిని నేర్చుకోవాలి.

ప్రజలలో మన కృషి రెండు రూపాలలో వ్యక్తం అవుతుంది. ఒకటి, బహిరంగ ప్రజా సంఘాల నాయకులుగా పార్టీ నాయకులను పెట్టడం. వాళ్లను సుదీర్ఘ కాలం పాటు ఆ పనులలో ఉంచడం. రెండోది, సాధారణ ప్రజాస్వామిక స్వభావం ఉన్న సెక్షనల్ డిమాండ్‌లు పరిష్కరించడానికి లీగల్ బహిరంగ పని పద్ధతులమీదనూ లీగల్ బహిరంగ పోరాటాల మీదనూ ఆధారపడడం. భారతదేశంలో లీగల్ బహిరంగ ప్రజా ఉద్యమంకు ఉన్న అవకాశాల గురించిన అతి అంచనా నుంచీనూ మన దేశంలో ప్రజాయుద్ధ దీర్ఘకాలిక స్వభావం గురించిన స్పష్టత లోపించడం వల్లనూ లీగలిజం వస్తుంది. పెటీ బూర్జువా వ్యక్తివాదం, అహంభావం, అరాచక వైఖరులూ క్రమశిక్షణా లోపం, ఒంటెత్తుపోకడ, నిరంకుశత్వం మొదలయినవి ప్రజాసంఘాల నాయకత్వంలో సాధారణంగా కనిపించే లక్షణాలు.

మన ప్రజా సంఘాలను బహిరంగంగా సరిగా పని చెయ్యనివ్వని ప్రాంతాలలో కవర్ సంఘాలు తప్పనిసరి. అవసరాన్ని బట్టి ఇతర ప్రాంతాలలో కూడా ఈ సంఘాలు ఏర్పరచవచ్చు. బహిరంగ ప్రజా పని చేసేటప్పుడు మన శక్తులను బయట పడకుండా ఉంచడం కవర్ సంఘాల ఉద్దేశం. కవర్ సంఘాలు లీగల్ అజ్ఞాత ప్రజా సంఘాలకు ప్రత్యామ్నాయం కాదన్న విషయం మనం గుర్తు పెట్టుకోవాలి. కవర్ సంఘాలలో పార్టీ యూనిట్లు నిర్మించి వాటికి గైడెన్సు ఇవ్వాలి.

ఏపీ, ఎన్‌టీ, ఏఓబీలలో 1985లో కవర్ సంఘాలు ఏర్పాటు చెసే ప్రయత్నాలు ప్రారంభమయినప్పటికీ 1995 తరువాత కాలంలోనే మనం కొద్దిపాటి ప్రగతి సాధించగలిగాం. కవర్ సంఘాల ద్వారా మనం ఒక పెద్ద సెక్షన్‌ను సమీకరించడంలో మనం విజయవంతమయ్యాం. ఇలా చెయ్యడం ద్వారా, మన ప్రజా సంఘాల మీద నిషేధం విధించి ప్రజలను నాయకులు లేకుండా చెయ్యడానికి పాలక వర్గాలు చేసిన ప్రయత్నాలను తిప్పికొట్టాం.

కవర్ సంఘాలు నడపడంలో కొన్ని లోపాలు - తేలికగా మాట్లాడడం, కవర్ సంఘాల కార్యక్రమాలకు పార్టీ భారీ ప్రజా సమీకరణలు చెయ్యడం, తద్వారా వాటిని బహిర్గతం చెయ్యడం, బహిర్గతమయిన ఉపన్యాసకులను కవర్ సంఘాల సభలకు పిలవడం, కవర్ సంఘాల నాయకత్వాలను మన ఏరియాలలో కలిసి వాళ్లను పార్టీకీ దళ సభ్యులకూ ఆ పరిసర గ్రామాల ప్రజలకూ బహిర్గతం చెయ్యడం, పార్టీ దళాలూ కవర్ సంఘాలు నిర్వహించే పోరాటాలలో పాలు పంచుకోవడం, పోరాటాలు విజయవంతం చెయ్యడానికి శత్రువుకు హెచ్చరికలు చెయ్యడం, కవర్ నిర్మాణాలకు ప్రగతిశీలమైన, రాడికల్‌గా అనిపించే పేరులు చూడడం, కవర్ సంఘాల వేదికల మీద మన నినాదాలు ఇచ్చి, మన పాటలు పాడడం, రాత్రికి రాత్రి కవర్ సంఘాలు ఏర్పరచడం, పోలీసుల దృష్టి మళ్లించడం, మొదలయిన లోపాలు ఉన్నాయి. కవర్ సంఘాలలో పని చెయ్యడానికి సమర్థవంతమైన, అనుభవజ్ఞులైన పీఆర్‌లనూ ఆర్గనైజర్లనూ కేటాయించకపోవడం.

పెటీబూర్జువా వ్యక్తితత్వం, అహంభావం, ప్రతి విషయం పట్ల అరాచకవాద వైఖరి, క్రమశిక్షణా రాహిత్యం, ఒంటెత్తు పోకడ వైఖరి, పెత్తందారీతత్వం వగైరాలు – ఇవి ప్రజాసంఘాల

నాయకత్వంలో అతి సామాన్యంగా కనబడే లక్షణాలు.

మన ప్రజాసంఘాలు బహిరంగంగా పనిచేయడానికి అవకాశమివ్వబడని ప్రాంతాలలో కవర్ సంఘాలు తప్పనిసరిగా అవసరమవుతాయి. మనం ఆవశ్యకతను బట్టి ఇతర ప్రాంతాలలో కూడా కవర్ సంఘాలను ఏర్పాటు చేసుకోవచ్చు. బహిరంగ ప్రజాకృషిని నిర్వహించేటప్పుడు మన శక్తులు శత్రువుకు ఎక్స్‌పోజ్ కాకుండా చూసుకోవడం అన్నదే కవర్ సంఘాల ఏర్పాటు వెనక ఉన్న ధ్యేయం. కవర్ సంఘాలు, లీగల్ లేదా రహస్య ప్రజాసంఘాల స్థానంలో పనిచేసే సంఘాలు కావని మనం గుర్తుంచుకోవాలి. మనం కవర్ సంఘాలలో పార్టీ యూనిట్లను ఏర్పరచి, వాటికి మార్గదర్శకత్వాన్ని అందించాలి.

ఆంధ్ర, ఎన్.టి.లలో కవర్ సంఘాల ఏర్పాటు ప్రయత్నాలు 1995కు పూర్వమే జరిగినప్పటికీ 95 తదనంతర కాలంలోనే మనం కొంత పురోగతిని సాధించాం. మనం కవర్ సంఘాల ద్వారా పెద్ద సెక్షన్ ప్రజలను కదిలించగల్గాం. తద్వారా మన ప్రజాసంఘాలపై నిషేధం విధించడం ద్వారా ప్రజలకు నాయకత్వం లేకుండా చేయాలనే పాలకవర్గాల ప్రయత్నాలను వమ్ముచేశాం.

కవర్ సంఘాలను నడపడంలో మన ఆచరణలో కనబడిన లోపాలలో కొన్నింటిని, వాటిపై శ్రద్ధ పెట్టడం ద్వారా అధిగమించవచ్చు. ఉదాహరణకు, సొల్లు వాగుడు (లూజ్ టాక్) మూలంగా కవర్ సంఘాలు, వాటిని పెట్టక ముందే ఎక్స్‌పోజ్ కావచ్చు. కవర్ సంఘాలు చేపట్టిన కార్యక్రమానికి పార్టీ ప్రజలను సమీకరిస్తోంది. తద్వారా వాటి ఎక్స్‌పోజ్ జరుగుతున్నది. పార్టీకి సన్నిహితంగా ఉండేవారుగా వెల్లడైన వక్తలను కవర్ సంఘాల సభలకు పిలుస్తారు. పార్టీ నాయకత్వం దళాల ద్వారా కవర్ సంఘాల నాయకత్వాన్ని కలుస్తుంది. ఆ విధంగా వారిని దళ సభ్యులందరికి, సమీప గ్రామాల ప్రజలకు ఎక్స్‌పోజ్ చేయడం జరుగుతుంది. కవర్ సంఘాలు నడిపే పోరాటాలలో పార్టీ, దళాలు జోక్యం చేసుకోవడం, చివరికి ఆ పోరాటాన్ని విజయవంతం చేయడానికి శత్రువును బెదిరించడం, కవర్ సంఘాలకు పురోగామి లేదా రాడికల్‌లా కనపడే పేర్లు ఎంపిక చేయడం, కవర్ సంఘాల వేదికలపై మన నినాదాలు ఇచ్చి, మన పాటలు పాడడం, కవర్ సంఘాలను రాత్రికి రాత్రి ఏర్పాటు చేయడం, తద్వారా పోలీసుల దృష్టిలో పడడం మొదలైనవి. మన శక్తులను పెంచుకోవడానికి మనకు మంచి అవకాశం ఉండినా, మనం కవర్ సంఘాలలో పనిచేయడానికి సమర్థులైన కేడర్లను కేటాయించక పోవడంలో మనం విజయం సాధించలేక పోయాం. కవర్ సంఘాలలో పనిచేయడానికి సమర్థులైన, అనుభవజ్ఞులైన పి.ఆర్.లు కొందర్ని కేటాయించాలన్నదే గత మూడున్నర దశాబ్దాల చరిత్ర నుండి వచ్చిన గుణపాఠం.

ఏ స్థాయిలోనైనా వ్యూహాత్మక ఐక్యసంఘటనను నిర్మించడం అన్నది సాయుధ పోరాట పెరుగుదల పైనా, జనాభాలో వివిధ సెక్షన్లలో పార్టీ నిర్మాణ బలం పైనా ఆధారపడి ఉంటుంది. నాలుగు వర్గాల ఐక్యసంఘటన కింది స్థాయి నుండి పై స్థాయి వరకు, అఖిల భారత స్థాయి వరకు ఒక క్రమంలో అభివృద్ధి చెందుతుంది. అయితే, సాయుధ పోరాటం దేశంలో ఇంకా విస్తృత ప్రాంతానికి విస్తరించి, రాజకీయాధికార అంగాలను గణనీయమైన స్థాయిలో నెలకొల్పినప్పుడు అది గుణాత్మక గెంతు వేస్తుంది. ఐక్యసంఘటన కింది స్థాయిల నుండి పై స్థాయిలకు అభివృద్ధి చెందడం మన సాయుధ బలగాల బలం పైనా, సమాజంలోని వివిధ పీడిత వర్గాలలో నిర్మాణ కృషి పైనా ఆధారపడి ఉంటుంది. ఏరియా స్థాయిలోని అధికార అంగాలు మన ఐక్యసంఘటకు

న్యూక్లియస్‌గా ఉంటాయి. దీని ప్రాతిపదిక పైన మనం ఏరియా / రీజియన్ స్థాయిలలో కార్మిక, కర్షక మైత్రి ప్రాతిపదికగా గల, నాలుగు వర్గాలతో కూడి ఉండే విశాల ఐక్యసంఘటనను ఏర్పాటు చేయాలి. భూస్వామ్య వ్యతిరేక, సామ్రాజ్యవాద వ్యతిరేక వర్గాలన్నింటిని ఈ ఐక్యసంఘటన లోకి తేవడానికి ప్రయత్నాలు చేయాలి.

అఖిల భారత స్థాయిలో ఎన్.డి.ఎఫ్. ఏర్పాటుకు సాపేక్షికంగా బలమైన ప్రజాసైన్యం, దేశవ్యాప్త రాజకీయ ప్రభావం గల బలమైన పార్టీ, వివిధ స్థాయిలలోని ప్రజల రాజకీయాధికార అంగాలతో, చెప్పుకోదగ్గంత విస్తృత ప్రాంతంలో సాగే సాయుధ పోరాటం అవసరమే అయినప్పటికీ మనం గ్రామ, ఏరియా, రీజియన్, రాష్ట్ర/స్పెషల్ జోన్ స్థాయిల్లో మన పార్టీ, సైన్యం, విప్లవ ప్రజాసంఘాల బలం పైనా, మన సాయుధ పోరాటపు విస్తృతి, లోతు పైనా ఆధారపడి విప్లవ ఐక్యసంఘటనలను నిర్మించడానికి పాటుపడాలి. భూస్వామ్య వ్యతిరేక, సామ్రాజ్యవాద వ్యతిరేక వర్గాలకు చెందిన వివిధ సంస్థలతో సంయుక్త కార్యాచరణ రూపంలో సాగే మన ఎత్తుగడల మైత్రులు లేదా ఐక్యసంఘటనలు అవి ఏ స్థాయిలోనివైనా, అవి వ్యూహాత్మక ఐక్యసంఘటన అంటే ఎన్.డి.ఎఫ్.ను నిర్మించడం అనే లక్ష్యానికి లోబడి ఉండాలి.

మనం ఐక్యసంఘటన పనిపై కేంద్రీకరించలేదు. ఏ స్థాయిలోనూ స్పెషలైజేషన్ లేదు. ఇది ఐక్యసంఘటన కార్యకలాపాలపై తీవ్రమైన నెగెటివ్ ప్రభావాన్ని చూపింది. మనం స్పాంటేనియస్ ప్రజా ఉద్యమాలలో జోక్యం చేసుకోవడానికి లేదా ఇతర సంస్థలతో జాయింట్ ఫోరమ్‌లను నిర్మించడానికి శక్తులను కేటాయించడంలో విఫలమయ్యాం. అందుచేత మనం, విప్లవ వర్గాలకు చెందిన శక్తులను మనవైపు తిప్పుకోవడంలో విజయం సాధించలేకపోయాం. ఉద్యమంలో, నాయకత్వంలో, పార్టీ కింది శ్రేణులలో ఒంటెత్తు పోకడ చాలా తీవ్రంగా నెలకొని ఉంది. దీన్ని రెండు రూపాలలో చూడవచ్చు. ఒకటి, ఉమ్మడి సమస్యలపై ఇతర సంస్థలు ఆసక్తి చూపినప్పటికీ, వాటితో ఉమ్మడి కార్యాచరణకు కదలక పోవడం; రెండు, ఒంటెత్తు పోకడ కార్యకలాపాలలో నిమగ్నులవడం – ఇది సంయుక్త కార్యాచరణ కమిటీల విచ్ఛిన్నానికి దారితీసింది.

మన పార్టీ పైనా, ప్రజాసంఘాల పైనా నిషేధం కారణంగా ఐక్యసంఘటన పనికోసం కేటాయించబడిన మన కామ్రేడ్స్ తీవ్ర పరిమితుల మధ్య పనిచేయాలి. అందుచేత, సుదీర్ఘకాలం పాటు ఓపికతో, పట్టుదలతో కూడిన పనిలో కొనసాగడం ద్వారానే మనం ఐక్యసంఘటనపై మన నాయకత్వాన్ని నెలకొల్పగల్గుతాం.

## పట్టణ ప్రాంతాలలో పార్టీ పని

1995 వరకూ పట్టణ ప్రాంతాలలో మన పని ప్రధానంగా ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్‌లలో ఉన్నది. అప్పటికి ఇతర రాష్ట్రాలలో పట్టణ ఉద్యమాలు ఇంకా ప్రాథమిక దశలో ఉన్నాయి.

పట్టణ ఉద్యమానికి సంబంధించి 1970ల నాటి అతివాద దుస్సాహసికవాద పొరపాట్లను ఆత్మవిమర్శనా రిపోర్టు డాక్యుమెంటు సరిదిద్దింది. పట్టణ ప్రాంతాలలో ఎత్తుగడలు దీర్ఘకాలిక ప్రజాయుద్ధం పంథాకు అనుగుణంగా ఉండాలని నొక్కి చెప్పింది. ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ 1973 నాటి ఏపీఎస్‌సీ సర్క్యులర్ `పట్టణ ప్రాంతాలలో మన పని', 1980 నాటి సీసీ డాక్యుమెంటు `మన ఎత్తుగడల పంథా' గైడెన్సులో పని చేస్తున్నది. ఆచరణలో ఈ డాక్యుమెంటులలో చెప్పిన

మౌలిక పర్స్పెక్టివ్‌కు విరుద్ధంగా చెయ్యడం వల్ల పార్టీ కొన్ని నష్టాలు ఎదుర్కొంది. కానీ ఈ డాక్యుమెంటులకు ఉన్న పరిమితులనూ తప్పుడు అవగాహననూ అధిగమించి, కొన్ని మంచి ఫలితాలు సాధించింది.

1980లో సీసీ ఏర్పడే నాటికి విద్యార్థి ఉద్యమం ప్రధాన పట్టణ ఉద్యమం. హైదరాబాద్, విశాఖపట్నం నగరాలలో మన పార్టీకి కొంత బలం ఉన్నది. కానీ మిగిలిన ప్రాంతాలలో ఇదింకా వేళ్లూనుకోలేదు. మనం ఇంకా యువతలో ఇప్పుడే పని ప్రారంభించాం (మనం సాహిత్య సాంస్కృతిక రంగాలలో, పౌరహక్కులు, ఉద్యోగ రంగాలలో కూడా పని చేస్తున్నప్పటికీ ఈ సమీక్షలో వాటి గురించి రాయడం లేదు). 1980-1984 మధ్య విద్యార్థి ఉద్యమం దాదాపు అన్ని జిల్లా కేంద్రాలకూ అనేక తాహిసీలు కేంద్రాలకూ వ్యాపించింది. సింగరేణి కాలరీలలో, సికాస (సింగరేణి కార్మిక సమాఖ్య) కార్మిక సంఘాలన్నింటిలోకీ అత్యంత ప్రభావయుతమైనదానిగా ఆవిర్భవించింది. హైదరాబాద్, వరంగల్, విశాఖపట్నం మొదలయిన పట్టణాలలో కార్మికుల ఉద్యమం చురుకుగా తయారయ్యింది. వరంగల్ పట్టణం యువజన ఉద్యమంతో పాటుగా విద్యార్థి మేధావి ఉద్యమాలకు కూడా అత్యంత బలమైన కేంద్రమయ్యింది.

1985లో ప్రారంభమయిన మొదటి నిర్బంధ కాంపెయిన్‌లో మన విద్యార్థి, యువజన, కార్మిక ఉద్యమాలు పెద్ద వెనుకంజ ఎదుర్కొన్నాయి. 1984 చివరి నాటికి నిర్బంధం ఎదుర్కొంటూ, ఈ సంస్థలు 1985 తరువాత ఏదో ఒక రకంగా కొనసాగాయి. జిల్లా, తాహసీలు కేంద్రాలలో అనేక మంది ఆర్గనైజర్లను మనం వెనక్కి తీసుకున్నాం. లేదా బూటకపు ఎదురుకాల్పులలో చనిపోయారు. స్థానిక నిర్మాణం విచ్ఛిన్నమయ్యింది. కొన్ని రంగాలను మొత్తంగా వదులుకున్నాం. కానీ 1986 నుంచీ మనం విద్యార్థులూ యువజనులూ కార్మికులలో రహస్య సంఘాలు ఏర్పరిచాం. సాపేక్షికంగా తక్కువ స్థాయి నిర్బంధం ఉన్న కోస్తా, రాయలసీమ ప్రాంతాలలో కూడా మనం తెలంగాణాలో కంటే భారీ నష్టాలు ఎదుర్కొన్నాం. క్రూర నిర్బంధాన్ని చవి చూసాం. పార్టీ శక్తులు బలహీనంగా ఉండడం, రాష్ట్ర నాయకత్వం నుంచీ తగిన గైడెన్సు లేకపోవడం దీనికి కారణం. 1990 లో కొద్ది నెలల పాటు ఉన్న వెసులుబాటు కాలంలో పట్టణ ప్రజలు వేలాదిగా పాల్గొన్నారు. కార్మికోద్యమం కొంత వరకూ పుంజుకుంది. అలాగే విద్యార్థి ఉద్యమం కూడా పుంజుకుంది.

1991లో శత్రు రెండో దాడి కాంపెయిన్‌లో శత్రువు కార్మికులలో పని చేస్తూ బహిర్గతమైన శక్తులను నిర్మూలించాడు. మొత్తం మీద 1985 నుంచీ రహస్య సంఘం ముఖ్యమైన పద్ధతిగా ఉన్నప్పటికీ అనేక విజయాలు పొందాం. కానీ, శత్రు నిర్బంధంలో నాయకత్వం సరైన నిర్ణయాలు తీసుకోలేకపోవడం వల్ల మన పట్టణ ఉద్యమం గణనీయంగా కుదించుకుపోయింది. పార్టీ అనేక నష్టాలు ఎదుర్కొంది.

1973 సర్క్యులర్‌లో చెప్పిన సారమే మన ఎత్తుగడల పంథాలో ఉన్నది. పోరాట క్రమం, అభివృద్ధిలను బట్టీ అమలు చెయ్యవలసిన కర్తవ్యాలను బట్టీ కార్మిక సంఘాల నిర్మాణ రూపం మారుతుందని ఎత్తుగడల పంథా సూచించింది. రహస్య ప్రజా సంఘాల నిర్మాణాన్ని నొక్కి చెప్పింది. అంతే కాకుండా, మనం సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలనూ, సంఘీభావ ఉద్యమాలనూ సాయుధ ఆత్మరక్షణా దళాలనూ నిర్మించాలనీ డాక్యుమెంటు సూచించింది. ఈ ఉద్యమాలలో పురోగామి శక్తులు రైతాంగ విప్లవోద్యమాలను నిర్మించడానికి గ్రామీణ ప్రాంతాలకు వెళ్లాలని

సూచించింది. మన పంథా, అభివృద్ధీ ప్రజా సంఘాలూ ప్రజా పోరాటాల గురించి 1973 డాక్యుమెంటు చేసిన సూచనలను మన ఎత్తుగడల పంథా మరింత సూటి పద్ధతిలో పునరుద్ఘాటించింది.

పట్టణ ప్రాంతాల ప్రాధాన్యతనూ కీలక రంగాలలో కార్మికుల మీద మన కృషి కేంద్రీకరించాలనీ వారి పోరాటాలను రైతాంగ సాయుధ పోరాటాలతో ముడిపెట్టాలనీ ఈ డాక్యుమెంటులు సరిగా నొక్కి చెప్పాయి. అలాగే విద్యార్థులూ యువతా మేధావులు మధ్య తరగతులలో పని మీద మనం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలనీ కూడా చెప్పింది. ఈ వైఖరి విద్యార్థి ఉద్యమంలోనూ సింగరేణి బొగ్గు గనులలోనూ కార్మికోద్యమంలోనూ ఆ తరువాత హైదరాబాద్‌లో కార్మిక వర్గంలోనూ ఒక పెద్ద ముందడుగు.

మనం సాయుధ రైతాంగ పోరాటాలకు సరిగానే ప్రాధాన్యత ఇచ్చి, పట్టణోద్యమం నిర్మించినప్పటికీ పట్టణ పనికి స్పెషలైజ్ చెయ్యడానికి నాయకత్వాన్ని కేటాయించడంలో మనం విఫలమయ్యాం. దీని ఫలితంగా, 1984కు ముందు పట్టణోద్యమాలలో అనేక మంది ఆర్గనైజర్లూ పీఆర్‌లూ పని చేసినప్పటికీ, మన దీర్ఘకాల, తక్షణ ప్రాధాన్యతల సమన్వయించే విధంగా మన శక్తులను తగిన విధంగా కేటాయించలేదు. పీ ఎండ్ టీలో, రైల్వే, ఆర్‌టీసీలలో అనేక మందితో పరిచయాలు వచ్చినప్పటికీ కొద్ది కాలం పాటు పని చెయ్యడానికి కొద్ది మంది కామ్రేడ్‌లను కేటాయించాం. సత్వర ఫలితాలు రాలేదన్న పేరుతోనూ ఆర్గనైజర్లు కొరవగా ఉన్నారన్న దానితోనూ లేదా వేరే అవసరాలతోనూ వాళ్లను ఉపసంహరించుకున్నాం.

1980 నాటి మన ఎత్తుగడల పంథాలో, మనం నూతన కార్మిక సంఘాలను సంఘటితం చెయ్యరాదనీ అప్పటి వరకూ చేసిన కృషి ఫలితంగా 1981లోనే సికాసను నెలకొల్పవలసి వచ్చింది. మన ఆచరణ ఎంతో స్పాంటేనియస్‌గా ఉంది. అయినప్పటికీ మనం సింగరేణి, హైదరాబాద్, విశాఖపట్నం, వరంగల్ మొదలయిన ప్రాంతాలలో దశాబ్ద కాల అనుభవం ఉంది. మెజారిటీ సభ్యులు ఉన్న యూనియన్లలో మనం చేరడం అవసరమనీ, అంతే కాకుండా మనం నాయకత్వం కోసం పోరాడాలనీ, నిర్మాణాలలో కొన్ని రకాల వాటిలో నూతన సంఘాలు నిర్మించాలనీ, నూతన కార్మిక సంఘాల నిర్మాణం పట్ల మనం వ్యతిరేకంగా ఉండకూడదనీ ఈ అనుభవం తెలియజెప్పింది. పీ ఎండ్ టీ, రైల్వే, ఆర్‌టీసీ, ఉపాధ్యాయుల రంగం, ప్రభుత్వ ఉద్యోగులూ, పోలీసులూ, సైనిక, ఇతర రంగాలలో మాత్రమే మనం సుదీర్ఘ కాలం పాటు ఇతర యూనియన్లలో పని చెయ్యవలసి ఉంటుంది.

దశాబ్ద కాలంలో సికాస ఇచ్చిన పిలుపులకు కార్మికులు శత్రు తీవ్ర నిర్బంధాన్ని ధిక్కరిస్తూ భారీ ఎత్తున కదిలారు. అయితే మనం నిర్వహించిన పోరాటాలూ, నిర్మాణ రూపాలూ కార్మిక సంఘ చట్రంలో నిజంగా ఇమడవని అనుభవం చూస్తే అర్థం అవుతుంది. మన రాజకీయాలతో మన నాయకత్వంలోనడిచే కార్మిక సంఘాల గురించి మాత్రమే ఆలోచించడంతో శత్రు నిర్బంధం వచ్చినప్పుడు కార్మికులకు దూరమయ్యాం.

లీగల్ అవకాశాలను వినియోగించుకుని, ఎంత మాత్రం బహిర్గతం కాని శక్తులతో కార్మికులను పెద్ద ఎత్తున సమీకరించి ఉండవలసింది. లేదా అవసరమైన చోట్ల ఇతర యూనియన్లలో చేరి పని చెయ్యవలసింది.

రహస్య పార్టీ నిర్మాణం గురించి మన ఎత్తుగడల పంథా నొక్కి చెప్పింది. పట్టణాలూ

నగరాలూ శత్రువుకు బలమైన కేంద్రాలు కాబట్టి, స్థానిక నాయకత్వం బహిర్గతం కాకుండా పరిరక్షించుకోవడం, రహస్య యంత్రాంగాన్ని పరిరక్షించుకోవడం చాలా అవసరం.

శ్రేణులకు తగినంత రాజకీయ నిర్మాణ శిక్షణ లేదు. ఆర్థిక వాద ధోరణులు ఉన్నాయి. రహస్య నిర్మాణానికి ఇబ్బందికరమైన పోరాట రూపాలను అవలంబించాం. నిర్మాణ వ్యవస్థలో పొరలు సృష్టించాం. `టెక్' సూత్రాలు పాటించలేదు. దీర్ఘకాలిక ప్రజాయుద్ధంలో భాగంగా పట్టణోద్యమాన్ని నిర్వహించడం గురించి స్పష్టత లేదు. పట్టణోద్యమంలో స్పెషలైజ్ చెయ్యలేదు. దీంతో అధ్యయనం చెయ్యడంలోనూ నిర్ణయాలు తీసుకోవడంలోనూ స్పాంటేనిటీ ఏర్పడింది. లూజ్ రిక్రూట్‌మెంటు ఉంది. పై నుంచీ తగినంత తనిఖీ లేదు. గుణం కంటే సంఖ్యకు ప్రాధాన్యత ఇచ్చాం. మనం ఒక బలమైన స్థానిక నిర్మాణాన్ని ఏర్పరచలేకపోవడానికీ మన పార్టీ శక్తులు శత్రువుకు త్వరగా బహిర్గతం కావడానికీ ఇవి కొన్ని ముఖ్యమైన కారణాలు.

## 9వ కాంగ్రెస్, పార్టీ రాజకీయ, సైనిక పంథాను సుసంపన్నం చెయ్యడంలో దాని చారిత్రక ప్రాముఖ్యత

సిద్ధాంతపరంగా, రాజకీయాల పరంగా పరిణతి చెందిన పార్టీ ఆవిర్భావానికి – దశాబ్దాల ఉధృత వర్గపోరాటంలో తనను తాను రాటు దేల్చుకున్న ఒక కొత్త తరహా పార్టీ – 9వ కాంగ్రెస్ అద్దం పట్టింది.

పార్టీ డజనుకు పైగా రాష్ట్రాలలో నిర్మాణాలతో, ప్రజా గెరిల్లా సైన్యం – పి.జి.ఏ.– పలు డిపార్టుమెంట్లతో అఖిల భారత స్వభావాన్ని సంతరించుకుంది.

పార్టీ పంథా మరింత పటిష్టపడి ఇంకా సుసంపన్నమవడాన్ని 9వ కాంగ్రెస్ చవి చూసింది. 1970లో 8వ కాంగ్రెస్ రూపొందించిన పార్టీ మౌలిక పంథాకు దృఢంగా కట్టుబడి ఉంటూనే 9వ కాంగ్రెస్ అవసరమైన మార్పులు చేసింది. పలు సంవత్సరాల కాలంలో సంపాదించుకున్న సుసంపన్న అనుభవంపై ఆధారపడుతూ గత మూడు దశాబ్దాలలోని రాజకీయ పరిణామాలను గమనంలోకి తీసుకుంటూ అనేక భావనలను సుసంపన్నం చేసింది. అది విప్లవం యొక్క మూడు పనిముట్లు – పార్టీ, సైన్యం, ఐక్యసంఘటన – ను పోత పోసుకోవడంలోనూ, ఎత్తుగడల రూపకల్పనలోనూ కనబడిన మితవాద, అతివాద పెడ ధోరణులు రెంటితోనూ దృఢంగా పోరాడింది. ప్రజాసైన్యం, గెరిల్లాజోనులు, విముక్తి ప్రాంతాలు, విప్లవ ఐక్యసంఘటన భావనలకు సంబంధించి మరింత ఉన్నత స్థాయి అవగాహనను సాధించింది.

9వ కాంగ్రెస్ తద్వారా పై భావనలపై పీపుల్స్‌వార్ యొక్క 1995 ఏ.ఐ.ఎస్.సి., పార్టీ యూనిటీ యొక్క 1997 సెంట్రల్ కాన్ఫరెన్స్‌ల అవగాహనలోని లోపాలను సరిదిద్దింది. విప్లవం యొక్క మూడు పనిముట్లను పోత పోసుకోవడంలో పార్టీ నాయకత్వపు చైతన్యయుత పాత్ర గురించి నొక్కి చెప్పింది. తద్వారా నేడు దేశంలో కొనసాగుతున్న ప్రజాయుద్ధంలో కొత్త పుంతలు తొక్కడానికి నేపథ్యాన్ని సృష్టించింది.

కాంగ్రెస్ ప్రపంచ పరిస్థితిని, సామ్రాజ్యవాదపు సర్వతోముఖ సంక్షోభాన్ని, వర్తమాన ప్రపంచంలో పదునెక్కుతున్న మౌలిక వైరుధ్యాలను సరిగా విశ్లేషించింది. ప్రధాన వైరుధ్యాన్ని సరిగా అంచనా వేయడం ద్వారా ఈ వైరుధ్యాల గరిమనాభిని (ఫోకస్) సరిగా విశ్లేషించింది. రాజకీయ పరిస్థితి

గురించిన విశ్లేషణపై ఆధారపడుతూ కాంగ్రెస్ నేటి చారిత్రక తరుణంలో చేపట్టవలసిన కొత్త కర్తవ్యాలను గుర్తించింది.

నేటి అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం ఎదుర్కొంటున్న కొత్త ఇంటర్నేషనల్ ఏర్పాటు, కార్మికవర్గ మార్గదర్శక సిద్ధాంతం, పెట్టుబడిదారీ విధాన సార్వత్రిక సంక్షోభం, ప్రపంచంపై దాని ప్రభావం, ప్రధాన వైరుధ్యం, యుద్ధ ప్రమాదం, నేటి శక స్వభావాన్ని గురించిన అంచనా, జాతి విముక్తి పోరాటాల ప్రాధాన్యత, ప్రపంచ సోషలిస్టు విప్లవంలోని రెండు ప్రవంతులను ఏకం చేయాల్సిన అవసరం, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో రివిజనిజం ప్రమాదం వంటి సిద్ధాంత-రాజకీయ సమస్యలను చర్చించింది. ఆ విధంగా కాంగ్రెస్ వర్తమాన ప్రపంచ పరిస్థితి, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికి సంబంధించిన పై సమస్యలపై పార్టీ అవగాహనను సుసంపన్నం చేసింది, స్పష్టమైన కార్మికవర్గ దృక్పథాన్ని అవలంభించింది.

ఈ కాంగ్రెస్, భారత కమ్యూనిస్టు పార్టీ (మా-లె) సంప్రదాయానికి చెందిన ప్రధాన విప్లవశక్తుల విలీనం నేపథ్యంలో జరిగింది అన్న పరిస్థితులలోనే దాని చారిత్రక ప్రాధాన్యత ఉంది. భా.క.పా. (మా-లె)(పీపుల్స్‌వార్), భా.క.పా. (మా-లె)(పార్టీ యూనిటీ)లు 1998 ఆగస్టులో విలీనమైన తర్వాత, ఇతర భా.క.పా.(మా-లె) నిర్మాణాల నుండి చీలిపోయిన గ్రూపులు కొన్ని, కొందరు వ్యక్తులు మన పార్టీలో విలీనమవడంతో 1969 ఏప్రిల్‌లో ఏర్పడిన భా.క.పా.(మా-లె) నుండి పుట్టుకొచ్చిన నిజమైన విప్లవశక్తుల ఏకీకరణ చాలామేరకు పూర్తయిందని మనం చెప్పవచ్చు.

ప్రజాయుద్ధాన్ని ఉధృతం చేసి, దేశంలోని ఇతర ప్రాంతాలకు దాన్ని విస్తరింపజేయాలని కాంగ్రెస్ దృఢంగా తీర్మానించింది. విముక్తి ప్రాంతాలను నెలకొల్పడానికి శాయశక్తులా కృషి చేయాలని యావత్తు పార్టీకి పిలుపునిచ్చింది. దాని సాధనకు నిర్దిష్ట ప్రణాళికలను రూపొందించింది. దేశంలో నడుస్తున్న జాతి విముక్తి పోరాటాలతో సమన్వయ సాధనకు, చిత్తశుద్ధితో కమ్యూనిస్టు విప్లవకారుల ఏకీకరణ కర్తవ్యంతో ముందుకు పోవడానికి తన దృఢ సంకల్పాన్ని వ్యక్తం చేసింది. రాష్ట్ర, కేంద్ర స్థాయిలలో ప్రధాన రాజకీయ ప్రాముఖ్యత గల సమస్యలలో రాజకీయంగా ప్రమేయం కల్పించుకోవాల్సిన అవసరాన్ని కూడా అది గుర్తించింది. ఒక సర్వ సమగ్ర దిద్దుబాటు ఉద్యమం ద్వారా వివిధ కార్మికవర్గేతర ధోరణులను తననుండి తుడిచివేసుకొని, తద్వారా పార్టీని శ్రామికవర్గీకరించి, దానిని తన ముందున్న బృహత్తర కర్తవ్యాల అమలుకు తగిన దానినిగా చేసుకోవాలని పార్టీకి పిలుపునిచ్చింది.

## తొమ్మిదో కాంగ్రెస్ గుర్తించిన లోపాలు

ఇవన్నీ అనుకూల విజయాలయితే, ఐక్య పీపుల్స్‌వార్‌లో మునుపటి రెండు పార్టీలలో అనేక లోపాలు ఉన్నాయి. ఆయా పార్టీల విప్లవ ఆచరణలో కొన్ని తీవ్ర పొరపాట్లు ఉన్నాయి.

మొట్టమొదటగా, మనం పీఆర్‌ల కోర్, పార్ట్ టైం పీఎంల విశాల యంత్రాంగం ఉన్న ఒక బలమైన పార్టీని నిర్మించలేకపోయాం. మునుపటి పీయూలో పార్టీ కమిటీలలో సయితం వృత్తిపరతత్వం లేదు. దీంతో ఉద్యమ వేగం కుంటుపడింది. పార్టీలో లీగలిజానికి దారి తీసింది.

రెండోది, మునుపటి పీపుల్స్‌వార్‌లో మనం సాయుధ గెరిల్లా దళాలు ఏర్పరచి, ప్లాటూన్‌లూ స్పెషల్ దళాలూ ఏర్పరచినప్పటికీ, భారత పరిస్థితులలో ప్రజా సైన్యాన్ని ఎలా నిర్మించాలన్న

దాని గురించి మనకు సరైన అవగాహన లేదు. చైనాలో మాదిరిగా కాక, భారత పరిస్థితులలో సైన్యాన్ని ఏమీ లేని దాని నుంచీ ప్రారంభించాలి. మునుపటి పీయూ వృత్తిపర పునాది మీద రెగ్యులర్ దళాలను నిర్మించడం అన్న కర్తవ్యం మీద కేంద్రీకరించలేదు. తాత్కాలిక, లేదా శాశ్వత స్వభావంతో దళాలు నిర్మించింది. మరో పక్క, మునుపటి పీపుల్స్‌వార్ అన్ని దళాలనూ ప్లాటూన్‌లనూ శాశ్వత పునాది మీద నిర్మించింది. సకాలంలో సైనికాన్ని విడదీసి నిర్మాణ దళాలను నిర్మించడంలోనూ . ఒక సమర్థవంతమైన కేంద్రీకృత కమాండ్‌ను నిర్మించడంలోనూ విఫలమయ్యింది. దీంతో ఒక కేంద్రీకృత కమాండ్ కింద ప్రజా గెరిల్లా సైన్యం పెరుగుదల కుంటుబడింది.

మూడోది, ప్రజాయుద్ధ స్థాయికి అనుగుణంగా ప్రజల ప్రజాస్వామిక అధికార అంగాలు నిర్మించలేకపోయాం. ప్రజాధికార అంగాలు నెలకొల్పడానికి పరిస్థితులు పరిపక్వం అయిన ఎన్‌టీ డీకే గెరిల్లా జోన్‌లలో మునుపటి పీపుల్స్‌వార్ ఈ కర్తవ్యాన్ని పాక్షికంగా మాత్రమే నిర్వర్తించగలిగింది. వందలాది గ్రామాలలో భూస్వామ్య శక్తుల పాత అధికారాన్ని కూలదోసింది. రాజ్యం ఎంతగానో బలహీనపడింది. కానీ దాని ద్వారా ఏర్పడిన ఖాళీలో ప్రజల నూతన అధికారాన్ని నింపలేకపోయాం. గెరిల్లా జోన్‌లను తయారు చేస్తున్న దశలో కూడా రాజకీయాధికార అంగాలు నెలకొల్పుకోవడానికి ప్రజల చైతన్యం, సంసిద్ధతా లేదు. దీంతో ఆర్థికవాదానికీ ఉద్యమంలో సంస్కరణవాదానికీ దారి తీసింది.

నాలుగోది, శత్రు ఎత్తుగడల దాడులనూ సంస్కరణా కార్యక్రమాలనూ మొదలయిన వాటిని ఎదుర్కోవడానికి సకాలంలో తగిన ఎత్తుగడలను రూపొందించలేకపోయాం. వాస్తవంగా జరుగుతున్న మార్పుల గురించిన నిర్దిష్ట అధ్యయనం లేకపోవడం, సకాలంలో తగిన పథకాలు రూపొందించకపోవడం వల్లనూ మన ప్లానింగుకూ వాస్తవ అవసరాలకూ మధ్య దూరం ఏర్పడింది. బలగాల మోహరింపులో మనం వెసులుబాటుతో లేం. శత్రు భారీ దాడుల దృష్ట్యా, కొన్ని ప్రాంతాల నుంచీ మన శక్తులను తాత్కాలికంగా వెనక్కి తీసుకునే ఎత్తుగడలు అవలంబించడంలో విఫలమయ్యాం. రాజకీయ తీర్మానంలో పేర్కొన్న కర్తవ్యాల వెలుగులో పట్టణ ప్రాంతాలలో ఎత్తుగడల నినాదాలను అమలు చెయ్యలేకపోయాం.

ఐదోది, అభివృద్ధి చెందుతున్న, మారుతున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని పట్టణ పనికి అవసరమైన పర్స్‌పెక్టివ్ విధానాన్నీ పని పద్ధతులనూ పెంపొందించలేకపోయాం. దీని వల్ల మనం నిర్బంధంలో పెద్ద ఎత్తున కాడర్‌లను కోల్పోయాం. ఇతర ప్రాంతాలలో మన శక్తులను వినియోగించుకోలేకపోయాం.

చివరిగా, దేశంలో వివిధ ప్రాంతాలలో అనేక ప్రజా పోరాటాలు ఉన్నప్పటికీ, ఈ ప్రజా పోరాటాలను ఒక రాజకీయ స్వభావాన్ని ఇవ్వడంలోనూ వాటిని జరుగుతున్న ప్రజా యుద్ధానికి సమర్థవంతంగా ముడి పెట్టడంలోనూ మొత్తం మీద ఒక వైఫల్యం ఉంది. పరిమిత సభ్యత్వంతో ప్రజాసంఘాలకు ప్రజా స్వభావం లేకుండా పోయింది. మునుపటి పీయూ విషయంలో లీగల్ ఉద్యమాలకు ఉన్న అవకాశాల మీద అతిగా నొక్కి చెప్పారు. పార్టీనీ సాయుధ పోరాటాన్నీ నిర్మించడం కంటే లీగల్ ఉద్యమాలు నిర్మించడం మీద ఎక్కువ శ్రద్ధ పెట్టారు. మునుపటి పీయూ ప్రజా సంఘాలలో లీగలిజం ఒక ప్రముఖ ధోరణిగా ఆవిర్భవించింది. మునుపటి పీపుల్స్‌వార్‌లో అతి తీవ్ర నిర్బంధ పరిస్థితులలో ప్రజా ఉద్యమం నిర్మాణానికి సంబంధించి

కొన్ని లోపాలున్నాయి.

మూడు అద్భుత ఆయుధాలు - పార్టీ, ప్రజా సైన్యం, విప్లవకర ఐక్య సంఘటనలను నిర్మించడానికి అవలంబించిన విధానా మీదనూ ఆ ప్రకారం చేస్తున్న ఆచరణనూ పునాదిగా చేసుకుని మొత్తం మీద అంచనా వేసుకోవాలి.

గతాన్ని సమీక్షించిన తరువాత తొమ్మిదో కాంగ్రెస్ ఈ రకమైన పాఠాలు తీసుకుంది -

1.స్వల్ప కాల, దీర్ఘకాల పథకాలూ పర్స్‌పెక్టివ్‌లూ రూపొందించడానికీనూ నిర్దిష్ట వస్తుగత పరిస్థితులను అధ్యయనం చెయ్యడం కోసమూ మనం ఎల్లప్పుడూ మార్క్సిస్టు లెనినిస్టు సిద్ధాంతాన్ని మెలిస్కోపుగానూ మైక్రోస్కోపుగానూ వినియోగించుకోవాలి. సిద్ధాంతాన్నీ దానిని నిర్దిష్ట పరిస్థితులకు అన్వయించడాన్నీ నిర్లక్ష్యం చేస్తే మనం గుడ్డి మార్గంలో పడిపోతాం. మన దేశంలో ప్రజా సైన్యాన్ని నిర్మించడం విషయంలో ఇది ప్రస్ఫుటంగా ముందుకు వచ్చింది. సాధారణ సూత్రాలు వల్లె వేస్తే సరిపోదనీ మార్క్సిజం లెనినిజం మావోయిజాన్ని గ్రహించడం అన్నది నిజానికి అన్ని రంగాలలో విప్లవాన్ని పురోగమింప చేసే నిర్దిష్ట ఆచంణతో ముడిపడి ఉందనీ మన అనుభవం తెలియజెప్పింది.

2. ఎప్పటికప్పుడు అన్ని రంగాలలోనూ మన కర్తవ్యాలను రూపొందించడంలో విప్లవంలో మూడు అద్భుత ఆయుధాలను నిర్మించడం, పటిష్టం చెయ్యడం అన్న లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. పార్టీలో పై నుంచీ కింది స్థాయి వరకూ మన యావత్తు పనీ ఈ దృష్టితో ఉండాలి. ఈ ముఖ్యమైన కర్తవ్యాన్ని నిర్లక్ష్యం చెయ్యడం వల పార్టీ నిర్మాణం సాపేక్షికంగా బలహీనంగా ఉంది. సైన్యం ఒక కేంద్రీకృత కమాండ్ లేకుండా పిండ దశలో ఉండిపోయింది. ఐక్య సంఘటన కార్యక్రమం నిలిచిపోయింది. పై మూడు విప్లవాయుధాలను పటిష్టం చెయ్యకుండా, మనం ప్రజాయుద్ధాన్ని పురోగమింపచెయ్యలేం.

3. మన యావత్తు విప్లవ పనిలోనూ ప్రజా పంథాకు ఉన్న ప్రాధాన్యతను మన పార్టీ యావత్తు శ్రేణులకూ అర్థం చేయించాలి. నాయకత్వం మాత్రమే ఈ విషయం అర్థం చేసుకుంటేనో మన డాక్యుమెంటులూ సాహిత్యం, ఉపన్యాసాలలో దీనిని సూత్రాలుగా ప్రస్తావిస్తేనో సరిపోదు. రోజువారీ ఆచరణలో నిర్దిష్టంగా అన్వయించడం ద్వారానూ పార్టీలో కేంద్రీకృత ప్రజాస్వామ్యం రూపంలోనూ యావత్తు పార్టీ కాడర్ దీనిని గ్రహించాలి. ప్రజా పంథా నుంచీ పెడదోవ పడితే పార్ట్ టైం సెల్స్ నిర్మించడంలోనూ విశాల ప్రాతిపదికన ప్రజా సంఘాలు, ప్రజా ఉద్యమాలూ నిర్మించడంలోనూ నిర్మాణ రంగంలో ఐక్య సంఘటన ఏర్పరచడంలోనూ నిర్లక్ష్యానికి దారి తీస్తాయి. రాజకీయ సైద్ధాంతిక రంగాలలో ఒంటెత్తుపోకడకూ స్వీయాత్మకతకూ దారి తీస్తుంది. ప్రజలను సాయుధం చేసి ప్రజా మిలీషియా ఏర్పరచడంలో నిర్లక్ష్యం ఏర్పడుతుంది. సైనిక రంగంలో బలహీన సాయుధ శక్తీ బలహీన సాయుధ ప్రతిఘటనా ఉంటాయి.

4. మనం ఎల్లప్పుడూ `రాజకీయాలను ఆధిపత్యంలో ఉంచుకోవాలి'. మన యావత్తు కార్యక్రమానికీ రాజ్యాధికారం స్వాధీనం చేసుకోవడం లక్ష్యంగా ఉండాలి. విప్లవానికి మూడు సాధనాలను నిర్మించడంలో కానీ మన రోజువారీ ప్రజా పనిని నిర్వహించడంలో కానీ ప్రజా ఉద్యమాన్ని నిర్మించడంలో కానీ ఈ విషయం దృష్టిలో పెట్టుకోవాలి.

ఈ కేంద్ర కర్తవ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే ఇది ఉద్యమంలో ఆర్థికవాదానికి దారి తీస్తుంది. ప్రజలను ప్రధానంగా సంస్కరణవాద ఆచరణకు పరిమితం చేస్తుంది.

5. పార్టీ రూపొందించిన ముఖ్యమైన కర్తవ్యాలను నెరవేర్చడంలో ఎప్పటికప్పుడు ప్రత్యేక కాంపెయిన్‌లూ సమయబద్ధ పథకాలూ ఉండాలి. ఇటువంటి ప్రత్యేక పథకం లేకుండా నాయకత్వ ప్రత్యక్ష పర్యవేక్షణ కింద పార్టీ సభ్యత్వంలో, ప్రజా మిలీషియాలో ప్రజా రాజకీయాదికార అంగాలలో శత్రు బలగాలకు వ్యతిరేక ప్రతి దాడులలో పెడధోరణుల దిద్దుబాటులో గుణాత్మక మెరుగుదల సాధ్యం కాదు. నాయకత్వం పూర్తిగా కింది స్థాయికి వెళ్లి పరిస్థితిని నిర్దిష్టంగా అధ్యయనం చేసి అవసరాలకు అనుగుణంగా కాంపెయిన్‌లు నిర్వహించాలి. పథకాలనూ కాంపెయిన్‌ల సమీక్షలను క్రమబద్ధంగా నిర్వహించాలి.

6. ప్రజాయుద్ధ పురోగమన క్రమంలో మారుతున్న పరిస్థితులను అధ్యయనం చెయ్యడానికీ తగిన ఎత్తుగడలనూ కర్తవ్యాలనూ ఎప్పటికప్పుడు రూపొందించుకోవడానికీ పార్టీ నాయకత్వం తనకు తాను శిక్షణనిచ్చుకుంటూ యావత్తు పార్టీకీ కూడా ఇవ్వాలి. పరిస్థితిలో మార్పులు విశ్లేషించకపోతే సాత్వికతకు దారి తీస్తుంది. చొరవ కోల్పోతాం. శత్రు ఎత్తుగడలలో మార్పులను అంచనా వెయ్యడంలో ఆలస్యం చేస్తే మన వైపు భారీ నష్టాలకు దారి తీస్తుంది. శత్రువుకు పై చెయ్యి వస్తుంది. రాజకీయ పిలుపులూ విధానాలను సకాలంలో రూపొందించుకోవాలి.

7. పరిసర సమాజ ప్రభావం, పార్టీలోకీ సాయుధ బలగాలలోకీ నిరంతరం చేరే కార్మికవర్గేతర వర్గాల ప్రభావం వల్ల పార్టీలోనూ ఉద్యమంలోనూ ఏర్పడే అన్యవర్గ సైద్ధాంతిక రాజకీయ పెడధోరణుల ప్రమాదం పట్ల మనం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి. సమయబద్ధ కాంపెయిన్‌లలో దిద్దుబాటును నిరంతరం చేపట్టాలి. పార్టీలోనూ ప్రజల ముందూ కూడా విమర్శా ఆత్మ విమర్శా నిరంతరం చేపట్టాలి. పార్టీ నాయకత్వం కాడర్‌కూ యావత్తు పార్టీకీ ప్రజలకూ జవాబుదారీగా ఉండాలి.

8. పార్టీ కమిటీలు ఆయా స్థాయిలలో పార్టీకీ ఉద్యమానికీ నిజమైన నాయకత్వం అందించాలి. నాయకత్వం అందించడంలోనూ ఉద్యమంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడంలోనూ నైపుణ్యం, కళా సంపాదించాలి. సమర్థవంతమైన విప్లవ వారసులకు శిక్షణనివ్వాలి. అన్ని స్థాయిలలో నాయకత్వ కొనసాగింపూ సమిష్టి పని విధానం ప్రోత్సహించాలి. నాయకత్వ పార్టీ కమిటీలు స్పాంటేనిటీ ప్రమాదంలో పడకుండా తమ్ము తాము రక్షించుకోవాలి. తగిన విధంగా ప్లాను చేసుకోవాలి.

# 3వ భాగం

# సిసి విస్తృత సమావేశం నుంచి సిపిఐ (మావోయిస్టు) ఏర్పడే వరకూ

# [2001 ఏప్రిల్ నుంచి 2004 సెప్టెంబర్]

తొమ్మిదవ కాంగ్రెస్ ఎంఎల్ఎం వెలుగులో గత ఆచరణను సమీక్షించి గుణపాఠాలను తీసుకున్నది. అది అంతర్జాతీయ, దేశీయ పరిస్థితిని, స్వీయాత్మక శక్తుల స్థితిని, వివిధ ప్రాంతాలలో పరిస్థితిని, శత్రు ఎత్తుగడలను పరిగణనలోకి తీసుకొని, దేశంలో ప్రజాయుద్ధాన్ని పురోగమింపజేయడం కోసం సైద్ధాంతిక-రాజకీయ-నిర్మాణ-సైనికపరమైన తక్షణ కర్తవ్యాలను రూపొందించింది.

కాంగ్రెస్‌లో సుసంపన్నమైన అవగాహన, అది చేపట్టిన కర్తవ్యాలపై ఆధారపడి సిసి విస్తృత సమావేశం, సిసి, పిబి, ఆర్‌బి, మూడు సబ్‌కమిటీలు గత నాలుగు సంవత్సరాలలో పార్టీ, సైన్యం, ఐక్యసంఘటనకు సంబంధించిన అన్ని ముఖ్యమైన రాజకీయ-సైనిక-నిర్మాణపరమైన నిర్ణయాలు, కర్తవ్యాలను చేపట్టాయి. వివిధ ప్రాంతాలకు సంబంధించిన పర్‌స్పెక్టివ్‌లను, కర్తవ్యాలను, కాంపెయిన్లను, ప్లాన్‌లను రూపొందించాయి. గత నాలుగు సంవత్సరాలలో చేపట్టిన తీసుకున్న నిర్ణయాలు :

1. పిబి, సిఎంసి, ఆర్‌బిలు, సిపిబి, ప్రజా సంఘాల సబ్‌కమిటీ, కేంద్ర మహిళా సబ్‌కమిటీ, స్కోప్‌ల నిర్మాణం, కేంద్ర రీజియన్‌లో మిలిటరీ కమిషన్‌ల, కమాండ్ల, కొన్ని డిపార్ట్‌మెంట్ల నిర్మాణం, తొమ్మిదవ కాంగ్రెస్ ఆమోదించిన డాక్యుమెంట్లపై పార్టీ అంతటా ఎడ్యుకేషన్ క్యాంపెయిన్ చేపట్టడం, పార్టీ పంథా చుట్టూ యావత్తు పార్టీని ఐక్యపరచడం, పార్టీ అంతటా దిద్దుబాటు కాంపెయిన్ నిర్వహించడం, పార్టీని సైద్ధాంతికంగా, రాజకీయంగా బలోపేతం చేయడం,

2. పిజిఏను బలోపేతం చేసి విస్తరించడం, పిజిఏను పిఎల్ఏగా, గెరిల్లా జోన్లను విముక్తి ప్రాంతాలుగా మార్చే కర్తవ్యంతో గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేయడం, శత్రు దాడిని ఓడించడం,

3. విముక్తి ప్రాంతాలను నిర్మించే క్రమంలో భాగంగా గెరిల్లా బేస్‌ల నిర్మించడం,

4. నూతన పర్‌స్పెక్టివ్ జోన్లను విస్తరించి అభివృద్ధి చేయడం,

5. పార్టీని సంఘటితం చేసి విస్తరించడం,

6. కార్మిక వర్గంలో, పట్టణ ప్రాంతాలలో మన పనిపై పర్‌స్పెక్టివ్‌ను తయారు చేయడం,

పట్టణ ఉద్యమాన్ని అభివృద్ధి చేయడం,

7. ప్రజా సంఘాలను సంఘటితం చేసి విస్తరించడం, వివిధ రూపాలలో ఐక్యసంఘటనను నిర్మించడం, రాజకీయ, ఎత్తుగడలపరమైన నినాదాలపై విశాల ప్రజారాశులను రాజకీయంగా సమీకరించడం,

8. నిజమైన మావోయిస్టు విప్లవకారుల ఐక్యత, మొదలైనవి.

ఎంఎల్ఎంపై, తొమ్మిదవ కాంగ్రెస్ అందించిన మార్గదర్శకత్వంపై ఆధారపడి గత నాలుగు సంవత్సరాల నిర్ణయాలను, ఆచరణను సమీక్షించుకుందాం. తద్వారా మన పార్టీ నాయకత్వం కింద పిజిఏను బలోపేతం చేస్తూ, దానిని పిఎల్ఏగా మార్చుతూ, విముక్తి ప్రాంతాలను నిర్మిస్తూ, బలమైన ఐక్యసంఘటనను నిర్మిస్తూ మన ప్రజా యుద్ధంలో మరింత పురోగతిని సాధించగలం.

## ప్రజాయుద్ధాన్ని విజయవంతంగా నడిపేందుకు పార్టీని బలోపేతం చేయడం

మన పార్టీ తొమ్మిదవ కాంగ్రెస్ ప్రపంచ విప్లవంలో అంతర్భాగంగా మన దేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని నడపడం కోసం, మన పార్టీని అభివృద్ధి చేయడం కోసం దానిని సమర్థవంతమైన, కార్మికవర్గ అగ్రగామి సంస్థగా బలమైన పునాదులతో నిర్మించే లక్ష్యంతో గతానికి సంబంధించిన ఒక చారిత్రకమైన సమీక్ష చేసింది. మన పార్టీ కాంగ్రెస్ రూపొందించిన లక్ష్యాలను సాధించే లక్ష్యంతో కాంగ్రెస్ అనంతర కాలమంతటా ప్రజలకు, పిజిఏకూ నాయకత్వం అందించింది.

నూతన పరిస్థితిలో నూతన సవాళ్లను అది ఎదుర్కొంది. ఈ సవాళ్లను ఎదుర్కొంటూ మన పార్టీ నూతన అనుభవాలను సాధించింది. నిర్ణీత కర్తవ్యాలను నెరవేర్చడంలో ముఖ్యమైన విజయాలు సాధించినప్పటికీ, కొన్ని ముఖ్యమైన వైఫల్యాలు కూడా ఉన్నాయి. అయితే విజయాలే ప్రధానం.

ఎంసిసిఐతో ఐక్యతను సాధించడం, గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేయడం, మన పార్టీ నాయకత్వాన పిజిఏను బలోపేతం చేయడం, విముక్తి ప్రాంతాలను నిర్మించడంలో భాగంగా డికెలోనూ, ఏఓబిలోనూ కొన్ని కొన్ని చోట్ల ప్రజా రాజకీయాధికార అంగాలను నిర్మించడం - ఈ మూడు విజయాలు భారత విప్లవోద్యమ చరిత్రలో గొప్ప ప్రాముఖ్యత కలిగినవి. భవిష్యత్తులో విప్లవ అభివృద్ధిపై వీటి ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుంది. కాంగ్రెస్ చేపట్టిన కర్తవ్యాలను, సిసి రూపొందించిన ఎత్తుగడలను నెరవేర్చడం కోసం సైద్ధాంతికంగా, రాజకీయంగా, సైనికంగా, నిర్మాణపరంగా మనం చేసిన కృషి ఫలితమే ఈ విజయాలు.

మన ప్రధాన వైఫల్యాలు ఇవి. సకాలంలో నిర్దిష్ట పరిస్థితిని నిర్దిష్టంగా విశ్లేషించడం, సరైన ఎత్తుగడలను రూపొందించడం, మన బలగాలను రక్షించుకోవడం, పట్టణ పరెస్పెక్టివ్‌కు

అనుగుణంగా పట్టణ ఉద్యమానికి బలమైన పునాదులు వేసి అభివృద్ధి చేయడం, విశాల ప్రజారాశులను సమరశీలమైన, శక్తివంతమైన, విస్తృతమైన ప్రజాస్వామిక ఉద్యమాలలోకి, వర్గ పోరాటాలలోకి రాజకీయంగా సమీకరించడం, తద్వారా పార్టీ ప్రజాపునాదిని పెంచడంలో మన ప్రధాన వైఫల్యాలు తొమ్మిదవ కాంగ్రెస్ రూపొందించిన లక్ష్యాలను నెరవేర్చడంలో అడ్డంకి అయ్యాయి. దేశంలో ప్రజాయుద్ధాన్ని సరిగ్గా అభివృద్ధి చేయడంలో ఇవి నెగిటివ్ ప్రభావాన్ని వేశాయి. ఇవి సకాలంలో నిర్దిష్ట పరిస్థితిని నిర్దిష్టంగా విశ్లేషించడం, అందుకు అనుగుణంగా ఎత్తుగడలను రూపొందించడంలో వైఫల్యం వల్ల, పార్టీ విధానాలను, కర్తవ్యాలను, ఎత్తుగడలను నిజమైన అర్థంలో అవగాహన చేసుకోవడంలో వైఫల్యం వల్ల, ఈ అవగాహనను దృఢంగా, సృజనాత్మకంగా తగిన పని పద్ధతులను అనుసరించి అమలు చేయకపోవడం వల్ల కలిగిన ఫలితమే. ఫలితంగా, చివరికి మనం తీవ్రంగా నష్టాలను చవిచూశాం. ఎన్‌టి, ఏపి ఉద్యమం ఆటులోకి వెళ్లింది.

ప్రస్తుతం, కాంగ్రెస్ అనంతరం మన పార్టీ విప్లవాచరణను ఎంఎల్ఎం వెలుగులో విమర్శనాత్మకంగా విశ్లేషిద్దాం. తద్వారా గుణపాఠాలను తీసుకొని, పార్టీని భారత విప్లవాన్ని విజయవంతంగా నడిపే ఒక సమర్థవంతమైన కార్మికవర్గ పార్టీగా బలోపేతం చేద్దాం. ఇందుకోసం ఈ కింది అంశాలను సమీక్షించాలి.

## 1. పార్టీ కమిటీలను పటిష్టం చేయడం

కాంగ్రెస్ నిర్ణయించిన ఉన్నతమైన రాజకీయ-సైనిక-నిర్మాణ కర్తవ్యాల పరిపూర్తి కోసం, ఆ లక్ష్యాలను సాధించడం కోసం సమర్థవంతమైన పార్టీ నాయకత్వాన్ని అందించడం కోసం మనం ఒక పెద్ద సిసిని, ఒక పిబిని, సిఎంసిని, ఆర్‌బిలను, సెంట్రల్ పబ్లిషింగ్ బ్యూరోను, కేంద్ర సబ్‌కమిటీలను ఏర్పరచుకున్నాం. అదే విధంగా, సెంట్రల్ రీజియన్‌లోనూ, బిజెలోనూ రాష్ట్ర/స్పెషల్ జోనల్ కమిటీలలోకి సాపేక్షికంగా ఎక్కువ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ రాష్ట్రాలు/ స్పెషల్ జోన్‌లలో రాష్ట్ర స్థాయిలో సెక్రటేరియట్లు, మిలిటరీ కమీషన్లు, రీజియన్/సబ్‌జోన్ స్థాయిలో మిలిటరీ కమాండ్లు నిర్మించుకున్నాం. సెంట్రల్ రీజియన్‌లోని రెండు రాష్ట్రాలలో విద్య కోసం సబ్‌కమిటీలు ఏర్పడ్డాయి.

మన పార్టీ చరిత్రలో మొట్టమొదటిగా ఒక ప్రత్యేక పరిధిలో ప్రత్యేక అధ్యయనం కోసం కేంద్ర, రాష్ట్ర స్థాయిలలో ప్రత్యేక పార్టీ కమిటీలను ఏర్పరచడం ద్వారా, ఒకే పార్టీ కమిటీ సైన్యాన్ని, ప్రజా సంఘాలను, వివిధ ఫ్రంటులను చూసే పరిస్థితిని అధిగమించడం మొదలుపెట్టాం. కాంగ్రెస్ సన్నాహాలలో భాగంగా వివిధ కాన్ఫరెన్స్‌లను జరిపే క్రమంలో ఈ నిర్మాణాలను ఏర్పరచడం ఆరంభమయ్యింది. అనంతరం పార్టీని పటిష్టం చేసే ప్రక్రియ భాగంగా వీటి అభివృద్ధి కొనసాగింది. తొలిసారిగా వాటిని మన పార్టీకి సంబంధించిన సమిష్టి టీములుగా అభివృద్ధి చేయడం మొదలైంది.

కేంద్ర, రాష్ట్ర కమిటీలను, కమీషన్లను, కమాండ్లను, డిపార్ట్‌మెంట్లు మొదలైన వాటిని బలమైన సమిష్టి నాయకత్వంగా లేదా కమాండింగ్ టీములుగా సంఘటితం చేయడం కోసం,

సంబంధిత రంగంలో ప్రత్యేక అధ్యయనం చేపట్టాలని, ప్రతి బాడీలోనూ తగిన పనిపద్ధతులు రూపొందించాలని, ప్రతి ఫంటుకూ ఉన్నత/సంబంధిత స్థాయి కమిటి నాయకత్వాన్ని నేరుగా అందించి నిర్దిష్ట పరిస్థితికి అన్వయించాలని, ఉద్యమంపై ప్రత్యక్ష అనుభవం, పట్టు సాధించడం కోసం 'ప్రజల నుంచి ప్రజల వద్దకు' అనే ప్రజాపంథా సూత్రాన్ని అన్వయించాలని, అవసరమైన చోట బాడీలలోకి నూతన సభ్యులను తీసుకోవాలని మనం నిర్ణయించాం. కాని, ఎన్‌టి, ఏపిలలో, రెండు మూడు సంవత్సరాలలో తీవ్రమైన నిర్బంధం, నష్టాల కారణంగా, ఎస్‌సి/ఎస్‌జడ్‌సిలను చిన్నవిగా చేసి, ఎస్‌ఎంసిలను రీజినల్/సబ్‌జోనల్ కమాండ్లను రద్దు చేశాం. ప్రజా ఫ్రంటులు, వివిధ డిపార్ట్‌మెంట్ ఫ్రంటులకు సంబంధించిన నాయకత్వం టీములు చాలా వరకూ ఇప్పటికీ బాగా బలహీనంగా ఉన్నాయి. వాటిని తగిన విధంగా సంఘటితం చేయడంలో మనం విఫలమయ్యాం. స్కోప్‌ను పునర్వ్యవస్థీకరించడంలో కూడా విఫలమయ్యాం.

కాంగ్రెస్ అనంతర అనుభవాలను మనం సంక్షిప్తీకరించే క్రమంలో, పార్టీని బలోపేతం చేయడానికి తొమ్మిదవ కాంగ్రెస్ రూపొందించిన గైడ్‌లైన్లు సరియైనవేనని మనం చెప్పగలం. వివిధ స్థాయిలలో పార్టీ, సైన్యం నాయకత్వ టీములను సంఘటితం చేసి బలోపేతం చేయడంలో మొత్తం మీద పురోగతి ఉన్నప్పటికీ, ఎన్‌టి, ఏపిలలో మన పార్టీ, సైన్యం నాయకత్వ టీములు బలహీనపడ్డాయి. మనం డిపార్ట్‌మెంట్లను నిర్మించిన చోట అనుకూలమైన ఫలితాలు ఉన్నాయి. కాని, మొత్తం మీద అంచనా వేసుకుంటే, వివిధ డిపార్ట్‌మెంట్లకు తగినైన, తగినంత బలగాలను కేటాయించి వాటిని బలోపేతం చేయడం ఇప్పటికీ ఒక ముఖ్యమైన కర్తవ్యమే. పార్టీ, సైన్యం, మాస్ ఫ్రంటులకు సంబంధించిన నాయకత్వ టీములను, డిపార్ట్‌మెంట్లు అన్నింటినీ మరింత సంఘటితం చేయడం, అవసరమున్న చోట వాటిని నిర్మించడం లేదా విస్తరించడం మన ముందున్న తక్షణ కర్తవ్యం.

ఉద్యమ అవసరాలు, కర్తవ్యాలకు అనుగుణంగా కన్సాలిడేషన్‌లోనూ, ఫంక్షనింగ్‌లోనూ లోపాలకు ప్రధాన కారణాలు ఇవి. అధ్యయనంలో, నిర్దిష్ట పరిస్థితిపై నిర్దిష్ట విశ్లేషణలో, తగిన ఎత్తుగడలు రూపొందించడంలో, పొలిటికల్ స్కూల్‌ను నడపడంలో, వర్గ విశ్లేషణను పూర్తి చేయడం, పార్టీ పత్రికలను నడపడం, సమిష్టి పనివిధానం, వ్యక్తిగత బాధ్యత సూత్రాన్ని సృజనాత్మకంగా అమలు చేయడం, ప్రజల నుంచి ప్రజల వద్దకు సూత్రాన్ని సృజనాత్మకంగా అన్వయించడం, మన స్వీయాత్మక శక్తులను పరిరక్షించుకొని అభివృద్ధి చేయడానికి అనుగుణంగా ఎత్తుగడలను రూపొందించడంలో సిసి వైపు నుంచి స్పాంటేనిటీ, ఉదారవాదం. మన స్వీయాత్మక శక్తుల, నాయకత్వ టీముల వాసిలో అభివృద్ధికి అడ్డంకిగా ఉన్న ఈ బలహీనతలను మనం దిద్దుకోవలసి ఉంది.

మన పార్టీ ఐక్యతా కాంగ్రెస్ అనంతరం పార్టీ, సైన్యం, మాస్ ఫ్రంట్ల, వివిధ డిపార్ట్‌మెంట్లకు చెందిన మన స్వీయాత్మక శక్తులను, నాయకత్వ టీములను వాసిలోనూ రాసిలోనూ అభివృద్ధి చేసేందుకు గాను పైన పేర్కొన బలహీనతలను దిద్దుకోవడానికి మనం నిర్దిష్ట కార్యక్రమాన్ని రూపొందించుకోవాలి. దీంతో పాటు నూతన, పునాది వర్గాలతో కూడిన శక్తులతో నాయకత్వ

టీములను గ్రామస్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకూ మరింతగా విస్తరించాలి. ఉద్యమానికి బలమైన నాయకత్వాన్ని అందించేందుకు అన్ని కమిటీలలోకి, కమాండ్లలోకి, ఫ్రంట్లలోకి తగినంత మంది సభ్యులను తీసుకోవాలి. రాష్ట్ర కమిటీల నుంచి, ఏరియా కమిటీల వరకూ సెక్రటేరియట్‌లను అభివృద్ధి చేయాలి. అన్ని స్థాయిలలోనూ సమిష్టి టీం పనివిధానాన్ని మరింతగా బలోపేతం చేసి, తద్వారా వ్యక్తిగత పనివిధానాన్ని, పెత్తందారీతనాన్ని సరిదిద్దాలి. శత్రు బహుముఖ దాడి నుంచి నాయకత్వాన్ని రక్షించడం కోసం సరైన రహస్య పనిపద్ధతులు, టెక్ యంత్రాంగాన్ని అభివృద్ధి చేసుకోవాలి. సైద్ధాంతికంగా, రాజకీయంగా, సైనికంగా, నిర్మాణపరంగా నాయకత్వాన్ని సంఘటితం చేసి అభివృద్ధి చేసేందుకు కాలపరిమితితో కూడిన ప్రణాళికలు రూపొందించాలి. ఇందుకోసం మనం పొలిటికల్ స్కూల్‌ని పునరుద్ధరించి, పార్టీలో ఎడ్యుకేషన్‌ను అభివృద్ధి చేయాలి. మన పార్టీ వర్గ సంపుటిని, వర్గ స్వభావాన్ని రాబట్టుకోవడం కోసం మనం కార్మికవర్గ ఉద్యమాన్ని అభివృద్ధి చేయడం ఒక ప్రత్యేక కర్తవ్యంగా చేపట్టాలి. పట్టణ ఉద్యమ, ప్రజా సంఘాల పార్టీని, నాయకత్వాన్ని బలోపేతం చేయడంపై మన ప్రత్యేక శ్రద్ధ వహించాలి. బహిరంగ/లీగల్, రహస్య/చట్టవ్యతిరేక పనిని సమన్వయించడం కోసం సరైన పద్ధతులను, యంత్రాంగాన్ని మనం అభివృద్ధి చేయాలి.

## 2. సిసి ఫంక్షనింగ్

తొమ్మిదవ కాంగ్రెస్ సిసి పని విధానంలో లోపాలను సమీక్షించి, ఉద్యమ అవసరాలకు అనుగుణంగా పని విధానం అభివృద్ధి చేసేందుకు గాను దిద్దుబాటును చేపట్టమని దానికి సూచించింది. కేంద్ర కర్తవ్యాలను అమలు చేయడంలో, సామాజిక-ఆర్థిక-రాజకీయ పరిస్థితులను, శత్రు నిర్బంధం, ఉద్యమ స్థాయి మొదలైన వాటిని నిర్దిష్టంగా విశ్లేషించి తగిన ఎత్తుగడలను, తదితరములను చేపట్టడం గురించీ తలయెత్తిన లోపాలపై ఈ కాంగ్రెస్‌లో మనం లోతైన సమీక్ష చేసి, ఈ విధమైన పని శైలి, పని విధానంపై దిద్దుబాటు చేపట్టాలని నిర్ణయించాం. విప్లవాన్ని విజయవంతం చేయడానికి సైన్యం, ఐక్యసంఘటన అనే రెండు ఆయుధాలను నైపుణ్యంగా ఉపయోగించే సమర్థవంతమైన యోధునిగా పార్టీని అభివృద్ధిపరచడం కోసం, సిసి పని విధానాన్ని అభివృద్ధి చేయడం ఒక కీలకమైన అంశంగా గుర్తించడం వల్లనే మనం ఈ సమీక్షను చేపట్టాం.

తొమ్మిదవ కాంగ్రెస్ అనంతర కాలంలో కేంద్ర, ఇతర కర్తవ్యాలను అమలు చేయడంలో, కర్తవ్యాలను లేదా పథకంతో కూడిన కాలపరిమితితో కూడిన కాంపెయిన్లను నిర్వహించడంలో, సమిష్టి పని విధానంలో, కేంద్ర, రాష్ట్ర కమిటీల, కమీషన్ల, కమాండ్ల అభివృద్ధి పాజిటివ్‌గా ఉంది.

పార్టీలో అత్యున్నత స్థాయి కమిటీగా ఉన్న సిసి గత నాలుగు సంవత్సరాల ఆచరణకు సంబంధించిన అనుకూల, ప్రతికూల ఫలితాలకు ప్రధాన బాధ్యత వహిస్తోంది. అందువల్ల, సిసి ఫంక్షనింగ్‌లో బలహీనతలు, లోపాలకు చెందిన సైద్ధాంతిక, రాజకీయ మూలాలలోకి పోవడం, ప్రత్యేకించి విప్లవ యుద్ధాన్ని నడుపుతూ, దానిని పురోగమింపజేసే దాని పాత్ర రీత్యా తప్పనిసరి. ఈ పద్ధతి పార్టీ కమిటీల లోపాలను దిద్దుకోవడానికి కూడా తోడ్పడి, ఈ

కమిటీలను బలోపేతం చేస్తుంది.

**i)** అంతర్జాతీయ, దేశీయ పరిస్థితిలలోని రాజకీయ మార్పులకు స్పందించడం

మన కాంగ్రెస్ జరిగిన అతి కొద్ది కాలంలోనే సెప్టెంబర్ 11 సంఘటనలు చోటుచేసుకొన్నాయి. ఇవి మొత్తం ప్రపంచాన్ని కుదిపివేశాయి. ఊహించని పరిణామాలతో ప్రపంచ పరిస్థితిలో ఇవి చెప్పుకోదగిన మార్పును తీసుకొచ్చాయి. అమెరికా సామ్రాజ్యవాదులు కొన్ని ఇతర సామ్రాజ్యవాద శక్తులను, మూడవ ప్రపంచ దేశాలలో అనేక దళారీ ప్రభుత్వాలను సమీకరించి ఆఫ్ఘనిస్తాన్‌ను, తర్వాత ఇరాక్‌ను ఆక్రమించారు. టెర్రరిజంతో పోరాడే పేరుతో, అమెరికా, ఇతర సామ్రాజ్యవాద శక్తులు, మూడవ ప్రపంచంలోని ఇతర దళారులు విప్లవకర, ప్రజాస్వామిక ఉద్యమాలపై, జాతి విముక్తి పోరాటాలపై క్రూరమైన రాజ్య ఫాసిస్టు టెర్రర్ కాంపెయిన్‌తో ప్రపంచవ్యాప్తంగా విరుచుకుపడడం ఆరంభించాయి. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలపై ఎల్‌పిజి విధానాలను మరింత తీవ్రంగా రుద్దడంతో ప్రపంచ బ్యాంకు-అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ-ప్రపంచ వాణిజ్య సంస్థల, ఇతర సామ్రాజ్యవాద ఏజెన్సీల జోక్యం కొత్త స్థాయిలకు చేరుకుంది.

ప్రపంచవ్యాప్త కుట్రలో భాగంగా భారతదేశంలో కూడా పోటా వంటి ఫాసిస్టు చట్టాలను ప్రవేశపెట్టారు. జాతుల పోరాటాలు, విప్లవోద్యమాలు, వివిధ ప్రజాస్వామిక పోరాటాలను క్రూరంగా అణచివేశారు. ముస్లిం మైనారిటీలకు వ్యతిరేకంగా మతతత్వ ఫాసిస్టు దాడులనూ, హత్యాకాండనూ గుజరాత్‌లో, ఇంకా అనేక చోట్ల నిర్వహించారు. విప్లవోద్యమంపై దేశవ్యాప్త దాడిని తీవ్రతరం చేశారు. బిజెపి నాయకత్వంలోని ఎన్‌డిఏ పాలన కాలంలో సామ్రాజ్యవాద పెట్టుబడి ఆధిపత్యానికి ప్రతి రంగాన్నీ తెరచిపెట్టి ఎల్‌పిజి విధానాలను పెద్దఎత్తున అమలు చేశారు.

ఆంధ్రప్రదేశ్‌ను తమ సంస్కరణల అమలుకూ, విప్లవోద్యమంపై నిర్బంధానికి ప్రయోగశాలగా మార్చుకున్న ప్రపంచ బ్యాంకూ, సామ్రజ్యవాదులూ తమ నమ్మిన బంటైన చంద్రబాబు నాయుడి ద్వారా బహుముఖ దాడికి దిగారు. వందలాది మన కేడర్, నాయకత్వం, సానుభూతిపరులు బూటకపు ఎన్‌కౌంటర్లలో హత్యకు గురయ్యారు. సామ్రాజ్యవాద దాడి వలన వేలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు.

కేంద్రకమిటీ తరపున పొలిట్‌బ్యూరో వీటిలో చాలా పరిణామాలను విశ్లేషించి చేపట్టవలసిన రాజకీయ నిర్మాణ ఎత్తుగడలను పేర్కొంటూ సర్క్యులర్లను విడుదల చేసింది. ఈ పరిణామాలపై ఎప్పటికప్పుడు పత్రికా ప్రకటనలను విడుదల చేసింది. మన పార్టీ కమిటీలు, ప్రజాసంఘాలు వీటిలో అనేక సమస్యలపై ప్రజలను సమీకరించాయి. మనకు కొంత బలం ఉన్న రాష్ట్రాలలో ఈ సమస్యలపై రాజకీయ ఉద్యమాలను నిర్మించే ప్రయత్నాలు చేశాం. అఖిల భారత స్థాయిలో కొన్ని కేంద్రీకృత కార్యక్రమాలు తీసుకున్నాం. మనం అమెరికా సామ్రాజ్యవాదాన్ని ప్రపంచ ప్రజల నెం. 1 శత్రువుగా, సామ్రాజ్యవాద ప్రపంచీకరణ ప్రజావ్యతిరేక స్వభావాన్ని గురించీ, హిందూ ఫాసిజం నుంచి వచ్చే పెను ప్రమాదం గురించీ, ఆంధ్రప్రదేశ్‌లోని టిడిపి

ప్రభుత్వ ఫాసిస్టు, నిరంకుశ పరిపాలననూ ఎండగట్టాం. ఇదంతా మనవైపుకు కొందరు మిత్రలను తెచ్చిపెట్టగా, మొత్తంగా ప్రజల ముందు ప్రధాన శత్రువులను ఎండగట్టింది.

అయినప్పటికీ, పైన పేర్కొన్న నూతన పరిస్థితిలో ప్రజలను రాజకీయంగా సమీకరించడంలో, ప్రజలను సంఘటితం చేయడంలో, ప్రజలను పటిష్టం చేయడంలో, విశాల ప్రజారాశులలో మన సంబంధాలను విస్తరించి వారిని ప్రభావితం చేయడంలో, మన ప్రజా పునాదిని అభివృద్ధి చేయడంలో, నూతన పోరాట, నిర్మాణ రూపాలను చేపట్టడంలో, గెరిల్లా యుద్ధంలో మన ఎత్తుగడలను అభివృద్ధి చేయడంలో మన పార్టీలో తీవ్రమైన లోపాలు ఉన్నాయి. పొలిట్‌బ్యూరో పనివిధానంలోనూ, సమన్వయంలోనూ ఉన్న లోపాల వలన కొన్ని సమయాల్లో మనం వెంటనే సర్క్యులర్లను విడుదల చేసి పార్టీ మొత్తంగా పంపించలేకపోయాం. అలాగే కేంద్ర, రాష్ట్రస్థాయిలలో శక్తివంతమైన మిలిటెంట్ రాజకీయ ప్రజా ఉద్యమాలను నిర్మించలేకపోయాం. ప్రజాయుద్ధాన్ని పురోగమింపచేయడం కోసం ఈ రాజకీయ ప్రచారాన్నీ, ఆందోళననూ గెరిల్లా యుద్ధంతో శక్తివంతంగా మేళవించలేకపోయాం. ఈ బలహీనతలను అధిగమించడం ద్వారా మన ఎత్తుగడలలో మనం గొప్ప విజయాలను సాధించగలుగుతాం. ప్రజాయుద్ధంలో ప్రజల పాత్రను పెంపొందించగలుగుతాం.

**ii)** సకాలంలో ఉద్యమ సమస్యలను అధ్యయనం చేయడంలో, తీర్మానాలను అమలు చేయడంలో లోపాలు

మన తొమ్మిదవ కాంగ్రెస్ ఎన్‌టిలో మూడు ప్రధాన లోపాలను గుర్తించింది. అవి, సకాలంలో శత్రు ఎత్తుగడలలోని మార్పులను అంచనా కట్టడంలో, ప్రతిఎత్తుగడలను అవలంభించడంలో వైఫల్యం, సరియైన సమయంలో పిజిఏను నిర్మించడంలో వైఫల్యం, మన సాయుధ పోరాట ప్రాంతాలలో వర్గ సంబంధాలలోని మార్పులను నిర్దిష్టంగా అధ్యయనం చేసి, అందుకు అనుగుణంగా ఎత్తుగడలను అవలంభించడంలో వైఫల్యం. కాంగ్రెస్ అనంతరం ఈ లోపాలను సరిదిద్దుకునేందుకు మనం ప్రయత్నించాం. అయినప్పటికీ పరిస్థితిలో ఎటువంటి గుణాత్మకమైన మార్పును మనం తీసుకురాలేకపోయాం. వాస్తవానికి ఈ కాలంలో మనం మరిన్ని నష్టాలను చవి చూశాం. ఈ కారణంగా, పరిస్థితి మరింత క్షీణించి, తాత్కాలిక తిరోగమన పరిస్తితికి చేరుకుంది. సకాలంలో నిర్దిష్ట పరిస్థితిని గుర్తించడంలో సిసిలో ఒక మోతాదులో ఆత్మసంతృప్తి ధోరణికి గురైంది.

ఉత్తర తెలంగాణాలో ఉద్యమాన్ని తిరిగి బతికించుకోవడం కోసం అక్కడి నిర్దిష్ట పరిస్థితులను గురించీ, చేపట్టవలసిన ఎత్తుగడల గురించీ కేంద్రకమిటీ అధ్యయనం ఇంకా పాక్షికంగానే ఉంది. ఉత్తర తెలంగాణా, ఆంధ్రప్రదేశ్‌ల నిర్దిష్ట పరిస్థితులకు ప్రజాయుద్ధ సూత్రాలను మరింత సృజనాత్మకంగా అన్వయింపచేయడం గురించీ, అటువంటి ప్రాంతాలలో ఎత్తుగడలను అభివృద్ధి చేయడం గురించీ తెల్ల బీభత్సం అమల్లో వున్న అలాంటి ప్రాంతాలలో గెరిల్లా యుద్ధంలో, ఇంకా ఇతర పోరాట రూపాలలో పెద్ద యెత్తున ప్రజారాసులను పాల్గొనేలా చేయడం గురించీ, తద్వారా దేశంలోని ప్రజాయుద్ధంలో ఒక

మార్పు (break through)ను సాధించడం గురించిన సమస్యలను పరిష్కరించడం గురించీ కేంద్రకమిటీ అధ్యయనం చేయాలి. నిర్దిష్టమైన ఫీల్డ్ అధ్యయనం, సమిష్టి అధ్యయనం, చర్చించడం, చేపట్టిన తీర్మానాలను దృఢంగా అమలు చేయడం-వీటన్నింటి ద్వారా కేంద్రకమిటీ దీనిని సాధించాలి. పై విధంగా ఖచ్చితంగా చేయడం ద్వారానే పార్టీలో మితవాద, అతివాద ధోరణుల ప్రమాదాన్ని ఓడించగలుగుతాం.

పంజాబ్, ఇంకా యితర అభివృద్ధిచెందిన ప్రాంతాలలో వ్యవసాయక సంబంధాల గురించీ, వర్గవిశ్లేషణ గురించీ అధ్యయనాన్ని చేపట్టడంలో- అలా చేయాలని 2001 ఏప్రిల్ సిసి విస్తృత సమావేశంలో తీర్మానం చేసుకున్నప్పటికీ - మనం విఫలమయ్యాం. ఇది పురోగమించిన సామాజిక-ఆర్థిక వ్యవస్థకలిగిన పంజాబ్, ఇంకా ఇతర ప్రాంతాలలో ఉద్యమాన్ని అభివృద్ధి చేయడంపై తప్పనిసరిగా ప్రతికూల ప్రభావాన్ని కలిగి వుంటుంది. మన ఐక్య సిసి ఈ అధ్యయనాన్ని పూర్తిచేసే కర్తవ్యం చేపట్టింది.

మొత్తం మీద మన ఉద్యమ అవసరాలను తీసుకుంటే సైద్ధాంతిక పరిధిలో మన పని తగినంతగా లేదు. దాంతో ఇది మన మొత్తం ఉద్యమంలోని అన్ని రంగాలలో ప్రతిఫలిస్తోంది. కేంద్రకమిటీ తన పని విధానంలోని స్వీయాత్మకత నుంచి ప్రత్యేకించి పిడివాదం, వ్యవహారికవాదం (ప్రాగ్మాటిజం) యాధృచ్ఛికత, ఉదారవాదం రూపాలలో వ్యక్తమవుతున్న దాని నుంచి ఉత్పన్నమవుతున్న సైద్ధాంతిక, రాజకీయ బలహీనతల నుంచి బయటపడడం అత్యంత అవసరం. ఇతర రాష్ట్రాలలోని వ్యూహాత్మక ప్రాంతాలలో విముక్తి ప్రాంతాల నిర్మాణ కర్తవ్యాల వైపుగా సిసి తన పనిని సమన్వయించలేకపోయింది.

**iii)** కేంద్ర కర్తవ్యాన్ని అమలుచేయడం

ఏ దేశ విప్లవంలోనైనా ప్రారంభ స్థాయిల నుండి చిట్టచివరిగా అధికారాన్ని పట్టుకునే వరకూ యుద్ధం ద్వారా రాజ్యాధికారాన్ని పట్టుకోవడం కేంద్ర కర్తవ్యంగా ఉంటుందనేది సాధారణ మార్క్సిస్టు సూత్రం. అయితే ఈ సూత్రాన్ని విభిన్న దేశాలకు విభిన్న పద్ధతిలో నిర్దిష్ట పరిస్థితులపై ఆధారపడి అన్వయించాల్సి వుంటుంది. అంతేకాకుండా, ఒకదేశ నిర్దిష్ట పరిస్థితులకు అన్వయించడంలో భాగంగా పార్టీ పంథా, విధానాలు, ఎత్తుగడలనేవి ఆ విప్లవం యొక్క వాస్తవమైన ఆచరణనుండే సూత్రీకరించి, అభివృద్ధి చెందినవై ఉండాలి. ఇంకా, మౌలిక పార్టీపంథా మార్పులేకుండా ఉన్నప్పటికీ, విప్లవంలోని వివిధ దశలలో ఉద్యమంలోని ఆటుపోట్లను అనుసరించీ, దేశీయ, అంతర్జాతీయ పరిస్థితులలోని ప్రధాన మార్పులను బట్టీ ఎత్తుగడలలో అవసరమైన మార్పులు చేయాల్సి వుంటుంది. విప్లవం విజయవంతం కావడానికి అవసరమైన ఎత్తుగడలను అభివృద్ధి చేయడంలో, మొక్కవోని

సంకల్పంతో ఈ ఎత్తుగడలను అమలు చేసేలా మొత్తం పార్టీ శ్రేణులనూ, ప్రజాసైన్యాన్నీ, ప్రజరాసులనూ నడిపించడంలోనే నాయకత్వం సమర్థతా, నైపుణ్యమూ ఇమిడి ఉన్నాయి. పై అవగాహనతో మనం గత నాలుగేళ్ళలో కేంద్ర కర్తవ్యాన్ని అమలు చేయడంలో కేంద్రకమిటీ చేసిన కృషిని విశ్లేషిద్దాం, ఆచరణలో దొర్లిన తప్పులను గుర్తిద్దాం.

పిజిఎను బలోపేతం చేసి విస్తరించి, గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేయడం ద్వారా ఈ జోన్లలో స్థావర ప్రాంతాలను స్థాపించే క్రమంలో భాగంగా డికె, ఎన్‌టి, ఎఓబి, కోయిల్-కైమూర్‌లలో గెరిల్లా బేస్‌ల నిర్మాణం చేయడాన్ని తక్షణ కేంద్ర కర్తవ్యంగా మనం నిర్ణయించాం. పై కేంద్ర కర్తవ్యాన్ని అమలు చేయడం కోసం గత నాలుగేళ్ళలో ఎప్పటికప్పుడు సైద్ధాంతిక-రాజకీయ-నిర్మాణ-మిలిటరీ కర్తవ్యాలను రూపొందించాం. అందులో భాగంగా మనం పిజిఎను బలోపేతం చేసి విస్తరించాం; కమిషన్లనూ, కమాండ్లనూ బలోపేతం చేశాం; పిజిఎ రాజకీయ-మిలిటరీ శిక్షణను మెరుగు పరచాం; అభివృద్ధి నిరోధక పాలకవర్గాల విప్లవ ప్రతీఘాతుక యుద్ధాన్ని ఓడించడం కోసం TCOCలను నిర్వహించాం. శత్రుబలగాలను నాశనం చేయడంలో, ఆయుధాలను స్వాధీనం చేసుకుని పిజిఎ ఫైర్ పవర్‌ని మెరుగు పరచడంలో, మిలిటరీ ఫార్మేషన్లను కంపెనీస్థాయికి తీసుకురావడంలో కొంతమేరకు మనం సఫలమయ్యాం. వ్యూహం-ఎత్తుగడలు, సెంట్రల్ పిఒఆర్, ఇంకా ఇతర మౌలిక డాక్యుమెంట్లపై పార్టీ అంతటా క్లాసులూ, సమిష్టి అధ్యయనాలు నిర్వహించాం. ఆర్‌పిసిలపై కేంద్రకమిటీ ఒక సర్క్యులర్‌ను విడుదల చేసింది. దీనిపై ఆధారపడి రాష్ట్ర/స్పెషల్ జోనల్‌కమిటీలు తమ తమ రాష్ట్రాలలోని ఆర్‌పిసిలకు సర్క్యులర్లూ, నిర్దిష్ట మార్గదర్శక సూత్రాలూ తయారు చేశాయి. స్థానిక స్థాయిలో ప్రజల రాజకీయ అధికారాన్ని పటిష్టం చేసి, దాన్ని ఉన్నత స్థాయికి అభివృద్ధి చేసే లక్ష్యంతో డికె ఎస్‌జెడ్‌సి, ఆర్‌పిసిల కోసం ఒక విధాన కార్యక్రమాన్ని తయారు చేసింది.

ప్రస్తుతం అణగారిన ప్రజల నూతన రాజకీయాధికార అంగాలుగా ఆర్‌పిసిలు ప్రజల రాజకీయ-ఆర్థిక-సామాజిక-సాంస్కృతిక జీవితాన్ని అభివృద్ధి చేస్తున్నాయి. ఆ ప్రాంతాలలోని పార్టీ, పిజిఎ, ప్రజాసంఘాల సంఘటిత బలాన్నీ, ప్రజారాసుల ఐక్యతనూ ఆధారంగా చేసుకుని వాటిని విస్తరించే ప్రయత్నం చేస్తున్నాం. కేంద్రకర్తవ్యాన్ని అమలు చేయడంలో డికె,ఎఓబిలలో మనం అనుకూల ఫలితాలను సాధించాం. కానీ కాంగ్రెస్ తర్వాత ఉద్యమం మరింతగా క్షీణించిన ఉత్తర తెలంగాణాలో తక్షణమే గెరిల్లా బేస్‌లను ఏర్పాటు చేయాలనే

ప్రణాళికను తాత్కాలికంగా పక్కన పెట్టడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో రెండు ప్రాంతాలలో జిబిలను అభివృద్ధి చేసేందుకు మనం ప్రయత్నించాం. వీటిని శిక్షణ, ఉత్పత్తి, ఇతర మన యుద్ధ అవసరాలు వంటి వాటికోసం ఉపయోగించుకున్నాం. (సిఆర్‌బి నవంబర్ 2006 సమీక్షకు అనుగుణంగా తిరిగి రాయాలి. బిజెలలో, ఎంఆర్‌లో పార్టీ, ప్రజల మద్దతు సమీకరించి ఇతర షరతులను పూర్తిచేయడంలో బలహీనతల గురించి రాయాలి.)

కేంద్రకర్తవ్యాన్ని అమలుచేయడంలో మనం పాజిటివ్‌గా కృషి చేసి కొంత ఫలితాన్ని సాధించినప్పటికీ, ఈ విషయంలో మన అవగాహన పెరిగినప్పటికీ, మనం లక్ష్యాలను మొత్తంగా పరిపూర్తిచేయలేదనేది వాస్తవం. ఈ వైఫల్యానికి ప్రధాన కారణాలు-కేంద్ర కర్తవ్యాన్ని ముందుకు తీసుకుపోవడంలో మన రాజకీయ-నిర్మాణ-మిలటరీపరమైన లోపాలూ, ఇంకా వాటితోపాటు దీర్ఘకాలంగా పార్టీలో ఉండి ఇంకా అధిగమించాల్సివున్న ఈ క్రింది బలహీనతలు: యుద్ధంలో ప్రజారాసుల చురుకైన పాత్రను మెరుగుపరచి, తద్వారా శక్తివంతమైన సైన్యాన్ని నిర్మించే క్రమాన్ని త్వరితం చేయడంలో; శత్రుదాడిని అంచనా వేయడం, దానిని ఓడించడంలో; సరైన రాజకీయ ఎత్తుగడలను అవలంబించడంలో; మిలటరీ చర్యలనూ, ఎత్తుగడలనూ ప్రజారాజకీయ ఉద్యమాలతో, ఎత్తుగడలతో సమన్వయం చేయడంలో; ప్రజల రాజకీయాధికారాన్ని స్థాపించే కర్తవ్యంపై నాయకత్వం దృష్టి పెట్టడంలో; రైతాంగ ఉద్యమాన్ని నిర్మించడంలో ఓరియంటేషన్ సమస్య, ఇంకా సంఘటితం చేసి-విస్తరించడం అనే విధానంపై ఆధారపడి ఉద్యమ ప్రాంతాలను నిరంతరం విస్తరించడంలో.

అత్యంత ఆధునిక టెక్నాలజీ కలిగివుండి, మనకన్నా బలవంతుడైన శత్రువును ఎదుర్కోవడం కోసం మన మిలిటరీ ఫార్మేషన్ల సంఖ్యనూ, స్థాయినీ పెంచుకోవడానికీ, గెరిల్లా యుద్ధాన్ని చలనయుద్ధ తంత్రం(మొబైల్ వార్ ఫేర్)గా మార్పు చెందించే క్రమంలో వచ్చే సమస్యలను పరిస్కరించడంకోసం మన ఫైర్ పవర్‌నూ, వివిధ రకాల సాధన సామగ్రినీ, టెక్నాలజీని మెరుగు పరచుకోవాల్సిన తక్షణ అవసరం కూడా ఉంది. ప్రధానంగా రైతాంగం నుంచి వచ్చిన మన పార్టీ మెంబర్లూ, పిజిఎ బలగాల రాజకీయ చైతన్యాన్నీ, మిలటరీ నైపుణ్యాన్నీ మనం మెరుగు పరచాల్సివుంది. మావోయిస్టు ప్రజాయుద్ధ సూత్రాలను అధ్యయనం చేసి, వాటిని మన నిర్దిష్టపరిస్థితులకు సృజనాత్మకంగా అన్వయించడం ద్వారా; సంపన్నవంతమైన మన అనుభవాలనుంచి నేర్చుకోవడం ద్వారా; పిఎల్‌ఎ నిర్మాణంలోని సమస్యలను పరిష్కరించడంకోసం, ప్రజల రాజకీయఅధికార స్థాపనకోసం తీవ్రంగా

ప్రయత్నించడం ద్వారా పైన చెప్పిన లోపాలను మనం అధిగమించగలం.

iv) పనివిధానం

ప్రజాయుద్ధాన్ని పురోగమింపజేసేందుకు కాంగ్రెస్ మార్గదర్శకత్వాన్ని అనుసరించి త్రీ ఇన్ ఒన్ మిశ్రమంలో ఒక విశాలమైన కేంద్రకమిటీని, వివిధ కేంద్ర బాడీలను ఏర్పాటు చేయడం, వాటి పని విధానాన్ని సరిదిద్దడం, వీటిని పటిష్టం చేయడం ఒక అనుకూలమైన విజయం. సిసి, ఇతర పార్టీ కమిటీల పనివిధానంలోని మరో పాజిటివ్ విజయం - మొత్తం పరిస్థితిని అంచనా వేసి కర్తవ్యాలనూ, ఎత్తుగడలనూ రూపొందించడం, కాలపరిమితి లక్ష్యాలను స్థిరపరచడం, ప్రధాన కర్తవ్యాల పరిపూర్తికోసం కార్యక్రమాలు చేపట్టడం. ఈ కాలంలో పొలిట్‌బ్యూరో వివిధ రీజినల్ బ్యూరోలకూ, సెంట్రల్ బాడీలకూ, మార్గదర్శకత్వం వహిస్తూ దేశీయ, అంతర్జాతీయ పరిస్థితిలోని పరిణామాలపై సర్క్యులర్లనూ, పత్రికా ప్రకటనలనూ విడుదల చేస్తూ, ప్రధానంగా ఎంసిసిఐతో ఐక్యతను సాధించడంపై కేంద్రీకరించింది. అది ఒక కేంద్రాన్ని ప్రారంభించింది. వివిధ నిర్మాణాల పని విధానాన్ని మెరుగుపరచి, కార్మికవర్గ వ్యతిరేక ధోరణులను కొంతవరకూ సరిదిద్దడంలో ఇఆర్‌సి సహాయం చేసింది.

మన సిసి చాలా పెద్ద నిర్మాణం కావడం, ఇంకా ఇతర నిర్మాణాలైన పిబి, సిఎంసి, ఆర్‌బిలు, సిపిబిల పనివిధానం క్రమబద్ధంగా వుండటంతో గత మూడున్నర సంవత్సరాలలో మూడు సిసి సమావేశాలు జరిగాయి. ప్రణాళిక ప్రకారం పిబి సమావేశాలు కూడా క్రమం తప్పకుండా జరిగాయి. సిసి, మొత్తం సెంట్రల్‌బాడీలు తమ సమావేశాలు జరిపే పద్ధతులను - సరైన సన్నాహాలు చేసుకోవడం, సమగ్ర రిపోర్టులను సమర్పించడం, సమావేశాలకు గరిష్ట కాలపరిమితిని నిర్ణయించడం, చర్చించేపద్ధతినీ, సంశ్లేషణ (synthesis) చేసే పద్ధతినీ సరిచేసుకోవడం, కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్ని అమలుచేయడం, కమిటీ సమావేశాల రహస్యాలను రక్షించడం కోసం మరింత సీరియస్ జాగ్రత్తలను చేపట్టడం - మొదలైన వాటన్నింటినీ మెరుగుపరచుకోవాలి. మన విప్లవోద్యమం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకోవడంకోసం, మన కేంద్ర నాయకత్వాన్ని - ప్రత్యేకించి కేవలం నాయకత్వాన్ని నిర్మూలించాలని శత్రువు ప్రణాళికలు వేస్తున్న ఈ సమయంలో-బలోపేతం చేయడం కోసం మన సమావేశాల నిర్వహణలో ఇలాంటి మార్పులు చాలా అవసరం.

సిసిని విస్తరించి, వివిధ సెంట్రల్ బాడీలను ఏర్పాటు చేయడం చాలా సరైన నిర్ణయమేననీ, పార్టీ కాంగ్రెస్ నిర్దేశించిన లక్ష్యాలను(objectives) పరిపూర్తిచేయడంలో,

పార్టీ కోర్‌ను అభివృద్ధి చేయడంలో గత నాలుగేళ్ళ అనుభవం గొప్పగా సహాయపడిందనీ చూపుతోంది.

సిసి పనివిధానంలో తలెత్తున్న మరికొన్ని ముఖ్యమైన సమస్యలు - పొలిట్ బ్యూరోకూ, వివిధ సెంట్రల్ బాడీలకూ మధ్యా, సెంట్రల్‌బాడీలకూ రాష్ట్రకమిటీలూ, ఇతర విభాగాలకూ మధ్య సమన్వయం, సిసి పిలుపులను కింది వరకూ తీసుకుపోవడం, నిర్దిష్ట పరిస్థితికి వాటిని అన్వయించడం, రాష్ట్రాల నిర్దిష్ట పరిస్థితిని అర్థం చేసుకోవడం, నిర్దిష్ట పరిస్థితిని అంచనా వేయడంలో, ఎత్తుగడలను రూపొందించడంలో పిడివాదం, వ్యవహారిక వాదం వంటి కార్మికవర్గేతర ధోరణులను, పనివిధానంలో స్పాంటేనిటీని, కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్ని, క్రమశిక్షణను అమలు చేయడంలో వ్యక్తివాదాన్ని, పార్టీకి, ప్రజలకు మధ్య, నాయకత్వానికీ కేడర్లకూ మధ్య సంబంధాలలో ఒంటెత్తుపోకడలను, తీసుకున్న నిర్ణయాలను అమలుచేయడంలో ఉదారవాదాన్ని అధిగమించడం వంటి సమస్యలను త్వరగా పరిష్కరించుకోవడం అవసరం.

ఎంఎల్‌ఎం అధ్యయనాన్ని మెరుగుపరచుకోవడం, ప్రధాన ఎత్తుగడల పట్ల అవగాహనను అభివృద్ధిపరచుకోవడం, కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్ని సరిగ్గా అమలు చెయడం ద్వారా సమిష్టి నాయకత్వాన్ని అభివృద్ధిపరచుకోవడం, నాయకత్వ పద్ధతులను అభివృద్ధి చేసుకోవడం, పార్టీ పంథాను, స్ఫూర్తిని ఎత్తిపట్టడం, వర్గపంథా, ప్రజాపంథాను అనుసరించడం ద్వారా ఈ సమస్యలను పరిష్కరించుకోవాలి.

ఈ కాలంలోనే కర్ణాటక, పశ్చిమబెంగాల్‌లలో పార్టీ అంతర్గత పోరాటం బద్దలయింది. కర్ణాటకలో రాష్ట్రంలోని పెర్‌స్పెక్టివ్ ప్రాంతంలో సాయుధ పోరాటాన్ని ముందుకు తీసుకుపోవడానికి సంబంధించి రాష్ట్రకమిటీలోని ఒక సెక్షన్‌లో మితవాద ధోరణి ఉంది. సాయుధ పోరాట సన్నాహాలకు సంబంధించి దశల సిద్ధాంత ప్రభావం ఉంది. ఆరోగ్యకరమైన ప్రజాస్వామిక పద్ధతిపై ఆధారపడి కర్ణాటక యూవత్తూ అంతర్గత పార్టీ పోరాటాన్ని నిర్వహించారు. ఆ పోరాటం ఒక స్పెషల్ కాన్ఫరెన్స్‌లో పరిష్కారమయింది. పశ్చిమబెంగాల్‌లో రాష్ట్ర కార్యదర్శి మానిక్, మరికొంతమంది రాష్ట్రప్లీనంలో లేవనెత్తిన కొన్ని రాజకీయ విషయాలు ఓడిపోయాయి. ఆ తర్వాత పార్టీలోనే వుండి తమ పోరాటాన్ని నిర్వహించడానికి సిద్ధపడని మానిక్, అతని పిడికెడుమంది సహచరులూ పార్టీని వదలి విప్లవోద్యమం నుంచి పారిపోయారు. కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రానికి కట్టుబడి ఉండే ప్రయత్నం చేయడమో లేదా పార్టీలో అంతర్గత పోరాటాన్ని ఒక సూత్రబద్ధమైన రీతిలో చేయడమో కాకుండా వాళ్ళు అన్ని విధాలైన అబద్ధాలనూ, దుర్భాషలనూ పార్టీపైకి విసరడం ద్వారా, దీర్ఘకాలిక ప్రజాయుద్ధపంథా స్థానంలో ఒక ప్రత్యామ్నాయ మితవాద రివిజనిస్టు పంథాను తీసుకువచ్చే

ప్రయత్నం చేయడం చాలా దురదృష్టకరం. వాళ్ళుపార్టీ నుంచి వెళ్ళిపోయిన తర్వాత కూడా మనం వాళ్ళు లేవనెత్తిన కొన్ని ప్రశ్నలపై దృఢమైన ప్రతివాద(polemical) చర్చను నిర్వహించాం. ప్రస్తుత పరిస్థితిలో కేంద్రకమిటీ తన సైద్ధాంతిక-రాజకీయ-నిర్మాణ-మిలిటరీ సమర్థతలను మెరుగు పరచుకోవడం, పెరిగిపోతున్న విప్లవోద్యమ అవసరాలను పరిపూర్తి చేయడంకోసం అనుభవాన్ని విశ్లేషించి, సంశ్లేషించడం, అది ప్రస్తుత ఉద్యమానికి నాయకత్వం వహించడం కోసమే కాక సమీప భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి కూడా చాలా అవసరం. ఇందుకోసం కేంద్రకమిటీ, పొలిట్‌బ్యూరోలు సమిష్టి రాజకీయకేంద్రాలుగా అభివృద్ధి చెందాలి. లోతైనసైద్ధాంతిక-రాజకీయ అభివృద్ధికోసం, నిర్మాణ-మిలిటరీ సమర్థతలను అభివృద్ధి చేసుకోవడం కోసం కేంద్రీకరించాలి. వివిధ రాష్ట్రాలలో మన విప్లవోద్యమం ఎదుర్కొంటున్న సమస్యలకు ఎంఎల్‌ఎమ్‌ను సృజనాత్మకంగా అన్వయించాలి. కేంద్రకమిటీ, పొలిట్‌బ్యూరోలు చేపట్టిన నిర్ణయాలనూ, కర్తవ్యాలనూ అమలు చేయడంకోసం యావత్తుపార్టీ శ్రేణులను నడిపించాలి. పార్టీలో తలెత్తే కార్మికవర్గ వ్యతిరేకధోరణులను ఎప్పటికప్పుడు గుర్తించి, సరిచేయాలి. పార్టీని బోల్షివీకరించాలి. మన ప్రజాయుద్ధాన్ని మరింత ముందుకు తీసుకుపోవడంకోసం ఈ అనుభవాలను సంశ్లేషించి(synthsise), వివిధ పార్టీకమిటీలకూ, రంగాలకూ(ఫ్రంట్స్) ప్రత్యక్ష నాయకత్వాన్ని అందించే సమర్థతలను అభివృద్ధి చేసుకోవాలి. ప్రస్తుతం పొలిట్‌బ్యూరో సభ్యులు వహిస్తోన్న బాధ్యతల స్వభావం వలన పొలిట్‌బ్యూరో సమావేశాలను నిర్వహించడంలో తరచుగా సమస్యలు ఎదురవుతూనే వున్నాయి. మనకు అనేక రాష్ట్రాలలో పార్టీయూనిట్లు లేవు. పార్టీకమిటీలు ఉన్న కొన్ని రాష్ట్రాలలో అవి ఇంకా పటిష్టం కావలసే ఉంది. వివిధరంగాలలోనూ, విభాగాలలోనూ ఉన్న అన్ని కమిటీలకూ శిక్షణనిచ్చేందుకు కేంద్రకమిటీ, పొలిట్‌బ్యూరో చేసే ప్రయత్నాలు మన పార్టీనాయకత్వం అభివృద్ధికావడానికి ఒక నిర్ణయాత్మక అంశమవుతుంది.

ఇప్పుడున్న విభాగాలను శక్తివంతంగా నడిపించడంతోపాటు పెరిగిపోతున్న ఉద్యమ అవసరాలను పరిపూర్తి చేయడంకోసం కేంద్రకమిటీ వాటిని పరిపూర్ణమైన విభాగాలుగా ఏర్పాటుచేసి, అభివృద్ధి చేయాల్సివుంది.

**3.** పార్టీని బలోపేతం చేయడం

పార్టీ కాంగ్రెస్ తర్వాత తీవ్రమైన వర్గ పోరాటాలు, నిస్వార్థ త్యాగాల మధ్యనే మన పార్టీ

కాకలు తీరింది. అన్ని రంగాలలోని రాష్ట్ర కమిటీ సభ్యులనూ, జిల్లా కమిటీ సభ్యులనూ, ఏరియాకమిటీ సభ్యులనూ, పార్టీ సభ్యులనూ కోల్పోయింది. అందులో ఎక్కువ భాగం ఆంధ్రప్రదేశ్‌లోని రెండుజోన్ల (ఎపి-ఎన్‌టి)కు చెందినవారే. మొత్తం మీద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మూడు జోన్లలో అన్ని స్థాయిలలోని పార్టీ బలం క్షీణించింది. డికెలో విశేష స్థాయిలో, ఎఓబి, బిజెలలో గణనీయమైన స్థాయిలో పెరుగుదల, అనేక రాష్ట్రాలలో కనీస స్థాయి పెరుగుదల లేదా ఇతర రాష్ట్రాలలో దాదాపుగా ప్రతిష్టంభన నెలకొంది.

తీవ్రమైన నష్టాలు, క్షీణత, తీవ్రమైన నిర్బంధం వలన వివిధ కమిటీల సభ్యులు అనేకమందీ, పార్టీ సభ్యులూ ఎపిలోని వివిధ భాగాలకు రిట్రీట్ కావడంతో మనం కొత్త నిర్మాణాలను అభివృద్ధి చేయలేకపోయాం. వాస్తవానికి ఉన్న నిర్మాణాల్లోని కొన్నింటిని మనం రద్దు చేసుకోవాల్సి వచ్చింది. కొన్ని రాష్ట్రాలలో మనం జిపిసిలు/ఎల్‌పిసిలూ, ఎల్‌జిఎస్‌సిలనూ, విభిన్న రంగాలకు చెందిన వివిధ సబ్-కమిటీలనూ ఏర్పాటు చేసి వాటిని బలోపేతం చేశాం.

మనం రాష్ట్రకమిటీలలో సభ్యుల సంఖ్యను పెంచడంతో అవి మరింత పటిష్టంగా మారాయి. జిల్లాకమిటీలలో ఎక్కువభాగం సాపేక్షికంగా పటిష్టమయ్యాయని మనం చెప్పుకోవచ్చు. కానీ వాటిని మరింత పటిష్టం చేసే కర్తవ్యాన్ని మనం చేపట్టాలి. ఏరియాకమిటీలు, ఏరియాకమిటీ సభ్యుల సంఖ్యలో పెరుగుదల ఉన్నప్పటికీ, వారిని పార్టీకి బలమైన స్తంభాలుగా ఏరియా లేదా అట్టడుగు స్థాయినుంచి పటిష్టం చేయాల్సిన అవసరం చాలా ఎక్కువగా ఉంది.

పార్టీసెల్‌ల సంఖ్యలో, పార్ట్‌టైమ్ పార్టీసభ్యుల సంఖ్యలో పెరుగుదలతో ప్రజలలో స్థానిక(గ్రామస్థాయి) పార్టీ నాయకత్వం వ్యవస్థీకృతం(established) అవుతూవుంది. నూతన ప్రజారాజకీయ అధికారం ఏర్పాటైన ఏరియాలలో నాయకత్వాన్నందించడంలో పార్టీకమిటీలు సాపేక్షికంగా మెరుగ్గా వున్నాయి. గ్రామీణ, పట్టణ ప్రాంతాలు రెండింటిలోనూ భారీ శత్రు నిర్బంధం, రహస్యపనిలో లోపాలు ఉన్నచోట, వాటిని శత్రువు నాశనం చేయడం లేదా పనిచేయకుండాపోవడం - కొనసాగుతూనే వుంది. స్థానికంగా పార్టీని అత్యంత రహస్యంగా నిర్మించడం, సభ్యుల సంఖ్యకన్నా నాణ్యతను మెరుగుపరచడం ఏరంగంలో ఉద్యమ నిర్మాణానికైనా, అభివృద్ధికైనా ఒక ముందస్తు షరతు. ప్రతిరంగంలోనూ పార్టీ సెల్‌ల నిర్మాణం జరగాలనీ, స్థానిక స్థాయిలో ప్రజలకు నాయకత్వాన్నందించాలనే నినాదంతో మనం పనిచేయాల్సివుంది. పార్టీ సెల్స్ సంఖ్యా, పార్టీ సభ్యుల సంఖ్యా పెరిగినచోట వాటి

నాణ్యతను మెరుగుపరచాలనే నినాదంతో మనం పని చేయాలి.

పిజిఎను బలోపేతంచేసి దానిని విస్తరించడంకోసం యువతను రిక్రూట్ చేసుకోవాలనే రాజకీయ నినాదంతో మనం కేంపెయిన్‌లు చేపట్టిన రాష్ట్రాలలో మంచి ఫలితాలను సాధించాం. స్థానిక పార్టీ సెల్స్‌లో, మిలీషియాలో, ప్రజాసంఘాలలో పిఆర్‌లుగా మెరుగైన నాయకత్వ శక్తులను రిక్రూట్ చేసుకోవడం కోసం మనం మరింత రెట్టింపు కృషి చేసిన కొన్ని ఏరియాలలో కూడా మంచి ఫలితాలున్నాయి. అన్ని రాష్ట్రాలలో అటువంటి రిక్రూట్‌మెంటును పెంచుకోవడంకోసం అన్ని విధాలైన కృషిని చేయడం అవసరం. యావత్తు పార్టీకి ప్రేరణ కలిగించడం ద్వారా దీనిని సాధించడం కోసం పార్టీ నాయకత్వం దీనిని ప్రత్యేక కర్తవ్యంగా చేపట్టాలి.

పార్టీ పొందికలో మార్పును తీసుకురావడానికీ, అన్నిరంగాలకూ నాయకత్వాన్నందించడానికీ అత్యంత అణచివేతకు గురైన సామాజిక సెక్షన్లు, కార్మికులు, పట్టణ యువత, విద్యార్థులు, మేధావి వర్గాల నుంచి పార్టీ నాయకత్వాన్ని అభివృద్ధి చేయడం పార్టీ ముందున్న ఒక తక్షణ కర్తవ్యం. అన్ని పార్టీకమిటీల పనివిధానంలో జనరల్‌గా మెరుగుదల వుంది. రాష్ట్ర కమిటీలలో ఎక్కువ భాగం సుస్థిరంగా వున్నాయి. వాటి పనివిధానంగా సాపేక్షికంగా మెరుగ్గా వుంది. కేంద్రకమిటీ పనివిధానంలోని అనుకూలాంశాలు, అదేవిధంగా సమస్యలను కూడా రాష్ట్రకమిటీల్లో సాధారణంగా చూడవచ్చు.

వివిధస్థాయిలలోని పార్టీకమిటీలలో, కేంద్ర కర్తవ్యాన్ని దృఢంగా ముందుకు తీసుకుపోవడంలో, ఇతర కర్తవ్యాలను కేంద్రకర్తవ్యంతో సమన్వయం చేయడంలో, కాంపెయిన్ల రూపంలో కేంద్ర కర్తవ్యాన్ని ముందుకు తీసుకుపోవడంకోసం నిర్దిష్ట ప్రణాళికలను తయారు చేయడంలో, బహిరంగ, రహస్య పనిని సమన్వయం చేయడంలో, వర్గపంథాకూ, ప్రజాపంథాకూ దృఢంగా అంటిపెట్టుకుని ఉండి ఉద్యమాన్ని నిర్మించడంలో వివిధస్థాయిలలో లోపాలున్నాయి. ఏరియాకమిటీలలో ఈ సమస్య సాపేక్షికంగా ఎక్కువ తీవ్రంగా ఉంది. ఈ కమిటీలకు రాజకీయ-నిర్మాణపరమైన శిక్షణనివ్వాలి. ఉన్నతస్థాయి కమిటీ నుంచి అట్టడుగుస్థాయిలోని సమస్యలను అధ్యయనం చేసి పరిష్కరించడం ద్వారా, ఈ కమిటీలకు ఆచరణలో వీటికి మార్గదర్శకత్వం చేయాలి.

ప్రజాసంఘాలు, సంయుక్త సంఘటనలు, ఐక్యసంఘటనలకు కేడర్‌ను కేటాయించి, వారిని అన్నిస్థాయిలలో ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేయడం ద్వారా నాయకత్వాన్ని నిర్మించే కర్తవ్యంపై మనం కేంద్రీకరించాలి. అవసరమైన సిబ్బందినీ, విభాగాలనూ అభివృద్ధి చేయడం

ద్వారా మనం పార్టీకమిటీల పనివిధానాన్ని బలోపేతం చేయాలి. లొంగుబాట్లు/ఉద్యమాన్ని విడిచి పారిపోవడం, కోవర్టు ఏజెంట్లు, పోలీస్ ఇన్‌ఫార్మర్లు, పతనమైన శక్తుల నుండి వచ్చిన హంతకమూకలను నిరోధించడానికి పార్టీలోని నాయకత్వకమిటీలు ప్రత్యేక కృషిని పెట్టాలి.

పార్టీ ఎడ్యుకేషన్ కోసం రాష్ట్రాలలో ప్రత్యేక నిర్మాణాలను (bodies) ఏర్పాటు చేసిన చోట జిల్లా కమిటీల, ఏరియా కమిటీల ఎడ్యుకేషన్ సాపేక్షికంగా మెరుగ్గా ఉంది. తీవ్రమైన నిర్బంధ పరిస్థితులలో కూడా యావత్తు పార్టీకి ఒక క్రమపద్ధతిలో ఎడ్యుకేషన్‌ను అందివ్వడం కోసం ఒక కేంద్ర రాజకీయ పాఠశాలను ఏర్పాటు చేయడం కేంద్ర కమిటీ తక్షణ కర్తవ్యం. అందుకోసం మనం పార్టీ కేడర్‌ను మూడు స్థాయిలుగా విభజించి ప్రాథమిక, మాధ్యమిక, పురోగామి విద్యను అందించాలి. దీనికోసం మనం సిలబస్‌ను తయారు చేయాలి. రైతాంగ కేడర్‌కు సులభశైలిలో ప్రాథమిక విద్యను అందించాలి. అదేవిధంగా వివిధ ప్రత్యేక రంగాలలో పనిచేస్తున్న కాడర్‌కు విద్యను అందించడానికి అవసరమైన మెకానిజాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం వుంది. వివిధరంగాలలో ప్రచారాన్ని మెరుగుపరచడం ద్వారా, పత్రికలు విజ్ఞానదాయకంగా ఉండేలా సరైన సమయంలో అవి కేడర్‌కు చేరేలా ఖచ్చితం చేస్తే, పార్టీ ఎడ్యుకేషన్‌లో మార్పును తీసుకురావచ్చు.

ఈనాడు కమ్యూనిస్టు సంస్కృతినీ, విలువలనూ, ఆదర్శాలనూ వ్యాప్తిచేయడానికీ, పార్టీని, ప్రజలను కార్మికవర్గీకరణ చేసేందుకు, అఖిలభారత స్థాయిలోనూ, అన్ని రాష్ట్రాలలోనూ బలమైన సాహిత్య-సాంస్కృతిక ఉద్యమాలను అభివృద్ధి చేయాల్సిన తక్షణ అవసరం వుంది.

దేశవ్యాప్తంగా పెరిగిపోతున్న శత్రుదాడినీ, కాంగ్రెస్ అనంతర కాలంలో సంభవించిన తీవ్రమైన నష్టాలనూ దృష్టిలో వుంచుకొని అన్నిస్థాయిలలోని నాయకత్వాన్ని - ప్రత్యేకించి కేంద్ర, రాష్ట్ర కమిటీల నాయకత్వాన్ని - రక్షించుకోవడం కోసం మనం అత్యంత సావధానతను ప్రదర్శించాలి. ఇందుకోసం, మనం రహస్య పనివిధానంలోని బలహీనతలను సరిదిద్దుకోవాలి. పరిస్థితులకు అనుగుణంగా రహస్య మెకానిజాన్ని బలోపేతం చేయాలి. ఈ విషయంలో మన ఉదారవాదం వల్ల చాలా మూల్యాన్ని చెల్లించామనే విషయాన్నీ, అది విప్లవోద్యమ అభివృద్ధిపై ప్రతికూల ప్రభావాన్ని వేసిందనే విషయాన్నీ మనం మరచిపోరాదు.

## 4. ఏ.పి. రాష్ట్ర ఉద్యమ పరిస్థితి - ఎత్తుగడలు

నేడు మన దేశంలో కొనసాగుతున్న విప్లవోద్యమం ఒక బలమైన శక్తిగా ఆవిర్భవించడంతో, దోపిడీ పాలకవర్గాలు బెంబేలెత్తి పోయాయి. రోజురోజుకు పురోగమిస్తున్న ప్రజాయుద్ధం,

పాలకవర్గాలకు తక్షణ ప్రమాదంగా మారింది. ఈ పరిస్థితుల్లో విప్లవోద్యమాన్ని నిర్మూలించేందుకు భారత దోపిడీ పాలకవర్గాలు సామ్రాజ్యవాదుల దన్నుతో నిర్దిష్ట పథక రచనను చేపట్టాయి. ఈ పథక రచనకు ఏ.పి. ప్రభుత్వం సామ్రాజ్యవాదుల దన్నుతో విప్లవోద్యమాన్ని అణచివేసేందుకు అనుసరించిన ఎల్.ఐ.సి. వ్యూహాన్ని, ఎత్తుగడలను (బహుముఖదాడి) ఒక నమూనాగా తీసుకుంటున్నారు.

1996లో ఏ.పి. ప్రభుత్వం, ప్రపంచబ్యాంకుతో కుదుర్చుకున్న ఒప్పందాలలో భాగంగా విప్లవోద్యమ అణచివేతకు ఎల్.ఐ.సి. వ్యూహాన్ని రూపొందించింది. అంతకు ముందు నుండి ఏ.పి.లో కొనసాగుతున్న రాజ్య నిర్బంధంలో ఈ వ్యూహం ఒక గుణాత్మకమైన మార్పును తెచ్చింది. ఈ సారి రాజ్యం ఒక సమగ్రమైన వ్యూహం (ఎల్.ఐ.సి.)తో విప్లవోద్యమాన్ని నిర్మూలించే లక్ష్యంతో తన దాడిని ప్రారంభించింది. ఈ వ్యూహంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ రకాల ఎత్తుగడలను (బహుముఖదాడి) చేపట్టాయి. ఈ మొత్తం అణచివేత కార్యక్రమంలో పోలీసు యంత్రాంగానిది ప్రధాన పాత్ర అయినప్పటికీ పాలనా యంత్రాంగంలోని మిగిలిన విభాగాలు కూడా సమన్వయ పూర్వకంగా కేంద్రీకరించి పాల్గొన్నాయి. ప్రభుత్వం చేపట్టిన ఈ ఎల్.ఐ.సి. వ్యూహాన్ని సకాలంలో గుర్తించలేకపోయాము. కొంత ఆలస్యంగా గుర్తించినప్పటికీ, దీనికి ప్రతిగా ఒక సమగ్రమైన ఆచరణాత్మక పథకాన్ని రూపొందించలేక పోయాము. అయితే సంస్కరణలు, ప్రచార యుద్ధం, మానసిక యుద్ధం, పటిష్టమైన ఇంటెలిజెన్స్ విభాగ నిర్మాణం, ప్రత్యేక సాయుధ బలగాల నిర్మాణం, సరెండర్ పథకాలు, కోవర్టు దాడులు, సాయుధ దాడి -వంటి వివిధ రూపాలలో శత్రువు తలపెట్టిన బహుముఖదాడిని ఎదుర్కోవడానికి ఎప్పటికప్పుడు మన వైపు నుండి కొన్ని ప్రయత్నాలు జరిగాయి. ఆ మేరకు కొన్ని సత్ఫలితాలను సాధించాము. అయితే శత్రువు అనుసరిస్తున్న బహుముఖదాడిని ఎదుర్కొనే సమగ్రమైన పథకం మనకు లేకపోవటంతో క్రమంగా అభివృద్ధి నిరోధక ప్రభుత్వానిది పైచేయి అవుతూ వచ్చింది. ఈ క్రమంలోనే ప్రజలలో మనకున్న సజీవ సంబంధాలను ప్రభుత్వం కొంతమేరకు గండి కొట్టగలిగింది. మరోవైపు మన గెరిల్లా బలగాలపై కేంద్రీకరించి సాయుధ దాడిని తీవ్రతరం చేసింది. ఈ పరిస్థితుల్లో ప్రజలతో సజీవ సంబంధాలు కొనసాగించే విధంగా నూతన ఎత్తుగడలు రూపొందించలేకపోయాము. శత్రు సాయుధ దాడిని ఎదుర్కోవడమే మన ప్రధాన కార్యక్రమంగా మారింది. ఈ సమయంలో ఇతర ఎత్తుగడల పట్ల తగిన శ్రద్ధ చూపలేకపోయాము. శత్రు సాయుధ దాడిని గెరిల్లా యుద్ధం ద్వారా ఎదుర్కొన్న చోట, తాత్కాలికంగా వెసులుబాటు ఏర్పడి ప్రజల్ని తిరిగి ప్రజాయుద్ధం వైపుగా సంఘటితపర్చగలిగాం. ఇటువంటి వెసులుబాటును చాలా అరుదుగానే సంపాదించగలిగాము. మొత్తంగా మనం నిర్వహించిన గెరిల్లా యుద్ధంలో, మారే రాజకీయ యుద్ధ పరిస్థితులకనుగుణంగా సృజనాత్మక ఎత్తుగడలను అభివృద్ధి చేయలేకపోయాము. ఫలితంగా మన దాడి సామర్థ్యం తగ్గుతూ వచ్చింది. సరెండర్లు, నష్టాలు పెరిగిపోతూ వచ్చాయి. ఉద్యమ ప్రాంతం కుదించబడుతూ వచ్చింది. క్రమంగా మనం చొరవ కోల్పోతూ వచ్చాము.

ఈ క్రమంలోనే మే 2004లో జరిగిన అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఎన్నికల బహిష్కరణకు పిలుపునిస్తూ నిర్దిష్టంగా టి.డి.పి., బి.జె.పి.లను రాజకీయంగా టార్గెట్ చేశాము. కాంగ్రెస్‌తో పాటు మిగిలిన పాలకవర్గ పార్టీలను ఎన్నికల బహిష్కరణ క్యాంపెయిన్‌లో భాగంగా అడ్డుకోవలసిందిగా పిలుపునిచ్చాము. మనం తీసుకున్న ఈ నిర్ణయం మంచి ఫలితాలనిచ్చింది. కేంద్రంలో బి.జె.పి., రాష్ట్రంలో టి.డి.పి. పార్టీలు ప్రపంచ బ్యాంకు షరతులకు తలొగ్గి, సంస్కరణలు చేపట్టడంతో పాటు ప్రజా ఉద్యమాల పైన, విప్లవోద్యమం పైన తీవ్రమైన ఫాసిస్టు నిర్బంధాన్ని అమలుచేయడంతో, ప్రజల నుండి తీవ్ర నిరసనను ఎదుర్కొన్నాయి. అంతేకాకుండా హిందూ మతోన్మాద అనుకూల వైఖరి తీసుకోవడం వల్ల ఈ రెండు పార్టీలు ప్రజలలో మరింత అసహ్యానికి గురైనాయి. ఈ పరిస్థితుల్లో ఈ రెండు పార్టీలను టార్గెట్ చేస్తూ మనం తీసుకున్న ఎత్తుగడ మంచి ప్రభావాన్ని వేసింది. మన చేపట్టిన చర్యలకు ప్రజల మద్దతు కూడా లభించింది. మనం పాలక పార్టీల మధ్య కొంతమేరకు వ్యత్యాసం చూపుతూ తీసుకున్న ఈ వైఖరి వల్ల కాంగ్రెస్‌తో పాటు మిగిలిన ప్రతిపక్ష పార్టీలన్నీ విప్లవోద్యమంపై టి.డి.పి., బి.జె.పి. కూటమి అమలు జరుపుతున్న ఫాసిస్టు నిర్బంధాన్ని ఖండించాయి. అంతే కాకుండా వాటికి నక్సలైట్ సమస్య సామాజిక, ఆర్థిక సమస్య అని ప్రకటించక తప్పలేదు. ఈ క్రమంలోనే మే 2004లో జరిగిన ఎన్నికలలో కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ బి.జె.పి., టి.డి.పి. కూటమి అధికారాన్ని కోల్పోయి కాంగ్రెస్ కూటమి అధికారం లోకి వచ్చింది.

అప్పటి రాజకీయ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని శాంతి చర్చలను ఒక రాజకీయ ఎత్తుగడగా చేపట్టాము. అయితే శాంతి చర్చలు యుద్ధంలో భాగమనే విషయాన్ని, జనరల్‌గా గుర్తించినప్పటికీ తగినంత మెలకువగా లేకపోవటంతో చర్చల ప్రక్రియ కొనసాగుతున్న క్రమంలో శత్రువు తలపెట్టిన ఆకస్మిక ముందస్తు దాడిని రాజకీయంగా అంచనా కట్టలేకపోయాము. దానికి తోడు మన మిలటరీ సన్నాహాలు తగిన విధంగా లేకపోవడంతో శత్రుదాడిని సమర్థవంతంగా తిప్పికొట్టలేకపోయాము. ఈసారి శత్రువు మరింత పకడ్బందీ పథకంతో మునుపెన్నటి కంటే కూడా పెద్ద దాడిని, ప్రత్యేకంగా నల్లమలపై కేంద్రీకరించి నిర్వహించాడు. ఈ పరిస్థితుల్లో మన బలగాలను రక్షించుకునే విధంగా తగిన ఎత్తుగడలు చేపట్టలేక పోవటం వల్ల తీవ్రమైన నష్టాలకు గురైనాము. ఈ సమయంలో జరిగిన నష్టాలు మనకు అత్యంత తీవ్రమైనవి, బాధాకరమైనవి. ఏ.పి.లోని మూడు జోన్స్‌లో మన ఉద్యమం బలహీనపడి టెంపొరరీ సెట్‌బ్యాక్‌కు గురైంది. ప్రస్తుతం ఏ.పి.లో శత్రువు సాధించిన తాత్కాలిక విజయాలను ఒక నమూనాగా చూపుతూ ఇక్కడ అమలు చేసిన ఎల్.ఐ.సి. వ్యూహాన్ని, అందులో భాగమైన బహుముఖ దాడిని (ఎత్తుగడలు) దేశవ్యాప్తంగా విప్లవోద్యమంపై ప్రయోగించడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఏ.పి.లో మనం అనుసరించిన ఎత్తుగడలలో ఉన్న లోపాలను నిర్దిష్టంగా సమీక్షించి గుణపాఠాలు తీయడం ద్వారా, దేశవ్యాపితంగా శత్రువు తలపెట్టిన దాడిని ఓడించగల్గుతాము. ఏ.పి.తో పాటు మిగిలిన ప్రాంతాలలో ప్రజాయుద్ధాన్ని తీవ్రతరం చేయగల్గుతాము.

ఏ.పి. :

**2001** ప్రారంభంలో జరిగిన **15**వ రాష్ట్ర కాన్ఫరెన్స్‌లో, ఏపి ఉద్యమంలో భాగంగా ఉన్న ఈస్ట్ డివిజన్ ప్రాంతాన్ని, దానికున్న వ్యూహాత్మక ప్రాధాన్యత రీత్యా విడదీసి ప్రత్యేక జోన్‌గా అభివృద్ధి చేయాలనుకున్నాము. అప్పటికీ గెరిల్లా జోన్ స్థాయికి ఎదిగిన దక్షిణ తెలంగాణాలో గెరిల్లా యుద్ధాన్ని ఉన్నతస్థాయికి ఎదిగించాలని నిర్ణయించుకున్నాము. గుంటూరు, నల్లమల, రాయలసీమ ప్రాంతాలలో సన్నాహక కర్తవ్యాలు పూరించాలనుకున్నాము. ప్రత్యేకంగా గుంటూరు, నల్లమల ప్రాంతాలపై కేంద్రీకరించి గెరిల్లా జోన్‌గా అభివృద్ధి చేయాలనుకున్నాము. ఈ సాధారణ లక్ష్యాలను సాధించడానికి కాంగ్రెస్ డైరెక్షన్‌లో ఒక పథకాన్ని రూపొందించాము. ఈ పథకంలో ఎత్తుగడల ప్రతిదాడి కాంపియన్స్, కన్సాలిడేషన్ కాంపియన్, ఎడ్యుకేషన్ మరియు రెక్టిఫికేషన్ కాంపియన్స్‌ను టైంబౌండెడ్ ప్రోగ్రామ్స్‌గా రూపొందించి, రెండు సంవత్సరాలలో పూర్తి చేయాలనుకున్నాము. ఈ కాలంలోనే ప్రజా యుద్ధాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో స్టేట్ మిలిటరీ కమీషన్‌ను, సబ్ జోనల్ కమాండ్‌ను ఏర్పరచాము. రెండు ప్లాటూన్స్‌ను నిర్మించాము. మరోవైపు మైదాన ప్రాంతాల నిర్దిష్ట పరిస్థితుల్ని దృష్టిలో ఉంచుకొని నూతన ఎత్తుగడలు రూపొందించాము. ఈ ఎత్తుగడలలో భాగంగా మెదక్ జిల్లా నుండి మన బలగాలలో ప్రధాన భాగాన్ని నల్లమలకు రిట్రీట్ చేశాము. ఈ ప్రాంతంలో తిరిగి గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేసే లక్ష్యంతో, చిన్న నిర్మాణాల ద్వారా, రహస్య పని పద్ధతులు అనుసరిస్తూ ప్రజల్ని సంఘటితపరచడానికి కృషి చేశాము. రాజకీయ ఎత్తుగడల నినాదాల ప్రాతిపదికపై ప్రజల్ని కదిలించి రాజకీయ ఉద్యమాలు చేపట్టడానికి కేటాయింపులు, కేంద్రీకరణ పెంచాము. ఈ కర్తవ్యాన్ని చేపట్టడానికి ఎస్‌సి నేతృత్వంలో కో-ఆర్డినేషన్ కమిటీని నిర్మించాము. రెండు సంవత్సరాల కార్యాచరణను **2003** ప్రారంభంలో ప్లీనం జరిపి సమీక్షించాము. ఈ కాలంలోనే గుంటూరు నల్లమల ప్రాంతం గెరిల్లా జోన్‌గా అభివృద్ధి చెందింది. మిలిటరీ వర్క్‌లో మెరుగుదల సాధించాము. అయితే మాస్ వర్క్‌పై తగినంత కేంద్రీకరణ లేకపోవడంతో మాస్ బేస్ బలహీనపడింది. మొత్తంగా చూసినప్పుడు శత్రువు తలపెట్టిన బహుముఖ దాడిని ఎదుర్కొంటూ పురోగమించడంలో తగిన ఫలితాలను రాబట్టలేకపోయాము. దక్షిణ తెలంగాణలో బలహీనపడ్డాము. గుంటూరు జిల్లాలో మనం కొంతమేరకు చొరవను సంపాదించగలిగాము. నల్లమల, రాయలసీమలో నిలదొక్కుకోగలిగాము. మొత్తంగా రెండు సంవత్సరాల ఉద్యమాన్ని సమీక్షిస్తూ నిలదొక్కుకోగలిగామని సమీక్షించాము. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని తిరిగి మాస్‌బేస్‌ను బలోపేతం చేస్తూ గెరిల్లా యుద్ధాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో **2003** ప్రారంభం నుండి డిసెంబర్ వరకు ఒక సంవత్సరానికి కార్యాచరణ పథకాన్ని రూపొందించాము. ఈ

పథకంలో కరువు, భూమి వంటి సమస్యలతో పాటు ఎత్తుగడల ప్రతిదాడి, కన్సాలిడేషన్ వంటి అంశాలను జోడించి, వాటిని కాంపియన్స్ రూపంలో నిర్వహించాలనుకున్నాము. ఈ ప్లాన్ ప్రకారం కాంపియన్స్ అమలు జరిపి డిసెంబర్ **2003**లో మన కార్యాచరణను రివ్యూ చేశాము. ఈసారి శత్రు ఇంటెలిజెన్స్ (ఇన్‌ఫార్మర్ నెట్‌వర్క్)ని ధ్వంసం చేస్తూ శత్రు సాయుధ బలగాల దూకుడుకు కొంతమేరకు అడ్డుకట్ట వేయగల్గినప్పటికీ, శత్రు చొరవను దెబ్బతీయడంలో తగినంత పురోగతి సాధించలేకపోయామని సమీక్షించాము. ఈ పరిస్థితిలోనే రానున్న ఎన్నికల సందర్భంగా చంద్రబాబు ప్రభుత్వం తలపెట్టిన మరింత పెద్ద దాడిని దృష్టిలో ఉంచుకొని నాయకత్వాన్ని రక్షించుకొంటూ, శత్రువును ప్రతిఘటించే విధంగా ఎత్తుగడలు రూపొందించాము. ముఖ్యంగా అప్పటి రాజకీయ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని టి.డి.పి., బి.జె.పి. పార్టీలను రాజకీయంగా టార్గెట్ చేశాము. ఈ సమావేశంలో ఎస్.ఎం.సి., కమాండ్‌ను రద్దు చేయడంతో పాటు ఐదుగురు ఎస్‌సిఎంలను రిలీవ్ చేశాము. మిలిటరీ బాధ్యుణ్ణి నియమించడంతో పాటు అన్ని జిల్లాలలో ప్లాటూన్ నిర్మాణాలు ఏర్పాటు చేసాము. ఈ నిర్ణయాల వల్ల శత్రు దాడిలో మనం నాయకత్వ నష్టాలకు గురికాకుండా బయటపడగలిగాము. కొంతమేరకు శత్రువును ప్రతిఘటించగలిగాము. ఆ తరువాత రాష్ట్ర రాజకీయ పరిస్థితిలో వచ్చిన మార్పు ఫలితంగా, కాంగ్రెస్ పార్టీ మన పార్టీతో శాంతి చర్చలకు సిద్ధపడింది. మనం శాంతి చర్చలను యుద్ధంలో భాగంగా గుర్తిస్తూ ఒక రాజకీయ ఎత్తుగడగా ప్రభుత్వంతో చర్చలకు సిద్ధపడ్డాము. జనరల్‌గా ఈ అవగాహనను మనం కల్గి ఉన్నప్పటికీ చర్చల కాలంలో మనం తగిన మిలిటరీ సన్నాహాలు చేసుకోకపోవడం, శత్రు దాడిని ముందుగా ఊహించకపోవటం ఫలితంగా, జనవరి **2005** నాటికి శత్రువు చేసిన ప్రారంభ దాడిలోనే తీవ్రమైన నష్టాలకు గురైనాము. ఆ తరువాత ఆ దాడి మునుపెన్నడూ జరగనంతటి స్థాయిలో పెద్ద ఎత్తున జరుగుతున్నప్పటికీ, రిట్రీట్ వంటి ఎత్తుగడలు రూపొందించుకోకపోవడంతో గతంలో ఎప్పుడూ పొందనంతటి నష్టాలకు గురైనాము. ఉద్యమం టెంపరరీ సెట్ బ్యాక్‌కు గురైంది.

రివ్యూ అంశాలు :

**1)** శత్రువు అనుసరించిన బహుముఖ దాడిని సమగ్రమైన పథకంతో నిలువరించలేక పోయాము. శత్రు సాయుధ దాడిని గెరిల్లా యుద్ధం ద్వారా కొంతమేరకు అడ్డుకోగల్గినప్పటికీ పరిస్థితిలో వస్తున్న మార్పుల కనుగుణంగా సృజనాత్మక ఎత్తుగడలను అనుసరించలేక పోయాము. మన గెరిల్లా యుద్ధ ఎత్తుగడలను ముందుగా బహిర్గతం చేసే (సంచలనం కోసం) చెడు ధోరణి కొనసాగింది. ఈ పద్ధతి, శత్రువు ముందుగా అలర్ట్ కావడానికి దోహదపడింది. శాంతి చర్చలను యుద్ధంలో భాగంగా చూసినప్పటికీ

ఈ అవగాహనకు తగిన విధంగా మే **2004** ఎస్.సి. సమావేశంలో ఎస్.ఎం.సి.ని పునరుద్ధరించి మిలటరీ సన్నాహాలకు పథకం రూపొందించలేక పోయాము. ఎక్కడికక్కడ జిల్లా స్థాయిల్లో కొంతమేరకు మిలటరీ సన్నాహాలు జరిగినప్పటికీ ఎస్.ఎం.సి. లేని లోటు మిలటరీ సన్నాహాలపై సీరియస్‌గానే పడింది.

**2)** ఏ.పి. నిర్దిష్ట పరిస్థితుల్లో కాంగ్రెస్ ఇచ్చిన డైరెక్షన్‌ను అమలుచేయడంలో లోపాలున్నాయి. ముఖ్యంగా రెండవ రకం ఏరియాల్లో గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేయడంలో వ్యూహాత్మక ప్రాంతాలతో పోలిస్తే ఉన్న తేడాలను దృష్టిలోకి తీసుకోలేదు. చర్చల తదనంతరం శత్రువు మునుపెన్నడు చేపట్టనటువంటి స్థాయిలో నల్లమలపై కేంద్రీకరించి దాడి ప్రారంభించినప్పటికీ రిట్రీట్ ఎత్తుగడలు చేపట్టలేకపోయాము. చిన్న ఏరియాలకు పరిమితమై గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేసే క్రమంలో తీవ్రమైన నష్టాలకు గురైనాము. ఆగస్టు **2005** ఎస్.సి. మీటింగు నాటికి నిర్బంధ పరిస్థితిలో వచ్చిన మార్పులను దృష్టిలో ఉంచుకొని రిట్రీట్ ఎత్తుగడ చేపట్టాల్సి ఉండె. మన గెరిల్లా బలగాల మెనోవరబిలిటీకి అనుగుణంగా (నల్లమల, రాయలసీమ డివిజన్లను కలుపుతూ) విస్తరణ కార్యక్రమాన్ని చేపట్టడంలో, వ్యూహాత్మక ప్రాంతమైన ఏ.ఓ.బి.కి కేడర్‌ని పంపడంలో లోపాలు జరిగాయి.

3) మైదాన ప్రాంతాల్లో శత్రు నిర్బంధంలో వచ్చిన మార్పుల కనుగుణ్యంగా అభివృద్ధి చేయడంలో కొంత కృషి జరిగినప్పటికీ, వాటిని మరింతగా అభివృద్ధి చేయడంలోనూ, ఆ ఎత్తుగడలను కామ్రేడ్స్ సరిగా అమలుచేసేలా ఎడ్యుకేషన్ అందించడంలోనూ తగినంతగా కృషి చేయలేదు.

4) రాష్ట్ర ప్రజాసంఘాలను క్రియాశీలంగా పనిచేయించడంలోనూ, ప్రజాసంఘాల కోఆర్డినేషన్‌లో సమస్యలను పరిష్కరించడంలోనూ, సంఘ నాయకత్వంలో కార్మికవర్గ పని పద్ధతులు అభివృద్ధి చేయడానికి రెక్టిఫికేషన్ కార్యక్రమం చేపట్టడంలోనూ, మూడు జోన్ల ప్రజా ఉద్యమాల్ని కోఆర్డినేట్ చేయడంలోనూ, తగినంత శ్రద్ధ పెట్టలేదు. గ్రామీణ ప్రాంత ఉద్యమం, సాయుధ పోరాటం అభివృద్ధి చెందితే తప్ప ఈ ఉద్యమాలను నిలబెట్టుకోలేమనే సెక్టేరియన్ ఆలోచన ఇందుకు కొంతమేరకు దోహదపడింది.

## ఎన్.టి. :

ఎన్.టి. కాన్ఫరెన్స్ నాటికి (2000 డిసెంబర్) నిర్బంధం తీవ్రస్థాయికి పెరిగింది. మన ఉద్యమం డిఫెన్స్‌లో ఉందని అంచనా వేశాం. అప్పటివరకు ఏడు జిల్లా కమిటీలుగా కొనసాగుతున్న ఉద్యమంలో జరిగిన నష్టాల్ని, నిర్బంధాన్ని దృష్టిలో ఉంచుకొని కరీంనగర్

(పశ్చిమ), నిజామాబాద్ జిల్లాలను కలిపి ఒక్క జిల్లా కమిటీగా, సింగరేణి కమిటీని ఆదిలాబాద్ జిల్లా కమిటీతో కలిపి వేయడం వలన ఐదు జిల్లా కమిటీలుగా పునర్నిర్మించాం. ఇదే కాన్ఫరెన్స్‌లో మైదానాలు, పట్టణాల్లో ఉద్యమం దెబ్బతినడంతో పాటు కొన్ని శక్తులను రిట్రీట్ చేయడం వలన ఈ ప్రాంతాల్లో మన ఉద్యమం చాలావరకు తగ్గించబడింది. ఈ కాన్ఫరెన్స్‌లో ఇద్దరు ఎస్.జడ్.సి.ఎం.లతో పాటు, 20 మంది ఏ.సి./డి.సి. స్థాయి నాయకత్వ కామ్రేడ్స్‌ను డి.కె.కు, సి.సి. అవసరాల కోసం పంపించడం జరిగింది. వీటితో పాటుగా మూడు ప్లాటూన్ల నుండి ఏడు ప్లాటూన్లకు నిర్మాణాలను పెంచడం, ప్రజా పునాది, మన నిర్మాణాలను దృష్టిలో ఉంచుకొని గోదావరి తీరాన గల అటవీ ప్రాంతాల్లో గెరిల్లా బేస్‌లను అభివృద్ధిచేయాలని నిర్ణయించాం. శత్రు నిర్బంధాన్ని తిప్పికొట్టడానికి టి.సి.ఓ.సి. క్యాంపెయిన్‌ను వెంటనే చేపట్టాం. రాష్ట్రంలో పి.జి.ఏ.ను కూడా ఇదే కాన్ఫరెన్స్ సందర్భంగా ఏర్పాటు చేశాం.

9వ కాంగ్రెస్‌లో విముక్తి ప్రాంతాలు నిర్మించాలనే టాస్క్‌లో భాగంగా విముక్తి ప్రాంతాల ప్రాధాన్యతలో ఎన్.టి.ని రెండవ స్థానంలో పెట్టడం జరిగింది.

రెండు నెలల కోసం నిర్ణయించిన టి.సి.ఓ.సి. పాక్షికంగా విజయవంతం అయ్యింది. శత్రువు దూకుడును తగ్గించలేకపోయాం. సి.సి. నిర్ణయంలో భాగంగా మరో నాలుగు నెలలు టి.సి.ఓ.సి. 2001 ఆగస్టు నుండి చేపట్టాం. ఈ మొత్తం టి.సి.ఓ.సి. క్యాంపెయిన్స్‌లో ప్రధానంగా రెయిడ్స్ మీద కేంద్రీకరించాం. వాస్తవంగా అప్పటికే రెయిడ్స్‌ను అరికట్టడానికి శత్రువు పోలీసు స్టేషన్స్, క్యాంపులకు ఫోర్టిఫికేషన్స్‌తో పాటు అనేక చర్యలు చేపట్టాడు. మన ఉద్యమం డిఫెన్స్‌లో ఉండి ప్రజా పునాది తగ్గడం, చొరవ తగ్గిన స్థితిలో మన స్వీయాత్మక శక్తులున్నాయి. ఈ స్థితిలో మన రెయిడ్స్ విజయవంతం కాలేదు. శత్రువు దూకుడు మరింత పెరిగింది. 2002 నాటికి తీవ్రస్థాయిలో నష్టాలు ప్రారంభమైనాయి. రాష్ట్ర నాయకత్వంలో ఇద్దరు ఎస్.జడ్.సి.ఎం.లను, DCSతో పాటు కొందరు DCMలను, ఏ.సి. స్థాయి నాయకత్వాన్ని కోల్పోయాం. 2002 జనవరిలో జరిగిన ఎన్.టి. సెక్రటేరియట్ మీటింగులోనూ, సి.ఆర్.బి, మీటింగులోనూ, ఆగస్ట్ ఎస్.జడ్.సి. మీటింగులోనూ ఉద్యమ స్థితిని అంచనా వేసి మరిన్ని ఎత్తుగడలు తీసుకున్నాం. ఈ మీటింగ్‌లలో ఉద్యమం ఆటులోకి చేరిందని మరిన్ని డిఫెన్స్ టాక్టిక్స్ తీసుకోవాలని నిర్ణయించాం. ఆ మేరకు పోరాట, నిర్మాణ రూపాల్లో కొన్ని ముఖ్యమైన మార్పులు చేశాం. వివిధ సెక్షన్లను సంఘటితం చేయడానికి నిర్మాణపు రూపాలలో కొన్ని మార్పులు చేయడంతోపాటు మైదాన ప్రాంతంలో పనిచేయడానికి అవసరమైన ఎత్తుగడలు తీసుకున్నాం. ఉద్యమాన్ని అభివృద్ధి చేయడానికి పద్ధతులలో అవసరమైన కొన్ని మార్పులు చేసుకున్నాం. రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితిని అంచనా వేసి TDP-BJP నాయకుల్ని టార్గెట్

చేయాలనే నిర్ణయాన్ని అమలులో పెట్టడంతో పాటు ప్రపంచ బ్యాంకు పాలసీలను బహిర్గతపర్చే కార్యక్రమాన్ని తీసుకున్నాం. శత్రు నిర్బంధంపై అంచనా సరిగానే వేసినప్పటికీ ఇంతటి నిర్బంధంలో కూడా ఎన్.టి.లో రిట్రీట్ చేపట్టాల్సిన అవసరం లేదని భావించడం జరిగింది. 2002 నవంబర్ సి.సి. మీటింగ్‌లో ఎన్.టి. ఉద్యమం ఆటులో ఉందని, అక్కడ తీసుకున్న ఎత్తుగడలను దృఢంగా అమలుచేయాలని సి.సి. చెబుతూ రిట్రీటింగ్‌పై సి.సి. కూడా నిర్ణయం తీసుకోలేదు. ఎన్‌కౌంటర్లలో నష్టపోవడం, సరెండర్లు పెరగడంతో పాటు కంబాట్ ప్లాటూన్లు బలహీనపడ్డాయి. దీనితో ఎన్.టి. ఉద్యమం మరింతగా దెబ్బతిన్నది. 2003 జూన్‌లో జరిగిన సి.ఆర్.బి. సమావేశంలో ఎన్.టి. పరిస్థితిని మళ్లీ సమీక్షించాం. స్వీయాత్మక రక్షణ కోసం ఒక భాగాన్ని రిట్రీట్ చేయాలని, ఎన్.టి.లో నిర్మాణాలను తగ్గించి జిల్లాకొక్క స్పెషల్ కమిటీని నిర్మించి వీటి నాయకత్వం కింద ప్లాటూన్లను నిర్మించాలని, ఇవి మిలిటరీ, ఆర్గనైజేషన్ కర్తవ్యాలను చేపట్టడానికి సెక్షన్‌ల వారీగా కేంద్రీకరణ, వికేంద్రీకరణ పద్ధతిలో పనిచేయాలని నిర్ణయించాం. 2003 సెప్టెంబర్‌లో రాష్ట్ర ప్లీనం జరిగింది. ఈ ప్లీనం సందర్భంగా జరిగిన మీటింగ్‌లో సి.ఆర్.బి. నిర్ణయం మేరకు SZC సంఖ్యను తగ్గించి, ఎస్.ఎం.సి.ని రద్దు చేసి, ఒక ఎస్.జడ్.సి.ఎం.ను మిలటరీ ఇంఛార్జ్‌గా నియమించింది. కంబాట్ ప్లాటూన్లు, కమాండ్స్ రద్దు చేసింది. నిజామాబాద్ డివిజన్‌లో స్పెషల్ కమిటీ నిర్మాణం చేసింది. రిట్రీటింగ్ SZC నుండి ఏ.సి. వరకు వివిధ స్థాయిల నాయకత్వ కామ్రేడ్స్‌ను 40 మందిని ప్రధానంగా డి.కె.కు రిట్రీట్ చేసింది. ఆటులో కొనసాగించాల్సిన మన పని విధానం గురించిన సర్క్యులర్‌ని కూడా ఈ ప్లీనం సందర్భంగా రూపొందించుకున్నాం. రహస్య నిర్మాణాలు, మిలీషియా నిర్మాణంపై నిర్ణయాలు తీసుకున్నాం. అప్పటి రాజకీయ పరిస్థితిలో రాబోయే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి పరిణామాలు సంభవించే అవకాశాలున్నాయో అంచనా వేస్తూ ఎన్నికలను బహిష్కరించడంతో పాటు BJP, TDPని టార్గెట్ చేస్తూ ఎత్తుగడలు చేపట్టాం. అసెంబ్లీ ఎన్నికల్లో TDP-BJP ఓటమి తర్వాత రాష్ట్ర రాజకీయ పరిస్థితిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో చర్చల ఎత్తుగడ చేపట్టాం. చర్చలు విఫలమైన తర్వాత నిర్బంధం తీవ్రమై ఒక ఎస్.జడ్.సి.ఎం.తో పాటు ఆరుగురు డి.సి.ఎం.లను, కొందరు దళసభ్యులను కోల్పోయాం. పటిష్టమైన కార్యక్రమం తీసుకుంటూనే వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో కొన్ని దళాల నుంచి కొందరు సభ్యులతో పాటు కొన్ని దళాలను కూడా ఖమ్మం జిల్లాకు సీజనల్ రిట్రీట్ చేశాం. ఈ కాలంలో నష్టాలు తగ్గించగలిగాం. తదుపరి పరిణామాల్లో ఖమ్మం జిల్లా కమిటీని కొత్తగా నిర్మాణం చేసి ఉద్యమాన్ని విస్తరింపజేసి డి.కె.-AOB మధ్య విస్తరణ కార్యక్రమాన్ని చేపట్టాం. ఖమ్మం జిల్లాలో ప్రాథమికంగా పాజటివ్ అభివృద్ధి ఉంది. తదుపరి 2005

నవంబర్ నుండి 2006 జనవరి వరకు టి.సి.ఓ.సి. క్యాంపెయిన్, ఎండాకాలంలో NT-DK బోర్డర్ ప్రతిఘటన చేపట్టాం. ఈ కాలంలో కూడా మరికొంత మంది డి.సి.ఎం.లను ఎన్‌కౌంటర్స్‌లో కోల్పోయాం. ఈ టి.సి.ఓ.సి.లలో శత్రువుపై కొన్ని ఆంబుష్‌లు చేసి పోలీసుల్ని గాయపర్చాము.

**రివ్యూ అంశాలు :**

1) 2000 డిసెంబర్ ఎన్.టి. స్పెషల్ జోనల్ కాన్ఫరెన్స్‌లోనూ, 9వ కాంగ్రెస్‌లోనూ ఎన్.టి. ఉద్యమం డిఫెన్స్ స్థితిలో ఉందని అంచనా వేసినప్పటికీ, దానిపై లోతైన అవగాహనకు రాలేదు. తత్ఫలితంగా డిఫెన్స్ స్థితికి అనుకూలమైన ఎత్తుగడలు కొన్ని తీసుకున్నప్పటికీ, ప్లాటూన్స్ నిర్మాణాలను శక్తికి మించి పెంచడం, గెరిల్లా బేస్‌ల నిర్మాణాన్ని తక్షణ లక్ష్యంగా ఎంచుకోవడం లాంటి ఎత్తుగడలు డిఫెన్స్ స్థితిని ప్రతిబింబించేవి కావు. 9వ కాంగ్రెస్‌లో రెండవ కేటగిరీ వ్యూహాత్మక ప్రాంతాల కిందికి వచ్చే NTని, విముక్తి ప్రాధాన్యతలో రెండవ స్థానంలో పెట్టడం లాంటి నిర్ణయాలు స్వీయాత్మక అంచనా ఫలితమే. మనం ఉద్యమ స్థితిపై సరియైన నిర్ణయాలకు వచ్చి ఉంటే **2000** డిసెంబర్ లోనే రిట్రీట్‌తో పాటు ఎన్.టి.లోనే ఖమ్మం జిల్లాకు విస్తరించడం, మరికొన్ని శక్తులను డి.కె. లక్ష్యానికి సహాయకారిగా పంపుకుంటూ గోదావరి తీర ప్రాంతంలో గెరిల్లా యుద్ధాన్ని తీవ్రం చేసే ఎత్తుగడలు తీసుకోవాల్సింది. అంతేగాకుండా **2000** డిసెంబర్ నాటికి **NT**లో నెలకొన్న పరిస్థితిని మరింత లోతుగా అధ్యయనం చేసి అప్పుడే విస్తరణకు బలగాలను పంపాల్సి ఉండే.

2) 2002లో ఉద్యమం ఆటులో ఉందని సరియైన అంచనాకు వచ్చినప్పటికీ ఎన్.టి. నుండి మన బలగాలను రిట్రీట్ చేయకపోవడం, సకాలంలో రిట్రీట్ ఎత్తుగడలు చేపట్టడంలో చొరవ ప్రదర్శించలేదు.

3) ప్రతిఘటనకు తగిన సన్నాహాలు చేసుకోకుండా టి.సి.ఓ.సి.లకు పూనుకోవడం, వీటిలో మన బలగాలు ఎక్కువకాలం ఎంగేజ్ అయినప్పటికీ పరిస్థితులకు తగిన ఎత్తుగడలు తీసుకోలేక పోవడంతో పాటు, మొదట విజయాలు చేకూరే అవకాశాలు లేని రెయిడ్స్‌పై కేంద్రీకరించాం. తదుపరి ఈ లోపాన్ని గుర్తించి ఆంబుష్‌లపై కేంద్రీకరించినప్పటికీ శత్రు ఫార్మేషన్స్, శత్రు ఎత్తుగడలను దృష్టిలో ఉంచుకొని ఆంబుష్ పద్ధతులను ఎంచుకోకపోవడం వల్ల ప్రతిఘటనలో బలహీనపడిపోయాం. ఎన్.టి.లో మన బలగాలు శత్రు బలగాల్ని ప్రతిఘటించి సత్ఫలితాలు సాధించలేక

పోవడంతో ఉద్యమంపై చాలా నెగెటివ్ ప్రభావం పడింది. చొరవ కోల్పోతూ వచ్చాం.

ఏ.ఓ.బి. :

**2000** డిసెంబర్‌లో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహాసభ, ఈస్ట్ రీజియన్ ప్రాంతాన్ని వ్యూహాత్మక ప్రాధాన్యత కల్గిన ప్రాంతంగా గుర్తించింది. ఏ.పి. నుండి వేరయి ఏ.ఓ.బి. కమిటీగా ఏర్పడింది. **9**వ కాంగ్రెస్ ఏ.ఓ.బి.ని విముక్తి ప్రాంత లక్ష్యంతో పురోగమింపజేయాలని పిలుపునిచ్చింది. జోన్‌లో శ్రీకాకుళం డివిజన్‌కు ఉద్యమ స్థాయి రీత్యా పరిమితులున్నప్పటికీ గెరిల్లాజోన్‌గా గుర్తించాము. కాంగ్రెస్ రూపొందించిన నాలుగు కర్తవ్యాలను - టి.సి.ఓ.సి., ఎడ్యుకేషన్, రెక్టిఫికేషన్, కన్సాలిడేషన్ క్యాంపెయిన్స్‌ను జోన్‌లో తీసుకున్నాం. ఈ నాల్గు క్యాంపెయిన్ల ద్వారా మంచి ఫలితాలను సాధించాం. ఉద్యమంపై పాజిటివ్ ప్రభావాన్ని వేశాం. ఈ కాలంలో మన స్వీయాత్మక శక్తులు పెరిగాయి. మిలీషియా ప్రతిఘటన పెరిగింది. ఈస్ట్ నుండి వేరుచేసి మల్కన్‌గిరి డివిజన్‌ను ఏర్పర్చాం. ఈస్ట్‌లో గెరిల్లాబేస్ ప్రాంతాన్ని ఎంచుకొని పని ప్రారంభించాం. ఈస్ట్‌లో మరో రెండు ఏరియా కమిటీలను ఏర్పర్చి, విస్తరించాం. **2000** చివరి నాటికి శ్రీకాకుళ ఉద్యమం ఎదుర్కొంటున్న బలహీనతలను ఈ క్యాంపెయిన్స్‌ను అమలుచేయడం ద్వారా ఒక మేరకు అధిగమించాం. ఉద్యమ పరిస్థితిలో కొంత మార్పు వచ్చింది. మోటు, కలిమెల రెయిడ్స్ మంచి ప్రభావాన్ని వేసి పి.ఎల్.జి.ఏ.ను సాయుధం చేశాయి. **2002**లో జరిగిన అనకాపల్లి-చోడవరం రెయిడ్స్ ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ ప్రభావాన్ని వేశాయి. ఈ రెయిడ్స్ తర్వాత గ్రేహౌండ్స్ యూనిట్స్‌ను స్థానికంగా ఏర్పర్చుకుంటూ, తీవ్రదాడిని ప్రారంభించాడు. ఎల్.ఐ.సి. వ్యూహంలో భాగంగా మిలీషియాను దెబ్బతీయడం కొరకు మిలీషియా సరెండర్లను, ఆ తర్వాత దళ సభ్యుల సరెండర్ల పథకాన్ని తీసుకున్నాడు. మరోవైపు సంస్కరణలు విభిన్న పద్ధతుల్లో అమలుపర్చాడు.

**2002** మధ్య నుండి **2003** చివరకు విముక్తి ప్రాంత లక్ష్యంతో ప్రజాయుద్ధాన్ని తీవ్రతరం చేయడంలో భాగంగా కొన్ని నిర్ణయాలు తీసుకున్నాం. ఎస్.జడ్.సి. సంఖ్యను పెంచుకొని జడ్.ఎం.సి.ని, సెక్రటేరియట్‌ను ఏర్పర్చాము. గెరిల్లా బేస్‌ను నిర్మించడంలో ఉన్న బలహీనతలను అధిగమించడం కొరకు ప్లాన్ చేసుకున్నాం. ఈ కాలంలోనే బాసధార ఉద్యమం డివిజన్ ఉద్యమంగా ఎదిగింది. అయితే ఈ కాలంలో శత్రువు ప్రవేశపెట్టిన సరెండర్ల పాలసీని నిర్వీర్యపర్చలేక పోయాం. మరొకవైపున కొనసాగుతున్న శత్రుదాడిని ఎదిరిస్తూ ఫీల్డ్‌లో శత్రువును నిర్మూలించలేకపోయాం. గెరిల్లాబేస్ ప్రాంతంలో మాత్రం శత్రువుతో తలపడుతూ నిలబెట్టుకోగలిగాం. **2003** చివర్లో జరిగిన ప్లీనం ఉద్యమంలో ఎదుగుదలను, స్వీయాత్మక శక్తుల్లో పెరుగుదలను, కమిటీ పటిష్టతను గుర్తిస్తూ, శత్రుదాడిని ఎదుర్కోవడంలో తీవ్రమైన బలహీనతలున్నాయని, ఉద్యమం అన్యవర్గ ధోరణులను ఎదుర్కొంటున్నదని గుర్తించింది.

అలిపిరి దాడి తర్వాత పరిస్థితిని అంచనా వేయడంలో ఉన్న స్వీయాత్మకత, ఉదారవాదం వల్ల ఎస్.జడ్.సి.ఎం. కా. అరుణ, విశాఖ డి.సి.ఎం. కా. జనార్ధన్‌లు అమరులైనారు. **2004**లో జరిగిన అసెంబ్లీ, పార్లమెంటరీ ఎన్నికల్లో టి.డి.పి., బి.జె.పి.లను టార్గెట్ చేసి, ఒంటరి చేసే ఎత్తుగడలను ఎంచుకున్నాం. ఈ ఎత్తుగడ రాజకీయంగా మంచి ప్రభావాన్ని వేసింది. ఎన్నికల సమయంలో శత్రువును ప్రతిఘటిస్తూ ఉద్యమాన్ని నిర్మూలించే శత్రు ఎత్తుగడలను వమ్ము చేశాం. గెరిల్లా బేస్ ప్రాంతంలో **70** గ్రామాల్లో ప్రజలు ఎన్నికల్ని బహిష్కరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో టి.డి.పి.-బి.జె.పి. ఓటమి తర్వాత రాష్ట్ర రాజకీయ పరిస్థితిలో అనుకూలత ఏర్పడింది. ఈ స్థితిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో చర్చల ఎత్తుగడలు చేపట్టాం. ఆనాడు జరిగిన ఎస్.జడ్.సి. మీటింగ్ చర్చల పరిస్థితిని సరిగా అంచనా వేసుకొని రాజకీయ, మిలటరీ ఎత్తుగడలను ఎంచుకున్నప్పటికీ చర్చల తర్వాత శత్రువును ఎదుర్కొనే విధంగా మిలటరీ సన్నాహాలను చేసుకోవడంలో సీరియస్‌నెస్‌ను ప్రదర్శించలేదు. ఫలితంగా శత్రువు చేపట్టిన పెద్ద దాడి క్యాంపెయిన్‌ను నిలువరించలేకపోయాము. ఫీల్డ్‌లో కొన్ని నష్టాలకు గురైనాము. వెసులుబాటు కాలంలో విస్తృతంగా రాజకీయంగా ప్రభావం వేయగలిగాం. రిక్రూట్స్‌ను పెంచుకున్నాం. చర్చలు విఫలం అయిన తర్వాత, అప్పటికే ఉన్న అన్యవర్గ ధోరణులు సరిదిద్దుకోక పోవడం వల్ల, గెరిల్లా బలగాల్లో ఉన్న బలహీనత రీత్యా శత్రుదాడిని ఎదుర్కోలేక పోయాం. చర్చల తర్వాత నుండి ఇప్పటి వరకు ఒరిస్సా-ఆంధ్ర పోలీసులు సంయుక్తంగా జరిపిన దాడిలో **25** మంది కామ్రేడ్స్ అమరులైనారు. ఎస్.ఎం.సి. చీఫ్ వినయ్ తనలో ఉన్న అన్యవర్గ ధోరణులను సరిదిద్దుకోలేని స్థితిలో, టెక్నికల్ తప్పులు చేసి అరెస్టు అయి, బలహీనపడి సరెండర్ అయ్యాడు. నిర్ణయించుకున్న దాడుల పథకాలన్నింటినీ శత్రువు ముందు బహిర్గత పర్చడం వల్ల కూడా ప్రతిఘటనకు దెబ్బ తగిలింది.

ఈ నేపథ్యంలో అక్టోబర్ **2006**లో జరిగిన జోన్ కాన్ఫరెన్స్ ఉద్యమం బలహీనపడిందని నిర్ణయించింది. శ్రీకాకుళం, ఈస్ట్ ఉద్యమాలు తీవ్రంగా బలహీనపడ్డాయి. ఎల్.ఐ.సి. దాడికి తగిన విధంగా ఎత్తుగడలు ఎంచుకోక పోవడం, ఉద్యమాన్ని కొనసాగించడంలో డిపార్టుమెంటలిజం తలెత్తడం; యుద్ధం, అధికారాన్ని స్థాపించే కృషిలో ఫలితాలు సాధించే విధంగా పని లేకపోవడం; కోరాపుట్, ఉదయగిరి లాంటి రెయిడ్స్‌లో విజయం సాధించినప్పటికీ, ఫీల్డ్‌లో శత్రువును దెబ్బతీసే విధంగా పట్టుదలగా కృషి లేకపోవడం వల్ల ఉద్యమం బలహీనపడింది. **2005** ఆగస్టు నాటికే ఉద్యమం బలహీనతపడినప్పటికీ అంచనా కట్టడంలో ఎస్.జడ్.సి. ఆత్మసంతృప్తికి గురయ్యింది. ప్రస్తుతం ఉద్యమ స్థితిలో మార్పు తీసుకు రావడానికి నూతన ఎత్తుగడలను ఎంచుకున్నది.

రివ్యూ అంశాలు :

1) 2003 తర్వాత ఉద్యమంలో ముందుకు వచ్చిన బలహీనతల్ని సకాలంలో అర్థం చేసుకొని నాయకత్వం ఆ సమస్యలపై కేంద్రీకరించి అధిగమించడానికి కృషి

తగినంతగా చేయలేదు. గెరిల్లా బేస్ ఉద్యమ నిర్మాణంపై తగినంతగా కేంద్రీకరించలేదు.

2) ఈ కాలమంతా ప్రతిఘటనలో మంచి విజయాలు వచ్చినప్పటికీ ఏ.పి.లో శత్రు బలగాలపై దాడుల్ని కేంద్రీకరించకుండా ఒరిస్సా శత్రువుపై దాడులు కేంద్రీకరించడం జరిగింది. దీని వలన ఆయుధాలు పెద్దమొత్తంలో సంపాదించుకున్నప్పటికీ ఏ.పి. శత్రు దూకుడును అరికట్టలేకపోయాం. ప్రధానంగా రెయిడ్స్‌పై కేంద్రీకరించి విజయాలు సాధించడం జరిగింది. కాని ఆంబుష్‌లలో బ్రేక్‌త్రూ తీసుకొని రాలేదు.

## మూడు జోన్ల సామాన్య అంశాలు :

**1.** శత్రువు తలపెట్టిన బహుముఖదాడిని ఎదుర్కొనే విధంగా సమగ్రమైన పథకాన్ని రూపొందించుకోలేక పోయాము. శత్రు సాయుధ దాడిని ఎదుర్కోవటంలో గెరిల్లా యుద్ధ ఎత్తుగడలను సృజనాత్మకంగా అన్వయించలేకపోయాము. ముఖ్యంగా లోపలికి చొచ్చుకు వస్తున్న శత్రు సాయుధ బలగాలను నిర్మూలించడంలో ఆంబుష్ పద్ధతిని అభివృద్ధి చేయలేక పోయాము.

**2.** ప్రభుత్వం బహుముఖ దాడి ద్వారా ప్రజలను మన నుండి వేరు చేసే ప్రక్రియను అనుసరించినప్పుడు ఆ ప్రయత్నాన్ని గండి కొట్టలేకపోయాము. ఎప్పటికప్పుడు నూతన ఎత్తుగడల ద్వారా ప్రజలతో సజీవ సంబంధాలను కొనసాగించడంలో వెనుకబడిపోయాము.

**3.** శత్రుదాడికి వ్యతిరేకంగా మూడు జోన్లు ఐక్యంగా మిలటరీపరమైన సమన్వయంతో ప్రతిఘటించేందుకు తగిన నిర్మాణ రూపాలను, పద్ధతులను ఎంచుకోలేదు.

**4.** ఎన్.టి. ఉద్యమం శత్రువుతో తలపడి సంపాదించిన అనుభవాల్ని రాష్ట్రంలోని ఇతర రెండు జోన్లలో అన్వయించడానికి ప్రయత్నాలు తక్కువగా జరిగాయి. దీనితో ఎక్కడి అనుభవం అక్కడే ఉండిపోయింది. వాటిని క్రియాశీలంగా అన్వయించక పోవడం వల్ల మళ్లీ తిరిగి అవే నష్టాలు పునరావృతమైనాయి.

**5.** గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేసేందుకై విస్తరణకు తగినంతగా ప్రాధాన్యత ఇవ్వలేదు. శత్రు నిర్బంధంలో చిన్న ఏరియాలకు పరిమితమై గెరిల్లా యుద్ధంలో చొరవ కోల్పోవలసి వచ్చింది. ముందుచూపుతో మన గెరిల్లా బలగాలు మెనోవరిబిలిటీని కలిగి ఉండేలా ఏరియాలను విస్తరించలేకపోయాం.

**6. 2000** డిసెంబర్‌లో **PLGA** ఏర్పడ్డ తర్వాత మిలటరీ పనిపై స్పెషలైజేషన్ కోసం కృషి చేసే క్రమంలో మాస్ వర్క్‌ను-మిలటరీ వర్క్‌ను సమన్వయించి నడపడంలో

ఎదురైన సమస్యలను సరిగా పరిష్కరించని ఫలితంగా రెండు రంగాల్లో (మాస్ వర్క్-మిలటరీ వర్క్) నెగెటివ్ ప్రభావం పడింది.

**7.** నాయకత్వ పనిశైలి లోని లోపాలు, క్రియాశీలంగా ముందుచూపు కలిగి ఉండడంలో వెనుకబడి ఉండడంతో ఉద్యమం తీవ్ర సమస్యలు ఎదుర్కొన్నది.

**8.** మైదానాల్లో ఎత్తుగడలు, పని విధానానికి సంబంధించి 2002లో కొంత ప్రయత్నం చేసినప్పటికీ ఆ పని విధానాన్ని, ఎత్తుగడలను మరింత అభివృద్ధి చేయలేక పోయాం.

**9. 2004**లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం లోకి వచ్చిన నిర్దిష్ట రాజకీయ పరిస్థితుల్లో మనం చర్చలకు వెళ్లకుండా ఉండాల్సింది. అంతే కాకుండా చర్చల ముగింపు సమయంలో రాజకీయ పరిస్థితిని అంచనా కట్టడంలోనూ, శత్రుదాడిని పసిగట్టడంలోనూ, మిలటరీ సన్నాహాలలోనూ విఫలమైనాము. ఆ తర్వాత శత్రుదాడి తీవ్రతను అర్థం చేసుకొని బలగాలను రక్షించుకునే ఎత్తుగడలను చేపట్టలేక పోయాము. ముఖ్యంగా ఏ.పి.లో రిట్రీట్ ఎత్తుగడను చేపట్టలేక పోయాము.

పై సమీక్షాంశాలను దృష్టిలో ఉంచుకొని శత్రు బహుముఖ దాడిని తిప్పికొట్టేందుకు ప్రధానంగా ఈ క్రింది ఎత్తుగడలను సృజనాత్మకంగా అన్వయించాలి.

1. నిర్దిష్ట పరిస్థితులపై ఆధారపడి గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేసే ఎత్తుగడలు
2. రాజకీయ ఎత్తుగడలు
3. ఆటు-పోటు ఎత్తుగడలు
4. సైనిక విన్యాసాలకు సరిపోయినంత ప్రాంతం
5. ఏ.పి.లోని మూడు జోన్ల మధ్య అంతస్సంబంధాలు

వీటిని ఒకదాని వెంట ఒకటి విశ్లేషించి, సంశ్లేషిద్దాం.

## 1) నిర్దిష్ట పరిస్థితులపై ఆధారపడి గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేసే ఎత్తుగడలు :

అడవులు, సెమీ ఫారెస్ట్, విశాలమైన మైదాన ప్రాంతాలు కలిగి ఉండడం, మన పార్టీ నాయకత్వంలో ప్రజలు సుదీర్ఘమైన విప్లవ పోరాట అనుభవాలను, సంప్రదాయాలను కలిగి ఉండటం, రాష్ట్రంలో విశాల ప్రజానీకంపై మన రాజకీయ ప్రభావం ఉండడం, రాష్ట్రంలో సుదీర్ఘ కాలం ప్రజా సాయుధ గెరిల్లా బలగాలకు, శత్రు సాయుధ బలగాలకు గెరిల్లా యుద్ధం జరిగి

ప్రస్తుతం తాత్కాలిక సెట్‌బ్యాక్‌కు గురికావడం, సమాజంలో ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాల్లో కొన్ని గణనీయ మార్పులు జరిగి ఉండడం, కమ్యూనికేషన్స్, రోడ్ల అభివృద్ధి, శత్రువు మిలటరీపరంగా ఆధునీకరించబడి ఉండడం - అనే అంశాలను పరిగణన లోకి తీసుకొని ఆంధ్రప్రదేశ్‌లో విముక్తి ప్రాంతాలను స్థాపించడం అనే అత్యంత సంక్లిష్టమైన సమస్యను పరిష్కరించాల్సి ఉంటుంది.

ఇలాంటి ప్రాంతాలు సుదీర్ఘకాలం గెరిల్లాజోన్లుగా ఉంటూ, వ్యూహాత్మక ప్రాంతాలు విముక్తి ప్రాంతాలుగా అభివృద్ధి చెందడానికి అన్ని విధాల సహాయకారిగా ఉంటాయి. విముక్తి ప్రాంతాల సహకారంతో ఈ గెరిల్లా జోన్లు విముక్తి ప్రాంతాలుగా మారడానికి అవకాశం లభిస్తుంది. గెరిల్లాజోన్లకు, విముక్తి ప్రాంతాలకు మధ్య ఉన్న గతితార్కిక సంబంధాన్ని అర్థం చేసుకోవడం ద్వారానే విప్లవోద్యమాలను అభివృద్ధి చేయగలం. ప్రస్తుత ఉద్యమ పరిస్థితుల్లో ఇలాంటి ప్రాంతాల్లోని గెరిల్లా జోన్లలో గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేయడానికి తక్షణ లక్ష్యం మొదటి రకం వ్యూహాత్మక ప్రాంతాలు విముక్తి ప్రాంతాలుగా అభివృద్ధి చెందడానికి సహాయకారిగా ఉండాలి. అయితే శత్రువుకు మనకు మధ్య బలాబలాలలో, ప్రజా యుద్ధంలో, దేశ రాజకీయ పరిస్థితిలో గణనీయమైన మార్పులు జరిగినప్పుడు ఇలాంటి రెండవ రకం ప్రాధాన్యత కలిగిన ఏరియాల్లోని గెరిల్లాజోన్ల తక్షణ లక్ష్యం విముక్తి ప్రాంతాల అభివృద్ధిగానే ఉంటుంది.

ప్రస్తుతం ఉన్న పరిస్థితులు, మన ఉద్యమ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని గెరిల్లా యుద్ధ ఎత్తుగడలు ఉండాలి. మరీ ముఖ్యంగా ఉద్యమాలు తాత్కాలిక సెట్‌బ్యాక్‌కు గురైన నేపథ్యంలో అందుకనుకూలమైన ఎత్తుగడలు చేపట్టడం వల్లనే ఉద్యమాన్ని ఆటు నుండి పోటులోకి పురోగమింపజేయగలం. నేటి మన ఎత్తుగడల లక్ష్యం పరిస్థితుల కనుగుణంగా గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేయడంగానే ఉండాలి.

గెరిల్లా యుద్ధం అభివృద్ధి కావాలంటే ప్రజల క్రియాశీల భాగస్వామ్యం తప్పనిసరిగా అవసరం. ఉద్యమాలు సెట్‌బ్యాక్‌కు గురైనప్పుడు తిరిగి ప్రజలను పోరాటరంగం మీదకు తేవడానికి తీవ్రమైన కృషి చేయాల్సిన అవసరం ఉంటుంది. ప్రజలను రాజకీయంగా సమీకరించడం, వారిని దైనందిన, రాజకీయ, ఆర్థిక పోరాటాల్లోకి నడిపించడం, సంఘటితపర్చడం, గెరిల్లా యుద్ధంలో వారిని క్రియాశీలంగా భాగస్వాములను చేయడం ముఖ్యమైన కర్తవ్యాలుగా ఉంటాయి. ఈ రెండు రకాల పోరాటాలను సమన్వయించి నడపడం ద్వారా గెరిల్లా యుద్ధాన్ని అభివృద్ధి చేయగలం.

మనం యుద్ధాన్ని తీవ్రతరం చేయడానికి అవసరమైన నిర్మాణ రూపాలు చేపట్టాల్సి

ఉంటుంది. ఇందులో యుద్ధం చేసే మిలటరీ నిర్మాణాలైనా, ప్రజల్ని సమీకరించేవైనా అప్పుడు ఉండే నిర్దిష్ట పరిస్థితులను బట్టి చేపట్టాల్సి ఉంటుంది. ఒకేసారి మనం చేపట్టే నిర్మాణరూపాలు సుదీర్ఘకాలం అలాగే ఉంటాయనిగానీ, అన్ని ప్రాంతాల్లో నిర్మాణ రూపాలు ఒకేలా ఉంటాయని గానీ భావించకూడదు. వాటిని పరిస్థితులు మారగానే లేదా ఆయా ప్రాంతాల్ని బట్టి మార్పు చేసుకోవాల్సి ఉంటుంది. ఇది అన్ని రకాల సాయుధ సాయుధేతర నిర్మాణాలకూ, కమిటీ/కమాండ్ నిర్మాణాలకు కూడా వర్తిస్తుంది.

శత్రువు పెద్దయెత్తున సాయుధ అణచివేత క్యాంపెయిన్స్ చేపడుతున్నప్పుడు వాడి బలగాలను విభజించే ఎత్తుగడలను చేపడుతూ, శత్రువు తాలూకు చిన్న విభాగాలపై అధిక సంఖ్యలో మన బలగాలను కేంద్రీకరించి దాడుల్ని చేయాల్సి ఉంటుంది. అప్పటికి శత్రుదూకుడును అరికట్టలేమనుకున్నప్పుడు మాత్రమే రిట్రీట్ ఎత్తుగడ తీసుకోవాలి. మన బలగాల్ని శత్రువుపై దాడులకు కేంద్రీకరించడానికి, ప్రజల్ని సమీకరించడానికి అనువుగా కేంద్రీకరణ, వికేంద్రీకరణ పద్ధతిని అనుసరించే నిర్మాణ రూపాలు చేపట్టాలి. ప్రస్తుత పరిస్థితుల్లో అనుకూలమైన టెర్రయిన్ గలిగిన ప్రాంతాలలో మన బలగాలను కేంద్రీకరించి శత్రు బలగాలపై దాడులు చేయడానికి ప్లాటూన్ ఫార్మేషన్ అనువైనది. మన స్వీయాత్మక శక్తులు చాలా తగ్గిపోయిన నేటి స్థితిలో తాత్కాలికంగా ఎల్.జి.ఎస్. లాంటి నిర్మాణ రూపాలు ఏర్పచినప్పటికీ, ప్లాటూన్స్ ఏర్పరిచే లక్ష్యంతోనే మన కృషి ఉండాలి. వీటితోపాటుగా ప్రజల్ని ఆర్గనైజ్ చేయడానికి ఎల్.ఓ.ఎస్. నిర్మాణంతో పాటు సింగిల్ ఆర్గనైజర్ సిస్టమ్ (1+1 or 1+2)ను కూడా నిర్మాణం చేయాలి. అయితే వీటికి మిలటరీ ఫార్మేషన్స్ దన్ను అవసరం. శత్రు నిర్బంధంలో ఇవి మిలటరీ నిర్మాణంలో కలిసిపోయి రక్షణ తీసుకోవాలి. మిలటరీ చర్యలు చేయాలి. స్మాల్ ఫార్మేషన్‌తో ప్రజలలో పనిచేయగలిగే పరిస్థితి ఉన్నప్పుడే ఈ నిర్మాణాన్ని వినియోగించుకోవాలనే అవగాహన ఉండాలి.

ఉద్యమం బలహీనపడి, శత్రువు ముప్పేట దాడి చేస్తున్నప్పుడు మన శక్తుల్ని రక్షించుకుంటూ గెరిల్లా యుద్ధాన్ని అభివృద్ధి చేసే ఎత్తుగడలు ఉండాలి. శత్రువుపై చేసే గెరిల్లా చర్యల స్వభావం చిన్న, పెద్ద దాడుల రూపంలో ఉండాలి. ఇందులో చిన్న దాడులే ఎక్కువగా జరుగుతాయి. శత్రువుపై దాడులు చేసేందుకు శత్రువు బలహీనతల్ని అధ్యయనం చేసి దెబ్బతీయడానికి కృషి చేయాలి. శత్రు బలహీన స్థానాల్లో దెబ్బతీయాలి. పోరాట ప్రాంతాల్లో శత్రు బలగాల్ని దెబ్బతీయడం వల్ల మంచి ఫలితాలుంటాయి. పోరాట ప్రాంతాల్లో శత్రువును దెబ్బతీయడానికి గెరిల్లాలకు అనుకూలమైన పరిస్థితి ఉంటుంది. శత్రువు గురించి పూర్తి సమాచారం సంపాదించి శత్రువును మోసం చేసే ఎత్తుగడలు వేసి, అత్యంత ధైర్యంగా

పోరాడడం ద్వారానే శత్రువును దెబ్బతీయగలం. శత్రు బలహీనతలు అర్థమైనప్పుడు పోరాట ప్రాంతాలకు బయట దాడులు చేయాలి. ఇందులో ఆయుధాల సంపాదించుకునే అవకాశం ఎక్కువగా ఉంటుంది. శత్రు కీలకమైన స్థానాలను కనిపెట్టి వాటిపై రహస్యంగా గెరిల్లా దాడుల్ని చేసి వాటిని ధ్వంసం చేయడం గానీ, నష్టపర్చడం వలన గానీ శత్రువుకు అభద్రతా భావం కలిగించాలి. మిలటరీ చర్యలు, రాజకీయ నాయకులపై, పోలీసు ప్రభుత్వ అధికారులపై చర్యలు సమన్వయంతో చేపట్టాలి.

కాంగ్రెస్ తదనంతరం మనం PLGA నిర్మాణం చేసి మిలటరీ రంగంలో కొన్ని గుర్తించదగిన మార్పులను తెచ్చాం. మిలటరీ రంగంలో విజయాలు సాధించినప్పటికీ, ప్రజల్ని తగినంతగా యుద్ధంలోకి ఇన్‌వాల్వ్ చేయలేక పోయాము. టైం బౌండ్ కేంపెయిన్స్ రూపంలో నెలల తరబడి మన మూడు బలగాలు టి.సి.ఓ.సి.లో పాల్గొన్నప్పుడు మాస్ వర్క్‌ను సమన్వయించుకోలేక పోయాము. తత్ఫలితంగా గెరిల్లా యుద్ధంలో ప్రజల పాత్ర తగ్గడానికి తక్కిన కారణాలతో పాటు ఇది కూడా ఒక కారణమైంది. గెరిల్లా యుద్ధాన్ని మాస్‌వర్క్‌తో చక్కగా సమన్వయించడంతో పాటు, సాధ్యమైనప్పుడు మాస్‌వర్క్‌ను సమన్వయించుకొనే విధంగా టి.సి.ఓ.సి. సందర్భంగా కొన్ని బలగాలను కేటాయించాలి. ఈ విధంగా చేయడం ద్వారా గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేయగలం. శత్రువును ఓడించాలంటే శత్రువుపై అన్ని రంగాల్లో మన దాడిని ఎక్కుపెట్టాల్సి ఉంటుంది.

## 2) రాజకీయ ఎత్తుగడలు:

ఒకసారి పార్టీ సాధారణ పంథా నిర్ణయమైపోయాక ఉద్యమ అభివృద్ధి లేదా క్షీణత అనేది ప్రధానంగా ఎప్పటికప్పుడు అవలంబించే రాజకీయ ఎత్తుగడలపైనా, రాజకీయ ఎత్తుగడలకనుగుణంగా ఉండే మిలిటరీ ఎత్తుగడల పైనా, ఈ రెంటికనుగుణంగా ఉండే నినాదాలు, పోరాట, నిర్మాణ రూపాలపైనా ఆధారపడి ఉంటుంది.

సుదీర్ఘమైన సాయుధపోరాట చరిత్రను కలిగివుండి, ప్రజలు తమపోరాటాలకు నాయకత్వాన్ని మనపార్టీ నుంచి ఆశించే ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలలో రాజకీయ ఎత్తుగడలకు మరింత ప్రాముఖ్యత ఉంటుంది. శత్రువు అన్ని రంగాలలో కొనసాగిస్తున్న బహుముఖ దాడిని - (రాజకీయ, మిలిటరీ, ఆర్థిక, నైతిక, మానసిక, సాంస్కృతిక) - తిప్పికొట్టడానికి మనం ప్రతిదాడి చేయాల్సిన అవసరం ఉంది. బలగాల సంతులనంలో వున్న పెద్ద తేడాని దృష్టిలో పెట్టుకొని శత్రువును మిలిటరీపరంగా దెబ్బతీయడంతో పాటు, శత్రువును ఏకాకిని చేయడంకోసం మనం తగిన రాజకీయ ఎత్తుగడలను అనుసరించాలి. అంటే మారుతున్న రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా ఎత్తుగడల పరమైన కేంద్ర

రాజకీయ నినాదాల్ని రూపొందించి, ఆ నినాదం చుట్టూ మొత్తం పార్టీ, ప్రజల్ని సమీకరించి ఉద్యమాలను నిర్మించాలి. పాలకవర్గాల మధ్యనున్న వైరుధ్యాలలో ప్రజాయుద్ధ పురోగమనానికి తోడ్పడేలా ఉపయోగించుకుంటూ ప్రధాన శత్రువును ఒంటరి చేయాలి. మనం నిర్వహించే చర్యలు రాజకీయంగా సమర్థించుకొనేవిగా ఉండాలి. మన ఆశయంలోని న్యాయబద్ధతను ప్రతిబింబించేవిగా ఉండాలి. అప్పుడు మాత్రమే విశాల ప్రజానీకాన్ని మనం రాజకీయంగానూ, నైతికంగానూ గెలుచుకోగల్గుతాము. మన చర్యలు ప్రజాపంథాకు, వర్గ పంథాకు భిన్నంగా జరిగినప్పుడు నిజాయితీతో కూడిన ఆత్మవిమర్శను ప్రకటించాలి. అప్పుడు మాత్రమే ప్రజలకు మనపై మరింత విశ్వాసం కలుగుతుంది. శత్రువు చేసే దుష్ప్రచార యుద్ధానికి బలం లేకుండా పోతుంది. మనం ఎప్పటికప్పుడు ప్రభుత్వ విధానాలను రాజకీయంగా ఎండగట్టడం ద్వారా శత్రువు తన క్రూరమైన దాడికి న్యాయబద్ధతను కల్పించుకొనే అవకాశాన్ని దెబ్బతీయగల్గుతాము. ప్రజలలో రాజకీయ స్పృహ పెరిగి సంఘటితపడే అవకాశాలు పెరుగుతాయి. కాంగ్రెస్ తర్వాత ముఖ్యంగా ఏ.పి. రాష్ట్ర రాజకీయాలలో మనం కొన్ని సందర్భాలలో జోక్యం చేసుకోగల్గాము. ముఖ్యంగా ప్రపంచబ్యాంకు ఆదేశిత విధానాలను అమలు చేస్తూ ప్రజలపై ఫాసిస్టు నిర్బంధాన్ని అమలుచేయడంతో పాటు హిందూ మతోన్మాద అనుకూల వైఖరి తీసుకున్న టి.డి.పి., బి.జె.పి. పార్టీలను రాజకీయంగా టార్గెట్ చేయడం మంచి ఫలితాన్నే ఇచ్చింది. పాలకవర్గాల మధ్య వైరుధ్యాలను కొంతమేరకు ఉపయోగించుకోగలిగాము. ప్రజల వత్తిడి మేరకు కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ చర్చలను ఆహ్వానించడంతో మనం కూడా శాంతి చర్చలలో పాల్గొని ప్రజాయుద్ధ రాజకీయాలను ప్రచారం చేశాము.

### 3) ఆటు పోట్లు - ఎత్తుగడలు :

ఉత్తర తెలంగాణా, ఏ.పి., ఏ.ఓ.బి.లలో మన ఉద్యమం తాత్కాలిక సెట్‌బ్యాక్‌కు గురైన నేపథ్యంలో దీర్ఘకాలిక ప్రజాయుద్ధంలోని ఆటుపోట్ల సమస్యను గురించి సైద్ధాంతికంగా అర్థం చేసుకోవాల్సివుంటుంది. అప్పుడు మాత్రమే ఉద్యమాన్ని మళ్ళీ పోటులోకి తీసుకువచ్చి, మరెక్కడైనా అటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా తప్పించగలిగే సరైన ఎత్తుగడలను రూపొందించుకోగలం.

మన దేశంలోని విప్లవోద్యమం అభివృద్ధి అసమానంగాను, ఎగుడుదిగుళ్లతో ఉంది. భారత విప్లవ అభివృద్ధి అంతా ఈ వాస్తవాన్ని ఋజువు చేస్తుంది. ఒక ప్రాంతంలో ఉద్యమం ఉప్పొంగినప్పుడు ఇతర ప్రాంతాలు ప్రాథమిక దశలోనే ఉండిపోతాయి లేదా సాయుధ పోరాటానికి సన్నాహాలు చేయవలసిన స్థితిలోనే ఉంటాయి. ఇటువంటి అసమాన అభివృద్ధి, తమ క్రూరమైన అణచివేత కాంపెయిన్‌లను ఉన్నతస్థాయికి అభివృద్ధి చెందిన ఒకటో రెండో ప్రాంతాలలో కేంద్రీకరించి తన బలగాలను పంపి దానిని ఏకాకిని చేయడంలో పాలకవర్గాలకు సహాయపడింది. ఈ పరిస్థితుల్లో భారతదేశంలోని అనేక ప్రాంతాల్లోని

ఉద్యమం, ప్రత్యేకించి సాపేక్షికంగా ఆర్థిక, సామాజిక పరిస్థితులలో పురోగమించి రోడ్లూ, కమ్యూనికేషన్ల వంటి బలమైన రాజ్య ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కలిగివుండే మైదాన ప్రాంతాలు అనేక ఒడిదుడుకులకు గురవుతాయి. భారీనష్టాలనూ, తీవ్రనిర్బంధాన్నీ ఎదుర్కొంటున్న ప్రాంతాలలో ఉద్యమం తిరిగి తలెత్తడానికి ఇతర ప్రాంతాలలో పోరాటాల్ని తీవ్రతరం చేయడం దోహదపడుతుంది. మనపార్టీ చరిత్రలో, ప్రత్యేకించి 1978 నుంచీ, అనేక ప్రాంతాలలో, జిల్లాలలో ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ రీజియన్లలో కూడా ఇలా జరగడాన్ని చూశాం.

కాంగ్రెస్ తరువాత పీరియడ్‌లో ఉత్తర తెలంగాణాలోని ఉద్యమం వెనకపట్టు పరిస్థితిని ఎదుర్కొన్నప్పుడు, ఆంధ్రప్రదేశ్‌లోని ఇతర ప్రాంతాలైన నల్లమల-గుంటూరు-రాయలసీమ ప్రాంతాలలో సాయుధపోరాట తీవ్రత పెరిగింది. 2002 కల్లా గుంటూరు-నల్లమల రీజియన్ గెరిల్లాజోన్‌గా మారింది. శత్రుబలగాలకు వ్యతిరేకంగా దాడులు గణనీయంగా పెరిగాయి. ఎఓబిలో రాజ్యవ్యతిరేక ప్రతిఘటనలో మనం చెప్పుకోదగ్గ విజయాలను సాధించాం. మన గెరిల్లా బేస్ ప్రాంతాన్ని నాశనం చేయాలని శత్రువు చేసిన ప్రయత్నాలను ప్రతిఘటించాం, ప్రజల సమస్యలపై అనేక ప్రజాపోరాటాలను చేపట్టాం, గెరిల్లాబేస్ నిర్మాణంలో కొంత ప్రగతిని సాధించాం. ఈ సమయంలో మన పార్టీ, ఉద్యమం మరింత బలపడ్డాయి. చర్చల సమయంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజారాజకీయ సమీకరణ కెరటం లేచింది. ఈకాలంలో మన ఉద్యమంలోని హెచ్చుతగ్గులు ఆంధ్రప్రదేశ్ రాజకీయ దృశ్యాన్ని కొన్ని మార్పులకు గురిచేసింది.

గెరిల్లాయుద్ధ నిర్వహణలో, ప్రజారాసుల పాత్రనుపెంపొందించడంలో, ప్రజలను సంఘటితపరచడంలో నాయకత్వం కొన్ని తీవ్రమైన పొరపాట్లు చేసింది. దీనితోపాటు మనం అనేక విజయాలు కూడా సాధించాం. ఆంధ్రప్రదేశ్ ఉద్యమాన్ని అంచనావేసి, తగిన పాఠాలను తీసేటప్పుడు ఈ విజయాలను కూడా దృష్టిలో ఉంచుకోవడం చాలా అవసరం.

ఒక జోన్‌లో ఉద్యమం వెనకపట్టులో ఉన్నపుడు మనం ఆత్మరక్షణా ఎత్తుగడలను చేపట్టవలసి వచ్చినట్లుగానే,ఇతర జోన్లలోని విభిన్న పరిస్థితులకు తగిన ఎత్తుగడలను చేపట్టాల్సివుంటుందని దృష్టిలో పెట్టుకోవాలి.

వ్యూహాత్మకంగా అనుకూలమైన ప్రాంతాలకు మన బలగాల్లోని కొంతభాగం రిట్రీట్ అయ్యే సమయంలో, మిగిలిన బలగాలు-వెనకపట్టు పరిస్థితుల్లో కూడా - శత్రువుకు వ్యతిరేకంగా ఏదో ఒకరూపంలో చురుకైన ఆత్మరక్షణా యుద్ధచర్యలను కొనసాగించాలి. లేకుంటే ఇది పారుబోతుతనాని(flightism)కి దారి తీయవచ్చు. తెల్లబీభత్సం అమల్లో వున్నచోట కూడా అదే ప్రాంతాన్ని శాశ్వితంగా అంటిపెట్టుకుని ఉండాలనుకోవడం ఎంతతప్పో, వెనకపట్టు పరిస్థితిలో మనం ఎటువంటి ప్రతిఘటననూ ఇవ్వలేమనుకోవడం కూడా అంతే

తప్పు.

ప్రస్తుత విప్లవదశలో లేదా ఉద్యమ పరిస్థితిలో వ్యూహాత్మక ప్రాంతాలలో స్థావర ప్రాంతాలను నిర్మించేందుకు సాపేక్షికంగా మన బలగాలను కేంద్రీకరించి గెరిల్లాయుద్ధాన్ని తీవ్రతరం చేయడంపై కేంద్రీకరించాలి. ఇందుకోసం తగిన పోరాట నిర్మాణరూపాలను చేపట్టి పెద్దయెత్తున ప్రజారాసులను సమీకరించాలి. మన పోరాట నిర్మాణ రూపాలూ, పనివద్ధతులూ ఆటుపోట్ల పరిస్థితి ప్రకారంగా వుండాలి. ఆటునుపోటుగా రూపాంతరీకరించడమే లక్ష్యంగా ఉండాలి. ఆటుకు తగిన విధంగా మిలటరీ ఎత్తుగడలు రూపొందించి దృఢంగా అమలుచేసి ఫలితాలు సాధించాలి. ఉద్యమంలో ఒక కొత్తకెరటాన్ని సృష్టించడంకోసం మనం ప్రజల వర్గపోరాటాలనూ, రాజకీయపోరాటాలనూ క్రమంగా తీవ్రతరం చేయడానికి కృషి చేయాలి. వీటిని మిలిటరీ ఎత్తుగడలతో సమన్వయంచేసి వాటిని యుద్ధం వేపుగా మలచాలి.

దీర్ఘకాల ప్రజాయుద్ధంలో తిరోగమనమనేది తరచుగా ఎత్తుగడలపరమైనదీ అదేవిధంగా కొన్ని సందర్భాలలో వ్యూహాత్మకమైనదీ కూడా. అఫెన్స్ ఎత్తుగడలతో డిఫెన్స్ ఎత్తుగడలు విడదీయరానివి. సాధారణంగా పురోగమనం, దాడి, శత్రువును నాశనం చేయడం అనేవి యుద్ధంలో ప్రధాన అంశాలైనప్పటికీ, కొన్ని సమయాలలో తాత్కాలిక తిరోగమనం, రక్షణ, త్యాగం యుద్ధంలో అత్యంత ఉత్కృష్టమైనవిగా(primacy) వుంటాయి. యుద్ధానికి దర్శకత్వం వహిస్తోన్న సమర్థవంతమైన నాయకత్వం ఒక అంశాన్ని దృష్టిలో ఉంచుకునేటప్పుడు మరో అంశాన్ని కూడా దృష్టిలో ఉంచుకుంటుంది. ఎల్లప్పుడూ వాటి పరస్పర గతితార్కిక సంబంధాన్ని చూస్తుంది. సాపేక్షికంగా సుదీర్ఘ కాలంగా ఒక బలహీనమైన శక్తి తనకంటే అత్యంత శక్తివంతమైన శత్రువుతో తలపడుతూ ఉండగా, యుద్ధం అనేక మలుపులూ, మెలికల గుండా సాగుతుంది. ఇది మన దీర్ఘకాల ప్రజాయుద్ధంలో మరింత దగ్గర(relevant)గా ఉంటుంది. ఈ సంబంధాన్ని - అంటే వ్యూహంలో ఖచ్చితత్వం, ఎత్తుగడలలో సరళత్వం - అర్థం చేసుకోవడంలో ఏకపక్షంగా ఉంటే అది మితవాద లేదా అతివాద పెడధోరణులకు దారితీసి విప్లవానికి నష్టాన్ని కలిగిస్తుంది.

ఆంధ్ర, ఉత్తర తెలంగాణాలలో విప్లవోద్యమ అభివృద్ధి క్రమం మైదానాలు లేదా వైరుధ్యాలు తీవ్రంగా ఉండి, సాపేక్షికంగా అననుకూలంగా ఉండే ప్రదేశాలలో, గెరిల్లాయుద్ధం ప్రధాన పోరాటరూపంగా మారి అవి గెరిల్లాజోన్లుగా మారిన అనుభవం మనకు ఉంది. కానీ అదే సమయంలో తెల్లబీభత్సం మధ్యనే ఈ బలగాలలోని కొంతభాగం ఈ ప్రాంతాల నుంచి వ్యూహాత్మక ప్రాంతాలకు తిరోగమించడం యొక్క ప్రాముఖ్యాన్ని కూడా చూపుతోంది.

ఈ ప్రాంతాలలో నిర్మాణాలను రహస్యరూపాలలో నడుపుతూనే నాయకత్వాన్నీ, కేడర్‌లోని ఒక సెక్షన్‌ను వ్యూహాత్మక ప్రాంతాలకు తరలించడంలోని వైఫల్యం ఉత్తర తెలంగాణా, ఆంధ్రలలో తీవ్రమైన నష్టాలకు దారితీయడానికి ఒక ముఖ్య కారణమైంది. ఇది వ్యూహాత్మక ప్రాంతాలకూ, ఇతర ప్రాంతాలకూ మధ్య ఉన్న సంబంధం గురించీ పురోగమనానికీ తిరోగమనానికీ మధ్య ఉన్న సంబంధం గురించీ మన అవగాహనకనుగుణంగా ఆచరణ కొనసాగించడంలోని బలహీనతను చూపుతోంది.

మరోవైపు తిరోగమనం అంటే సంపూర్ణంగా లేదా శాశ్వతంగా రిట్రీట్ కావడం కాదనీ, భవిష్యత్తు పురోగమనానికి అది కేవలం సన్నాహం మాత్రమేననే విషయంలో మనకు తప్పనిసరిగా స్పష్టత ఉండాలి. బలగాలలోని ఒక సెక్షన్ తిరోగమించిన తర్వాత కూడా ఆ ప్రాంతాలలో వివిధరూపాలలో ప్రజలలో పార్టీ పని చేయాలనీ, శత్రువును ప్రతిఘటించాలనీ, స్వయంరక్షణను దృష్టిలో పెట్టుకుని సీజనల్‌గాలేదా చాలా తాత్కాలికంగా రిట్రీట్ చేయవచ్చుననీ, అవసరమైనపుడు వ్యూహాత్మక ప్రాంతాలనుండి మైదానాలకూ, పట్టణ ప్రాంతాలకూ కూడా బలగాలను పంపవచ్చునే విషయాలపై స్పష్టత ఉండాలి. వెనకపట్టు పరిస్థితిలో అవలంబించాల్సిన ఎత్తుగడలపై మరింత స్పష్టత పెంచుకోవాల్సిన అవసరం ఉంది. ప్రజలను సమీకరించడానికి, శత్రువును ప్రతిఘటించడానికి గానూ నూతనమైన సృజనాత్మకమైన ప్రతిఘటనారూపాలను రూపొందించుకునే ప్రయత్నాలను చేయాలి. మొత్తం మీద ఏ.పి. లాంటి ప్రాంతాల్లో శత్రువు కేంద్రీకరించి దాడులు చేస్తున్నప్పుడు మన బలగాలను రక్షించుకునే విధంగా కొంత భాగాన్ని వ్యూహాత్మక ప్రాంతాలకు తరలించడం, ఉన్న బలగాలతో ప్రజలను తిరిగి సమీకరిస్తూ, సృజనాత్మక ఎత్తుగడలు చేపట్టి శత్రువును ప్రతిఘటించాలి. ఇటువంటి పరిస్థితుల్లో శత్రువుకు వ్యతిరేకంగా మనం సాధించే ఎంతటి చిన్న విజయమైనా ప్రజల్ని ఉత్సాహపరుస్తుంది. లేకపోతే పార్టీ పైనా, ప్రజలపైనా ఇది దుష్ప్రభావాన్ని కలిగిస్తుంది. సైద్ధాంతిక వెలుగులో మన సుదీర్ఘ అనుభవాలను దృష్టిలో పెట్టుకొని కూడా పురోగమనం, తిరోగమనాల మధ్య వున్న సంబంధం, వ్యూహాత్మక ప్రాంతాలూ, ఇతర ప్రాంతాల మధ్యవున్న సంబంధం గురించీ యావత్తు పార్టీనీ, పిజిఎనూ, ప్రజారాశులనూ చైతన్యవంతం చేయాలి.

## 4) మిలిటరీ విన్యాసాల(manoeuvres) కోసం తగినంత ప్రాంతం:

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ మొత్తం మీద నాలుగు గెరిల్లాజోన్లు ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో ఉద్యమం ప్రస్తుతం తాత్కాలిక సెట్‌బ్యాక్ స్థితికి చేరింది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వ బలగాల మధ్య మరింతగా వున్న సమన్వయంతోపాటు కేంద్రానికీ, ఇతర రాష్ట్రాలకూ మధ్య ఉన్న సమన్వయంతో శత్రు దాడి మరింత పెరిగిపోవడం జరుగుతూ వుంది. శత్రువు మనల్ని మరింత చిన్న చిన్న పాకెట్లలోకి నెట్టివేసి, తద్వారా ప్రజలపై మనకున్న రాజకీయ నిర్మాణాత్మక

పట్టును పరిమితం చేయడానికి ప్రయత్నిస్తున్నాడు. నాయకత్వం, కేడర్లను మనం తీవ్రంగా నష్టపోవడం రాష్ట్రంలో మనం పనిచేసే ప్రాంతం మొత్తాన్ని తగ్గించింది. ఒక దీర్ఘకాలిక పెర్స్పెక్టివ్‌తో కొత్త ప్రాంతాలకు విస్తరించడం కోసం బలగాలను కేటాయించడంలో మన వైఫల్యం కూడా మనల్ని చిన్న పాకెట్లకు (రాష్ట్రంలోని ఎక్కువ జిల్లాలలో ఈ ప్రాంతాలు వ్యాప్తి చెంది ఉన్నప్పటికీ) పరిమితం చేసింది. ఒక జోన్ లోపలి ఏరియాల మధ్యా, విభిన్న జోన్‌ల మధ్యా ఖాళీలుండటం వలన తీవ్రమైన శత్రుదాడులు పెరిగినప్పుడు సైనిక విన్యాసాలకోసం పి.ఎల్.జి.ఏ. ఒక జోన్ నుంచి మరో జోన్‌కు కదిలేందుకు తీవ్ర సమస్యలెదురవుతున్నాయి.

దీంతో శత్రుదాడిని ఓడించడం కోసం, మనవైపు నష్టాలను తగ్గించుకోవడం కోసం జోన్ల మధ్యా, జోన్లలోనూ కంటిగ్యుటీని సాధించడమనే కర్తవ్యం ఇంకా తక్షణ కర్తవ్యంగానే మనపార్టీముందున్నది. రాష్ట్రంలోని మన స్వీయాత్మక శక్తుల ప్రస్తుతపరిస్థితిని తీసుకుంటే ఇది వెంటనే పూర్తిగా సాధించగలిగేది కాదనీ, ఒక నిర్ణీత కాలంలో ఈ లక్ష్యాన్ని సాధించడం కోసం నిర్దిష్ట ప్రణాళిక తయారుచేయాల్సి ఉందనీ స్పష్టమవుతోంది. నిజానికి వెనకపట్టు పరిస్థితులలో మన ఏరియాలు కుంచించుకుపోతాయి. స్వీయాత్మక శక్తులు తగ్గిపోతాయి. పార్టీ, పిఎల్‌జిఎ, ప్రజలూ చాలా గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటారు. ఇటువంటి పరిస్థితులలో నాయకత్వం అత్యంత ధైర్యాన్నీ, దృఢసంకల్పాన్నీ ప్రదర్శించాలి. ఎంతో నైపుణ్యంతో తగిన ఎత్తుగడలను చేపట్టాలి. నిరంతరం అతిపెద్ద శత్రు బలగాలను ఎదుర్కొంటున్న పరిస్థితులలో మన బలగాల్లో కొంత భాగాన్ని గెరిల్లా పద్ధతుల్లో శత్రువును ఎంగేజ్ చేయడానికి ఉంచుకుని, నూతన యుద్ధరంగాలను తెరచిపెట్టడం కోసం మరికొంత భాగాన్ని కొత్త వ్యూహాత్మక ప్రాంతాలకు పంపాలి. మన స్వీయాత్మక శక్తులను రక్షించుకుంటూ సాధ్యమైనంతవరకూ మన కదలికల్ని అత్యంత గోప్యంగా ఉంచుతూ మనం విస్తరించే కార్యక్రమాన్ని చేపట్టాల్సి ఉంటుంది.

ఉనికిలో ఉన్న గెరిల్లా జోన్లను ఆధారంగా చేసుకుని చుట్టూవున్న విశాల మైదానప్రాంతాలకు నూతన రూపాలలో అత్యంత గోప్యంగా విస్తరించే ప్రయత్నం చేయాలి. వాటిని ఎర్ర ప్రతిఘటనా ప్రాంతాలుగా, గెరిల్లాజోన్లుగా అభివృద్ధి చేయాలి. కేడర్‌ను వ్యూహాత్మక ప్రాంతాలలోని గెరిల్లాజోన్ ప్రాంతాలను స్థావర ప్రాంతాలుగా మార్చడం కోసం అక్కడికి పంపాలి. అవి అక్కడ మైదానాల్లో, సాపేక్షికంగా తక్కువ అనుకూలత ఉన్న ప్రదేశాలలో ఉద్యమానికి వెనుకతట్టు రక్షణనిచ్చేవిగా ఉంటాయి. విశాల పట్టణప్రాంత ప్రజారాశులను ప్రేరేపించడానికీ, శక్తివంతమైన రాజకీయ ప్రజా ఉద్యమాలను నిర్మించడానికీ, గ్రామీణ ప్రాంతాలలో సాగుతున్న సాయుధ పోరాటానికి విస్తృతమైన మద్దతును కూడగట్టడానికీ మనం మన పార్టీని పట్టణ, సబర్బన్ ప్రాంతాలకు విస్తరించే కృషి చేయాలి. ఇటువంటి

వ్యూహాత్మక అవగాహన లేనట్లయితే మనం మన ఎత్తుగడలూ, ప్రణాళికలలో అనేక తప్పులు చేస్తాం, అది ఉద్యమంలో సెట్‌బ్యాక్‌కు దారితీయడానికి ఒక ముఖ్యమైన కారణం అవుతుంది.

## 5) ఆంధ్రప్రదేశ్‌లోని మూడుజోన్ల మధ్య అంతస్సంబంధాలు:

రాష్ట్రంలోని వస్తుగత, స్వీయాత్మక పరిస్థితులనూ, మూడురీజియన్ల లోని ఉద్యమ అభివృద్ధి క్రమాన్నీ, వీటిలోని నిర్దిష్ట కర్తవ్యాలనూ, పెరిగిపోతున్న శత్రునిర్బంధం మధ్యలోనే వీటి మధ్య సమన్వయ సమస్యనూ దృష్టిలో పెట్టుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకమిటీ నుండి ఉత్తర తెలంగాణా, ఎఓబిలను వరుసగా 1995, 2001ల్లో స్పెషల్ జోన్లుగా విడదీశాము. స్పెషల్‌జోన్లుగా పరిగణించిన ఈ రెండు ప్రాంతాలలో రాష్ట్రకమిటీల స్థాయిలో స్పెషల్‌జోనల్ కమిటీలు ఏర్పరిచాం. కాంగ్రెస్ తర్వాత కాలంలో ఈ రెండు కమిటీలూ సిఆర్‌బి క్రింద పనిచేశాయి. తీవ్రమైన నిర్బంధ పరిస్థితులలో సమన్వయం సంక్లిష్టంగా మారటంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకమిటీని సిఆర్‌బిలో చేర్చలేదు. దానికి మిగతా రెండుజోన్లతో కంటిగ్యుటీ లేకపోవడాన్నీ, ఆ రాష్ట్రానికున్న రాజకీయ ప్రాముఖ్యాన్నీ దృష్టిలో ఉంచుకుని పొలిట్ బ్యూరో దీనికి నేరుగా మార్గదర్శకత్వాన్నిచ్చింది. 2004 సెప్టెంబర్‌లో పి.డబ్ల్యు-ఎం.సి.సి.ఐ. పార్టీల విలీనం జరిగి ఐక్యపార్టీ ఏర్పడిన సందర్భంలో ఏ.పి. రాష్ట్రకమిటీని సి.ఆర్.బి. కిందకు తెచ్చాం. ఈ విషయాన్ని పరిశీలించినప్పుడు ఏ.పి. రాష్ట్ర కమిటీని సి.ఆర్.బి. కింద ఉంచి గైడ్ చేయడానికి సమన్వయంలో ఇబ్బందులు ఉన్నప్పటికీ పి.డబ్ల్యు పార్టీ కాంగ్రెస్ తదనంతరం జరిగిన సి.సి.ఇ.ఎం. మీటింగ్ సందర్భంగానే ఏ.పి. రాష్ట్ర కమిటీని, సి.ఆర్.బి.లో భాగం చేయాల్సింది. అలా చేయడం ద్వారా ఏ.పి. శత్రువుకు వ్యతిరేకంగా సమైక్యంగా పోరాడడానికి వీలుగా అవకాశాలు మెరుగయ్యేవి. ఎపి రాష్ట్ర కమిటీని సిఆర్‌బి కిందకు వచ్చాక మూడుజోన్ల కేంద్రకమిటీ సభ్యులూ, సంబంధిత పొలిట్‌బ్యూరో సభ్యులూ కేంద్రకమిటీ సమావేశాలప్పుడు ప్రత్యేకంగా సమావేశమై రాష్ట్రం మొత్తానికీ, మూడుజోన్ల సమన్వయానికీ సంబంధించిన నిర్ణయాలు తీసుకున్నారు. ఒక రాష్ట్రవ్యాప్త ప్రజాఉద్యమ నిర్మాణానికీ, రాజకీయ పిలుపునివ్వడానికీ తీసుకున్న నిర్ణయం కార్యరూపం దాల్చలేదు. ఈ సమయమంతా శత్రువు కేంద్ర, పొరుగురాష్ట్రాలలోని ప్రభుత్వాల నుంచి మెరుగైన సమన్వయంతో, కేంద్రీకృత ప్రణాళికలతో తనదాడిని మరింతగా పెంచాడు. ఈ పరిస్థితులలో శత్రువు నిర్బంధం పెరగడంతో తలెత్తిన అననుకూలపరిస్థితి అలావుండగానే, మూడుజోన్ల మధ్యా రాజకీయ కేంద్రీకరణతో పాటు మిలిటరీ, పార్టీ, ప్రజాసంఘాల మధ్య సమన్వయం యొక్క అవసరం మరింత ప్రాముఖ్యాన్ని సంతరించుకుంది.

దీర్ఘకాలిక ప్రజాయుద్ధ క్రమంలో ఏ రాష్ట్రంలోనైనా/జోన్‌లోనైనా ఎత్తుగడలనూ,

ప్రణాళికలనూ, విధానాలనూ సూత్రీకరించేప్పుడు ఆయా రాష్ట్రాల నిర్దిష్ట పరిస్థితులనూ, పక్కనే గల పొరుగు రాష్ట్రాలలోని పరిస్థితినీ పరిగణనలోకి తీసుకోవాలి. ప్రజాయుద్ధాన్ని పురోగమింప చేయడం కోసం ఒక రాష్ట్రంలోని వివిధజోన్ల మధ్యా, అదేవిధంగా పొరుగు రాష్ట్రాలమధ్యా సమన్వయం అనే అంశానికి మనం తప్పనిసరిగా ప్రాముఖ్యాన్నివ్వాలి. వివిధ జోన్లలో మనం ఈ దృక్పథంతో పనిచేసినపుడే విప్లవోద్యమాన్ని మనం ఒక వ్యూహాత్మక ఓరియెంటేషన్‌తో నిర్మించగలం. శత్రుదాడుల నుంచి మనల్ని మనం రక్షించుకోగలం, ప్రజాయుద్ధాన్ని ముందుకు తీసుకుపోగలం. ఈ వ్యూహాత్మక సమస్యను సరైన విధంగా అవగాహన చేసుకోవడం ద్వారానే ఆంధ్రప్రదేశ్‌లోని మూడు జోన్ల మధ్యనే గాకుండా ఆంధ్రప్రదేశ్‌కూ, డికె-ఓఎస్-మహారాష్ట్ర-తమిళనాడు-కర్ణాటకలకూ మధ్యా ఎటువంటి అంతస్సంబంధాలు వుండాలో అర్థం చేసుకోగలుగుతాం. అప్పుడు మాత్రమే మనం పరిస్థితిలో మార్పులను అనుసరించి సరైన ప్రణాళికలనూ, విధానాలనూ ఎత్తుగడలనూ రూపొందించగలం. అలా చేయడంలో విఫలమైతే పార్టీ, మిలిటరీ, ప్రజాసంఘాల మధ్య సమన్వయం కొరవడుతుంది. యావత్తు రాష్ట్రం కోసం ఉమ్మడి రాజకీయ ఎత్తుగడలనూ, నినాదాలనూ రూపొందించడం కష్టమవుతుంది. ఇది కూడా ప్రతిజోన్‌లోనూ ఉద్యమం ఏకాకి కావడానికి దారి తీస్తుంది.

కాబట్టి మూడుజోన్ల మధ్యా రాజకీయ కేంద్రీకరణతోపాటు సమన్వయాన్ని కూడా ఖచ్చితం చేసేలా సిఆర్‌బి దీనిని ఒక ప్రాముఖ్యం కలిగిన కర్తవ్యంగా తీసుకోవాలి.

ఎపిలోని మూడుజోన్ల నడుమ రాజకీయ మిలిటరీ సమన్వయం సాధించడంతో పాటు ఎపిలోని జోన్లకూ, డికె-ఒఎస్‌లజోన్లకూ మధ్య క్రమబద్ధమైన సమన్వయాన్ని సాధించాల్సిన అవసరం కూడా ఎంతో ఉంది.

## 5. ఎడ్యుకేషన్, దిద్దుబాటు కాంపెయిన్:

పార్టీలో, ఉద్యమంలో ఆర్థికవాదం, సెక్టేరియనిజం, పెత్తందారీతనం, పితృస్వామ్యంతో పాటు స్వీయాత్మకవాదం, ఉదారవాదం, యాదృచ్ఛికతలనే ప్రధానమైన శ్రామికవర్గ వ్యతిరేక ధోరణులున్నాయని 9వ కాంగ్రెస్ గుర్తించింది. ఇంతకుముందు పార్టీని ఉదారవాదం, సబ్జెక్టివిజం, యాదృచ్ఛికత, ఆర్థికవాదాల నుంచి ప్రక్షాళన చేయడం కోసం 1999లో దిద్దుబాటు కాంపెయిన్‌ని పూర్తి చేసుకున్నాం. ఈ శ్రామికవర్గ వ్యతిరేక ధోరణుల నుండి పార్టీని ప్రక్షాళనం చేసేందుకు పార్టీ మొత్తంగా దిద్దుబాటు కాంపెయిన్‌ను చేపట్టాల్సిందిగా 9వ కాంగ్రెస్ పిలుపునిచ్చింది. కాంగ్రెస్ జరిగిన వెంటనే నిర్వహించిన సిసిఇఎమ్, దిద్దుబాటు కాంపెయిన్

కోసం నిర్దిష్టమైన పథకాన్ని తయారు చేసింది.

2001, మే నెలలో పొలిట్‌బ్యూరో దిద్దుబాటు కాంపెయిన్‌పై మూడు డాక్యుమెంట్లను విడుదల చేసింది. మొదటి డాక్యుమెంట్ కాంపెయిన్ ఉద్దేశ్యాన్నీ, కార్మికవర్గ వ్యతిరేక ధోరణుల సైద్ధాంతిక, రాజకీయ మూలాలనూ, ఇంకా దిద్దుబాటు కాంపెయిన్‌ను నిర్వహించే పద్ధతుల గురించీ చర్చించింది: రెండవ డాక్యుమెంట్ పార్టీలోని ప్రధాన శ్రామికవర్గేతర ధోరణులు - స్వీయాత్మకవాదం, ఉదారవాదం, యాదృచ్ఛికత, ఆర్థికవాదం, సెక్టేరియనిజం, పెత్తందారీతనం - వీటి సైద్ధాంతిక-రాజకీయ మూలాలనూ, వాటి వ్యక్తీకరణ నిర్దిష్ట రూపాలనూ విశ్లేషించింది: మూడవ డాక్యుమెంట్ పితృస్వామ్యధోరణి గురించి చర్చించింది.

ఎడ్యుకేషన్, దిద్దుబాటు కాంపెయిన్(ERC)ని 2001, 2002 లలో ఎపి, ఎఓబి, డికె, ఎమ్ఆర్, టిఎన్‌లలో చేపట్టారు. అది 2003, మే నాటికి పూర్తయింది. బీహార్-ఝార్ఖండ్‌లలో క్లాసులు నిర్వహించినప్పటికీ, రాష్ట్రకమిటీ కాంపెయిన్‌ను చేపట్టలేదు. కర్ణాటక రాష్ట్రకమిటీ రాష్ట్ర ప్లీనం అయిన వెంటనే ఇఆర్‌సిని చేపట్టాలని వాస్తవానికి ప్రణాళిక వేసుకున్నప్పటికీ, రాష్ట్ర కమిటీలో సంక్షోభం వలనా, ఫలితంగా పార్టీలో జరుగుతున్న రెండు పంథాల పోరాటం వలనా ఆలస్యమైంది.

ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రకమిటీ నుంచి కిందిస్థాయివరకూ పితృస్వామ్యంపై దిద్దుబాటును నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ కమిటీల సభ్యులు తమలో ఉన్న పితృస్వామ్య ధోరణులకు సంబంధించిన తమ స్వయం విమర్శను ముందుకు తెచ్చారు. ఎడ్యుకేషన్, దిద్దుబాటు కాంపెయిన్ మొత్తంగా పార్టీ చైతన్యాన్ని మెరుగుపరచింది.

ఎఓబిలో కూడా పితృస్వామిక ధోరణిపై దిద్దుబాటు కాంపెయిన్‌ను నిర్వహించారు. అది(ఎఒబి) ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగంగా ఉండగా, 1999లోనే మిగిలిన ధోరణులపై దిద్దుబాటు కాంపెయిన్‌ను నిర్వహించారు. ఎస్‌జడ్‌సి ముందుగా డివిజనల్ కమిటీల నుంచి కిందిస్థాయి వారికి కేంద్ర, రాష్ట్ర పిఓఆర్‌లు, వ్యూహం-ఎత్తుగడల మీద ఎడ్యుకేషన్ కార్యక్రమాన్ని చేపట్టింది. ఆ తర్వాత పైనుంచి కిందిస్థాయి కమిటీలకూ, ఆ తర్వాత ప్రజలకూ దిద్దుబాటు కాంపెయిన్‌ను నిర్వహించారు.

మొత్తంమీద ఆంధ్రప్రదేశ్, ఎఓబిలలో పితృస్వామ్య వ్యతిరేక దిద్దుబాటు కాంపెయిన్ ఒక మంచి వాతావరణాన్ని సృష్టించి, విషయాన్ని లోతుగా అవగాహన చేసుకోవడంలో, ఒక సైద్ధాంతిక దృక్పథంతో సమస్యలను గుర్తించడంలో సహాయపడింది. అది ప్రత్యేకించి మహిళలను చాలా ఉత్సాహపరచింది.

ఉత్తర తెలంగాణాలో వేసవికాలంలో శత్రువు నిర్బంధం అతి తీవ్రంగా ఉండటంతో దిద్దుబాటు కాంపెయిన్‌ను చేపట్టలేకపోయారు. ఉత్తర తెలంగాణా పార్టీలోనూ, ఉద్యమంలోనూ వున్న బలహీనతలనూ, తప్పుడుధోరణులనూ దిద్దుకోవడం కోసం 2002, ఆగస్టులో ఎస్‌జడ్‌సి ఒక సర్క్యులర్‌ను విడుదల చేసింది. 2003 మే కల్లా కాంపెయిన్ పూర్తయింది.

డికెలో 2002, డిసెంబర్ నుంచి 2003, జనవరి వరకూ ఇఆర్‌సిని నిర్వహించారు. ఇఆర్‌సిని ఎలా నిర్వహించాలో మార్గదర్శక సూత్రాలనిస్తూ ఎస్‌జడ్‌సి ఒక సర్క్యులర్‌ను విడుదల చేసింది. పితృస్వామ్యంపై కాంపెయిన్‌ను వేరుగా తీసుకున్నారు. డికెలోని పార్టీ శ్రేణుల సైద్ధాంతిక-రాజకీయ స్థాయిని మెరుగుపరచడంలో, జోన్‌ను స్థావర ప్రాంతంగా రూపొందించే పెర్‌స్పెక్టివ్‌తో ప్రజాయుద్ధాన్ని ముందుకు తీసుకుపోయే సంసిద్ధతను మెరుగు పరచడంలో, పనిచేసే శైలిని సరిదిద్దుకోవడంలో ఇఆర్‌సి సహాయంపడింది.

బి-జెలో 2004లో ఇఆర్‌సిపై సర్క్యులర్‌ను తయారుచేసినప్పటికీ, అది ఆచరణలో తీసుకురాలేకపోయారు.

మహారాష్ట్రలో 2002, ఫిబ్రవరిలో కేంద్రకమిటీ సర్క్యులర్‌లను రాష్ట్రకమిటీలో చర్చించి, ఎస్‌సిలో తప్పులను గుర్తించిన తర్వాత ఇఆర్‌సిని చేపట్టారు. రాష్ట్రమంతటా మార్చి-ఆగస్టుల మధ్య ఇఆర్‌సి జరిగింది.

తమిళనాడులో 1991లో టిఎన్ పెర్‌స్పెక్టివ్‌ను ఖరారు చేసినప్పటి నుండీ 10 సంవత్సరాల కాలంలో జరిగిన పనిపై చేసిన సమీక్షపై ఆధారపడి దిద్దుబాటు కాంపెయిన్‌ను (ఆర్‌సి)నిర్వహించారు. పితృస్వామ్యంపై ఆర్‌సిని వేరుగా చేపట్టారు. 2001, అక్టోబర్ నుంచి 2002, ఏప్రిల్ వరకూ పార్టీ మొత్తంగా ఆర్‌సిని నిర్వహించారు.

ఉనికిలో ఉన్న శ్రామిక వర్గ వ్యతిరేక ధోరణుల నిర్దిష్ట రూపాల వ్యక్తీకరణ (మానిఫెస్టేషన్)నూ, స్థాయిలనూబట్టీ, నిర్బంధ తీవ్రత, ఇతర సమస్యలూ, తక్షణ సావధానత అవసరమైన కర్తవ్యాలపై ఆధారపడి రాష్ట్రాలలో ఇఆర్‌సి అమలు చేశారు. మొత్తం మీద మనం ఎదుర్కొంటున్న సమస్యల, బలహీనతల సైద్ధాంతిక-రాజకీయ మూలాలను మరింతగా అవగాహన చేసుకోవడంలో, వాటిని సరిదిద్దుకోవడంలో, పార్టీ శ్రేణుల సైద్ధాంతిక -రాజకీయస్థాయిని మెరుగుపరచడంలో ఆర్‌సి సహాయపడింది. వర్గపంథా, ప్రజాపంథాలపై మన అవగాహనను మరింత మెరుగుపరచడం ద్వారా అది ప్రజారాసులతో మనం మరింత దగ్గరగా కలిసిపోయేటట్లూ, నాయకత్వానాకీ, కేడర్‌కూ మధ్య ఉన్నతమైన ఐక్యతను

తీసుకురావడంలోనూ సహాయపడింది. అయితే సీరియస్‌గా దానిని చేపట్టే ప్రయత్నం తగినంతగా చేయకపోవడం వలన కొన్ని రాష్ట్రాలలో లాంఛన ప్రాయత(formalism) ఉంది. కొన్ని రాష్ట్రాలలో అంతర్గత సమస్యలు లేదా బలహీనతల వల్ల దీనిని చేపట్టకపోవడమో లేదా పూర్తి చేయకపోవడమో జరిగింది.

మనపార్టీ కూర్పునూ, సామాజిక పరిస్థితులనూ, యుద్ధస్థాయినీ దృష్టిలో వుంచుకొని మనం పెటీబూర్జువాజీ, ఇంకా ఇతర అన్యవర్గ ధోరణులూ, సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పోరాడటంకోసం మనం దిద్దుబాటు, ఎడ్యుకేషన్ కాంపెయిన్‌లను చేపట్టాలి. ప్రాపంచిక దృక్పథాన్ని తిరిగి మలచుకోవడం ద్వారా, వర్గ చైతన్యాన్ని మెరుగు పరచుకోవడం ద్వారా, ఇంకా ఆచరణలో, సమిష్టి జీవనంలో చురుగ్గా పాల్గొనడం ద్వారా మనం పార్టీ సైద్ధాంతిక రాజకీయ స్థాయిని పెంచుకోవాలి. పార్టీ యొక్క శ్రామికవర్గ పునాదిని అభివృద్ధి చేసుకోవడం, కార్మికవర్గం నుంచి మరింత ఎక్కువమందిని పార్టీ సభ్యులుగా తేవడం కూడా చాలా ముఖ్యమైన విషయం. పెటీబూర్జువా సిద్ధాంత ప్రభావం నుండి బయటపడటానికి ఇది చాలా ముఖ్యమైన అంశం. దిద్దుబాటు కాంపెయిన్‌ను మనపార్టీ అంతటానేకాక కొన్ని నిర్దిష్టమైన రాష్ట్రాలు, జిల్లాలలో కూడా జరపాలి.

## 6. విద్య:

పార్టీ శ్రేణులకు సైద్ధాంతిక-రాజకీయ ఎడ్యుకేషన్‌ను కామ్రేడ్స్ స్థాయినీ, వారి బాధ్యతలనూ ఆధారంగా చేసుకుని వివిధ పద్ధతులలో ఇవ్వాల్సి వుంటుంది.

మొదట, ఎక్కువభాగం రాష్ట్రాలలో కాంగ్రెస్ డాక్యుమెంట్లపై ఎడ్యుకేషన్ చేపట్టడం జరిగింది. వివిధస్థాయిలలో క్లాసులూ, అధ్యయన క్యాంపులూ జరిగాయి.

కేంద్రస్థాయిలో స్టడీనోట్సును ఖరారు చేసి, పెండింగ్‌లో వున్న దాన్ని విడుదలచేసి, మౌలిక కోర్సుకోసం కొంత కొత్త స్టడీనోట్సును తయారు చేసే ఉద్దేశంతో కాంగ్రెస్ అయిన వెంటనే స్కోప్‌ను పునర్వ్యవస్థీకరించారు. స్కోప్ అంతగా పనిచేయలేక పోయింది, తీవ్రమైన అంతర్గత సమస్యల వలన నవంబర్, 2002లో దానిని రద్దు చేశారు.

కిందిస్థాయి కామ్రేడ్స్‌కు రాజకీయ విద్యను బోధించడం కోసం రాష్ట్రస్థాయిలో విద్యాశాఖలూ, టీములూ సిఆర్‌బి కింద ఏర్పాటయ్యాయి. వివిధ రాష్ట్రాలలో వీటిని వివిధ పేర్లతో పిలిచారు. ఈ విభాగాలూ, టీములూ సంబంధిత రాష్ట్ర/స్పెషల్‌జోన్ కమిటీల మార్గదర్శక సూత్రాల ప్రకారంగా క్లాసులు తీసుకోవడం, సిలబస్‌నూ, స్టడీనోట్సునూ తయారు

చేయడం చేశారు.

నిరక్షరాస్యులూ, ప్రాథమికవిద్య కూడా పూర్తిచేయని కామ్రేడ్స్‌కు మౌలిక విద్యను ఇవ్వడం కోసం సిఆర్‌బి కింద రాష్ట్రాలలో విద్యావిషయక (అకడెమిక్) ఎడ్యుకేషన్ టీములు కూడా ఉన్నాయి. ఈ రాష్ట్రాలలో పాఠ్యపుస్తకాలను తయారు చేశారు. మౌలిక విద్యపై క్లాసులు ఒక క్రమబద్ధమైన, కొనసాగుతున్న లక్షణంగా అయ్యాయి.

అన్ని రాష్ట్రాలలోని రాష్ట్ర, జిల్లా కమిటీలు కిందిస్థాయికి ఎడ్యుకేషన్‌ను అందించాయి. కొన్ని రాష్ట్రాలలో ముఖ్యమైన సమస్యలను పరిష్కరించడంకోసం సమిష్టి అధ్యయన క్యాంపులను నిర్వహించారు.

పార్టీ పత్రికలు, ప్రజా పత్రికలు పార్టీ మొత్తాన్నీ, సైద్ధాంతిక-రాజకీయ విషయాలలో ప్రజలలోని పురోగామి వర్గాలనూ ఎడ్యుకేట్ చేయడంలో మంచి పాత్రను పోషించాయి. జాతీయ భాషలలో వచ్చిన వివిధ పత్రికలు ప్రజారాశులను ఎడ్యుకేట్ చేయడంలో ప్రధానపాత్రను పోషించాయి. అయితే పార్టీ కేంద్ర సైద్ధాంతిక అంగమైన పీపుల్స్‌వార్ ను క్రమం తప్పకుండా తీసుకురావడంలో బలహీనత వుంది. వివిధ సైద్ధాంతిక-రాజకీయ చర్చా విషయాల(topics)పై పుస్తకాల సిరీస్‌లు, స్టడీమెటీరియల్, ఇంకా ఇతర సాహిత్యాన్ని ప్రచురించాం.

మహిళా పెర్‌స్పెక్టివ్, అర్బన్ పెర్‌స్పెక్టివ్ వంటి కేంద్ర కమిటీ విడుదల చేసిన విధాన పత్రాలపై ఎడ్యుకేషన్ ఇవ్వడం జరిగింది. అయితే అర్బన్ పెర్‌స్పెక్టివ్‌పై కొన్ని రాష్ట్రాలలోనే చేపట్టడం జరిగింది. ఇలాంటి ప్రయత్నాలు జరిగినప్పటికీ, మన సైద్ధాంతిక-రాజకీయ ఎడ్యుకేషన్‌లోనూ, ప్రచారంలోనూ లోపాలు ఇంకా ఉంటూనే వున్నాయి.

## 7. ఎం.సి.సి.ఐ.తో సంబంధాలు, ఐక్యతా క్రమం (1981-2004):

దేశంలోని మావోయిస్టు ఉద్యమపు రెండు ప్రధాన స్రవంతులు, భా.క.పా. (మా-లె) స్రవంతి, ఎ.సి.సి. స్రవంతి, ఒక పార్టీలోకి విలీనమవడానికి సర్వ సంసిద్ధంగా ఉన్నాయి. రెండూ వేరు వేరు చరిత్రలున్నప్పటికీ రాజకీయాధికారాన్ని ప్రాంతాల వారీగా చేజిక్కించుకోవడానికై జరిగే సాయుధ పోరాటం ద్వారా దేశంలో ప్రజాయుద్ధాన్ని పురోగమింపజేయడానికి తీవ్రంగా కృషి చేస్తున్నాయి కనుక, అవి నేడు ఒకటిగా విలీనమవడానికి అతి చేరువలో ఉన్నాయి. గత ముప్పై ఏళ్ల చరిత్రలో ఒక వైపు మునుపటి పీపుల్స్‌వార్, పార్టీ యూనిటీలు, మరోవైపు ఎం.సి.సి. ఈ రెండు ప్రధాన స్రవంతులుగా రూపొందాయి. భా.క.పా. (మా-లె)[పీపుల్స్‌వార్] స్రవంతి, ఎం.సి.సి. స్రవంతి. ఈ గత రెండున్నర దశాబ్దాల మైత్రిలో ఈ పార్టీల మధ్య సంబంధాలు ఎన్నో ఎత్తుపల్లాలను చవి చూశాయి. ఇది దేశంలోని విప్లవోద్యమంలో నిహితమై ఉన్న వివిధ లోపాలకు

ప్రతిఫలనమే. మార్క్సిజం-లెనినిజం-మావోయిజం మార్గదర్శకత్వంలో తమ చేదు అనుభవాల నుండి నేర్చుకుంటూ, ఈ రెండు ప్రవంతులు దేశంలో ఒక అఖిల భారత విప్లవకర కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు దిశగా పరిణతి చెందాయి. నక్సల్‌బరీ చూపిన బాటలోనూ, కా. సి.ఎం., కే.సి.లు ప్రతిపాదించిన కొత్తబాటలోనూ సాగుతూ భారత విప్లవం గణనీయమైన అంగలతో మునుముందుకు పురోగమిస్తోంది.

ఈ కాలంలో రెండు ప్రవంతులు అపారమైన నిర్బంధాన్ని చవిచూశాయి. వేలాది మంది కామ్రేడ్లు అమరులయ్యారు. అయినప్పటికీ రెండూ దేశంలోని ప్రజాయుద్ధాన్ని మన చరిత్రలో ఇంతకు ముందెన్నడూ కనీవినీ ఎరుగని స్థాయికి పురోగమించేలా చేశాయి. దీర్ఘకాల ప్రజాయుద్ధ బాటకు దృఢచిత్తంతో అంటిపెట్టుకొని ఉంటూ స్థావర ప్రాంతాల నిర్మాణం దిశగా సాయుధ పోరాటాన్ని ఉధృతం చేస్తూ రెండు పార్టీలు సోషలిజానికి, అటు తర్వాత కమ్యూనిజానికి సాగే లాంగ్‌మార్చ్‌లో మొదటి అడుగుగా దేశంలోని నూతన ప్రజాస్వామిక విప్లవానికి లోతైన పునాది వేశాయి.

అయితే ఈ క్రమంలో ఈ రెండు శక్తులకు గల గొప్ప విప్లవ ప్రతిష్టకు కొంతమేరలో భంగం కలిగించినట్టి నల్ల మచ్చలు కూడా కొన్ని ఉన్నాయి. ప్రత్యేకించి, మన మధ్య కొన్ని సందర్భాలలో చోటు చేసుకున్న అన్ కామ్రేడ్లీ సంబంధాలు, భౌతిక ఘర్షణల చీకటి అధ్యాయం మనం గుణపాఠాలు తీసుకొని ఇంకా ఎక్కువ రాజకీయ పరిణతిని సాధించడానికి గాను సంబంధాలు కొనసాగించడంలోనూ, ఐక్యతా యత్నాలలోనూ మన వైపున్న లోపాల గురించి తీవ్రమైన ఆత్మావలోకనం చేసుకోవాల్సిన బాధ్యతను మన మీద ఉంచుతున్నాయి.

మునుపటి పార్టీ యూనిటీకి, ఎం.సి.సి.కి మధ్య 1990 దశకం తొలినాళ్ల నుంచి అనారోగ్యకరమైన, కామ్రేడ్లీ సంబంధాలకు విరుద్ధమైన తీవ్ర ఉద్రిక్తతలు ఉండినాయి. ఈ ఉద్రిక్తతలు ఆ దశాబ్ద రెండవ అర్ధ భాగంలో, ప్రత్యేకించి 1997-99 మధ్య ఇంకా క్షీణించాయి. ఏకమవడంలో సమస్యలు, అందులో ప్రమేయం ఉన్న సమస్యల గురించి బాగా అర్థం చేసుకొని పరస్పర సంబంధాలు, ఐక్యతా క్రమంలో ఆలస్యం మొత్తంపై తగిన స్వవిమర్శనాపూర్వక అంచనా వేసుకోవడానికి, ఐక్యతా యత్నాలను, పరస్పర సంబంధాలను స్థూలంగా నాలుగు కాలాల కింద వర్గీకరించవచ్చు.

## **1981-91** మధ్య ఐక్యతా యత్నాలు

మొత్తం మీద చూసినప్పుడు ఈ కాలంలో మన రెండు పార్టీల మధ్యనూ ఐక్యతా క్రమం ప్రారంభమయ్యింది. 1980 చివరిలో మొట్టమొదటిసారిగా ఎం.సి.సి.తో సంబంధాలు ఏర్పడ్డాయి. అప్పటి నుండి 1988 దాకా రెగ్యులర్ సమావేశాలు జరిగినప్పటికీ అవి అనుభవాలను ఇచ్చి పుచ్చుకోవడానికి, లాంఛనప్రాయంగా చర్చలు జరపడానికి, సౌహార్ద సంబంధాలు కొనసాగించడానికే ప్రాథమికంగా పరిమితమయ్యాయి. సిద్ధాంత, రాజకీయ, నిర్మాణపరమైన భేదాభిప్రాయాల పరిష్కారంలో ఐక్యత కోసం ఏ శ్రద్ధాపూరిత యత్నాలు జరగలేదు. ఈ కాలంలో ఐక్యతా చర్చలు గణనీయంగా పెరగలేదు. ఇందుకు కారణం : రెండేళ్ల స్వల్ప వ్యవధిలో కా. కె.ఎస్. అరెస్టు, ఎం.సి.సి.కి చెందిన ఇద్దరు అగ్ర నాయకులు కా. అమూల్యసేన్, కె.సి.ల అమరత్వం, 1985లో మన కేంద్ర కమిటీలో సంక్షోభం, 1987లో అది రద్దవడం.

1983 ఫిబ్రవరి సమావేశంలో గత చరిత్ర రెండు పార్టీల విలీన మార్గంలోకి రావాల్సిన అవసరం లేదని నిర్ణయించుకోవడమే గాక, ఈ రెండు పార్టీల విలీనానికి తయారు చేయవలసిన డాక్యుమెంట్లను కూడా నిర్ణయించేంతవరకు వెళ్లడం జరిగింది. ఈ రెండు కేంద్ర కమిటీలు, పార్టీ కార్యక్రమం, నియమ నిబంధనావళి, వ్యూహం-ఎత్తుగడలు, విప్లవ శైలి, పని పద్ధతికి సంబంధించిన మౌలిక అంశాలు, దేశీయ, అంతర్జాతీయ పరిస్థితులపై అంచనా, వీటికి సంబంధించిన మౌలిక అంశాలు ఉండే ఉమ్మడిగా అంగీకారం కుదిరిన ఒక డాక్యుమెంటును సంయుక్తంగా తయాలు చేయాలనే నిర్ణయం జరిగింది. విలీన క్రమానికి అనుసరించాల్సిన విధి విధానాల విషయంలో స్వల్ప భేదాభిప్రాయాలున్నప్పటికీ ఈ క్రమానికి బాట సుగమం చేయడానికై వీలైనంత త్వరలో కలవాలని రెండు పార్టీలు అంగీకరించాయి.

1983 మే నెలలో రాసిన ఒక లేఖలో ఎం.సి.సి.కి చెందిన అప్పటి సి.ఓ.సి. రెండు పార్టీల మధ్య ఐక్యతా ప్రక్రియకు తుదిరూపం ఇవ్వడానికి కొన్ని ప్రతిపాదనలను పీపుల్స్‌వార్ సి.సి.కి పంపింది. పైన చెప్పిన డాక్యుమెంట్ల తయారీకి ఒక జాయింట్ కమిటీని వేయాలని, ఈ డాక్యుమెంట్లను పార్టీ శ్రేణుల్లో సర్క్యులేట్ చేయాలని సూచించింది. మరికొన్ని గ్రూపులు / పార్టీలతో చర్చలు జరపాలని, 1984 సంవత్సరంలోనే ఈ క్రమాన్నంతటిని పూర్తిచేయాలని కూడా వారు సూచించారు. ఆ లేఖలో వారు ఇలా అన్నారు. "*ఈ విలీన క్రమంతో బాటే, మేము సి.ఓ.సి. /పి.యు, శాంతిరామ్ నేతృత్వంలోని యు.సి.సి.ఆర్.ఐ.(ఎం.ఎల్.) మరియు సత్యన్ గ్రూపు వంటి ఇతర విప్లవ గ్రూపులతో ఒకే పార్టీ కేంద్రంలో ఐక్యమవడానికి ఎం.సి.సి. గట్టిగా కృషి చేయాలని కూడా ఎం.సి.సి. నిర్ణయించింది. వారిలో ఏ ఒక్కరితోనూ ఏకం కావడం సాధ్యం కాకపోతే అప్పుడు ఎం.సి.సి., పీపుల్స్‌వార్‌లు ఒకే కేంద్రంలో విలీనమవుతాయి, ఒక కొత్త విప్లవ పార్టీ ఏర్పాటును ప్రకటిస్తాయి. ఈ మొత్తం క్రమాన్ని 84 లోపల పూర్తి చేయాలని మేము అంచనా వేస్తున్నాం*". దానికి పీపుల్స్‌వార్ కేంద్ర కమిటీ ఐక్యతా క్రమాన్ని పూర్తి చేయడానికి పలు సూచనలు చేస్తూ జూన్ చివరి నాటికి సమాధానం పంపింది. రెండు డాక్యుమెంట్లు రాయడానికి నిర్దిష్ట బాధ్యత తీసుకోవడం, విలీనానికి ద్వైపాక్షిక ప్రాతిపదికపై (వారి లేఖలో సూచించిన నిర్మాణాలతో ప్రమేయం లేకుండా) విలీనానికి పురోగమించడం, నిర్మాణ సమస్యలను, విలీనానికి జరిగిన చర్చల క్రమంలో పరిష్కరించుకోవడం అన్నవి పీపుల్స్‌వార్ ప్రతిపాదించిన సూచనలలో కొన్ని.

కా. కె.ఎస్. జైలు నుంచి వచ్చిన తర్వాత 1984 సెప్టెంబర్‌లో ఒక సమావేశం జరిగింది. ఈ ఐక్యతా క్రమాన్ని వీలైనంత త్వరలో పూర్తిచేసి, ఐక్య సి.సి.ని ఏర్పాటు చేయాలని సంయుక్త తీర్మానం చేయబడింది. ఈ ద్వైపాక్షిక సమావేశం అంతకు ముందు నాలుగు సంవత్సరాల ఐక్యతా ప్రక్రియను సమీక్షించింది. వాస్తవానికి డాక్యుమెంట్ల తయారీకి ఒక కాల వ్యవధిని నిర్ణయించింది. డాక్యుమెంట్లు 1984 నవంబర్ 15 కల్లా తయారు కావాలని, చేర్పులు, మార్పులను ఒకరికొకరు 1985 జనవరి 15 కల్లా పంపుకోవాలని నిర్ణయించింది. ఈ రెండు సంస్థల విలీనానికి విధి విధానాల వివరాలపై నిర్ణయం తీసుకుంది. విలీనమైన పార్టీకి కొత్త పేరు పెట్టాలని, ఆ పార్టీ ఇంగ్లీషులో "పీపుల్స్‌వార్" అనే పత్రికను, హిందీలో "లాల్‌పతాక" అనే పత్రికను తెస్తుందని నిర్ణయాలు జరిగాయి.

దురదృష్టవశాత్తు ఈ సమావేశం తర్వాత పీపుల్స్‌వార్‌లో చోటు చేసుకున్న పరిణామాలు

ఐక్యతా క్రమానికి కొంత కాలంపాటు అడ్డు తగిలాయి. పీపుల్స్‌వార్, సి.సి.ని దెబ్బతీసిన సంక్షోభం సి.సి. పనిని ఇంచుమించుగా రెండేళ్ల పాటు స్థంభింప జేసింది. 1987 ఏప్రిల్‌లో సి.సి. రద్దు చేయబడింది. 1987-1990 మధ్య మూడేళ్ల కాలంలో కేంద్ర కమిటీ ఉనికిలో లేకుండా పోగా, ఆంధ్ర రాష్ట్ర కమిటీ ఎం.సి.సి.తో ఐక్యతా క్రమాన్ని పూర్తి చేయడానికి నిరంతరంగా తీవ్ర ప్రయత్నాలు చేసింది. ఎం.సి.సి. సంక్షోభం పట్ల సరైన వైఖరి తీసుకొని ఆంధ్ర రాష్ట్ర కమిటీతో సంబంధాలను కొనసాగించింది. కాబట్టి, దీనికి ప్రాతిపదిక ఉంది. ఆ సమయంలో ఏ.పి.ఎస్.సి పార్టీ యూనిటీ చైనా కమ్యూనిస్టు పార్టీని రివిజనిస్టుగా ఖండించిన పిదప ఆ పార్టీతో సంబంధాలను పునరుద్ధరించుకొంది.

కేంద్ర కమిటీ ఉనికిలో లేకపోవడంతో, ఆంధ్ర రాష్ట్ర కమిటీ ఎం.సి.సి.తో సంబంధాలను కొనసాగించే బాధ్యతను కె.ఎస్.కు అప్పగించింది. అయితే ఆయన స్వీయమానసికతత్వం మూలంగా ఆయన డాక్యుమెంట్ల తయారీ వృధా కాలయాపన అంటూ కొన్ని కొత్త గీటురాళ్లను సూచిస్తూ విలీన ప్రక్రియ పట్ల తన వైఖరిని ఏకపక్షంగా మార్చుకోనారంభించాడు. అప్పటికే కనబడుతున్న కె.ఎస్. పరిమితులను అటు ఆంధ్ర రాష్ట్ర కమిటీ, ఇటు ఎం.సి.సి. రెండూ అర్థం చేసుకున్నాయి కనుక అటు తర్వాత కాలంలో వాటి మధ్య సంబంధాలు కొనసాగాయి.

1988 జులైలో ఎం.సి.సి., తాము 1989 మార్చి/ఏప్రిల్‌లో తమ కేంద్ర మహాసభ కోసం ప్లాను చేసుకున్నామని, అక్కడ తమ తమ సమీక్షా రిపోర్టును చర్చిస్తామని అంటూ, నిర్ణయించుకున్న డాక్యుమెంట్లన్నిటిని జరుగనున్న ద్వైపాక్షిక సమావేశం కొరకు (ఆ సంవత్సరం నవంబర్/డిసెంబర్ వరకు)తమకు పంపాలని కోరుతూ ఒక లేఖ రాసింది. 1989 ఏప్రిల్‌లో ఎం.సి.సి., పీపుల్స్‌వార్ ఆంధ్ర రాష్ట్ర కమిటీకి మధ్య ద్వైపాక్షిక సమావేశం జరిగింది. విలీన క్రమాన్ని పూర్తిచేయాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర కమిటీ మొత్తం ఆ సమావేశానికి హాజరైంది. రెండు పక్షాలు అంతకు ముందు 8 సంవత్సరాలుగా సాగుతున్న విలీన చర్చల క్రమాన్ని సవివరంగా సమీక్షించాయి, ఈ రెండు సంస్థలు ఒక ఐక్య విప్లవ పార్టీగా విలీన మవడాన్ని సాధ్యం చేయడానికి నిర్దిష్ట చర్యలను ఏకగ్రీవంగా ఆమోదించాయి. ఈ కింది ఐదు డాక్యుమెంట్లను విలీనానికి మౌలిక డాక్యుమెంట్లుగా ఆమోదించారు : 1. రాజకీయ తీర్మానం, 2. చైనా కమ్యూనిస్టు పార్టీపై తీర్మానం, 3. పార్టీ కార్యక్రమం, 4. పార్టీ నియమ నిబంధనావళి, 5. వ్యూహం-ఎత్తుగడలు. 1, 2, 4 డాక్యుమెంట్లను పీపుల్స్‌వార్ తయారుచేయాలి, 3, 5 డాక్యుమెంట్లను ఎం.సి.సి. తయారుచేయాలి. పై డాక్యుమెంట్లకు మార్పులు, చేర్పులను ఒకరికొకరు 1989 జూన్ చివరి వరకల్లా పంపుకోవాలనీ, పీపుల్స్‌వార్‌కు చెందిన నలుగురు ప్రతినిధులు, ఎం.సి.సి.కి చెందిన ముగ్గురు ప్రతినిధులతో కూడిన జాయింట్ కమిషన్ 89 సెప్టెంబర్‌లో సమావేశమై ప్రతిపాదించబడిన మార్పులు, చేర్పులను పరిశీలించి డాక్యుమెంట్లను పూర్తి చేసి ఆమోదించాలని నిర్ణయించబడింది. పైన చెప్పిన విధంగా డాక్యుమెంట్లను ఆమోదించిన పిదప, జాయింట్ మీటింగ్, కొత్త పార్టీ ఏర్పాటును ప్రకటిస్తూ విలీన ప్రకటన చేస్తుందని నిర్ణయించారు.

ఈ ద్వైపాక్షిక చర్చల్లో రెండు రాజకీయ అంశాలపై భేదాభిప్రాయాలు పరిష్కారం కాలేదు – ప్రపంచంలో ప్రధాన వైరుధ్యం సమస్య, ప్రపంచ యుద్ధ ప్రమాద సమస్య గురించిన అంచనా.

ఇంచుమించుగా అదే సమయంలో పీపుల్స్‌వార్ ప్రతినిధి బృందం, పార్టీ యూనిటీ ప్రతినిధి బృందాన్ని కలిసింది. ఎం.సి.సి.ని కూడా కలుపుకొని ఐక్యతా సమస్యపై ఒక సదస్సు జరపాలని

రెండు బృందాలు నిర్ణయించాయి. 1991 ఏప్రిల్‌లో ఎం.సి.సికి రాసిన ఒక లేఖలో ఈ విషయం తెలియజేశారు. సదస్సు నిర్వహణా ప్రతిపాదన గురించి పార్టీ యూనిటీ కామ్రేడ్స్ ఎం.సి.సి.తో చర్చిస్తారని ఆ లేఖలో తెలియజేశారు. ఈ నిర్ణయాన్ని కె.ఎస్. తన స్వీయాత్మకత నుండి తీసుకున్నాడు. అది ఆచరణ సాధ్యం కానిది కాబట్టి అమలుకాలేదు. ఎం.సి.సి., పీపుల్స్‌వార్ ఆంధ్ర రాష్ట్ర కమిటీ రెండూ ఈ నిర్ణయం విషయం తమ దృష్టికి వచ్చిన వెంటనే వ్యతిరేకించాయి.

ఈ ఐక్యతా ప్రక్రియకు 1991 ఆగస్టులో ఎం.సి.సి., పీపుల్స్‌వార్ మధ్య జరుగనున్న ద్వైపాక్షిక సమావేశంలో చేపట్టి ఉండాల్సింది. అయితే, పీపుల్స్‌వార్ కేంద్ర కమిటీలో సంక్షోభం వల్ల ఇది జరగలేదు. ద్వైపాక్షిక సమావేశం 1992 జూన్‌కు వాయిదా వేయబడింది. సి.ఓ.సి.లో తలెత్తిన కొన్ని భేదాభిప్రాయాల కారణంగా తాను విలీన చర్చలను, విభేదాలు పరిష్కారమయ్యేదాకా కొనసాగించే స్థితిలో లేనని ఎం.సి.సి.కి తెలియజేసింది. ఈ సమయంలో పార్టీ స్వయంగా ప్రధాన నాయకునికే ప్రమేయమున్న సంక్షోభాన్ని ఎదుర్కొంది.

సి.ఓ.సి. ఏర్పడిన తర్వాత 1991 ఫిబ్రవరిలో ఎం.సి.సితో జరిగిన చర్చలు కొనసాగుతున్న విభేదాల కారణంగా ప్రతిష్టంభనకు చేరుకున్నాయి. కొద్ది నెలల్లోనే మన పార్టీలో సంక్షోభం మొదలవడంతో మనం ఐక్యతా చర్చలను వాయిదా వేశాం. అఖిల భారత ప్రజాసంఘాలలో ఉమ్మడి కార్యకలాపాలను కొనసాగించాం. కొత్త నాయకత్వం ఇక అప్పుడు రంగంలోకి దిగింది. ఉద్యమానికి సంబంధించిన 15 ఏళ్ల సమీక్షతో పాటు కొత్త డాక్యుమెంట్లు తయారుచేసింది. మనం మన కొత్త రాజకీయ తీర్మానం తయారుచేసుకున్న తర్వాత 1993 మార్చి నుండి ఐక్యతా చర్చలను తిరిగి మొదలెట్టాం.

1980ల్లో రెండు పార్టీలకు చర్చల క్రమంలో వేరువేరు చరిత్రలున్నప్పటికీ సారాంశంలో తాము ఒకే బాటను పయనిస్తున్నామనే ఉమ్మడి అవగాహనకు వచ్చాయి. ఆనాడు విప్లవ శిబిరంలో నెలకొని ఉన్న మొత్తం గందరగోళాన్ని దృష్టిలో ఉంచుకుంటే, రెండు పార్టీలకు భారత విప్లవాన్ని పురోగమింప చేసే వ్యూహం-ఎత్తుగడలపై ఒకే తీరు అవగాహన ఉంది. రెండు పార్టీల నాయకత్వాలు గెరిల్లాజోన్‌లు, విముక్తి ప్రాంతాల ఏర్పాటుకై వ్యవసాయ విప్లవాన్ని పురోగమింపజేయడం కేంద్ర కర్తవ్యంగా, వ్యూహాత్మక ప్రాంతాలపై కేంద్రీకరిస్తున్నాయి. రెండవది, భా.క.పా. (మా-లె) చరిత్రను అర్థం చేసుకోవడంలో గతంలో భేదాభిప్రాయాలు ఉన్నప్పటికీ ఈ చర్చల ద్వారా రెండు పార్టీలు, తదుపరి కాంగ్రెస్‌కు ప్లానింగ్‌కై 8వ కాంగ్రెస్‌ను ఆమోదించాలనే విషయంపైనా, నక్సల్‌బరీ ప్రాధాన్యత పైనా, కా. సి.ఎం. పాత్ర పైనా ఉమ్మడి అవగాహనకు వచ్చాయి. ఇవేకాక రెండు ప్రవంతుల నాయకత్వాన్ని ఆమోదించడంలో ఏకత్వం ఉండింది. ఇది రెండు పార్టీల మధ్య భవిష్యత్తులో చర్చలకు గట్టి పునాది వేసింది. ఈ ప్రస్తుత రౌండ్ చర్చలకు, విలీనం పూర్తికావడానికి ఇదే గట్టి పునాది వేసింది.

ఒక దశాబ్ద కాలానికి మించి సాగిన ఈ మొత్తం క్రమంలో, ఈ రెండు పార్టీల విలీనంలో మా వైపు నుంచి జాప్యానికి కారణాలు ఇవి : ప్రారంభ కాలంలో కా.కేఎం అరెస్టు కావడం, కా.కేసీ అమరత్వం. పీపుల్స్‌వార్ సి.సి.లో మొదటి సంక్షోభం, సి.సి. రద్దు, కొన్ని ముఖ్యమైన అంతర్జాతీయ రాజకీయ అంశాలలో మా తప్పుడు అంచనా ఐక్యత సాధించడంలో ఆటంకంగా నిలిచాయి. ఐక్యతా చర్చలను లాంఛనప్రాయమైన, శ్రద్ధాసక్తులు లేని తీరులో నిర్వహించడం.

ఇదంతా ఉన్నప్పటికీ ఈ రెండు పార్టీలు అవి రెండు భిన్న ప్రవంతులకు చెందినవే అయినప్పటికీ ఈ కాలంలో ఏకీకరణకు గట్టి పునాది వేశాయి.

## 1992-95 మధ్య ఐక్యతా ప్రయత్నాలు

పీపుల్స్‌వార్‌లో సంక్షోభం కారణంగా ఐక్యతా సమస్యను చర్చించే ద్వైపాక్షిక సమావేశాలు దెబ్బతిన్నాయి. అయితే సంబంధాలు మాత్రం తెగిపోకుండా కొనసాగాయి. మనం మొదట పార్టీలోని సమస్యను పరిష్కరించుకొని, ఆపై ఎం.సి.సి. ద్వైపాక్షిక సంబంధాలను తిరిగి చేపట్టాలని ఆ సమయంలో మనం నిర్ణయించాం. 1990 ఆగస్టులో జరిగిన కేంద్ర ప్లీనంలో రెండేళ్ల విలీన క్రమాన్ని పూర్తి చేయాలని నిర్ణయించాం. అయితే ఎం.సి.సి. కామ్రేడ్స్ పీపుల్స్‌వార్‌లోని పరిస్థితిని గతితార్కికంగా విశ్లేషించగల్గారు. సంబంధాలను కొనసాగించి, కొత్త నాయకత్వంతో విలీన చర్చలతో ముందుకు సాగాలని నిర్ణయించారు. అయితే, సోవియట్ అగ్రరాజ్యం కుప్పకూలిపోయిన తర్వాత అంతర్జాతీయ పరిస్థితిలో వచ్చిన మార్పుల వెలుగులో ఒక రాజకీయ తీర్మానాన్ని పీపుల్స్‌వార్, సి.ఓ.సి. పూర్తి చేయాల్సి ఉండబట్టి మౌలిక డాక్యుమెంట్లపై చర్చను వాయిదా వేయాల్సి వచ్చింది. అయితే, ఎం.సి.సి., పీపుల్స్‌వార్‌లు, అంతేకాక పార్టీ యూనిటీ, ఎం.ఆర్.ఎస్.సి పీపుల్స్‌వార్‌లు సంయుక్త కార్యకలాపాల పరంపరను చేపట్టాయి. పెరుగుతున్న రాజ్య హింస, సామ్రాజ్యవాద ప్రపంచీకరణలకు వ్యతిరేకంగా ఒక సంయుక్త ప్రదర్శనను నిర్వహించాలని 1992 తొలినాళ్లలో ఒక నిర్ణయం తీసుకోబడింది. తదనుగుణంగా, ఏప్రిల్ నెలలో ఒక ప్రదర్శన జరిగింది. అది వామపక్ష, ప్రగతిశీల శక్తులపై పాజిటివ్ ప్రభావాన్ని చూపింది. ఆ తర్వాత కాలంలో అఖిల భారత రాజకీయ ప్రజాసంఘం ఏర్పాటుకు ఇది దారి తీసింది.

ఇంచుమించుగా రెండేళ్ల వ్యవధి తర్వాత ఐక్యతా చర్చలు 1993 మార్చిలో మొదలయ్యాయి. పార్టీ కార్యక్రమం, వ్యూహం-ఎత్తుగడలపై ఈ క్రింది సమస్యలపై తమ చేర్పులు, మార్పులను పీపుల్స్‌వార్ లిఖితపూర్వకంగా ఎం.సి.సి.కి అందజేయాలనుకోవడం జరిగింది. భారత సమాజంలో మౌలిక, ప్రధాన (మేజర్) వైరుధ్యాల సమస్య, నూతన ప్రజాస్వామిక రాజ్యం సమస్య, "సమస్త అధికారాలు విప్లవ రైతాంగ కమిటీలకే" అనే సమస్య, జాతుల సమస్య మొదలైనవి. పార్టీ కార్యక్రమంలో పునరుక్తులు చోటు చేసుకున్నాయని పీపుల్స్‌వార్ భావించిన తావులలో అది తిరగరాయాలని నిర్ణయించారు. రాజకీయ తీర్మానానికి ఆ తదుపరి సమావేశం నాటికి తుది రూపం ఇవ్వడానికి గాను ఎం.సి.సి. కామ్రేడ్స్ దానికి తమ పెద్ద, చిన్న మార్పులు, చేర్పులను సిద్ధం చేస్తారు.

అది నియమ నిబంధనావళికి మార్పులు , చేర్పులు సిద్ధం చేస్తుంది. భారత రాజ్యాన్ని నయావలస తరహా అర్ధభూస్వామ్య, అర్ధ వలస అనే సూత్రీకరణ విషయంలో అంతకు ముందు సమావేశాలలో ఇరుపక్షాలు ఏకాభిప్రాయానికి వచ్చిన అదనపు పేరాను ఎం.సి.సి. పీపుల్స్‌వార్‌కు పంపుతుంది. చైనా కమ్యూనిస్టు పార్టీపై డాక్యుమెంటు విషయంలో ఎం.సి.సి కామ్రేడ్ తాము అంతకు ముందు కా. స్టాలిన్‌కు సంబంధించి ప్రతిపాదించిన మార్పులు చేర్పులను పీపుల్స్‌వార్‌కు అందజేస్తుంది. ప్రస్తుత శక స్వభావం పైనా, చైనా కమ్యూనిస్టు పార్టీ 9వ కాంగ్రెస్ మావో ఆలోచనా విధానానికిచ్చిన నిర్వచనం పైనా వివరమైన, వేడివేడి వాదోపవాదాలు జరిగాయి. తదుపరి ద్వైపాక్షిక సమావేశంలో ఈ సమస్యలపై చర్చను కొనసాగించాలని నిర్ణయించారు.

ఆ సమావేశంలో అంతర్జాతీయ పరిస్థితి, రష్యా అమెరికా తదితర సామ్రాజ్యవాద శక్తుల స్థితి, ప్రపంచ యుద్ధ సమస్య మొదలైన విషయాలపై తమ వైఖరిని వివరించే 'నోట్'ను ప్రవేశపెట్టారు.

1994 ద్వైపాక్షిక సమావేశం ప్రస్తుత శక స్వభావం పైనా మావో ఆలోచనా విధాన ప్రాధాన్యత పైన ఒక ఉమ్మడి అవగాహనకు వచ్చింది, సంయుక్త ప్రకటనను తయారు చేసింది. ఈ సమస్యపై రెండు పార్టీల శ్రేణులను ఎడ్యుకేట్ చేయాలని నిర్ణయించారు.

భా.క.పా. (మా-లె)[పీపుల్స్‌వార్] ప్రతినిధి బృందం ఎం.సి.సి. తాలూకు "కార్యక్రమం" "వ్యూహం-ఎత్తుగడలు" అనే రెండు డాక్యుమెంట్లకు మార్పులు, చేర్పులను అందజేసింది. భా.క.పా. (మా-లె)(పి.డబ్ల్యూ.) తాలూకు "నియమ నిబంధనావళి", "రాజకీయ తీర్మానం" అనే డాక్యుమెంట్లకు తమ మార్పులు చేర్పులను, "పార్టీ కార్యక్రమం" "వ్యూహం-ఎత్తుగడల" పై తమ అభిప్రాయాలను, మార్పులు చేర్పులను సైతం 94 డిసెంబర్ చివరి నాటికి పంపుతామని ఎం.సి.సి. ప్రతినిధి బృందం ఒప్పుకుంది. అంతేకాక, రెండు పార్టీలు జాతుల సమస్య, కుల సమస్యలను చర్చించాయి, వాటిపై ఉమ్మడి అవగాహనకు వచ్చాయి. తదుపరి సమావేశంలో విలీన సంప్రదింపులను పూర్తి చేయాలని, ఆ సమావేశంలో రెండు పార్టీల మధ్య ఉన్న భేదాభిప్రాయాలను పరిష్కరించుకోవడం ద్వారా ఒకే పార్టీగా విలీనమవడానికి గట్టిగా కృషి చేయాలని రెండు ప్రతినిధి బృందాలు నిశ్చయించాయి. ఒకవేళ విలీనం జరగకపోతే విప్లవ గ్రూపుల వేదిక నొకదానిని ఏర్పాటు చేయాలని కూడా ఒప్పుకోవడం జరిగింది.

1995 జనవరి వరకు ఎం.సి.సి. తన మార్పులు, చేర్పులను పంపింది. అప్పటి పీపుల్స్‌వార్ రాజకీయ తీర్మానంపై మార్పులు చేర్పులను ప్రతిపాదించడం సాధ్యం కాలేదని *"ఏమంటే, మొత్తం వైఖరి, వివరణ, మాకున్న వైఖరికి పూర్తిగా భిన్నమైనది – ముఖ్యంగా రష్యా స్థితిని గురించిన వైఖరియ 93 మార్చి సమావేశంలో రష్యా ప్రస్తుత స్థితిని గురించి అంతిమ నిర్ధారణకు రావడానికి మనం మరికొంతకాలం పరిశీలించాల్సి ఉంటుందని మేము మీకు చెప్పాం. ఇంచుమించుగా రెండేళ్లు పరిశీలించిన పిదప మాకు ఇంతకు ముందున్న దృక్పథానికే దృఢంగా కట్టుబడి ఉన్నాం. కాబట్టి, ఈ సమస్యపై ఒక ఉమ్మడి అవగాహనకు మనం వచ్చేదాకా 9వ లేదా 10వ కాంగ్రెస్ నుండి కామ్రేడ్ లెనిన్ ఉటంకింపులు కొన్నింటిని అందులో చేర్చడం వృధాప్రయాసే అవుతుంది."* వారి వైఖరి, దృక్పథాలను వివరిస్తూ, అంతర్జాతీయ పరిస్థితిపై ఒక సంక్షిప్త ప్రకటనను పంపారు.

1995 మే నెలలో రెండు పార్టీల ప్రతినిధులు కొంతకాలంపాటు చర్చలను వాయిదావేసి, పరస్పర సహకారాన్ని చేపట్టాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. *"ఏమిటంటే, మనం ఎం.ఎల్.ఎం., జాతుల సమస్య పైనా, మన దేశంలోని మౌలిక వైరుధ్యాల పైనా ఏకాభిప్రాయానికి రాగలిగినప్పటికీ ఈ కింది ఏడు అంశాలపై భేదాభిప్రాయాలున్నాయి కాబట్టి ఐక్యత సాధ్యం కాదు."* ఇరుపక్షాలు భేదాభిప్రాయాలున్న అంశాలను లిఖిత రూపంలో పార్టీ సభ్యుల వద్దకు తీసుకెళ్లాలని, మహోపాధ్యాయుల రచనలను లోతుగా అధ్యయనం చేయాలని, భవిష్యత్తులో ఈ క్రమం ద్వారా ఒక ఉమ్మడి అవగాహనకు చేరుకోవడానికి వీలుగా అంతర్జాతీయ పరిస్థితిపై ఇరుపక్షాల అంచనాలపై తరచుగా చర్చించుకోవాలని నిర్ణయించాయి. భేదాభిప్రాయాలు ఈ క్రింది అంశాలపై ఉన్నాయని గుర్తించారు: 1. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత సామ్రాజ్యవాదంలో వచ్చిన ఆర్థిక, రాజకీయ మార్పులపై అంచనా. 2. అగ్రరాజ్యాలకు నిర్వచనం. 3. రష్యా నేటి స్థితి. 4. నేటి ప్రపంచంలో జపాన్,

యూరోపియన్ యూనియన్ (ప్రత్యేకించి జర్మనీ) పరిస్థితి, 5. సామ్రాజ్యవాద శక్తుల లోపల ఒక అగ్రరాజ్య హోదాను కోల్పోవడంలో ప్రజా పోరాటాల పాత్ర. 6. నేటి ప్రపంచ పరిస్థితిలో మూడు ప్రపంచాలను వేరుచేసి చూడడం. 7. అమెరికా అగ్రరాజ్య పరిస్థితి.

ఆ సమయంలో ఐక్యత సాధించలేకపోవడానికి ఈ రాజకీయ విబేధాలు అసలు కారణం. అయితే, ఐక్యత తక్షణం సాధ్యం కాదని రెండు పార్టీలూ అంచనాకు వచ్చినప్పటికీ, మనం ఆ విబేధాలను రాసుకుని ఉండవలసింది. ద్వైపాక్షిక రాజకీయ చర్చలను ముగించవలసినది కాదు. దీని వల్ల ఐక్యతా చర్చలలో అనవసర ఆలస్యం జరిగింది. భవిష్యత్తు పరస్పర సంబంధాల మీద ప్రతికూల ప్రభావం వేసింది. ఐక్యతా క్రమంలో మన లోపాలలో ఇది ఒకటి.

## 1996-2000 కాలం : దెబ్బతిన్న సంబంధాలు

ఐక్యతా చర్చలు కొనసాగుతున్నప్పటికీ, మునుపటి పీపుల్స్‌వార్ 1994లో మూడు పార్టీలతో – ఎం.సి.సి., పీపుల్స్‌వార్, పార్టీ యూనిటీ- ఒక జాయింట్ ప్లాట్‌ఫామ్‌ను ఏర్పాటు చేసి, అఖిల భారత ప్రజాసంఘాల కార్యకలాపాలను, ఇతర భూస్వామ్య వ్యతిరేక, సామ్రాజ్యవాద వ్యతిరేక, రాజ్య వ్యతిరేక కార్యకలాపాలను సమన్వయించడానికి ఈ ప్లాట్‌ఫామ్‌ను వినియోగించుకోవాలని ప్రతిపాదించగా ఎం.సి.సి. దాన్ని త్రోసిపుచ్చింది. పర్యవసానంగా, ఇతర నిజమైన విప్లవశక్తులన్నింటిని ఐక్య ప్లాట్‌ఫామ్ పైకి తెచ్చే పథకం కూడా వాస్తవరూపం దాల్చలేదు. 95లో పీపుల్స్‌వార్‌కు, ఎం.సి.సికి మధ్య విలీన చర్చలు విఫలమైన తర్వాత పీపుల్స్‌వార్ 1996లోను, 97లోను పార్టీ యూనిటీతో జాయింట్ ప్లాట్‌ఫామ్ ప్రతిపాదనను మళ్లీ ముందుకు తెచ్చింది. అయితే మునుపటి పార్టీ యూనిటీ అప్పటి ఎం.సి.సి.కి మధ్య దెబ్బతిన్న సంబంధాల కారణంగా ఎం.సి.సి. ఆ ప్రతిపాదనకు అంగీకరించలేదు.

కాని 1996లో ఒక అఖిల భారత ప్రజాసంఘాన్ని ఎలా నిర్మించాలి అనే అంశంపై తీవ్ర భేదాభిప్రాయాల కారణంగా ఎం.సి.సి. దాని నుండి వైదొలగింది, సుహృద్భావ సంబంధాలు క్షీణించాయి. అయినా ఇరుపార్టీల మధ్య ద్వైపాక్షికాలు కొనసాగాయి. ఈలోగా, ఈ కాలంలో పీపుల్స్‌వార్, పార్టీ యూనిటీల మధ్య సంయుక్త కార్యకలాపాలు విలీన చర్చలు కొనసాగాయి. పార్టీ యూనిటీకి ఎం.సి.సి.కి మధ్యన కూడా ద్వైపాక్షికాలు, ప్రధానంగా బీహార్‌లో స్థానిక సమస్యల పరిష్కారానికై కొనసాగాయి.

ఇదంతా ఉన్నప్పటికీ ఉద్రిక్తతలు పెరిగాయి. ఎం.సి.సి, పార్టీ యూనిటీల మధ్య భౌతిక నిర్మూలనల వరకూ పోయాయి. ఆ సమయంలో పీపుల్స్‌వార్ సి.సి.(పి) మరియు సి.ఓ.ఆర్.ఐ.ఎమ్. రెండూ విడివిడి పత్రికా ప్రకటనల్లో ఘర్షణలకు స్వస్తి చెప్పి చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని, ఘర్షిస్తున్న రెండు పక్షాలకు విజ్ఞప్తి చేశాయి. అయితే ఆ ఘర్షణలు కొనసాగాయి.

ఈలోగా 1996 నుండి పార్టీ యూనిటీతో తొలుత సమాచారాన్ని, అనుభవాన్ని ఇచ్చి పుచ్చుకోవడానికి మొదలైన చర్చలు, ఐక్యతా చర్చల క్రమంగా అభివృద్ధి చెంది 1998 ఆగస్టులో ఈ రెండు పార్టీల విలీనంతో పరాకాష్టకు చేరుకున్నాయి. సంయుక్త సి.సి. (పి) మొట్టమొదటి సమావేశంలోనే, ఈ ఘర్షణలను ఏకపక్షంగా ఆపివేయాలనే తీర్మానం జరిగింది. మనం ఎం.సి.సి.పై 3-4 నెలల పాటు అన్ని దాడులను ఆపివేసినప్పటికీ, మనం ఆ నిర్ణయాన్ని గానీ, వాస్తవ

పరిస్థితులను గానీ ఎం.సి.సి.కి తెలియజేయక పోవడంతో, వారి వైపు నుండి దాడులు కొనసాగాయి. మన వైపు నుండి జరిగిన ఈ తప్పుతో ఐక్య పీపుల్స్‌వార్‌కు, ఎం.సి.సి.కి మధ్య ఘర్షణలు నానాటికి ఉధృతమవుతూ కొనసాగాయి.

మనం ఒక వంక ఎం.సి.సి. విప్లవ శిబిరంలోనే ఉందని చెబుతూనే అదే సమయంలో ఎం.సి.సితో ఆధారపడనారంభించిన వ్యక్తులు, అది చేపట్టిన కార్మికవర్గేతర ధోరణులను సరిదిద్దుకోకపోతే అది విప్లవ శిబిరం నుండి తరలి వెళ్లే క్రమం మొదలైందని మనం వ్యాసాలలోనూ, ప్రచార సాహిత్యాలలోనూ రాశాం. పార్టీ నుండి పార్టీకి వెళ్లే లేఖల్లో కూడా మనం వారికి వ్యతిరేకంగా రెచ్చగొట్టే పదజాలాలను వాడాం. ఎం.సి.సి. గురించి ఒక చీకటి చిత్రాన్ని ఇవ్వడానికి కొన్ని తప్పులను గోరంతలు కొండంతలు చేయడమనేది తప్పుడు వైఖరి. ఇది రెండు పార్టీల మధ్య దూరాన్ని ఇంకా పెంచింది. ఎం.సి.సి.ఐ. ఆచరణలో రెండు దశాబ్దాలుగా సన్నిహిత సంపర్కం ఉన్నప్పటికీ ఇలా దీర్ఘకాలిక ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోక పోవడం, శత్రుత్వ రహిత వైరుధ్యాలను శత్రు వైరుధ్యాలుగా పరిగణించడం అన్నది పెటీబూర్జువా హ్రస్వ దృష్టి. అంతేకాదు 1999లో విఫలమైన ద్వైపాక్షిక సమావేశానికి కూడా బాధ్యత మనదే. అది ఈ రెండు పార్టీల మధ్య ఘర్షణలు ఇంకా పెరగడానికి దారితీస్తూ అపోహలను బాగా పెంచింది.

## 2001-2004 కాలం : ఐక్య పార్టీ దిశలో చారిత్రక మలుపు

ఈ రెండు పార్టీల మధ్య ఘర్షణలు భారత దేశంలోనే కాక, విదేశాలలోని మావోయిస్టు శ్రేణులలో కంపరాన్ని కలిగించాయి. ఈ ఘర్షణలను ఆపివేసి ఉమ్మడి శత్రువుతో పోరాటానికి ఏకం కమ్మని అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం నుండి బలమైన విజ్ఞప్తులు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఎం.సి.సి. 2000 జనవరిలో ఏకపక్ష కాల్పుల విరమణను ప్రకటించింది. దీనికి మనం కూడా అనుకూలంగా ప్రతిస్పందించాం. 2000 మార్చిలో ఘర్షణలను వెంటనే నిలిపివేయాలని అన్ని యూనిట్లకు ఆదేశాలిచ్చాం. అయితే, 2000 మార్చిలో ఎంసీసీ నిర్ణయాన్ని ఆహ్వానిస్తూనే, ఘర్షణలకు పూర్తి బాధ్యతను వాళ్ల మీద పెట్టాం. ఎంసీసీ దాడులు నిలిపివేస్తే ఘర్షణలు వాటంతట అవే ఆగిపోతాయని ప్రకటించాం. ఇది మన వైపు నుంచీ జరిగిన తీవ్రమైన తప్పిదం. మన పొరపాటులను గుర్తించకుండా యావత్తు తప్పునంతా ఎంసీసీ మీదకు నెట్టాం.

2001 మార్చిలో పీపుల్స్‌వార్ 9వ కాంగ్రెస్ జరిగింది. కాంగ్రెస్ రాజకీయ నిర్మాణ సమీక్షలో 'ఎంసీసీతో చర్చలు నిర్వహించాలి. వాళ్లతో సౌహార్ద సంబంధాలు కొనసాగించడానికి కృషి చెయ్యాలి' అని సరిగానే పేర్కొన్నాం. అయితే, బీహార్ ఝార్ఖండ్‌లో ఘర్షణలకూ ఉద్రిక్త పరిస్థితికీ ఎంసీసీయే కారణం అని పేర్కొన్నాం. మన వైపు నుంచీ జరిగిన తప్పులకు ఎటువంటి స్వవిమర్శా చేసుకోలేదు. ఎంసీసీ అవలంబించిన శత్రుపూరిత వైఖరి వల్లనూ, దశాబ్దానికి పైగా మునుపటి పీయూ మీద దాని దాడుల వల్లనూ ఘర్షణలు జరుగుతున్నాయనీ అన్నాం.

కాంగ్రెస్ జరిగిన వెనువెంటనే ఎం.సి.సి., కాంగ్రెస్ నిర్ణయాలకు తమ శుభాభినందనలు తెలియజేస్తూ సి.సి.కి లేఖ రాసింది. 1998-2000 కాలంలో ద్వైపాక్షిక సమావేశాలకై ప్రయత్నాలు జరిగినప్పటికీ ఏదీ జరగలేదు. కాంగ్రెస్ కొద్దిగా ముందు, ఇరుపక్షాల కామ్రేడ్స్ కాంటాక్టుకు వచ్చినప్పటికీ ఎం.సి.సి.లో సంక్షోభం కారణంగా అది జరగలేదు. చివరకు రెండు సి.సి.లు సుదీర్ఘ వ్యవధి తర్వాత 2001 ఆగస్టులో కలిశాయి.

ఇది ఘర్షణలకు శాశ్వతంగా స్వస్తి చెప్పడానికి షరతులు రూపొందించిన చరిత్రాత్మక సమావేశం. దెబ్బతిన్న సంబంధాల కాలాన్ని భారత విప్లవోద్యమంలో ఒక చీకటి అధ్యాయంగా పిలవాలనే తీర్మానం జరిగింది. దాన్ని పునరావృతం చేయరాదని ఇరుపక్షాలు ప్రతిన బూనాయి. దానికి రెండు పక్షాలు బాధ్యతను స్వీకరించాయి, స్వవిమర్శతో ప్రజల ముందుకు వెళ్లాయి. ఈ వైఖరిని ప్రజలు, ప్రత్యేకించి బీహార్-జార్ఖండ్ ప్రజలు, రెండు పార్టీల శ్రేణులు, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం ఆహ్వానించాయి. సంయుక్త కార్యకలాపాలను ఆరంభించాలని కూడా ఈ సమావేశంలో నిర్ణయం జరిగింది. ఇటువంటి పలుచర్యలు పాజిటివ్ ప్రభావాన్ని చూపి, రెండు పార్టీల కేడర్లలో విశ్వాసాన్ని అందించాయి. స్థానిక ఘర్షణల సమయంలో, రాష్ట్ర స్థాయిలో సంయుక్త సమావేశాలు, రెండు పార్టీల రాష్ట్ర కమిటీ సభ్యులు, కేంద్ర కమిటీ సభ్యులు పలుమార్లు కలుగజేసుకోవడం -ఇవి కింద నున్న ఉద్రిక్తతల సడలింపుకు దోహదం చేశాయి.

ఇటువంటి ప్రయత్నాలు జరిగినప్పటికీ, దాదాపు పదేళ్ల సుదీర్ఘకాలం పాటు ఉద్రిక్తతలు కొనసాగి ఉండడంతో కొన్ని గ్రామాలలో చెదురుమదురు ఘర్షణలు జరిగాయి. రాష్ట్ర కమిటీ, సి.సి. రెండూ సకాలంలో కలుగజేసుకోవడంతో అది ఈ పరిస్థితుల సడలింపుకు ఉపకరించింది.

సంబంధాలు సాధారణ స్థితికి చేరుకునే దిశలో ఇంచుమించుగా ఒక సంవత్సరకాలం గడిచిన పిదప రెండు సి.సి.లకు చెందిన ఉన్నత స్థాయి ప్రతినిధులు 2002 జులైలో తాజా రాజకీయ వైఖరులు, విలీన చర్యలకు ప్రణాళిక కోసం ఒకరి అభిప్రాయాలు మరొకరికి వినిపించడానికి సమావేశమైనారు. చివరగా, 2003 ఫిబ్రవరిలో జరిగిన ఒక సమావేశంలో రెండు ప్రతినిధి బృందాలు రాజకీయ, సిద్ధాంత సమస్యల్లో అధికమైన వాటిని పరిష్కరించగల్గారు. అది ఒక చారిత్రక సమావేశమనీ విలీన క్రమంలో ఒక మైలురాయి అనీ అభిప్రాయపడ్డారు. విలీన చర్చల మొదటి రౌండును ఆరంభించిన ఈ సమావేశంలో, రెండు ప్రతినిధి బృందాలు సమగ్రమైన, హృదయపూర్వకమైన స్వవిమర్శను ప్రవేశపెట్టాయి. రాజకీయ సమస్యల్లో ఎక్కువలో ఎక్కువ వాటిని పరిష్కరించుకున్నప్పటికీ, సి.బి.బి.కీ విశాల ప్రజానీకానికీ మధ్య ఉన్నదానిని మౌలిక వైరుధ్యంగా పరిగణించాలనే పీపుల్స్‌వార్ కాంగ్రెస్ నిర్ణయం, ఐక్యతా క్రమంలో ఒక అడ్డంకి కాగలదని ఎం.సి.సి. అభిప్రాయపడింది. ఐక్యతా ప్రయోజనానికి, భారత విప్లవ భవిష్యత్తుకు అత్యున్నత స్థానాన్ని ఇస్తూ, ఈ విషయంలో రిజర్వు పాటించాలని పీపుల్స్‌వార్ ప్రతినిధి బృందం ఒక సాహసోపేత నిర్ణయం తీసుకుంది. అలాగే దీనిని నూతన డాక్యుమెంటులలో చేర్చకూడదనీ ఐక్య పార్టీ కాంగ్రెలో సయితం పట్టుబట్టకూడదనీ నిర్ణయించింది.

తదుపరి సమావేశం 2003 సెప్టెంబర్‌లో జరపాలనే నిర్ణయం జరిగింది. ఈ సమావేశంలో ఎం.ఎల్.ఎమ్ డాక్యుమెంట్‌ను పూర్తి చేసి, వ్యూహం-ఎత్తుగడలు, కార్యక్రమం, రాజకీయ తీర్మానాలకు చిత్తు ముసాయిదాలను రూపొందించాం. ఈ రెండు పార్టీల విలీనానికి సన్నాహకంగా ఈ డాక్యుమెంట్లకు తుదిరూపం ఇవ్వడానికి రెండు ప్రతినిధి బృందాలు మరోసారి 2004 జనవరి / ఫిబ్రవరిలో కలిశాయి. పై డాక్యుమెంట్లలో ఎక్కువవాటికి తుది రూపం ఇచ్చారు. ఐక్యతను 2004 సెప్టెంబర్‌లో పూర్తి చేయాలని ఇక్కడే నిర్ణయం జరిగింది. ఈ రెండు సి.సి.ల ప్రస్తుత సమావేశంలో అంతిమ విలీనానికి రంగం సిద్ధమవుతుంది.

## ఎం.సి.సి.ఐ.తో సంబంధాలు దెబ్బతినడంపై స్వవిమర్శ

దేశంలోని మూడు ప్రధాన విప్లవ పార్టీలైన పీపుల్స్‌వార్, ఎం.సి.సి.ఐ., పార్టీ యూనిటీల మధ్య 1970 దశకం చివరి కాలం నుండి 80వ దశకం తొలి కాలం దాకా దీర్ఘకాలం పాటు సుహృద్భావ సంబంధాలే కొనసాగాయి. మునుపటి పార్టీ యూనిటీ, 70వ దశకం చివరినాళ్లలో ఎం.సి.సి.ఐ.తోను, భా.క.పా. (మా.లె) ఆంధ్ర రాష్ట్ర కమిటీతోనూ [ఈ పార్టీ 1980 తర్వాత భా.క.పా. (మా-లె)(పీపుల్స్‌వార్)గా పరివర్తన చెందింది] సంబంధాలు నెలకొల్పుకొని ఐక్యతా చర్చలకు పూనుకోవడానికి చొరవచేసింది. ఈ మూడు పార్టీలు భారత దేశ నిర్దిష్ట పరిస్థితులకు మా-లె-మావోయిజాన్ని అన్వయిస్తూ దీర్ఘకాల ప్రజాయుద్ధాన్ని అభివృద్ధి చేయడానికి పెను యత్నాలు చేశాయి. ఆ పార్టీలు ఆధునిక రివిజనిజానికి వ్యతిరేకంగా, విప్లవ శిబిరం లోపలి మితవాద, అతివాద పెడ ధోరణులకు వ్యతిరేకంగా పట్టువదలకుండా పోరాడాయి. కా. చారు మజుందార్, కా. కె.సి.ల విప్లవ పంథాలను ఆయా పార్టీలు ముందుకు తీసికెళ్లాయి. తొలికాలంలో, ఎం.సి.సి. ప్రధాన కార్యదర్శి కా. కె.సి., మునుపటి పార్టీ యూనిటీ నాయకత్వం, మునుపటి పీపుల్స్‌వార్ కార్యదర్శి కా. కె.ఎస్.లు ఈ పార్టీలను మరింత చేరువగా కొనితేవడంలో ముఖ్యపాత్ర పోషించారు. ఈ ముగ్గురు దీర్ఘకాల ప్రజాయుద్ధం ద్వారా రాజకీయాధికారాన్ని చేజిక్కించుకోవడం అనే నక్సల్‌బరీ పంథాను ముందుకు తీసుకు వెళ్లడానికి కృషిచేశారు. ఈ కారణాల చేత ఈ మూడు పార్టీలు భారత విప్లవపు ప్రధాన అగ్రగామి సంస్థలుగా ముందుకు వచ్చాయి. మా పార్టీ, ఎం.సి.సి. పార్టీ భారత మావోయిస్టు ఉద్యమంలో రెండు భిన్న ప్రవాహాలకు చెందిన వారమే అయినప్పటికీ, రెండు పార్టీలు సాయుధ పోరాటాన్ని పురోగమింపజేయడంపై కేంద్రీకరించాయి నేడు కొనసాగుతున్న విప్లవ యుద్ధంలో, ఈ మూడు పార్టీల మధ్య ఎక్కువలో ఎక్కువ కాలంపాటు కార్మికవర్గ సూత్రాలు, మా-లె-మా పునాదిగా సుహృద్భావపూరితమైన కామ్రేడ్లీ సంబంధాలే విలసిల్లాయి. ఈ మూడు పార్టీలు సమైక్యమై భారతదేశంలో ఒక సమైక్య విప్లవ కార్మిక వర్గ పార్టీని నిర్మించడానికి శ్రద్ధాపూరిత ప్రయత్నాలు చేశాయి.

ప్రస్తుతపు ఈ స్వవిమర్శ, 2001లో జరిగిన ద్వైపాక్షిక చర్చలలో మొదట ప్రవేశపెట్టబడి పార్టీ శ్రేణులు, ప్రజారాశుల వరకు తీసుకెళ్లబడిన స్వవిమర్శ యొక్క కొనసాగింపే. 2001 నాటి స్వవిమర్శ ఘర్షణలకు ముగింపు పలకడానికి ఉద్దేశించబడిన తక్షణ స్వవిమర్శ. 2003లో జరిగిన సమావేశంలో రెండు కేంద్ర కమిటీలు విస్తృతంగా చర్చించి, ఆ తదనంతరం ఒక సవివరమైన, శ్రద్ధాపూరితమైన స్వవిమర్శను ప్రవేశపెట్టాయి. దాని సారాంశాన్ని కరపత్రం రూపంలో ప్రజారాశుల వద్దకు తీసుకెళ్లడం జరిగింది. మేము ఇప్పుడు మా స్వవిమర్శను రాతపూర్వకంగా ప్రవేశపెడుతున్నాం.

ఆనాడు పార్టీ యూనిటీ, ఎం.సి.సి.ల మధ్య బీహార్-జార్ఖండ్ రాష్ట్రాలలో ఉద్రిక్తతలు మొదలై పెరిగి పెద్దవై పోవడానికి గల ప్రధాన కారణాలు ప్రధానంగా ఈ సమస్యల పైననే :

మొదటిది : ఒకే ప్రాంతంలో పనిచేస్తున్నప్పుడు ప్రజల నడుమ వైరుధ్యాలతో వ్యవహరించే క్రమంలో వచ్చిన సమస్యల పరిష్కారంలో ఒక తప్పుడు వైఖరి ఉండింది; రెండవది, రెండు పార్టీల మధ్య గల సిద్ధాంత, రాజకీయ విభేదాలు వేరువేరు ఆచరణలలో ప్రతిఫలించాయి. ఇవి 1991 మొదలుకొని రెండు పార్టీల మధ్యా ఉద్రిక్తతల పెరుగుదలకు దారితీశాయి, 2001 దాకా ఒకరి నొకరు చంపుకొనడానికి ఆరంభ స్థానాలయ్యాయి. ఈ వైఫల్యాలను సరిదిద్దడానికి సమస్యలను

సకాలంలో పరిష్కరించక పోవడంతో ఉద్రిక్తత మరింత తీవ్రమై 1996నాటికి రక్తపాతాలు, చంపుకోవడాలు, దహనకాండలు వగైరాలకు దారితీసింది. అటు తర్వాత మన రెండు పార్టీలు కలిసి విలీన చర్చలను మొదలుపెట్టినప్పుడు, ఆ తరుణంలో కూడా సంయుక్త సమావేశాల తీర్మానాలను అమలుచేయడంలోనూ, పార్టీ శ్రేణులకు వర్గ దృక్పథాన్ని అందజేయడంలోనూ మన నాయకత్వపు లోపం కారణంగా బెదిరింపులకు పూనుకోవడం, ఖతం చేయడం వంటి చెదురు మదురు ఘటనలు కొన్ని కొనసాగాయి. ఎం.సి.సి. వైపు నుండి తప్పులు, వైఫల్యాల విషయం అలా ఉంచి, మన (1997 దాకా మునుపటి పి.యు., అటు తర్వాత పీపుల్స్‌వార్) ఈ తప్పుడు వైఖరి మన స్వంత వర్గ సోదరుల నెత్తురు నేలను చిందడానికి దారితీసింది. మన స్వంత తప్పులను సరిదిద్దుకోవడానికి మనం సరైన లెనినిస్టు పనిశైలిని, మావోయిస్టు ఆదర్శాలను అవలంబించి ఉన్నట్లయితే దీన్ని నివారించుకోగల్గే వాళ్లం. దీనికి మారుగా మనం సానుభూతిపరులను, కింది శ్రేణి కేడర్లను చంపడం, గ్రామాలలోని ప్రజారాశుల ఇళ్లను, ఆస్తులను ధ్వంసం చేయడం వంటి రూపాలను చేపట్టాం, ఇంచుమించుగా ఐదేళ్లకాలం పాటు రెండు పక్షాల ఘర్షణల కారణంగా ఈ ప్రాంత ప్రజలు ఒక భయానక వాతావరణంలో జీవించారు. దీని నుంచీ వచ్చే తీవ్ర పరిణామాలను మనం సకాలంలో గుర్తించలేదు. నిర్ణయాల అమలులో జరిగిన ఈ లోపానికి, సంకుచిత ప్రయోజనాలకు, శ్రామికవర్గ దృక్పథ అతిక్రమణలకు, ఎం.సి.సి.ఐ.తో మిత్ర వైరుధ్యాలను పరిష్కరించుకోవడంలో బోల్షివిక్ నమూనాకు కట్టుబడి ఉండే సూత్రాలను విడిచిపెట్టడం మొదలయిన ఇతర లోపాలకు, భా.క.పా. (మా-లె)[పీపుల్స్‌వార్] కేంద్ర కమిటీ తన వంతు బాధ్యత వహిస్తున్నది.

బీహార్-జార్ఖండ్ రాష్ట్రాల్లో సంబంధాలు వికటించినకాలంలో మేము రెండు పార్టీల మధ్య ఘర్షణలను ఎక్కువగా స్థానిక ప్రాతిపదిక పైన చూశామే గాని, అవి భారత విప్లవ దీర్ఘకాలిక ప్రయోజనాలపై కలుగజేసే నెగెటివ్ ప్రభావాన్ని గానీ, మొత్తం మీద చూసినప్పుడు మన రెండు పార్టీల మధ్య గల సోదర సంబంధాలనుగాని పరిగణనలోకి తీసుకోలేదు.

అటు పిమ్మట, మునుపటి పీపుల్స్‌వార్, పార్టీ యూనిటీలు 1998 ఆగస్టులో విలీనమై ఒకే పార్టీని ఏర్పరచిన తరుణంలో, కేంద్ర కమిటీ (ప్రొవిజనల్) తన మొట్టమొదటి సమావేశంలోనే ఎం.సి.సి.ఐ.కి వ్యతిరేకంగా సాగే అన్ని రకాల యాక్షన్లను ఏకపక్షంగా నిలిపివేయాలని, ఇప్పటికే ఉద్రిక్తంగా ఉన్న వాతావరణానికి ప్రమాదకారిగా పరిణమించే లేదా వృద్ధి చేసే అన్ని రకాల ప్రచారాలకు ముగింపు చెప్పాలని ఒక తీర్మానం చేసింది. ఈ విషయంలో, ఈ సమస్యతో ప్రాథమికంగా ముడిపడి ఉన్న బీహార్ రాష్ట్ర కమిటీకి కూడా కేంద్ర కమిటీ (ప్రొవిజనల్) అర్థం చేయించింది. అయితే, ఎం.సి.సి.ఐ. కేంద్ర కమిటీకి ఈ నిర్ణయాన్ని తెలియబర్చడంలో వైఫల్యం, పత్రికలకు, ఇతర సోదర విప్లవ గ్రూపులకు, కనీసం ఎంసీసీ పార్టీ సీసీకి తెలియపర్చడం ద్వారా ఈ నిర్ణయాన్ని బహిరంగం చెయ్యడంలో వైఫల్యం - ఇదే కేంద్ర కమిటీ (ప్రొవిజనల్) ప్రధాన వైఫల్యం. ఎం.సి.సి.కి సమాచారాన్ని అందజేయడంలో వైఫల్యానికి గల కారణాలలో రెండు పార్టీల మధ్య ద్వైపాక్షిక సమావేశం కార్యరూపం దాల్చక పోవడం అన్నది ఒక కారణమే అయినా, ఎం.సి.సి.ఐ.కి తెలియపర్చడంలో విఫలమవడానికి బాధ్యత మాదే. ఈ విషయంలో మేము పూర్తిగా విఫలమయ్యాం, ఇందుకు కేంద్ర కమిటీ (ప్రొవిజనల్) పూర్తి బాధ్యతను స్వీకరిస్తోంది, స్వ విమర్శ చేసుకుంటోంది. బీహార్-జార్ఖండ్ రాష్ట్రాలలో రెండు పార్టీల మధ్య రెండేళ్లపాటు వినాశకరమైన

రక్తపాతం దీని ఫలితంగానే కొనసాగింది. ఆ కాలంలో మేము "మేం ఏం చేస్తాం చెప్పండి, మేము స్వీయరక్షణలోనే ప్రతిదాడి చేస్తున్నాం" అంటూ చాలా యథాలాప వైఖరిని అనుసరించాం. ఇది ఒక సోదర పార్టీపట్ల అవలంబించాల్సి ఉన్న కార్మికవర్గ దృక్పథం నుండి తీవ్రంగా పక్కదారి పట్టడమే.

బీహార్-జార్ఖండ్ రాష్ట్రాలలో ఇంచుమించుగా ఐదేళ్లపాటు (1996-2001) వర్గ శత్రువుకు వ్యతిరేకంగా సాగే వర్గపోరాటం తీవ్రంగా దెబ్బతింది. నిజానికి, సంయుక్తంగా గెరిల్లా యుద్ధాన్ని పురోగమింపజేయడం ద్వారా శత్రువుతో పోరాడడానికై రెండు పార్టీలు ఏకమవ్వాల్సి ఉన్న సమయంలో మనం ఎవరికి వాళ్లం ఎల్లవేళలా ఎదుటివారి వైపు వేలు చూపుతూ మన కామ్రేడ్స్‌నే చంపుకోవడంలో మునిగిపోయాం. ఇది భారత కమ్యూనిస్టు ఉద్యమంలో ఒక చీకటి అధ్యాయం.

విలీనానికి ముందున్న పార్టీ యూనిటీ, ఏకమైన పిదప నేటి సి.పి.ఐ.(ఎం.ఎల్.)[పీపుల్స్‌వార్] తమ పత్రికలు, తదితర ప్రచార సాహిత్యంలో ఎం.సి.సి.ఐ. పైన తీవ్రంగా బురదజల్లే రచనలకు పాల్పడ్డాయి. మనం ఒక వంక ఎం.సి.సి.ఐ. విప్లవ శిబిరంలో ఉందని చెబుతూనే, అది ఆధారపడ నారంభించిన రకం వ్యక్తులు, ఆ పార్టీ చేపట్టిన కార్మికవర్గేతర పద్ధతులు సరిదిద్దబడకపోతే, అది విప్లవ శిబిరం నుండి తరలివెళ్లిపోగల క్రమమొకటి ఆరంభమైందని మన సాహిత్యంలో రాసుకున్నాం. ఎం.సి.సి. గురించి చెడు చిత్రాన్ని ఇవ్వడానికై కొన్ని తప్పులను భూతద్దంలో చూపడం అనే ఈ తప్పుడు వైఖరితో పై అంశాన్ని రుజువు చేయ యత్నించాం. వారి తప్పులు తీవ్ర స్వభావం కల్గినవే అయినప్పటికీ ఎం.సి.సి.కి మొత్తం మీద చూసినప్పుడు ఉండే విప్లవ స్వభావాన్ని పరిగణన లోకి తీసుకోలేదు. ఎం.సి.సి.ఐ. ఆచరణలో రెండు దశాబ్దాలుగా సన్నిహిత సంపర్కంలో ఉండినప్పటికీ, దీర్ఘకాలిక ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోకపోవడం, శతృత్వరహిత వైరుధ్యాలను శత్రు వైరుధ్యాలుగా భావించడం అన్నది పెటీబూర్జువా హ్రస్వదృష్టే. ఇది, మన పెటీబూర్జువా వర్గ దృక్పథం కారణంగా పరిస్థితిని, సమస్యను అంచనా వేయడంలో మార్క్సిస్టు వైధానికం నుండి పక్కదారి పట్టిన ఫలితమే.

రెండు పార్టీలు చేపట్టిన ప్రతీకార పద్ధతులను ఇరుపక్షాలలోని మన స్వంత వర్గ ప్రజారాశులు వ్యతిరేకించినప్పటికీ, విప్లవాన్ని సమర్థించే మేధావులు, ప్రగతిశీల శక్తులు పోట్లాడుకోవద్దని మనకు విజ్ఞప్తి చేసినప్పటికీ, దేశంలోని, విదేశాలలోని ఎం.ఎల్. పార్టీలు భారత విప్లవాన్ని మునుముందుకు తీసుకెళ్లడానికై ఘర్షణలను పరిష్కరించుకొని కలిసి పనిచేయండని మనకు పిలుపునిచ్చినా మనం తొలుత ప్రతిస్పందించలేదు. 2000 జనవరిలో ఎంసీసీ ఏకపక్ష కాల్పుల విరమణ ప్రకటించినప్పుడు మన సీసీ 2000 మార్చిలో ఎంసీసీ నిర్ణయాన్ని ఆహ్వానించినప్పటికీ ఘర్షణలు నిలిపివెయ్యవలసిన బాధ్యతను పూర్తిగా ఎంసీసీ మీదనే పెట్టాం. ఇది మా వైపు నుంచీ తీవ్ర తప్పిదం. ఎంతో నష్టం జరిగిన తర్వాతనే ఘర్షణలను నిలిపివేసి, మన సంబంధాలలో ఒక కొత్త అధ్యాయాన్ని మొదలుపెట్టాం. ఎం.సి.సి.ఐతో విలీనమై భారతదేశంలో ఒకే విప్లవ పార్టీగా సంలీనమయ్యే దిశగా ఇది రూపొందుతున్నది. ఈ కాలంలో చర్చల ద్వారా జరుగుతున్న ఘర్షణలను ఆపివెయ్యడానికి ద్వైపాక్షిక సమావేశాలకు మేం కూడా గట్టిగా కృషి చెయ్యలేదు. సీరియస్‌నెస్ లేకపోవడం వల్లనూ ఒంటెత్తుపోకడ వల్లనూ ఇది జరిగింది.

మా నిర్దిష్ట స్వవిమర్శ

1) వేలాది కుటుంబాలకు మానసిక భయాందోళనలను కలిగించిన, ఆర్థిక నష్టాలను కలిగించిన, అంతేకాక, ఈ చీకటి అధ్యాయ కాలంలో విప్లవ శిబిరం లోపల మాపై కొంతమేరలో నమ్మకం సడలడానికి దారితీసిన ఈ రక్తపాతానికి మా వంతు బాధ్యతను మేము స్వీకరిస్తున్నాం. మా స్వంత వర్గ సోదరులకు వ్యతిరేకంగా మరెన్నడూ ఇటువంటి భాతృహత్యాకాండలకు పూనుకోబోమని ప్రజలకు, విప్లవ శిబిరానికి భరోసా ఇస్తున్నాం.

2) మా వైపు నుండి జరిగిన 1990 దశకం తొలి కాలంలో సత్యనారాయణ సింగ్‌ను ఖతం చేయడం, మరికొన్ని ఇతర తప్పులు సైతం రెండు పార్టీల మధ్య సంబంధాలు వికటించడానికి దోహదపడ్డాయి. ఇది మా రాజకీయ బలహీనతకు ఒక వ్యక్తీకరణే.

3) 1995లో బీహార్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన "ఎం.సి.సి.ఐ.ని తుడిచి పెట్టేయండి" అనే నినాదం వెనుక గల తీవ్ర రాజకీయ తప్పిదాన్ని కూడా మేము లోతుగా గ్రహించాం. అయితే, అప్పటి కేంద్ర కమిటీ ఈ నినాదాన్ని వెనువెంటనే ఉపసంహరించుకుంది. ఈ నినాదాన్ని వెనక్కి తీసుకున్నప్పటికీ, అది ద్వైపాక్షిక సంబంధాలపై చెడు ప్రభావాన్ని చూపింది, ఈ రకం పిలుపులకు మూలం దుందుడుకుతత్వం (ఇంపెచ్యువాసిటీ)లో ఉంది.

4) ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపిన పద్ధతి, వ్యాసాలు ఇతర ప్రచార పరికరాలు, మా రచనా శైలి తప్పుడుగా ఉంది. ఈ తప్పుడు శైలి ఎం.సి.సి.ఐ. స్వభావాన్ని గురించిన మా తప్పుడు అంచనా కారణంగానే తలెత్తింది, అది స్వీయాత్మకత ఫలితమే.

5) "వారికంటే తక్కువ తప్పులు చేశాం, ఆత్మరక్షణ కోసమే ప్రతీకారానికి పూనుకున్నాం" – ఇవే మా వాదనలు, మా వైఖరి యొక్క మొత్తం సారం. ప్రాథమికంగా స్వవిమర్శనాత్మకంగా ఉండడానికి మారుగా మనం ప్రధానంగా ఎం.సి.సి.ఐ. వైపే వేలెత్తి చూపాం. ఇది సమస్య పరిష్కారం విషయంలో ఒంటెత్తు పోకడ, తప్పుడు వైఖరి.

6) గ్రామీణ ప్రజారాశుల నడుమ ఘర్షణలను ఎం.సి.సి.ఐ.కి మద్దతుగా నిలిచే పునాదిపై దాడికి తరచుగానే వాడుకోవడం జరిగింది; తద్వారా ఆ ప్రాంతాలలో సామ్రాజ్యవాద వ్యతిరేక / భూస్వామ్య వ్యతిరేక వర్గపోరాటాన్ని పురోగమింపజేయడానికి మారుగా వర్గంతో సంబంధంలేని గ్రూపు మనస్తత్వం, ప్రాంతీయతత్వాలతో కూడిన వైఖరిని అవలంబించాం.

7) సమస్యలను రాజకీయ వాదోపవాదాల ద్వారా పరిష్కరించుకోవడానికి బదులు మనం పదేపదే ప్రతీకార పద్ధతులు చేపట్టాం, వాటికి ప్రాధాన్యతనిచ్చాం. నాయకత్వానికి రాజకీయ దృష్టి లోపించడంతో శ్రేణుల తోకబట్టుకొని నడిచాం.

సంక్షిప్తంగా చెప్పాలంటే, మన స్వీయాత్మకత, ఒంటెత్తు పోకడ, వర్గపోరాటాన్ని

పురోగమింపజేయడం కంటే సంకుచిత స్థానిక ప్రయోజనాలు ప్రాధాన్యతను సంతరించుకున్న హ్రస్వదృష్టి – వీటిలోనే పై తప్పులకు మూలాలున్నాయి. ఇది రెండు పార్టీల మధ్య సంబంధాలు దిగజారిపోవడానికి దారితీసింది. సారాంశంలో, ఈ సమస్యను పరిష్కరించడంలో మన ఆలోచన, ఆచరణలపై కార్మికవర్గేతర ధోరణులు – ఇంకా నిర్దిష్టంగా చెప్పాలంటే పెటీ బూర్జువా ధోరణులు పెత్తనం చేశాయి. దాని ఫలితంగా, ఇటువంటి సమస్యల పరిష్కారంలో గతితార్కిక వైఖరికి బదులు తప్పుడు వైఖరి నవలంభించాం. ఈ కార్మికవర్గేతర ధోరణులను సరిదిద్దుకోవడానికై శాయశక్తులా కృషి చేస్తామని మరోసారి గట్టిగా చెబుతున్నాం.

ఈ రక్తపాతానికి గాను మేము ఈ ఘర్షణల్లో అమరులైన వారందరికీ ఎర్రెర్ర దండాలు చెబుతున్నాం, ఈ నెగెటివ్ అనుభవం నుండి గుణపాఠం నేర్చుకొని, ఇక ముందు ఎన్నడూ కూడా, ఎంతటి తీవ్ర విభేదాలు ఉన్నప్పటికీ మన వర్గ మిత్రులకు వ్యతిరేకంగా ఆయుధాలు ఎత్తబోమని సవినయంగా ప్రతిన బూనుతున్నాం. రాజకీయ భేదాభిప్రాయాలను, రాజకీయ వాదోపవాదాల ద్వారా, విప్లవ కార్యాచరణ ద్వారా, మన రాజకీయాల సవ్యతను రుజావు చేసుకోవాలే గాని తుపాకి ద్వారా కాదు. ఇరువైపులా చంపబడిన అమరులకు మరోసారి ఎర్రెర్ర దండాలు చెబుతూనే, మా తప్పులను మేము తెలుసుకున్నాం, మమ్మల్ని మన్నించండని ఘర్షణల ఫలితంగా నష్టపోయిన కుటుంబాలన్నింటిని వేడుకుంటున్నాం. మేము గతంలో చేసిన తప్పులకు మన్నించమని భారత విప్లవ ప్రజారాశులను ప్రత్యేకించి బీహార్-జార్ఖండ్ ప్రజారాశులను భా.క.పా. (మా-లె)[పీపుల్స్‌వార్] కేంద్ర కమిటీ వేడుకుంటోంది. తీవ్రమైన మా తప్పిదాలను మేము ఆలస్యంగా గుర్తించాం, అయినా, ఈ రకపు ఆత్మహత్యాసదృశ్య చర్యలకు ఇక ముందు పూనుకోబోమని మీకు భరోసా ఇస్తున్నాం. రెండు పార్టీల మధ్య ఘర్షణల నివారణకు సి.పి.ఎన్ (ఎం), కోరిమ్ (CoRIM), సి.పి.పి., టి.కె.పి.-ఎం.ఎల్ పార్టీల ప్రమేయం కూడా దోహదపడింది. సి.పి.ఐ. (ఎం.ఎల్) [PW] ఈ సోదర విప్లవ పార్టీలకు మనస్పూర్తిగా విప్లవ శుభాకాంక్షలు తెలుపుతోంది.

ప్రియమైన అమరుల స్వప్నాలను నిజం చెయ్యడానికీ ప్రజాయుద్ధాన్ని తీవ్రం చేస్తావనీ, మన మహోపాధ్యాయులైన మార్క్స్, ఎంగెల్స్, లెనిన్, స్టాలిన్ మావోల బోధనలను అన్వయిస్తామని భారత ప్రజాస్వామిక విప్లవాన్ని ముందుకు తీసుకువెళ్లి ఆ తరువాత ఒక నిజమైన స్థిరమైన కమ్యూనిస్టు సమాజం నిర్మించే దిశగా విజయవంతం చేస్తామనీ, ప్రతిన పూనుతున్నాం. మా తప్పులను సరిదిద్దుకుని మమ్మల్ని మేం నిజమైన కార్మికవర్గ విప్లవకారులుగా మలుచుకుంటామనీ ప్రతిన పూనుతున్నాం.

## 8. ఇతర దేశాల కమ్యూనిస్టు విప్లవకారులతో సంబంధాలు:

భారతదేశంలోని విప్లవ కమ్యూనిస్టు ఉద్యమం ప్రపంచ కార్మికవర్గ విప్లవోద్యమంలో విడదీయరాని అంతర్భాగం. భారత కార్మికవర్గం ప్రపంచ కార్మికవర్గ విప్లవం తాలూకు ఒక డిటాచ్‌మెంట్. ఒక దేశంలో విప్లవాన్ని విజయవంతం చేయడంలో ఆ దేశ విప్లవ కమ్యూనిస్టు పార్టీయే ప్రధాన అంశంగా ఉంటుంది. కాని ఇతర దేశాల కార్మికవర్గపు, పీడిత ప్రజల క్రియాశీల మద్దతు ఉండడం కూడా ఆవశ్యకమే. వివిధ దేశాల విప్లవాల అనుభవాలను ఇచ్చిపుచ్చుకోవడం, ఆయా దేశాలలో

విప్లవాలను నడుపుతున్న సోదర కమ్యూనిస్టు పార్టీలతో సజీవ సంబంధాలు కొనసాగించడం, పరస్పర సహాయ సహకారాలనందించుకోవడం, సంఘీభావ ఉద్యమాలను నిర్మించడం, సామ్రాజ్యవాదానికి, అభివృద్ధి నిరోధకత్వానికి వ్యతిరేకంగా ఐక్యపోరాటాలు నడపడం, సమైక్యంగా రివిజనిజంతో పోరాడడం, మార్క్సిజం-లెనినిజం-మావోయిజాన్ని సంరక్షించడం - ఒక కమ్యూనిస్టు పార్టీ చేపట్టాల్సిన అంతర్జాతీయ విధానాలు ఇవి. ఇటువంటి ఆచరణ ద్వారానే ఒకానొక దేశపు కమ్యూనిస్టు పార్టీ నిజంగా కార్మికవర్గ అంతర్జాతీయ తత్వాన్ని సమర్థిస్తుంది. ఈ అవగాహనతోనే మన పార్టీ విదేశాలలోని సోదర పార్టీలతో సంబంధాలు కొనసాగిస్తోంది.

నేపాల్‌లో ప్రజాయుద్ధం ఆరంభమవడానికి చాలాకాలం ముందు నుండే మనకు సి.పి.ఎన్.(మావోయిస్టు)తోనే తొలి సంబంధాలు ఏర్పడ్డాయి. చాలాకాలం నుండి మనం వారితో పాజిటివ్ ద్వైపాక్షిక సంబంధాలను కొనసాగిస్తున్నాం. నేపాల్‌లో సి.పి.ఎన్.(మావోయిస్టు) ఆరంభించి కొనసాగిస్తున్న ప్రజాయుద్ధం ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేకించి, దక్షిణ ఆసియాలోనూ పాజిటివ్ ప్రభావాన్ని కలిగించింది. శ్రామికవర్గ అంతర్జాతీయతత్వ స్ఫూర్తితో రెండు పార్టీలు భారత, నేపాల్‌లలో సాగుతున్న ప్రజాయుద్ధాలను సమర్థించాయి. పలు మార్గాలలో పరస్పర సాయం అందించుకున్నాయి. అనుభవాలను ఇచ్చి పుచ్చుకున్నాయి. భారత విస్తరణవాదానికి వ్యతిరేకంగా సంయుక్త ప్రకటనలనిచ్చాయి. ఈ రెండు పార్టీల మధ్య అభివృద్ధి చెందుతున్న సన్నిహిత సమన్వయం చివరికి 2001లో చొరవ చేసి కంపోసా ఏర్పాటు చేయడానికి దారితీసింది.

భారత విస్తరణ వాదానికి వ్యతిరేకంగా, దక్షిణాసియాలో మావోయిస్టు శక్తులన్నింటి మధ్యనూ సమన్వయం గాఢతరం చెయ్యడానికీ దక్షిణాసియాలో ప్రజాయుద్ధాన్ని తీవ్రతరం చెయ్యడానికీ పరస్పరం అనుభవాలు పంచుకోవడానికీ సహాయం, సంఘీభావం అందించుకోవడానికీ మార్క్సిజం లెనినిజం మావోయిజాన్ని ప్రచారం చెయ్యడానికీ నేపాల్, భారత్, బంగ్లాదేశ్, శ్రీలంక దేశాల నుంచీ మావోయిస్టు పార్టీల వేదికగా సీకంపోసా ఏర్పడింది. ఈ వేదిక ఏకీభావం పునాదిగా పని చేస్తుదనీ కేంద్రీకృత ప్రజాస్వామిక పునాది మీద కాదనీ నిర్ణయమయ్యింది. ఈ మార్గదర్శకాలు ఎలా ఉన్నప్పటికీ సీపీఎన్(మావోయిస్టు) , సీకంపోసాలో మరి కొందరూ ఉమ్మడి ప్రకటనలో రిమ్ పాత్రకూ ప్రాముఖ్యతకూ సంబంధించి తమ అభిప్రాయాలను ఇతరుల మీద రుద్దాలని ప్రయత్నించారు. ఒక సంవత్సర కాలం పాటు పోరాటం జరిగిన తరువాతనే రిమ్‌కు సంబంధించి మూల అభ్యంతరకర అంశాన్ని 2002 జులైలో వార్షిక సర్వసభ్య సమావేశంలో ఈ ప్రకటన నుంచీ తొలగించారు.

ఇప్పటివరకూ జరిగిన సీకంపోసా వివిధ మహాసభలు ప్రారంభ ప్రకటనను అవలంబించాయి. వివిధ తీర్మానాలు ఆమోదించాయి. దక్షిణాసియాలో ఉన్న ఈ దేశాలన్నింటిలో ఉన్న సమస్యల గురించి సీకంపోసా ఎప్పటికప్పుడు ప్రకటనలు జారీ చేస్తూ ఉంది. ఈ ప్రంతంలో ఉన్న అన్ని మావోయిస్టు ఉద్యమాల గురించిన నివేదికలతో ఒక బులెటిన్‌ను తీసుకువస్తున్నది.

1995 దాకా మన పార్టీకి దక్షిణాసియాలోని పార్టీలతోనే సోదర సంబంధాలు ఉండేవి. 1996లో మొట్టమొదటిసారిగా మనం మన దేశం వెలుపల ఎం.ఎల్. పార్టీల ఒక సమావేశంలో పాల్గొన్నాం. అప్పటిదాకా, ఈ వేదికలకు హాజరవుతున్న మితవాద, రివిజనిస్టు ఎం.ఎల్. గ్రూపులు పీపుల్స్‌వార్ ఒక రకం టెర్రరిస్టు సంస్థ అనే అభిప్రాయాన్ని విదేశాలలో కలిగిస్తూ వచ్చాయి. 1996లో బెల్జియం దేశపు పి.టి.బి. నిర్వహించిన మేడే సెమినార్‌లో పాల్గొని, "భారతదేశంలో సాయుధ పోరాటం-మా అనుభవాలు" అనే పత్రాన్ని ప్రవేశపెట్టి మనం వివిధ దేశాలలో

పనిచేస్తున్న పలు సోదర పార్టీలకు మన ఉద్యమాన్ని పరిచయం చేశాం. అటు తర్వాత అదే సంవత్సరంలో మన పార్టీ ప్రతినిధి జర్మనీలో ఎం.ఎల్.పి.డి. నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నాడు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కార్మికవర్గ విప్లవశక్తుల ఐక్యతపై మన దృక్పథాన్ని వివరించే పత్రాన్ని ప్రవేశపెట్టారు. ఈ రెండు ఘటనల ద్వారా విదేశాలలో మన పార్టీ పట్ల, విప్లవోద్యమం పట్లగల తప్పుడు అభిప్రాయాలను పోగొట్టగల్గాం.

ఈ రెండు సమావేశాలలో పాల్గొనడం ద్వారా మనం దక్షిణాసియాకు వెలుపల ఉన్న కొన్ని ముఖ్య మావోయిస్టు పార్టీలతో సంబంధాలు నెలకొల్పుకోవడంలో విజయం సాధించాం. 1998 డిసెంబర్‌లో మనం ఫిలిప్పైన్ కమ్యూనిస్టు పార్టీ, టి.కె.పి./ఎం.ఎల్.తో కలిసి "మావో-ప్రజాయుద్ధం" అనే అంతర్జాతీయ సెమినార్‌ను నిర్వహించాం. 90వ దశకంలో నిర్వహించబడిన అన్ని సదస్సులలో ప్రత్యేకించి ఈ సదస్సుకే చాలా ప్రాధాన్యత ఉంది. ఏమంటే, అది నిజమైన ఎం.ఎల్.ఎమ్. శక్తులతో సంబంధాలు దృఢపర్చుకోవడానికి తోడ్పడింది. ఈ సదస్సు ఆమోదించిన తీర్మానాలు, అనేక ఇతర అంతర్జాతీయ వేదికలు ఆమోదించిన తీర్మానాలకన్నా రాజకీయపరంగా గుణాత్మకంగా మరింత మేలైనవి. మా-లె-మా ఆలోచనా విధానం లేదా మావోయిజం మార్క్సిజం-లెనినిజపు మరో ఉన్నత దశ అని అతి స్పష్టంగా ప్రకటించింది. అది వర్తమాన ప్రపంచంలో ప్రజాయుద్ధం విప్లవ ఎజెండాకు కేంద్రం అని ప్రకటించింది.

ఈ సదస్సు తర్వాత మన పార్టీ, ఫిలిప్పైన్స్ కమ్యూనిస్టు పార్టీ, టి.కె.పి./ఎం.ఎల్.లు కలిసి మరింత సమన్వయంతో పనిచేయాలని, ప్రపంచంలోని అన్ని నిజమైన మావోయిస్టు శక్తులను, ప్రత్యేకించి, ప్రజాయుద్ధాన్ని నడిపిస్తోన్న లేదా వారికి క్రియాశీలంగా మద్దతు ఇస్తున్న మావోయిస్టు శక్తుల సమావేశ నిర్వహణకు ప్రయత్నించాలని నిర్ణయించాయి. అటు తర్వాత సమన్వయం అంతగా లేనప్పటికీ, ఈ మూడు పార్టీలు రెండు అంతర్జాతీయ ప్రజాసంఘాలలో కలిసి పనిచేస్తున్నాయి. ఒకటి ప్రజల ప్రజాస్వామిక హక్కుల కోసం, ప్రజాస్వామిక మరియు విప్లవోద్యమాల శక్తుల కోసం పోరాడడానికి, రెండవది, సామ్రాజ్యవాదం, ప్రత్యేకించి అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా సమైక్యంగా పోరాడడానికి.

ఈ మూడు అంతర్జాతీయ సమావేశాల వల్లనూ, ద్వైపాక్షిక సంబంధాల నిర్వహణతోనూ వివిధ విప్లవోద్యమాల గురించి మన అవగాహన పెంపొందింది. ప్రజాయుద్ధాన్ని నడిపిస్తోన్న మావోయిస్టు పార్టీల మధ్య ఉమ్మడి అవగాహన, సమన్వయం కొంతమేరకు అభివృద్ధి చెందింది. విదేశాలలోని సోదర ఆర్గనైజేషన్లతో మన సోదర సంబంధాలు వృద్ధి చెందడం, ఇతర దేశాలలోని విప్లవశక్తులు, ప్రజలతో మన ఉద్యమాన్ని గురించి ప్రచారం చేయడానికి దోహదపడింది. మనం ఇతర దేశాలలోని విప్లవోద్యమాల గురించి మన దేశంలో ప్రచారం చేశాం.

## రిమ్‌తో సంబంధాలు

వివిధ అంతర్జాతీయ వేదికలలో సూత్రబద్ధ ప్రాతిపదికపై పాల్గొనడం ద్వారా సోదర సంబంధాలను అభివృద్ధి చేసుకోవడంతో పాటు మనం రిమ్‌తో సోదర సంబంధాలను కూడా అభివృద్ధి చేసుకున్నాం. 1976లో కా. మావో మరణానంతరం చైనాలో విప్లవ ప్రతీఘాతకులు అధికారాన్ని చేజిక్కించుకున్న వెనువెంటనే రివిజనిజానికి వ్యతిరేకంగా పోరాడి, ఎం.ఎల్.ఎం.ను సమర్థించడంలో రిమ్ ఒక ముఖ్య పాత్రను పోషించింది. అయితే, మూడవ ఇంటర్నేషనల్ నుండి

గుణపాఠాలు తీసుకోకుండానే ఒక ఇంటర్నేషనల్‌ను నిర్మించే అవకాశాలపై దానికి మితిమీరిన అంచనాలున్నాయి. అది తన్ను తాను కేంద్రీకృత ప్రజాస్వామికం పునాదిగా గల కొత్త ఇంటర్నేషనల్ యొక్క బీజరూపంగా తప్పుగా పరిగణించుకొంటోంది. రిమ్‌తో కొన్ని ఇతర ముఖ్య రాజకీయ నిర్మాణ సమస్యలతోపాటు, ప్రస్తుత తరుణంలో కొత్త ఇంటర్నేషనల్ భావన, సాధ్యాసాధ్యాలు, నిర్మించే పద్ధతి విషయంలో కూడా రిమ్‌తో భేదాభిప్రాయాలున్నాయి.

ప్రపంచంలోని నేటి పరిస్థితులలో కేంద్రీకృత ప్రజాస్వామ్యం ప్రాతిపదికపై ఉండే కొత్త ఇంటర్నేషనల్‌ను నిర్మించ ప్రయత్నించడం అపరిపక్వమైనది, ఆచరణ సాధ్యం కానిది అని మన పార్టీ భావిస్తోంది. 1993లో మూడవ ఇంటర్నేషనల్ రద్దుకు కారణాల గురించి, కా. మావో ఒక కొత్త ఇంటర్నేషనల్‌ను ఎందుకు ఏర్పాటు చేయలేదన్న దాన్ని గురించి లోతుగా అధ్యయనం చేసి సమీక్షించకుండా మరో ఇంటర్నేషనల్ ఏర్పాటుకు పురోగమించడం సరికాదు. పైగా, వేదిక పని తీరుకు సంబంధించి కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రం గురించి రిమ్ పట్టుదలా, తన్ను తాను `నూతన ఇంటర్నేషనల్‌కు పిండ రూపం' అని భావించుకోవడమూ ప్రపంచవ్యాప్తంగా మావోయిస్టు శక్తుల ఐక్యతను ముందుకు తీసుకువెళ్లడానికి ఉపయోగపడదనీ ఒంటెత్తుపోకడ అనీ మనం భావిస్తున్నాం.

## అంతర్జాతీయ కర్తవ్యాలు, మన పాత్ర

నేడు ప్రపంచ మావోయిస్టు శక్తుల ముందు రెండు ముఖ్యమైన, తక్షణ కర్తవ్యాలున్నాయి. మన పార్టీ తన అంతర్జాతీయ విధులను నిర్వహించడానికి ఈ రెండు కర్తవ్యాలలో తన పాత్రను పోషించాల్సి ఉంటుంది. విదేశాలలో ఉన్న భారతీయుల నడుమ విస్తృత పార్టీ యంత్రాంగాన్ని నిర్మించడం ద్వారా ఈ రెండు కర్తవ్యాల నిర్వహణ సులువవుతుంది.

ప్రపంచంలోని నిజమైన మావోయిస్టు శక్తులన్నీ ఒక వేదిక మీదకు రావడం అన్నది మొదటిది, అతి ముఖ్యమైన కర్తవ్యం. ఈ వేదిక సిద్ధాంత-రాజకీయ అభిప్రాయాలను ఇచ్చి పుచ్చుకోగలదు. అన్ని రకాల రివిజనిజం, ఇతర అన్యవర్గ ధోరణులతో పోరాడడం ద్వారా ఎం.ఎల్.ఎమ్.ను, సోషలిజాన్ని సంరక్షించే క్యాంపెయిన్‌లు చేపట్టగలదు. వివిధ పార్టీల మధ్య పరస్పర సాయాన్ని అందించగలదు, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ సిద్ధాంత, రాజకీయ స్థాయిని పెంచడానికి సిద్ధాంత, రాజకీయ వాదోపవాదాలను నిర్వహించగలదు. నిజమైన మావోయిస్టు శక్తుల ఈ 'కోర్' ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇతర విప్లవ శక్తులను మావోయిస్టు శిబిరంలోకి కూడగట్టడానికి ప్రయత్నించగలదు.

ప్రపంచవ్యాప్త సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాన్ని నిర్మించి, అందులో పాల్గొనడానికి దానికి సరైన వైఖరిని తీర్చిదిద్దడానికి సాయమందించడం రెండవ ముఖ్య కర్తవ్యం. ఒక మావోయిస్టు కోర్ స్పష్టమైన దృక్పథంతో, ముందు పీఠిన నిలిచి సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలకు క్రియాశీలంగా నాయకత్వాన్ని అందిస్తేనే, ఇది సాధ్యమవగలదు.

అంతర్జాతీయ స్థాయిలో మన పార్టీ పాత్ర పరిమితమైనదే అయినా, మనం అంతర్జాతీయ సంబంధాలలో మౌలికంగా సరైన పంథానే అనుసరించాం. పై రెండు ప్రక్రియల పురోగతికి తోడ్పాటునందించాం. మనం మన ఉద్యమం గురించి అంతర్జాతీయ స్థాయిలో కొంత ప్రచారం చేయగల్గాం, కొన్ని నిజమైన ఎం.ఎల్.ఎమ్. శక్తులతో సంబంధాలు అభివృద్ధి చేసుకోగల్గాం.

అయినప్పటికీ విదేశాలలోని ఆర్గనైజేషన్లతో సమన్వయంలోనూ, విదేశాలలోని వివిధ పార్టీల పంథాల గురించి తగు వివరాలను సంపాదించడంలోనూ ప్రాథమికంగా సమన్వయంలో ప్రతిఫలించిన కొన్ని లోపాలున్నాయి. విదేశాలలో ఉన్న విశాల భారత ప్రజలలో ప్రభావయుతమైన కృషిని ఆరంభించ లేకపోవడం అన్నది ఒక ప్రధాన లోపం. విదేశాలలో నివసిస్తున్న అనేక మంది భారతీయులలో ప్రభావవంతమైన పనిని ప్రారంభించడం మన ముందు ఉన్న తక్షణ కర్తవ్యం.

## రాజకీయ అధికారాన్ని పట్టుకోవడం కోసం ప్రజాసైన్యాన్ని నిర్మించడం

9వ కాంగ్రెస్ నుంచి మన యుద్ధంలో మొత్తంగా వున్న అభివృద్ధి, మన పిజిఎలోని అనుకూల, ప్రతికూల అంశాలూ, మిలిటరీ కమిషన్ల, కమాండ్ల నిర్మాణాలూ, భారత రాజ్యానికి వ్యతిరేకంగా మన సాయుధ ప్రతిఘటనలోని బలమైన, బలహీనమైన అంశాలూ, ప్రజాయుద్ధంలో ప్రజలపాత్ర, ప్రజల రాజకీయ అధికార అంగాల స్థాపన, గెరిల్లా బేస్‌ల స్థాపనలో మన పురోగతి, అదేవిధంగా మనం ఎదుర్కొంటున్న సమస్యలు - మొదలైన వాటిని 9వ కాంగ్రెస్ డైరెక్షన్ ప్రాతిపదికగా సమీక్షించాలి. ఈ కాలంలోని మిలిటరీ పనిని నిష్పాక్షికంగా అంచనా వేయడం కోసం బలహీనతలనూ, లోపాలనూ చారిత్రకంగా అవగాహన చేసుకోవడం కూడా అవసరం.

మన ఉద్యమం ఏ.పి.లో ప్రధానంగా **1985** నుండి శత్రు సాయుధ దాడిని ఎదుర్కొంటూ పురోగమిస్తూ వచ్చింది. **1985**లో ఎన్.టి.ఆర్. ప్రభుత్వం తలపెట్టిన అప్రకటిత దాడిని, **1991** నుండి కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన మరో దాడి క్యాంపెయిన్‌ను మన సాయుధ గెరిల్లా బలగాలు ఓడించడం ద్వారా విప్లవోద్యమాన్ని పురోగమింపజేశాయి. **1995** నాటికి సైన్య నిర్మాణం ఏర్పాటుకు తగిన ప్రాతిపదిక ఏర్పడింది. కాని మిలటరీ లైన్‌పై తగినంత స్పష్టత లేకపోవడం వల్ల సైన్య నిర్మాణాన్ని ఇవ్వలేక పోయాము. ఆ తర్వాత **1996** చివరి నుండి ప్రపంచ బ్యాంకు మద్దతుతో చంద్రబాబు ప్రభుత్వం ఎల్.ఐ.సి. వ్యూహంలో భాగంగా విప్లవోద్యమంపై దాడిని తీవ్రతరం చేసింది. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జె.సి.సి., జె.ఓ.సి. లాంటి నిర్మాణాలను ఏర్పాటు చేసి ఫాసిస్టు అణచివేత రూపాలను ఇతర ఉద్యమ రాష్ట్రాలకు కూడా వ్యాపింపజేశారు. **1996** తర్వాత ప్రభుత్వం అనుసరించిన దాడి వ్యూహాన్ని అర్థం చేసుకోక పోవడంతో **1997** నుండి ప్రారంభమైన నష్టాలు **1999** చివరికి తీవ్రరూపం దాల్చాయి. **1999** డిసెంబర్ **2**న మన పార్టీ కేంద్ర కమిటీ సభ్యులైన కామ్రేడ్స్ శ్యాం, మహేష్, మురళిలను పోలీసులు పట్టుకొని కాల్చి చంపారు. ఇటువంటి పరిస్థితిలో మన ప్రియతమ కామ్రేడ్స్ అమరులైన దినాన్ని ఎంచుకొని **2000** డిసెంబర్ **2**న పి.జి.ఏ.ను

నిర్మించాము.

ఈ నేపథ్యంలోనే 2001, ఫిబ్రవరి-మార్చిల్లో 9వ కాంగ్రెస్ జరిగింది. కాంగ్రెస్, ఉద్యమాన్ని సమీక్షించి కొత్త కర్తవ్యాలను చేపట్టింది. అది దండకారణ్యాన్ని స్థావర ప్రాంతంగా మార్చే లక్ష్యంతో గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేయాలని నిర్ణయించింది. ఎన్‌టి, ఎఓబిలలో స్థావర ప్రాంతాలను స్థాపించే పెర్‌స్పెక్టివ్‌తో గెరిల్లాయుద్ధాన్ని తీవ్రతరం చేయాలనీ; దక్షిణ తెలంగాణా, బాలాఘాట్-గోండియాలలో మన స్వీయాత్మక శక్తులను బలోపేతంచేసి గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేయాలనీ; మగధ్-కోయల్ కైమూర్ ప్రాంతాన్ని గెరిల్లాజోన్‌గా అభివృద్ధి చేసే ఉద్దేశ్యంతో బిజెలో పార్టీని పటిష్టంచేసి అభివృద్ధి చేయాలనీ, గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేయాలనీ; నల్లమల (గుంటూరు-ప్రకాశం-కర్నూలు), రాయలసీమ, బిజెఒ రీజియన్లలో గెరిల్లా జోన్ సన్నాహాలను పూర్తిచేయాలనీ అది నిర్ణయించింది. దేశంలో భూస్వామ్య వ్యతిరేక, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలను అభివృద్ధి చేయాలని కూడా అది తీర్మానించింది.

గత నాలుగు సంవత్సరాలుగా పై కర్తవ్యాలను అమలు చేయడం కోసం మనం ప్రయత్నిస్తున్నాం. ఈ సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు JOCనాయకత్వం కింద దేశవ్యాప్తంగా తమ ప్రతీఘాత విప్లవదాడుల్ని మరింతగా పెంచేశారు. మనం ఈ దాడులను ఓడించడానికీ, పై కర్తవ్యాలను విజయవంతంగా అమలు చేసేందుకూ ప్రయత్నాలు చేస్తున్నాం. పై కర్తవ్యాల అమలు క్రమంలో మిలిటరీ రంగంలో మనం సాధించిన అనుకూల అంశాలను క్లుప్తంగా పరిశీలిద్దాం.

కాంగ్రెస్ అయిన వెంటనే మనం సిఎమ్‌సి, ఎస్‌ఎమ్‌సిలనూ కొన్ని రాష్ట్రాలలో సబ్‌జోనల్/రీజినల్ కమాండ్లను (కొన్ని రాష్ట్రాల్లో జిల్లా, ఏరియా కమాండ్లను కూడా) ఏర్పాటుచేశాం. సిఎంసి, ఎస్‌ఎంసిలు పిజిఎకు కొన్ని మార్గదర్శక సూత్రాలను పంపాయి. వారు రాజకీయ-మిలటరీ ఎడ్యుకేషన్, మిలిటరీ శిక్షణపై కేంద్రీకరించి టిసిఒసిల్లో పిజిఎ బలగాలను ప్రత్యక్షంగా నడిపించారు. మిలిటరీ విషయాలపై సిఎమ్‌సి సాహిత్యాన్ని తీసుకువచ్చింది. సిఎమ్‌సి, ఎస్‌ఎమ్‌సిలు మిలిటరీ విషయాలలో ప్రత్యేక అధ్యయనంపై కేంద్రీకరించడం వలన మిలిటరీ విషయాలపై మన మొత్తం అవగాహన పెరిగింది.

డి.కె.ను విముక్తి ప్రాంతం చేసే లక్ష్యంతో ప్రజల రాజకీయ అధికారాన్ని గెరిల్లా బేస్‌ల రూపంలో స్థాపించి వాటిని మొత్తం గెరిల్లా జోన్‌కు విస్తరించే పని ప్రాథమికంగా మొదలయింది. గ్రామస్థాయిలో ప్రజల రాజకీయ అధికార అంగాలు (విప్లవ ప్రజాకమిటీలు,

ఆర్‌పిసిలు) విస్తృతంగా ఏర్పడ్డాయి. ఏరియా స్థాయిలో కూడా ఈ విప్లవ ప్రజా ప్రభుత్వాలను సంఘటిత పరచడం మొదలయింది. జిల్లా విప్లవ ప్రజా ప్రభుత్వాల ఏర్పాటుకు ప్రాతిపదిక ఏర్పడింది.

ఆంధ్రప్రదేశ్‌లోని నల్లమలలో గెరిల్లాజోన్ సన్నాహాలు పూర్తయ్యాయి. గెరిల్లాజోన్‌గా అయ్యాక ఇది మరొక యుద్ధరంగంగా తయారయింది. బిజెలోని మగధ్-కెకె రీజియన్ 1995లోనే గెరిల్లాజోన్ దశకు చేరుకుందనీ, దాంతో గెరిల్లాబేస్‌ను స్థాపించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామనీ రాష్ట్రకమిటీ ప్రకటించింది. శత్రుబలగాలను నాశనం చేసి ఆయుధాలను స్వాధీనం చేసుకునే ఉద్దేశంతో అది టిసిఒసిలను చేపట్టింది. తద్వారా JOC నాయకత్వంలోని వివిధ రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త దాడిని ఎదుర్కొనగలిగింది.

పిజిఎ రిక్రూట్‌మెంట్ కాంపెయిన్ల ఫలితంగా ప్రధాన, సెకండరీ, పునాది (మిలీషియా) బలగాలు సంఖ్యాపరంగా పెరిగాయి. గతనాలుగేళ్ళలో శత్రువు నుంచి 900 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాం. ఇందులో 2004, ఫిబ్రవరిలో కోరాపుట్ మిలిటరీ కాంపెయిన్‌లో స్వాధీనం చేసుకున్న 536 ఆయుధాలూ, 25000 రౌండ్లూ కూడా ఉన్నాయి. ఇది మన పిజిఎ ఆయుధాల పరిస్థితిని మెరుగు పరచింది. దక్షిణ తెలంగాణా, బాలాఘాట్-గోండియా, బిజెఒ జోన్‌లలో మన గెరిల్లా దాడులు పెరిగిపోయి, మన గెరిల్లా బలగాలకు, శత్రు సాయుధ బలగాలకీ మధ్య సాయుధ ఘర్షణలే ప్రధాన పోరాటరూపంగా మారడంతో ఆ జోన్‌లను నూతన యుద్ధ రంగంగా మార్చాయి.

**పిజిఎను విస్తరించడం:**

మిలిషియాని సంఘటితం చేసుకోవడానికీ, రిక్రూట్‌మెంటును మెరుగు పరచుకోవడానికీ మనం డికె, ఎఒబిలలో కాంపెయిన్లను చేపట్టాం. ఫలితంగా ప్రధాన, సెకండరీ, పునాది (మిలీషియా) బలగాలు డికెలో విశేషంగా, ఎఓబిలో గణనీయంగా పెరిగాయి.

ఆంధ్ర, ఎన్‌టిల్లో శత్రువు బహుముఖదాడి తీవ్రంగా కొనసాగింది. మన ప్రజాసంఘాలు, గ్రామ పార్టీ సెల్స్, మిలీషియా, గ్రామ రక్షక కమిటీలు ఘోరంగా దెబ్బతిన్నాయి. దాంతో మనం ఉత్తర తెలంగాణాలో కాంపెయిన్లు నిర్వహించలేక పోయాం. కాంగ్రెస్ తర్వాత ఎన్‌టిలో తీవ్రమైన నష్టాలు నిరాఘాటంగా కొనసాగి, ఉద్యమం మరింతగా బలహీనపడి వెనకపట్టు పరిస్థితిని ఎదుర్కొంది. ఆంధ్రలోనూ ఒక్కసారి మాత్రమే - అదీ లాంఛనప్రాయంగా - రిక్రూట్‌మెంట్ కాంపెయిన్‌ను చేపట్టడంతో అనుకున్న ఫలితాలను సాధించలేకపోయాం.

మామూలు కార్యకలాపాలలో భాగంగా కొంత రిక్రూట్‌మెంట్ ఉన్నప్పటికీ, మెరుగైన శక్తులను రిక్రూట్ చేసుకోవడానికి ఎటువంటి ప్రణాళికాబద్ధమైన ప్రయత్నంగానీ, ప్రత్యేక డ్రైవ్‌గానీ లేదు. మొత్తంగా ఎన్‌టి, ఎపిలలో భారీ శత్రు నిర్బంధం మధ్యనే నిరంతర రిక్రూట్‌మెంట్ ఉన్నప్పటికీ, మొత్తం నష్టాలూ, లొంగుబాట్లూ మొత్తం రిక్రూట్ల సంఖ్యను మించిపోవడంతో కేడర్ బలం, మిలిటరీ ఫార్మేషన్లు మరింతగా తగ్గిపోయాయి. అయితే ఆంధ్ర రాష్ట్రంలో (ఎన్‌టి, ఎపి, ఎఓబి) చర్చల సందర్భంలోని రాజకీయ పరిస్థితిని మనం ఉపయోగించుకోగలగడంతో మన స్వీయాత్మక శక్తులు పెరిగాయి.

బిజెలోని కెకె-మగధ్ రీజియన్‌లో 2002, 2004లలో పిజిఎ రిక్రూట్‌మెంట్ వేగంగా పెరిగింది. కానీ 2003, 2004లలో కెకె భాగంలో శత్రునిర్బంధం వలన రిక్రూట్‌మెంట్ వేగం పడిపోయింది. అనేక నష్టాలూ, అంతర్గత బలహీనతల వలన ప్లటూన్ల సంఖ్య సగానికి తగ్గపోయింది. పునాది బలగాలపై కేంద్రీకరణ లేకపోవడంతో - దానిని అభివృద్ధి చేసే శక్తి ఉన్నప్పటికీ - కావలసినంతగా మిలిషియాను అభివృద్ధి చేయలేకపోయాం.

బాలాఘాట్-గోండియా డివిజన్‌లో సాధారణ రిక్రూట్‌మెంటుతోపాటు ఒక్కసారి రిక్రూట్‌మెంట్ కాంపెయిన్‌ను చేపట్టారు. ప్రధాన, సెకండరీ బలగాలలో కొంత మెరుగుదల ఉంది. బిజెఒలో ప్రారంభంలో కొంత రిక్రూట్‌మెంట్ ఉన్నప్పటికీ, చోటా అంగారియా, లాంగోలలో జరిగిన సంఘటనలు పాతకేడర్ మీద చెడ్డ ప్రభావాన్ని చేయడమే కాకుండా, కొత్త రిక్రూట్‌మెంట్‌పై కూడా ఘోరమైన ప్రభావాన్ని వేశాయి. కర్ణాటకలోని పశ్చిమ కనుమల పెర్‌స్పెక్టివ్ ఏరియాలో ఈ సమయంలోనే ఎల్‌జిఎస్‌ల నిర్మాణం మొదలైంది. కొంతమేరకు రిక్రూట్‌మెంట్లు కూడా జరిగాయి.

గతనాలుగేళ్ళలో మన రిక్రూట్‌మెంట్ ఫలితాలను మన లక్ష్యంతో పోల్చుకుంటే మనకు అవసరమైనంత కంటే చాలా తక్కువగా జరిగినట్లు మనకు తెలుస్తోంది. అందుకు కారణాలను విశ్లేషిద్దాం.

1. ఆంధ్ర, ఎన్‌టిలలో శత్రువు యొక్క నిరంతర బహుముఖ విప్లవ ప్రతీఘాత దాడులలో మన ప్రజాసంఘాలు, పార్టీ, మిలీషియా, గ్రామాల్లోని ఆర్‌పిసిలు ఘోరంగా దెబ్బతిన్నాయి. ఫలితంగా వర్గ, ప్రజాపోరాటాలు చెదురు మదురుగానే చోటుచేసుకున్నాయి. నిరంతర శత్రుదాడులూ, వేధింపులతో పాటు పటిష్టమైన ప్రజాపునాదిలో సాపేక్షికంగా క్షీణత చోటు చేసుకోవడమే రిక్రూట్‌మెంటు లేమికి ప్రధానకారణం. పిజిఎ పునాది బలగమైన మిలిషియా బలంగా లేకపోవడంతో ప్రధాన,

సెకండరీ బలగాలు గణనీయంగా తగ్గిపోయాయి. బలమైన మిలిషియాను నిర్మించి సెకండరీ, ప్రధాన బలగాలను బలోపేతం చేసి, విస్తరించినపుడే మనం శత్రువు యొక్క ప్రతీఘాత విప్లవదాడిని ఎదుర్కోగలం.

2. ఎపి (ఎన్‌టి, ఎపి, ఏఓబి)లో పిజిఎలో చేరిన వారిలో కొందరు శత్రువుకు లొంగి పోయారు, లేదంటే ఇనాక్టివ్ అవడం లేదా విప్లవ ద్రోహులుగా, కోవర్ట్ ఏజెంట్లుగా మారడం లేదా గూఢచారి గుంపులలో చేరిపోవడం చేశారు. ఇది ప్రజారాశులలో గందరగోళాన్ని పెంచింది. పార్టీలో విప్లవకర నిఘా లేకపోవడమే మనం పొందిన నష్టాలకూ, మన ఉద్యమంలోకి శత్రు ఏజెంట్లు చొచ్చుకురావడానికీ ఒక కారణం. పార్టీలో విప్లవకర నిఘా పెరిగే విధంగా అధ్యయనం, పరిశోధన, విమర్శనాత్మక దృష్టి వంటి అంశాలలో క్రింది కమిటీలను తర్ఫీదు చేయలేక పోయాము. పార్టీ నాయకత్వ ఉదారవైఖరి వల్ల జరిగిన లూజ్ రిక్రూట్‌మెంట్ సమస్య కూడా తీవ్రమైనదే.

నిఘా లేకపోవడాన్నీ, నిరంతర రాజకీయ నిర్మాణ బలహీనతలనూ శత్రువు ఉపయోగించుకుని పార్టీలోని బలహీనమైన శక్తులను తన కోవర్టు ఏజెంట్లుగా మార్చుకున్నాడు. నష్టాలూ, ఉద్యమంలో వెనకపట్టు; ప్రజాయుద్ధ దీర్ఘకాలిక స్వభావానికి సంబంధించిన అవగాహనా లేమి; జనరల్‌గా పార్టీ నాణ్యతను కొనసాగించి, అభివృద్ధి చేయడం ఉన్నప్పటికీ - ప్రత్యేకించి తీవ్రమైన నిర్బంధ సమయంలో - స్పష్టత లోపించడం, మనపార్టీ యొక్క బలహీన కార్మికవర్గ పునాది, శత్రువు మోసపూరిత ఎత్తుగడలకు సులభంగా లొంగిపోయేందుకు దారితీసే పెటీ బూర్జువా మనస్తత్వం, చిత్రహింసలను ఎదుర్కొనే నిశ్చయం లేకపోవడం; దీర్ఘకాలికమైన, కష్టతరమైన పోరాటాలకూ, మౌలిక వర్గాల ఆశయంకోసం స్వయం-త్యాగం చేసే సంసిద్ధత లేకపోవడం - ఇవన్నీ కూడా లొంగుబాట్లకూ, క్షీణతకూ ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు. నిర్దిష్టంగా చూసినప్పుడు, శత్రువు పైచేయి సాధించిన నేటి పరిస్థితుల్లో మానసిక స్థైర్యం కోల్పోయి వెనక్కి వెళ్లే వారి సంఖ్య గణనీయంగానే ఉంది. ఈ పరిస్థితుల్లో పార్టీ, పిజిఎ, ప్రజాసంఘాలలో వున్న అన్యవర్గధోరణులకు వ్యతిరేకంగా దృఢంగా పోరాడుతూ యుద్ధంలో చొరవ సంపాదించుకొనే విధంగా సరైన గెరిల్లా ఎత్తుగడలను అనుసరించడం ద్వారా లొంగుబాట్ల సమస్యను అధిగమించగలం. సైద్ధాంతిక దృఢత్వం, రాజకీయ స్పష్టత,

నిర్మాణపరంగా పటిష్టమైన ప్రజాపునాది, మిలిటరీపరంగా చెక్కుచెదరని ధైర్యం- ఇవన్నీ పిఎల్ఎగా రూపొందించడం కోసం పిజిఎను నాణ్యతా పరంగా అభివృద్ధి చేస్తాయి.

3. కొత్తగా రిక్రూట్ అయిన వారితోపాటు సీనియర్ కేడర్‌కు కూడా సైద్ధాంతిక-రాజకీయ-మిలటరీ శిక్షణనందివ్వడానికి నాయకత్వం నుండి ప్రత్యేక కృషి లేదా కేంద్రీకరణ కొరవడింది. ఇచ్చిన శిక్షణ కూడా సరిపోదూ, కొనసాగుతున్న యుద్ధ వాస్తవ అవసరాలను తీర్చగలిగేదీ కాదు. ఫలితంగా కొత్త రిక్రూట్లలో శ్రామికవర్గ వ్యతిరేక ధోరణులూ, ఊగిసలాటలూ, కష్టాలను ఎదుర్కొనే సంసిద్ధత లేకపోవడం పెరుగుతున్నాయి. ఏరంగంలో పనిచేయడానికైనా కమ్యూనిస్టు విప్లవ వైఖరే తప్పనిసరిగా ఉండాల్సిన ముందస్తు షరతు.

మొత్తంగా పిజిఎ నిర్మాణాన్ని బలోపేతం చేయడంలో మనం సుసంపన్నమైన అనుభవాన్ని గడించాం, ఈకాలంలో వెలలేని పాఠాలను నేర్చుకున్నాం. మన కమాండ్లు, కమాండర్లు, పిజిఎ యోధులు, సంపన్నమైన, విభిన్న అనుభవాలను సంపాదించారు. వందలాదిమంది మన యోధులు, కమాండర్లు, మిలిటరీ నాయకులు అమరులయ్యారు; వారిలో అనేకమంది శత్రుబలగాలతో వీరోచితంగా పోరాడుతూనే తమ ప్రాణాలను అర్పించారు. రక్తంతో రచించిన వారి త్యాగాలు మనకు వెలలేని పాఠాలనిచ్చాయి, మన పోరాట బలగాలకూ, దేశంలోని విశాల పీడిత ప్రజలకూ శాశ్వత స్ఫూర్తిగా మారాయి. ఈ నష్టాల మధ్యనే మనం ప్రజాసైన్యాన్ని నిర్మించడం, శత్రుబలగాలను నాశనం చేయడం, ఆయుధాలను స్వాధీనం చేసుకుని పిజిఎను సాయుధం చేయడం, వెనుకబడిన గ్రామీణ ప్రాంతాలలో విప్లవ రాజకీయ అధికార అంగాలను నిర్మించడం ద్వారా ప్రజాయుద్ధాన్ని తీవ్రతరం చేస్తూ పార్టీ పంథా ఖచ్చితత్వాన్ని ప్రజలకు చూపెట్టాం. ఈ సంవత్సరాలలో పిజిఎ వీరోచిత చర్యలూ, ప్రజల ప్రయోజనాలను రక్షించడంలో దాని పాత్రా, తమ విముక్తిని సాధించడం కోసం ప్రజాసైన్యాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ప్రజలు ఒప్పుకునేలా చేశాయి.

### మిలిటరీ కమిషన్లనూ, కమాండ్లనూ బలోపేతం చేయడం:

2000, డిసెంబర్‌లో పిజిఎను ఏర్పాటు చేసిన వెంటనే నిర్వహించిన రాష్ట్ర కాన్ఫరెన్స్‌లలో మనం డికె, ఎన్‌టి, ఎపి, బిజెలలో రాష్ట్ర మిలిటరీ కమీషన్లనూ, సబ్-

జోనల్ మిలిటరీ కమాండ్లనూ ఏర్పాటు చేశాం. కాంగ్రెస్ జరిగిన వెంటనే జరిగిన సిసిఇఎంలో సిఎంసిని ఏర్పాటు చేశాం. ఎస్ఎంసిలకూ, పిజిఎకూ సిఎంసి కొన్ని మార్గ దర్శక సూత్రాలను పంపించింది. ఎఓబిలో 2002 వరకూ జోనల్‌కమాండ్ ఉండేది. ఆ తర్వాత సబ్-జోనల్ కమాండ్లతోపాటు జడ్ఎంసిని ఏర్పాటుచేశారు.

ఎపి మొత్తంగా శత్రువు చేసిన బహుముఖదాడిలో మనం తీవ్రనష్టాలను పొందాం. మొదట్లో శత్రుదాడి తీవ్రతను ఉత్తర తెలంగాణా కామ్రేడ్స్ భరించినా, అలిపిరి దాడి తర్వాత ఎపి భాగంలో కూడా శత్రు కేంద్రీకరణ బాగా ఎక్కువయింది. మన నాయకత్వంలో ఒక మంచి భాగాన్ని మన నిఘాలేమి వలనా, శత్రుదాడి తీవ్రతవలనా పోగొట్టుకున్నాం. స్వీయాత్మక శక్తులను రక్షించుకోవాలనే మన ప్రణాళికలో భాగంగా ఎపిలోని నిర్మాణ రూపాలలో మనం కొన్ని పెను(drastic) మార్పులను చేశాం. 2003, డిసెంబర్‌లో ఏ.పి. నుండి ఐదుగురు ఎస్.సి.ఎం.లను రిలీవ్ చేసి రాష్ట్రవ్యాపితంగా ప్లటూన్‌ల నిర్మాణాన్ని చేపట్టాం. నాయకత్వంలోని ఒక సెక్షన్‌ను ఇతర రాష్ట్రాలకు మార్చాలనే మన ప్రణాళిక వలన ఎపి, ఎన్‌టి రాష్ట్ర కమిటీలను చిన్న కమిటీలుగా తగ్గించుకోవడంతో ఎస్ఎంసిలను రద్దుచేసి, ఎస్‌సి/ఎస్‌జెడ్‌సిలే మిలిటరీ విషయాలను చూశాయి. ఎన్‌టిలో సెక్రటేరియట్‌ను కూడా రద్దు చేశారు. బిజెలో మన మిలిటరీదాడుల ద్వారా శత్రువుకు గణనీయంగా నష్టాలు కలిగించినాగానీ సరైన పద్ధతుల్ని అనుసరించకపోవడం వలనా, క్రమమైన పనివిధానం లేకపోవడంవలనా, కేడర్‌ను ఎడ్యుకేట్ చేయడంలో లోపాల వలనా మనమూ తీవ్రనష్టాలను పొందాం.

భవిష్యత్తులో పిజిఎను పిఎల్ఎగా రూపాంతరీకరణ చేయాలనే ఉద్దేశం మనకు ఉండటంతో కమిషన్ల పనివిధానాన్ని మెరుగు పరచడానికీ, సభ్యుల సంఖ్యను పెంచడానికీ ప్రయత్నించాం. అవి కొంత మేరకు మెరుగై వాటి మిలటరీ జ్ఞానం పెరిగినప్పటికీ, మొత్తంగా అవి ఇప్పటికీ బలహీనంగానే వున్నాయి. అవి స్వతంత్రంగా పనిచేసేంతగా అభివృద్ధి చెందడానికి ముందు తగినంత సమయాన్ని తీసుకుంటాయి. అవసరమైన విభాగాలనూ, సిబ్బందినీ అవి ఇంకా అమర్చుకోవాల్సివుంది.

మన కేంద్ర, రాష్ట్ర మిలిటరీ కమిషన్లు ఈ క్రింది కర్తవ్యాలను చేపట్టాయి... సంబంధిత స్థాయిలలో అవి కమాండ్లుగా కూడా పనిచేశాయి. ఎస్ఎంసిలు క్రమబద్ధంగా పనిచేస్తున్న రాష్ట్రాలలో పరిస్థితి సాపేక్షికంగా మెరుగ్గావుంది. అక్కడ శత్రుదాడిని ప్రతిఘటించడంలో మన కృషి మరింత ప్రణాళికాబద్ధంగా, శక్తివంతంగా ఉంటున్నది. టిసిఒసిలకు కమీషన్లు

ప్రత్యక్షనాయకత్వాన్నిచ్చాయి. అవి జాయింట్ ఆపరేషన్లను చేపట్టాయి. అవి పిజిఎను సాయుధం చేసి దానిని బలోపేతం చేశాయి. మొబైల్ మిలిటరీ పాఠశాలల ద్వారా పిజిఎకు మిలిటరీ శిక్షణ నిచ్చాయి. పిజిఎలో యూనిఫార్మిటీని తీసుకురావడానికి కృషిచేశాయి. మిలిటరీ విషయాల అధ్యయనంలో విశిష్టతను సాధించడం కోసం కేడర్‌కు స్టడీ మెటీరియల్‌ను సరఫరా చేసే ప్రయత్నాలు చేశాయి. కాంగ్రెస్ రూపొందించిన కేంద్రకర్తవ్యాన్ని పరిపూర్తి చేయడంలో ఒక ప్రముఖపాత్ర నిర్వహించాయి, గెరిల్లాయుద్ధాన్ని తీవ్రతరం చేసి విస్తరించే ప్రయత్నం చేశాయి.

**లోపాలు:**

సిఎంసి నిర్మాణం తర్వాత నాలుగు సమావేశాలు జరిగినప్పటికీ, పార్టీ రాజకీయ-మిలిటరీ పంథాకు అనుగుణంగా అది రాజకీయ-మిలిటరీ విషయంలో సమిష్టి అవగాహనను తగినంతగా అభివృద్ధి చేసుకోలేదు. కొన్ని ఎస్ఎంసి సమావేశాలు రెగ్యులర్‌గా జరగలేదు. రాష్ట్రకమిటీల సమిష్టి నాయకత్వంలో అవి సమిష్టి టీములుగా అభివృద్ధి చెందాలి. సిబ్బంది, కమ్యూనికేషన్ సామగ్రి కొరత వలన సిఎంసి ఇన్-ఛార్జ్‌కీ, సిఎంసికీ మధ్యా అదేవిధంగా సిఎంసి, ఎస్ఎంసిలకూ మధ్యా సరైన సమన్వయం అభివృద్ధి చెందలేదు. ఎంఎల్ఎం, మిలిటరీ సిద్ధాంతాలను అధ్యయనం చేయడానికి మనం ప్రత్యేకంగా సమయాన్ని కేటాయించక పోవడం వల్ల సైద్ధాంతికంగా పట్టును సాధించడంలో, దానిని ఆచరణతో అన్వయించడంలో వెనుకబడి పోవడం వల్ల మన పిజిఎ బలగాలు, కమాండ్లు తగినంతగా అభివృద్ధి చెందలేక పోయాయి.

- గెరిల్లా జోన్ల నిర్దిష్ట పరిస్థితులకూ, శత్రుకదలికలకూ ప్రత్యేకించి సరిపోయేలా కంబాట్ పద్ధతులను రూపొందించి శిక్షణనివ్వడం ద్వారా పిజిఎ నైపుణ్యాన్ని బలోపేతం చేయడంలో ఇంకా మనం వెనకబడే వున్నాం. పిజిఎలో అవసరమైన రాజకీయ, మిలిటరీ దృక్పథాన్ని అభివృద్ధి చేయడంలో మనం విజయం సాధించలేక పోయాం. రిక్రూట్‌మెంట్‌లో పెరుగుదలకు అనుగుణ్యంగా మన బలగాలన్నింటికీ మిలిటరీ కాంపులద్వారా శిక్షణనివ్వలేకపోయాం.
- పరిస్థితులకు అనుగుణ్యంగా మిలిటరీ నైపుణ్యాలనూ, గెరిల్లా ఎత్తుగడలనూ అమలు చేయడంలో, అభివృద్ధి చేయడంలో మన వైఫల్యం మూలంగా టిసిఓసిలు, ప్రత్యేక చర్యల సందర్భంగా శత్రువును నాశనం చేసి ఆయుధాలను స్వాధీనం చేసుకోవడంలో మనం ఇంకా వెనకబడే ఉన్నాం.

- శత్రువు బలాన్నీ, మన స్వీయాత్మక శక్తుల బలహీనతనూ అర్థం చేసుకోవడం ద్వారా పరిస్థితులకు అనుగుణంగా తగిన గెరిల్లా ఎత్తుగడలను సూత్రీకరించడంలో తప్పులు జరుగుతున్నాయి. రోజువారీ ముందుజాగ్రత్తలు తీసుకోవడంలో, ప్రయాణాల్లో, కాంప్ వేసినపుడూ శత్రువుగురించిన లేటెస్ట్ సమాచారాన్ని తెలుసుకొని, దానిప్రకారం మన కదలికలను ప్లాన్ చేసుకోవడం మొదలైన విషయాలలో తప్పులు దొర్లుతున్నాయి.

బలమైన శత్రువును ఎదుర్కోవడంలో, గెలిచే పరిస్థితుల్లో పోరాడటంలో, గెలుపుకోసం ప్రణాళిక వేయడంలో, మన పోరాటపటిమకు అనుగుణంగా ప్రణాళిక వేయడంలో, స్థానిక మిలీషియా సహాయంతో శత్రువుకు ఎరవేసి, మనకు అనుకూలంగా ఉండి, వాడికి అనుకూలంగా లేని ప్రదేశంలో వాడిపై దాడిచేయడంలో, బలమైన శత్రుయూనిట్లను విడదీసి దాడి చేయడంలో, తూర్పున దాడిచేస్తున్నట్లుగా నటిస్తూ నిజానికి పడమరనుంచి దాడిచేయడంలో, దృఢనిశ్చయంతో శత్రువును ఎదుర్కోవడంలో, ఆపర్చునిటీ, డెలిబరేట్, ఏరియా, నైట్ అంబుష్‌లను సఫలం చేయడంపై కేంద్రీకరించడంలో; ఇంకా చిన్న(శత్రు) యూనిట్లను పూర్తిగా తుడిచిపెట్టడంలో తప్పులు చోటుచేసుకుంటున్నాయి.

ప్రజాపునాదిపై ఆధారపడి గెరిల్లా యుద్ధాన్ని నిర్వహించడంలో, సరఫరా వ్యవస్థను రూపొందించుకోవడంలో, మన ఉనికిని శత్రువుకు తెలియకుండా వాడి గురించిన సమాచారాన్ని సేకరించడంలో, గాయపడిన గెరిల్లాలకు వైద్యం చేయించడంలో శత్రువుకు సరఫరాలనూ, వైద్యసహాయాన్నీ ప్రతిష్టంభింపజేయడంలో, శత్రు కమ్యూనికేషన్ల లైన్లను భంగం చేయడంలో, ప్రజలతో కలిసిపోయి వారిని సంఘటితం చేయడంలో, సమిష్టి ప్రజాప్రతిఘటనను అభివృద్ధి చేయడంలో, అంతిమంగా మన కేంద్ర కర్తవ్యాన్ని సాధించడంలో ప్రజల సాయుధశక్తి కీలకంగా ఉంటుందనే దృష్టితో ప్రజలను సాయుధం చేయడంలో, శత్రువు భారీగా దాడులు చేసినపుడు గ్రామాలను ఖాళీ చేయించి ప్రజలను రక్షించడంలో తప్పులు జరుగుతున్నాయి. గెరిల్లా జోన్లలోకి చొరబడే శత్రువును తగిన మూల్యం చెల్లించకుండా బయటకు పోనివ్వకూడదనే సూత్రాన్ని అమలు చేయడంలో తప్పులు జరుగుతున్నాయి.

**కమాండ్లు:**

మొదటినుండీ సబ్‌జోనల్ కమాండ్లు ఉనికిలో ఉన్నాయి. ఈ మధ్యనే డికె, ఎఓబి, బిజె, బాలాఘాట్-గోండియాలలో కొన్ని జిల్లా, ఏరియా కమాండ్లు ఏర్పడి పని చేస్తున్నాయి.

అవి ఇంకా ఏర్పాటు కాని చోట్ల అటువంటి కమాండ్లను నిర్మించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కొన్నిచోట్ల మాత్రమే కమాండ్ల సమావేశాలు జరుగుతున్నాయి. బిజెలో కొత్తగా ఏర్పాటైన డివిజనల్/జిల్లా, ఏరియా కమాండ్లు ఆచరణలో అనుభవాన్ని ఇంకా సాధించాల్సే వుంది.

రాష్ట్ర కమిటీలు, ఎస్ఎమ్‌సిలు ప్రణాళిక వేసిన టిసిఓసిలలో, ప్రత్యేక మిలిటరీ చర్యలలో, సంయుక్త చర్యలను నిర్వహించడానికి చేసే సన్నాహాలలో కమాండ్లు ప్రత్యక్ష నాయకత్వాన్ని అందించాయి. పిజిఎ కమాండర్ల, యోధుల మిలిటరీ స్థాయిని పెంచడానికీ, యూనిఫార్మిటీని తేవడానికీ, మిలిటరీ శిక్షణకోసం వారు కాంపులు నిర్వహించారు.

కమాండ్లు నిర్వహించాల్సిన కర్తవ్యాలను దృఢంగా అమలు చేయడంలో బలహీనతలున్నాయి. సైద్ధాంతిక, రాజకీయ బలాన్ని మెరుగుపరచుకోవడం కోసం సిద్ధాంతాన్ని అధ్యయనం చేయడంలో నిర్లక్ష్యం వుంది. ఫలితంగా సిద్ధాంతం వెలుగులో కొన్ని నిర్దిష్ట సమస్యలను పరిష్కరించడంలో తప్పులు దొర్లుతున్నాయి. తమ స్వంత తప్పులను సరిదిద్దుకోవడంలో, అదేవిధంగా ఇతరుల తప్పులను సరిచేయడంలో ఉదారవాదం ఉంది. పార్టీ విధానాలనూ, మిలిటరీ విధానాలనూ, నిర్ణయాలనూ, క్రమశిక్షణనూ అమలు చేయడం కోసం ప్లటూన్‌లు, ఎస్‌జిఎస్‌లు క్రమబద్ధంగా సమావేశాలు నిర్వహించేలా మనం మరింత గట్టి ప్రయత్నాలు చేయాలి. శత్రువు గురించి స్వీయాత్మక అంచనాలు-ప్రత్యేకించి శత్రువును అతిగా అంచనా వేయడం, తద్వారా మనవేపు నుండి చొరవలేకపోయే ధోరణివుంది.

శత్రువుస్థితినీ, ఎత్తుగడలనూ అర్థం చేసుకుని శత్రువును ఓడించడం కోసం సరైన సమయంలో సృజనాత్మకంగా గెరిల్లా ఎత్తుడలను రూపొందించడం అవసరం. ఆయుధాల డంపులు, జిలెటిన్, రసాయనాలు మొదలైనవాటి నిర్వహణలో అత్యంత రహస్యాన్ని పాటించే అంశంపై మనం ఏకాగ్రత పెట్టలేకపోవడంతో, కొన్ని శత్రువు చేతుల్లోకి వెళ్ళిపోయాయి.

**ప్రజా మిలీషియా:**

గతనాలుగేళ్ళలో డికె, ఎఓబిలలో మిలిషియా యూనిట్లు పెరిగాయి. చర్చల సమయాన్ని ఉపయోగించుకుంటూ ఎపి, ఎన్‌టిలలో మిలిషియా యూనిట్లు కొంతమేరకు ఏర్పాటయ్యాయి. బిజె, బాలాఘాట్-గోండియాలలో మిలీషియా యూనిట్లను ఒక క్రమపద్ధతిలో నిర్మించలేదు. మొత్తం మీద శత్రువు ఫాసిస్టు నిర్బంధం, పార్టీకమిటీల చొరవ లేమి వలన గ్రామస్థాయి మిలిషియా యూనిట్లు ఉద్యమస్థాయికి అనుగుణంగా ఎదగలేదు.

అనేక ఏరియాలలో మిలుషియా యూనిట్లను ఇంకా ఏర్పాటుచేయాల్సేవుంది. ఏర్పాటు చేసిన మిలీషియా యూనిట్లను సాయుధం చేయడంలో కూడా నిర్లక్ష్యం ఉంది. అదేవిధంగా ఉనికిలోవున్న మిలీషియా యూనిట్లను శత్రువును వేధించే చర్యలలో చురుకుగా పాల్గొనేలా చేయడంలో, వివిధ మార్గాలలో ప్రతిఘటించేలా చేయడంలో మరింత ఏకాగ్రతను పెట్టేలా చేయాల్సిన అవసరం వుంది. మొత్తంమీద పునాది బలగంగా - మన ప్రజామిలీషియా - చాలా బలహీనంగా వుంది. మన ప్రతిఘటనకూడా బలహీనంగానే వుంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విప్లవోద్యమంపై తమ దాడిని అత్యంతక్రూరమైన పద్ధతిలో పెంచుకుంటూ పోతున్నాయి. అవి హంతక మూకలనూ, గూఢచారి దళాలనూ పురికొల్పుతున్నాయి. ప్రజాఉద్యమాలపై హింసాత్మక దాడులకు దిగుతున్నాయి. అందువలన కార్మికవర్గం, రైతాంగం, ఇంకా పీడిత ప్రజానీకం తమను తాము సాయుధం చేసుకోవాల్సిన అవసరం చాలా ఎక్కువగా వుంది. సాయుధ ప్రజామిలీషియా లేకుండా గూఢచారి గుంపులూ, పోలీసులూ, ఇంకా ఇతర శక్తులూ చేసే హంతక దాడులను ఓడించడం సాధ్యంకాదు. మనం మైదాన ప్రాంతంలో అత్యంత రహస్యంగా చిన్నపాటి మిలీషియా యూనిట్లను ఏర్పాటు చేయాలి. వ్యూహాత్మక ప్రాంతాలలో వివిధస్థాయిలలో మిలీషియా యూనిట్లను నిర్మించవచ్చు. అవి తప్పనిసరిగా సాయుధమై ఉండాలి.

**ఆయుధాలూ, మందుగుండు సామగ్రి :**

ఆయుధాలు పిజిఎ పోరాట శక్తిని పెంచి, శత్రు సాయుధ బలగాలను నాశనం చేయడంలో ప్రముఖ పాత్రను పోషిస్తాయి. శత్రు ఆయుధాగారమే పిజిఎ ఆయుధాగారం. మన ఆయుధాలకు ప్రధాన వనరుగా శత్రువే వుండగా, మనం యుద్ధతంత్రపు గెరిల్లా పద్ధతులను సృజనాత్మక పద్ధతిలో ఉపయోగించాలి. శత్రు బలహీనతలను శక్తివంతంగా ఉపయోగించుకోవడం ద్వారా, అంబుష్‌లు, రెయిడ్ల ద్వారా శత్రువును నిర్మూలించాలి. పిజిఎ బలాన్నీ, సమర్థతలనూ మెరుగుపరచుకుంటూ ఆయుధాలను స్వాధీనం చేసుకోవాలి. శత్రు ప్రతీఘాత విప్లవదాడిని ఓడించి, స్థావర ప్రాంతాలను స్థాపించడంకోసం సాయుధ ప్రతిఘటననూ, ప్రజారాశుల బలాన్నీ మెరుగుపరచుకోవడం చాలా అవసరం. గత నాలుగేళ్ళలో మనం శత్రువు నుండి కొన్ని ఆయుధాలను స్వాధీనం చేసుకున్నప్పటికీ, మన పోరాట అవసరాలకు సరిపోయేలా వివిధ రకాల రైఫిళ్ళను మనం తగినంతగా

స్వాధీనం చేసుకోలేకపోయాం. ఇది పిజిఎ ఫైర్ పవర్‌కు తీవ్రమైన పరిమితులను విధించింది. అన్నిస్థాయిలలోని పార్టీ కమిటీలు ఈ అంశంపై అత్యంత సావధానతను కలిగి వుండాలి. పిజిఎకూ, ప్రజలకూ స్ఫూర్తిని కలిగించాలి, శత్రువును నాశనం చేసి ఆయుధాలను స్వాధీనం చేసుకోవడంపై కేంద్రీకరించాలి. ఆయుధాల స్వాధీనానికి వున్న అన్ని అవకాశాలనూ పరిశీలించాలి.

ఆయుధాల సంపాదనకు కేవలం మనకున్న వనరులద్వారా రాష్ట్రస్థాయిలో ఆయుధాలను పోగేసే పద్ధతి ప్రజారాశులను సాయుధం చేయడానికి సరిపోదు. గ్రామ పార్టీ కమిటీలూ, ఏరియా కమిటీలూ, జిల్లా కమిటీలూ ఉన్నతస్థాయి కమిటీల వైపుకు చూడకుండా అందుబాటులో వున్న వనరులతో స్థానికంగా దేశవాళీ ఆయుధాల తయారీకి చొరవ చూపాలి. అప్పుడు మాత్రమే మిలిషియాను సాయుధం చేయడం సాధ్యమవుతుంది. ఈ విషయానికి అత్యంత ప్రాధాన్యాన్నిచ్చి మనం స్థానిక చేతివృత్తులవారినీ, పార్ట్‌టైమర్లనూ ఎర్రమెకానిక్కులుగా రూపొందించుకుని ఆయుధాల తయారీని నిర్వహించాలి. ఈ విధంగా ఆయుధాలను శత్రు బలగాల నుంచి స్వాధీనం చేసుకోవడం ద్వారా, కొనుగోళ్ళు, ఉత్పత్తి చేయడం ద్వారా రాష్ట్రాలు ఆయుధాల విషయంలో స్వయం సమృద్ధం కావాలి.

పెరిగిపోతున్న మన యుద్ధావసరాలను తీర్చడం కోసం మన వనరులు తయారు చేసిన వివిధ నమూనాలను సరైన సమయంలో యుద్ధరంగానికి ఖచ్చితంగా చేరేటట్లుగా సిసి, సిఎంసిలు చూడాలి. యుద్ధంలో ఇప్పుడున్న వాటి స్థానంలో వివిధరకాల మెరుగు పరచిన ఆయుధాలనూ, నమూనాలనూ ప్రవేశపెట్టాల్సిన అవసరం కూడా ఉంది.

### రాజకీయ-మిలిటరీ శిక్షణ:

పార్టీ అభివృద్ధి చేసిన శిక్షణపై ఆధారపడి మన గెరిల్లా బలగాలకు మిలిటరీ జ్ఞానాన్నీ, పోరాట నైపుణ్యాలనూ, సమర్థతలనూ, పోరాట పద్ధతులనూ, ఇంకా క్రమశిక్షణనూ బోధించడం ద్వారా, వారి సమర్థతలను అనేక విధాలుగా బలోపేతం చేయడం కోసం ఒక కేంద్ర ఇన్‌స్ట్రక్టర్ల టీమ్‌ను తయారు చేయాలనే ప్రణాళిక వేశాం. కానీ ఎపి, ఎన్‌టి, ఏఓబిల నుండి జిల్లా కమిటీ స్థాయిలో పూర్తికాలం ఇన్‌స్ట్రక్టర్లు రాలేదు. తర్వాత స్థాయిని తగ్గించి ఎసి స్థాయి ఇన్‌స్ట్రక్టర్లను కూడా కలపాలని నిర్ణయించాం. అయితే, ముందుగా ప్లాన్‌చేసుకున్నట్టుగా కేంద్ర-ఇన్‌స్ట్రక్టర్ల టీమ్‌ను ఏర్పాటు చేయలేకపోయాం. రాష్ట్రాలలోని

ఇన్‌స్ట్రక్టర్ల టీములను కూడా ఇప్పటికీ తయారు చేయలేక పోయాం. కేవలం స్వతంత్ర ఇన్‌స్ట్రక్టర్లే ఉన్నారు. ఉద్యమం యొక్క మొత్తం ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మిలిటరీ క్యాంపుల్లో అత్యంత మెరుగైన ట్రైనీలను ఎంపిక చేసి వారిని ఇన్‌స్ట్రక్టర్ల టీముకు కేటాయించాల్సి వుంటుంది.

2001, డిసెంబర్‌లో ఎస్ఎంసిలూ, సబ్-జోనల్ కమాండ్లకోసం ఒక సెంట్రల్ మిలిటరీ కాంప్‌ను నిర్వహించారు. ఈ క్యాంప్ అనుకూల అంశం ఏమిటంటే మనస్వంత అనుభవం, జ్ఞానం, సమర్థతలపై ఆధారపడి సిఎంసి ఈ శిక్షణను నిర్వహించింది. దీని తర్వాత అన్ని రాష్ట్రాలలోనూ మిలిటరీ క్యాంపులను నిర్వహించారు. 2003లో పార్టీ నిర్దేశించిన కర్తవ్యాలను సాధించే ఒక శక్తివంతమైన బలగంగా పిజిఎ రూపాన్ని మార్చడం కోసం సిఎంసి, ఎస్ఎంసిల నాయకత్వం కింద మొబైల్ మిలిటరీ స్కూళ్ళ ద్వారా రాజకీయ, మిలిటరీ శిక్షణను ఇవ్వాలని నిర్ణయించాం. ఇది ప్రధాన, సెకండరీ బలగాలను ఒక స్ట్రైకింగ్ ఫోర్సుగా అభివృద్ధి చేయడానికి పునాదివేసింది. రాజకీయ మిలిటరీ పంథాపైనా, శత్రువు ఎత్తుగడలను ఓడించే మన కౌంటర్ ఎత్తుగడలపైనా సిఎంసి నోట్సును తయారు చేసింది. అన్ని రాష్ట్రాలలో (డికె, ఎఓబి, ఎన్‌టి, ఎపి, కెఎన్, ఎంఆర్, బిజె, పశ్చిమబెంగాల్) డీసెంట్రలైజ్‌డ్ కాంపులు జరిగాయి. తర్వాత జిల్లా, ఏరియా స్థాయిల్లో కూడా క్యాంపులను నిర్వహించారు. నిర్బంధం తీవ్రంగా ఉన్న ప్రాంతాలలో శిక్షణనిచ్చే రోజుల సంఖ్యను తగ్గించుకుని మొబైల్ కాంపులను జరిపాం. మిలీషియా సభ్యులకోసం 3-7 రోజుల కాంపులు నిర్వహించారు.

**లోపాలు:**

సిఎంసి, ఎస్ఎంసిలు, సబ్-జోనల్ కమాండ్‌లు, ఇంకా కొన్ని జిల్లా కమాండ్లను ఏర్పాటు చేసినప్పటికీ మిలిటరీ బలహీనతలు ఇంకా అలాగే ఉండిపోయాయి. పిజిఎ ఇంకా అవసరమైన రాజకీయ మిలిటరీ ఓరియంటేషన్‌ను సంపాదించలేదు. ప్రధానంగా ప్రతిఘటనపై కేంద్రీకరిస్తూనే, కొత్త ఎత్తుగడలను రూపొందించి, వాస్తవంగా వాటిని అమలు చేయాల్సిన అవసరం ఉంది. మిలిటరీ శిక్షణతోపాటు అవసరమైన రాజకీయ చైతన్యాన్ని అందివ్వడంలో లోపాలున్నాయి.

విప్లవం, ప్రతీఘాత విప్లవం ఒక నిర్ణయాత్మక యుద్ధంలో తలపడివున్న(locked up) సమయంలో ప్రస్తుత దశ కీలకమైనది. అటువంటి సమయంలో శత్రుదాడులను

ఎదుర్కొని ఓడించడం కోసం మన మిలిటరీ శిక్షణనూ, ఆయుధాల స్థితినీ మెరుగుపరచకోవడం, మన బలగాలను మానసికంగా సన్నద్ధం చేసుకోవడం చాలా అవసరం. ఒకేసారి అన్ని అంశాలనూ బోధించాలనే ఆదుర్దాతో మనం సిలబస్‌ను తయారుచేసినట్లయితే వివిధ అంశాలపై మనం పట్టును సాధించలేం. అందుకని జరగబోయే క్యాంపులలో అన్ని అంశాలమీదకన్నా కొన్ని అంశాలపైనే మనం కేంద్రీకరించాలి. ఎక్కువ అంశాలను మనం బోధించాల్సివస్తే కాంపును మరిన్ని ఎక్కువ రోజులు మొబైల్‌లో నడపాలి. ఈ క్యాంపులో నేర్చుకున్న విషయాలను సైనికులు తమ దైనందిన జీవితంలో వ్యక్తిగతంగానూ, సమిష్టిగానూ అభ్యాసం చేసే విధంగా పి.జి.ఏ. నాయకత్వం వారిపై తగినంత శ్రద్ధ పెట్టడం లేదు. పిజిఎను గ్రెనేడ్లు, గ్రెనేడ్ లాంచర్లతో సాయుధం చేయడం, దానికి కమ్యూనికేషన్‌సెట్లూ, మెరుగైన పేలుడు పరికరాలనూ శక్తివంతంగా వాడటంపై శిక్షణనివ్వడంలో కూడా లోపాలున్నాయి. దాంతో అనేకమంది పిజిఎ సభ్యులకు వీటి వాడకంపై నమ్మకం లేక శత్రుబలగాలను ఎదుర్కొనేటపుడు సమస్యలను ఎదుర్కొంటున్నారు. లైవ్ అమ్యునిషన్ కొరతవలన ట్రైనీల టార్గెట్ షూటింగ్ ప్రమాణాలకు తగ్గట్లుగా ఉండటం లేదు. వెనకబడిన విద్యార్థులపట్ల ఇన్‌స్ట్రక్టర్లు మరింత శ్రద్ధను కనపరచాలి, వారిని అభివృద్ధి చేసే ప్రయత్నం చేయాలి.

దేశంలోని వివిధ ప్రాంతాలలోని ప్రజాయుద్ధ అనుభవాలను సిఎంసి, ఎస్‌ఎంసిలు జనరలైజ్ చేసి పార్టీ మొత్తానికీ, పిజిఎకూ ఈ జ్ఞానాన్ని అందేలా చూడాలి. శత్రువు అన్నివైపుల నుండీ చేసే దేశవ్యాప్త దాడిలో భాగంగా వివిధ రాష్ట్రాలలో వాడు అవలంబిస్తున్న సాధారణ ఎత్తుగడలపై అధ్యయనం చేసి, శత్రుబలగాను మిలిటరీపరంగా తిప్పికొట్టే పద్ధతులనూ, శత్రువుకు నష్టం కలిగించే పద్ధతులనూ జనరలైజ్ చేసి వాటి ద్వారా మన మిలిటరీ శిక్షణా పద్ధతులలో మొత్తంగా మెరుగుదలను తీసుకురావడంకోసం కృషి చేయాలి. అదే సమయంలో వారు ఆయా రాష్ట్రాలలో లేదా ప్రాంతాలలో శత్రువు యొక్క నిర్దిష్ట ఎత్తుగడలూ, సన్నాహాలను, మన పిజిఎకున్న పోరాట సమర్థతలూ, బలంను అధ్యయనం చేస్తూ నిర్దిష్ట పరిస్థితులకు సరిపోయేలా శిక్షణా పద్ధతులను మెరుగుపరచడంపై కేంద్రీకరించాలి.

మైదాన ప్రాంతాలు, సెమీ-ఫారెస్టు ఏరియాలలో మన మిలిటరీ శిక్షణకు కొన్ని పరిమితులుంటాయి. రాత్రి సమయంలో మనం శిక్షణనివ్వాల్సివుంటుంది. మనం తక్కువ సిలబస్‌నూ, ఎక్కువ మొబైల్ తరహా శిక్షణనూ కలిగివుండాలి.

**టిసిఒసిల సమీక్ష:**

జెఒసి నాయకత్వం కింద కేంద్ర, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు అన్నివేపులనుండీ సంయుక్త దాడికి దిగడంతో 9వ కాంగ్రెస్ అయినవెంటనే మనం ఎపి, డికె, బిజె, ఒఎస్‌లలో ఒకేసారిగా టిసిఒసిని చేపట్టాం. 2002 సిసి-2 సమావేశంలో మనం వివిధ రాష్ట్రాలలో అప్పటి మన ఉద్యమంలో కొనసాగుతున్న పరిస్థితులను అంచనా వేసి, టిసిఒసిలను వాటి అవసరాన్ని బట్టి వివిధ రాష్ట్రాలూ, ఇంకా జిల్లాలలో కూడా చేపట్టవచ్చని నిర్ణయించాం. ఆ విధంగా మనం వివిధ రాష్ట్రాలలో వేర్వేరు టిసిఒసిలనూ, అదేవిధంగా వేర్వేరు మిలిటరీ చర్యలను కూడా చేపట్టాం.

గతనాలుగు సంవత్సరాలలో ఆంధ్ర, డికె, బిజె, ఒఎస్, గోండియా-బాలా ఘాట్‌లలో గెరిల్లాయుద్ధాన్ని తీవ్రతరం చేశాం. మన ఉద్యమాన్ని అణచివేయడం కోసం అభివృద్ధి నిరోధక పాలకవర్గాలు పన్నిన కుట్రలను మన సాయుధ ప్రతిఘటనను పెంచడం ద్వారా వీరోచితంగా తిప్పికొట్టాం. కొన్ని ప్రదేశాలలో వరుస టిసిఒసిలను చేపట్టడం ద్వారా చొరవను తిరిగి సంపాదించగలిగాం. అయినప్పటికీ ఈ కాంపెయిన్స్ ద్వారా మనం మన లక్ష్యాలలోని కొంత భాగాన్ని మాత్రమే పరిపూర్తి చేయగలిగాం. మనం 900 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాం. 223 మంది పోలీసు, గ్రేహౌండ్స్, పారా మిలటరీ బలగాలను నిర్మూలించడం ద్వారా శత్రువు చొరవను కొంతమేరకు దెబ్బకొట్టడంలో విజయం పొందాం. గెరిల్లాజోన్‌లలోని కొన్ని ప్రాంతాలలో శత్రు బలగాలు ప్రవేశించినపుడు మన ప్రధాన, సెకండరీ బలగాలూ, ప్రజామిలీషియా వెంటనే వాడిని వేధించడం మొదలుపెట్టాయి. అయితే శత్రువు ఇప్పటికీ మన గెరిల్లా జోన్లలో, వాటి చుట్టూ, మన గెరిల్లా బేస్‌ల చుట్టూ శాశ్వతంగా తిష్టవేసి ఉండటంతో ఈ బలగాలను నాశనం చేసి బయటకు తోసేయడం అనే కర్తవ్యం ఇప్పటికీ మనముందున్న ఒక సవాలుగానే మిగిలింది. మనం కొన్ని దాడులను నిర్వహించినప్పటికీ, శత్రుబలగాలను నాశనం చేయడంలో, ఆయుధాలను స్వాధీనం చేసుకోవడంలో మన విజయాలు పరిమితమైనవనే చెప్పాలి. మన దాడులు సంఖ్యలో తక్కువైనప్పటికీ, మనం దాడులు చేసే సమయంలో శత్రు బలగాలను నాశనం చేయడమే మన లక్ష్యంగా ఉండాలి. మన దాడులు మంచి రాజకీయ ప్రభావాన్ని కలిగించాలి. టార్గెట్ల ఎంపికలో, నిర్దిష్టంగా ప్రణాళిక వేయడంలో, శత్రువు ఎత్తుగడలను తిప్పికొట్టడంలో చొరవను తీసుకోవడంలో

లోపాలున్నాయి. ప్రజామిలిషియా పాత్రను పెంచడంలో, వాటితో సమన్వయం చేయడంలో కూడా తీవ్రమైన బలహీనతలున్నాయి.

టిసిఒసిల సందర్భంలో శత్రువుపై చొరవతో, ధైర్యంతో పోరాటం చేయడానికి మన బలగాలకు అవసరమైన మానసిక సంసిద్ధత లేదు. అందువల్లనే అనేకచోట్ల అంబుష్‌లు విజయవంతమైనా మనం ఆయుధాలను స్వాధీనం చేసుకోలేదు. కొన్ని రెయిడ్ల సందర్భంలో అనుకున్న లక్ష్యాలను సాధించడంలో కూడా విఫలమయ్యాం.

కాంపెయిన్‌లనూ, వేర్వేరు మిలిటరీ చర్యలనూ చేపట్టేముందు రెక్కీలు నిర్వహించడం, శత్రువుకు సంబంధించిన సమాచారాన్ని సేకరించడం, పేలుడు పదార్థాలనూ, ఇతర మెటీరియల్‌నూ అమర్చడం, రిహార్సల్స్ నిర్వహించడం వంటి సన్నాహాలలో తీవ్రమైన సమస్యలున్నాయి.

కొన్ని ప్రాంతాలలో పార్టీ నిర్మాణానికీ, మిలిటరీ నిర్మాణానికీ సంబంధించీ, మాస్‌వర్క్‌కూ, మిలిటరీ వర్క్‌కూ మధ్య సమన్వయాన్ని గురించీ స్పష్టతలేకపోవడం కొనసాగుతూ వుంది. పిజిఎకు పార్టీ నాయకత్వాన్నిస్తుంది. కాగా అవి పరస్పరం ఒకదానికొకటి సంబంధించినవీ, ఒకదానిపై ఒకటి ఆధారపడేవీ అయివుంటాయి. అన్ని పార్టీ కమిటీలూ పిజిఎ యూనిట్లు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించడంలో సహాయం చేయాలి. పార్టీ పిజిఎను రాజకీయంగా సంఘటితం చేసి, కాంపెయిన్ల ప్రాముఖ్యాన్ని వివరించి, ఆత్మత్యాగం, విప్లవ దృఢదీక్షను గురించిన స్ఫూర్తిని కలిగించినట్లయితే మనం గీదం, అనకాపల్లి, చోడవరం వంటి సాహసవంతమైన ఆకస్మికదాడులనూ, కోరాపుట్ కాంపెయిన్ వంటివాటినీ విజయవంతంగా చేయగలమని రుజువయింది. వారంపాటు జరిగిన పిజిఎ వార్షికోత్సవ కాంపెయిన్లలో కూడా ఇది రుజువయింది. ఉమేష్‌చంద్ర, గాంధీ వంటి హంతక పోలీసు ఆఫీసర్లపైనా, క్రూరమైన రాజకీయనాయకులూ, వర్గశత్రువులూ అయిన చంద్రబాబునాయుడు, మాధవరెడ్డి, ఎర్రంనాయుడు వంటి వారిపైనా మైదానప్రాంతాలూ, నగరాలలో జరిగిన సాహసోపేత చర్యలు మన బలగాలలో, ప్రజలలో అత్యంత ఉత్సాహాన్నీ, ధైర్యాన్నీ కలిగించాయి. ఎపి, ఎఓబి, డికెలలోని కొన్ని ప్రాంతాలలో టిసిఒసిల సందర్భంగా కరువుదాడులతో మనం వర్గ శత్రువులూ, రాజ్యం బలగాలపై దాడులను విజయవంతంగా మిళితం చేయగలిగాం. ఇది ప్రజలకు కరవు సమస్య పరిష్కారానికి ఒక మార్గాన్ని చూపి

వారి నైతికస్థాయిని పెంచింది.

పార్టీ విధానాలనూ, పద్ధతులనూ పిజిఎ తప్పనిసరిగా అమలు చేయాలి. మనం టి.సి.ఓ.సి.లో భాగంగా చర్యలు చేపట్టేటప్పుడు వర్గ, ప్రజాపంథాను అనుసరించాలి. లేకుంటే శుద్ధ మిలిటరీ దృష్టికోణంలో కొట్టుకుపోయే ప్రమాదం వుంటుంది. సెక్టేరియన్ వైఖరితో చేపట్టే చర్యలు పార్టీని చాలా తీవ్రంగా దెబ్బతీస్తాయి (దీనికి సంబంధించి పొలిట్‌బ్యూరో లెటర్‌నం.1/2004ను ఖచ్చితంగా అనుసరించాలి). విధ్వంసక చర్య(డిస్ట్రక్టివ్)ల విషయంలో పిజిఎ ఒక సమగ్రమైన విధానాన్నీ, పద్ధతినీ అమలు చేయాలి. తేలికపాటి టార్గెట్లయిన బస్సులు, స్కూళ్ళు, మండల/బ్లాక్ కార్యాలయాలవైపు మొగ్గే ప్రమాదం ఎప్పుడూ ఉంటుంది. వీటికి బదులుగా వర్గశత్రువుకు ఎక్కువ నష్టాన్ని కలిగించే టార్గెట్లపైనా కేంద్రీకరించాలి. సామ్రాజ్యవాదులకూ, దళారీ నిరంకుశ బూర్జువా(సిబిబి), భూస్వామ్య శక్తులకూ, అభివృద్ధి నిరోధక(die-hard) రాజకీయ నాయకులకూ చెందిన ఆస్తులు, ఇంకా ప్రభుత్వ ఆస్తి అయిన రోడ్లు-కమ్యూనికేషన్లు, బొగ్గు-స్టీలు-విద్యుత్తు, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ వంటి పాలకవర్గాలకు ప్రధానంగా సేవచేసే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు సంబంధించినవి మనకు టార్గెట్‌గా ఉండాలి. అటువంటి చర్యలకు పెద్దయెత్తున ప్రజలను కదిలించాలి. సాధ్యమైన చోట్ల ప్రజలకు ఆహారధాన్యాలు, బట్టలు వంటి ఆస్తులను పంచడం చేయాలి. ఈ చర్యల సమయంలో ప్రజలకు ఎటువంటి నష్టమూ జరగకుండా అత్యంత జాగ్రత్తగా ఉండాలి.

సిసి, ఎస్‌సి/ఎస్‌జడ్‌సిల నిర్ణయాల ప్రకారం కేంద్ర, రాష్ట్ర స్థాయి టిసిఒసిలను చేపట్టడంతోపాటు, శత్రునిర్బంధంలోని తీవ్రతను బట్టి డిసి/డివిసిలు కూడా జిల్లా/డివిజన్‌స్థాయిలో అటువంటి కాంపెయిన్లను చేపట్టాలి. మన పిజిఎబలగాల శక్తీ, అందుబాటులో వున్న వనరులపై ఆధారపడి కాంపెయిన్ సమయాన్ని(period) నిర్ణయించాలి. శత్రుబలగాల, మన బలగాల స్థితిపై మన అంచనాపై, సంబంధిత రాష్ట్రాలలో మన అవసరాలపై ఆధారపడి ఈ కాంపెయిన్ల టార్గెట్లను నిర్దిష్టంగా చేపట్టాలి. టార్గెట్లు స్పష్టంగా ఉన్నపుడు ప్లానింగ్ కూడా సులభంగా, నిర్దిష్టంగా ఉంటుంది. అదేవిధంగా ప్రధాన, సెకండరీ, పునాది బలగాలను సమన్వయం చేయడం సులభంగా వుంటుంది. టిసిఒసిలను, వేర్వేరు మిలిటరీ చర్యలనూ విజయవంతంగా చేయాలంటే అత్యంత జాగ్రత్తగా, రహస్యంగా సన్నాహాలను చేసి, దాడిని హఠాత్తుగా, వేగంగా చేసేలా మన

చర్యల స్వభావం ఉండాలి. దాడిని ప్రధానంగా చేసుకుని చొరవనూ, ప్లానింగ్‌నూ, కంట్రోల్‌నూ మన చేతుల్లోకి తెచ్చుకోవచ్చు. వాస్తవ పరిస్థితులను అనుసరించి ఎంత శక్తివంతంగా, సృజనాత్మకంగా గెరిల్లా ఎత్తుగడలను ఉపయోగించామనేదానిపై మన విజయాలు ఆధారపడి వుంటాయి.

### గెరిల్లా బేస్‌ల సంబంధిత పనిపై సమీక్ష:

స్థావరప్రాంతాలుగా అభివృద్ధి చేయాలనే పెర్‌స్పెక్టివ్‌తో గెరిల్లాజోన్లు ఏర్పాటైన వ్యూహాత్మక ప్రాంతాలలో మన ప్రజాపునాది బలంగా వుండి, టెర్రయిన్ అత్యంత అనుకూలంగా ఉన్న వ్యూహాత్మక పాకెట్లలో ప్రజల ప్రజాస్వామిక రాజకీయ అధికార అంగాల (ఆర్‌పిసిలు)ను నిర్మించి, ఆ తర్వాత ఈ రాజకీయ అధికార అంగాలను గెరిల్లాజోన్ అంతటా విస్తరించి, పిఎల్‌జిఏను పిఎల్‌ఏగా **అభివృద్ధి చేసి,** దానిని స్థావర ప్రాంతంగా మార్చడం ద్వారా శత్రువు రాజ్యాధికారాన్ని నాశనం చేసి, మన ప్రజాయుద్ధంలో ఒక గుణాత్మక అభివృద్ధిని సాధించడం ద్వారా మొదటగా గెరిల్లా బేస్‌లను స్థాపించాలని మనం నిశ్చయించాం. గెరిల్లాజోన్లలో ప్రధాన కేంద్రాలు(focal points)గా గెరిల్లాబేస్‌లను నిర్మించాలనే 9వ కాంగ్రెస్ ఇచ్చిన పిలుపుకు అనుగుణంగా గెరిల్లా బేస్‌లుగా అభివృద్ధి చేయడంకోసం మంచి ప్రజాపునాదీ, అనుకూలమైన టెర్రయిన్ వున్న కొన్ని ఏరియాలను సిఆర్‌బి క్రిందవున్న మూడు రాష్ట్రాలు/స్పెషల్‌జోన్ల నుంచీ, ఇఆర్‌బి క్రిందవున్న బిజె నుంచీ ఎంపిక చేశాం. గెరిల్లాబేస్‌ల ప్రాంతాన్ని సిసిఇఎంలోనూ, సంబంధిత ఎస్‌సి/ఎస్‌జడ్‌సిలలోనూ నిర్దిష్టంగా నిర్ణయించారు. **స్థావర ప్రాంతాలను నిర్మించే కర్తవ్యంతో రాజకీయాధికార అంగాలను నిర్మించేందుకు పార్టీ, పిఎల్‌జిఏ, ప్రజలు సమీకృతులు కావాలని రాజకీయంగా పిలుపునిచ్చారు.** ఆ సమయంలోని నిర్మాణాత్మక, మిలిటరీ బలం వివిధ ప్రాంతాలలోని ఇతర ప్రత్యేక పరిస్థితులకూ అనుగుణంగా డికె, ఎఓబి, ఎన్‌టి, ఎపి, బిజెలలోని కొన్ని జిబి ఏరియాలను మనం ఎంపిక చేసుకుని మన పనిని ప్రారంభించాం. పార్టీ ఏరియా కమిటీలన, **డివిజన్ కమిటీలను** బలోపేతం చేయాలనీ, ప్లటూన్లు/ఎస్‌జిఎస్‌లను కేంద్రీకరించాలనీ, ఎల్‌జిఎస్‌లు, ఆర్‌పిసిలు, పార్టీ సెల్స్/జిపిసిలు, ప్రజా మిలీషియా, రైతాంగ, సాంస్కృతిక సంఘం, ఇంకా ఇతర ప్రజాసంఘాలూ మొదలైన వాటిని పటిష్టపరిచి, విస్తరించాలని నిర్ణయాలు తీసుకున్నాం.

సంబంధిత ఎస్‌సి/ఎస్‌జడ్‌సిలు సర్క్యులర్స్ రాశారు. సమగ్రమైన తీర్మానాలు చేశారు. స్థావర ప్రాంతాల స్థాపన పెర్‌స్పెక్టివ్‌తో గెరిల్లా బేస్‌లను నిర్మించడంపై క్రిందిస్థాయి కమిటీలన్నింటినీ ఎడ్యుకేట్ చేశారు. ఈ సమయంలో మావోరచనలపై ఆధారపడి జిబిలపై ఒక సమగ్రమైన సైద్ధాంతిక-రాజకీయ అవగాహనను సాధించడం కోసం డికె, ఎఓబిల ఎస్‌జడ్‌సిలకు స్టడీకాంపులు నిర్వహించారు. అయితే, కాంగ్రెస్ అయిన వెంటనే బలమైన సాయుధ పోరాట జోన్లు అన్నింటిలో టిసిఓసిని నిర్వహించాలనే కర్తవ్యాన్ని మన మొదటి ప్రధాన కర్తవ్యంగా తీసుకోవడంతో జిబిల నిర్మాణంపై మనం ఏక కాలంలో అవసరమైనంతమేరకు కేంద్రీకరించలేకపోయాం. పైగా ఆ సమయంలో అనేకప్రాంతాలలో మన స్వీయాత్మక శక్తులు అంత బలంగా లేవు. ఈ కాలమంతా మన పరిమిత బలగాలను శత్రుబలగాలతో విశాల ప్రాంతంలో సాయుధ సంఘర్షణల కోసం కదిలించాల్సి వచ్చింది.

**డికె:**

మొదటి టిసిఓసి కాలానికి, జిబి ఏరియాలలోని ఎక్కువ వాటిలో ప్రాథమిక స్థాయిలో జిబిలను నిర్మాణం చేసే పని మొదలయింది. 2001-02లో సన్నాహాలను చేయడానికి సరిపడే సమయం, జిబిలను నిర్మాణంతో టిసిఓసిని సమన్వయం చేసే ప్రణాళిక లేకపోవడంతో ఇలా జరిగింది. సిసి-2 సమావేశం సమయానికి అనేక ప్రాంతాలలో ఆర్‌పిసిలు, పార్టీసెల్స్/జిపిసిలు, ప్రజా మిలీషియా యూనిట్లు, ప్రజాసంఘాలు -వీటిని నిర్మాణం చేసి సంఘటితం చేసే పని ప్రారంభమైంది.

సిసి-2 సమావేశం పనిని సమీక్షించి జిబిల నిర్మాణం కర్తవ్యాన్ని గురించి వివరంగా చర్చించి, కేంద్రీకరణ, రాజకీయంగా సంఘటితం చేయడం, విధ్వంసం-నిర్మాణం, సంఘటితం చేయడం, మిలిటరీ నిర్మాణం, వివిధ కర్తవ్యాల మధ్య సమన్వయం మొదలైనవాటి గురించి ఒక నిర్దిష్ట ప్రణాళికను - జిబిల ఏరియాలను అభివృద్ధి చేయడం కోసం - రూపొందించారు. ఏరియా స్థాయిలో రాజకీయ అధికార అంగాలను ఏర్పాటు చేయడానికీ, రెండు ఏరియాలలో జిబి స్థాయి పార్టీ కమిటీలను ఏర్పాటు చేయడానికీ ఒక కాలపరిమితి లక్ష్యాన్ని స్థిరపరచారు.

పై సమీక్ష వెలుగులో రాష్ట్ర ప్లీనం తర్వాత డికె ఎస్‌జడ్‌సి తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. జిబిలుగా ఎంపికైన ఏరియాలలో పార్టీ కమిటీలూ, డివిజనల్ మిలిటరీ కమాండ్లూ

ఏర్పాటయ్యాయి. జిబి ఏరియాలలో పిజిఎ ప్లటూన్లు మోహరించాయి. జిబి ఏరియాలలో అదేవిధంగా దానికి ఆనుకుని వున్న ఏరియాలలో గెరిల్లా కార్యకలాపాల ఏరియాను విస్తరించడం ద్వారా జిబికి సహాయాన్నందించడానికి అదనపు ఎల్‌జిఎస్‌లను ఏర్పాటు చేశారు. ఈ సమయంలో సంఘటితంచేసే పనీ, ప్రజలూ, పిజిఎల భాగస్వామ్యం ప్రజాయుద్ధంలోని అన్నిరంగాలలో విశేషంగా అభివృద్ధి అయింది. జిబి ప్రాంతంలో జరిగిన టిసిఒసిలలో ప్రతిఘటనా కార్యకలాపాలలో మిలీషియా చాలా పెద్ద ఎత్తున పాల్గొన్నది. మిలీషియా యూనిట్ల సంఖ్యలో పెరుగుదలకంటే వారి పోరాట సమర్థతలలో, సంసిద్ధతలో మెరుగుదల చాలా ముఖ్యమైనది. వాళ్ళు మిలిటరీ కార్యకలాపాలలో ప్రధానంగా తమ సాంప్రదాయ ఆయుధాలతోనే సాయుధమై పాల్గొన్నారు. రెండు ఎన్నికల బహిష్కరణ కాంపెయిన్లు, భుంకాల్ కోసం సంఘటితం కావడం, టీచర్ల సమ్మెకు మద్ధతు పలకడం వంటి అనేక రాజకీయ, మిలిటరీ కాంపెయిన్‌లు ప్రజల రాజకీయ చైతన్యాన్ని పెంచడానికి ఉపకరించాయి. దీనంతటి ఫలితంగా తమ స్వంత అధికార అంగాల నిర్మాణం యొక్క అవసరం గురించి ప్రజలు మరింత చైతన్యవంతంగా అయ్యారు. సిసిఇఎం, సిసి-2 సమావేశాల నిర్ణయం మేరకు ఒక కంపెనీ కూడా ఏర్పడింది.

2004, మేలో జరిగిన ఎస్‌జడ్‌సి విస్తృత సమావేశంలో అన్ని జిబిలలోని పరిస్థితిని సమీక్షించి, కాలపరిమితి కార్యక్రమాన్ని ప్లాన్‌చేసి, విప్లవ జనతన సర్కార్ మానిఫెస్టోను తయారు చేశారు. ఈ సమావేశంలో ఇచ్చిన ప్రణాళిక, మార్గదర్శకత్వం, కార్యక్రమాలను అనుసరించి అన్ని ఎంపిక చేసిన ప్రాంతాలలో ఈ పనిని వేగవంతం చేశారు. ఒక్క సంవత్సరంలో రెండు ఎపిఆర్‌సిలు ఏర్పాటయ్యాయి. మరికొన్ని ఎఆర్‌పిసిల కోసం నిర్దిష్ట సన్నాహాలు పూర్తయ్యాయి. పరిస్థితిని సమీక్షించిన సిఆర్‌బి, ఎఆర్‌పిసిలను సంఘటితం చేయాలనీ, స్థావర ప్రాంతాల నిర్మాణంలో విడదీయరాని క్రమంగా జిల్లాస్థాయి ఆర్‌పిసిలను నిర్మించడం కోసం ఎఆర్‌పిసిలను విస్తరించి అభివృద్ధి చేయాలని ఎస్‌జడ్‌సికి మార్గదర్శకత్వం చేసింది. ఈ ఏరియాలు పటిష్టవంతమవుతూ అనేక వ్యూహాత్మక కర్తవ్యాలకు తోడ్పడుతున్నాయి. ఇవి పెద్దఎత్తున ప్రజల చొరవనూ, సృజనాత్మకతనూ వెలికితెస్తున్నాయి. ఇవి ప్రజాయుద్ధానికి కేంద్ర బిందువులవుతున్నాయి. మొత్తం మీద ఉన్నత స్థాయిలలో ప్రజా అధికార అంగాలను అభివృద్ధి చేయడానికి డికెలోని పరిస్థితి

చాలా అనుకూలంగా ఉంది.

**ఎఓబి:**

9వ కాంగ్రెస్ రూపొందించిన అవగాహన ఆధారంగా, గత ఐదు సంవత్సరాలుగా విముక్తి ప్రాంత లక్ష్యంతో గెరిల్లా బేస్‌ల నిర్మాణం కొరకు పనిచేస్తున్నాం. 2001 చివరి నుండి 2003 చివరి వరకు ఈ దిశలో పని కొనసాగింది. ఎస్.జడ్.సి., డివిసిల కేంద్రీకరణ ఉంది. ఆర్.పి.సి.లను, ఇతర డిపార్టుమెంట్లను, మిలీషియాను నిర్మించాం. 2003 వరకు శత్రువు వరుసగా చేసిన దాడుల్లో శత్రువుతో తలపడుతూ నిలబడ్డాం. 2003 నవంబర్ గెరిల్లాబేస్ పార్టీ కమిటీని ఏర్పాటు చేశాం. ఒక ఏరియా పరిధిలో రెండు పార్టీ కమిటీలు (ఏ.సి.+జి.బి.) అవసరం లేదని జి.బి. కమిటీని 2005లో రద్దు చేసుకున్నాం. 2003 చివరి వరకు మన కేంద్రీకరణ ఉన్నప్పటికీ, ఆ తర్వాత మన కేంద్రీకరణ తగ్గుతూ వచ్చింది. ముఖ్యంగా రాష్ట్ర ప్లీనం తర్వాత మన ప్రధాన బలగాలన్నీ కోరాపుట్ రెయిడ్‌పై కేంద్రీకరించడంతో జి.బి.లో మన కేంద్రీకరణ తగ్గింది. అయితే ఈ కాలంలో ఆర్గనైజేషన్‌పరంగా కొంత పని జరిగినప్పటికీ మిలటరీ కర్తవ్యాలు అమలు జరగలేదు. ఈ క్రమంలోనే శత్రుదాడి పెరుగుతూ వచ్చింది. ఎల్.ఐ.సి. పథకంలో భాగంగా శత్రువు అమలు చేసిన సరెండర్ పథకం కొంతవరకు విజయవంతమైంది. ఈ పథకం వల్ల అనేక మంది మిలీషియా సభ్యులు, పార్టీ సభ్యులు, పి.ఆర్.లు సరెండర్ అయ్యారు. ఈ సరెండర్లు ఉద్యమంపై ప్రతికూల ప్రభావాన్ని వేశాయి. అయితే ఈ పరిస్థితిలో కూడా జి.బి. ప్రాంతాల ప్రజలు రాజకీయ పోరాటాలతో పాటు ఎన్నికల బహిష్కరణ వంటి కార్యక్రమాలలో పాల్గొంటూ వచ్చారు. ఈ పరిస్థితిని ఉపయోగించుకొని ప్రజల్ని సాయుధుల్ని చేస్తూ రాజ్యాధికార లక్ష్యం వైపు కదిలించలేక పోయాము. మే 2004 తర్వాత వచ్చిన చర్చల కాలం నాటి వెసులుబాటును ఉపయోగించుకొని 6 ఆర్.పి.సి.లు, డిపార్టుమెంట్స్‌ను ఏర్పరిచాము. కొన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాము. అయితే మిలీషియాను నిర్మించి ప్రతిఘటనకు తగినంతగా సిద్ధం చేయలేక పోయాము. ఫలితంగా చర్చల తర్వాత శత్రువు తలపెట్టిన దాడిని ఎదుర్కొంటూ జి.బి.ని నిర్మించలేక పోయాము. మన ఈ వైఫల్యానికి డివిసిలో ఉన్న అనైక్యత కూడా కొంత పనిచేసింది. అంతే కాకుండా కేంద్ర కర్తవ్యమైన జి.బి. నిర్మాణంపై ఎస్.జడ్.సి.తోపాటు సి.సి. కేంద్రీకరణ కూడా తగినంతగా లేదు.

**ఎపి:**

ఎపిలో 2002 వరకూ జిబి ఏరియాలను ఎంపిక చేయడంలో ఆలస్యం జరిగింది. 2001 రాష్ట్రకమిటీ సమావేశంలో అటువంటి నిర్ణయాన్ని తీసుకోవడానికి ముందుగా ఆ ప్రాంతాలలో కొంత నిర్దిష్ట అధ్యయనం, సర్వే చేయడం అవసరం అని ఎస్‌సి భావించింది. జిబి ప్రాంతాలైన నల్లమలలో జనాభాకొరత, సరఫరాల సమస్య, తగినంత వ్యవసాయ ఉత్పత్తి వంటి మొదలైన అసాధారణాల(peculiarilies)ను దృష్టిలో ఉంచుకుని

వారావిధంగా భావించారు.

2002 జులైలో మాత్రమే జిబిలుగా కొన్ని ఏరియాలను ఎంపిక చేసి, నిర్దిష్ట ప్రణాళికలు తయారు చేశారు. ప్రతి జిబికీ ఒక ప్లటూన్(పిఎల్)ను కేటాయించినప్పటికీ, బలహీనమైన స్వీయాత్మక శక్తులవలన ఈ ప్లటూన్‌లు జిబి ప్రాంతాల వెలుపల కూడా ఉండాల్సివచ్చేది. ఫలితంగా శత్రుబలగాలను విధ్వంసం చేసేపనీ, ప్రజలను సంఘటితం చేయడం అంతగా అభివృద్ధి కాలేదు. అయితే జిబి-1, జిబి-2లలో 2003 చివరి నాటికి చెంచు ఆదివాసీలలో సంఘటితపరచి, అభివృద్ధి చేసే పనిని చేపట్టారు. జనాభా కొరత కారణంగా నల్లమల జిబిలలో శత్రువుకు దీర్ఘకాల ప్రతిఘటననివ్వడంలో చాలా పరిమితులున్నాయి.

**ఎన్‌టి:**

కాంగ్రెస్ జరిగే నాటికే ఎన్‌టిలో ఉద్యమం డిఫెన్స్‌లో వుంది. అయినప్పటికీ, వ్యూహాత్మక ప్రాంతాలలో కొన్ని జిబిలను ఏర్పాటు చేయగలమనే అవగాహనకు వచ్చాం. కానీ శత్రునిర్బంధం తీవ్రతరం కావడం, మన స్వీయాత్మక శక్తులను తీవ్రంగా నష్టపోవడం, విప్లవ, ప్రజాస్వామిక ప్రజాసంఘాలు నాశనం కావడం లేదా బలహీనపడటం, మనవైపు నుంచి తగ్గిపోయిన ప్రజాపునాది - వీటివలన మన ప్రతిఘటన బలహీనపడి పర్యవసానంగా వెంటనే జిబిల ఏర్పాటు చేయడానికి పరిస్థితి అననుకూలంగా తయారయింది. సాయుధ ప్రతిఘటనను అభివృద్ధి చేయకుండా, స్థానిక నిర్మాణాలనూ, ప్రజాసంఘాలనూ తిరిగి నిర్మించకుండా శత్రువు వినాశనాన్ని సాధించడం సాధ్యంకాదు, అది సాధ్యం కాకపోతే ప్రస్తుతం ఎన్‌టిలో ఉన్న పరిస్థితులలో జిబిల నిర్మాణంపై కేంద్రీకరించడం సాధ్యం కాదు. దాంతో గత నాలుగేళ్ళలో జిబిలను నిర్మించే పనిముందుకు సాగలేదు. తగినంత బలాన్నీ, చొరవనూ తిరిగి పొందడానికీ, జిబిల నిర్మాణానికీ మన బలగాలకు మరింత సమయం తీసుకున్నప్పటికీ, శత్రుబలగాలకు వ్యతిరేకంగా మనం కొంత దెబ్బతీయగలిగిన చోట్ల ఆర్‌పిసిలను నిర్మించడం, మన ప్రజాపునాదినీ, పార్టీనీ, పిజిఎనీ సంఘటితం చేయడం, చాలా ముఖ్యం. మనం తీవ్ర నష్టాలు పొందటానికీ, వెనకపట్టు పరిస్థితిలోకి నెట్టబడటానికీ ముందుగా కొన్ని సంవత్సరాలపాటు ప్రజలు అనుభవించిన ప్రత్యామ్నాయ అధికారం గురించిన నినాదంతో మనం ప్రజలను నిరంతరం ఉత్తేజ పరుస్తూ ఉండాలి.

**బి-జె:**

బిజె ఉద్యమ దశ గురించీ, గెరిల్లాజోన్ సన్నాహాల పూర్తి సమస్యపై ఎస్‌సిలో వున్న విబేధాల గురించీ - ఎస్‌సి చర్చించు కోవాలని సిసిఇఎం తీర్మానించింది. తర్వాత 2001లో ఎస్‌సిలో ఫైనల్‌గా చర్చలు జరిగాయి. గెరిల్లాజోన్ సన్నాహాలు పూర్తయ్యాయనీ, గెరిల్లాజోన్‌లో భాగంగా జిబిలను నిర్మించాలనీ ఎస్‌సి, ఇఆర్‌బిలు ఒక నిర్ధారణకు వచ్చాయి. దీనిని సాధించడం కోసం జిబిల నిర్మాణం కోసం కొన్ని ప్రాంతాలను ఎంపిక చేశాం. ప్లటూన్లనూ ఎస్‌జిఎస్‌లనూ కేటాయించాం. కొన్ని నిర్మాణపరమైన మార్పులూ చేశాం. కానీ కాంగ్రెస్ తర్వాత జిబిల నిర్మాణం కోసం మనం మూడు ప్రాంతాలను ఎంపిక చేసి, పని ప్రారంభించినప్పటికీ తగినంత సన్నాహం, నిర్దిష్టమైన ప్లానింగ్ లేదు. జిబి ప్రాంతాలలో సామాజిక పరిశోధనను పూర్తిచేయడంలో లేదా వివిధ ప్రజాసంఘాలు, మిలీషియా యూనిట్లు మొదలైన కొత్తసంఘాలను ఏర్పాటు చేయడంలో అంతగా ప్రగతి లేదు. ఇది సిసి, ఎస్‌సిలలో ఉన్న యాదృచ్ఛికత వలన జరిగింది. వారు కింది స్థాయి పార్టీ కమిటీలకు స్పష్టతనందించలేదూ, జిబి ఏరియాలను సంఘటితం చేసే పనిలో నడిపించనూ లేదు.

ముగింపుగా, సిసి, ఎసిలు/ఎస్‌జడ్‌సి ఈ పనిని ఎప్పటికప్పుడు సమీక్షించారు. జిబిల నిర్మాణం అనే ప్రధాన కర్తవ్యానికి ఇతర కర్తవ్యాలను జోడించడంలో నాయకత్వం నుంచి యాదృచ్ఛికత, సిసి, ఎస్‌సిల నుండి చాలని కేంద్రీకరణ, గెరిల్లాయుద్ధాన్ని అభివృద్ధి చేయడంలో లోపాలు, జిబిల నిర్మాణంలో ప్రణాళికాబద్ధమైన పనిని చేయడం ఆలస్యం కావడంలో వారి అనుభవ రాహిత్యం పోషంచిన పాత్ర వంటి లోపాలను గుర్తించారు. ఏరియా స్థాయిలో రాజకీయ అధికారాన్ని స్థాపించడం ప్రజాయుద్ధం మొత్తం పురోగతికి రుజువు. కానీ అన్నింటా భారత రాజ్యం అత్యున్నత స్థితిని తీసుకుంటే, జిబిలు ఏ సమయంలోనైనా శత్రువు చేతుల్లోకి వెళ్ళవచ్చుననే విషయాన్ని ఎల్లప్పుడూ దృష్టిలో ఉంచుకోవాలి. అందుకని మనం తప్పనిసరిగా శత్రువును మన పిజిఎ, సంఘటిత శక్తి, సాయుధబలం, ప్రజల చురుకైన భాగస్వామ్యం ద్వారా నాశనం చేయడం కోసం మరింత గొప్ప ప్రయత్నాలు చేయాలి. పార్టీ, పిజిఎ, ఎఆర్‌పిసిలూ జిబిలను తమ వ్యూహాత్మక కర్తవ్యాల కోసం మరింత శక్తివంతంగా ఉపయోగించుకోవాలి. ఈ ప్రజారాజకీయ అధికార అంగాలనూ, జిబిలనూ సంఘటితం చేయాలి. వాటిని గెరిల్లా జోన్ చుట్టూ వున్న ప్రాంతాలకు

విస్తరించాలి. గెరిల్లా బేస్‌లను సంఘటితం చేయడం, విస్తరించడం, ఉన్నత స్థాయిలోని ప్రజారాజకీయ అధికార అంగాలను ఏర్పాటుచేయడం, స్థావర ప్రాంతాలను స్థాపించడం ద్వారా మన ప్రజాయుద్ధంలో ఒక గుణాత్మకమైన ముందడుగు తీసుకురావడం కోసం గెరిల్లా యుద్ధాన్ని చలన యుద్ధంగా, పిజిఎను పిఎల్‌ఎగా మార్చడం అనేది ఒక అత్యంత అవసరమైన షరతు. సంఘటితం చేయడం, విస్తరించడం నిరంతరం కొనసాగాలి. అప్పుడు మాత్రమే ప్రాంతాలవారీగా అధికారాన్ని పట్టుకునే మార్గమే వారి విముక్తికి మార్గం అని మనం ప్రజలకు చూపించగలం. ఈ క్రమంలోనే ఏరియా, జిల్లా స్థాయిలోని రాజకీయ అధికారం మొత్తం స్పెషల్ జోన్‌కంతకూ విస్తరిస్తుంది. స్పెషల్ జోన్ స్థాయిలో బేస్ ఏరియాలను స్థాపించినపుడు పార్టీ, ప్రజాసైన్యం తమ బేస్‌లుగా వాటిని నిజమైన అర్థంలో వ్యూహాత్మక కర్తవ్యాల కోసం ఉపయోగించుకోగలం. తద్వారా విప్లవ పరిస్థితిలో మార్పు తీసుకుని వచ్చి ప్రజాయుద్ధంలో ప్రజారాశుల పాత్రనూ శత్రువుకూ, మనకూ మధ్య బలగాల సంతులనాన్నీ బ్రహ్మాండంగా మెరుగుపరచేందుకు మనం పునాది వేయగలం. కానీ ఈ వ్యూహాత్మక లక్ష్యాన్ని సాధించేందుకు మనం ధైర్యంగా, అత్యంత క్రమబద్ధతతో బేస్ ఏరియాల నిర్మాణ కర్తవ్యాన్ని పరిపూర్తిచేయాలి.

స్థావర ప్రాంతాల స్థాపనా, మన ప్రయత్నాలూ ఈక్రింది వాటిలో మనం సాధించే విజయాలపై ఆధారపడి వుంటుంది. అవి: రాజకీయపరిధిలో ప్రజారాశుల చురుకైన పాత్రను మెరుగుపరచడం, మన నిర్మాణ బలాన్ని పెంచుకోవడం, శత్రుదాడిని ఓడించడం, శత్రుబలగాలను నాశనంచేసి ఆయుధాలను స్వాధీనం చేసుకోవడం కోసం మన స్ట్రైకింగ్ సామర్థ్యాన్ని మెరుగుపరచుకోవడం, పిజిఎను బలోపేతం చేసి దానిని పిఎల్‌ఎగా రూపొందించడం, గెరిల్లా యుద్ధాన్ని చలన యుద్ధంగా మార్చడం, గెరిల్లాయుద్ధ ప్రాంతాలను విస్తరించడం, శత్రువు అధికారాన్ని కూలగొట్టి ప్రజా అధికారాన్ని స్థాపించి, సంఘటితం చేయడం, పక్కనే వున్న గెరిల్లాజోన్ ఏరియాలలో ప్రజాయుద్ధాన్ని పురోగమింపజేయడంలో విజయం సాధించడం పైనా - యుద్ధ ఎత్తుగడలనూ రాజకీయ ఎత్తుగడలనూ, ప్రజాసంఘాలనూ సమన్వయం చేయడం ద్వారా మొత్తంగా దేశమంతా ప్రజాయుద్ధాన్ని అభివృద్ధి చేయడంపైనా ఆధారపడివున్నాయి. ఈ కర్తవ్యాలను మనం చైతన్యవంతమైన ప్రయత్నాల ద్వారా, అత్యంత దృఢదీక్ష ద్వారా ముందుకు తీసుకుపోవాల్సి వుంది.

### పిజిఎను పిఎల్ఎగా రూపొందించడంలో అధిగమించవలసినలోపాలు:

ఎత్తుగడల ఎదురుదాడి చర్యలనూ, పిజిఎ బలగాలనూ బలోపేతంచేసి విస్తరించడం, నూతన మిలిటరీ ఫార్మేషన్లను ముందుకు తెచ్చి వాటికి శక్తివంతమైన కంబాట్ బలగాలుగా శిక్షణనివ్వడం, ఆ విధంగా మొత్తంగా గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేయడం. వీటన్నింటినీ విజయవంతంగా చేయడం కోసం మనం ఈ క్రింది లోపాలను అధిగమించాల్సి వుంది:

**1. ప్రజలను సాయుధం చేసి వారిని ప్రజాయుద్ధంలో నిమగ్నమయ్యేలా చేయడం:**

కొనసాగుతున్న ప్రజాయుద్ధంలో సాయుధప్రజానీకం యొక్క చురుకైన పాత్ర కొన్ని ప్రాంతాల్లో నామమాత్రంగా వుంది. అందువలన ప్రజలను సాయుధం చేసి వారిని అసంఖ్యాకంగా ప్రజాయుద్ధంలో భాగం పంచుకునేలా చేయడానికి మనం అత్యంత శ్రద్ధ పెట్టాలి. ప్రజాయుద్ధానికి పునాది ప్రజామిలీషియా. విశాలమైన మిలీషియా నెట్‌వర్క్ లేకుండా శత్రువును చురుగ్గా ప్రతిఘటించడం, వాడిని వేధించి నిరంతరం ఎంగేజ్ చేయడం, శత్రు కదలికల గురించి ఇంటెలిజెన్స్‌ను సేకరించడం, స్థానిక వర్గ శత్రువులనూ, పోలీసు ఇన్‌ఫార్మర్లనూ శిక్షించడం, పిజిఎ ప్రధాన, సెకండరీ బలగాలలోకి రిక్రూట్ చేసుకోవడం - ఇవేవీ సాధ్యం కావు. ప్రజామిలీషియా పునాది బలగాన్ని నిర్మించకుండా పిజిఎను పిఎల్ఎగా రూపొందించడం సాధ్యం కాదు. అందువలన మన యుద్ధాన్ని ఉన్నత దశకు తీసుకోవడం కోసం మన అన్ని పోరాట ప్రాంతాలలో మిలీషియా యూనిట్ల నిర్మాణంపై తప్పనిసరిగా కేంద్రీకరించాలి.

**2. తగినన్ని సన్నాహాలు, ఇంటెలిజెన్స్‌ను పోగుచేయడం:**

ఏ మిలిటరీ చర్య లేదా కాంపెయిన్ విజయానికైనా సన్నాహాలు, ప్లానింగ్ చాలా కీలకమైనవి. ఈ అంశంలోని బలహీనత మన యుద్ధాన్ని ముందుకు తీసుకుపోవడంలో ఇంకా అవరోధంగానే ఉంది. వీటిని అత్యంత రహస్యంగా చేయాలి. సన్నాహాలను శక్తివంతంగా పూర్తి చేయడంలో తప్పనిసరిగా నిర్దిష్టమైన పనివిభజన ఉండాలి. ఇచ్చిన సమయంలో పూర్తి కావాలి. రెక్కీలు నిర్వహించడం, శత్రుబలగాల కదలికలూ, బలహీనతలకూ సంబంధించిన సమాచారాన్ని పోగుచేయడం, ఇంకా వివిధ పార్టీకమిటీలు పోగుచేసిన ఇతర ఇంటెలిజెన్స్ రిపోర్టులు సేకరించడం, కంబాట్ బలగాల మానసిక శారీరక సంసిద్ధత - ఇవన్నీ మన మిలిటరీ చర్యలలో, కాంపెయిన్లలో అత్యంత ప్రముఖ

పాత్రను పోషిస్తాయి. సేకరించిన సమాచారంపై ఆధారపడి ఎప్పటికప్పుడు మన సన్నాహాల్లో అవసరమైన మార్పులు చేసుకోవడం ద్వారా మనం మన చేతుల్లో చొరవను ఉంచుకోగలం, శత్రుబలగాలపై ఆకస్మికదాడులు చేయగలం.

### 3. శత్రువును నిలవరించడానికి నూతన టెక్నిక్కులను అభివృద్ధిచేయడం:

మన బలగాలకు వ్యతిరేకంగా ఆపరేషన్లు నిర్వహించడంలో శత్రువు తన టెక్నిక్కులను ఎడతెగకుండా మారుస్తూ ఉంటాడు. ఫార్మేషన్లను నిరంతరం మారుస్తూ, ఫోర్టిఫైడ్ స్టేషన్లూ, క్యాంపులలో ఉంటున్నాడు. వాడు అత్యంత ఆధునికమైన సాధన సామగ్రినీ, టెక్నాలజీనీ ఉపయోగిస్తున్నాడు. దానిని ఎక్కడికి కావాలనుకుంటే అక్కడికి మార్చుకోగలిగే స్థితిలో ఉన్నాడు. ఈ మధ్య హెలికాప్టర్లను వినియోగించడం కూడా ఎక్కువయింది.

మరోవైపు శత్రుబలగాలను ఎదుర్కోవడంలో, రెయిడ్లూ, అంబుష్‌లూ నిర్వహించడంలో, ఫార్మేషన్లలో మనం ఇంకా పాత పద్ధతులూ, టెక్నిక్కులకే అంటిపెట్టుకుని వున్నాం. అందువలన ఈ కాలంలో మనం అనేక రెయిడ్లూ, అంబుష్‌లూ చేసినప్పటికీ అనుకున్న ఫలితాలను సాధించలేకపోయాం. అదేవిధంగా శత్రువు ఫోర్టిఫికేషన్లను అధ్యయనం చేయడం, అవసరమైన సమాచారాన్ని సేకరించడం కూడా ప్రస్తుత పరిస్థితిలో చాలా ముఖ్యమైన విషయం. ఫోర్టిఫికేషన్లను బద్దలు కొట్టడంలో మనం ఇంతవరకూ విజయం సాధించలేదు. అందువల్లనే శత్రుబలగాలు గెరిల్లా జోన్లలోనూ, జిబిల చుట్టూ మకాం వేస్తున్నాయి. ఫోర్టిఫికేషన్లను బద్దలుకొట్టే మార్గాన్ని కనిపెట్టి శత్రువును నాశనం చేయాల్సివుంది.

మనం వాస్తవపరిస్థితులకు తరచుగా సరిపడని పాత సాధన సామగ్రినే ఫీల్డ్‌లో ఉపయోగిస్తున్నాం. ఈ రంగంలో శత్రువుకూ, మన బలగాలకూ మధ్య వున్న భేదం నిస్సందేహంగా చాలా కాలం పాటే నిలుస్తుంది. ఈ వాస్తవాన్ని అలాగుంచి, మనకు అందుబాటులో ఉన్న సాధన సామగ్రినీ, టెక్నాలజీనీ మనం నైపుణ్యంతో, శక్తివంతంగా ఉపయోగించే ప్రయత్నం చేయాలి. మెరుగైన సాధన సామగ్రినీ, పరికరాలనూ ఉపయోగించడంపై శ్రద్ధపెడితే వాటిని మనం విస్తారంగా ఉపయోగించుకోగలం. కమ్యూనికేషన్ సామగ్రిని ఉపయోగించేటపుడు తప్పనిసరిగా కోడ్‌ను ఉపయోగించాలి. ఈ పరికరాలను నైపుణ్యంతో ఉపయోగించడంకోసం అవసరమైన శిక్షణను మనం మన బలగాలకు ఇవ్వాలి.

## 4. కంబాట్‌పై కేంద్రీకరించడం:

క్యాంపులూ, సమావేశాల సమయంలో మనం ప్రధాన కంబాట్ బలగాలను ప్రొటెక్షన్ విధులకు చాలా తరచుగా ఉపయోగిస్తూ ఉంటాం. సెకండరీ బలగాలు కూడా దీర్ఘకాలంపాటు నాన్-కంబాట్ పనిలోనే నిమగ్నమై ఉంటాయి. ముందు చెప్పినట్లుగా అనేక రాష్ట్రాలలో పునాది బలగం బలహీనంగా ఉంది. యుద్ధాన్ని పురోగమింపచేయడంపై ఇవన్నీ ప్రతికూల ప్రభావాన్ని కలిగి వుంటాయి. పిజిఎలోని ప్రధానబలగాలు శత్రుబలగాలను ఎంగేజ్ చేయడమనే ప్రధాన కర్తవ్యం నుంచి పక్కకు పోకుండా పార్టీకమిటీలు ఖచ్చితం చేయాలి. పునాది బలగాలు ఎడతెగకుండా శత్రుబలగాలను వేధిస్తూ ఉండాలి. పరిస్థితి ఆటులో ఉన్నా పోటులో ఉన్నా మన బలగాలు మాత్రం శత్రువును ఏదో ఒక విధంగా ఎంగేజ్ చేస్తూ ఉండాలి. అననుకూల పరిస్థితుల్లో కూడా మనం చిన్నపాటి చర్యలను చేపట్టే ప్రయత్నం చేయాలి. మన కదలికల గురించి అత్యంత రహస్యాన్ని పాటించాలి. కంబాట్ బలగాలను ఇతర పనులనుండి విడుదల చేయకుండా శత్రుబలగాలను విధ్వంసం చేయడం లేదా వేధించడాన్ని చేపట్టడం, వాడి సరఫరాలకు అంతరాయం కలిగించడం, రోడ్లూ, కమ్యూనికేషన్లను, బహుళజాతి సంస్థలూ, దళారీ నిరంకుశ బూర్జువాలూ తదితరుల ఆస్తులను నాశనం చేయడం, చుట్టుముట్టి వున్న ప్రాంతాలలో శత్రు దాడిని నిలవరించడం ద్వారా మన కాంపులూ, సమావేశాలకూ శక్తివంతంగా రక్షణను ఇవ్వడం - ఇవేవీ సాధ్యంకాదు. మన పరిమిత బలగాలతోనే దీనిని సాధించడంకోసం మనం క్యాంపులనూ, సమావేశాలనూ తగ్గించుకోవాలి. మరీ అవసరమైనప్పుడు మాత్రమే వాటిని నిర్వహించాలి. చలనంలో ఉన్నప్పుడు కూడా మనం సమావేశాలను తప్పనిసరిగా నిర్వహించాలి. మనం మన పిజిఎ బలగాల రాజకీయ చైతన్యాన్నీ, పోరాట సామర్థ్యాన్నీ, మానసిక సంసిద్ధతనూ పెంచాల్సివుంది, శత్రుబలగాలతో నిరంతర ఎంగేజ్‌మెంట్ ద్వారా వారిని కాకలు తీరేలా చేయాలి.

## 5. ఉన్నత ఫార్మేషన్ల దిశగా పురోగమనం:

ఉన్నత ఫార్మేషన్ రూపం రాకుండా, శత్రుబలగాలకు తీవ్ర నష్టం కలిగించడం, జిబిలను పటిష్టం చేసి వాటిని రక్షించుకోవడం, గెరిల్లా యుద్ధాన్ని ఉన్నతదశకు తీసుకుపోవడం సాధ్యంకాదు. పిజిఎను బలోపేతం చేయకుండా యుద్ధరంగాన్ని విస్తరించడం, మొత్తంగా యుద్ధంలో ఒక గుణాత్మకమైన ముందడుగును తీసుకురావడం సాధ్యంకాదు. అందువలన మనం యువతను పెద్ద ఎత్తున రిక్రూట్ చేసుకోవాలి. ఉన్నత ఫార్మేషన్ ఏర్పాటును

త్వరితం చేయాలి. ఈ బలగాలకు రాజకీయ, మిలిటరీ శిక్షణనివ్వాలి. ఇంకా వారిని శత్రు బలగాలకు వ్యతిరేకంగా ఎంగేజ్ చేయాలి. ఈ క్రమంలో మాత్రమే మనం పిజిఎను పిఎల్ఎగా రూపొందించగలం.

ముగింపుగా, కాంగ్రెస్ తదనంతరకాలంలో పిజిఎను బలోపేతం చేసి విస్తరించడం, శత్రువును ఎదుర్కొని, డికెలో స్థావర ప్రాంత స్థాపన వైపుగా పురోగమించడం ద్వారా మిలిటరీ రంగంలో మనం కొన్ని విజయాలను సాధించాం. ఎన్టిలో వెనకపట్టు స్థితిని ఎదుర్కొన్నప్పటికీ మన ప్రతిఘటన కొత్త ప్రాంతాలకు విస్తరించింది. ఈ సమయంలో కొత్త యుద్ధ రంగాలు తెరుచుకున్నాయి.

చివరగా, ఎంసిసిఐ, పీపుల్స్వార్ల విలీనం తర్వాత మన గెరిల్లాయుద్ధం దేశంలో చాలా ప్రాంతాలకు విస్తరించింది. మనం కొన్ని జిబిలను ఏర్పాటుచేశాం, ఇంకా కొన్నింటికోసం పునాదులు వేశాం. అయినప్పటికీ మిలిటరీ రంగంలో తీవ్రమైన బలహీనతలు ఇంకా కొనసాగుతున్నాయి. నాయకత్వం, కేడర్లోని ఒక గణనీయమైన సెక్షన్లో మిలిటరీ రంగంలో పనిచేసే మానసిక సంసిద్ధత లేదు. మిలిటరీ రంగంలో కాకుండా ఇతరరంగాలలో పనిచేస్తున్న కామ్రేడ్స్ శత్రువు ఎత్తుగడలను అధ్యయనం చేయడంలో ఆసక్తి కనపరచడం లేదు లేదా శ్రద్ధ చూపడం లేదు, కౌంటర్ ఎత్తుగడలను కనిపెట్టడం లేదు. మిలిటరీ అవసరాలను పరిపూర్తి చేయడానికీ, ప్రజామిలీషియాను సాయుధం చేయడానికీ అందుబాటులో ఉన్న వనరులను అన్వేషించడానికీ, ఉపయోగించుకోవడానికీ అవసరమైన శ్రద్ధపెట్టడం లేదు. యుద్ధం యొక్క కొన్ని ప్రత్యేక అవసరాలకు కనీసం పరిమితంగానైనా బలగాలను కేటాయించడంలో తీవ్రమైన లోపం కూడా ఉంది.

## ప్రజాయుద్ధంలో ప్రజల పాత్రను మెరుగుపరచడం

9వ కాంగ్రెస్ ప్రజారాశులలో మన పనిని జనరల్గానూ, వివిధసెక్షన్లలో ప్రత్యేకంగానూ స్వయం విమర్శనాత్మకంగా అంచనా వేసింది. మన ప్రజాసంఘాలలోని, ప్రజా ఉద్యమాలలోని బలహీనతలను గురించీ, వీటిని అధిగమించడం గురించీ, కొనసాగుతున్న ప్రజాయుద్ధంలో విశాల ప్రజానీకాన్ని భాగస్వాములను చేయడం గురించీ చర్చించింది. ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని మనం అవలంబించవలసిన పోరాటరూపాలను గురించీ, నిర్మాణ రూపాలను గురించీ మార్గదర్శకసూత్రాలను కూడా అందించింది.

9వ కాంగ్రెస్ తీసిన పాఠాలపై ఆధారపడి 9వ కాంగ్రెస్ అనంతర కాలంలో మనం విప్లవంలో విశాల ప్రజారాశులను సన్నద్ధం చేసి వారిని పాల్గొనేలా చేయడంలో, మరింత శక్తివంతమైన ప్రజాసంఘాలనూ, ప్రజాఉద్యమాలనూ నిర్మించడంలో ఉన్న బలహీనతలను అధిగమించడంలో చెప్పుకోదగిన ప్రయత్నాలు చేశాం. ఫలితంగా వివిధ రాష్ట్రాలలో ప్రజలలో మన పనిలో మొత్తంమీద మెరుగుదల ఉంది. స్థానిక స్థాయిలో రహస్య నిర్మాణంపై ప్రధానంగా దృష్టిపెట్టి వివిధ సెక్షన్లకు చెందిన ప్రజలలో రహస్య, సెమీ-లీగల్, లీగల్ ప్రజాసంఘాలు ఏర్పడ్డాయి. బహిరంగ నిర్మాణాల్లో ఎక్కువ భాగం వివిధ పేర్లకింద ఉన్నత స్థాయిలో ఏర్పడ్డాయి.

ఈ మొత్తం ప్రజాసంఘాల సాధారణ ధోరణి (ఓరియంటేషన్) ఏమిటంటే విశాల ప్రజానీకాన్ని విశాల ప్రాతిపదిక రాజకీయ ఉద్యమాలలోకి సంఘటితపరచడం, ఆవిధంగా వివిధ పద్ధతుల ద్వారా ప్రజాఉద్యమాలను కొనసాగుతున్న ప్రజాయుద్ధంతో జత చేయడం. మనం విషయాధార(issue-based) సంఘటనలను అఖిల భారతస్థాయిలో, రాష్ట్ర, స్థానిక స్థాయిలలో ఇతర పోరాట శక్తులతో కలిసి ఏర్పాటుచేశాం. ఈ విశాల ఐక్య సంఘటన ద్వారా మనం వివిధ ప్రజాస్వామిక సంఘాలనూ, స్వతంత్ర వ్యక్తులనూ కదిలించాం. వివిధ రూపాలలో రాజకీయ ప్రచారాన్ని కూడా నిర్వహించాం.

కాంగ్రెస్ అయిన వెంటనే, చారిత్రక కాంగ్రెస్ ముగింపును ఎత్తిపడుతూ కొల్‌కతాలో జరిగిన బ్రహ్మాండమైన ర్యాలీతో మన రాజకీయ ప్రచారం ప్రారంభమయింది. దీన్ని అనుసరిస్తూ 2001లో అఖిల భారతస్థాయిలో అనేక సామ్రాజ్యవాద వ్యతిరేక సంఘటనలను ఒకచోటికి చేర్చిన సామ్రాజ్యవాద వ్యతిరేక ఫోరం ఏర్పాటయింది. సిపిపి, టికెపి/ఎంఎల్ ఇంకా ఇతరులు ప్రారంభించిన ప్రజాపోరాటాల అంతర్జాతీయ ఫోరంలో మనం కూడా చేరాం. ఈ ఫోరం యూరప్‌లోనే కాకుండా భారతదేశంలో కూడా కార్యకలాపాలను చేపట్టింది. సిపిఎన్(మావోయిస్టు), ఎంసిసిఐలతోపాటు మనం కూడా చొరవతో భారత విస్తరణవాదానికి వ్యతిరేకంగా ప్రజాఉద్యమాన్ని నిర్మించడం కోసం కంపోజా(CCOMPOSA) ఏర్పాటుచేశాం. నేపాల్, భారతదేశాలలో కొనసాగుతున్న ప్రజాయుద్ధాలకు మద్దతుగా అది కాంపెయిన్లు సాగించింది. నేపాల్ భారతదేశాల్లో బ్రహ్మాండమైన క్రూర మిలిటరీ దాడికి వ్యతిరేకంగా విశాల ప్రచారాన్ని నిర్వహించింది.

2001లో అఫ్ఘనిస్తాన్, 2003లో ఇరాక్‌లపై అమెరికా సామ్రాజ్యవాద దురాక్రమణకు వ్యతిరేకంగా మనం ఒక విశాలమైన రాజకీయ కాంపెయిన్‌ను చేపట్టి ప్రజలను కదిలించాం.

డికె, ఎపి, ఎఓబి వంటి కొన్ని రాష్ట్రాలలో ఈ కార్యక్రమాలను స్థానిక స్థాయిలో చురుకుగా తీసుకున్నప్పటికీ, అఖిల భారత కార్యక్రమాలు మాత్రం అంతంత మాత్రంగా జరిగాయి. గుజరాత్‌లో ముస్లింలపై మూకుమ్మడి హత్యాకాండ జరిగినపుడు హిందూ ఫాసిస్టులైన బిజెపి-ఆర్ఎస్ఎస్-విహెచ్‌పి-భజరంగ్‌దళ్-శివసేనల కూటమిపై కట్టుదిట్టమైన కాంపెయిన్‌ను తీసుకోలేకపోయాం.

2003లో ఆసియా సోషల్ ఫోరం హైదరాబాద్‌లో కాన్ఫరెన్స్ నిర్వహించినపుడు, ప్రస్తుత సామ్రాజ్యవాద వ్యవస్థలోనే మరో ప్రపంచం అనే దాని నినాదంలోని బోలుతనాన్నీ, సామ్రాజ్యవాద వ్యతిరేక విప్లవపోరాటాన్నించి ప్రజల్ని పక్కకు మళ్ళించే దాని ఉద్దేశ్యాన్నీ ఎండగడుతూ మనం వివిధ సంఘాలను కదిలించి నిరసన ప్రదర్శనలు నిర్వహించాం. అదేవిధంగా 2004 ప్రారంభంలో మనం ప్రపంచ సోషల్ ఫోరంకు వ్యతిరేకంగా వందలాది ఇతర ప్రజాస్వామిక, సామ్రాజ్యవాద వ్యతిరేక ఆర్గనైజేషన్లతో, స్వతంత్రవ్యక్తులతో మన శక్తులను కలిపి సైద్ధాంతికంగా, రాజకీయంగా, కార్యక్రమాలపరంగా దానిని ఎండగట్టి, ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాదం అణచివేస్తున్న ప్రజల ముందున్న నిజమైన ప్రత్యామ్నాయాన్ని గురించి విస్తృతమైన ప్రచారాన్ని నిర్వహించాం. మన రాజకీయ ప్రచారం ప్రజాస్వామిక శక్తులపై అనుకూల ప్రభావాన్ని కలిగించింది. సోషల్‌డెమోక్రటిక్/రివిజనిస్ట్, పోస్ట్-మోడ్రనిస్ట్ ఎన్‌జిఓ ఆర్గనైజేషన్లను ఎండగట్టింది.

డికెలో రాజ్యనిర్బంధం, ప్రత్యేక బస్తర్ కోసం డిమాండ్, చార్‌గాం, రావ్‌ఘాట్‌లలో ఇనుప ఖనిజ గనుల గురించీ, ఇరాక్ ప్రజల న్యాయపోరాటానికి మద్దతుగా, సామ్రాజ్యవాద వ్యతిరేక దినాలతోపాటు జులై 28, మార్చి8 మొదలగు వాటిని పాటిస్తూ - ఇటువంటి రాజకీయ విషయాలపై ర్యాలీలు నిర్వహించారు. ఫిబ్రవరి 10న భూంకాల్ దివస్‌ను ప్రత్యేకంగా జరుపుకున్నారు. జనతనసర్కార్ ప్రాముఖ్యాన్ని ప్రజలలోకి విస్తృతంగా తీసుకువెళ్ళారు. బీడీ ఆకు, వెదురు ధరల్లో పెరుగుదల, మరికొద్ది ఇతర విషయాలపై మినహాయించి ప్రజల పాక్షిక డిమాండ్లను పెద్ద ఎత్తున తీసుకోలేదు.

ఎఓబిలో రాజ్యనిర్బంధం, పోటా, ప్రభుత్వ ఎల్‌పిజి విధానాలు, జబ్బులవల్ల సంభవిస్తున్న మరణాలు, అఫ్ఘనిస్తాన్, ఇరాక్‌లపై అమెరికా దురాక్రమణ, ప్రపంచ సోషల్ ఫోరం, అటవీ చట్టాలు, సామ్రాజ్యవాద సంస్కృతి, టూరిజం, కరువు వంటి వాటికి వ్యతిరేకంగా, వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలకోసం మొదలైన విషయాలపై గ్రామ, మండల, బ్లాక్, జిల్లా స్థాయిల నుండి వేలాదిమంది ఆదివాసీలు ర్యాలీలలో

సంఘటితమయ్యారు. భూ ఆక్రమణ పోరాటాలు, కరవు దాడులను కూడా చేపట్టాం.

ఉత్తర తెలంగాణాలో 1/70 అమలుకోసం, ఆదిలాబాద్ ఐటిడిఎలో అవినీతికి వ్యతిరేకంగా, నిజామాబాద్, కరీంనగర్‌లలో కరువుకు వ్యతిరేకంగా, భూపోరాటాలు, ప్రైవేటైజేషన్‌కూ, పోటాకూ, అమెరికా సామ్రాజ్యవాద యుద్ధోన్మాదానికీ వ్యతిరేకంగా, ఇంకా ప్రజల అనేక సమస్యలపై వేలాదిమంది ప్రజలతో ర్యాలీలు నిర్వహించాం. అమరుల అంత్యక్రియల ఊరేగింపులలో, అమరవీరుల సంస్మరణ దినం రోజున వేలాదిమంది కదిలారు. సింగరేణి కాలరీలలో వేజ్‌బోర్డు ఒప్పందం, చనిపోయిన కార్మికులపై ఆధారపడి ఉన్నవారికి ఉద్యోగాలు, పనిభారానికి వ్యతిరేకంగా - ఈ డిమాండ్లపై మూడు విజయవంతమైన కార్మికుల సమ్మెలను నిర్వహించాం. ప్రభుత్వ ఎల్‌పిజి పాలసీలకు వ్యతిరేకంగా సెమినార్లు నిర్వహించాం.

ఆంధ్రప్రదేశ్‌లో ఎల్‌పిజి విధానాలు, అఫ్ఘనిస్తాన్, ఇరాక్‌లపై అమెరికా సామ్రాజ్యవాద దురాక్రమణ, బూటకపు ఎన్‌కౌంటర్లు, ప్రజల ప్రజాస్వామిక హక్కులను అణగదొక్కడం, కరువు - వీటన్నింటికీ వ్యతిరేకంగా, మద్యంపై నిషేధంకోసం, నల్లమల రీజియన్‌లోని ఆదివాసుల ఉత్పత్తులపై ధరల పెంపుదలకోసం, ఇంకా అనేక రైతాంగ సమస్యలపై ర్యాలీలు, పోరాటాలు జరిగాయి. భూ ఆక్రమణ పోరాటాలు, అక్రమవడ్డీ వ్యాపారుల వ్యతిరేక పోరాటాలను చేపట్టాం. కరువుకు వ్యతిరేకంగా ప్రత్యేక కాంపెయిన్ తీసుకున్నాం. గుంటూరులో 10కి పైగా కరువుదాడులు, ఇతరజిల్లాలలో 25 దాడులు జరిగాయి. వేలాదిమంది ప్రజలు కదిలారు. అమరవీరుల సంస్మరణ వారం సందర్భంగా బ్రహ్మాండమైన ర్యాలీలు నిర్వహించారు. అమరుల అంత్యక్రియల ఊరేగింపుల్లో వేలాదిమంది కదిలారు.

ఈ కాలంలో ఎపిలోని మూడుజోన్లలోనూ ప్రజాఉద్యమాలకు సంబంధించి మనం చాలా సుసంపన్నమైన అనుభవాన్ని పొందాం. మనపార్టీతో సంబంధం ఉందనే అనుమానంతో శత్రువు ప్రజాఉద్యమాలపై భారీయెత్తున దాడులకు దిగాడు. విరసం వంటి బహిరంగ విప్లవ ప్రజాసంఘాలు మొదటగా ఎన్‌టిలోనూ, ఆ తర్వాత దక్షిణ తెలంగాణా, ఎపిలోని ఇతర భాగాల్లోనూ మొదటగా టార్గెట్లయ్యాయి. ఇతర శక్తులను కలుపుకుని విశాల సంఘటనలుగా ఏర్పాటైనవి కూడా దాడులకు గురయ్యాయి, వారి నాయకుల్ని అరెస్టుచేసి వేధించారు. పార్టీపై నిషేధం ఉండటంతో ప్రజాసంఘాలనూ, నాయకులనూ నిషేధించిన పార్టీకి రహస్యంగా పని చేస్తున్నారనో లేదా పార్టీతో సంబంధాలున్నాయనో ఆరోపణలతో ఎత్తుకుపోయారు. వారితో బలవంతంగా ప్రజాసంఘాల నుంచి రాజీనామా చేయించి,

పోలీస్ స్టేషన్లలో ప్రతిరోజూ రిపోర్టు చేసేలా చేశారు.

ఇంకా ఘోరంగా ప్రజాసంఘాల నాయకులూ, కార్యకర్తలూ రాజ్యం నడిపిస్తున్న సాయుధ గూఢచార గుంపుల నుంచి నిరంతర బెదిరింపులూ, హంతకదాడులనూ ఎదుర్కోవలసి వచ్చింది. ఈ సమయంలోనే పురుషోత్తం, ఆజంఆలీ వంటి పౌరహక్కుల నాయకులు రాజ్య-ప్రాయోజిత(state sponsored) గుండాల చేతిలో హత్యకు గురయ్యారు. ప్రత్యేక ప్రజాస్వామిక తెలంగాణా కోసం పోరాడుతున్న బెల్లి లలిత వంటి కార్యకర్తలు హత్యకు గురయ్యారు. వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటుధరలు, సాగునీరు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా వంటి రైతాంగ సమస్యలపై, నాణ్యత లేని, నకిలీ విత్తనాలనూ, పురుగు మందులనూ, ఎరువులనూ అమ్మే నీతిలేని వ్యాపారస్తుల దోపిడీకి వ్యతిరేకంగా అనేక పోరాటాలు నడిపిన వరంగల్‌లోని రైతుసేవాసమితి వంటి సంఘాల నాయకులను అరెస్టుచేసి, తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని బెదిరింపులు చేశారు. పోలీసుల నిరంతర వేధింపులతో సంఘం పనిచేయకుండా పోయింది. అదేవిధంగా ఎన్‌టి, ఎస్‌టి, ఎఓబిలలో జిల్లాలకు చెందిన అనేకమంది టీచర్లను బెదిరించి, రాజ్యప్రాయోజిత సాయుధ మిలీషియాతో దాడులు చేయించడంతోపాటుగా అనేక కేసులు పెట్టారు.

ఎపిలోని మూడు జోన్‌లలో మనం కరువు సమస్యపై కరువుదాడులతో సహా ప్రజాపోరాటాలను చేపట్టాం. ఇవి ప్రజలపై పెద్దయెత్తున ప్రభావం వేశాయి. కరువు సమస్యపై ఎఓబి, ఎపిలలో అనేక గ్రామస్థాయి సభలు నిర్వహించాం. కరువు ప్రభావిత రైతాంగంకోసం ఒక డిమాండ్ల పత్రంతో బహిరంగర్యాలీలను కూడా నిర్వహించాం. అనేక ప్రదేశాలలో గిట్టుబాటు ధరలకోసం పోరాటాలు జరిగాయి.

2003 మధ్య నుంచీ ఎపిలోని తెదేపా ప్రభుత్వ నయా-ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను కూడగట్టే ప్రయత్నాలు చేశాం. కానీ 2004 ప్రారంభంవరకూ మనం ఎటువంటి ఫలితాన్నీ సాధించలేకపోయాం. మొత్తంమీద వ్యూహాత్మకస్థాయిలో ఎపిలోని మూడుజోన్‌లలో ఇతర ఆర్గనైజేషన్లతో కలిసి సంయుక్తంగా విషయాధార(ఇష్యూబేస్‌డ్) పోరాటాలను చేపట్టడంలో కొంతవరకూ విజయం సాధించాం.

ఈ సమయంలో మనం వివిధపోరాటరూపాలనూ, నిర్మాణ రూపాలనూ అవలంబించే ప్రయత్నం చేశాం. వాటిలో విప్లవ రాజకీయాలను ప్రచారం చేసే అచ్చంగా బహిరంగ సంఘాలూ, మొత్తంగా రహస్య సంఘాలూ, అదేవిధంగా విశాల లీగల్ ప్రజాస్వామిక సంఘాలుగా పనిచేస్తున్నవి లేదా ఇతర పార్టీల లోపలే ఉన్న సంఘాలు, ట్రేడ్ యూనియన్లు,

పెటీ బూర్జువా సంఘాలు, సెక్షనల్ ఉద్యమాలు మొదలైనవి ఉన్నాయి. ఈ అన్ని పద్ధతుల ద్వారా మనం ప్రజలలో పనిచేయడంలో, ప్రజాఉద్యమాల నిర్మాణంలో వైవిద్యమైన అనుభవాలను సంపాదించాం.

### వ్యూహాత్మక ఐక్యసంఘటన:

ఈ కాలంలో మనం ప్రధానంగా డికె, ఎఓబిల్లో ఎన్‌టి, ఎపిల్లోని కొన్ని ప్రాంతాల్లో గ్రామస్థాయి విప్లవ ఐక్యసంఘటనలను ఏర్పాటు చేశాం. డికెలో ఏరియాస్థాయి ఐక్యసంఘటనలు కూడా ఏర్పడ్డాయి. ఇవన్నీ కూడా రహస్యంగా పనిచేసే ప్రజాసంఘాలూ, ఆర్‌పిసిల రూపంలోవి మాత్రమే. రైతాంగ, మహిళా అండర్ గ్రౌండ్ ప్రజాసంఘాలు వివిధవర్గాల వారినీ, ఆయా సెక్షన్లకు చెందిన వారినీ సంఘటితం చేయగలిగారు.

## మన మాస్‌వర్క్, ఐక్యసంఘటన కార్యకలాపాలలో బలహీనతలు:

### 1. మాస్‌వర్క్‌పట్ల నిర్లక్ష్యం లేదా యథాలాప ధోరణి(casual attitude)

మాస్‌వర్క్‌లో బలహీనతల గురించి మనం పదే పదే చేసిన సమీక్షలు అలావుండగా, ప్రజాసంఘాల ఐక్యసంఘటన కార్యకలాపాలపై మరింత శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉన్నప్పటికీ, మాస్‌వర్క్‌ను నిర్లక్ష్యం చేయడం, మాస్‌వర్క్‌కు అవసరమైన స్వీయాత్మక శక్తులను కేటాయించకపోవడం, విశేషంగా అధ్యయనం చేయకపోవడం - ఈ సమస్యలన్నీ ఇంకా అలాగే ఉన్నాయి. వివిధ రంగాలకు బలగాలు కేటాయించక పోవడంవల్లా, నాయకత్వం నుంచి ఆ విషయంపై ప్రత్యేక అధ్యయనం లేకపోవడంవల్లా పెరుగుదల చాలా నెమ్మదిగావుంది, ఇంకా విశేషమైన రాజకీయ ప్రజాఉద్యమాలను లేవనెత్తడానికి గొప్ప అవకాశం(potential) ఉన్న కొన్ని రాష్ట్రాలలో, ఏరియాలలో ఆ అవకాశాన్ని సరిగా ఉపయోగించుకోలేకపోయాం.

సాయుధపోరాటానికీ, సైన్యానికీ ప్రజాపోరాటాలకూ, ప్రజాసంఘాలకూ మధ్య సంబంధాన్ని గురించి కామ్రేడ్ మావో ఈ క్రింద సూత్రీకరించిన దాన్ని మనపార్టీ మార్గదర్శకసూత్రంగా స్వీకరించిందనేదాంట్లో ఎటువంటి సందేహం లేదు.

*“..... యుద్ధం ప్రధాన పోరాటరూపం, సైన్యం ప్రధాన నిర్మాణ రూపం. ప్రజాసంఘం, ప్రజాపోరాటం వంటి ఇతర రూపాలు కూడా చాలా ముఖ్యమైనవే, తప్పనిసరిగా*

*అవసరమైనవే, ఎటువంటి పరిస్థితులలో ఉపేక్షించరానివే. కానీ వాటి ఉద్దేశ్యం యుద్ధానికి సేవ చేయడమే. యుద్ధం హఠాత్తుగా చెలరేగడానికి ముందు, సంఘాలూ పోరాటాలన్నీ యుద్ధ సన్నాహాల్లోనే....”*

అయితే, ఈ మావో ప్రసిద్ధ సూక్తి స్ఫూర్తిని ఇప్పటికీ మనపార్టీ కమిటీలు అర్థం చేసుకోలేదు. ప్రజలను ప్రజాయుద్ధంకోసం సన్నద్ధం చేయడం, వారిని ప్రజారాజకీయ ఉద్యమాలలోకి సంఘటితం చేయడం కోసం తీవ్రప్రయత్నం చేయడం మన ముందున్న తక్షణ కర్తవ్యం. అందుకోసం ఎక్కడైతే ఇంకా చేపట్టలేదో అక్కడ ప్రత్యేక అధ్యయనాన్ని వెంటనే ప్రారంభించాలి. సమర్థులైన పార్టీ ఆర్గనైజర్లను ఈ పనికోసం కేటాయించాలి.

ప్రజలను విప్లవపంథానుండి ప్రక్కకు మళ్ళించేందుకు, సంస్కరణలూ మొదలైనవాటిని ప్రారంభించడం ద్వారా మనలను ప్రజారాశుల నుండి ఏకాకులను చేయడానికి అభివృద్ధి నిరోధక పాలకవర్గాలు ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో ఈ కర్తవ్యం మరింత తక్షణత్వాన్ని సంతరించుకుంది.

### 2. తగిన పోరాట, నిర్మాణ రూపాలను అవలంబించడంలో వైఫల్యం:

పై సమస్యను 9వ కాంగ్రెస్‌లో మనం గుర్తించాం. ఈ మధ్యకాలంలో ఇది కొంతమేరకు పరిష్కారం అయినప్పటికీ, ఇప్పటికీ గణనీయమైన స్థాయిలోనే వుంది. పోరాటరూపాలనూ, నిర్మాణ రూపాలనూ యాంత్రికంగా అన్వయించడానికి ప్రయత్నించే ధోరణి అనేక రూపాల్లో వ్యక్తమవుతోంది. అవి: అదే పాతపోరాట, నిర్మాణ రూపాలను మొండిగా లేదా మూఢంగా - పరిస్థితులు మారివున్నప్పటికీ - కొనసాగించడం. అంటే మారిన పరిస్థితులకు అనుగుణంగా నూతన ఎత్తుగడలను మార్చడంలో వైఫల్యం; రెండు, ఒక రాష్ట్రం లేదా రీజియన్‌లో ప్రబలంగావున్న పోరాట, నిర్మాణరూపాలను మరొక రాష్ట్రం లేదా రీజియన్‌లో, అక్కడి నిర్దిష్ట పరిస్థితులతో సంబంధం లేకుండా యాంత్రికంగా అనుకరించడం.

ఈ బలహీనతలతోపాటు మనం నూతన పరిస్థితులకు అనుకూలంగా మారి - ఎపిలో 2004లోని చర్చల సందర్భంలో చూసినట్లుగా - వాటిని మనకు అనుకూలంగా ఉపయోగించుకోగలం. మారుతున్న పరిస్థితులకూ, పోరాటదశకూ అనుగుణంగా నిర్మాణరూపాలు మారుతుంటాయి. అందువలన వివిధపార్టీ కమిటీలూ, ప్రజాసంఘాల నాయకత్వం మారుతున్న పరిస్థితులకు ఎత్తుగడలను సృజనాత్మకంగా అన్వయించడంలో, ఒక రూపంనుంచి మరో రూపానికి త్వరితంగా మారడంలో నైపుణ్యాన్ని సంపాదించాలి.

ఒక్క రహస్యంగా చేసే పనిలోనే నిమగ్నమైపోయి, అందుబాటులోవున్న లీగల్ అవకాశాలను ఉపయోగించుకోకపోవడం వంటి సమస్యలు సాయుధ పోరాటం ప్రధానంగాఉన్న ప్రాంతాలలోనే ఇప్పటికీ కనిపిస్తుంది. అదే కొన్ని ప్రాంతాలలో పట్టు విడవని లీగల్ పనివిధానం, పద్ధతులూ కనిపిస్తాయి. అందువలన రహస్యపనినీ, లీగల్ పనినీ సమన్వయం చేసే నైపుణ్యాన్నీ, ఎపి, ఎన్‌టి, డికె, బీహార్-ఝార్ఖండ్‌లలో రహస్య, అదేవిధంగా కవర్‌సంఘాలను ఏర్పాటు చేసి, ఇతర రాష్ట్రాలలోని బహిరంగ ప్రజాసంఘాలను వారి అచ్చమైన లీగల్‌పని విధానం నుంచి బయటకు లాగే నైపుణ్యాన్నీ సంపాదించాలి.

ఎపిలోని మూడు జోన్‌లలో మనం పార్టీయేతర బలగాలతో వివిధ విషయాలపై కేంద్రీకరిస్తూ లీగల్ ప్రజాస్వామిక సంఘాలను నడిపించడంలో మంచి అనుభవాన్ని గడించాం. మనవైపునుంచి ఉన్న తీవ్రమైన తప్పిదాలవలన శత్రువు వీటిలో కొన్ని సంఘాలపై దాడులు చేయగలిగాడు. ఈ సంఘాల నాయకత్వంలోని ఎక్కువ భాగం బహిర్గతమయ్యారు, కొంతమంది కామ్రేడ్స్‌ని మనం రహస్యంగా చేసే పనులకోసం విచక్షణారహితంగా వాడుకోవడంతో వారు ఇనాక్టివ్ అయ్యారు. తీవ్రమైన టెక్నికల్ తప్పులు జరుగుతున్నాయి. అవి: ఫ్రాక్షన్ కమిటీల లేదా ఈ సంఘాల నాయకత్వ కామ్రేడ్ల సమావేశాల మినిట్స్‌ను మెయింటైన్ చేయడం, శత్రువు చాలా సులభంగా అర్థం చేసుకునే భాషలో ఉత్తరాలు రాయడం, ఈ సంఘాల నాయకత్వ కామ్రేడ్స్‌కు వెళ్ళే, వారినుంచి వచ్చే ఉత్తరాలు మన అజాగ్రత్తవల్ల పోలీసులచేతిలో పడటం, బహిరంగంగా పనిచేసే కామ్రేడ్స్‌ను మన ఏరియాలలో కలవడం వలన అనేక మంది దళసభ్యులకు వాళ్ళు బహిర్గతం కావడం, మొదలైనవి. కొందరు రెడ్‌హాండెడ్‌గా పట్టుబడటంతో, నిషేధితపార్టీతో వారికున్న సంబంధాలు రుజువై, వారు డిఫెన్సివ్‌గా, ఇనాక్టివ్‌గా అవుతున్నారు.

మనం ఈ అనుభవాల నుండి గుణపాఠాలను తీసుకోవాలి. ఎపి, ఇంకా ఇతర చోట్ల ఈ తప్పులను మళ్ళీ జరగకుండా చూడాలి. దీర్ఘకాల ప్రజాయుద్ధ దీర్ఘకాల పెర్‌స్పెక్టివ్‌తో బహిరంగ, రహస్య పనిని సమన్వయం చేసేందుకు తగిన పద్ధతులను కనిపెట్టాలి. ఎలాంటి షార్ట్‌కట్ పద్ధతైనా లీగల్ ప్రజాస్వామ్య ఉద్యమాల నాశనానికే దారితీస్తుంది.

### 3. ప్రజాసంఘాలలో కార్మికవర్గ వ్యతిరేక ధోరణులు:

పార్టీలో, ఉద్యమంలో 9వ కాంగ్రెస్ గుర్తించిన శ్రామికవర్గ వ్యతిరేక ధోరణులు - స్వీయాత్మకతావాదం, ఉదారవాదం, యాదృచ్ఛికత, ఆర్థికవాదం, సెక్టేరియనిజం, పెత్తందారీతనం, పితృస్వామ్యం. పార్టీమొత్తంగా ఒక దిద్దుబాటు కాంపెయిన్‌ను చేపట్టారు.

కొన్ని రాష్ట్రాలలో గ్రామాలలోని ప్రజానీకం వద్దకు కూడా దీనిని తీసుకువెళ్ళారు.

అయితే, అనేక రాష్ట్రాలలో అదేవిధంగా కేంద్రస్థాయిలో, ఫ్రాక్షన్ కమిటీలూ, బహిరంగ ప్రజాసంఘాల నాయకత్వ కామ్రేడ్స్‌లో మనం దిద్దుబాటు కాంపెయిన్‌ను చేపట్టలేదు. పర్యవసానంగా ప్రజాసంఘాలలో శ్రామికవర్గ వ్యతిరేక ధోరణులు చాలా తీవ్రంగా ఉండిపోయాయి. బూర్జువా వ్యక్తివాదం, అహంభావం, అరాచకధోరణి - 9వ కాంగ్రెస్ ఎత్తిచూపిన ధోరణులన్నింటితోపాటు ఇవికూడా చాలా లోతుగావున్నాయి. ప్రజాసంఘాలలో సభ్యత్వాన్ని విస్తరించనీయకుండా, పార్టీయేతర శక్తులతో విశాల ప్రాతిపదిక సంఘటనలను నిర్మాణం చేయనీయకుండా సెక్టేరియన్‌వైఖరి మనలను అడ్డుకుంటోంది. కొత్త కేడర్ అభివృద్ధికీ, వారి నమ్మకాన్ని గెల్చుకోవడానికీ నాయకత్వంలోని పెత్తందారీ తనం ఒక పెద్దఅడ్డంకిగా తయారయింది. ఆర్థికవాదధోరణిని కొంతవరకు అధిగమించాం.

సెక్టేరియనిజం, పెత్తందారీతనం, వ్యక్తివాదం ఒక్కోసారి ఒకే ప్రజాసంఘంలోని నాయకత్వ కామ్రేడ్స్ మధ్య లేదా వేర్వేరు ప్రజాసంఘాల కామ్రేడ్స్ మధ్య సంబంధాలు పాడవడానికి దారితీస్తున్నాయి. ఇది ప్రజాసంఘాలలోనే ముఠాలు ఏర్పడటానికీ లేదా అభివృద్ధిని ఆటంకపరచడానికీ, ముఠాధోరణులు ఏర్పడడానికీ కూడా దారితీస్తుంది. నాయకత్వ కామ్రేడ్స్‌లోని ఉదారవాదం తీవ్రమైన తప్పులూ, బలహీనతలూ కనిపిస్తున్నపుడు కూడా విమర్శపెట్టనీయకుండా అడ్డుకుంటోంది. కొంతమంది కామ్రేడ్స్‌లో పితృస్వామ్యధోరణి కూడా లోతుగా పాతుకుపోయిఉంది.

ఈ అనారోగ్యకర, కామ్రేడేతర, అప్రజాస్వామికవైఖరి ప్రజాసంఘం అభివృద్ధికీ, బలమైన ప్రజాఉద్యమ నిర్మాణానికీ అడ్డంకిగా తయారవుతుంది. ప్రజాసంఘాలలో దిద్దుబాటు కార్యక్రమాన్ని నిర్వహించడం పార్టీ ముందున్న తక్షణ కర్తవ్యం. దిద్దుబాటు కాంపెయిన్‌ను ప్లాన్ చేసి అమలు చేయడంలో సిసి, రాష్ట్ర పార్టీ నాయకత్వం నుంచి ఉన్న ఉదారవాదమే, భారీ శత్రునిర్బంధంతో పాటుగా ఈ కర్తవ్యం పరిపూర్తి కాకపోవడానికి బాధ్యత వహిస్తుంది.

ప్రజాసంఘాల నాయకత్వంలో లోతుగా పాతుకుపోయిన శ్రామికవర్గ వ్యతిరేక ధోరణులను కేవలం ఎడ్యుకేషన్ ద్వారా మాత్రమే సరిదిద్దడం సాధ్యంకాదు. అందువలన, 9వ కాంగ్రెస్ పిఓఆర్‌లో ఎత్తిచూపినట్లుగా ప్రజాసంఘాల సభ్యులు తమను తాము నిరూపించుకోవడం(assert), నిర్ణయాలను తీసుకోవడాన్నీ, వాటిని అమలుచేయడాన్నీ కొద్దిమంది నాయకులకు వదలివేయడం కాక వాటిలో తామే చురుకైన పాత్రను పోషించడం చేయాలి. సభ్యులా, ప్రజలా నిరంతర విమర్శద్వారా మాత్రమే ప్రజాసంఘాల నాయకులు

తమ బలహీనతలనూ, పెడధోరణులనూ అధిగమించగలరు, వర్గపోరాటాలలో ప్రజలకు నాయకత్వాన్నివ్వగలరు. ప్రజాసంఘాలనాయకులు ప్రజలలోకి లోతుగా చొచ్చుకుపోవాలి. పునాదివర్గాలతో సమైక్యం కావాలి. తమని తాము మార్చుకోవడం కోసం వర్గపోరాటాలలో వ్యక్తిగతంగా భాగస్వాములవ్వాలి.

**4. ఎపిలో రాష్ట్రవ్యాప్త ప్రజాఉద్యమాన్ని నిర్మించడంలో సమస్య:**

ఎపిలోని మూడు జోన్లలో ఈ కొద్దికాలంలోనే ప్రజాసంఘాలు ఆటుపోట్లకు లోనయ్యాయి. పార్టీతో సంబంధాలున్నాయని అనుమానించిన ప్రజాసంఘాలపై శత్రువు చేసిన దాడులు చాలా క్రూరమైనవి. వందలాదిమంది కార్యకర్తలనూ, ప్రజాసంఘాల సభ్యులనూ అరెస్టుచేసి, చిత్రహింసలు పెట్టి ప్రజాసంఘాలనుండి బహిరంగంగా రాజీనామాలు చేసేలా ఒత్తిడికి గురయ్యారు. ప్రజాసంఘాల నాయకులను హత్యచేయడానికీ, వేధించడానికీ ప్రైవేటు సాయుధ గుంపులను ఉపయోగించారు. పెద్దయెత్తున సాగిన ఈ అణచివేత కాంపెయిన్ ఫలితంగా అనేక జిల్లా, స్థానికయూనిట్లు ధ్వంసమై పోయాయి.

అయినప్పటికీ, నిర్మాణాలు వివిధ రూపాల్లో మళ్ళీ తలెత్తాయి, నాశనమయ్యాయి. మళ్ళీ వేరే పతాకం కింద తిరిగి ఏర్పడ్డాయి. ఎపిలో ప్రజాసంఘాల అభివృద్ధి చరిత్ర ఇలాగే వుంటుంది. ఎపిలోని మూడుజోన్లలోని పార్టీ ప్రజాసంఘాలను నాశనం చేసిన ప్రతిసారీ, వాటిని తిరిగి నిర్మాణం చేసి నడిపించే దారులనూ, మార్గాలనూ కనిపెట్టడం కోసం ప్రయత్నాలు చేసింది. రహస్య, బహిరంగ ప్రజాసంఘాలను నిర్మించడంలో వెలలేని అనుభవాన్ని సంపాదించింది.

ఈ కాలంలో పార్టీకి ఎపిలోని మూడు జోన్లలోని ఉద్యమాల మధ్య సమన్వయం చేసే సమస్య చాలా తీవ్రంగా అనుభూతమైంది. ఈ లోపాన్ని అధిగమించడం కోసం, మెరుగైన సమన్వయాన్ని సాధించడంకోసం ఎప్పటికప్పుడు ప్రణాళికలు తయారు చేసినా, సమస్య కొనసాగుతూనేవుంది. ఇది రాష్ట్రవ్యాప్త ప్రజాఉద్యమాన్ని నిర్మించడంపై ప్రత్యక్ష ప్రభావాన్ని కలిగివుంటుంది.

2002లో ఎపిలోని ప్రజాసంఘాలకు మార్గదర్శకత్వాన్నిచ్చేందుకు ఒక సబ్-కమిటీని ఏర్పాటు చేయడం ద్వారా ఈ సమస్యను అధిగమించడానికి కొన్ని ప్రయత్నాలు జరిగాయి. సబ్-కమిటీ మార్గదర్శకత్వం కింద ప్రజాసంఘాల విషయాలను చూస్తున్న ఇద్దరు జిల్లాకమిటీ సభ్యులు 2003లో అమరులవడంతో ఇది సరిగ్గా పనిచేయలేకపోయింది. నిర్బంధం వలన ఐదుగురు సభ్యులను బదిలీ చేయడం ద్వారా ఎపిలో రాష్ట్రకమిటీని చిన్నదిగా చేసిన

తరువాత చివరకు 2003, డిసెంబర్‌లో ఇది(సబ్-కమిటీ) రద్దయిపోయింది. మూడుజోన్ల నుంచీ తీసుకున్న సభ్యులతో ప్రజాసంఘాల సబ్‌కమిటీని పునర్వ్యవస్థీకరించవలసిన అవసరం ఉంది. ఇంతకుముందు వ్యవస్థీకరించిన సబ్‌కమిటీలో ఎన్‌టి ఎస్‌జడ్‌సి నుంచీ ఎఓబి ఎస్‌జడ్‌సి నుంచి సభ్యులు లేరు. ఇది కూడా రాష్ట్రస్థాయిలో ప్రజాఉద్యమాలను సమన్వయం చేయడంలో సమస్యలను సృష్టించింది. ఎపిలోని మూడుజోన్లలో రాజకీయ పరిస్థితులూ, శత్రుఎత్తుగడలూ ఒకేలా ఉండటం వలన కేంద్రీకృత మార్గదర్శకత్వంకింద ప్రజాఉద్యమానికి మార్గదర్శకత్వం చేయడం తప్పనిసరి. ఈ కర్తవ్యానికి సిసి ప్రత్యక్షంగా బాధ్యత వహించాలి.

ప్రజాసంఘాలలో వున్న శ్రామికవర్గ వ్యతిరేకధోరణులూ, బలహీనతలూ, లోపాలను సరిదిద్దడం కోసం, వాటిని రాజకీయ అధికారాన్ని పట్టుకునే వైపుగా తిప్పడానికీ సిసి, ఎస్‌సిలు ఒక కాంపెయిన్‌ను చేపట్టాలి. ప్రజాసంఘాలలో పనిచేసే పార్టీకమిటీలూ, కేడర్‌ను - కొనసాగుతున్న ప్రజాయుద్ధాన్ని పురోగమింప చేయడం కోసం వారి కార్యకలాపాలను ఎలా orient చేసుకోవాలో, ప్రజల పాక్షిక డిమాండ్లపై వారిని(ప్రజలను) ఎలా కదిలించాలో, మరీ ముఖ్యంగా - రాజకీయ విషయాలపై - తీవ్రనిర్బంధ పరిస్థితుల కింద కూడా బహిరంగ, రహస్య పనిని ఎలా సమన్వయం చేయాలో, రాజ్యం దాడులకు వ్యతిరేకంగా ప్రజాప్రతిఘటనను ఎలా పెంచాలో - వీటన్నింటిపై వారికి (సిసి, ఎస్‌సి)ఎడ్యుకేషన్‌నూ, శిక్షణనూ ఇవ్వాలి. ప్రజాసంఘాల కార్యకర్తలకు మిలిటరీ శిక్షణను ఇవ్వాలి. పోలీసులా, గూఢచారిగుంపులా, ఇతర లుంపెన్‌శక్తుల సాయుధదాడులను ప్రతిఘటించడంకోసం వారు సాయుధులవ్వాలి. వారు త్యాగాలకోసం సంసిద్ధులవాలి. ఏ నిజమైన ప్రజారాజకీయ పోరాటం కూడా - ప్రత్యేకించి అది రాజ్యం, రాష్ట్రం అమలు చేసే అణచివేతను ఎదుర్కొంటున్నపుడు - త్యాగాలు లేకుండా సాధ్యం కాదు.

దేశం మొత్తంమీద తెల్లబీభత్సం ఇంకా పెరిగిపోతోంది. మనం మన యావత్‌పార్టీనీ, ప్రజాసంఘాలనూ ఒక శక్తివంతమైన, మిలిటెంట్ ప్రజాఉద్యమాన్ని నిర్మించడం కోసం వివిధపోరాట నిర్మాణ రూపాలను అవలంబించేలా సన్నద్ధం చేయాలి. నూతన ప్రజాస్వామిక విప్లవంలో విశాల ప్రజానీకాన్ని సన్నద్ధం చేయడంలో, కదిలించడంలో చురుకైన పాత్రను పోషించేలా చేయాలి.

# POSITIVE ACHIEVEMENTS AND WEAKNESSES IN BRIEF

According to the review of our practice in the period after the 9th Congress, positive achievements are principal while the negative aspects and weaknesses are secondary. Likewise, if we do not identify the serious weaknesses and shortcomings in the movement, then it will be impossible to rectify these weaknesses. Hence it is very important that we maintain the correct balance between these two aspects and make a sober assessment of what we could have done with the existing subjective forces and in the given concrete conditions in various states and at the central level.

## The Positive Achievements:

### 1. Unity with MCCI and Formation of the Unified Party:

Unity with the MCCI is perhaps the biggest achievement of the Party since the 9th Congress. It signified a qualitative leap in Party building and Army building in India and laid a stronger basis for the forging of a powerful revolutionary united front. Our Party, just like the MCCI, played a principled, positive role in the entire process of merger. The CC, particularly the PB, had to spend quite some time in studying the MCCI documents, conducting unity talks and bilateral discussions on various ideological-political-military-organisational issues, and in preparing the final joint documents for the unified Party.

In the 9th Congress, we took the decision to "*hold talks with the MCC and strive to maintain fraternal relations*". However, we placed the blame for the clashes and the tense situation in Bihar-Jharkhand only on the MCC and did not make proper self-criticism for the mistakes on our part. We stated that the clashes were due to the antagonistic attitude adopted by the MCC and its attacks against the erstwhile PU for over a decade.

After the 9th Congress, starting with the first historic bilateral meeting between the two Parties in August 2001, there was a qualitative change in the relations between the two Parties due to realization from both sides on the urgent need for unity of the two major Maoist Parties of India that have been consistently pursuing armed agrarian revolutionary war in the country for over three decades basing on a correct ideological-political-military-organisational line.

Hence, with the proletarian spirit of achieving principled unity based on MLM, and in the greater interest of the Indian revolution, our Party's high-level delegation, in spite of a serious political difference, boldly decided in the February '03 bilateral meeting to withdraw the 9th Congress's formulation regarding the fundamental contradiction between the CBB and the Indian masses from the common documents of the unified Party. Our CC also approved this decision which reflected its high degree of political maturity. It took another year-and-a-half of bilateral discussions to finalise the common documents and the merger process.

**2. Formation and Development of the PGA:**

Our party gained rich experience in waging guerilla war after the formation of the PGA. The formation, strengthening, and expansion of commissions and commands is an important feature. Carrying out planned, time-bound programmes and involving the entire Party around the principal task such as TCOCs, as a part of intensifying the guerilla war with the perspective of building PLA and establishing Base Areas is a new experience.

There is an increase in the recruitment into all the three wings of PGA. The people's militia, which was quite weak at the time of the 9th Congress, had relatively increased in both numbers and quality. There is regular training to the militia, arming of the militia and involvement of the militia units in all types of activity against the enemy including active armed resistance. In fact, wherever there is considerable growth of the people's militia, besides the Secondary and Main force, and an increase in the

coordinated armed resistance of the Main, Secondary and the Base forces, the enemy had failed to destroy the mass organizations, organs of people's democratic power, and the Party units in those areas. The growth and the active participation of the militia in the ongoing people's war is also an important factor that has contributed to the establishment and consolidation of the organs of people's political power and GB areas.

There is not only quantitative growth in the PGA but also in its quality—in its military fighting skills, training in different types of combat, waging guerilla war in different conditions such as forests, semi-forest, plains, etc., analytical capabilities of the PGA leadership at various levels, coordinated actions and joint operations, and so on.

The period has seen the formation of military commissions at the Central and state levels, as well as operational Military Commands at the sub-zonal/regional and district levels. All the important tactical maneuvers and operations were conducted directly under the leadership of the Commissions and Commands. This had greatly helped in bringing about a qualitative change in the type of military operations, enhanced the awareness of the Party as a whole in military matters, brought uniformity in military sphere in the Party as a whole, imparted politico-military education through classes, training camps and publishing military literature, and, most important of all, direct leadership was given by the Commissions and Commands to the PGA in the tactical maneuvers and operations.

Good experience has been accumulated by the Commissions, Commands and the units of the PGA's three wings in the period after the 9th Congress. We had also understood the war we are waging against the vastly superior Indian state in a better way and also how to wage the war in the concrete conditions prevailing in the country that is characterized by glaring unevenness in socio-economic development and vast differences in the terrain.

### 3. Development of Guerilla Bases with the Perspective of Establishment of Base Areas:

In accordance with the decision of the 9th Congress and basing on the enriched understanding of the concept of guerilla zones, guerilla bases and base areas, we took up planned work in selected strategic areas within the guerilla zones to develop guerilla bases with the perspective of establishing Base Areas. Time-bound targets for completing the preparations were fixed and were fulfilled to a large extent. The development of the guerilla bases and organs of people's democratic power at various levels had reaffirmed the correctness of our political-military line. The armed resistance of the masses and their overall participation in the people's war had enhanced in the course of establishing the guerilla bases.

The post-Congress period had given us rich experience in building the guerilla bases with the perspective of establishing base areas, in building and running the organs of people's democratic political power both at the village level as well as at the "Area" levels and the problems related to these.

The experience is very valuable, as it has trained the Party cadres in preparations, formation and running the people's government at the Village and Area level and to organize the masses against the enemy forces in defense of the people's power.

Guerilla war had further intensified and extended to new areas during this period. In AP, the Nallamala-Guntur forest region was developed into a guerilla zone within the target of two years as decided by the State Conference. Thus guerilla war had expanded to other parts of AP during this period and several tactical counteroffensive operations or campaigns were carried out. This expansion had assisted the ongoing revolutionary movement in NT and AOB.

In BJ, after recognizing the level of the movement of KK-Magadh region as a GZ, we had intensified guerrilla war against the state, with the immediate task of formation of GBs with the perspective of BA.

In BJO, the armed clashes with the class enemies had intensified

and the guerrilla war against the state had grown more intense. Add Gondia-Blg and WB matter A new battle zone is sprouting in the strategic region of Western Ghats in Karnataka. We had also expanded into some new areas in some states.

## Our Weaknesses and Shortcomings:

### 1. Failure in in-time correct assessment of the concrete situation and formulating suitable tactics of NT and AP and preserving our forces:

At the time of the state conference of NT, we assessed that the movement has gone into the defensive. In the past four years there were continuous attempts to revive the movement in NT but we failed in achieving this.

In the CC-2 meeting we assessed that the movement in NT was in the ebb and that it would take a relatively longer period of time for the movement to recover. Basing on this assessment, we evolved specific tactics for implementation in the specific situation in NT. In October 2003, we tried to check further losses by consciously withdrawing a significant section of the comrades belonging to various levels from the Zone and shifting them to other strategic Zones. The enemy's all-round offensive was stepped up continuously but we were not able to effectively counter the tactics of the enemy. Our resistance to the enemy remained weak. Overall, our condition had further deteriorated in NT and we suffered heavy losses of our subjective forces including leadership some cadres during the period after the Congress.

In AP too, we suffered serious losses during this period as a whole. In the guerilla zone of South Telangana, our forces had become numerically weakened when compared to the strength at the time of the state conference. Although the tempo of the resistance is maintained in AP throughout this period, thereby keeping the morale of the cadres and people relatively high, our areas had shrunk and the cadre strength has come down to some extent.

## 2. Shortcomings in Urban Work:

We decided to allot forces for specialization in urban work and prepared the perspective paper on Urban Work by 2002 itself but we did not achieve any significant progress in the urban front. Except in one or two states, there was no concrete planning by the CC and RBs to educate the leading cadres in their concerned states on the urban perspective or to allot forces for specialization in urban work. Thus lack of conscious effort and orientation on the part of the central leadership is a principal weakness in our work in the urban front.

Another serious limitation is the shortage of able and experienced organizers suitable for urban work. The problem of proper coordination and guidance from the Party leadership in the areas of armed struggle to the urban movement is another major hurdle for achieving progress in urban work. In these states due to the problem of imparting regular education and guidance to the urban cadre by the Party leadership and the severe constraints it had been facing in coordinating with the urban units in some of these states, even the few recruits from the urban areas had to be shifted to the rural areas instead of absorbing them into the urban movement in a planned manner.

## 3. Weakness in building political movements and class struggles responding timely to issues:

The overall consciousness to build mass political movements on the major issues of the day has no doubt grown in this period among our Party cadres working in various fronts. However, given the growing favourable political situation in the country and the need for intervention in the political events occurring from time to time, the work in this front is far short of the requirements. **The political tactics should be formulated primarily based on the political situation prevailing in the country as well as in the states at a particular period and asses the correlation of class forces. Basing on that we have to evolve a central political slogan and mobilize the masses around that slogan and isolate the enemy, while primarily continuing the guerrilla**

**warfare in the countryside.** Serious weaknesses continue in identifying the important political and mass issues and responding in time, in correctly analyzing the contradictions within the ruling classes and utilizing them, in tactically intervening in the political developments in the country and internationally, and so on. The Party committees at various levels still lack the necessary political initiative in this aspect.

******

# విలీనానంతర రాజకీయ నిర్మాణ సమీక్ష

రెండు చారిత్రక విప్లవ ప్రవంతులు – ఎం.సి.సి.ఐ., భా.క.పా.(మా-లె)[పీపుల్స్‌వార్] – 2004 సెప్టెంబర్‌లో విలీనమైన తర్వాత సి.పి.ఐ.(మావోయిస్టు) కొత్తగా ఏర్పాటైంది. సి.పి.ఐ.(మావోయిస్టు) ఏర్పడిన రెండు సంవత్సరాల మూడు నెలల కాలం తర్వాత మనం 9వ కాంగ్రెస్-ఐక్యతా కాంగ్రెస్‌ను నిర్వహిస్తున్నాము. ఇది విప్లవ కమ్యూనిస్టు ఉద్యమంలో ఒక చారిత్రక ఘటన.

ఈ రెండు సంవత్సరాల మూడు నెలల కాలంలో మన పార్టీ, పి.ఎల్.జి.ఏ. ప్రజాయుద్ధాన్ని కొత్త ఎత్తులకు తీసుకెళ్లాయి. ఇది విశాల ప్రజారాశులలో కొత్త ఆశలకు, కొత్త ఆకాంక్షలకు ఊపిరి పోశాయి. ఈ క్రమంలో ఇంచుమించుగా 700 మంది సీనియర్ నాయకులు, కేడర్లు తమ ప్రాణాలను త్యాగం చేశారు. మన ప్రియ అమరులకు మనం నివాళులర్పిస్తున్నాం. ఈ కాలాన్ని సమీక్షించేటప్పుడు మనం ఈ గొప్ప అమరుల అసంపూర్ణ కర్తవ్యాన్ని, వారి కలల్ని నెరవేరుస్తామని ప్రతినబూనుదాం.

## అంతర్జాతీయ పరిస్థితి

రెండు పార్టీలు ఐక్యమై సి.పి.ఐ.(మావోయిస్టు) ఏర్పాటు తర్వాత ఈ రెండు సంవత్సరాల్లో అంతర్జాతీయ పరిస్థితి ప్రపంచ విప్లవానికి మరింత సానుకూలంగా మారింది. ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో సంక్షోభం మరింత లోతయ్యింది.

రెండు పార్టీలు ఐక్యమయ్యేనాటికి టెర్రరిజానికి వ్యతిరేకంగా విశ్వవ్యాపిత పోరు పేరుతో అమెరికా సామ్రాజ్యవాదం అర్ధ వలస దేశాలపైనా, పీడిత జాతుల పైనా, ప్రపంచ ప్రజల పైనా ఒక దారుణ యుద్ధాన్ని సాగిస్తూ ఉంది. 9/11 ఘటనలను సాకుగా చూపి అది అమెరికాలో గుడ్డి దేశభక్తిని రెచ్చగొట్టి ఆ దేశ ప్రజలతో సహా అనేక దేశాల ప్రజల ప్రాథమిక హక్కులను కట్టడి చేసింది. ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్ ప్రజలపై ప్రత్యక్షంగానూ, పాలస్తీనా ప్రజలపై తన తైనాతీయైన ఇజ్రాయెల్ జియోనిస్టు పాలకుల ద్వారా క్రూర యుద్ధాన్ని జరుపుతోంది. అది ప్రతి విప్లవకర పార్టీని, జాతి విముక్తి సంస్థలు, ప్రజాస్వామిక సంస్థలు, అమెరికా-వ్యతిరేక ముస్లిం సంస్థలపై తన దాడిని గురిపెట్టింది. నేపాల్‌లోనైతే అది క్రియాశీలంగా జోక్యం చేసుకొని కూలిపోతున్న జ్ఞానేంద్ర పాలనను నిలబెట్టడానికి రాయల్ నేపాల్ సేనకు ఆయుధాలు, శిక్షణనివ్వటమే గాక అక్కడి ప్రజాయుద్ధాన్ని అణచివేయడానికి అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించింది.

అయితే ఈ రెండేళ్లలోని పరిణామాలు అమెరికా సామ్రాజ్యవాదపు దురాక్రమణ, అణచివేత, పెత్తందారీతనం, జోక్యం పెరిగేకొద్దీ ప్రజాప్రతిఘటన కూడా అదే స్థాయిలో పెరుగుతున్న విషయాన్ని తెలియచెబుతున్నాయి. ప్రపంచవ్యాపితంగా సామ్రాజ్యవాద దురాక్రమణ యుద్ధాలకు, మరీముఖ్యంగా అమెరికా యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా పెద్దయెత్తున ప్రజా నిరసన పెల్లుబికింది. **సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రతిఘటనా యుద్ధానికి, మరీ ముఖ్యంగా అమెరికా-వ్యతిరేక ప్రతిఘటనా యుద్ధానికి ఇరాక్ కేంద్రంగా మారింది.** మొత్తం పశ్చిమ ఆసియా అంతటా సామ్రాజ్యవాద

వ్యతిరేక, ముఖ్యంగా అమెరికా వ్యతిరేక ద్వేషం, అసహ్యాలు పెల్లుబుకుతున్నాయి. పాలస్తీనా ప్రజలు ఇజ్రాయెలీ జియోనిస్టు పాలకులకు వ్యతిరేకంగా తీవ్రంగా పోరాడుతూ మొత్తం గ్రామాలను, పట్టణాలలోని పౌర నివాసాలను నాశనం చేసే టెర్రరిస్టు ఎత్తుగడలను ఇజ్రాయెల్ మానుకునేలా చేశారు. ఆఫ్ఘనిస్తాన్‌లో ఐదేళ్ల దురాక్రమణ తర్వాత కూడా అమెరికా సామ్రాజ్యవాదులు, వారి నాటో మిత్రులు అక్కడి ప్రతిఘటనను ఆపలేక పోతున్నారు. స్వతంత్ర కాముకులైన ఇరాకీ ప్రజల వీరోచిత ప్రతిఘటన వల్ల అమెరికా ఇరాన్, సిరియా, ఉత్తర కొరియా తదితర దేశాల్లో దాడి చేసే తమ పథకాల గురించి పునరాలోచనలో పడాల్సి వచ్చింది. ప్రత్యేకించి నవంబర్‌లో అమెరికాలో జరిగిన కాంగ్రెస్ ఎన్నికల్లో బుష్ నేతృత్వం లోని రిపబ్లికన్ పార్టీ చిత్తుగా ఓడిపోవడం వీరోచిత ఇరాకీ ప్రతిఘటన యొక్క ప్రత్యక్ష ఫలితమే.

అమెరికా సామ్రాజ్యవాద నాయకత్వంలోని సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా ప్రజలు తమ సాయుధ పోరాటాన్ని ఉధృతం చేయడమే కాక, ఇతర ఎన్నో మార్గాల్లో తమ కోపాన్ని ప్రదర్శించారు. సుదీర్ఘకాలంగా అమెరికా పెరడు లాగా భావించబడుతోన్న లాటిన్ అమెరికాలో అమెరికా వ్యతిరేక పవనాలు ఉధృతమవుతున్నాయి. ప్రజా మనోభావనలను ఉపయోగించుకొని అమెరికాను వ్యతిరేకిస్తున్నట్లు నటించే కొత్త ప్రభుత్వాలు ఎన్నికైనాయి. ఈ కొత్త ప్రభుత్వాలు సోషల్ డెమోక్రాటిక్ ప్రభుత్వాలే తప్ప మరేమీ కాదు అన్నది నిశ్చయ విషయమే. అమెరికాను వ్యతిరేకిస్తున్న వెనెజులా లోని చావేజ్ ప్రభుత్వం కూడా సోషల్ డెమోక్రటిక్ స్వభావం కలిగిందే. బొలీవియా, బ్రెజిల్, ఈక్వడార్, అర్జెంటీనా, నికరాగువా, హైతీ వంటి ప్రముఖ దేశాల్లోనూ ఇదే కనిపిస్తుంది. పాలస్తీనాలో అమెరికా-వ్యతిరేక పవనం అమెరికా టెర్రరిస్టు సంస్థగా ప్రకటించబడిన హమాస్‌ను అధికారంలోకి తెచ్చింది. మూడవ ప్రపంచ దేశాల ప్రజలు కూడా అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా తిరగబడుతున్నారు. కొన్ని ప్రభుత్వాలు కూడా సామ్రాజ్యవాదపు తాఖీదులను అమలు చేయ నిరాకరిస్తున్నాయి. ఇరాన్, ఉత్తర కొరియాలు అణ్వాయుధ సంబంధిత విషయాల్లో అమెరికాను బహిరంగంగా ధిక్కరించాయి. ఉత్తర కొరియా అయితే అమెరికా బెదిరింపులను లెక్కచేయకుండా ఏకంగా అణ్వాయుధ పరీక్షలే జరిపింది. ఈ పరిణామాలన్నీ విభిన్న సామ్రాజ్యవాద శక్తుల మధ్య వైరుధ్యాలను ముఖ్యంగా అమెరికా, బ్రిటన్‌లకూ, ఇతర సామ్రాజ్యవాద శక్తులకూ మధ్య వైరుధ్యాలను తీవ్రపరిచాయి.

ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాద ఎల్.పి.జి. విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ప్రదర్శనలు పెరుగుతున్నాయి. లక్షలాది కార్మికుల రిట్రెంచ్‌మెంట్‌లకు దారితీస్తున్న ఈ విధానాలకు వ్యతిరేకంగా అనేక సామ్రాజ్యవాద దేశాలలోని కార్మికవర్గం కూడా సమ్మెలు తదితర నిరసన రూపాలతో ముందుకు వస్తోంది.

మరొకవైపు సామ్రాజ్యవాదుల నడుమ అంతర్గత వైరుధ్యాలు పెంపొందుతున్నాయి. ఈ మధ్యకాలంలో ఐరోపా యూనియన్, అమెరికా మధ్య వైరుధ్యాలు పెరిగాయి. దీనికి తోడు ఇంతకు ముందటి తన బలహీనతల నుండి బైటపడి రష్యా ప్రపంచంలో తన పెత్తనాన్ని నిలబెట్టుకోవడానికి పాటుపడుతోంది. చైనా కూడా ప్రపంచంలో ముఖ్యంగా ఆఫ్రికాలో ఒక పోటీదారుగా ముందుకొచ్చింది.

దక్షిణాసియాలో, నేపాల్‌లో 21వ శతాబ్దపు ప్రజాస్వామ్యం పేరిట, పలు పార్టీలు పోటీపడే ప్రజాస్వామ్యం అని చెప్పబడుతున్న దాని పరిధి లోపలనే పనిచేయాలనే వారి నిర్ణయంతో

ప్రజాయుద్ధం తీవ్రంగా పక్కదారి పట్టే ప్రమాదం తలెత్తింది. ఇది ప్రపంచంలోని మావోయిస్టులందరికీ తీవ్ర ఆందోళన కలిగించే విషయం. మావోయిస్టు సిద్ధాంతాన్ని, వ్యూహాన్ని, కమ్యూనిజం అనే దాని అంతిమ లక్ష్యాన్ని అప్రతిష్టపాలు చేయడానికి భారత పాలకవర్గాలకు, సామ్రాజ్యవాదులకు నేపాల్‌లోని పరిణామాలు బాగా ఉపకరించాయన్నది నిస్సందేహ విషయమే. నేపాల్ కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) చేపట్టిన ప్రస్తుత వైఖరిపై రివిజనిస్టులు, అభివృద్ధి నిరోధకులు ఉబ్బితబ్బిబ్బవుతున్నారు. అదే దారిన నడవమని భారత మావోయిస్టులకు పిలుపునిస్తున్నారు. గత పదేళ్ల ప్రజాయుద్ధంలో పెను త్యాగాలను చేసిన నేపాల్ విప్లవ ప్రజా బాహుళ్యం, నేటి సంకట స్థితిని తప్పనిసరిగా అధిగమిస్తారు.

శ్రీలంకలో, 2002లో ఎల్.టి.టి.ఇ., శ్రీలంక ప్రభుత్వం మధ్య జరిగిన కాల్పుల విరమణ ఒప్పందం 2006 మధ్యకాలం నాటికి విచ్ఛిన్నమై తమిళ జాతి విముక్తి పోరాట యోధులు, రాజపక్షే నాయకత్వంలోని సింహళ దురహంకార ప్రభుత్వం మధ్య మళ్లీ యుద్ధం ప్రజ్వలించింది. ఈ యుద్ధం మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది.

ఈ రకంగా, మొత్తం పరిస్థితిని చూస్తే, ప్రపంచంలోని ప్రధాన వైరుధ్యం...... సామ్రాజ్యవాదం -పీడిత ప్రజలు, జాతుల మధ్య వైరుధ్యం, ప్రపంచంలోని ఇతర వైరుధ్యాలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి. తత్ఫలితంగా ప్రపంచ పరిస్థితి మరింతగా సానుకూలమైంది. ఇది, ప్రస్తుతానికి బలహీనంగా ఉన్న స్వీయాత్మక బలగాలు పరిపక్వమయ్యే పరిస్థితిని సృష్టించింది.

# దేశీయ పరిస్థితి

సామ్రాజ్యవాద సంక్షోభమూ, అంతర్జాతీయ పరిణామాలు మన దేశంలోని ఆంతరంగిక పరిస్థితిపై ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ ప్రభావం కలుగజేస్తున్నాయి. నానాటికి మరింత ఒంటరిగా అవుతున్న తమ స్థితి నుండి బైటపడడానికి గాను అమెరికా సామ్రాజ్యవాదులు, 2005 జులైలో భారత-అమెరికా పౌర అణు ఒప్పందంపై సంతకం చేయడం ద్వారానూ, భారతదేశం అణ్వాయుధవ్యాప్తి నిరోధక ఒడంబడిక (న్యూక్లియర్ ఎన్.పి.టి.)లో భాగస్వామి కానప్పటికీ, న్యూక్లియర్ రియాక్టర్లను సరఫరా చేయడానికి ఒప్పుకోవడం ద్వారానూ భారతదేశంపై తమ పట్టును ఇంకా బిగించడం ద్వారా భారతదేశాన్ని తమ వెనక్కి లాక్కోవడానికి పాట్లు పడుతున్నారు. పశ్చిమ బెంగాల్, కర్నాటక రాష్ట్రాల(శత్రుజిత్)లోనూ, ఇతర తావుల్లో రహస్యంగానూ ఉమ్మడి సైనిక విన్యాసాలు నిర్వహించారు. యు.పి.ఎ. ప్రభుత్వం, దేశాన్ని అమెరికా సామ్రాజ్యవాదుల కబంధ హస్తాలలోకి నెట్టే విధానాలను అమలు చేస్తోంది. దేశం యొక్క భూమిని, పెట్టుబడి వనరులను సామ్రాజ్యవాదులకు తెగనమ్మివేస్తున్న దేశద్రోహకర యు.పి.ఎ. పాలనకు వ్యతిరేకంగా విప్లవ ప్రజాస్వామిక శక్తులన్నిటి యొక్క భారీ స్థాయి ఐక్య పోరాటానికి పరిస్థితులు పరిపక్వమయ్యాయి.

యు.పి.ఎ. ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండీ, అంతకు ముందు ఎన్.డి.ఎ. ప్రభుత్వపు "అభివృద్ధి నమూనా"ను కొనసాగించటమేగాక సామ్రాజ్యవాదుల నుండి పెద్దయెత్తున పెట్టుబడి, సరుకులు, టెక్నాలజీల దిగుమతికి భారత ద్వారాలను బార్లా తెరిచింది. స్పెషల్ ఎకనమిక్ జోన్లు, గనులు, పారిశ్రామిక, బహుళార్థసాధక ప్రాజెక్టుల కోసం, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, సాఫ్ట్‌వేర్

పార్కులు, మల్టిప్లెక్స్‌లు, షాపింగ్‌మాల్‌లు వంటి వాటి కోసం ఎం.ఎన్.సి.లు, ఇతర బడా కార్పొరేట్ సంస్థలు మంచి వ్యవసాయ భూములతో సహా అన్ని భూములు లాగివేసుకోవటానికి ఈ ప్రభుత్వం అనుమతినిస్తోంది. పెరుగుతున్న ప్రజల నిరసన నేపథ్యంలో రిటైల్ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను దొడ్డిదారిన ప్రవేశ పెడుతోంది. వాల్‌మార్ట్-భారతి సంయుక్త ప్రాజెక్టు వ్యవహారంలో ఈ విషయం చూడవచ్చు. ఈ రకంగా అభివృద్ధి పేరుతో అది విశాలమైన ప్రజానీకాన్ని కటిక పేదరికం, ఆకలి, ఆత్మహత్యలు, రోగాలు, అభద్రతలోకి నెట్టివేసింది. మరొకవైపు పది శాతం ధనికులు పేదల కడుపులు కొట్టి మరింత ధనికులై వేల కోట్లు వెనకేసుకునేలా రియాయితీలు ఇస్తోంది. దీంతో మన దేశంలో ఈ రోజు పేదలు, ధనికుల మధ్య ఉన్న అంతరం చరిత్రలో మునుపెన్నడూ లేనంత ఎక్కువగా ఉంది.

తత్ఫలితంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఈ సామ్రాజ్యవాద నిర్దేశిత విధానాలన్నింటికీ వ్యతిరేకంగా ప్రజా నిరసన పెరుగుతోంది. వివిధ రాష్ట్రాల్లో కాంగ్రెస్, బి.జె.పి., బి.జె.డి., సమాజ్‌వాదీ పార్టీ, సి.పి.ఐ., సి.పి.ఐ.(ఎం)ల వామపక్ష కూటమిలలోని ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ ఇవే విధానాలను అనుసరిస్తున్నాయి. లాభసాటి ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, రిటైల్ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి, కార్మికుల రిట్రెంచ్‌మెంట్ తదితర విషయాలపై అప్పుడప్పుడు కొంత గొణిగినప్పటికీ రివిజనిస్టులు ఈ విధానాలను సమర్థించే పెద్ద తాబేదార్లు అయ్యారు. తమ మాట చెల్లుబాటు అయ్యే పశ్చిమ బెంగాల్ లాంటి చోట్ల, టాటా, సలేమ్, బిర్లా, అంబానీ తదితరులకు కౌరుచౌక ధరల్లో భూములమ్మి వేసిన ఈ సోషల్ ఫాసిస్టులు, బహుళజాతి సంస్థలు, బడా కార్పొరేట్ సంస్థలను ఆకట్టుకోవడంలో తాము కాంగ్రెస్, బి.జె.పి.ల తలదన్నగల వారమని నిరూపించుకున్నారు.

అన్ని చోట్లా ప్రజలు తమ అడవి, భూమి, నీరు, ఆత్మగౌరవ రక్షణ కోసం ప్రభుత్వానికి వ్యతిరేకంగా వీధుల్లోకి వచ్చి పోరాటాలకు దిగుతున్నారు. టాటా స్టీల్‌కు వ్యతిరేకంగా ఒరిస్సా లోని కళింగనగర్‌లో ఆదివాసీల వీరోచిత పోరాటం, జిందాల్ బాక్సైట్ మైనింగ్ ప్రాజెక్ట్‌కు వ్యతిరేకంగా ఉత్తరాంధ్ర ఆదివాసీల పోరాటం, ఎస్సార్, టాటా, సామ్రాజ్యవాద కంపెనీలు ఇనుప ఖనిజాన్ని దోచుకోవడానికి వ్యతిరేకంగా ఛత్తీస్‌గఢ్ ఆదివాసీల పోరాటం, పోలవరం ప్రాజెక్టు వల్ల నిర్వాసితులవుతున్న ఖమ్మం, ఏ.పి.లోని ఇతర జిల్లాల ఆదివాసీల పోరాటం, పశ్చిమబెంగాల్‌లో సి.పి.ఐ. (ఎం) దళారీ ప్రభుత్వం ద్వారా టాటా మోటార్స్‌కు సింగూరు భూములను అప్పజెప్పబడడానికి వ్యతిరేకంగా అక్కడి ప్రజల పోరాటం, కోకాకోలా, పెప్సికోలాలకు వ్యతిరేకంగా పోరాటాలు గత రెండు సంవత్సరాల్లో దేశాన్ని కుదిపేశాయి.

ఈ రకంగా మూలిక ప్రజల నిర్వాసన సమస్య అడవుల నుండి పట్టణాల దాకా లక్షలాది మందిని దెబ్బతీసే ప్రధాన సమస్య అయ్యింది. నిర్వాసన సమస్యకు వ్యతిరేకంగా నిరసన దేశ నలుమూలలా పెను కెరటాలుగా ఉవ్వెత్తున విజృంభిస్తోంది. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరాంధ్ర, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, ఒరిస్సా రాష్ట్రాల్లో మావోయిస్టు ఉద్యమం నుండి ఆదివాసీలను దూరం చేయటానికి దాదాపు ఒక కోటి వనవాసీలకు తమ భూములపై యాజమాన్య హక్కులనిస్తూ షెడ్యూల్డు తెగలు, వనవాసీల (అటవీ అధికారాల గుర్తింపు) బిల్లు అనబడే 'అటవీ బిల్లు'ను ప్రవేశపెట్టారు. భ్రమలు సృష్టించి ఆదివాసీలను భారత రాజ్యాంగ చట్ర పరిధిలోనే ఉంచడానికి

సైతం ఇది ప్రయత్నం చేస్తుంది. ఈ బిల్లు వాస్తవ ఉద్దేశ్యం ఖనిజ సంపదలతో తులతూగుతున్న అడవులను దళారీ బ్యూరాక్రటిక్ బూర్జువాలకు, సామ్రాజ్యవాదులకు అప్పగించడం, వాటిపై వీరి అదుపును బలోపేతం చేయడం. దీనికి కూడా 1960 దశాబ్దపు మలినాళ్లలో శ్రీకాకుళ గిరిజన తిరుగుబాటు తర్వాత ఆంధ్రలో ప్రవేశపెట్టిన 1/70 చట్టానికి పట్టిన గతే పడుతుందని వేరే చెప్పనక్కర లేదు. అంతిమంగా పాలకవర్గాలు, ఆదివాసేతర దోపిడీదారులే లబ్దిదారులు అవుతారు. పాలకవర్గాలు పెద్దయెత్తున ఆదివాసులను వారి పరంపరాగత స్వస్థలాల నుండి నిర్వాసితులను చేసి వారి సాంప్రదాయిక అధికారాలను లాగేసుకుంటున్న పద్ధతి పై కుహనా సంస్కరణ అసలు రంగేమిటో తెలుపుతోంది.

మొత్తంగా ధనిక సానుకూల, సామ్రాజ్యవాద అనుకూల ఎల్.పి.జి. విధానాలు దేశంలోని ఆర్థిక, సామాజిక, రాజకీయ సంక్షోభాన్ని తీవ్రతరం చేస్తున్నాయి. రాజస్థాన్, హర్యానా, పంజాబ్, విదర్భ, తెలంగాణా తదితర ప్రాంతాల్లో రైతాంగ పోరాటాలు ఈ రెండేళ్లలో పెరిగాయి. కార్మికవర్గం, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు, మహిళలు, దళితులు, వెనుకబడిన కులాల ప్రజల పోరాటాలు ఇంకా శక్తివంతమైనాయి. ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా, వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరల కోసం, వ్యవసాయానికి విద్యుత్తు సరఫరా కోసం పోరాటాలు చాలా రాష్ట్రాల్లో మిలిటెంట్‌గా మారుతున్నాయి. ప్రజల్ని విభజించడానికి పాలకవర్గాలు హేయమైన ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ పెరుగుతున్న సంక్షోభపు దుష్ఫలితాల వల్ల కార్మికవర్గం, రైతాంగం, సమాజంలోని ఇతర అణచివేయబడిన సెక్షన్ల ఐక్యత మరింత బలంగా మారుతోంది.

వేలాది ఏళ్లుగా కుల అణచివేత, నిర్బంధానికి గురవుతున్న దళితులు విముక్తి పొందే ఆశలతో తమ ఆత్మగౌరవ పోరాటాన్ని తీవ్రతరం చేశారు. ఖైర్‌లాంజీలో దళితుల ఊచకోత, కాన్పూరులో అంబేద్కర్ విగ్రహ ధ్వంసం, ఇవి దేశవ్యాప్తంగా దళిత ప్రజారాశుల విజృంభణగా ప్రతిఫలించాయి.

స్వల్పకాలం పాటు సద్దు మణిగిన జాతుల పోరాటాలు క్రమంగా బలాన్ని పుంజుకుంటున్నాయి. నేషనల్ సోషలిస్టు కౌన్సిల్ ఆఫ్ నాగాలాండ్‌కు ప్రభుత్వానికి మధ్య కాల్పుల విరమణ ఇప్పటికీ కొనసాగుతున్నప్పటికీ కాశ్మీరీ ప్రజల పోరాటం, నిరంకుశమైన సాయుధ బలగాల ప్రత్యేకాధికారాల చట్టానికి వ్యతిరేకంగా మణిపూర్ ప్రజల పోరాటం, మణిపూర్‌లో ప్రజా విముక్తి సైన్యం దాడులు, అస్సాంలో ఉల్ఫా దాడులు గత రెండేళ్ల కాలంలో ఇంకా విస్తరించాయి. నేషనల్ సోషలిస్ట్ కౌన్సిల్ ఆఫ్ నాగాలాండ్ ప్రతిపాదనలైన భారతదేశం-నాగాలాండ్‌ల ఫెడరేషన్, గ్రేటర్ నాగాలాండ్‌లను ప్రభుత్వం తిరస్కరించడంతో నాగాలాండ్‌లో పరిస్థితి అటో ఇటో అన్న చందంగా ఉంది. తెలంగాణాలో ప్రత్యేక రాష్ట్రం కోసం డిమాండు వేగంగా ఒక ఆందోళన రూపం తీసుకుంటోంది. విదర్భలో ఆందోళన తిరిగి పుంజుకునే సూచనలు కనబడుతున్నాయి. అయితే, జాతుల ఉద్యమాలను దగాకోరు వాగ్దానాల ద్వారా నీరుగార్చేందుకు ఆ ఉద్యమాల నాయకత్వంతో అవగాహనకు రావడానికి పాలకవర్గాలు ప్రయత్నిస్తున్నాయి.

పైన పేర్కొన్న పరిణామాలన్నీ ముఖ్యంగా పెరుగుతున్న వ్యవసాయ సంక్షోభం కారణంగా పెంపొందుతున్న రైతాంగ పోరాటాలు, పెరుగుతున్న అమెరికా జోక్యం, తద్వారా అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రజలను రాజకీయంగా సమీకరించే అవకాశాలు పెరగడం,

పెరిగిపోతున్న సామ్రాజ్యవాదుల దోపిడీకి వ్యతిరేకంగా పెంపొందుతున్న సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలు, ఎల్.పి.జి. విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు, మన రెండు పార్టీలు ఐక్యమై ప్రజాయుద్ధం మరింత పురోగమించడం ప్రజల్ని ఉత్సాహపరిచి భారత రాజకీయ రంగంలో రాజకీయ ఐక్యానికి అవసరమైన మరింత సానుకూల పరిస్థితిని కల్పిస్తున్నాయి. దీంతోపాటు దేశంలోని అన్ని మౌలిక వైరుధ్యాలు తీవ్రమౌతూ, పదునెక్కుతుండటంతో దేశంలో విప్లవయుద్ధాన్ని ముందుకు తీసుకెళ్లడానికి అత్యంత అనుకూల పరిస్థితిని ఏర్పరిచాయి. ఇది దేశమంతటా స్వీయాత్మక బలగాల అభివృద్ధికి అత్యంత అనుకూల పరిస్థితిని కల్పిస్తోంది. ఈ అవకాశాలను సరిగా వినియోగించుకుంటే, పూర్తి చొరవతో ప్రజారాజకీయ సమీకరణకు పూనుకుంటే మనం ఖాయంగా గెరిల్లా యుద్ధాన్ని ఇంకా ఉన్నత స్థాయికి కొనిపోగలం, విప్లవోద్యమాన్ని దేశపు నలుమూలలకు వ్యాపింపజేయగలం.

## విహంగ వీక్షణం

రెండు పార్టీలు ఏకమై ఐక్య సి.పి.ఐ.(మావోయిస్టు) ఏర్పడటంతో సాయుధ వ్యవసాయ విప్లవ గెరిల్లా యుద్ధం తీవ్రతరం చేయడానికి, గెరిల్లా యుద్ధాన్ని కొత్త ప్రాంతాలకు విస్తరించడానికి పరిస్థితి అనుకూలమైంది. అది పార్టీ కమిటీలను సాపేక్షికంగా మరింత సుసంఘటితం చేయడానికి, పి.ఎల్.జి.ఎ. సైనిక ఫార్మేషన్లను ఇంకా బలోపేతం చేయటానికి దారితీసింది. మరింత విశాలమైన ప్రాంతాల్లో ప్రతిభావంతంగా ప్రజా ఉద్యమాన్ని నిర్మించడానికి మరిన్ని ఎక్కువ అవకాశాలను కలుగజేసింది, విప్లవ ఐక్యసంఘటన నిర్మించడానికి పునాదిని ఏర్పరిచింది. సి.సి., పి.బి., రాష్ట్ర స్థాయిల్లో కేంద్రీకృత ప్లానింగ్ ఉద్యమం మరింత క్రమబద్ధంగా పురోగమించడానికి, విభిన్న రీజియన్ల మధ్య మంచి సమన్వయం సాధించడానికి సహాయపడింది. కొన్ని కేంద్రీకృత టాక్టికల్ కౌంటర్ అఫెన్సివ్ ఆపరేషన్లు - జెహనాబాద్ జైల్ బ్రేక్-బహుముఖ రెయిడ్, గిరిడీ రెయిడ్, మధుబన్, ఉదయగిరి బహుముఖ రెయిడ్లు, ఝుండాహా ఆపరేషన్, బీహార్‌లోని ముంగేర్ జిల్లా ఎస్.పి.ని చంపివేయటం, బి.జె.పి. అధ్యక్షుడు వెంకయ్యనాయుడు హెలికాప్టర్‌ను కాల్చివేయడం, ఉత్తరప్రదేశ్ లోని చందౌలీలో 17గురు పి.ఎ.సి. పోలీసుల్ని చంపివేయటం, బనియాడీహ్‌లో బూబీట్రాప్ ద్వారా 13గురు సి.ఆర్.పి.ఎఫ్. పోలీసుల్ని ఖతం చేయటం, సరెండాలో 12 మంది సి.ఆర్.పి.ఎఫ్. బలగాలను, బొకారోలో 14 మంది ఎస్.టి.ఎఫ్. పోలీసులను, దంతెవాడలోని పదేడలో మైన్‌ప్రూఫ్ వాహనాన్ని పేల్చి 24గురు సి.ఆర్.పి.ఎఫ్. పోలీసుల్ని, ముర్కినార్‌లో 11 మంది పోలీసులను, మరో యాక్షన్‌లో 11 మంది నాగా ఫోర్స్‌ను, ఎన్.ఎం.డి.సి.లో 8 మందిని మట్టుబెట్టడం, ఇంకా డి.కె.లో జరిగిన ఎన్నో ఇతర దాడులు, బెల్‌పహాడీ, లాల్‌గఢ్ ఆంబుష్‌లు, పశ్చిమ మిడ్నపూర్‌లో ముగ్గురు పోలీసుల్ని చంపి 36గురిని గాయపరిచిన రెండు బూబీట్రాప్‌లు, ప్రకాశం జిల్లాలో ఎస్.పి.పై దాడి, ఏ.పి.లోని మూడు జోన్లలో రెయిడ్లు, ఆంబుష్‌లు తదితర ఎన్నో ఎత్తుగడల ప్రతిదాడులను పి.ఎల్.జి.ఎ. వీరోచితంగా నిర్వహించి భారత ప్రజలను ఉత్సాహపరిచి మొత్తంగా భారత రాజకీయ చిత్రాన్ని ప్రభావితం చేశాయి. ఈ ఆపరేషన్లతో పాటు ఏరియా స్థాయిలో ప్రభుత్వాధికారాన్ని ధ్వంసం చేసి, ప్రజాధికారాన్ని బలోపేతం చేసి ప్రజలను శత్రుదాడి నుండి రక్షించాయి.

గత రెండేళ్లలో దేశవ్యాప్తంగా పి.ఎల్.జి.ఏ. దాడుల్లో .... పోలీసు, పారా మిలటరీ బలగాలను ఖతం చేసి .... ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాం. వందలాది ఫ్యూడల్ పెత్తందార్లు, క్రూర రాజకీయ నాయకులు, లంచగొండి అధికార్లు, ఇన్‌ఫార్మర్లు, ఎస్.పి.ఓ.లు, ప్రభుత్వ మద్దతు ఉన్న ప్రైవేటు సాయుధ ముఠా సభ్యులు, ప్రజా వ్యతిరేక శక్తులను ఖతం చేశాం. అన్ని స్థాయిల్లోనూ ప్రజలను విభిన్న పోరాటాల్లోకి సమీకరించాం. ఈ అన్ని కార్యక్రమాలు దేశంలోని పీడిత ప్రజలపై ఒక బలమైన పాజిటివ్ ప్రభావాన్ని వేశాయి. మనపార్టీ నాయకత్వంలో నడుస్తున్న ప్రజాయుద్ధమే వారి ముందున్న ఏకైక ప్రత్యామ్నాయం అని వాళ్లు గుర్తిస్తున్నారు. దీనివల్ల ఐక్యసంఘటన నిర్మించడంలో, దాన్ని సుసంఘటితపర్చడంలో గణనీయమైన అభివృద్ధి ఉంది.

ఈ కాలంలో మన నాయకత్వం, కేడర్, పి.ఎల్.జి.ఏ. సాహసిక యోధులు, ఆర్.పి.సి.ల సభ్యులు, ప్రజా మిలీషియా, విప్లవ ప్రజాసంఘాలు, విప్లవోద్యమ సానుభూతిపరులనేక మందిని మనం కోల్పోయాం. ఏ.పి., ఎన్.టి.లలో నాయకత్వపు నష్టాలు చాలా సీరియస్‌గా ఉండగా డి.కె.లో విభిన్న విప్లవ ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, ఆర్.పి.సి.ల సభ్యులు, ప్రజా మిలీషియా, మన ఉద్యమంతో సంబంధంలో ఉన్న ప్రజలను 250 మందికి పైగా కోల్పోయాం. పశ్చిమ బెంగాల్‌లో గణనీయమైన సంఖ్యలో నాయకత్వం అరెస్టయ్యారు. బి.జె., ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా, కర్నాటక, మహారాష్ట్ర, త్రీయూ తదితర రాష్ట్రాల్లో మన పార్టీ నాయకులు, కేడర్, పి.ఎల్.జి.ఏ. కమాండర్లు, యోధులు, ప్రజాసంఘాల కార్యకర్తలు అమరులయ్యారు లేదా అరెస్టయ్యారు.

ఈ కాలంలో అమరులైన వారిలో ప్రముఖులు : పి.బి. కామ్రేడ్ కె.ఎస్., ముగ్గురు రాష్ట్ర కార్యదర్శులతో సహా పన్నెండుగురు రాష్ట్ర కమిటీ సభ్యులు - కా. సాకేత్ రాజన్ (కర్నాటక ఎస్.సి.ఎస్), బుర్రా చిన్నయ్య అలియాస్ మాధవ్ (ఏ.పి. ఎస్.సి.ఎస్.), కా. మైముద్దీన్ అలియాస్ రవి(త్రీయూ ఎస్.ఏ.సి.ఎస్), ఏ.పి.ఎస్.సికి చెందిన రవి కుమార్ (శ్రీధర్), సామల వెంకటేశం (సుదర్శన్), రాఘవులు (ఓబులేసు), ఏ.ఓ.బి.ఎస్.జడ్.సి.కి చెందిన కా. గౌతమ్, డి.కె.ఎస్.జడ్.సి.కి చెందిన కా. మంగ్తు, కా. వికాస్, ఎన్.టి.ఎస్.జడ్.సి.కి చెందిన కా. యాదన్న, ఛత్తీస్‌గఢ్ ఎస్.సి.కి చెందిన కా. భీమ్ (ప్రాణ్), కామ్రేడ్ శ్రవణ్‌లు, వీరు కాక ఎందరో జిల్లా స్థాయి కామ్రేడ్స్‌ను కోల్పోయాం. ఏ.పి.లో పది మంది - కా. రవి, మోహన్, శీను, గణేష్, రాంమోహన్ (నరేష్), సురేష్, మురళి, క్రాంతి, మల్లిఖార్జున్, ప్రశాంతి; ఎన్.టి.లో పది మంది - కా. రమేష్, బాబన్న, శీను, శ్రీకాంత్, రంజిత్, గిరి రవీందర్ (సూర్యం), భాస్కర్, జగదీశ్, ప్రవీణ్, మల్లేశం, మధు, పద్మ; బి.జె.లో ...; డి.కె.లో ...; ఛత్తీస్‌గఢ్‌లో ....; ఒరిస్సాలో ....; ఇతర రాష్ట్రాల్లో ....;ని కోల్పోయాం. ..ఏ.సి. సభ్యులు, ఎందరో పార్టీ సభ్యులు, పి.ఎల్.జి.ఏ. యోధులు, విప్లవ ప్రజాసంఘాల సభ్యులను కోల్పోయాం. మొత్తంగా మనం .... కామ్రేడ్స్‌ను కోల్పోయాం. ఏ.పి.లో ...ని, ఎన్.టి.లో ...ని, డి.కె.లో ....ని,ఏ.ఓ.బి.లో ...ని, బి.జె.లో....ని; మహారాష్ట్రలో ....ని; కర్నాటకలో నలుగురిని, త్రీయూలో ... ని, పశ్చిమ బెంగాల్‌లో ... ని, ఛత్తీస్‌గఢ్‌లో ... ని, ఒరిస్సాలో .... ని, దేశంలోని ఇతర ప్రాంతాల్లో ... ని కోల్పోయాం. ఈ అమరుల్లో పురుషులతో పాటు భుజంతో భుజం కలిపి పోరాడి యుద్ధంలో అత్యంత ధైర్యసాహసాలను, దృఢత్వాన్ని ప్రదర్శించిన మహిళా కామ్రేడ్స్ గణనీయమైన సంఖ్యలో ఉన్నారు.

ఈ కాలంలో ఎందరో మన సీనియర్ కామ్రేడ్స్, ఎస్.జడ్.సి.ఎం.లు, డి.సి.ఎం.లు ఇతర

కేడర్లు బందీలయ్యారు. వీరిలో కొందరికి కోర్టులు చాలా తీవ్రమైన జైలు శిక్షలు వేశాయి. ఇద్దరు పి.బి.ఎం.లు కా. వరుణ్‌దా, కా. విజయ్‌దాతో సహా ఐదుగురు కేంద్ర కమిటీ సభ్యులు - కా. శోభాదీ, కా. చింతన్, కా. తపస్ అరెస్టయ్యారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు వరుణ్‌దాకు ఐదేళ్లు జైలు శిక్ష, తపస్‌కు జీవిత ఖైదు విధించింది. వీరితోపాటు మరో ముగ్గురికి కూడా శిక్షలు పడ్డాయి. పశ్చిమ బెంగాల్‌లో మరో ముగ్గురు ఎస్.సి.ఎం.లు అరెస్టయ్యారు. ఏ.పి.లో ఒక ఎస్.సి.ఎం. బందీ అయ్యాడు. బి.జె.లో ఇద్దరు శాక్ సభ్యులు, త్రీయూ, ఛత్తీస్‌గఢ్‌ల్లో ఒక్కరొక్కరు అరెస్టు అయ్యారు.

ఎన్నో రాష్ట్రాల్లోనూ, కేంద్ర స్థాయిలోనూ ఇంతటి తీవ్రమైన నాయకత్వ నష్టాలు ఉన్నప్పటికీ, మొత్తంగా చూస్తే మన ఉద్యమం విభిన్న రంగాల్లో పురోగమించింది. అదే సమయంలో పార్టీ, పి.ఎల్.జి.ఏ., ఐక్యసంఘటనలను నిర్మించి, బలోపేతం చేయడంలో సీరియస్ లోపాలు, బలహీనతలు కొనసాగుతున్నాయి.

## విలీనం తర్వాత పాలకవర్గాల ప్రతిస్పందన

మునుపటి రెండు పార్టీల పైన, ప్రత్యేకించి ఆంధ్రా ఉద్యమం పైన నడుస్తుండిన పాశవిక ఎదురుదాడి విలీనం తర్వాత ఇంకో కొత్త స్థాయికి చేరుకుంది. పలు రాష్ట్రాలలో, సన్నిహిత సమన్వయంతో ఆ దాడి ఉధృతమైంది. శత్రువు యొక్క బహుముఖ వ్యూహం మొత్తాన్ని, గత రెండేళ్లలో శత్రు ఎత్తుగడలలో వచ్చిన మార్పులను అర్థం చేసుకొని మన ఎదురుదాడి ఎత్తుగడలలో, మన పని పద్ధతులలో చాలా తీవ్రమైన మార్పులను తెచ్చి, మన ముందున్న అతి కఠిన సవాళ్లను ఎదుర్కోవడానికి మొత్తం పార్టీకి దిశా నిర్దేశం చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. అందుచేత, శత్రు ప్రతిస్పందన, మావోయిస్టు ఉద్యమాన్ని ఎదుర్కోవడానికి వివిధ రంగాలలో చేపట్టిన చర్యలను క్లుప్తంగా చూద్దాం.

మావోయిస్టులు "జమ్ము-కాశ్మీర్, ఈశాన్య భారతాలలోని మిలిటెన్సీ కన్నా ఎక్కువగా భారతదేశానికి ప్రమాదకారులు" అంటూ 2004 నవంబర్‌లో ప్రధానమంత్రి చేసిన ప్రకటన, విలీనానికి పాలకవర్గాల ప్రతిస్పందనను తెలియచెబుతుంది. నక్సలైట్లు నేపాల్ నుండి ఆంధ్రప్రదేశ్ దాకా ఒక పకడ్బందీ అయిన విప్లవజోన్‌ను సృష్టించారని జాతీయ రక్షణ సలహాదారు ఎం.కె. నారాయణన్ గగ్గోలు పెట్టాడు, కాగా నక్సలైట్ల సాయుధ తిరుగుబాటు ఆంతరంగిక భద్రతకు అతి గొప్ప ప్రమాదకారి అని రక్షణ మంత్రి ప్రణబ్ ముఖర్జీ వర్ణించాడు.

సి.పి.ఐ.(మావోయిస్టు) ఏర్పడిన ఒక నెలలోగానే నక్సల్ ఉద్యమంపై మరింత ప్రభావపూరితంగానూ, సమన్విత పద్ధతిలోనూ వ్యవహరించడానికి అక్టోబర్ 2004లో ఆంతరంగిక భద్రతా ప్రత్యేక కార్యదర్శి అధ్యక్షతన నక్సలిజంపై టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పరిచారు. 9 రాష్ట్రాల - ఏ.పి, బీహార్, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒరిస్సా, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ - నోడల్ ఆఫీసర్లు, ఇంటెలిజెన్స్ బ్యూరో, సి.ఆర్.పి.ఎఫ్, సశస్త్ర సీమాబల్‌ల ప్రతినిధులు ఈ టాస్క్‌ఫోర్స్‌లో సభ్యులు.

ఈ రాష్ట్రాలలో నక్సలిజాన్ని అణచివేసేందుకు అయ్యే ఖర్చులో అత్యధిక భాగాన్ని కేంద్రం భరిస్తోంది. రాష్ట్రీయ సమ వికాస్ యోజనలో భాగంగా ఉన్న బ్యాక్‌వర్డ్ డిస్ట్రిక్ట్ ఇనీషియేటివ్

కార్యక్రమం 9 రాష్ట్రాల్లోని 55 నక్సల్ ప్రభావిత జిల్లాలను కవర్ చేస్తుందని కేంద్ర ప్రభుత్వం మార్చి 2005లో ప్రకటించింది. ఈ పథకం కింద ప్రతి జిల్లాకు సంవత్సరానికి 15 కోట్ల చొప్పున మూడేళ్ల పాటు కేంద్రపు ప్రత్యేక అదనపు సాయం కేటాయించబడుతుంది. ఈ సాయాన్ని మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయటానికి ఉపయోగిస్తారు. నక్సల్ ఉద్యమాన్ని అధ్యయనం చేయడానికి దానితో పోరాడే పద్ధతులను రూపొందించడానికి సైన్యంలో ఒక కోర్ గ్రూపు ఏర్పాటు చేయటం జరిగింది. ఏప్రిల్ 2005లో మొట్టమొదటిసారిగా ఆర్మీ కమాండర్ల కాన్ఫరెన్స్‌లో "ఆంధ్రప్రదేశ్, బీహార్ నుండి నేపాల్ సరిహద్దులోని అటవీ ప్రాంతం దాకా ఉన్న నక్సల్ కారిడార్‌లోతీవ్రవాద పరిస్థితి గురించి విశ్లేషించారు." ఇది హోంమంత్రిత్వశాఖతో సన్నిహిత సంబంధంతో ఉంటుంది. మొదటి చర్యగా - ఒక రిటైర్డ్ బ్రిగేడియర్, కొద్ది మంది జూనియర్ కమీషన్డ్ అధికారులు ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్‌లో గల కౌంటర్ ఇన్‌సర్జెన్సీ జంగిల్ వార్‌ఫేర్ స్కూలులో పోలీసు, పారా మిలటరీ బలగాలకు శిక్షణనివ్వడానికి సేన అనుమతించింది. హోం మంత్రి శివరాజ్‌పాటిల్ నేతృత్వంలో ముఖ్యమంత్రులతో కూడిన ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏప్రిల్15, 2005న ఏర్పరిచారు. బహుముఖ వ్యూహంతో నక్సల్ సమస్యను ఎదుర్కోవడం దీని లక్ష్యం. కమిటీ మొదట ఏ.పి., బీహార్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, ఉత్తరాంచల్, ఒరిస్సా, ఉత్తర ప్రదేశ్‌లతో కూడుకొని ఉంది. ఆ తర్వాత 13 రాష్ట్రాలకు దీన్ని విస్తరించారు.

ముఖ్యమంత్రులతో కూడిన స్టాండింగ్ కమిటీ, 2005 సెప్టెంబర్‌లో జరిగిన తన మొదటి సమావేశంలో, నక్సలిజాన్ని ఎదుర్కోవడానికి సమిష్టి వైఖర్ని చేపట్టి, సమన్వయంతో ప్రతిస్పందించాలనీ, సమయబద్ధమైన పద్ధతిలో భద్రత, అభివృద్ధి - ఈ రెండు అంశాలను దృష్టిలో ఉంచుకుంటూ నక్సలిజాన్ని ఎదుర్కోవడానికి కార్యాచరణ పథకాన్ని రూపొందించాలనీ, రాష్ట్ర పోలీసు బలగాలను, గూఢచార యంత్రాంగాన్ని ఇంకా బలోపేతం చేసి ఆధునీకరించాలనీ, నక్సల్ సంబంధిత సమస్యలతో వ్యవహరించడానికి నోడల్ అధికారులను నియమించాలనీ, బి.డి.ఐ., పనికి ఆహారం, పని గ్యారంటీ పథకాలను అమలుచేయాలనీ, నక్సల్ ప్రభావిత ప్రాంతాలలో మిగులు భూములను భూమిలేని పేద రైతులకు పంచడంతో పాటు భూసంస్కరణలను సమర్థవంతంగా అమలుచేయడానికి అధికాధిక ప్రాధాన్యతనివ్వాలని, వగైరా వగైరా నిర్ణయాలు తీసుకొంది. ఏప్రిల్ 2006లో జరిగిన 13 రాష్ట్రాల ముఖ్యమంత్రుల స్టాండింగ్ కమిటీ సమావేశంలో మరింత సమన్వయంతో కూడిన సంయుక్త ఆపరేషన్లు, ఏకీకృత కమాండ్, అన్ని నక్సల్ ప్రభావిత రాష్ట్రాల్లో గ్రేహౌండ్ తరహా ప్రత్యేక బలగాల ఏర్పాటు, సుసమన్వితమైన ఇంటెలిజెన్స్ యంత్రాంగాన్ని నెలకొల్పటం, విభిన్న రాష్ట్రాల మధ్య ఇంటెలిజెన్స్‌ను ఇచ్చిపుచ్చుకోవడం, గెరిల్లా వ్యతిరేక యుద్ధానికి ప్రత్యేక శిక్షణ నివ్వడం మొదలైన వాటికి ప్లానులు రూపొందించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రధానమంత్రి "మన దేశం ఆంతరంగిక భద్రత విషయంలో ఎదుర్కొన్న అతి పెద్ద సవాలు నక్సలిజమే...." అని అన్నాడు.

2005 ఏప్రిల్ 28న అమెరికా సామ్రాజ్యవాదులు "ఇతర ఎంపిక చేయబడిన టెర్రరిస్టు సంస్థల" జాబితాలో సి.పి.ఐ.(మావోయిస్టు)ను, ఉల్ఫాను చేర్చారు. మావోయిస్టుల ప్రభావం వేగంగా విస్తరిస్తోందని భారత పాలకవర్గాలు, సామ్రాజ్యవాదులు పెద్దయెత్తున గోల చేస్తున్నారు. మావోయిస్టు ఉద్యమం "2003లో 9 రాష్ట్రాల్లోని 55 జిల్లాల నుండి 15 రాష్ట్రాలకు, దేశంలోని

602 జిల్లాల్లో 220 జిల్లాలకు వ్యాపించిందనీ" గగ్గోలు పెడుతున్నారు. రెండు మావోయిస్టు పార్టీలు ఏకమైన తర్వాత మన దేశ పాలకవర్గాలు సామ్రాజ్యవాదులకు మావోయిస్టు ఉద్యమం సింహస్వప్నమై వెంటాడుతోంది.

ఇప్పుడున్న 2.10 లక్షల బలగాల నుండి సి.ఆర్.పి.ఎఫ్. తన బలగాల సంఖ్యను 2.75 లక్షలకు పెంచుకుంటోంది. ఐదు రాష్ట్రాల్లో సి.ఆర్.పి.ఎఫ్. బలగాల మోహరింపును 23 బెటాలియన్ల నుండి 37 బెటాలియన్లకు పెంచారు. వినోద కార్యక్రమాల బాధ్యతలు, ఆపత్కాల సేవలను నిర్వహించాల్సి ఉన్న సి.ఆర్.పి.ఎఫ్. డైరెక్టర్ జనరల్ యొక్క రిజర్వ్ బెటాలియన్లను సైతం కౌంటర్ ఇన్‌సర్జెన్సీ విధులకై మోహరించారు. ఈ రాష్ట్రాలలో మావోయిస్టు ఉద్యమంతో పోరాడడానికై ఇండియా రిజర్వు బెటాలియన్ల ఏర్పాటుకై కేంద్రం సాయం అందిస్తోంది. కర్ణాటక ప్రభుత్వం, తొలుత వీరప్పన్‌ను వేటాడేందుకు ఏర్పాటు చేసిన స్పెషల్ టాస్క్ ఫోర్స్‌ను ఇప్పుడు మల్నాడు ప్రాంతంలో మావోయిస్టుల పైకి మోహరించింది. వివిధ రాష్ట్రాల పోలీసులకు ఏ.పి. గ్రేహౌండ్లు హైదరాబాద్‌లో గెరిల్లా వ్యతిరేక పోరాటంలో శిక్షణ నిస్తున్నారు. కొన్ని రాష్ట్రాల్లో నక్సలైట్ ఉద్యమాన్ని ఎదుర్కోవడం కోసం రాష్ట్ర, కేంద్ర బలగాలతో కలిపి ఏకీకృత కమాండ్‌ను ఏర్పరిచారు. "గెరిల్లాను గెరిల్లా వలే ఎదుర్కోవడం" కోసం మిజోరాంలోని ఐజ్వాల్‌లో ఉన్న కౌంటర్ ఇన్‌సర్జెన్సీ జంగిల్ వార్‌ఫేర్ స్కూల్‌లో చాలా రాష్ట్రాల పోలీసులకు, పారా మిలటరీ బలగాలకు శిక్షణ నిచ్చారు. మార్చి 2005లో కౌంటర్ ఇన్‌సర్జెన్సీ, జంగిల్ వార్‌ఫేర్‌లో, సంయుక్త సైనిక అభ్యాసాల్లో అమెరికా సైనికులు పాలు పంచుకున్నారు. రిటైరైన పోలీసు ఆఫీసర్లను నక్సల్ వ్యతిరేక బలగాల్లోకి భర్తీ చేసుకుంటున్నారు. యువకుల నుండి హోంగార్డుల్లోకి పెద్దయెత్తున రిక్రూటు చేసుకుంటున్నారు.

నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ల సమయంలో మారుమూల ప్రాంతాలు, చేరుకోవడం కష్టమయ్యే ప్రాంతాల్లో గాయపడిన రక్షణ బలగాలను బయటకు తీసుకెళ్లడానికి బలగాలను లోతట్టు ప్రాంతాలకు చేర్చడానికి భారత వాయుసేన హెలికాప్టర్లను వాడడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతినిచ్చింది. కానీ అసలు ఉద్దేశ్యం అవసరమైనప్పుడు ఆకాశం నుండి దాడులు చేయడానికే హోం, రక్షణ, ఆర్థిక మంత్రులతో కలిపి ప్రధానమంత్రి అధ్యక్షతన క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ(సి.సి.ఎస్.)ని ఏర్పరిచారు. దీనికి చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ జె.జె.సింగ్‌తో సహా దేశ ప్రముఖ రక్షణ విశేషజ్ఞులతోనూ, ఇంటెలిజెన్స్ విభాగాల ప్రముఖులతోనూ నిరంతర సంబంధాలు ఉంటాయి. ఈ విధంగా అది మావోయిస్టు ఉద్యమం, కాశ్మీర్, ఈశాన్య భారతంలోని ఉద్యమాలను అదుపు చేయడానికి బహుముఖ వ్యూహం అమలుచేసే సమన్విత పద్ధతిని రూపొందించడానికి ప్రయత్నిస్తోంది. మావోయిస్టు ప్రభావం నుండి ప్రజలను దూరం చేయడానికి కొన్ని ప్రాంతాల్లో సామాజిక, ఆర్థిక సంస్కరణలను ప్రారంభించడానికి ఆర్థికమంత్రి చిదంబరం నేతృత్వంలో సెప్టెంబర్ 2006లో నక్సలిజంపై మంత్రుల అధీకృత (ఎంపవర్డ్) గ్రూపును ఏర్పరిచారు. హోం శాఖలో ఒక ప్రత్యేకమైన నక్సల్ డెస్క్‌ను ఏర్పరిచారు. ఈశాన్య భారతం, జమ్ము-కాశ్మీర్‌ల నుండి, పాకిస్తాన్, చైనా సుదీర్ఘ సరిహద్దుల నుండి సైనికులను వెనక్కి తీసుకోవడం కష్టమని రక్షణశాఖ భావించడం వల్ల నక్సల్ ఉద్యమాన్ని ఎదుర్కోవడానికి సేనను ఉపయోగించాలని జూన్ 2006లో హోంశాఖ చేసిన ప్రతిపాదన తాత్కాలికంగా మూలన పడింది. కానీ సమీప భవిష్యత్తులోనే

సేనను ఇందుకు వినియోగించడానికి కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. మెరైన్ పోలీసు స్టేషన్లను స్థాపించాలని నిర్ణయించి మౌలిక సదుపాయాలను నెలకొల్పడానికి 400 కోట్ల రూపాయలను కేటాయించింది. ఆంధ్రప్రదేశ్, ఝార్ఖండ్, మధ్యప్రదేశ్ లాంటి చాలా రాష్ట్రాలు మానవరహిత విమానాలను ఇజ్రాయెల్ నుండి, స్థానికంగా హెచ్.ఏ.ఎల్. తయారు చేస్తున్న "లక్ష్య"ను కొనుగోలు చేయడానికి ఆర్డర్లు ఇచ్చాయి.

పోరాట ప్రాంతాల నుండి స్థానిక యువకులను పోలీసు, పారామిలటరీల్లో భర్తీ చేసుకొని ప్రజల్లోని ఒక సెక్షన్‌కు వ్యతిరేకంగా మరో సెక్షన్‌ను నిలబెట్టే ప్రయత్నం, పేద ఆదివాసీలు, నిరుద్యోగ యువత నుండి జీతాలకు పనిచేసే SPOల యంత్రాంగాన్ని తయారుచేయటం, ఆదివాసీ బెటాలియన్లు సృష్టించటం, గ్రామాలను దోచుకొని తగులబెట్టడం, విప్లవ కార్యకర్తలను, సానుభూతిపరులను చంపటం, మహిళలపై అత్యాచారాలు చేయటంలో పోలీసులతో పాటు పోవాలని ఆదివాసీలను బలవంతం చేయటం, చట్ట వ్యతిరేక ప్రైవేటు కిరాయి హంతక ముఠాలకు శిక్షణ నివ్వటం, సాయుధం చేయటం మొదలైనవి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అతి దుష్ట పన్నాగాలు. ఈశాన్య భారతానికి చెందిన ఆదివాసీ జవాన్లతో కూడిన నాగా, మిజో బెటాలియన్లను ప్రత్యేకంగా ఛత్తీస్‌గఢ్‌కు తీసుకువచ్చి ఇక్కడి గోండు ఆదివాసీలపై దాడికి వినియోగించి మావోయిస్టు విప్లవకారులకు ఈశాన్య భారత జాతి విముక్తి పోరాట యోధులకు మధ్యనున్న సంఘీభావ బంధాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారు.

ఆంధ్రలో అవలంభిస్తున్న భయానక టెర్రర్ క్యాంపెయిన్ - సంస్కరణల వ్యూహాన్ని మావోయిస్టు ఉద్యమాన్ని అణచడానికి ఇతర రాష్ట్రాలలో కూడా ఒక నమూనాగా అనుసరించాలని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. సైనికంగా క్రూరంగా అణచివేయటం పాలకవర్గాల ముఖ్య పద్ధతి అయినప్పటికీ, మావోయిస్టులకు వ్యతిరేకంగా పెద్దయెత్తున మానసిక యుద్ధం కూడా చేపడుతున్నారు. అండర్‌గ్రౌండ్ క్యాడర్ తల్లిదండ్రులతో కౌన్సిలింగ్ నెరపటం, మావోయిస్టులకు గట్టి పట్టున్న గ్రామాలను దత్తత తీసుకోవటం, నాయకత్వ కేడర్ల పిల్లలు, కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించటం, విభిన్న పద్ధతుల ద్వారా లొంగుబాట్లను ప్రోత్సహించటం, భారతదేశంలోని మావోయిస్టులకు కూడా ప్రచండ సిద్ధాంతమైన "పలుపార్టీలు పోటీపడే ప్రజాస్వామ్యం" అనుసరణీయమైన సిద్ధాంతంగా ప్రచారం చేయటం వంటి పద్ధతులను మానసిక యుద్ధం కోసం చేపడుతున్నారు. ఇవేకాక కోవర్టు ఏజెంట్లు, ఎస్.పి.ఓ. యంత్రాంగం, పోలీసు అత్యాచారాలకు వ్యతిరేకంగా మాట్లాడే ఎవ్వరినైనా బెదిరించి, వేధించి చంపడానికి లాటిన్ అమెరికా పద్ధతిలో ప్రైవేట్ 'విజిలంటే' గ్యాంగులను ఉపయోగించటం లాంటివి చేస్తున్నారు. ఆంధ్రలో ఫాసిస్టు వై.ఎస్.ఆర్. ప్రభుత్వం ఒకవైపు మావోయిస్టు ఉద్యమం ఖతం అయ్యిందని చెబుతూనే మరోవైపు స్పెషల్ యాంటీ నక్సలైట్ గ్రేహౌండ్ శక్తుల సంఖ్యా బలాన్ని రెండింతలు చేస్తోంది.

పడిపోతున్న మనోస్థైర్యాన్ని నిలబెట్టడానికి పోలీసు బలగాలకు, ఇన్‌ఫార్మర్లకు ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలను ఇస్తున్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్, సర్గుజ ప్రాంతాల్లోని మావోయిస్టులకు బలమైన ప్రాంతాల్లో నియమించిన 11వేల పోలీసు బలగాలకు ఒక్కొక్కరికి 10లక్షల రూపాయల చొప్పున భీమా, ఎస్.పి.ఓ.లకు రెండు లక్షలు భీమా, మావోయిస్టులతో యుద్ధంలో చనిపోయినవారి కుటుంబీకులకు ఉద్యోగాలు, మావోయిస్టుల దాడిలో గాయపడిన వారిని కొద్ది గంటల్లో హెలికాప్టర్ల

ద్వారా తరలించటం, ఇన్‌ఫార్మర్లకు పూర్తి రక్షణ మొదలైన ప్రోత్సాహక పద్ధతులు అవలంభిస్తున్నారు.

ఝార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లలోని సుసంపన్న ఖనిజ వనరుల ప్రాంతాలను చేజిక్కించుకొని, యథేచ్ఛగా ఆ సంపదను కొల్లగొట్టడం అనేదే ఆ రాష్ట్రాల్లో పాలకవర్గాలు విప్లవకారులపై అతి క్రూర యుద్ధాన్ని నడపడం వెనుక, ఉధృతమైన వారి సైనిక ఎదురుదాడి వెనుక ఉన్న ఒక తక్షణ ముఖ్య కారణం. పై పరిణామాలన్నింటిని దృష్టిలో ఉంచుకుంటూ మనం మన పనిని, మనం నడుపుతున్న విప్లవ యుద్ధాన్ని సమీక్షించుకోవాలి.

శత్రు ఎదురుదాడిని ఓడించి ప్రజాయుద్ధంలో ఇంకా గొప్ప పురోగతిని సాధించడానికి, సైనిక అంశంతో పాటు పై అంశాలన్నింటిపైనా కేంద్రీకరించాలి.

## నాలుగు మేజర్ కర్తవ్యాల సమీక్ష

అత్యంత అనుకూలంగా ఉన్న దేశీయ, అంతర్జాతీయ పరిస్థితి వల్ల ఉద్భవిస్తున్న అద్భుత అవకాశాలను వినియోగించుకొని భారత విప్లవానికి ఒక గొప్ప గెంతు తీసుకువచ్చేలా సరియైన గుణపాఠాలను తీసుకోవడానికి ఇప్పుడు మనం గత రెండేళ్లలో పొందిన అనుభవాలను స్వీయ విమర్శనాపూర్వకంగా సమీక్షించి సంశ్లేషించుకుందాం.

మొదటి సి.సి. సమావేశం తరువాతి రెండేళ్ల కోసం నాలుగు మేజర్ కర్తవ్యాలను చేపట్టింది. అవి :

1. దేశమంతటా ప్రజాయుద్ధాన్ని పెంపొందించి తీవ్రతరం చేయటం, గెరిల్లాజోన్లను స్థావర ప్రాంతాలుగా పరివర్తన చెందించటానికి నిర్దిష్టమైన సమయబద్ధ ప్లానులను రూపొందించుకోవ టం, రాజకీయాధికార అంగాలను, విప్లవ ఐక్యసంఘటనను నిర్మించి బలోపేతం చేయటం, ప్రజా ఉద్యమం, ప్రజాసంఘాలతో సహా అన్ని కార్యకలాపాలను కేంద్ర కర్తవ్యాన్ని పూరించే దిశలో మల్చడం, పార్టీ,పి.ఎల్.జి.ఏ., ఐక్యసంఘటనలను బలోపేతం చేయటం మరియు విముక్తి ప్రాంత స్థాపన లక్ష్యంతో ఆ దిశలో ఏరియాలను మెట్టుమెట్టుగా అభివృద్ధి చేయటం అనేదే ప్రధాన కర్తవ్యం. పోరాటాలు తక్కువ స్థాయిలో ఉన్నచోట గెరిల్లాజోన్లను నిర్మించే పర్‌స్పెక్టివ్‌తో పోరాటాలను తీవ్రం చేయాలి, విస్తరింపజేయాలి. ఈ ప్రధాన కర్తవ్యాన్ని నెరవేర్చడానికి అది విభిన్న రాష్ట్రాల్లోని పార్టీ నాయకత్వ కమిటీలకు నిర్దిష్టమైన సమయబద్ధమైన కర్తవ్యాలను రూపొందించాలనీ, ఆ కర్తవ్యాలను నెరవేర్చడంలో ప్రత్యక్ష నాయకత్వాన్ని అందించాలనీ నిర్దేశించింది.
2. విభిన్న స్థాయిల్లో ఐక్యతా ప్రక్రియను పూర్తి చేయటం, ఉన్న కమిటీలను పునర్నిర్మించటం, నూతన కమిటీలను ఏర్పాటు చేయటం, రెండు గెరిల్లా సేనలను విలీనం చేయటం, పి.ఎల్.జి.ఏ. అంతటా సైనిక ఫార్మేషన్లలో సారూప్యత తీసుకురావటం, విభిన్న స్థాయిల్లో కమిషన్లు, కమాండ్లు ఏర్పరచటం, మునుపటి రెండు పార్టీల ప్రజాసంఘాలను ఐక్యపర్చటం.
3. పార్టీ మౌలిక డాక్యుమెంట్లపై పార్టీ అంతటా అధ్యయన తరగతులు నిర్వహించటం, పార్టీ సైద్ధాంతిక-రాజకీయ పంథాపై మొత్తం పార్టీనంతా ఐక్యం చేయటం, డాక్యుమెంట్లపై వాదోపవాదాలను ప్రోత్సహించి, పార్టీ పంథాను ఇంకా బలోపేతం చేసే ఉన్నతస్థాయి

ఐక్యత సాధించటం కోసం రాష్ట్ర స్థాయిలోనూ, కింది స్థాయిల్లోనూ మహాసభలు జరపటం, అన్ని స్థాయిల్లో ఆలోచనలో ఐక్యత, సంకల్పంలో ఐక్యత, కార్యాచరణలో ఐక్యత సాధించటం కోసం కాంగ్రెస్‌ను పూర్తి చేయటం అనే కర్తవ్యం.

4. కార్మికవర్గంలో పార్టీని నిర్మించి బలోపేతం చేయటం, మిలిటెంట్ కార్మికవర్గ ఉద్యమాన్ని నిర్మించటం, విప్లవానికి మూడవ అద్భుత ఆయుధమైన ఐక్యసంఘటనను నిర్మించి బలోపేతం చేయటం కోసం రాజకీయ సమస్యలపై విశాలమైన ప్రజాఉద్యమాలను నిర్మించటం అనే కర్తవ్యం.

కేంద్ర కమిటీ, పి.బి., సి.ఎం.సి., ఆర్.బి.లు తదితర కేంద్ర అంగాలు, డిపార్టుమెంట్లు పై కర్తవ్యాలపై కేంద్రీకరించే యత్నం చేసి దేశంలో యుద్ధాన్ని పురోగమింపజేసే పై కర్తవ్యాల పరిపూర్తికై సి.సి. రెండవ సమావేశంలోనూ, పి.బి., సి.ఎం.సి., ఆర్.బిల వివిధ సమావేశాల్లోనూ ఎప్పటికప్పుడు నిర్దిష్ట నిర్ణయాలు తీసుకున్నాయి. గత రెండేళ్ల కాలంలో ఈ పై కర్తవ్యాలను అమలు చేసే క్రమంలో కర్నాటకలోని మైనారిటీ మితవాద అవకాశవాద పంథా వంటి కొన్ని తప్పుడు ధోరణులు, పార్టీ పంథాకు అతిక్రమణలు కూడా తలెత్తాయి.

## పార్టీని నిర్మించడం

### అన్ని స్థాయిల్లో పార్టీ కమిటీలను విలీనం చేయడం, బలోపేతం చేయడం :

విలీనం అయిన వెంటనే మిగిలిన విప్లవ శక్తులను ఐక్యం చేయడం కోసం మనం ప్రయత్నాలు కొనసాగించాం. చాలాకాలంగా విప్లవోద్యమంతో ముడిపడి ఉన్న విప్లవ సంస్థలు, వ్యక్తులను కాంటాక్టు చేసి చర్చలు జరిపి వారిని మన పార్టీ ఆధ్వర్యంలోకి తీసుకువచ్చే ఉద్దేశ్యంతో ప్రయత్నాలు చేశాం. విలీనం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ నవంబర్ రెండవ వారంలో దేశమంతటా ఒక పెద్ద రాజకీయ ప్రచార క్యాంపెయిన్ నిర్వహించాం. సమావేశాలు నిర్వహించాం. పత్రికా ప్రకటనలు ఇచ్చాం. పెద్దయెత్తున ప్రచారం చేపట్టాం. వీరిలో కొన్ని శక్తుల నుండి సానుకూలమైన ప్రతిస్పందన వచ్చింది. ఇందులో కొందరు పార్టీతో కొనసాగనారంభించారు.

సి.సి. నిర్ణయం ప్రకారం పార్టీ అంతటా అన్ని స్థాయిల్లో విలీన ప్రక్రియను పూర్తి చేయడానికి మొదటి ప్రాధాన్యతనిచ్చాం. అన్ని స్థాయిల్లో మునుపటి రెండు పార్టీల యూనిట్లను విలీనం చేయడానికి దాదాపు ఒక సంవత్సరం పట్టింది. కేంద్రకమిటీల విలీనం తర్వాత ఈ అత్యంత ప్రాముఖ్యత కలిగిన పనిలో మన ఆర్.బి.లు, నాయకత్వ పార్టీ కమిటీలు, రాష్ట్ర/స్పెషల్ ఏరియా/స్పెషల్ జోనల్ కమిటీలు అనేక నెలల పాటు పూర్తిగా నిమగ్నమయ్యాయి. రాష్ట్ర స్థాయి ప్లీనాలు, ప్రత్యేక సమావేశాలు నిర్వహించి మునుపటి రెండు పార్టీల యూనిట్లను కలిపి కొత్త కమిటీలను పునర్నిర్మాణం చేయడం జరిగింది. అనేక రాష్ట్రాలలో ఎస్.ఎం.సి.లు, సెక్రటేరియట్‌లతో పాటు వివిధ సబ్ కమిటీలు, డిపార్టుమెంటులు ఏర్పడ్డాయి. తత్సంబంధిత సైనిక ఫార్మేషన్లు, ప్రజాసంఘాల యూనిట్లు విలీనమయ్యాయి. ఈ రకంగా ఈ విలీనం పార్టీ కమిటీలు విస్తరించి బలోపేతం కావడానికి, వివిధ డిపార్టుమెంట్లు ఏర్పడడానికి, పార్టీ కొత్త ఏరియాలకు విస్తరించడానికి మంచి అవకాశం కలిగింది.

విలీనానికి ముందు చాలా ఏళ్ల పాటు మునుపటి రెండు పార్టీల మధ్య చాలా తీవ్రమైన ఉద్రిక్తతలు ఉండిన బి.జె.లో అత్యంత ఉత్సాహం మధ్య విలీన ప్రక్రియ పూర్తయింది. ఇరుపక్షాలూ నిజాయితీతో కూడిన లోతైన ఆత్మవిమర్శ చేసుకున్నాయి. సమస్యలను కామ్రేడ్లీ వాతావరణంలో పరిష్కరించుకున్నాము. విలీనం తర్వాత బిజెబి-ఎస్.ఏ.సి.ని బి.జె.ఎస్.ఏ.సి.గా తిరిగి ఏర్పాటు చేయడం జరిగింది. పశ్చిమ బెంగాల్‌లోని ఎం.బి.పి. ఏరియాను బి.జె.బి. నుండి విడదీసి పశ్చిమ బెంగాల్ రాష్ట్ర కమిటీ కిందికి తేవడం జరిగింది. బి.జె.ఎస్.ఏ.సి. పరిధి కింద ఉన్న ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్‌లలోని ప్రాంతాలను విడదీసి ఆయా రాష్ట్రాల నాయకత్వ కమిటీల ఆధ్వర్యంలోకి తేవడం జరిగింది. ఏ.ఓ.బి.ఎస్.జడ్.సి. కింద ఉన్న బాసధార డివిజన్‌ను విడదీసి ఒరిస్సా ఎస్.ఓ.సి. కిందకు తీసుకువచ్చాం. ఛత్తీస్‌గఢ్‌లో రాష్ట్ర కమిటీని, ఒరిస్సాలో ఎస్.ఓ.సి.ని ఏర్పాటు చేశాము. ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా రాష్ట్రాలను చూడటానికి ఒక కొత్త ఆర్.బి.ని ఏర్పాటు చేశాము.

3యులో ఎస్.ఏ.సి., కింది స్థాయి కమిటీలను పునర్నిర్మించాము. యు.కె.లో మునుపటి రెండు పార్టీల కామ్రేడ్ల మధ్య ప్రిజుడిస్, అపార్థాలు చాలా తీవ్రంగా ఉండినాయి. కామ్రేడ్లీ వాతావరణంలో విమర్శ-స్వీయ విమర్శలను నిర్వహించి, మా-లె-మా ఆధారంగా సమస్యలను లోతుగా చర్చించి పరిష్కరించడానికి ప్రయత్నాలు జరిగాయి.

పంజాబ్‌లో ఐక్యతా ప్రక్రియ త్వరగానే పూర్తయింది. అయితే రెండు రాష్ట్ర యూనిట్లను ఐక్యం చేసే ముందు అవసరమైన సన్నాహాలు చేయలేదు. దాంతో రాజకీయ భిన్నాభిప్రాయాలను పరిష్కరించడానికి చాలా సమయం పట్టింది. హర్యానా, ఢిల్లీ, కేరళ, అస్సాంలలో కమిటీలను పునర్నిర్మించడం జరిగింది. కేరళలో ఇద్దరు కమిటీ సభ్యుల విచ్ఛిన్నకర కార్యకలాపాల వల్ల కమిటీ త్వరలోనే నిర్వీర్యమైంది. ఈ సమస్యను పరిష్కరించడానికి ఒక రాష్ట్ర ప్లీనం జరిపి కొత్త రాష్ట్ర నాయకత్వ కమిటీని ఎన్నుకున్నాం. మిగిలిన రాష్ట్రాలలో పాత కమిటీలే కొనసాగాయి.

మొత్తంగా గత రెండేళ్లలో ఏరియా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి దాకా పార్టీ కమిటీలు మరింత సుసంఘటితమయ్యాయి. కమిటీలు పెద్దవయ్యాయి. కొన్ని డి.సి., డివిసి, జెడ్.సి.లలో సెక్రటేరియట్‌లు ఏర్పాటు అయ్యాయి. ఈ కమిటీలకు కొత్త సభ్యులను ప్రధానంగా స్థానిక రిక్రూట్లు, ఆదివాసీలు ఇతర పీడిత వర్గాల నుండి ప్రమోట్ అయ్యారు. అయినప్పటికీ కొన్ని బలహీనతలు ఉన్నాయి. అలానే మహిళా కేడర్లను అభివృద్ధి చేయడంలోనూ, వారిని ఉన్నత కమిటీల్లోకి ప్రమోట్ చేయడంలోనూ కొన్ని బలహీనతలు ఉన్నాయి. ఒకటికంటే ఎక్కువ పార్టీ సెల్ ఉన్న కొన్ని గ్రామాల్లో గ్రామ పార్టీ కమిటీలను కూడా ఏర్పరిచాము.

### ఏకరూపతా సమస్య :

విలీన ప్రక్రియ విజయవంతంగా పూర్తయినప్పటికీ పార్టీలో ఏకరూపతా సమస్య ఉంది. దీనికి కారణాలను ఏప్రిల్ 2006 సమావేశంలో పి.బి. గుర్తించింది. సంక్షిప్తంగా అవి : *ఐక్య పార్టీ ఏర్పడిన తర్వాత గత 18 నెలల్లో మునుపటి రెండు పార్టీల అన్ని స్థాయిల కేడర్ల మధ్య సంబంధాలు పాజిటివ్‌గా అభివృద్ధి అయ్యాయి. మొత్తంగా ఐక్యతా స్ఫూర్తి కింది స్థాయి నుండి మొత్తం పార్టీ అంతటా విస్తరించింది. అయినప్పటికీ ఏకరూపతను సాధించడంలో ఎన్నో చారిత్రక, భావనాపర, ఆచరణ సంబంధిత విషయాలు, ప్రవర్తనలు తదితర కారణాల వల్ల ఇంకా*

*సమస్యలు నెలకొని ఉన్నాయి.*

మౌలిక డాక్యుమెంట్లు, భావనలు, మునుపటి రెండు పార్టీల ఉద్యమాల చారిత్రక అభివృద్ధి పైన పార్టీ అంతటా సమగ్రమైన ఎడ్యుకేషన్ అందించడం అత్యంత అవసరమని పి.బి. తీర్మానం చెప్పింది. పెరుగుతున్న శత్రు బహుముఖ దాడిని ఐక్యంగా ఉక్కు పిడికిలిలా ఎదుర్కోవటం నేటి తక్షణ అవసరమని అది గుర్తింపజేసింది. దీనికోసం పార్టీ క్యాడర్ అంతా పార్టీ ప్రయోజనాలు, మన దేశ పీడిత ప్రజల ప్రయోజనాలు, ఒక కొత్త వర్గరహిత సమాజం ఏర్పాటు చేయాల్సిన ఉన్నత లక్ష్యానికి అన్నింటికంటే ఉన్నత స్థానం ఇచ్చి ఆదర్శపూరితమైన విప్లవ నమూనాలుగా నిలబడాల్సిన అవసరం ఉంది.

## వివిధ స్థాయిల్లో మహాసభలు :

సి.సి. మొదటి సమావేశం తీసుకున్న మూడవ ప్రధాన కర్తవ్యం - మొత్తం పార్టీ కేడర్లందరికీ మౌలిక డాక్యుమెంట్లపై ఎడ్యుకేట్ చేయడం, వివిధ స్థాయిల్లో మహాసభలు నిర్వహించి కాంగ్రెస్‌ను ముగించుకొని తద్వారా భావైక్యత, సంకల్ప ఐక్యత, కార్యాచరణలో ఐక్యతను సాధించడం, అందుకనుగుణంగా దాదాపు అన్ని రాష్ట్రాల్లోనూ పార్టీ మౌలిక డాక్యుమెంట్లపై క్లాసులు జరిగాయి. ఏ.పి., ఎన్.టి., ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా, అస్సాంలలో తప్ప మిగతా అన్ని రాష్ట్రాలలో వివిధ స్థాయిల్లో కాన్ఫరెన్స్‌లు విజయవంతంగా జరిగాయి. రాజ్యపు తీవ్రతరమైన దాడి వల్లనూ, మన పాకెట్లలో నిరంతర కూంబింగ్ ఆపరేషన్ల వల్లనూ, ఇటీవలి నెలల్లో జరిగిన రాష్ట్ర నాయకత్వపు నష్టాల వల్లనూ ఏ.పి.లో మహాసభను జరపలేకపోయాం. ఎన్.టి.లో తీవ్ర నిర్బంధమే గాక అనుకున్న సమయానికి రాష్ట్ర మహాసభను జరపడం గురించి సి.ఆర్.బి. లోపల సరియైన సమన్వయం లేకపోవడం అనే సమస్య ఉండడం కూడా కారణం. ఛత్తీస్‌గఢ్‌లో తీవ్ర నిర్బంధం, ప్రత్యేకించి గత సంవత్సర కాలంలో ఏమాత్రం తగ్గని రాజ్య నిర్బంధం, ఇటీవలి నెలల్లో నాయకత్వ కామ్రేడ్ల అమరత్వం, అరెస్టులు పార్టీలోని సమన్వయంపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి. ఒరిస్సాలో సన్నాహాలన్నీ జరిగినప్పటికీ, శత్రు దమనకాండ మూలంగానూ, ఏ.ఓ.బి. నుండి రావాల్సిన కేంద్ర కమిటీ సభ్యుడు నిర్బంధం కారణంగా హాజరు కాలేక పోయినందున మహాసభ వాయిదా వేయబడింది. అస్సాంలో - రాష్ట్ర పార్టీలో తలెత్తిన నిర్మాణపర సమస్యల వల్ల కాన్ఫరెన్స్‌ల ప్రక్రియ పూర్తి కాలేదు.

కొన్ని రాష్ట్రాలలో మహాసభలను జరపడంలో లోపాలు ఉన్నప్పటికీ మొత్తం మీద, తీవ్ర నిర్బంధం మధ్య మహాసభల ప్రక్రియను పూర్తి చేయడంలోనూ, పార్టీలో ఉన్నత భావైక్యతను తీసుకురావడం లోనూ, కేడర్లు పార్టీ పంథాను దృఢంగా గ్రహించేలా ఎడ్యుకేట్ చేయడంలోనూ విజయవంతమయ్యాం. ఒక ప్రజాస్వామిక వాతావరణంలో నిర్మొహమాటంగా రాజకీయ చర్చలు చేసి పార్టీ డాక్యుమెంట్లను సుసంపన్నం చేయడానికి ఎన్నో సవరణలను ప్రతినిధులు స్వేచ్ఛగా ప్రవేశపెట్టారు. పార్టీ శ్రేణుల్లో ఇది ఉత్సాహాన్ని పెంపొందించింది. పనిని సమగ్రంగా సమీక్షించి, చర్చించిన తరువాత ప్రతి రాష్ట్రానికి నిర్దిష్టమైన తక్షణ కర్తవ్యాలను రూపొందించడం జరిగింది.

మహాసభల క్రమంలో - తగు సంఖ్యలో మహిళా ప్రతినిధులను పాల్గొనేట్లు చేయకపోవడం, కొన్ని సందర్భాలలో చర్చలకు తగినంత సమయం కేటాయించక పోవడం, ప్రతినిధుల మధ్య

ముందే సర్క్యులేట్ చేయని విషయాలపై అకస్మాత్తుగా మహాసభలో తీసుకువచ్చిన విషయాలపై చర్చను అనుమతించడం, ప్రజాసంఘాల్లోని ఫ్రాక్షన్ కమిటీలు, కొన్ని డిపార్టుమెంట్లు తదితర కొన్ని పార్టీ యూనిట్ల కామ్రేడ్ల అభిప్రాయాలు, సవరణలు తీసుకోకపోవడం లాంటి కొన్ని తీవ్ర లోపాలు కూడా జరిగాయి.

## పార్టీని నిర్మించడంలో బలహీనతలు :

ఎందరో కొత్త క్యాడర్లను పార్టీ కమిటీలలోకి ప్రమోట్ చేసి కమిటీలను విస్తృతపరచినప్పటికీ ఈ కమిటీలు ఇంకా సైద్ధాంతికంగా రాజకీయంగా నిర్మాణపరంగా చాలా బలహీనంగా ఉన్నాయి. ఇవి ఒక మేరకు సుసంఘటితం అయ్యాయి కాని, బలహీనతలు చాలా లోతుగా ఉన్నాయి. మన నాయకత్వ పార్టీ కమిటీల ప్రధాన బలహీనత మన సిద్ధాంతాన్ని లోతుగా అర్థం చేసుకోవడంలో పార్టీ మౌలిక డాక్యుమెంట్లు ముఖ్యంగా వ్యూహం, ఎత్తుగడల సారాన్ని గ్రహించడంలో వీటిని మనం పని చేస్తున్న ప్రాంతాలలోని నిర్దిష్ట పరిస్థితులకు అన్వయించడంలో లోపం. ఈ సైద్ధాంతిక రాజకీయ లోపం వల్ల ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడానికి సమర్ధవంతమైన నాయకత్వాన్ని అందించడంలో, ఉద్యమాన్ని ముందుకు తీసుకెళుతున్న క్రమంలో ముందుకొస్తున్న సమస్యలను పరిష్కరించడంలో వాటికి తగినంత పుష్టి లేదు. కింది కమిటీలు అతిగా పై కమిటీలపై ఆధారపడుతున్నాయి. కిందిస్థాయి కమిటీలు స్వతంత్రంగా తమ సమస్యలు పరిష్కరించుకొనగల్గేలా సాయపడి వాటిని అభివృద్ధి చేయడానికి పై కమిటీలు సరైన పద్ధతులను చేపట్టాలి. ఇది అతి ప్రాముఖ్యత గల విషయం. నిర్మాణపరంగా మన పార్టీ కమిటీలకు పార్టీ సెల్లులను నిర్మించడంలోనూ, స్థానిక పార్టీకి, ప్రజలకు నాయకత్వం వహించగల్గేలా వాటికి తర్ఫీదు నందివ్వడానికి దిశా నిర్దేశం, కొంతమేరకు సామర్థ్యాలు లోపించాయి. మన పార్టీకి, ఉద్యమానికి ప్రజల్లో విస్తృత ప్రభావం ఉందన్నది వాస్తవమే అయినప్పటికీ, ప్రజాసంఘాల యూనిట్లు, మిలీషియా యూనిట్లు, తదితర సంఘాలను నిర్మించి, వాటిని పనిచేయించే విషయంలో కూడా ఈ బలహీనత కనబడుతుంది. వీటిని ఈ లోపాల నుండి బయటపడేసి అత్యంత కఠినమైన పరిస్థితులలో కూడా యుద్ధాన్ని స్వతంత్రంగా నడిపే బలమైన ప్రతిభావంతమైన రాజకీయ కమిటీలుగా సుసంఘటితం చేయడానికి మనం చైతన్యవంతంగా, పథకం ప్రకారం ప్రయత్నం చేయవలసివుంది.

గ్రామ స్థాయిలో పార్టీ యూనిట్లు నామమాత్రంగా ఉండి, అట్టడుగు స్థాయిలో మన పార్టీ నిర్మాణం చాలా బలహీనంగా ఉంది. కొన్ని రాష్ట్రాలలో గ్రామ స్థాయిలో మనం పార్టీ యూనిట్లను నిర్మించాం కాని, అవి పనిచేయడం లేదు. వీటిని స్థానిక స్థాయిలో ప్రజలకు నాయకత్వం వహించే సామర్థ్యం ఉన్న నిజమైన పార్టీ నాయకత్వంలా పరివర్తన చెందించేందుకు వాటికి ఊపు నందించాలి. చాలా ప్రాంతాలలో ఇప్పటికీ మన పార్టీ కార్యకలాపాలు దళం కేంద్రంగా నడుస్తున్నాయి. ఇది ప్రజలను నిష్క్రియాపరమైన మద్దతుదారులుగా మార్చి పోరాటాలను చేపట్టడంలోనూ గ్రామ స్థాయిలోని సమస్యలను పరిష్కరించడానికీ దళాలపై ఆధారపడేలా చేస్తుంది. మనం స్థానిక స్థాయిలో పార్టీ యూనిట్లను క్రియాశీలక నాయకత్వ యూనిట్లుగా మలిచి ఈ యూనిట్ల ద్వారానే మన కార్యకలాపాలన్నింటినీ నడపాలి. మన దళాలు ఇతర పై కమిటీలు వాటిని గైడ్ చేయాలి తప్ప నేరుగా ఆ సమస్యలను చేపట్టకూడదు. దీనివల్ల ఆ పార్టీ యూనిట్ల చొరవ చచ్చిపోతుంది.

మనమొక అర్ధభూస్వామ్య, అర్ధవలస దేశంలో పార్టీని నిర్మిస్తున్నాం కాబట్టి, శ్రామికవర్గేతర ధోరణులు చాలా బలంగా ఉండడమన్నది సహజ విషయమే. భూస్వామ్య భావజాలం, సంస్కృతి, నిరంకుశాధికారతత్వం (అధారిటేరియనిజం), పెత్తందారీతనం (బ్యూరాక్రసీ), అనుభవవాదం, సంకుచిత మనస్తత్వం, పితృస్వామ్యం వగైరాల వంటి భావాలు తరచుగానే మన ఆచరణలో ప్రతిఫలిస్తాయి. వీటితోపాటు, పెటీబూర్జువా వ్యక్తితత్వం, అహంభావం, అతిప్రజాస్వామ్య ధోరణి, ఉదారవాదం, పిడివాదం, దుందుడుకువాదం, ఊహల్లో విహరించేతత్వం (రొమాంటిసిజం), ఊగిసలాట వగైరాల వంటి బూర్జువా ధోరణులు కూడా విస్తృతంగానే నెలకొని ఉన్నాయి. అందుచేత, పార్టీ కేడర్లను ఎడ్యుకేట్ చేసి తర్ఫీదునందించి ఈ బలహీనతలను సరిదిద్దడంలో నాయకత్వపు, పార్టీ నాయకత్వ కమిటీల పాత్ర ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది. పీడిత వర్గాలతో మమేకమై, వర్గపోరాటంలో క్రియాశీలంగా పాల్గొంటూ, మార్క్సిజం-లెనినిజం-మావోయిజాన్ని అధ్యయనం చేయడం ద్వారానూ, ఈ శ్రామికవర్గేతర ధోరణులతో చైతన్యపూర్వకంగా ఎడతెగకుండా పోరాడడం ద్వారానే ఒక బలమైన శ్రామికవర్గ పార్టీ ఆవిర్భవించగలదు.

కార్మికవర్గం నుండి చాలా తక్కువ రిక్రూట్‌మెంట్ వుండడం పార్టీని నిర్మించడంలో మన అతి ముఖ్య బలహీనతలలో ఒకటిగా ఉంది. గ్రామీణ ప్రాంతాలలో పునాది వర్గాల నుండి కొంత మేరకు రిక్రూట్‌మెంట్ ఉన్నప్పటికీ వారిని నాయకత్వ కమిటీలలోకి ప్రమోట్ చేయడంలో చాలా బలహీనతలు ఉన్నాయి. పునాది వర్గాల నుండి ముఖ్యంగా దళితులు, మహిళలు, ఆదివాసీలు, భూమిలేని రైతాంగం, పేద రైతాంగం, పట్టణ కార్మికవర్గం నుండి ఇంకా అధికంగా క్యాడర్‌ను రిక్రూట్ చేసుకోవడం, వర్గపోరాట క్రమంలో వారిని కార్మిక వర్గ విప్లవ నాయకులుగా మలచడం పార్టీ ముందున్న ప్రప్రథమ కర్తవ్యం.

## ఐక్యతా చర్చలు, ఇతర సోదర పార్టీలతో మన సంబంధాలు

ఈ కాలంలో సిపిఐ (ఎంఎల్)-నక్సల్బరీ, ఆర్‌సిసిఐ (ఎంఎల్‌ఎం), కోఆర్డినేటింగ్ కమిటీ, సిపిఐ ఎంఎల్ సెకండ్ సిసి, సి.పి.ఐ. (ఎం.ఎల్.) న్యూ లైన్, సిపిఐ (ఎంఎల్)జనశక్తిలోని ఒక ఫాక్షన్‌తో ద్వైపాక్షిక చర్చలు నిర్వహించాం. సిపిఐ (నక్సల్బరీ) మావోయిజం గురించి, గెరిల్లాబేస్‌లు వగైరాల గురించి ప్రశ్నలు లేవనెత్తింది. రిమ్‌లో భాగం కాని పార్టీలతో ఐక్యతపై వారికి ఆసక్తి లేదు. కాబట్టి మనతో ఐక్యతా చర్చలపై వారికి ఆశక్తి లేదు. వాళ్లు సంయుక్త కార్యకలాపాలు మాత్రమే ప్రతిపాదించారు. వాళ్ల అనుభవాల సంశ్లేషణనూ, మన మౌలిక డాక్యుమెంట్లపై వాళ్ల నిర్దిష్ట అభిప్రాయాలను కోరాం. ఆర్‌సిసిఐ (ఎంఎల్‌ఎం) మన డాక్యుమెంట్లపైన ఐక్యతకు ఉన్న అవకాశాల గురించి తమ అభిప్రాయాలను పంపుతామన్నారు. మనం సిపిఐ(ఎంఎల్) జనశక్తితో మన ద్వైపాక్షిక సంబంధాలను కొనసాగించాం. జనశక్తి చాలా కాలంగా మితవాద అవకాశపంథాను అనుసరించే పార్టీగా మనం గుర్తిస్తున్నాం కాబట్టి, అది తన గత పంథా గురించి ఆత్మవిమర్శనాత్మక సమీక్ష చేసుకొని గతంతో స్పష్టమైన విభజన రేఖను గీసుకుంటేతప్ప దానితో ఐక్యత కోసం ముందుకు పోవద్దని మనం నిర్ణయించుకున్నాం. విలీనానికి ముందు మునుపటి రెండు పార్టీల వైఖరి కూడా అదే. కాబట్టి అది తన పిఓఆర్ తయారు చేసుకొని, మనకు పంపిస్తే దానిని బట్టి ఐక్యతా చర్చలు సాధ్యమా కాదా అనే విషయం తెలియజేస్తామని మన అభిప్రాయం వాళ్లకు తెలియజేశాం. జెఎస్ కామ్రేడ్స్ సాధ్యమైనంత త్వరలో పిఓఆర్‌ను మనకు పంపిస్తామన్నారు. కానీ

రెండేళ్ళైనా ఇప్పటికీ పంపలేదు. ఈ మధ్యకాలంలో వాళ్ల పార్టీకి చాలా నష్టాలు కలిగాయి. కొద్ది కాలం క్రితం వాళ్ల నాయకుడు అరెస్టు అయ్యాడు. దీంతో ఐక్యతా క్రమం మరింత ఆలస్యం అవుతుంది.

మొత్తంగా, ఈ కాలంలో, కొన్ని గ్రూపులు మన పార్టీలో చేరాయి. ఇతర విప్లవ సంస్థలతోనూ, కొన్ని ఇతర సంస్థలలోని విప్లవకర సెక్షన్‌తోనూ ఐక్యతకు కొంత అవకాశం ఉంది.

## సి.సి. ఫంక్షనింగ్

ఐక్య పార్టీ ఏర్పడిన తర్వాత రెండు సిసి సమావేశాలు మాత్రమే జరిగాయి. విలీనం సమయంలోనే మొదటి సమావేశం జరిగింది.ఆ సమావేశంలో ప్రధానంగా పార్టీ అంతటా విలీన ప్రక్రియను పూర్తి చేయడం, విలీనాన్ని గురించిన రాజకీయ ప్రచారం చేయడం, కొన్నిరాష్ట్రాలలో నిర్మాణపరమైన మార్పులు తీసుకురావడం వంటి విషయాలపైనే కేంద్రీకరించింది. ఇది మునుపటి రెండు పార్టీల సభ్యుల మధ్య పరస్పర అవగాహన కొంతమేరకు పెంపొందించుకోవడంలో సహాయపడింది. కొంత మంది సభ్యులు ఈ సమావేశానికి హాజరు కాలేకపోవడం వల్ల ఈ సమావేశానికి కొన్ని పరిమితులు ఉన్నాయి.

ఒక సంవత్సరం తరువాత సిసి రెండవ సమావేశం జరిగింది. కాని, శత్రు నిర్బంధం వల్ల తలెత్తిన టెక్నికల్ సమస్యల వల్ల ఈ సమావేశ సమయాన్ని తగ్గించవలసి వచ్చింది. సాధ్యమైనంత తక్కువ సమయంలో సమావేశం పూర్తి చేయవలసి రావడంతో ఈ సమావేశంలో అతి ముఖ్య, అత్యవసర సమస్యలను మాత్రమే చేపట్టడం జరిగింది. మరో సిసిఎం జైలు నుంచి విడుదల కావడంతో అతనిని సిసిలోకి కోఆప్ట్ చేసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో పశ్చిమ బెంగాల్ పిబిఎం, సిసిఎం తదితర కామ్రేడ్స్ అరెస్టు కావడానికి కారణాలు, వీటి వల్ల ఉత్పన్నమైన పరిస్థితిని సమీక్షించి పార్టీలో ఉన్న సీరియస్ బలహీనతలు, లోపాల నుండి బయటపడడానికి మార్గదర్శక సూత్రాలను అందించింది. ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా రాష్ట్రాల కోసం కొత్త ఆర్‌బి ఏర్పాటు, పంజాబ్ వ్యవసాయంలో ఉత్పత్తి సంబంధాలపై అధ్యయన బృందం ఏర్పాటు, రాబోయే కాంగ్రెస్ కోసం గీటురాయి, ప్లాన్, మార్గదర్శక సూత్రాలు వంటి మరికొన్ని ముఖ్యమైన విషయాలపైన, కొన్ని నిర్మాణపరమైన సమస్యలపైన నిర్ణయాలు తీసుకుంది. సిసి సమావేశాలను నిర్వహించడంలో తలెత్తిన సమస్యలు, రెండు సమావేశాలు పరిమితులతోనే జరగడం వల్ల, ఈ కాలంలో పిబి, ఆర్‌బిలే ముఖ్య పాత్ర నిర్వహించాయి.

అన్ని రాష్ట్రాలను కవర్ చేస్తూ ఐదు ఆర్‌బిలను ఏర్పాటు చేయడం, రాష్ట్రాల లోని పరిస్థితిని మరింత మెరుగ్గా సమిష్టిగా అర్థం చేసుకోవడానికి ఉద్యమాన్ని గైడ్ చేయటానికి సమస్యలను పరిష్కరించటానికి తోడ్పడింది. నాలుగు ఆర్‌బిలు పనిచేశాయి గాని, కొత్తగా ఏర్పాటైన ఆర్‌బి, అది పూర్తి స్థాయి సమావేశం జరుపుకునే లోపలే దానికి ఇన్‌ఛార్జ్‌గా ఉన్న పిబిఎం అరెస్టు కావడంతో స్వల్పకాలంలోనే సమస్యలను ఎదుర్కొంది. మొత్తం మీద, రెండు సిసి సమావేశాల మధ్య కాలంలో, తమ పరిధిలోకి వచ్చే రాష్ట్రాలకు సంబంధించిన రాజకీయ, నిర్మాణపర, సైనిక నిర్ణయాలను ఆర్‌బిలు తీసుకున్నాయి. అయితే ఇప్పటికీ సమిష్టి పని పద్ధతి పెంపొందించుకోవడంలో రాష్ట్రాలలో, పార్టీలో, పార్టీ పంథాలో పెడ ధోరణులు తలెత్తినప్పుడూ, అంతేకాక, ఇతర పార్టీలతో

రాజకీయ వాదోపవాదాలను నిర్వహించడంలోనూ, ముఖ్య సమస్యలపై ఎప్పటికప్పుడు సర్క్యులర్‌లను పంపడంలోనూ, తన సమన్వయం సురక్షితంగా పనిచేయడం కోసం సరియైన మెకానిజం ఏర్పాటు చేయడంలోనూ బలహీనతలు, లోపాలు ఉన్నాయి. ఆర్‌బిలు తమ ప్రాంతాల్లోని అన్ని సమస్యలను స్వతంత్రంగా పరిష్కరించడానికి కృషి చేయాలి. నిర్దిష్ట పరిస్థితుల అధ్యయనంపై కేంద్రీకరించి, ఆ పరిస్థితులకు అనుగుణంగా ఎత్తుగడలు రూపొందించాలి. తీవ్రమైన శత్రు నిర్బంధం మధ్యనే తమ బ్యూరోలు సరిగా పనిచేయడానికి, రాష్ట్రాలతో సమన్వయం చేసుకోవడానికి తగిన పకడ్బందీ మెకానిజం ఏర్పాటు చేసుకోవాలి. ఈ విషయంలో ఇప్పటికీ స్పాంటేనిటీ, ఉదారవాదం ఉన్నాయి.

ఇక పి.బి. ఫంక్షనింగ్ విషయానికి వస్తే, ఈ కాలంలో అది సాపేక్షికంగా కొంత మెరుగ్గా ఉంది. ఐదు సమావేశాలు జరిగాయి. అయితే మొదటి రెండు సమావేశాలలో మాత్రమే అందరు సభ్యులు హాజరయ్యారు. కా. వరుణ్‌దా 2005 మేలో అరెస్టయ్యారు. మూడవ సమావేశం ఆయన లేకుండానే జరిగింది. 2006 ఏప్రిల్‌లో జరిగిన నాలుగవ సమావేశం నాటికి మరిద్దరు కామ్రేడ్స్ లేరు. 2005 అక్టోబర్‌లో కా. కె.ఎస్. (షంషేర్ సింగ్ శేరి) అమరులయ్యారు. డిసెంబర్ చివర్లో కా. విజయ్‌దా అరెస్టు అయ్యారు. ఈరకంగా నక్సల్బరీ నాటి నుండి పార్టీతో పాటు ఉన్న ముగ్గురు సీనియర్ పి.బి. సభ్యులు ఐక్యత తర్వాత ఒక సంవత్సర కాలంలోనే హాజరు కాలేకపోవడంతో మొత్తం పి.బి., సి.సి.ల పని విధానంపై చాలా ప్రభావం వేసింది. ప్రధాన కార్యదర్శికి, ఇతర పి.బి. సభ్యులకు మధ్య, పి.బి. ఆర్.బి.ల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేసుకోవడానికి అవసరమైన యంత్రాంగాన్ని పి.బి. అభివృద్ధి చేసుకోవాలి.

ఈ కాలంలో పి.బి. రాజకీయ, నిర్మాణపరమైన విషయాల్లో కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంది. ఆర్.బి. సమావేశాలకు హాజరై వాటి పరిధిలో ఉన్న రాష్ట్రాల్లోని ఉద్యమాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ఆర్.బిలను గైడ్ చేసింది. సబ్ కమిటీలను గైడ్ చేయటానికి ప్రయత్నం చేసింది. సర్క్యులర్లు విడుదల చేసింది. పీపుల్స్‌వార్/లాల్‌పతాకా సంచికలు రెండింటిని తీసుకువచ్చింది. రాజకీయ కేంపెయిన్‌ల కోసం పిలుపులనిచ్చింది. విభిన్న రాష్ట్రాల్లోని ఉద్యమాన్ని సమిష్టిగా అర్థం చేసుకోవడానికి ప్రయత్నించింది. ఇతర రాష్ట్రాలలోని ఉద్యమాలను అర్థం చేసుకోవడం కోసం సంబంధిత ఇన్‌ఛార్జ్ పి.బి. సభ్యులకు సహాయం చేయడం కోసం కొంతమంది పి.బి. సభ్యులు ఇతర ఆర్.బి.ల, రాష్ట్ర కమిటీల సమావేశాలకు హాజరయ్యారు. ఇది ఒకవైపు ఆయా ఆర్.బి.లు, రాష్ట్ర కమిటీలు, పి.బి. సభ్యుల ద్వారా ఇతర రాష్ట్రాల అనుభవాలను అర్థం చేసుకోవడంలోనూ, పి.బి. సభ్యులు ఆ రాష్ట్రాల అనుభవాలను అర్థం చేసుకోవడంలోనూ సహాయపడింది. తాము నాయకత్వం వహిస్తున్న ఉద్యమానికి సంబంధించి పి.బి. సభ్యులకు కూడా పరిమితమైన అనుభవం ఉంది. అందువల్ల మొత్తం ఉద్యమం గురించి పి.బి.లో ఒక సమిష్టి అవగాహన పెంపొందడం కోసం ఇటువంటి ఇంటరాక్షన్ చాలా అవసరం. ముఖ్యంగా విలీనం నేపథ్యంలో మునుపటి రెండు పార్టీల నాయకత్వంలో ఉన్న ఉద్యమాల గురించి పి.బి.తో సహా పార్టీ నాయకత్వ కమిటీల అవగాహనలో ఉన్న అంతరం వల్ల ఈ ఇంటరాక్షన్ మొత్తం పరిస్థితిని, ఉద్యమ స్థితిని వస్తుగతంగా అర్థం చేసుకోవడంలో సహాయపడింది.

మొత్తం పార్టీకి రాజకీయ దిశను, మార్గదర్శక సూత్రాల నందించడానికీ, రెండు సి.సి. సమావేశాల మధ్యకాలంలో తలెత్తిన నిర్మాణపరమైన సమస్యలను పరిష్కరించడానికీ పి.బి.

ప్రయత్నం చేసినప్పటికీ, పార్టీ, ఉద్యమం మొత్తం మీద ఎదుర్కొంటున్న సమస్యలను వివిధ రాష్ట్రాలలోని నిర్దిష్ట పరిస్థితులను లోతుగా అధ్యయనం చేయడంలో లోపాలు ఉన్నాయి. వివిధ రాష్ట్రాలలోని పార్టీ కమిటీలకు సరియైన, నిర్దిష్టమైన గైడెన్స్ ఇవ్వడానికి ఈ విషయాల లోతుల్లోకి వెళ్లడం తప్పనిసరి అవసరం. పార్టీ మొత్తానికి సైద్ధాంతిక, రాజకీయ శిక్షణ నివ్వడంపై కూడా కేంద్రీకరణలో లోపం ఉంది. పత్రిక కూడా అనుకున్నట్లు సమయానికి రాలేదు. విలీన ప్రక్రియ, మహాసభలు జరపడం వంటి కర్తవ్యాలు కూడా కొన్ని రాష్ట్రాలలో ఉద్యమం ఎదుర్కొంటున్న సమస్యలపై పి.బి. కేంద్రీకరించడం మీద కొంత ప్రభావం కలిగించాయి. మొత్తం మీద పైన పేర్కొన్న లోపాల వల్ల పి.బి. తన పాత్రను సమర్థవంతంగా నిర్వహించడంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తగిన గైడెన్స్ అందించడంలో తగు పాత్ర నిర్వహించలేక పోయింది.

## క్లుప్తంగా మన బలహీనతలు

ఇప్పటికీ సి.సి. ఒక సమిష్టి టీంగా ఇంకా ఎదగవలసే ఉంది. పార్టీ, మొత్తం ఉద్యమం ఎదుర్కొంటున్న సమస్యలపై సి.సి. సభ్యులు పట్టు సాధించాల్సి ఉంది. పార్టీకి, దేశంలోని ప్రజాయుద్ధానికి ప్రభావయుతంగా నాయకత్వం అందించడానికి తమ సైద్ధాంతిక, రాజకీయ స్థాయిని, నిర్మాణపరమైన సమర్థతలను పెంచుకోవాలి. కొందరు కేంద్ర కమిటీ సభ్యులలో తమల్ని మొత్తం పార్టీకి ప్రతినిధులుగా భావించడానికి మారుగా ఒక రాష్ట్ర ప్రతినిధిగా తమల్ని పరిగణించుకునే సంకుచిత ఆలోచన కూడా కొందరు కేంద్ర కమిటీ సభ్యులలో ఉంది. తన అనుభవమే పరమమైనది లేదా ఉన్నతమైనదని భావించి అనుభవవాద, పిడివాద ఆలోచన, తన అనుభవాన్ని ఇతరులపై యాంత్రికంగా రుద్దే ప్రయత్నాలు కూడా ఉన్నాయి. మొత్తం పార్టీ అవసరాలకు అనుగుణంగా సమిష్టి నిర్ణయాలు తీసుకోవడంలో ఈ ప్రాంతీయ, డిపార్టుమెంటల్ దృష్టికోణం, అనుభవవాద ఆచరణ అడ్డంకులను ఏర్పరుస్తోంది. సంబంధిత రాష్ట్ర/స్పెషల్ జోనల్/స్పెషల్ ఏరియాల ఉద్యమాలను అంచనా వేయడంలో, కేడర్ల బదిలీలో, కొత్త ప్రాంతాలకు విస్తరించడంలో తదితరాల్లో ఇది చాలా ప్రస్ఫుటంగా ప్రతిఫలిస్తోంది.

ఇప్పటికీ వాస్తవ పరిస్థితికి సంబంధించి స్వీయాత్మక అవగాహన ఉంది. పి.బి. సభ్యులు ఇన్‌ఛార్జ్‌గా ఉన్న రాష్ట్రాలు సాధించిన ఫలితాల గురించి అతిగా చెప్పే ధోరణి, బలహీనతలను, తప్పులను, లోపాలను తక్కువ చేసి చెప్పే ధోరణి ఉంది. దీనివల్ల ఉద్యమాన్ని వస్తుగతంగా అర్థం చేసుకోవడం కఠినమౌతుంది. పి.బి., సి.సి. తీసుకున్న నిర్ణయాలను సంబంధిత ఆర్.బి.లలో, రాష్ట్రాలలో అమలు చేయడంలో సంబంధిత పి.బి. సభ్యులలో ఉదారవాదం ఉంది. కొన్ని విజయాల తర్వాత శత్రువు పట్ల అప్రమత్తంగా లేకపోవడం, ఉదాసీనత, టెక్నికల్ నియమాలను ఖచ్చితంగా పాటించడంలో ఉదారవాదం ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వంతో చర్చల తర్వాత, మధుబన్ బహూళ రెయిడ్ వంటి పెద్ద యాక్షన్స్ లోనూ ఇటువంటి ధోరణి చూడవచ్చు. ఈ అన్యవర్గ ధోరణుల నుంచి బయటపడాలి, సరియైన ఎత్తుగడలను రూపొందించడానికై శత్రువు-మన బలాబలాలు, బలహీనతలను వస్తుగతంగా అర్థం చేసుకోవడానికీ, పరిస్థితిని వస్తుగతంగా అంచనా వేయడానికీ తీవ్రంగా ప్రయత్నించాల్సి ఉంది. ఈ రకంగా వివిధ రాష్ట్రాలలో బలహీనతలు, లోపాలు కొనసాగడంలో, నివారించదగిన నష్టాలను అడ్డుకోవడంలోని వైఫల్యంలో పి.బి.లో ఉన్న

స్వీయాత్మకత, ఉదారవాదాల పాత్ర కూడా ఉంది.

## కేంద్ర ప్రచురణా బ్యూరో (సి.పి.బి.) కార్యకలాపాలు

లీగల్ పత్రికను, ఇంగ్లీషు, హిందీ భాషల్లో ప్రచురించడం సి.పి.బి. బాధ్యత. ఈ రెండేళ్ల కాలంలో పత్రిక తాలూకు ఇంగ్లీషు ప్రతి మొదటి ఏడాది క్రమం తప్పకుండా వెలువడింది. కాగా గత ఏడాది కాలంలో, అది ఇంచుమించుగా ద్వైమాసిక పత్రిక అయింది. సి.పి.బి. సభ్యులు, ఇ.బి. (ఎడిటోరియల్ బోర్డు-సంపాదక మండలి) సభ్యులు వ్యాసాలు రాసి అందించక పోవడమే పత్రిక అడపాదడపా రావడానికి వెనుకనున్న ప్రాథమిక కారణం. హిందీ ప్రతి ఒక్క సంచిక మాత్రమే వెలువడింది. విలీనం తర్వాత, హిందీ భాషా ప్రాంతాలలో పాఠకులు పెద్ద సంఖ్యలోనే ఉన్నారు కాబట్టి ఇది పెను లోపమే. కాగా, బెంగాలీ ప్రతి క్రమం తప్పకుండా వెలువడుతోంది. తమిళ ప్రతి ప్రచురణ ఇటీవలనే మొదలైంది, నాలుగు సంచికలు వెలువడ్డాయి.

ఈ కాలంలో మూడు హిందీ ప్రచురణలు వెలువడ్డాయి. అందులో రెండు మన ఉద్యమానికి సంబంధించినవి. పత్రిక యొక్క ఇ.బి. ఎన్నడూ ఒక సక్రమమైన ప్రాతిపదికపై పనిచేయలేదు.

ఏ కమ్యూనిస్టు పార్టీకైనా పార్టీ రాజకీయ పంథాను, దృక్పథాన్ని వీలైనంత విస్తృతమైన మేరలో ప్రజల్లోకి తీసుకెళ్లడంలో దాని ప్రచురణ యూనిట్‌కు ఎంతో ప్రాముఖ్యం గల పాత్ర ఉంటుంది. భారతదేశం వంటి దేశంలో కేంద్ర ప్రచురణా విభాగం అన్ని అంతర్జాతీయ పరిణామాల పైనా, అఖిల భారత పరిణామాల పైనా మన వైఖరిని, అభిప్రాయాన్ని ప్రచురించే పాత్రను నిర్వహించగలదు. కేంద్ర కమిటీ దీనిపై మరింత శ్రద్ధ పెట్టి, దానిలోకి ఇంకా ఎక్కువ మందిని కేటాయించాలి. ఇది చాలా ముఖ్యం.

కేవలం రెండు సమావేశాల తర్వాత బ్యూరో బాధ్యుడు అరెస్టు కావడం, సి.పి.బి. కార్యకలాపాలపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. పత్రిక నాణ్యతను, సర్క్యులేషన్‌ను, అందులో విషయాల సారాన్ని మెరుగుపర్చడానికి శ్రద్ధాపూరిత కృషి ఏదీ జరగలేదు. మొత్తం మీద చూసినప్పుడు సమావేశాలు జరిగాయి గానీ, బ్యూరో కార్యకలాపాలు నామమాత్రంగానే ఉండిపోయాయి. ఇ.బి. పని విధానాన్ని ఎంతో మెరుగుపర్చాల్సిన అవసరం ఉంది.

రహస్య పని పద్ధతిని పాటించాల్సి ఉండడంతో, సి.పి.బి.తో సరైన సమన్వయం లోపించిన కారణంగా ప్రచురణా యూనిట్ తీవ్ర సమస్యల నెదుర్కొంది. XX బ్యూరో దాన్ని నడపాలనే నిర్ణయం ఇటీవల దాకా ఫలితం చూపేలా నిర్ణయించబడలేదు.

## అంతర్జాతీయ డిపార్టుమెంట్ రిపోర్టు

ఈ డిపార్టుమెంటు మూడు స్థాయిల్లో కర్తవ్యాలను చేపట్టింది.

ఎ. ప్రపంచవ్యాప్తంగా నిజమైన ఇతర మావోయిస్టు పార్టీలతో సమన్వయాన్ని, మరింత ఐక్యతను నిర్మించడం

బి. సామ్రాజ్యవాద వ్యతిరేక అంతర్జాతీయ ప్రజాసంఘాలతో సమన్వయాన్ని నెలకొల్పుకోవడం, నిర్మించడం

సి. విదేశాలలో నివసిస్తున్న భారతీయులతో, ముఖ్యంగా బి మరియు సి దేశాలలో సంఘాలను నిర్మించడం

ఈ డిపార్టుమెంట్‌లో అరెస్టయిన పి.బి.ఎం, మరో వ్యక్తి మాత్రమే ఉన్నారు. దానివల్ల ఇది కూడా ఒక సరియైన డిపార్టుమెంట్‌లా పనిచేయలేకపోయింది. మన అంతర్రాష్ట్రీయ పనిలో ప్రధానమైన ఫోకస్ విదేశాలలో ఉన్న భారతీయుల సంఘాలను ఏర్పాటు చేయడం. ఈ పనికై సరియైన కామ్రేడ్‌ను కేటాయించక పోవడంతో అది ఏమాత్రం పెరగక ఉన్న స్థాయిలో ఏదో ఒకలాగా కొనసాగుతోంది. అంతర్జాతీయ ప్రజాసంఘాల్లో కూడా ఒక్క ఎ5 సంఘమే కొంత పెరిగింది. రెండు సామ్రాజ్యవాద వ్యతిరేక ఫ్రంటుల్లో పెద్దగా పాత్రను నిర్వహించలేక పోయాం. అయితే అందులో ఒకటి ఇక్కడి సమస్యల గురించి అంతర్జాతీయ స్థాయిలో లేవనెత్తడానికి ఒక మేరకు సాయపడింది.

అంతర్జాతీయ సంబంధాల్లో కొన్ని పార్టీలతో సంబంధాలలో కొంత పురోగతి ఉంది. ముఖ్యంగా ఈ మధ్య జరిగిన అంతర్జాతీయ సెమినార్‌లో రిమ్ భాగస్వాములతో సంబంధాలు కొంత మెరుగయ్యాయి. మావోయిస్టు ఉద్యమాలు బలహీనంగా ఉన్న ఈ సమయంలో ఈ రంగంలో ప్రగతి మెల్లగానే ఉంటుంది. అయితే మనం ఈ రంగంలో మన అంతర్జాతీయ కార్మికవర్గ పాత్రను నిర్వహించాలి.

## కార్మికవర్గేతర ధోరణులు

విలీనానికి ముందు మునుపటి రెండు పార్టీల్లో ఉన్న కొన్ని కార్మికవర్గేతర ధోరణులు కొత్త పార్టీలో కూడా కొనసాగాయి. విలీనాని కంటే ముందు వివిధ రాష్ట్రాలలో చేపట్టిన దిద్దుబాటు కేంపెయిన్‌ల వల్ల కొంత సకారాత్మక ప్రభావం ఉన్నప్పటికీ మన ఐక్య పార్టీ యొక్క అత్యున్నత కమిటీతో సహా, పార్టీ కమిటీల్లో స్వీయాత్మకత, స్పాంటేనిటీ, ఉదారవాదం, ఒంటెత్తు పోకడ, వ్యక్తివాదం, పెత్తందారీతత్వం విభిన్న రూపాల్లో ప్రతిఫలిస్తున్నాయి. శత్రుదాడి స్వభావం, స్థాయి (స్కేల్)ని అంచనా వేయడంలో అందుకనుగుణంగా మన పని పద్ధతులు, శైలిలో మార్పు తేవడంలో, శత్రు ఎత్తుగడలను అధ్యయనం చేయడంలో వివిధ ప్రాంతాలలోని నిర్దిష్ట పరిస్థితులను అధ్యయనం చేసి, అందుకనుగుణంగా పోరాట నిర్మాణ రూపాలను చేపట్టడంలో, నెలకొని ఉన్న నిర్దిష్ట పరిస్థితులతో సంబంధం లేకుండా ఎత్తుగడలను యాంత్రికంగా అమలుపర్చడంలో తదితర విషయాలలో స్వీయాత్మకతను చూడవచ్చు. ఎస్.ఓ.జి. దాడి తీవ్రత సరిగా అంచనా వేయక పోవడంతో ఐక్యపార్టీ ఏర్పాటు అయిన తొమ్మిది నెలల లోగానే పశ్చిమ బెంగాల్‌లో ఇద్దరు కేంద్ర కమిటీ సభ్యులతో పాటు ఇతర తీవ్రమైన నష్టాలను ఎదుర్కోవాల్సి వచ్చింది. మన పరిస్థితిని, శత్రు పరిస్థితిని అంచనా వేయడంలోనూ, రిట్రీటు కోసం సరియైన ఎత్తుగడలను చేపట్టక పోవడంలోనూ, మన బలాన్ని రక్షించుకోవడానికి తగిన సమయంలో చర్యలు చేపట్టక పోవడంలోనూ, త్వరితంగా మారుతున్న పరిస్థితులకు తగినట్లుగా పోరాట, నిర్మాణ రూపాలను రూపొందించడంలోనూ మన స్వీయాత్మకత వల్ల గత రెండు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర నష్టాలను ఎదుర్కొన్నాం. బి-జెలో నలుగురు శాక్ సభ్యులు, సి.సి. కామ్రేడ్ శోభాదీతో సహా చాలా మంది కామ్రేడ్స్ అరెస్టు అయ్యారు. 3యులో సి.సి. కామ్రేడ్ చింతన్‌జీ అరెస్టు అయ్యాడు. శత్రువు తన పద్ధతులను,

ఎత్తుగడలను గుణాత్మకంగా మార్చుకున్నప్పటికీ మనం మన పాత పని పద్ధతులను మార్చుకోక పోవడం వల్లనే పి.బి. కామ్రేడ్ విజయ్‌దా కూడా అరెస్టు అయ్యాడు. ఉత్తర ఛత్తీస్‌గఢ్‌లో భారీ నష్టాలకు కూడా ఇదే కారణం.

కేంద్రకమిటీ, వివిధ పార్టీ కమిటీల ఫంక్షనింగ్‌లో రోజువారీ ప్లానింగ్‌లో, పని పద్ధతులు-శైలిలో కేంద్ర కర్తవ్యానికి ప్రాముఖ్యత నివ్వకుండా ఒక పని నుంచి మరో పనిలోకి మారుతూ ఉండడంలో స్పాంటేనిటీ కనపడుతుంది. కేంద్ర కమిటీ, పి.బి., ఆర్.బి.లలోనూ, విడివిడి కేంద్ర కమిటీ సభ్యులలో సరైన ప్లానింగ్ లోపించడం, నిర్ణయాలు తీసుకోవడంలో ఎప్పటికేది తోస్తే అది చేసే తత్వం (అడ్‌హాకిజం), కమిటీలకు, వ్యక్తులకు అనేకానేక పనులు అప్పజెప్పడం - ఇది ఫంక్షనింగ్‌లో స్పాంటేనిటీకి, అతి ముఖ్య కర్తవ్యాలపై కేంద్రీకరణ లోపించడానికి ప్రధాన కారణం. కమిటీలకు సరైన మెకానిజం లోపించడం కూడా స్పాంటేనియస్ పనిశైలికి దోహదపడుతోంది.

సరియైన సమయంలో నిర్ణయం తీసుకోవడంలోనూ, తీసుకున్న నిర్ణయాలను అమలుపరచడంలో, మన ఆలోచనలను, పని పద్ధతులను మార్చుకోవడంలో అంటే పరిస్థితుల అవసరాలకు అనుగుణంగా కమిటీలను, సభ్యులను మలచుకోవడంలో శత్రుదాడికి గురికాగల కేడర్లను బదిలీ చేయడంలో ఇన్‌ఫార్మర్ల విద్రోహాన్ని, పరిస్థితి తీవ్రతను అంచనా వేయడంలో యథాలాప ధోరణి, సకాలంలో తప్పుడు ధోరణులను దిద్దుబాటు చేయడంలో కమిటీల్లో సభ్యుల్లో ఉన్న తప్పుడు ధోరణులు, పెడ ధోరణులను విమర్శించడంలో తమ బలహీనతలు, లోపాల గురించి స్వీయ విమర్శ చేసుకోవడంలో, రికార్డులను అత్యంత రహస్యంగా ఉంచడంలో, సరియైన జమాఖర్చుల వివరాలు రాసి ఉంచడంలో, ఖర్చులు తగ్గించుకోవడంలో, ఆర్థికంగా స్వయంసంపూర్ణత సాధించడంలో, ఇంకా ఇతర విషయాల్లో సి.సి. తదితర విభిన్న పార్టీ కమిటీల్లో ఉదారవాదం కనిపిస్తుంది. నాయకత్వంలోని ఉదారవాదం ఈ కాలంలో చాలా తీవ్ర నష్టాలకు దారితీసింది.

కమిటీ ఫంక్షనింగ్‌లో పెత్తందారీతనం చాలా స్పష్టంగా చూడవచ్చు. తన అభిప్రాయాలను ఇతరులపై రుద్దడంలో, ఇతరుల అభిప్రాయాలను వినకపోవడంలో, కేడర్లను పట్టించుకోక పోవడంలో, కేడర్లతో ఉద్యోగుల వలెనో, తమ కిందివారిగానో వ్యవహరించడం, వారిని, వారి పనిని నిరంతరం విమర్శించడం, వారి పట్ల నెగెటివ్ వైఖరిని అవలంభించడం మొదలైన వాటిల్లో ఇది ప్రతిఫలిస్తుంది.

నిర్మాణ రంగంలో ఒంటెత్తు పోకడ స్పష్టంగా వ్యక్తమవుతోంది. అది ఈ క్రింది రూపాలు తీసుకుంది.

మనల్ని వ్యతిరేకించే వారితో కలవక పోవడం, ప్రజలందరిపై ఆధారపడడం కాకుండా తమతో అంగీకరించే వారిపైనే ఆధారపడడం, వ్యతిరేకించే వారిపట్ల నెగెటివ్ వైఖరి అవలంభించడం వగైరా. ఈ ఒంటెత్తు పోకడ సమిష్టి ఐక్యతను భగ్నం చేసి ప్రజలతో మన సంబంధాన్ని బలహీనపరుస్తుంది కూడా. ఈ రకంగా అది నాయకులను శ్రేణుల నుండి, పార్టీని ప్రజల నుండి దూరం చేస్తుంది. ఈ వైఖరి వల్ల మనం నెగెటివ్ ఫలితాలను చవి చూడాల్సి వస్తుంది.

వ్యక్తివాదం కూడా మన నిర్మాణంలో విభిన్న పద్ధతుల్లో ప్రతిఫలిస్తుంది. ఉదాహరణకు ఎల్లప్పుడూ తనను కేంద్రంగా చేసుకొని ఆలోచించడం, తమ అభిప్రాయాలను కమిటీపై రుద్దడానికి ప్రయత్నించడం, సాధ్యం కానప్పుడు చికాకు పడడం, సొంత డబ్బా కొట్టుకోవడం, ఎప్పుడూ

స్వయం సంతృప్తితోనూ, స్వోత్కర్షతోనూ మాట్లాడడం, తమతో అంగీకరించని వారి పట్ల శత్రు వైఖరి, ప్రతీకార వైఖరి కలిగి ఉండడం, తమ కోసం ప్రత్యేకమైన సౌలభ్యాలను డిమాండ్ చేయడం, ఏ కమిటీ లేదా ఫామ్ ప్రకారం నడుచుకోక పోవడం, ఇతరులపై క్రమశిక్షణను రుద్దడం, కానీ తమని తాము క్రమశిక్షణకు అతీతులుగా భావించడం వగైరాలు. ఈ వైఖరి సంస్థలో సమిష్టి చొరవను పెంపొందించడంలో మొత్తం పార్టీలో భావైక్యతను, కార్యాచరణ ఐక్యతను వికసింపజేయడంలో ఒక అడ్డంకి.

కేంద్ర కమిటీ ఒక సమావేశానికి మరో సమావేశానికి మధ్యకాలాల్లో మొత్తం పార్టీకి రాజకీయ దిశా నిర్దేశాన్ని, మార్గదర్శక సూత్రాలను అందించడానికి, తలెత్తిన నిర్మాణపరమైన సమస్యలను పరిష్కరించడానికి పి.బి. ప్రయత్నించినప్పటికీ మొత్తం మీద పార్టీ, ఉద్యమాలు ఎదుర్కొంటున్న సమస్యల పైనా, వివిధ రాష్ట్రాలలోని నిర్దిష్ట పరిస్థితుల పైనా లోతైన అధ్యయనాన్ని చేపట్టడంలో లోపాలున్నాయి. వివిధ రాష్ట్రాలలోని పార్టీ కమిటీలకు సరైన, నిర్దిష్టమైన మార్గదర్శకత్వాన్ని అందించడానికి ఈ అంశాలలోకి లోతుగా వెళ్లాల్సిన అవసరం ఉంది. మొత్తం పార్టీని సైద్ధాంతికంగా, రాజకీయంగా తర్ఫీదు చేయడంపై కేంద్రీకరణ కూడా లోపించింది. పత్రికలు కూడా ప్లాను చేసుకున్న విధంగా సకాలంలో ప్రచురితం కాలేదు. విలీన కర్తవ్యం, మహాసభల నిర్వహణ కర్తవ్యం తదితర కర్తవ్యాలు కొన్ని రాష్ట్రాలలోని ఉద్యమాల సమస్యలపై పి.బి. కేంద్రీకరించడం పైన కొంతమేరకు ప్రభావం చూపాయి. మొత్తం మీద పైన పేర్కొన్న లోపాల మూలంగా పి.బి. తన పాత్రను ప్రభావయుతంగా నిర్వహించలేకపోయింది. కొన్ని ఆర్.బి.లు, రాష్ట్ర కమిటీలలోని మారుతున్న పరిస్థితుల కనుగుణ్యంగా అవసరమైన మార్గదర్శకత్వాన్ని అందించలేక పోయింది.

మనం ఈ బలహీనతలను, తప్పుడు ధోరణులను సరిదిద్దుకొన్నప్పుడే మనం శత్రుదాడిని ఓడించగలం, నాయకత్వాన్ని కాపాడుకోగలం, ఉద్యమాన్ని తదుపరి ఉన్నత దశకు పురోగమింపజేయగలం. ఈ ధోరణులను వదిలించుకోడానికై పార్టీ అంతటా ఒక దిద్దుబాటు ఉద్యమాన్ని చేపట్టాలి. ఇటువంటి ధోరణులు విభిన్న రూపాల్లో తిరిగి తిరిగి తలెత్తగలవు గనుక దిద్దుబాటు ప్రక్రియ నిరంతరంగా సాగే పునాదిపై చేపట్టాలి.

## మిలటరీ ఫ్రంట్

సి.పి.ఐ.(మావోయిస్టు) ఏర్పాటు తర్వాత మొదటి సి.సి.(పి), సి.ఎం.సి. సమావేశాలలో వివిధ స్థాయిల్లో కమిషన్లు, కమాండ్లు ఏర్పాటు చేయడం, పి.ఎల్.జి.ఎ. అంతటా ప్రధాన, సెకండరీ, పునాది బలగాల ఫార్మేషన్‌లో ఏకరూపత తీసుకురావాలని నిర్ణయం జరిగింది. ఇందుకనుగుణంగా పి.ఎల్.జి.ఎ. బలగాల ఐక్యతా క్రమం ప్రారంభమై అన్ని రాష్ట్రాలలో పి.ఎల్.జి.ఎ. ఫార్మేషన్‌లో పునర్నిర్మాణం దాదాపు పూర్తయింది. రాష్ట్ర/స్పెషల్ ఏరియా/స్పెషల్ జోన్ స్థాయిల్లో, రీజినల్ స్థాయిలో (బి-జెలో) కూడా కమిషన్లు ఏర్పాటయ్యాయి. జోనల్/జిల్లా/డివిజన్‌ల, సబ్‌జోనల్ స్థాయిల్లో కమాండ్లు ఏర్పడ్డాయి. కొన్ని ప్రాంతాల్లో ఏరియా కమాండ్లు ఏర్పాటు చేసే క్రమం మొదలైంది. అయితే కొన్ని ప్రాంతాల్లో మాత్రమే ఇవి క్రియాశీలక పాత్ర నిర్వహించాయి. కమాండ్లను బలోపేతం చేసి వాటిని ప్రభావయుతంగా పనిచేయించాల్సిన తక్షణ అవసరం ఉంది.

## యుద్ధాన్ని తీవ్రతరం చేయడం - యుద్ధ జోన్‌లను విస్తరించడం

గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేసి విస్తరించడం, పి.ఎల్.జి.ఏ.ని పి.ఎల్.ఏ.గానూ, గెరిల్లా యుద్ధాన్ని మొబైల్ యుద్ధంగానూ, గెరిల్లాజోన్లను విముక్తి ప్రాంతాలుగానూ పరివర్తన చెందించే ప్రధాన కర్తవ్యాన్ని నెరవేర్చడంలో భాగంగా సి.ఎం.సి. - ఎత్తుగడల ఎదురుదాడి కేంపెయిన్, పి.ఎల్.జి.ఏ. రిక్రూట్‌మెంట్ క్యాంపెయిన్, పి.ఎల్.జి.ఏ. వారం మొదలైన రాజకీయ-మిలటరీ క్యాంపెయిన్‌లను చేపట్టింది.

పై ప్రధాన కర్తవ్యాన్ని నెరవేర్చడంలో భాగంగా భారత ప్రజల్లో ఉత్సాహాన్ని రేకెత్తించి, శత్రువు వెన్నులో వణుకు పుట్టించిన ఎన్నో వీరోచిత ఎదురుదాడి ఆపరేషన్‌లను నిర్వహించాం. చందోలి, మధుబన్, గిరిడీ, జెహనాబాద్, ఉదయగిరి, బనియాడీహ్, వింజరం, పదేడ, ముర్కినార్, కొత్తచెరువు, ఎన్.ఎమ్.డి.సి., బొకారో తదితర చారిత్రాత్మకమైన దాడులు ఇందులో ఉన్నాయి.

గత రెండేళ్లలో మన పి.ఎల్.జి.ఏ. పెద్దా, చిన్న 130 యాక్షన్స్ చేసి, 315 మంది పోలీసులను చంపి, 485 ఆయుధాలను స్వాధీనం చేసుకొని, .... మందిని గాయపరిచింది. వందలాది అభివృద్ధి నిరోధకులు, పోలీసు ఏజెంట్లు, రాజకీయ నాయకులు వగైరాలను శిక్షించింది.

దండకారణ్యం, బీహార్-ఝార్ఖండ్‌లలో ప్రజాయుద్ధాన్ని ఉధృతం చేయడంలో మనం విజయాన్ని సాధించాం. దండకారణ్యం, బీహార్-ఝార్ఖండ్‌లలో మనం గత 25 ఏళ్లుగా నడుపుతున్న గెరిల్లా యుద్ధం, ప్రత్యేకించి గత సంవత్సర కాలపు గెరిల్లా యుద్ధం పురోగతిని సాధించింది. ప్లాటూన్లు, కంపెనీలను సమీకరణా కేంద్రాలుగా చేసుకొని కేంద్రీకరించబడిన బలగాలు భారీ సైనిక దాడులకు పూనుకుంటున్నాయి. వికేంద్రీకరించబడిన యూనిట్లు చిన్న, మధ్య స్థాయి సైనిక చర్యలకు పూనుకుంటున్నాయి.

అధిక సమీకరణా సామర్థ్యంతో మనం శత్రువును గంటల తరబడి నిలవరించగల్గుతున్నాం. అతి కొద్దిరోజుల అంతరంతోనే సైనిక చర్యలు నిర్వహించగల్గుతున్నాం. కేంద్రీకృత బలగాలను వేరు వేరు ప్రాంతాలలో మోహరించి వాటిని సమన్వయంతో నడపగల్గుతున్నాం. వాటిని కేంద్రీకరించి భారీ సైనిక చర్యలు, దాడులను నిర్వహించగల్గుతున్నాం. విస్తృత స్థాయిలో మిలీషియా ఏర్పడి పోలీసులకు వ్యతిరేకంగా ప్రతిఘటనాచర్యలలో వీరోచితంగా పాల్గొనడం - దండకారణ్యం, బీహార్-ఝార్ఖండ్‌లలో మనకు లభిస్తోన్న ఈ ఉన్నత స్థాయి అనుభవాలన్నీ గెరిల్లా యుద్ధాన్ని చలనయుద్ధంగా అభివృద్ధి చేయడానికి పునాది అవుతాయి.

మనం గెరిల్లా యుద్ధాన్ని కొత్త ప్రాంతాలకు విస్తరించాం. పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, 3యు, ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా, కర్నాటకలలో గెరిల్లా కార్యకలాపాలలో కొంత ప్రగతిని సాధించాం. మరికొన్ని రాష్ట్రాలలో పి.ఎల్.జి.ఏ. యూనిట్లు ఏర్పడ్డాయి. కేంద్ర కమిటీ నిర్ణయానికి అనుగుణంగా మనం ఆంధ్రప్రదేశ్, ఉత్తర తెలంగాణా, ఏ.ఓ.బి.లలో యుద్ధాన్ని ఉధృతం చేసేందుకు ప్రయత్నించాం. కాని శత్రువు యొక్క పాశవిక ఎదురుదాడిలో, ప్రత్యేకించి 2005 నవంబర్ నుండి సాగిన శత్రువు యొక్క చక్కని సమన్వయ యాక్షన్ ప్లాన్‌తో సాగిన దాడి మూలంగాను, మన ఎదురుదాడి పథకం అమలులోని లోపాల కారణంగానూ మన తీవ్ర నష్టాలను చవిచూసిన కారణంగా, విఫలమయ్యాం.

శత్రు బలగాలను నాశనం చేసి ఆయుధాలను స్వాధీనం చేసుకొనే ప్రధాన పాత్ర నిర్వహిస్తూనే మన పి.ఎల్.జి.ఏ. భయంకరమైన శత్రుదాడుల నుండి రాజకీయాధికార అంగాలను రక్షించడం, నాయకత్వాన్ని రక్షించడం, అధ్యయన క్యాంపులు, శిక్షణా శిబిరాలు, పార్టీ కమిటీల సమావేశాలు తదితర పార్టీ కార్యకలాపాలను రక్షించే వ్యూహాత్మక కర్తవ్యాలను కూడా నెరవేర్చడంలో క్రియాశీలక పాత్ర నిర్వహించింది. పి.ఎల్.జి.ఏ. అప్రమత్తంగా ఉండి వీరోచితంగా ప్రతిఘటించకపోయినట్లయితే మన పార్టీ ఈ కార్యకలాపాలన్నింటినీ విజయవంతంగా నిర్వహించలేకపోయి ఉండేది. అది కొన్ని ప్రాంతాలలో ప్రజలను ఉత్పత్తి లోకి సమీకరించడంతోపాటు స్వయంగా వ్యవసాయ ఉత్పత్తిలో పాల్గొంది.

ఈ కాలంలో గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేసి విస్తరింపజేయడానికి మనం ప్రయత్నించినప్పటికీ ఆంధ్రప్రదేశ్‌లోని మూడు జోన్లలో యుద్ధాన్ని నిలబెట్టుకోవడంలో తీవ్రమైన సమస్యను ఎదుర్కొన్నాం. మన బలగాలు పొందిన నష్టాల విషయంలో ఏ.ఓ.బి.లో పరిస్థితి కొంచెం మెరుగ్గా ఉన్నప్పటికీ మూడు జోన్లలో కూడా మన ప్రతిఘటన బలహీనంగానే ఉందని చెప్పవచ్చు. ఒక పక్క చిన్న గెరిల్లా యూనిట్ల ద్వారా వేరు వేరు రకాల ప్లాన్డ్ యాక్షన్లను నిర్వహిస్తూ, మారుతున్న పరిస్థితి కనుగుణంగా మన గెరిల్లా బలగాల ఫార్మేషన్లలో తరచుగా మార్పులు చేసే విధంగా పట్టు విడుపులను ప్రదర్శిస్తూ, తర్ఫీదు, బోధన, ప్రేరణ కల్గించడం ద్వారా మన బలగాలను మల్చుకోవడం - వీటన్నిటిలోనూ నాయకత్వం నేరుగా పాల్గొనడం, ఇవి చేస్తూనే బలగాలలో ఒక భాగాన్ని ప్లాను ప్రకారం రిట్రీట్ చేయడానికి ప్లాను వేసుకునే బదులు గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేయాలనే మన ఏకపక్ష వక్కాణింపు; భారీగా కేంద్రీకరించబడిన ప్రత్యేక పోలీసు బలగాలను ఎదుర్కొంటున్నప్పుడు మన పి.ఎల్.జి.ఏ. బలగాలకు మేనోవరబిలిటీని సంపాదించుకొనేందుకై సాయుధ పోరాట ప్రాంతాన్ని విస్తరింపజేయడంలో వైఫల్యం; మైదాన ప్రాంతాలకు రహస్య పని పద్ధతులు, ఎత్తుగడల రూపకల్పనలో వైఫల్యం, పలు తీవ్రమైన టెక్నికల్ తప్పులు; అన్నింటికంటే ముఖ్యంగా, తీవ్ర నిర్బంధం నడుమ ప్రజలతో రెగ్యులర్‌గా సజీవ సంబంధాలను నిలబెట్టుకోవడంలో, ప్రజా పునాదిని బలోపేతం చేసుకోవడంలో మన అసమర్థత; ఇవి ఆంధ్రప్రదేశ్, ఉత్తర తెలంగాణా ప్రాంతాల్లో భారీ నష్టాలకు ప్రధాన కారణాలు. సాయుధ పోరాట ప్రాంతాలలో శత్రువు ఇన్‌ఫార్మర్లు, ఎస్.పి.ఓ.ల విస్తృత నెట్‌వర్క్‌ను ఏర్పరచుకొని మన దళాల కదలిక గురించిన ఖచ్చితమైన సమాచారం సేకరించగలిగాడు. అదే సమయంలో మన ఇంటెలిజెన్స్ సమాచార సేకరణ చాలా బలహీనంగా ఉంది.

ఉత్తర బీహార్‌లో మధుబన్ బహుముఖ రెయిడ్, డి.కె.లో దౌలా రెయిడ్, బి.జె.లో డుమరియా రెయిడ్ తదితర యాక్షన్‌లలో తీవ్ర బలహీనతలు ఉండినాయి. జెహనాబాద్ జైల్ బ్రేక్ వంటి విజయవంతమైన దాడులలో కూడా రాజకీయ, సైనిక బలహీనతలు ఉండినాయి. ఈ రెయిడ్‌లు, ఆంబుష్‌లు, ఎన్‌కౌంటర్లు, ఇతర ఎదురుదాడి ఆపరేషన్‌ల నుండి గుణపాఠాలు తీసుకోవాల్సిన అవసరం చాలా ఉంది. అలా చేయడం ద్వారానే భవిష్యత్తులో తప్పులు వాటిల్లకుండా చూసుకొని పెద్దదాడులు చేయగలం.

గత రెండేళ్లలో మనం దేశవ్యాప్తంగా గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేశాం, విస్తరించాం. ఈ క్రమంలో స్థానిక స్థాయిలో శత్రు అధికారాన్ని నాశనం చేసి ప్రజాధికార అంగాలను స్థాపించాం.

ముఖ్యంగా డి.కె.లో ఏరియా స్థాయి అధికార అంగాలను స్థాపించి బలోపేతం చేశాం. వీటిపై ఆధారపడి పై స్థాయి అధికార అంగాలను, గెరిల్లా బేస్‌లను నిర్మించడానికి ముందుకు కదులుతున్నాం. ఏరియా స్థాయిలో నూతన అధికారాన్ని రక్షించుకుంటూ స్థావర ప్రాంతాలను స్థాపించడానికి గెరిల్లా యుద్ధాన్ని పురోగమింపజేస్తున్నాం, మొబైల్ యుద్ధంగా పరివర్తన చెందిస్తున్నాం.

## సి.ఎం.సి, ఎస్.ఎం.సి.ల, కమాండ్ల ఫంక్షనింగ్

ఈ కాలంలో సి.ఎం.సి., దేశవ్యాప్తంగా ప్రజాయుద్ధాన్ని తీవ్రతరం చేసి, విస్తరింపజేసే ప్రధాన కర్తవ్యాన్ని పూర్తి చేయడంపై కేంద్రీకరించింది. గెరిల్లా యుద్ధాన్ని మొబైల్ యుద్ధ స్థాయికి పెంపొందించే లక్ష్యంతో ఉన్నత స్థాయి సైనిక ఫార్మేషన్లను ఏర్పాటు చేయడం, పి.ఎల్.జి.ఎ.లో వాసి, రాసి పెంచే కర్తవ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. పి.ఎల్.జి.ఎ.ను పి.ఎల్.ఎ.గా పరివర్తన చెందించే లక్ష్యంతో రిక్రూటుమెంట్ డ్రైవ్‌ను చేపట్టింది. పి.ఎల్.జి.ఎ. బలగాలకు కొన్ని శిక్షణా క్యాంపులను నిర్వహించింది. ప్రజా మిలీషియా యూనిట్లను ఏర్పరచి శిక్షణ నివ్వడానికి మార్గదర్శక సూత్రాలను రూపొందించింది. పి.ఎల్.జి.ఎ.ను సాయుధం చేయడానికి, ఆయుధశక్తిని ఉన్నతీకరించడానికి అంటే పి.ఎల్.జి.ఎ. మొత్తం ఫైర్‌పవర్‌ని పెంచడానికి ప్రయత్నాలు చేసింది. శత్రు ఫోర్టిఫికేషన్స్‌ను ధ్వంసం చేయడం, మైన్‌ప్రూఫ్ వాహనాలను ధ్వంసం చేయడం, ఆంబుష్‌ల ద్వారా శత్రు బలగాలను నాశనం చేయడం వగైరా విషయాలపై అధ్యయనం చేయడానికి ప్రయత్నించింది. అయితే ఇది ఏమాత్రం సరిపోదు. దీనికి తోడు ఆంధ్రప్రదేశ్‌లో శత్రువు అమలుచేస్తున్న ఎల్.ఐ.సి. వ్యూహాన్ని మనం శ్రద్ధగా అధ్యయనం చేయలేదు. దానికి దీటైన ఎదురుదాడి ఎత్తుగడలను రూపొందించడంలో కూడా బలహీనత ఉంది. ఈ ముఖ్య విషయాలపై కేంద్రీకరించాల్సిన తక్షణ అవసరం ఉంది, అది లేకుండా యుద్ధాన్ని పురోగమింప చేయడం చాలా కష్టం. సి.ఎం.సి. శత్రు క్రూరదాడులను ఓడించడానికై సైనిక ఎత్తుగడలను రూపొందించడానికి ప్రయత్నించింది. పెద్ద సైనిక ఆపరేషన్‌లలో, టి.సి.ఓ.సి.లలో పి.ఎల్.జి.ఎ.ని సమన్వయపరిచింది. ప్రత్యక్షంగా నాయకత్వం వహించింది. పి.ఎల్.జి.ఎ. రాజకీయ, సైనిక స్థాయిని పెంపొందించడం కోసం సైనిక శిక్షణా క్యాంపులను, క్లాసులను నిర్వహించింది. సైనిక పత్రిక అవామీజంగ్‌ను (ఇప్పటికి మూడు సంచికలు వచ్చాయి), ఇతర సైనిక సాహిత్యాన్ని రెండు భాషల్లో తీసుకు వస్తోంది. ఇన్‌స్ట్రక్టర్ల కోసం ఒకటి, ఇన్‌స్ట్రక్టర్లు కొంతమంది ప్లాటూన్ కమాండర్లతో కలిపి మరొకటి, రెండు సైనిక శిక్షణా శిబిరాలను నిర్వహించింది. వివిధ స్థాయిల్లోని పి.ఎల్.జి.ఎ. సభ్యులకు కూడా శిక్షణ నివ్వడం జరిగింది. పి.ఎల్.జి.ఎ. బలగాలకు శిక్షణ గరపడానికి ఒక సెంట్రల్ ఇన్‌స్ట్రక్టర్ టీంను ఏర్పాటు చేశాం. స్థానిక అవసరాలకు అనుగుణంగా శిక్షణనిచ్చే ఉద్దేశ్యంతో మొబైల్ సైనిక స్కూలు భావనను ప్రవేశపెట్టి, కొన్ని ప్రాంతాలలో ఏర్పాటు చేశాం. స్థానిక పరిస్థితులకు, అవసరాలకు అనుగుణంగా ఈ తరహా శిక్షణపై కేంద్రీకరించాల్సిన అవసరం ఉంది.

అన్ని సైనిక కార్యకలాపాలను నిర్దేశించేలా కమీషన్‌లు సమిష్టి నిర్మాణాలుగా ఇంకా ఎదగలేదు. సైనిక వ్యవహారాలపై కమీషన్లు స్పెషలైజ్ చేయడం తగినంతగా లేదు. యుద్ధ సంబంధ విషయాలపై మరీ ముఖ్యంగా నిర్దిష్ట ఫీల్డు అధ్యయనం ద్వారా శత్రు ఎత్తుగడలపై కేంద్రీకరించాల్సిన అవసరం ఉంది. శత్రు బలహీనతలను అధ్యయనం చేయడానికి ప్రయత్నాలు జరిగాయి. అయితే సరైన గుణపాఠాలను నేర్చుకోవడం కోసం శత్రువును సైనికంగా ఎదుర్కోవడంలో

వివిధ రాష్ట్రాలలోని పి.ఎల్.జి.ఏ. అనుభవాలను సమగ్రంగా మదింపు వేయలేదు. ఇటువంటి అనుభవాల సంశ్లేషణ, ఒక రాష్ట్రంలో యుద్ధ రంగంలో పొందిన జ్ఞానాన్ని మరో రాష్ట్రానికి అందజేయడం - యుద్ధాన్ని పురోగమింపజేయడంలో జరిగిన తప్పులు మరోచోట జరగకుండా చాలా సహాయకారిగా ఉంటాయి. పి.ఎల్.జి.ఏ.లోని మూడు శాఖలను సమర్థవంతంగా సమన్వయించే నేర్పు కమిషన్ నేర్చుకోవాల్సే ఉంది. అవి యుద్ధ ధృతిని కొనసాగించగలగాలి. అప్పుడప్పుడు కొన్ని యాక్షన్‌లకే పరిమితమైతే సరిపోదు. ప్రతి టి.సి.ఓ.సి., పెద్ద సైనిక యాక్షన్‌ల తర్వాత పొందిన ఫలితాలను సుసంఘటితం చేసుకొని మరిన్ని ప్రణాళికలను తయారు చేసుకోవాలి. శత్రువును ఏదో ఒక పద్ధతిలో నిరంతరం ఎంగేజ్ చేయడానికి పి.ఎల్.జి.ఏ.కు, మిలీషియాకు శిక్షణనివ్వాలి.

## సైనిక రంగంలో బలహీనతలు - లోపాలు

యుద్ధ నిర్వహణలో మొత్తం మీద సైనిక రంగంలో అనేక బలహీనతలు ఉన్నాయి. మొదటగా ఇప్పటికీ మన తర్ఫీదు శత్రు ఎత్తుగడలను ఎదుర్కొనే ప్రస్తుత అవసరాలకు అనుగుణ్యంగా లేదు. గెరిల్లా జోన్లలో, గెరిల్లా బేస్‌లలో, ఇతర సాయుధ పోరాట ప్రాంతాలంతటా శత్రువు అన్ని స్టేషన్‌లను ఫోర్టిఫికేషన్ చేసుకున్నాడు. వాడి కదలికలు చాలా రహస్యంగా, వేగంగా ఉంటున్నాయి. విలీనం కంటే ముందుకాలంతో పోలిస్తే వాడి బలగాల మధ్య సమన్వయం సమర్థవంతమైంది. చాలా మెరుగయ్యింది. ఖచ్చితమైన సమాచారంపై ఆధారపడి ఆకస్మిక దాడులు చేస్తున్నాడు. కానీ ఈ అవసరాలతో పోలిస్తే మన శిక్షణ ఏమాత్రం సరిపోదు.

మనం శత్రు ఫోర్టిఫికేషన్స్‌ను ధ్వంసం చేయడం గురించి అపార్చునిటీ, డెలిబరేట్ ఆంబుష్‌ల ద్వారా శత్రువును పెద్దయెత్తున మట్టుపెట్టడం గురించి, సృజనాత్మక పద్ధతుల్లో బూబీట్రాప్‌ల నమర్చి శత్రువును వలలో ఇరికించడం లాంటి విషయాలలో మన బలగాలకు శిక్షణ నివ్వాలి. శత్రువును విస్మయానికి గురిచేసి, వాడిపై పైచేయి సాధించడానికి గాను మనం ఫైర్ అండ్ మూవ్‌మెంట్ మెళకువలను అభ్యాసం చేయాలి. ఒక గడ్డు పరిస్థితిని విశ్లేషించి, సృజనాత్మక పద్ధతులను వాడుతూ శత్రువుకు నష్టాన్ని కలుగజేయడానికి అవసరమైన చర్యలు తీసుకొనగల్గేలా మనం కమాండర్లను రాజకీయంగా ఇంకా అభివృద్ధి చేసుకోవాలి. పి.ఎల్.జి.ఏ. సభ్యుల పోరాట నైపుణ్యాలను మరింత పెంచాలి. యుద్ధం చేయడం ద్వారానే మనం యుద్ధకళను అభ్యసించగలం. యుద్ధ నిర్వహణలో మనం ఎంతో అనుభవం సంపాదించాం. మూడు దశాబ్దాల సాయుధ పోరాటంలో సైనిక రంగంలో మనకు చేకూరిన అనుభవాలను సంశ్లేషించి, ప్రతి ఏరియా నిర్దిష్ట పరిస్థితులకు, మన స్వీయాత్మక శక్తుల బలానికి, శత్రుదాడి స్వభావం, స్థాయిలకు అనుగుణంగా శత్రువును ఎదుర్కొనేందుకు దీటైన పద్ధతులలో ఎత్తుగడలను రూపొందించడం నేడు మనకున్న ప్రప్రథమ కర్తవ్యం.

వేరువేరు ప్రాంతాలలోని శత్రుదాడికి వేర్వేరు ప్రత్యేక లక్షణాలు ఉన్నాయి. వాటిని మనం అధ్యయనం చేసి అందుకనుగుణంగా ప్రతిదాడి, ఎత్తుగడలు రూపొందించాలి.

శత్రువుకు వ్యతిరేకంగా ప్రతిభావంతమైన ప్రతిఘటనను చేపట్టి శత్రు బలగాలకు తీవ్ర నష్టాల్ని చేకూర్చడంలో మనకున్న మరో తీవ్రమైన లోపం, మన బలహీనమైన పునాది బలగం.

యుద్ధంలో బలమైన ప్రజా మిలీషియా లేకుండా సుసంఘటితమైన బలగం, ప్రజా భాగస్వామ్యం లేకుండా ప్రధాన, సెకండరీ బలగాలను బలోపేతం చేయడం, శత్రువుపై గణనీయ విజయాలు సాధించడం సాధ్యం కాదు. చైనా, వియత్నాంల అనుభవం మనకు మార్గదర్శకంగా పనిచేయాలి. గ్రామ స్థాయిలో మనకు ఉన్న బలమైన మిలీషియా యూనిట్లు, పి.ఎమ్.ఎస్. యూనిట్ల వల్లనే డి.కె.లో సాపేక్షికంగా మంచి ఫలితాలను సాధించాం. డి.కె.లో మనం మిలీషియా, ప్లాటూన్లను ఏర్పాటు చేయడంలో కూడా విజయవంతమయ్యాం. వేలాది ప్రజలను ఈ మిలీషియా యూనిట్లలో సంఘటితపరిచాం. ప్రధాన, సెకండరీ బలగాలతో సమన్వయంతో ప్రజలు టి.సి.ఓ.సి.లో క్రియాశీలంగా పాల్గొంటున్నారు. వాళ్లు నిరంతరం శత్రువును ప్రతిఘటిస్తున్నారు. చికాకు పరుస్తున్నారు. విశాలమైన మిలీషియా యూనిట్ల నెట్‌వర్క్ లేని రాష్ట్రాలలో మన ప్రతిఘటన తీవ్రమైన పరిమితులను ఎదుర్కొంటోంది. పైగా, మిలీషియా యూనిట్లు ఉన్న చోట డి.కె.లో వలే ప్రధాన, సెకండరీ బలగాలు చాలా వేగంగా విస్తరించుకోగల్గుతున్నాం. అదే ఇతర ప్రాంతాలలో మన బలగాల పెరుగుదల నత్తనడకలా సాగుతోంది. మన ప్రధాన బలగాల ద్వారానే యుద్ధంలో విజయం సాధించలేమని మనం గుర్తుంచుకోవడం ముఖ్యం. అడుగడుగునా అడ్డంకులను ఏర్పర్చడం ద్వారా శత్రు పురోగతిని చికాకుపర్చడంలో, అడ్డుకోవడంలో ప్రజా మిలీషియా అద్భుతాలు చేయగలదు.

ఆధునిక యుద్ధతంత్రంలో మనుష్యుల సృజనాత్మకతతో పాటు ఉన్నత టెక్నాలజీ, ఆధునిక ఆయుధాలు కూడా ముఖ్యమైన పాత్ర నిర్వహిస్తాయి. శత్రువు యొక్క ఆధునీకరణను, సోఫిస్టికేషన్‌ను మనం ఎప్పటికీ అందుకోలేక పోయినప్పటికీ మన ఆయుధాల్ని, ఫైర్ పవర్‌ని నిరంతరంగా ఆధునీకరించే విషయాన్ని మనం నిర్లక్ష్యం చేయకూడదు. ఈ విషయంలో మన ప్రయత్నాలు తగినంతగా లేవు. మన యోధులందరికీ కనీస ఆయుధాలను ఇవ్వడంలో కూడా మనం విజయవంతం కాలేదు. మన సైనిక ఫార్మేషన్లలో చాలా వాటికి ఆయుధాలు, మందుగుండుకు తీవ్రమైన కొరత ఉంది. దండకారణ్యంలో పి.ఎల్.జి.ఏ. రిక్రూటుమెంట్‌లో పెద్ద పెంపుదల, పెద్ద సంఖ్యలో మిలీషియా యూనిట్లు ఉన్నప్పటికీ ఈ బలగాలను సాయుధం చేయడంలో మన వైఫల్యం యుద్ధాన్ని విస్తృత స్థాయిలో నిర్వహించడంపై చాలా చెడు ప్రభావాన్ని కలిగిస్తోంది. బిజెలో కూడా పి.ఎల్.జి.ఏ. బలగాలకు ఆయుధాల కొరత చాలా తీవ్రంగానే ఉంది. శత్రుదాడి చాలా తీవ్రంగా ఉన్న ఏ.పి.లోని మూడు జోన్లలో ఆయుధాలను ఆధునీకరించడం, మందుగుండు నిరంతరాయ సరఫరా ఉండేలా చూడడం అత్యంత ప్రథమ కర్తవ్యం. ఆయుధాలతోపాటుగా మన బలగాలను గ్రెనేడ్లు, ప్రేలుడు పదార్థాలతో సాయుధం చేయడంపై కేంద్రీకరించాలి. శత్రు ఫోర్టిఫికేషన్స్‌ను బద్దలు కొట్టాల్సిన అవసరం ఉన్నది కనుక ఆర్టిలరీ (ఫిరంగి) అవసరం పెరుగుతోంది. ఈ సమస్యల పట్ల మనం శ్రద్ధ పెట్టాలి.

పైస్థాయి కమిటీలతో సహా, అనేక పార్టీ కమిటీలలో సైనిక స్పృహ లోపించడం మరో సమస్య. సైనిక వ్యవహారాలు సి.ఎం.సి., ఎస్.ఎం.సి.ల బాధ్యత అని, పి.ఎల్.జి.ఏ. ప్రధాన బలగాలు యుద్ధం చేస్తాయని భావించే ధోరణి ఒకటి ఉంది. యాక్షన్ టీముల వంటి కంబాట్ (పోరాట) యూనిట్ల కోసం, సైనిక ఫార్మేషన్ల నాయకత్వం కోసం, మిలటరీ ఇన్‌స్ట్రక్టర్ల కోసం, గూఢచర్యం, ఆయుధాల ఉత్పత్తి, నిల్వ, రవాణా, మిలటరీ రంగానికి సంబంధించిన ఇతర

డిపార్టుమెంట్లు వంటి వివిధ సైనిక రంగ పనుల కోసం కేడర్లను కేటాయించవలసి వచ్చినప్పుడు పార్టీ కమిటీలలో సంకుచితంగా ఆలోచించడం కొనసాగుతోంది. ఈ సంకుచిత మనస్తత్వం స్థానికత్వానికి పరిమితమైన ఆలోచనలు మన యుద్ధంపైనా, సైనిక రంగాన్ని ఇంకా బలోపేతం చేయడం పైనా ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయి.

**సంక్షిప్తంగా మన బలహీనతలు ఇవి,** యుద్ధ అవసరాలకు అనుగుణంగా మన పోరాట నైపుణ్యాలు లేకపోవడం మొదటి బలహీనత. అందువల్ల పి.ఎల్.జి.ఏ. పోరాట నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలి. కమిషన్ల, కమాండ్ల, కమాండర్ల విశ్లేషణా సామర్థ్యాన్ని పెంపుజేయాలి. శత్రు కదలికలను, ఎత్తుగడలను లోతుగా అధ్యయనం చేస్తూ వాడిని సైనికంగా ఓడించడానికి ప్రతి-ఎత్తుగడలను రూపొందించాలి. మన రెండో బలహీనత మన పి.ఎల్.జి.ఏ., మిలీషియా సంఖ్యాపరంగా చాలా బలహీనంగా ఉండడం, ఈ రెండేళ్లలో పరిగణించదగిన స్థాయిలో పెరగక పోవడం. బలహీనంగా ఉన్న మిలిషియా, అట్టడుగు స్థాయి నిర్మాణాలు - ఇవే పలు ప్రాంతాలలో పి.ఎల్.జి.ఏ. పెరుగుదల నెమ్మదిగా సాగడం లేదా గిడసబారి పోవడానికి ప్రాతిపదికగా ఉన్నాయి. డి.కె.లో తప్ప ఇతర రాష్ట్రాలలో ప్రజా మిలీషియా పెరుగుదల గణనీయంగా లేదు. బిజెలో పెద్దయెత్తున మిలీషియా ఉన్నప్పటికీ సుసంఘటితీకరణ చాలా బలహీన స్థాయిలో ఉంది. పెద్దయెత్తున మిలీషియా యూనిట్ల పెరుగుదల లేకుండా గెరిల్లా యుద్ధాన్ని చలన యుద్ధంగా పరివర్తన చెందించడం సాధ్యం కాదు. ప్రజల్ని ఉత్తేజితుల్ని చేయాలి. శత్రు బలగాలపై బలమైన దెబ్బలు తీయడానికి వారి వర్గకసిని ఉపయోగించాలి. ప్రజలలో నిబిడీకృతమై ఉన్న సామర్థ్యాలను, నైపుణ్యాలను సృజనాత్మకంగా వెలికి తీయాలి. యుద్ధాన్ని కేవలం పి.ఎల్.జి.ఏ.-శత్రు బలగాలకు మధ్య యుద్ధంగా కాకుండా ప్రజలకు-రాజ్యానికి మధ్య యుద్ధంగా పరివర్తన చెందించడంలో కొన్ని రాష్ట్రాలలో స్వీయాత్మక శక్తుల కొరత వల్ల ఉన్న ప్లాటూన్లను కూడా రద్దు చేశాం. మూడవ బలహీనత - మన ఫైర్ పవర్ చాలా బలహీనంగా ఉండడం. మన బలగాల్లో చాలా వాటికి ఇప్పటికీ ఆటో, సెమీ ఆటో ఆయుధాలు లేవు. ఇది మన ప్రతిఘటనావాసిపై ప్రభావం చూపిస్తోంది. మన బలగాలు వీరోచితంగా పోరాడి కొన్ని విజయాలు సాధిస్తున్నప్పటికీ మన బలహీనమైన ఫైర్ పవర్ వల్ల చాలా నష్టాలను కూడా పొందుతున్నాం. శత్రు బలగాలకు గరిష్ట నష్టాన్ని కలుగజేసి మన నష్టాలను తగ్గించుకోవాలంటే మన ఆయుధాలను ఆధునీకరించుకోవాలి. నాలుగవ బలహీనత - అవసరానికి అనుగుణంగా శిక్షణ లేకపోవడం. ఐదవది, శత్రువు తన ఎత్తుగడలను ఆసాంతం మార్చుకున్నప్పటికీ మనం శత్రుదాడిని ఎదుర్కోవడానికి ఇప్పటికీ కాలం చెల్లిన రొడ్డకొట్టుడు పద్ధతులనే వాడుతున్నాం. అందుచేత, మనం ఆంబుష్‌ల్లో ప్రత్యేకించి శత్రువు సమర్థవంతమైన ప్రతిచర్యలు చేపట్టిన ప్రాంతాల్లో విజయాల్ని అంతగా సాధించలేక పోతున్నాం. శత్రు పక్షంలోని లొసుగులు, బలహీనతలను గుర్తించడానికి స్పెషలైజ్డ్ అధ్యయనం అవసరమవుతుంది. మనం పై రాజకీయ-సైనిక బలహీనతల నన్నింటిని అధిగమించడం ద్వారా పి.ఎల్.జి.ఏ.ను ఇంకా బలోపేతం చేసుకోవాలి. గెరిల్లా యుద్ధాన్ని ఉధృతం చేసి తద్వారా సాయుధ వ్యవసాయ విప్లవ యుద్ధంలో ఘన పురోగతిని సాధించాలి.

## ప్రజాసంఘాలు-ప్రజాపోరాటం-ఐక్యసంఘటన

సి.సి. మొదటి సమావేశంలో తీసుకున్న నాలుగవ కర్తవ్యం - కార్మికవర్గంలో పార్టీని నిర్మించి బలోపేతం చేయడం, మిలిటెంట్ కార్మికవర్గ రాజకీయ ఉద్యమాన్ని నిర్మించడం, విప్లవానికి మూడవ అద్భుత ఆయుధంగా ఐక్యసంఘటనను నిర్మించి బలోపేతం చేయడం కోసం రాజకీయ సమస్యలపై విశాలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించడం - ఈ కర్తవ్య పరిపూర్తిలో పాక్షిక విజయం సాధించాం. ప్రజలలో కృషి మొత్తం పటిష్టమైన ప్రజాసంఘాలను నిర్మించే దిశలోనూ, సాయుధ పోరాటానికి, వ్యూహాత్మక ఐక్యసంఘటనకు బలాన్ని చేకూర్చే దిశలోనూ సాగాలి. మన గెరిల్లాజోన్లు, గెరిల్లా బేస్‌లలో ఆవిర్భవిస్తున్న నూతన ప్రజా అధికారపు ఐక్యసంఘటనే మన వ్యూహాత్మక ఐక్యసంఘటన మౌలిక రూపంగా ఉంటుంది.

## గెరిల్లా బేస్‌ల సమీక్ష

మునుపటి పీపుల్స్‌వార్ పార్టీ, విలీనానికి ముందే గెరిల్లాజోన్లన్నింటిని విముక్తి ప్రాంతాలుగా పరివర్తన చెందించాలనే పర్‌స్పెక్టివ్‌తో దండకారణ్యం, ఏ.ఓ.బి. గెరిల్లా జోన్లలోని వ్యూహాత్మక ప్రాంతాల్లో గెరిల్లా బేస్‌లను స్థాపించాలనే కర్తవ్యాన్ని చేపట్టింది. విలీనమయ్యే నాటికి ఈ పనిలో కొంత పురోగతి ఉండింది. ఐక్యపార్టీ ఏర్పాటు తర్వాత, ఈ రెండు వ్యూహాత్మక ప్రాంతాలతో పాటు బీహార్-ఝార్ఖండ్ ప్రాంతాలలో కూడా ఈ కర్తవ్యాన్ని చేపట్టాం. ఐక్య పార్టీ యొక్క మొదటి కేంద్ర కమిటీ సమావేశం, సి.ఎం.సి. సమావేశం ఈ వ్యూహాత్మక ప్రాంతాల్లో ప్రతి ఒక్క దానిలోని నిర్దిష్ట పరిస్థితులను అధ్యయనం చేయాలనీ, గెరిల్లా బేస్‌ల ఏర్పాటుకు కొన్ని పాకెట్లను (ప్రాంతాలను) ఎంపిక చేసి, మొదటి ఒకటి లేదా రెండు గెరిల్లా బేస్ ప్రాంతాల్లో నిర్దిష్ట ప్రణాళిక, నాయకత్వ కేంద్రీకరణ ద్వారా పనిని మొదలు పెట్టాలని నిర్ణయించాయి. గెరిల్లాజోన్లలో ఫోకల్ పాయింట్లుగా పనిచేసే కొన్ని గెరిల్లా బేస్‌లను మొదట అభివృద్ధి చేసి మొత్తం గెరిల్లాజోన్ల అంతటా మన పార్టీని, ప్రజాసైన్యాన్ని, ఐక్యసంఘటనను ఇంకా బలోపేతం చేసుకొని గెరిల్లాజోన్ అంతటా మన అధికారాన్ని వ్యాపింపజేయడానికి ఈ గెరిల్లా బేస్‌లను వాడుకోవడం ద్వారా ప్రతి ఒక్క వ్యూహాత్మక ప్రాంతంలోనూ స్థావర ప్రాంతాన్ని ఏర్పాటు చేయడం అన్నదే పర్‌స్పెక్టివ్.

దీని కనుగుణంగా ప్రతి వ్యూహాత్మక ప్రాంతంలో జిబి ప్రాంతాలను గుర్తించాం. ఒకటి రెండు ప్రాంతాలను తక్షణ కేంద్రీకరణకు ఎంచుకొని పార్టీ కేడర్లను, గెరిల్లా బలగాలను కేటాయించేందుకు ప్రజలను రాజకీయంగా సమీకరించి సుసంఘటితం చేయడానికి శత్రువు అధికారాన్ని నాశనం చేసి ప్రజా రాజకీయాధికారాన్ని నెలకొల్పడానికి పథకాలను రూపొందించుకున్నాం. ఈ ప్రణాళికాబద్ధమైన పని వల్ల మనం కొన్ని గెరిల్లా బేస్‌లు నిర్మించగలిగాం. సమీప భవిష్యత్తులో మరికొన్నింటిని నిర్మించే క్రమంలో ఉన్నాం. గెరిల్లా బేసుల్లోని అనేక గ్రామాల్లో విప్లవ ప్రజా కమిటీలను నిర్మించడంలో మనం విజయవంతమయ్యాం. ముఖ్యంగా దండకారణ్యంలో గ్రామ స్థాయిలోనే గాక ఏరియా స్థాయిలో కూడా విప్లవ ప్రజా కమిటీలను నిర్మించడం ఒక చెప్పుకోదగ్గ విజయమే. ఇది మన దేశ విప్లవోద్యమ చరిత్రలో ఒక కొత్త అనుభవం. డి.కె., ఏ.ఓ.బి.లలోని మన జి.బి. ప్రాంతాలపై శత్రువు పదే పదే చేసిన దాడులను మన ప్రధాన, సెకండరీ, పునాది బలగాల నాయకత్వం కింద ప్రజలు క్రియాశీలంగా పాలుపంచుకోవడం ద్వారా

ఓడించారు. గ్రామ స్థాయిలో పార్టీ యూనిట్లను పెంచుకోవడం, గ్రామ పార్టీ కమిటీలను సైతం ఏర్పాటు చేయడం, మన మిలటరీ ఫార్మేషన్లను పెంచుకొని, పటిష్టపర్చుకొని, వాటిని కంపెనీ స్థాయి ఫార్మేషన్లుగా మల్చుకోవడం, మిలీషియాలోకి ఇంకా ఎక్కువ సంఖ్యలో ప్రజల్ని సమీకరించడం, విభిన్న రాజకీయ, సైనిక, నిర్మాణపర కేంపెయిన్‌లలో రాజకీయంగా సమీకరించడం, రైతు, మహిళా, సాంస్కృతిక ప్రజాసంఘాలను విస్తృత స్థాయిలోనూ, డివిజన్, స్పెషల్ జోన్ స్థాయిల్లోనూ విస్తరింపజేయడం, విప్లవ ప్రజా కమిటీల రూపంలో ప్రజాధికారాన్ని ఏర్పాటు చేసి, విస్తృతపర్చి, సుసంఘటితం చేయడం, గెరిల్లా బేస్ స్థాయిలోని ప్రజా రాజకీయాధికార అంగాలను పార్టీ కమిటీలను ఏర్పాటు చేయడం - వీటి ద్వారా దండకారణ్యంలో మన గెరిల్లా బేస్‌లు ఇంకా సుసంఘటితం చేయబడ్డాయి. పశ్చిమ బస్తర్‌లో విప్లవ ప్రతీఘాతుక సల్వాజుడుం కేంపెయిన్‌లో పలు విప్లవ ప్రజా కమిటీలు నాశనం చేయబడ్డాయి. వీటిని పునర్నిర్మిస్తున్నాం.

కార్మికవర్గంలో మన పార్టీని గానీ, మిలిటెంట్ కార్మికవర్గ ఉద్యమాన్ని గానీ చెప్పుకోదగ్గ స్థాయిలో నిర్మించలేక పోయినప్పటికీ విశాల ఐక్యసంఘటన నిర్మించడంలో కొన్ని ఫలితాలు సాధించాం. ఐక్య సంఘటన పనిలో కొంత ప్రగతిని సాధించాం. ఐక్యపార్టీ ఏర్పడ్డాక ఈ రెండేళ్లలో మాస్‌ఫ్రంట్‌లో ఒక మోస్తరు కార్యకలాపాలు సాగాయి. కేంద్ర కమిటీ నిర్ణయం ప్రకారం రెండు స్థాయిల్లో - ఒకటి వ్యూహాత్మక దృష్టితో, మరొకటి ఎత్తుగడల స్వభావంతో - ఐక్యసంఘటనా సంఘాలను ఏర్పాటు చేయడానికి కొన్ని చర్యలు చేపట్టాం. ఈ రెండు ఫ్రంట్‌ల ద్వారా రగులుతోన్న దైనందిన సమస్యలలో రాజకీయంగా జోక్యం చేసుకోవడానికి ప్రయత్నించాం, కొంతమేరకు విజయవంతమయ్యాం.

పార్టీ నాయకత్వం కింద ఉన్న ఫ్రంటు - రాజకీయ ఖైదీలను బేషరతుగా విడుదల చేయాలనే పిలుపు, సల్వాజుడుం వ్యతిరేక ఉద్యమానికి, ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యమంపై రాజ్య నిర్బంధం-రాజ్య అధ్వర్యంలో సాగుతోన్న దాడులకు వ్యతిరేకంగా ఉద్యమానికి, ముఖ్యమైన దినాలను పాటించాలనే పిలుపు - ఇలాంటి రాజకీయ పిలుపుల నిచ్చింది. ఇక ఎత్తుగడల స్థాయిలో సామ్రాజ్యవాదుల దోపిడీ, దాడులకు, సామ్రాజ్యవాద ప్రపంచీకరణకు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాలను, ఇరాక్‌పై సామ్రాజ్యవాద దురాక్రమణను, అమెరికా సామ్రాజ్యవాదుల యుద్ధోన్మాద చర్యలను, రాజ్య దమనకాండను, వివిధ నల్ల చట్టాలను, భారీ గనులు, బహుళార్థసాధక, మౌలిక సదుపాయాల కల్పనా ప్రాజెక్టులు తదితర అభివృద్ధి ప్రాజెక్టులుగా చెప్పబడే వాటివల్ల ఆదివాసులు, రైతులు అడవుల నుండి, సాగు భూముల నుండి పెద్దయెత్తున నిర్వాసితులు గావడం, దళితులు, ముస్లిములపై దౌర్జన్యాలు - ఇటువంటి ఇతర సమస్యలకు వ్యతిరేకంగా నిలబడేవారందరినీ కలుపుకొని వచ్చి ఒక విశాల ఐక్యసంఘటన ఏర్పాటుకు ప్రయత్నాలు జరిగాయి.

ప్రజారంగంలో ఇవి మన పాజిటివ్ అంశాలైతే మన బలహీనతలు, లోపాలు కూడా చాలా తీవ్రంగానే ఉన్నాయి. ఈ రెండు సంస్థల కేంద్ర కోర్ అంగాలలో అంతర్గత సమస్యలు, ఆచరణ, ఆలోచనల్లో ఐక్యతా లోపం ఉన్నాయి.

ఈ అంగాలను, ఐదు అఖిల భారత ప్రజాసంఘాలతోను సమన్వయపర్చి వాటికి మార్గదర్శకత్వం అందించడానికి ఏర్పాటు చేసిన సుకోమో, ఈ కాలంలో ఐదు సమావేశాలు జరుపుకొంది,

ప్రజాసంఘాల ఫ్రాక్షన్‌లకు కొత్తగా ఏర్పాటైన అఖిల భారత సంస్థలకు మార్గదర్శకత్వాన్ని ఇవ్వడానికి కృషి చేసింది. సుకోమో సభ్యులు రాష్ట్రాలలో వివిధ పనుల్లోనూ, ఇతర కార్యకలాపాల్లోనూ నిమగ్నులై ఉండడం అన్నది ఒక పెద్ద సమస్య. ఇది రెగ్యులర్‌గా మార్గదర్శకత్వాన్ని అందించడానికి పరిమితిని ఏర్పరిచింది. అందువల్ల సుకోమో తాలూకు మూడు సమావేశాలు మాత్రమే పూర్తి స్థాయిలో జరిగాయి.

సుకోమాకు ఉన్న మరొక పెద్ద సమస్య - రాష్ట్రాలతో దాని సమన్వయం. పదేపదే సర్క్యులర్లు పంపినప్పటికీ ఇది చాలాకాలంగా కొనసాగుతున్న సమస్య. దీనిని మెరుగుపర్చేదాకా అఖిల భారత ప్రజాసంఘాలను లోతుగా వేళ్లూనేట్లు చేయలేం.

ఇది సమిష్టిగా పనిచేయడం పైనా, సమిష్టి అవగాహనకు రావడం పైనా కూడా కొంతమేరలో ప్రభావం చూపింది. బహిరంగ ప్రజాసంఘాలకు మార్గదర్శకత్వాన్ని అందించడంలో ఇమిడి ఉన్న తీవ్ర టెక్నికల్ సమస్యలు, ఇతర పనుల మూలంగా సభ్యులకు ఉన్న పరిమితులు - ఇవి ఉన్నప్పటికీ అది ఫ్రాక్షన్ కమిటీలతో సన్నిహిత సంపర్కంలో ఉండి వాటికి మార్గదర్శకత్వాన్నందించడానికి ప్రయత్నించింది. నాయకత్వానికి అవసరమైన సిద్ధాంత-రాజకీయ దిశానిర్దేశాన్ని అందించలేక పోవడం, ఎ3, ఎ4లలో చిరకాలంగా ఉన్న అంతర్గత విభేదాలను పరిష్కరించి భావ సమైక్యతను కొని తేలేక పోవడం అన్నది సుకోమో యొక్క ఒక పెద్ద లోపం. మొత్తం మీద ప్రజాసంఘాల నాయకత్వం ప్రజారంగంలో నిజమైన పార్టీ నాయకత్వం తానేనని భావించడం లేదు. పైనుండి పంపిన ఆదేశాలను అమలుచేసే పనిముంతుల పాత్రను పోషిస్తోంది. వారిని ఈ మానసిక స్థితి నుండి బైటకు తెచ్చి, ప్రజారంగంలో, పార్టీ నాయకత్వంలో మల్చుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేయాల్సి ఉంటుంది. దీనితో పాటు మనం, అఖిల భారత ప్రజాసంఘాలను ప్రజా నాయకుల పైనే గాక, రాజకీయ ఆర్గనైజర్లపై ఆధారపడి పునర్నిర్మించాలి. కేవలం ప్రచారంపై ఆధారపడడం కాక సంఘాన్ని నిర్మించడంపై కేంద్రీకరించాలి. ఇక ఎ1 విషయానికి వచ్చినప్పుడు దాన్ని పునఃసంఘటితం చేయడానికి సుకోమో ఒక చర్చను కూడా చేపట్టలేదు. తీసుకున్న నిర్ణయం అమలు కాలేదు. ఈ రంగానికి అపార అవకాశం ఉంది. ప్రయత్న లోపం అన్నది మరో లొసుగు. ఎ2 విషయానికి వచ్చినప్పుడు ఒక వర్క్‌షాప్‌ను నిర్వహించినప్పటికీ విద్యార్థి ఉద్యమాన్ని పునర్నిర్మించడానికి ఆ అనుభవాన్ని సుకోమో సంశ్లేషించాలి అన్నది దాని ప్రధాన ఉద్దేశ్యం కాబట్టి, ఆ వర్క్‌షాపు అంతగా ఉపయోగపడలేదు. విద్యార్థి ఉద్యమం ఒక ముఖ్యమైన పని రంగం. దానిపై ఇంకా ఎక్కువగా దృష్టి పెట్టాల్సి ఉంటుంది. ఇక ఎ5 విషయంలో, ఫ్రాక్షన్ కమిటీ సభ్యులపై తప్పుడు అంచనా అన్నది ప్రధాన లోపం. వారిలో ఎక్కువ మంది వెనక్కి వెళ్లిపోయారు. అయినప్పటికీ ఈ సంఘాన్ని పలు రాష్ట్రాలకు విస్తరింపజేయడంలో మెల్లగానైనా కొంత పురోగతి ఉంది.

ఎ4ను నిర్మించడంలో మరో బలహీనత ఏమంటే, సెమినార్ల తరహా వైఖరి, ఇది కాంటాక్టులను సుసంఘటితం చేయడంలో అంతగా ప్రభావం చూపించే పద్ధతి కాదు. దీనికి తోడు, ఇది భూస్వామ్య వ్యతిరేక పోరాటాన్ని మన కర్తవ్యాలలో చేర్చలేదు. దేశంలోని ముఖ్య రాజకీయ ఘటనలలో జోక్యం చేసుకోవడానికి ఎ3కి చొరవ లోపించింది. వీలైనంత విశాలమైన ఐక్యసంఘటన నిర్మించడానికి ఒక రాజకీయ సమస్యపై విభిన్న సెక్షన్లను కదిలించి ప్రజా

ఉద్యమాన్ని నిర్మించడంపై కేంద్రీకరించాల్సి ఉండింది. ఇది ఆ సమస్యపై కేంద్రీకరణకు తోడ్పడేది. దాంతో విప్లవ ప్రగతిశీల, ప్రజాస్వామిక శక్తులు ఒక వద్దకు చేరే కేంద్రంగా కూడా ఈ సంస్థ పనిచేయడానికి అవకాశం ఉండేది.

అఖిల భారత ప్రజాసంఘాలను నిర్మించడంలోని, అఖిల భారత స్థాయిలో ప్రజా ఉద్యమాన్ని నిర్మించడం లోని బలహీనతను మొత్తంగా ప్రజారంగంలో మన పార్టీకి ఉన్న బలహీనత నేపథ్యంలోనే చూడాలి. మనకు గణనీయమైన ప్రజా మద్దత్తు, రాజకీయ పలుకుబడి ఉన్నప్పటికీ ప్రజలను రాజకీయంగా సమీకరించడం, దైనందిన సమస్యలపై సమీకరించడం కూడా ఇప్పటికీ చెప్పుకోదగినంతగా లేదు. జాతుల ఉద్యమాలతో సమన్వయం నెలకొల్పుకోవడం లోనూ, సముచితమైన ఎత్తుగడలను అమలు చేయడంలోనూ కూడా లోపాలున్నాయి. మన ఆర్.బి.లు, ఎస్.సి./ ఎస్.ఏ.సి./ఎస్.జడ్.సి.లు ఇప్పటికీ రాజకీయ జోక్యం కలుగజేసుకోవడానికై తగినంత మంది సమర్థవంతులైన కేడర్లను కేటాయించేందుకు నిర్దిష్టమైన పథకాలు రూపొందించడం లేదు. విశాలమైన, పటిష్టమైన ప్రజాపునాదిని నిర్మించడంలో పైనుండి కింది దాకా తీవ్ర సమస్య ఉంది. ఇది కేంద్ర స్థాయిలో అఖిల భారత ప్రజాసంఘాలను నిర్మించడంలో కూడా ప్రతిఫలిస్తోంది. మనం మాస్ ఫ్రంట్‌లో పటిష్టమైన పార్టీ నాయకత్వాన్ని నిర్మించడం లేదు. వారిని ప్రజాస్వామిక పద్ధతిలో పనిలో నిమగ్నుల్ని చేయడం లేదు. ఈ అంశాలన్నీ ప్రజా ఉద్యమాన్ని నిర్మించడంలో ప్రతికూల ప్రభావాన్ని చూపాయి.

విప్లవంలో విజయం సాధించడానికి మూడవ అద్భుత ఆయుధమైన ఐక్యసంఘటనను నిర్మించే దృక్పథంతో ప్రజాఉద్యమాన్ని పెద్దయెత్తున ఆవిష్కృతం చేయడానికి, పటిష్టమైన ప్రజాసంఘాలను ఏర్పరచడానికి ఉన్న ప్రాముఖ్యతను తప్పనిసరిగా దృష్టిలో ఉంచుకోవాలి. ప్రజలను రాజకీయంగా సమీకరించకుండా ఒక బలమైన పార్టీ, సేన, ఐక్యసంఘటనలు ఉండజాలవని చెప్పనవసరం లేదు. పార్టీ, సేన, ఐక్యసంఘటనలలో రిక్రూటుమెంటుకు, మద్దత్తుకు ప్రజా ఉద్యమం, మాస్‌వర్క్‌లే అతి ముఖ్యమైన వనరు. సరియైన ప్రజాపంథా, వర్గపంథాలను అమలుచేసి పటిష్టమైన ప్రజాపునాదిని ఏర్పరచడంలో మనకున్న బలహీనతే ప్రస్తుతం తక్కువ స్థాయిలో జరుగుతున్న రిక్రూటుమెంటుకు ముఖ్య కారణం. చాలా ప్రాంతాలలో మాస్‌ఫ్రంట్‌లో ఒక పెద్ద పురోగతిని తీసుకురావడానికి శత్రుదాడిని ఓడించడం అనేది ఒక ముఖ్యమైన షరతు అనేది వాస్తవం. అదే సమయంలో యుద్ధానికై ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ ప్రజలను సమీకరించకుండా, పి.ఎల్.జి.ఏ. ద్వారా మాత్రమే శత్రుదాడిని ఓడించలేం. మన సైనిక ఫార్మేషన్లు సాపేక్షికంగా బలంగా ఉండి ప్రజల్ని సంఘటితపర్చడానికి, ప్రజాసంఘాల యూనిట్లను నిర్మించడానికీ, వాటిని రెగ్యులర్‌గా పనిచేయించడానికీ కొంత వెసులుబాటు ఉన్న ప్రాంతాల్లో కూడా ఈ విషయంలో మనం తగినంత ప్రయత్నం చేయలేదు. తత్ఫలితంగా పార్టీ రాజకీయ పలుకుబడి, నిర్మాణపరంగా సంఘటితం కావడం మధ్య పెద్ద అంతరం ఉంది.

ఆంధ్రప్రదేశ్, ఉత్తర తెలంగాణా, ఏ.ఓ.బి.లలో భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు ఇతర ప్రజా సమస్యలపై పోరాటాల సుదీర్ఘ చరిత్ర వల్ల ఒక పెద్ద ప్రజాపునాది అస్తిత్వంలోకి వచ్చింది. నిర్బంధంలో కొంత వెసులుబాటు దొరికినప్పుడల్లా సమావేశాలు, ర్యాలీలలో లక్షలాది ప్రజలు పాలు పంచుకుంటున్నారు. నిర్బంధం మధ్యలో కూడా అమరుల శవయాత్రల్లో, సమావేశాల్లో

తమంత తాముగా వేలాది మంది పాల్గొంటున్నారు. అయితే వీటన్నిటినీ రాజ్యానికి వ్యతిరేకంగా మిలిటెంటు పోరాటాలుగా పరివర్తన చెందించలేదు. నిర్మాణపరంగా సంఘటితం చేయలేదు. వీళ్లంతా రాజకీయంగా పార్టీతో ఉన్నప్పటికీ నిర్మాణపరంగా పార్టీ ఆధ్వర్యంలోకి తీసుకురాలేక పోయాం. దాంతో వాళ్లను యుద్ధంలో క్రియాశీలంగా భాగస్వాములుగా చేయడంలో విఫలమయ్యాం. ఈ బలహీనత నుండి బయటపడగలిగితే ఏ.పి.లోని మూడు జోన్లలో బలమైన ప్రజాఉద్యమాన్ని నిర్మించగలం.

బీహార్-ఝార్ఖండ్‌లో మనకు మంచి ప్రజాపునాది, మద్దత్తు ఉంది. సంస్థాపరమైన నిర్మాణాలు ఏర్పాటు చేయబడినాయి గానీ తదుపరి చేపట్టాల్సిన చర్యలను అంతగా చేపట్టక పోవడంతో యుద్ధంలోగానీ, రాజకీయ సమస్యలపైగానీ ప్రజారాశులు క్రియాశీలంగా పాలుపంచుకునేలా మనం చేయలేకపోతున్నాం. బీహార్-ఝార్ఖండ్‌లో మన సాయుధ నిర్మాణాలు సాపేక్షికంగా బలంగా ఉండడం, వేలాది గ్రామాలలో కె.కె.సి. యూనిట్లు ఉండడం అనేవి మనకు అనుకూల అంశాలు. ఇప్పటిదాకా కొన్ని ప్రాంతాలలో శత్రువుకు అననుకూల అంశాలు ఉండడంతో వాడు లోపలికి వచ్చే సాహసం చేయడం లేదు. అందువల్ల అక్కడ మన ఆర్గనైజర్లకు కదలికల్లో సాపేక్షికంగా కొంత ఎక్కువ వెసులుబాటే ఉంది. అయినాగానీ, ప్రజలలో మన కృషి గానీ, ప్రజా పోరాటాలకు పూనుకోవడంగానీ బలహీనంగానే ఉన్నాయి. మన ప్రజాసంఘాల యూనిట్లు చురుకుగా పనిచేయడం లేదు. క్రమపద్ధతిలో అవి పనిచేసేలా మనం కృషి చేయలేకపోయాం. వాస్తవం చెప్పాలంటే, సుసంఘటితం చేసుకోవడం అనే రంగంలోనే మన బలహీనత ఉంది. కెకెసిలను గ్రామ స్థాయి నుండి పై స్థాయి దాకా సుసంఘటితం చేసి, సైద్ధాంతికంగా, రాజకీయంగా అభివృద్ధి చేయడం ద్వారా అవి స్వతంత్రంగా కార్యకలాపాలను నిర్వహించేలా చేయాల్సిన ఆవశ్యకత ఉంది. ప్రజాసంఘాల కమిటీలు చొరవ చేయగల్గే విధంగా మనం వాటి అన్ని స్థాయిల కమిటీలను ఇంకా దృఢపర్చాలి. మనం పాత ప్రాంతాల్లో ప్రజారాశుల దైనందిన సమస్యలపైనా, వివిధ రాజకీయ సమస్యల పైనా పోరాటాలు చేపట్టడమే కాక, భూస్వామ్య వ్యతిరేక పోరాటాలను ఇంకా ప్రగాఢం చేయాలి, సుసంఘటితం చేయాలి.

3యులో ప్రజా ఉద్యమం, ప్రజాసంఘాల నిర్మాణంలో మన ప్రయత్నాలు అవసరానికంటే చాలా తక్కువగా ఉన్నాయి. పెద్ద పెద్ద భూస్వాములు తిరుగులేని పెత్తనాన్ని చెలాయించే ప్రాంతమైన ఉత్తర బీహార్‌లో భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు మన ఉద్యమానికి కేంద్ర బిందువుగా, వెన్నెముకగా ఉండాలి. భూస్వాముల భూముల్ని ఆక్రమించుకోవడం, పంటల స్వాధీనాల కోసం, విభిన్న భూస్వామ్య ఆచారాలకు వ్యతిరేకంగా భూమిలేని, పేద, రైతుల్ని పెద్దయెత్తున కదిలించగలం. కొందరు భూస్వాములను ఖతం చేయడం వల్ల ప్రజల్లో ఉత్సాహం కలగవచ్చు కానీ దానికదే ఒక మిలిటెంటు ప్రజా ఉద్యమాన్ని సృష్టించజాలదు, స్థానిక నాయకత్వాన్ని స్థాపించజాలదు.

పశ్చిమ బెంగాల్‌లో కూడా మనం కొన్ని రాజకీయ సమస్యల్లో జోక్యం చేసుకోవడానికి ప్రయత్నించాం. ప్రజలపై మన ప్రభావం పెరిగింది. అయితే మన రాజకీయ పలుకుబడికి అనుగుణ్యంగా మన ప్రజాసంఘాలు, ఉద్యమం లేవు. దాంతో ప్రజా ఉద్యమ నిర్మాణంలోనూ, స్థానిక స్థాయిలో నిర్మాణపరంగా సంఘటితం చేయడంలోనూ మనకు ఉన్న బలహీనత వల్ల రిక్రూటుమెంట్‌పైనా, మొత్తం ప్రతిఘటనపైనా, బలమైన పార్టీ-ప్రజాసైన్యం-ఐక్యసంఘటనలను

నిర్మించడం పైనా ప్రభావం చూపింది.

దండకారణ్యంలో మనకు సాపేక్షికంగా లోతైన, స్థిరమైన ప్రజాపునాది ఉంది. ఎక్కువలో ఎక్కువగా గ్రామాల్లో ప్రజలను పార్టీ యొక్క నిర్మాణపరిధిలోకి తెచ్చాం. శత్రువును సమర్ధవంతంగా ఎదుర్కోవడంలో ఇది మనకు తోడ్పడింది. ప్రజారాశులను రోజువారీ సమస్యలపైనా, రాజకీయ సమస్యల పైనా సాపేక్షికంగా ఇంకా ఎక్కువగానే సమీకరించాం. గ్రామ స్థాయిలోనూ, పై స్థాయిలలోనూ నిర్మాణపరమైన సుసంఘటితీకరణ సాపేక్షికంగా అధికంగానే జరిగింది. ప్రజాసంఘాల యూనిట్లు క్రమపద్ధతిలో పనిచేయడం కూడా ఎక్కువగానే జరుగుతోంది. ఈ ప్రజాసంఘాలను స్పెషల్ జోన్ స్థాయికి అభివృద్ధి చేయగలిగాం. వివిధ సెక్షన్లు, వర్గాలు, పార్టీలతో జాయింట్ ఫ్రంట్‌లను ఏర్పాటు చేయడంలోనూ, ఐక్య పోరాటాలను చేపట్టడంలోనూ మనం కొంత పురోగతిని సాధించాం. ప్రజారాశుల ఈ నిరంతరాయ కార్యకలాపాలు, నిర్మాణపరంగా వారు సుసంఘటితులవడం - ఇవి పార్టీ, సైన్యం, ఐక్యసంఘటనలలోకి వారు ఎడతెగకుండా రిక్రూట్ కావడానికి ప్రాతిపదికను ఏర్పరిచాయి. గత రెండేళ్ల కాలంలో ప్రజాసంఘాల యూనిట్లు పెరిగాయి. రిక్రూట్‌మెంట్ దాదాపుగా రెండింతలైంది. ప్రజారాశులలో క్రమపద్ధతిలో సాగిన ఈ కృషి, దానికి జతగా శత్రు ఎదురుదాడికి సమర్ధవంతమైన ప్రతిఘటన - ఇవే రిక్రూట్‌మెంట్‌లోని ఈ గెంతుకు దోహదపడ్డాయి.

కర్నాటకలో విశాల ప్రాతిపదికన పోరాటాలు, ఫ్రంట్‌ల నిర్మాణం జరిగింది. ఇవి తొలుత మంచి రాజకీయ ప్రభావాన్ని కలిగించాయి. అయితే పార్టీలో తమనుతాము మైనారిటీగా పిలుచుకునే ఒక సెక్షన్ తప్పుడు పంథాను చేపట్టిన కారణంగా, ప్రజా పోరాటాలను, సాయుధ పోరాటానికి ప్రతిగా నిలబెట్టి సాయుధ పోరాటాన్ని దెబ్బతీస్తూ ప్రజా పోరాటాల ప్రాధాన్యతను ఎక్కువ చేసి చెప్పింది. ఇది అంతిమంగా రాష్ట్రంలో మొత్తంగా ఉద్యమం మీద నెగెటివ్ ప్రభావం కలుగజేసింది. కర్నాటకలోని మైనారిటీ కామ్రేడ్స్ రాష్ట్ర ప్రజాసంఘాలను అఖిల భారత ప్రజాసంఘాలలో భాగంగా చేయడానికి నిరాకరించడం, స్వతంత్ర అస్థిత్వాన్ని కొనసాగించడానికి పట్టుబట్టడం కూడా వాళ్ల మితవాద ధోరణిని ప్రతిఫలిస్తోంది. ఇది అంతిమంగా మితవాద అవకాశవాద పంథాగా ఘనీభవించింది.

మహారాష్ట్రలో ప్రజా ఉద్యమం, ప్రజాసంఘాలకు సుదీర్ఘ చరిత్ర ఉంది. అయితే గత రెండు సంవత్సరాలలో పురోగతి అంతగా లేదు. కొన్ని సెక్షన్ల ప్రజలలో కవర్ సంస్థలు ఏర్పాటు చేయడానికి కొన్ని విజయవంతమైన ప్రయత్నాలు జరిగాయి. ఐక్యసంఘటనా కార్యకలాపాలలో కొంత పురోగతి ఉంది.

తమిళనాడులో 2002లో సైనిక శిక్షణా క్యాంపులపై శత్రుదాడి తర్వాత మెజారిటీ కేడర్, నాయకత్వంలోని గణనీయమైన భాగం అరెస్టు అయ్యారు. పని క్రమంగా మళ్లీ పుంజుకుంది. గత రెండేళ్లలో ప్రజాసంఘాల యూనిట్లు ఏర్పడి రహస్యంగా పనిచేస్తున్నాయి. కవర్ సంఘాలను ఏర్పాటు చేయడం, వాటి బ్యానర్ల కింద పనిచేయడం, ఈ సంస్థల నుండి కేడర్లను రిక్రూటు చేయడం చిన్న స్థాయిలోనే జరిగినప్పటికీ తమిళనాడు లోని ఆ అనుభవం పార్టీ అంతటికీ చాలా ఉపయోగకరమైంది.

హర్యానాలో మన మాస్‌వర్క్, ప్రజాఉద్యమాల వల్ల మంచి ఫలితాలు వచ్చాయి. ప్రజాసంఘాలు

సాపేక్షికంగా సంఘటితమయ్యాయి. పంజాబ్, కేరళల్లో మాస్‌ఫ్రంట్‌లో పెద్దగా పరిగణించదగినది కాకపోయినప్పటికీ కొంత పురోగతి ఉంది. అస్సాంలో గత రెండేళ్లలో ప్రజా కార్యకలాపాలు రెండు నుంచి ఆరు జిల్లాలకు వ్యాపించాయి. కొన్ని పోరాటాలు ప్రజలపై మంచి ప్రభావాన్ని కలిగించాయి.

మొత్తంగా చూస్తే దేశంలో మన శక్తి, రాజకీయ పలుకుబడితో పోలిస్తే ప్రజల సమీకరణ, ప్రజాసంఘాలలో వారిని సుసంఘటితపర్చడం ఇంకా బలహీనంగా ఉంది. దైనందిన సమస్యలపై, రాజకీయ సమస్యలపై ప్రజలను సమీకరించకుండా, పటిష్టమైన ప్రజాసంఘాలను నిర్మించకుండా ప్రజలలో పునాది కృషిని చేయకుండా పార్టీని, సేనను, ఐక్యసంఘటనను బలోపేతం చేయడం గానీ, యుద్ధాన్ని తీవ్రతరం చేయడంగానీ అసంభవం. అన్ని పార్టీ కమిటీలు ప్రజా సమస్యలను చేపట్టి ప్రజలను యూనిట్లలో సంఘటితం చేయడం ద్వారా ఒక బలమైన ప్రజాపునాదిని నిర్మించడంపై కేంద్రీకరించాలి. వారిని ప్రజాయుద్ధంలోకి ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ సమీకరించాలనేదే మన మొత్తం దృక్పథంగా ఉండాలి.

## మహిళా రంగంలో మన పని

మహిళా రంగంలో మన పని ఇప్పటికీ ఏమాత్రం సంతృప్తికరంగా లేదు. చాలా రాష్ట్రాలలో రిక్రూటుమెంటు ఘోరంగా ఉంది. మహిళా ఉద్యమానికున్న అపార అవకాశాలు, దాన్ని నిర్మించి దాని నుండి మహిళా కేడర్లను రిక్రూటు చేసుకొని వారిని నాయకత్వానికి ప్రమోట్ చేయాల్సిన ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకున్నప్పుడు మహిళా కేడర్ల ఎంపిక-గ్రేడేషన్-ప్రమోషన్ ఇప్పటికీ ఒక క్రమబద్ధమైన ప్రణాళిక ప్రకారం సాగడం లేదు. మన ప్రయత్నాలు తగినంతగా లేవు. ఈ విషయంలో మన ప్రయత్నాలకు పితృస్వామ్య ధోరణి గట్టి అడ్డంకిగా పనిచేస్తోంది.

ఆంధ్రప్రదేశ్ లోని మూడు జోన్లు, డి.కె., బి.జె, మహారాష్ట్ర, కర్నాటకల్లో పార్టీ, సేన, ప్రజాసంఘాల్లో మహిళల భాగస్వామ్యం సాపేక్షికంగా మెరుగ్గా ఉంది. కానీ ఇతర రాష్ట్రాల ఉద్యమంలో మహిళల భాగస్వామ్యం మొత్తం మీద చాలా తక్కువ. చాలా రాష్ట్రాలలో మహిళా సమస్యలను చేపట్టడంలో, మహిళల్ని రిక్రూటు చేసుకోవడం, అభివృద్ధి చేయడం, ప్రమోట్ చేయడానికి, మహిళా సమస్యలను చేపట్టడానికి ప్రత్యేకమైన ప్రయత్నాలు లోపించాయి. పార్టీలోకి, పి.ఎల్.జి.ఎ.లోకి మహిళలను రిక్రూట్ చేసుకొని వారిని ప్రమోట్ చేసే విషయంలో తీవ్రమైన లోపాలే ఉన్నాయి. మన నాయకత్వ పార్టీ కమిటీలు ఈ విషయాలపై కేంద్రీకరించి మన ఆర్గనైజేషన్ సాపేక్షికంగా బలంగా ఉన్నచోట మహిళా సబ్ కమిటీలను ఏర్పాటు చేయాలి. ఇది సాధ్యం కానిచోట కనీసం రాష్ట్ర కమిటీ సభ్యులొకర్ని మహిళా రంగంపై స్పెషలైజ్ చేయడానికి కేటాయించాలి. నిరంతర సైద్ధాంతిక, రాజకీయ ఎడ్యుకేషన్ ద్వారా, మహిళలు ఉద్యమంలో ఇంకా ఎక్కువ క్రియాశీలంగా భాగస్వాములయ్యేలా ప్రోత్సహించడం ద్వారా పితృస్వామిక ధోరణులను సరిదిద్దాలి.

విలీనం సమయంలో జరిగిన కేంద్ర కమిటీ మొదటి సమావేశంలో మహిళా రంగంపై స్పెషలైజ్ చేయడానికి, పార్టీలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించడానికి, మహిళా కేడర్లను ఎడ్యుకేట్ చేయడానికి, మహిళల్లో ఇప్పుడున్న సంఘానికి మార్గదర్శకత్వాన్ని అందించడంతోపాటు మహిళా సంఘాలను, ఉద్యమాన్ని నిర్మించడంలో తోడ్పాటు నందించడానికి

ఒక సబ్ కమిటీ, సి.ఎం.ఎస్.సి.ని ఏర్పాటు చేయడం జరిగింది. గత రెండేళ్లలో సి.ఎం.ఎస్.సి. మూడు సమావేశాలు జరిగాయి. మహిళా పర్స్పెక్టివ్ పేపర్ పైన ప్రాథమిక చర్చ పూర్తయింది. సవరణలు ప్రతిపాదించడం జరిగింది కాని పేపర్‌కు తుదిరూపం ఇవ్వడం జరగలేదు. సబ్ కమిటీ ఎన్నో పార్టీయేతర సంస్థలున్న మహిళా ఫ్రంట్‌ని గైడ్ చేసింది. కొన్ని నిజ నిర్ధారణ కార్యక్రమాలు చేపట్టింది. సంఘీభావ సమావేశాల్ని నిర్వహించింది. మహిళా పర్స్పెక్టివ్ పేపర్‌పై మూడు భాషల్లో పవర్ పాయింట్ వీడియో విడుదల చేసింది. మహిళా ఉద్యమ చరిత్ర, మహిళా ఉద్యమంలో ధోరణులపై నోట్సు తయారు చేసింది. మహిళా సమస్యలపై పత్రికలకు వ్యాసాలు పంపించింది. మహిళా కార్యకర్తలకు క్లాసులు నిర్వహించింది. కొన్ని ప్రాంతాలలో అట్టడుగు స్థాయిలో అధ్యయనం చేపట్టి సి.సి. ముందు కొన్ని సలహాలనుంచింది.

2007 చివరి వరకు ఒక కొత్త మహిళా సంఘాన్ని ఏర్పాటు చేసేందుకు సన్నాహాల్లో భాగంగా ఒక సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ సెమినార్ మహిళలపై మంచి ప్రభావం వేసింది. అనేక మంది మేధావులతో సహా ఎందరో పార్టీయేతర మహిళలు ఇందులో పాలుపంచుకున్నారు. అయితే సమన్వయం, నిర్బంధ సమస్యల వల్ల సెమినార్ తదుపరి చర్చలు సరిగా జరగలేదు. కొత్తగా ఏర్పాటు చేయబోయే మహిళా సంఘం ప్రణాళిక సిద్ధమైంది, కానీ ఫైనలైజ్ కావాల్సి ఉంది.

సి.ఎం.ఎస్.సి. కొన్ని కార్యకలాపాలను చేపట్టింది. కాని దానిలోని సభ్యుల్లో ఎక్కువ మంది ప్రధానంగా ఇతర పనుల్లో నిమగ్నులై ఉండడం, ఇటీవల దాకా ఒకే ఒక ఫుల్‌టైమర్ ఉన్నారు. ఈ పొందిక మూలంగా దానికి తీవ్ర పరిమితులుండినాయి. కొందరు సభ్యుల శక్తి సామర్థ్యాలకున్న పరిమితులు కూడా దాని కార్యకలాపాలపై ప్రభావం కలిగించాయి. ప్రస్తుత మహిళా ఉద్యమ స్థితిని, మన పార్టీలో, ఉద్యమంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి సి.సి.కి సలహాలు ఇవ్వడంలో (ఒకటి రెండు సార్లు ఇచ్చినప్పటికీ), అనుభవాలు ఇచ్చి పుచ్చుకొని కొత్త రాష్ట్రాలలో మహిళా సంఘాల నిర్మాణంలో మద్దత్తు నివ్వడంపై కేంద్రీకరించలేకపోతోంది. ఎక్కువ రాష్ట్రాల్లో సబ్ కమిటీలు లేకపోవడం, ఆయా రాష్ట్రాల బాధ్యులైన కేంద్ర కమిటీ సభ్యుల నుండి సి.ఎం.ఎస్.సి.కి సమాచారం అందక పోవడం మహిళల సమస్యలను గురించి ఒక సరియైన అంచనాకు రావడంలో సి.ఎం.ఎస్.సికి ఏర్పడిన మరో పరిమితి. క్లుప్తంగా చెప్పాలంటే, సబ్ కమిటీ ఏర్పాటు ఒక పాజిటివ్ పరిణామం. మహిళా రంగంలో మన పని అభివృద్ధి కావడానికి ఇది తోడ్పడింది. మరింతమంది ఫుల్‌టైమర్లను చేర్చి సబ్‌కమిటీని బలోపేతం చేసి, రాష్ట్రాల్లోని సబ్ కమిటీలతో మహిళా ఉద్యమాలతో మరింత సమన్వయం నెలకొల్పుకోవలసిన తక్షణ అవసరం ఉంది.

## వివిధ రాష్ట్రాలలోని ఉద్యమానికి సంబంధించిన సంక్షిప్త సమీక్ష

గత రెండేళ్ల కాలంలో మనం మొత్తం ఉద్యమాన్ని నిలబెట్టుకోగల్గాం, దండకారణ్యం, బీహార్-ఝార్ఖండ్‌లలో గెరిల్లా యుద్ధాన్ని ముమ్మరం చేయగల్గాం, ఎంత పరిమితంగానైనప్పటికీ కొన్ని కొత్త ప్రాంతాలకు విస్తరించగల్గాం. అయితే మనం ఆంధ్రలోనూ, ఉత్తర తెలంగాణాలోనూ తీవ్ర నష్టాలు చవి చూశాం. ఏ.ఓ.బి.లో ఉద్యమం గిడసబారింది (స్టాగ్నేషన్). మొత్తం మీద

చూసినప్పుడు ఆంధ్రప్రదేశ్‌లోని ఉద్యమం ఆటు దశలోకి ప్రవేశించింది. గత రెండు సంవత్సరాల లోని విజయాలను, వైఫల్యాలను బేరీజు వేసుకుంటున్నప్పుడు, పార్టీ అంతటా, వివిధ స్థాయిల్లో విలీన ప్రక్రియను పూర్తి చేయడం - ప్రత్యేకించి ఈ అంశంలో బీహార్-ఝార్ఖండ్ ఎస్.ఏ.సి. పైన ఉండిన బృహత్తర బాధ్యత - అనే అత్యంత ప్రాముఖ్యత గల కర్తవ్యాన్ని, దానితోపాటు పార్టీ మౌలిక డాక్యుమెంట్లపై మొత్తం పార్టీని ఎడ్యుకేట్ చేయడం, వివిధ స్థాయిలలోని మహాసభల, కాంగ్రెస్ యొక్క క్రమాన్ని పూర్తి చేయడం అనే నేపథ్యాన్ని కూడా తప్పక దృష్టిలో ఉంచుకోవాలి. సరైన ఎత్తుగడల రూపకల్పనకై ఉద్యమం యొక్క మొత్తం స్థితిగతులను పరిశీలిద్దాం.

**ఆంధ్రప్రదేశ్‌లో** (ఏ.పి., ఎన్.టి., ఏ.ఓ.బి) మనం చర్చల కాలంలోని పరిస్థితిని ఉపయోగపెట్టుకోవాలని ప్రయత్నించాం. 2004 చివరి దాకా చర్చల కాలంలో సాగిన పెద్దయెత్తు రాజకీయ ప్రచారోద్యమం, మంచి రాజకీయ ప్రభావాన్ని కలుగజేసింది. మూడు జోన్లలోనూ మన స్వీయాత్మక బలాన్ని పెంచింది. అయితే 2005 జనవరి తొలినాళ్ల నుండి అటు చర్చలు విఫలమైన వెనువెంటనే మనం నష్టాలను చవిచూడ నారంభించాం. 1996 నుండి కొనసాగుతూనే ఉన్న శత్రువు యొక్క బహుముఖ ఎదురుదాడి పథకం, ప్రపంచ బ్యాంకు పూర్తి అండదండలతోనూ, సామ్రాజ్యవాదుల సాయం తోనూ శరవేగంతో అమలుచేయబడింది. సంస్కరణలను దమనకాండతో జోడిస్తూ శత్రువు వివిధ పద్ధతుల్లో ప్రజల్ని మన నుండి దూరం చేయడం ద్వారా మనల్ని ఒంటరి వాళ్లను చేయాలనే పథకం ప్రకారం సాగిన తన ప్రయత్నాలను రెండింతలు చేశాడు. ఒక జోన్ తర్వాత మరో జోన్‌ను ఎంచుకుంటూ శత్రువు మనకు ఊపిరి పీల్చుకునే వ్యవధి కూడా ఇవ్వని తీరులో నిర్దిష్ట కాలాల్లో తన బలగాలను భారీ స్థాయిలో కేంద్రీకరించాడు. తన ఇన్‌ఫార్మర్ యంత్రాంగం పైనా, ఇతర గూఢచార యంత్రాంగాల పైనా, పక్కా సమాచారంపై ఆధారపడి ఆకస్మిక దాడులకు పూనుకోవడం పైనా ఆధారపడి ఉన్న పకడ్బందీ పథకం, వ్యూహం ద్వారా ప్రతి ఒక్క జోన్‌లోని మన నాయకత్వాన్ని తుడిచిపెట్టేయడం అన్నదే వాడి లక్ష్యం. దీనికి తోడు, నాయకత్వాన్ని నిర్మూలించడానికై ప్రైవేటు సాయుధ గ్యాంగులను, కోవర్టులను కూడా గణనీయమైన మేరలోనే వినియోగించాడు. మన సాయుధ పోరాట ప్రాంతాలన్నిటా గల అన్ని పోలీసు స్టేషన్లను రక్షణ దుర్గాలుగా - పలుచోట్ల అనేక అంతస్థులతో కూడుకొని ఉన్న ఫోర్టిఫికేషన్స్‌గా- మార్చడంతో రెయిడ్స్ ద్వారా తీవ్ర నష్టాలు కలుగజేయడం చాలా కష్టసాధ్యమైన విషయం అయింది. మన ఉద్యమాన్ని అణచివేయడానికై ప్రపంచబ్యాంకు సాయంతో రహదారులను, కమ్యూనికేషన్స్‌ను (వార్తా ప్రసార సాధనాలు) గణనీయమైన మేరలో అభివృద్ధి చేశాడు. మన ఉద్యమాన్ని కాలరాచి వేయటానికై శత్రువు అత్యంత క్రూరమైన పద్ధతులను అభివృద్ధి చేశాడు. అరెస్టయిన ఏ కామ్రేడ్‌నైనా సరే - సి.సి. సభ్యుడైనా, దళ సభ్యుడు/సభ్యురాలైనా ఎన్నడూ కోర్టులో హాజరు పర్చలేదు. బూటకపు ఎదురుకాల్పులలో హతమార్చాడు.

శత్రువు తాలూకు పైన పేర్కొన్న ఎత్తుగడలను తిప్పికొట్టడానికి సరైన ఎత్తుగడలను మనం సకాలంలో చేపట్టలేదు. శత్రు కార్యాచరణ పథక కాలంలో అంటే 2005 నవంబర్ నుండి, ఇంకా చెప్పాలంటే 2006 ఫిబ్రవరి నెల నుండి మనం ఆంధ్ర భాగంలో అతి భారీ నష్టాలను చవిచూశాం. ఇది ఉద్యమం క్రమ క్రమంగా క్షీణించడానికి, అంతిమాన మొత్తం రాష్ట్రంలో తాత్కాలిక వెనుకంజకు దారితీసింది. ఈ తాత్కాలిక వెనుకంజకు ప్రధాన కారణాలు

ఇవి : చర్చల సమయంలో వచ్చిపడనున్న శత్రుదాడికి ఎంచుకోబడిన సమయాన్ని గురించి గానీ, దాని స్థాయిని గురించి గానీ మనకు సరైన అంచనా లేదు. చర్చల కాలంలో మనం సైనిక పరంగా కొన్ని సన్నాహాలు చేసుకున్నప్పటికీ ఇవి 2004 డిసెంబర్ నాటికి పూర్తి కాలేదు. 2004 డిసెంబర్‌లో కాల్పుల విరమణ కాలం ముగిసినప్పుడు మరో రెండు నెలల దాకా, అంటే 2005 ఫిబ్రవరి దాకా శత్రుదాడి తీవ్రంగా ఉండక పోవచ్చునని మనం భావించాం. దాని ఫలితంగా మనం శత్రువు యొక్క పాశవిక ఎదురుదాడిని ఎదుర్కోవడానికి మన సన్నాహాలను పరిపూర్తి చేసుకోలేదు. జనవరి నెల తొలినాళ్లలోనే శత్రువు పెద్దపెట్టున ఎదురుదాడికి పూనుకున్నప్పుడు తొలి నష్టాలకు దోహదం చేసిన అంశాలలో ఇది ఒకటి. అయితే మనం ఆ వెనువెంటనే శత్రుదాడిని ఎదుర్కోనారంభించాము. అయితే చిరకాలం నుండి కొనసాగుతూనే ఉన్న బలహీనతల కారణంగా మనం దీటైన ప్రతిఘటనను ఇవ్వలేకపోయాం. రెండవది, ప్లాన్డ్ యాక్షన్స్‌ను చేపడుతున్నప్పుడు వివిధ పద్ధతుల ద్వారా మన బలగాలను సంరక్షించుకోవడానికి యావత్తు పార్టీని డ్రైవ్ చేయలేదు. మూడవది, పరిస్థితి స్పష్టంగానే మనకు అననుకూలంగా ఉన్నప్పుడు మనం ఆంధ్రభాగంలో ఉపసంహరణ ఎత్తుగడల్ని చేపట్టలేదు. ఇది, దీర్ఘకాలిక ప్రజాయుద్ధాన్ని గురించి, దాని నిర్దిష్ట అన్వయాన్ని గురించి లోతైన అవగాహన లోపించిందని తెలియజెబుతుంది. మనల్ని తుడిచిపెట్టేయాలనే లక్ష్యంతో మన పాకెట్లను (ప్రాంతాలను) శత్రువు చుట్టుముట్టయత్నిస్తున్నప్పుడు ఒక అడుగు వెనక్కి వేయడానికి బదులు మనం ఇంకా ఉధృతంగా ఎడతెగకుండా ప్రతిఘటించాలనే పథకాన్ని కొనసాగించాం. నాలుగవది, దమనకాండ నానాటికి పెరిగిపోవడంతో మైదాన ప్రాంతాల నుండి మన గెరిల్లా దళాలను ఉపసంహరించుకోవాల్సి వచ్చింది. మైదాన ప్రాంతాలలో ప్రత్యామ్నాయ పోరాట రూపాలు, నిర్మాణ రూపాలను చేపట్టే ప్రయత్నం చేశాం. కొన్ని ఫలితాలను సాధించాం. అయితే శత్రువు యొక్క భారీ దమనకాండ ముందు అవి సరిపోలేదు. ఐదవది, మనం అంతకు ముందుకాలంలో పోరాట ప్రాంతాన్ని విస్తరింపజేయడాన్ని గురించి శ్రద్ధగా ఆలోచించలేదు. మన ప్రాంతాలు, ప్రత్యేకించి ఆంధ్రలోని ప్రాంతాలు కుదించుకు పోవడంతో మన బలగాల కదలికలపై తీవ్ర ప్రభావం చూపింది. అన్నింటికన్నా ముఖ్యమైనది ఏమంటే ప్రజారాశులు క్రియాశీలంగా పాలు పంచుకోవడం కొన్ని ఏళ్లుగా క్రమక్రమంగా తగ్గిపోవడంతో మనం యుద్ధాన్ని ముమ్మరం చేసినా, అది ఆశించిన ఫలితాలను అందించలేకపోయింది. మనకు ప్రజల నుండి విస్తృతమైన మద్దత్తు లభిస్తున్నప్పటికీ, ప్రజలను మన నిర్మాణ పరిధి కిందకు తేవడంలో మన విఫలమయ్యాం. ప్రజారాశులు పాలుపంచుకోవడం అనే విషయంపై మనం పదే పదే పథకాలు వేసుకున్నాం కాని పెరిగిపోతున్న శత్రు దమనకాండ మూలంగా, శత్రుదాడికి దీటైన స్థాయిలో ప్రజలను పాల్గొనేలా చేయడం చాలా కష్టమవుతోంది. మీదు మిక్కిలి శత్రు బహుముఖదాడి వ్యూహం అంటే దమనకాండకు తోడు సంస్కరణలు, ప్రోత్సాహకాలు, సైకలాజికల్ వార్, ఇతర అనేకానేక పద్ధతుల వ్యూహాన్ని ఎదుర్కోవడానికి మనకు సముచితమైన పథకం లేదు. మొత్తం మీద సుసంఘటితమైన ప్రజాపునాది లోపించడం మన ప్రతిఘటన స్థాయి, నాణ్యతలపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. దాని ఫలితంగా, అది మన పి.ఎల్.జి.ఎ.కు శత్రు బలగాలకు మధ్య యుద్ధమైంది. సముచితమైన ఎత్తుగడలను చేపట్టి, నష్టాలను నివారించడంలోని వైఫల్యానికి కేంద్ర కమిటీ, పొలిట్‌బ్యూరో, సి.ఆర్.బి., ఆంధ్రప్రదేశ్‌లోని మూడు జోన్ల బాధ్యతను చూస్తున్న నాయకత్వం - వీటిదే ప్రధాన బాధ్యత.

ఆంధ్రప్రదేశ్‌లోని పరిస్థితి మొత్తంగానే తాత్కాలిక వెనుకంజకు గురైందనే నిర్ధారణకు ఈనాడు మనం రావచ్చు. పైన పేర్కొన్న లోపాలను అధిగమించి, సుసంఘటితమైన ప్రజాపునాదిని నిర్మించి క్రమపద్ధతిలో ఉండే, ప్రణాళికాబద్దంగా సాగే పని ద్వారా ప్రజాయుద్ధంలో ప్రజలు క్రియాశీలంగా పాల్గొనడాన్ని పెంపొందించడం, భారీ దమనకాండ నడుమ కష్టపడి పనిచేయడం, సృజనాత్మక పని పద్ధతులు, వీటి ద్వారా మాత్రమే మనం ఆంధ్రప్రదేశ్‌లో చొరవను తిరిగి చేజిక్కించుకోగలం. ఆంధ్రప్రదేశ్‌లోని మూడు జోన్లలోనూ, ఆయా జోన్లలోని నిర్దిష్ట పరిస్థితులకు సరితూగే ఎత్తుగడలను చేపట్టాలి.

**దండకారణ్యం**లో మనం ప్రజా విప్లవాధికార అంగాలను నిర్మించడం, గెరిల్లా బేస్‌లను ఏర్పాటు చేయడం, ప్రజారాశుల్ని యుద్ధంలో క్రియాశీలంగా పాల్గొనేలా చేయడం, పెద్ద సంఖ్యలో మిలీషియాను నిర్మించడం, పలు ఎత్తుగడల ఎదురుదాడులను విజయవంతంగా నిర్వహించడం అనే విషయాల్లో కొత్త పుంతలు తొక్కాం. నేడు మన విప్లవ యుద్ధం విప్లవ ప్రతీఘాతుక యుద్ధాన్ని ఎదుర్కొంటోంది. మన ఉద్యమం రాజ్య పరిపాలనా యంత్రాంగపు సమిష్టి బలగాల, సల్వాజుడుం, వివిధ రాజకీయ పార్టీల, పోలీసు బలగాల యొక్క సమన్వయపూర్వక దాడిని ఎదుర్కొంటోంది. ఇన్‌ఫార్మర్ల యంత్రాంగాన్ని నెలకొల్పాలనే శత్రు ప్రయత్నాలు విఫలమవడంతో, "అందర్నీ చంపు, మొత్తాన్ని కాల్చి బూడిద చేయి, అంతా దోచుకో" అనే విధానాన్ని అనుసరిస్తూ, ప్రజలపై దాడులకు సల్వాజుడుం అనే టెర్రరిస్టు సంస్థను వాడుకోవడం ద్వారా మారు మూల ప్రాంతాలకు పోలీసు బలగాలను త్వరితంగా తరలించడానికి హెలికాప్టర్లను వాడుతూ శత్రువు గ్రామాలకు గ్రామాల్నే ధ్వంసం చేయడమనే వ్యూహాన్ని చేపట్టాడు. 2005 జూన్ నుండి శత్రుదాడి ముఖ్య రూపం, గ్రామాలకు గ్రామాలనే మొత్తంగా ఖాళీ చేయించి, ఉపశమనం అందజేయడమనే పేరిట ప్రజలను నిర్బంధ శిబిరాలలోకి ఈడ్చుకెళ్లడం లక్ష్యంగా గల సల్వాజుడుం క్యాంపెయిన్ అనే దాని ద్వారా జరిగింది. అంటే చేపల్ని చంపడానికి చెరువు లోని నీటిని తోడి వేయడం అనే విధానానికి పూనుకున్నాడు. ఆదివాసీలలో ఒక సెక్షన్‌ను మన ఉద్యమానికి ఎదురుగా నిలబెట్టడం లోనూ, కోయ, మురియా తెగల మధ్య చిచ్చు పెట్టడంలోనూ విజయం సాధించాడు. వేల మంది ఆదివాసులను బలవంతాన స్పెషల్ పోలీసు అధికారులుగా తయారుచేశారు. వారు మన ఉద్యమానికి ఎదురు నిలుస్తున్నారు. ఈ కిరాయి హంతకులు, పోలీసు పారా మిలటరీ బలగాలను వెంట బెట్టుకొని తిప్పుతూ మనకు బలమైన గ్రామాలలోని ప్రజలు మనకు వ్యతిరేకంగా సాగుతోన్న విప్లవ ప్రతీఘాతుక ఉద్యమంలో చేరేలా వారిపై బలప్రయోగానికి దిగుతూ అత్యంత క్రూరమైన పద్ధతుల్లో ప్రజలను చిత్రహింసలు పెడుతున్నారు, హతమారుస్తున్నారు. మన పార్టీని, పి.ఎల్.జి.ఏ తదితర విప్లవ బలగాలను నిర్మూలించాలనే లక్ష్యంతో అత్యంత దగ్గర దగ్గరగా నెలకొల్పిన పోలీసు, పారా మిలటరీ క్యాంపుల కార్పెట్ సెక్యూరిటీ వ్యవస్థను అమలు చేస్తున్నారు. పక్కా రహదారులను నిర్మిస్తున్నారు. కమ్యూనికేషన్ వ్యవస్థను శరవేగంతో అభివృద్ధి చేస్తున్నారు. శత్రు ఫోర్టిఫికేషన్స్‌ను ఇంకా దృఢపరుస్తున్నారు. వారంవారం జరిగే సంతలను బలప్రయోగంతో బంద్ చేయడంతో స్థానిక ఆదివాసులు తీవ్రమైన ఆర్థిక నష్టాలకు, అపార ఒత్తిడికి గురవుతున్నారు. సల్వాజుడుం దాడి మొదలు పెట్టిన తర్వాత ప్రత్యేక పోలీసు అధికారుల వ్యవస్థకు తోడుగా ఒక విస్తృతమైన ఇన్‌ఫార్మర్ యంత్రాంగాన్ని కూడా నిర్మించారు. కేంద్రం, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వాలు

ప్రైవేట్ సాయుధ గ్యాంగులతో చేతులు కలిపి విచ్చలవిడిగా నడిపిస్తోన్న ఏరివేత కార్యక్రమంలో మనం 250 పైగా ప్రజల్ని కోల్పోయాం.

అభివృద్ధి నిరోధక బలగాలను, శత్రు బలగాలను అదుపు చేయడంలో లోపాలున్నాయి. మనం పరిస్థితిని సకాలంలో అంచనా వేయలేకపోయాం. మనం ఇన్‌ఫార్మర్లు, అభివృద్ధి నిరోధక వ్యక్తులపై సకాలంలో తగిన చర్యలు తీసుకోక పోవడంతో వారు గ్రామాల నుండి పారిపోయి ఇప్పుడు ఆదివాసులను మనకు వ్యతిరేకంగా సంఘటితం చేస్తున్నారు. రహదారుల వెంట ఉండే గ్రామాలలో కృషిని మనం నిర్లక్ష్యం చేసిన కారణంగా సల్వాజుడుం గ్యాంగులను మనం అదుపు చేయలేక పోతున్నాం. పట్టణ ప్రాంతాలలో వివిధ సెక్షన్ల ప్రజలలో మన ఉనికి నామమాత్రంగా ఉండడం, బలహీనమైన పునాది, ఇది మన ఉద్యమం తాలూకు మరో పెద్ద బలహీనత.

ఇక **బీహార్-ఝార్ఖండ్** విషయానికి వస్తే, కొత్తగా ఏర్పడిన సి.పి.ఐ.(మావోయిస్టు) నిర్ణయాన్ని అనుసరించి మునుపటి ఎం.సి.సి.ఐ. కి చెందిన బీహార్-ఝార్ఖండ్-బెంగాల్ స్పెషల్ ఏరియా కమిటీని, మునుపటి పీపుల్స్‌వార్‌కు చెందిన బీహార్-ఝార్ఖండ్ ఉమ్మడి రాష్ట్ర కమిటీని విలీనం చేసి బీహార్-ఝార్ఖండ్ ఎస్.ఏ.సి.ని ఏర్పాటు చేయడం జరిగింది. బీహార్-ఝార్ఖండ్ ఎస్.ఏ.సి. ఏర్పాటు తర్వాత ఒకటిన్నర సంవత్సరాల కాలంలో కింది స్థాయిల్లో విలీన ప్రక్రియ పరిపూర్తి అయింది. ఏకీకరణలో ఇంకా కొన్ని సమస్యలున్నప్పటికీ ఈ స్వల్పకాల వ్యవధిలోనే మనం సాధించిన ఐక్యత బాగా చెప్పుకోదగ్గదే. ఇది భారత విప్లవ చరిత్రలో చీకటి అధ్యాయంగా గుర్తించిన మునుపటి రెండు పార్టీల మధ్య రక్తపాతానికి దారితీసిన ఘర్షణలు జరిగిన ప్రాంతం కాబట్టి, ఇది బీహార్-ఝార్ఖండ్ ఎస్.ఏ.సి. సాధించిన ఒక ముఖ్య విజయమే. బీహార్-ఝార్ఖండ్ ఎస్.ఏ.సి. పరిధి కిందకు వచ్చే మొత్తం ప్రాంతంలో 80% ప్రాంతాన్ని గెరిల్లాజోన్‌గా గుర్తించడం జరిగింది. కేంద్ర కమిటీ ప్రణాళికను అమలు చేయడానికై బి.జె.ఎస్.ఏ.సి., స్థావర ప్రాంతాలను నిర్మించాలనే తక్షణ లక్ష్య సాధనలో పరివర్తనా క్రమాలుగా ఉండే గెరిల్లా బేస్‌లను ఈ గెరిల్లాజోను లోపల నిర్మించడానికి తొమ్మిది తావులను ఎంపిక చేసింది. శత్రుదాడుల్ని ఎదుర్కోవడానికి పలు ఎదురుదాడి కార్యక్రమాలను చేపట్టింది. గిరిడీ ఆయుధాగారంపై రెయిడ్, జెహనాబాద్ జైలుపై దాడి వంటి చారిత్రక దాడులను కూడా చేపట్టటం జరిగింది.

బీహార్-ఝార్ఖండ్‌లో శత్రువు తన గూఢచార యంత్రాంగాన్ని మెరుగుపర్చుకొని, ఇన్‌ఫార్మర్ యంత్రాంగాన్ని అభివృద్ధి చేసుకొని, పెద్దయెత్తున అరెస్టులకు పూనుకుంటూ మన విప్లవ ప్రజాసంఘాలను నిషేధించి, ఇరుగు పొరుగు రాష్ట్రాల సమన్వయంతో పెద్దయెత్తున ఏరివేత చర్యలకు పూనుకుంటూ తన ఎదురుదాడిని ముమ్మరం చేశాడు. పోలీసు స్టేషన్ల ఫోర్టిఫికేషన్ ఒక మేరకు జరిగింది. అరెస్టయిన కామ్రేడ్స్‌ను బూటకపు ఎదురు కాల్పులలో చంపడం పెరుగుతోంది. అది సర్వ సాధారణ లక్షణంగా మారుతోంది. పోలీసు బలగాలను వాహనాలలో తరలించడం గణనీయమైన మేరలో తగ్గిపోయింది. కాలి నడకన వచ్చే శత్రువుపై దెబ్బతీసే విధంగా మన ఎదురుదాడి ఎత్తుగడలుండాలి. సేంద్ర పేరిట ప్రైవేట్ లంపెన్ ముఠాలను సంఘటితం చేసి మన బలగాలపై దాడులు చేయడం అన్నది బీహార్-ఝార్ఖండ్‌లో శత్రువు వినియోగిస్తున్న మరో ముఖ్యమైన ఎత్తుగడ. మన ఉద్యమాన్ని ఎదుర్కోవడానికై పోలీసులు పలు గ్రామాలలో గ్రామ సురక్షా సమితులను ఏర్పాటు చేశారు. ప్రజలలోని ఒక సెక్షన్‌ని మరో సెక్షన్‌కి వ్యతిరేకంగా

బరిలోకి దించడానికి అభివృద్ధి నిరోధక వర్గాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. ఇంచుమించుగా పోలీసు బలగం యావత్తూ మనల్ని అణచివేసే కృషిలోనే నిమగ్నమై ఉంది. సి.ఆర్.పి.ఎఫ్.కు చెందిన అనేక బెటాలియన్లను మోహరించారు. అవసరమైనప్పుడు బరిలోకి దిగేందుకు వీలుగా సైన్యాన్ని కూడా సిద్ధం చేశారు. మనపై దాడికై హెలికాప్టర్లను వాడేందుకు హెలిపాడ్‌లను సిద్ధం చేశారు. లాంగ్ రేంజ్ పెట్రోలింగ్‌తో మన వ్యూహాత్మక గ్రామాలు, బలమైన తావులపై కేంద్రీకరించడం, రాజ్య యంత్రాంగానికి చెందిన డిపార్టుమెంట్లలో పెను మార్పులు చేపట్టడం, ఇంకా ఇటువంటి ఇతర చర్యలను శత్రువు తన దేశవ్యాప్త వ్యూహాత్మక పథకంలో భాగంగా చేపడుతున్నాడు.

రాజ్యం యొక్క పథకం, చురుకైన అండదండలతో దిగజారిపోయిన, అవినీతి పరులైన రెనెగేడ్ శక్తులు మూడవ మహాసభ ఆర్గనైజింగ్ కమిటీగా (టి.పి.సి.)ఏకమయ్యారు. వారు పోలీసులకు బహిరంగ ఏజెంట్లుగానే పనిచేస్తున్నారు. అడపా దడపా మనపై దాడులు చేస్తున్నారు. ఈ సమస్యను అధిగమించడానికి మనం, ఒక రాజకీయ, సైనిక పథకాన్ని కూడా రూపొందించుకున్నాం, ఆ దిశలో పనిచేస్తున్నాం.

గ్రామ స్థాయిలో మన బలగాలు, అంటే ప్రజాసంఘాలు, మిలీషియా మొదలైన వాటి సుసంఘటితీకరణ బలహీనంగానే ఉంది. పార్టీలోని, పి.ఎల్.జి.ఏ.లోని, ప్రజాసంఘాలలోని మన నాయకత్వపు నాణ్యతను ఎడ్యుకేషన్, తర్ఫీదు ద్వారానూ, స్వతంత్ర బాధ్యతలను అప్పజెప్పడం ద్వారానూ ఇంకా అభివృద్ధి చేయాలి. పార్టీలోని శ్రామికవర్గేతర ధోరణులను వదిలించుకోవడానికి దిద్దుబాటు ఉద్యమాన్ని చేపట్టాల్సిన సత్వర ఆవశ్యకత ఉంది. బిజె ఎస్.ఏ.సి. రెండవ సమావేశంలోనే మనం శ్రామికవర్గేతర ధోరణులు, వైఖరులు గట్టిగానే నెలకొని ఉన్నాయని గుర్తించాము. దిద్దుబాటు ఉద్యమ నిర్వహణకై మనం వివిధ పరాయి, దిగజారుడు విలువలను కూడా గుర్తించాం కాని సరైన తీరులో ఈ దిద్దుబాటు ఉద్యమాన్ని చేపట్టలేకపోయాం. ఈ లోపాలను అధిగమించడం ద్వారా మనం యుద్ధాన్ని ఉధృతం చేయగలం, బి.జెలోని విశాల ప్రాంతాలకు వ్యాప్తి చెందించగలం. స్థావర ప్రాంతాల ఏర్పాటు లక్ష్యంతో గెరిల్లా బేస్‌లను అభివృద్ధి చేయడానికి తావులను సైతం మనం గుర్తించాం. వాటిలో ప్రాధాన్యతా క్రమాన్ని సైతం గుర్తించాం. ఈ సందర్భంలో మనం నిర్మాణపరంగా కొన్ని మార్పులు కూడా చేపట్టాం. మనం సరైన పర్‌స్పెక్టివ్‌ను, సరైన ప్రణాళికను, కార్యక్రమాన్ని గనుక చేపట్టితే మనం ఎంచుకున్న ప్రాంతాలలో ఆర్.పి.సి.లను ఏర్పాటు చేయడంలో విజయం సాధించగలం. 2007 ప్రథమార్థంలో ఒక బెటాలియన్‌ను నిర్మించాలనే లక్ష్యాన్ని కూడా మనం ప్రకటించాం. కానీ కింది స్థాయి పార్టీ నిర్మాణాల విలీనం అనే దీర్ఘ ప్రక్రియ పరిపూర్తిలోనూ, మౌలిక డాక్యుమెంట్లపై క్లాసుల నిర్వహణలోనూ నిమగ్నులమై ఉండడంతో పై కర్తవ్య సాధనపై తగిన శ్రద్ధ పెట్టలేకపోయాం. గెరిల్లా బేస్‌లుగా ఎంచుకున్న ప్రాంతాలలోని నిర్మాణాలను ఇంకా ఉన్నత స్థాయికి తీసుకెళ్లడం, ఉధృతం చేయడం కోసం ఒక ప్రత్యేక డ్రైవ్‌ను చేపట్టడంలో కూడా మనం విఫలమయ్యాం. వీటన్నిటిని బి.జె. ఎస్.ఏ.సి. ప్రాంతపు ప్రధాన బలహీనతలుగా పరిగణించాలి.

బీహార్-ఝార్ఖండ్‌లో గల అపార అవకాశాలను మనం దృష్టిలో పెట్టుకొని, ప్రజాయుద్ధంలో ఒక గుణాత్మకమైన గెంతును సాధించడానికి వాటిని వినియోగపెట్టుకోవడానికి కట్టుదిట్టమైన ప్రణాళికను రూపొందించుకోవాలి.

సి.పి.ఐ. (మావోయిస్టు) ఏర్పాటు తర్వాత ఛత్తీస్‌గఢ్‌లోని విలీన ప్రక్రియ పూర్తయింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ (ఎస్.ఓ.సి.) ఏర్పాటైంది. నిర్మాణ కర్తవ్యాల పరిపూర్తి క్రమంలోనే రాజ్య దమనకాండ పెద్దయెత్తున మొదలైంది. రాజ్య దమనకాండకు వ్యతిరేకంగా మనం పలు ఎత్తుగడల ఎదురుదాడులకు పూనుకున్నాం. కొన్ని పోలీసు క్యాంపులపై రెయిడ్‌లు, ఆంబుష్‌లను విజయవంతంగా నిర్వహించాం. అయితే అనేక దాడులు విఫలమయ్యాయి. మొత్తం మీద శత్రు ఎదురుదాడిని నిలువరించడంలో మనం విజయం సాధించలేక పోయాం. ఈలోగా మహిళా సంఘాల విషయానికి వస్తే, మార్చి8పై కేంద్రీకరిస్తూ చిన్న స్థాయిలోనే అయినప్పటికీ పలు కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

ఏకధాటిగా సాగుతున్న శత్రు ఎదురుదాడిలో పలువురు కామ్రేడ్స్ అమరులయ్యారు. రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్స్ శ్రావణ్, భీమ్ (ప్రాణ్)లు; జోనల్ కమిటీల సభ్యులు కామ్రేడ్స్ సాగర్, నారాయణలు; పి.ఎల్.జి.ఏ.కు చెందిన పలువురు కమాండర్లు, సభ్యులు అమరులయ్యారు. సి.సి, ఎస్.సి.లకు చెందిన కామ్రేడ్స్ అరెస్టు అయ్యారు. ఈ రాజ్య దమనకాండ నిర్మాణంపై లోతైన ప్రభావాన్నే కలుగజేసింది. ఫలితంగా మహాసభ జరగలేదు.

గెరిల్లా యుద్ధాన్ని అభివృద్ధి చేయడానికి పుష్కలమైన అవకాశాలున్నాయి. అవకాశాల అన్వేషణకై మనం తదనుగుణ్యంగానే పథకం వేసుకొని కార్యక్రమాలను రూపొందించాలి.

ఇక **పశ్చిమ బెంగాల్‌లో** విలీనం తర్వాత మనం బి.జె.ఓ.లో గెరిల్లాజోన్ సన్నాహాలపై కేంద్రీకరించడమనే కర్తవ్యాన్ని చేపట్టి పూర్తి చేశాం. కొన్ని బలహీనతలు ఉన్నప్పటికీ బి.జె.ఓ. ఒక గెరిల్లా జోన్ అయిందని 2006 ఆగస్టులో జరిగిన రాష్ట్ర మహాసభ తీర్మానించింది. గత రెండేళ్ల కాలంలో పశ్చిమ బెంగాల్‌లోని మూడు జిల్లాలలోనూ, ఝార్ఖండ్‌లోని రెండు జిల్లాలలోనూ ప్రజా పోరాటాలు, ప్రజా ప్రతిఘటన పెరిగాయి. పెద్దయెత్తున సాగిన రాజ్య దమనకాండ నడుమనే ప్రజల్ని పార్టీ నాయకత్వం కింద వివిధ పోరాటాల్లోకి సమీకరించ నారంభించాం. దీనిలో భాగంగా `బంద్' ఒక పోరాట రూపమైంది. బెల్‌పహాడీ ప్రాంతంలో పోలీసుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా నవంబర్, డిసెంబర్‌లో సాగిన ప్రజా ప్రతిఘటనను ప్రత్యేకించి చెప్పుకోవాలి. నాడియా, మూర్షిదాబాద్ తదితర జిల్లాలలో సైతం ఎడతెగకుండా సాగుతోన్న దమన కాండ నడుమనే ప్రజలను ప్రజా పోరాటాలలోకి సమీకరిస్తున్నాం. మైదాన ప్రాంతాల్లో గెరిల్లాజోన్లను నిర్మించడం అనే పర్‌స్పెక్టివ్‌తో మనం ఒక వంక సాయుధ పోరాటాన్ని ఉధృతం చేయాలి, మరో వంక ఒక నిర్దిష్ట ప్రణాళికకు అనుగుణ్యంగా సాయుధ పోరాట ప్రాంతాలను విస్తరింపజేయడంపై కేంద్రీకరించాలి. సింగూరులో రైతుల నుండి భూములను గుంజుకొని టాటా మోటార్లకు కట్టబెట్టడానికి వ్యతిరేకంగా సాగిన పోరాటంలో మన ప్రజాసంఘాలు క్రియాశీలంగా పాల్గొన్నాయి. ప్రజా పోరాటాలు, ప్రజా ప్రతిఘటనలను అభివృద్ధి చేయడం ద్వారా పార్టీని, సైన్యాన్ని ఇంకా ఎక్కువ బలోపేతంగా చేసే దిశలో పశ్చిమ బెంగాల్ వడివడిగా అడుగులు వేస్తోంది.

**మహారాష్ట్రలో** సి.పి.ఐ. (మావోయిస్టు) ఏర్పాటైన తర్వాత పార్టీ వైపు కొత్త శక్తులు ఆకర్షితులవుతున్నాయి. సుసంఘటితీకరణ వైపు ప్రయత్నాలు సాగుతున్నాయి. ఈ క్రమంలో కొత్త కేంద్రాలలో పని అభివృద్ధి చెందింది. ఉత్తర గడ్‌చిరోలి-గోందియా డివిజన్‌లో పోరాటాలు, మిలటరీ ప్రతిఘటన, రిక్రూటుమెంటు పెరిగాయి. కాని ప్రజా మిలీషియాను అభివృద్ధి చేయడంలోనూ,

విశాల ప్రజా ఉద్యమాలను అభివృద్ధి చేయడంలోని బలహీనతలు, నాయకత్వ శక్తులను బలోపేతం చేయడంలోని బలహీనతలు ఉద్యమానికి అడ్డంకిగా తయారవుతున్నాయి. అదే సమయంలో, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ - ఈ మూడు రాష్ట్రాల పోలీసు బలగాలు మన బలగాలకు వ్యతిరేకంగా సర్వతోముఖ ఎదురుదాడిని సంయుక్తంగా నడుపుతున్నాయి. అవి ప్రజల్ని చంపుతున్నాయి. అయితే ప్రజలు పెద్దయెత్తున ప్రతిఘటించడం కూడా జరుగుతోంది.

నగరాలలో ప్రధానంగా కార్మికవర్గంలోనే పని నడుస్తోంది. దీనికి అదనంగా మనం విద్యార్థులలోకి ప్రవేశించగలిగాము. ఈ పరిణామాలకు తోడుగా జాయింట్ ఫ్రంట్ పోరాటాలు, కార్యకలాపాలు నడుస్తున్నాయి. ఈ విధంగా మనం ఐక్యసంఘటనల ద్వారా సామ్రాజ్యవాద అనుకూల విధానాలను ఎండగట్టగల్గాం. హిందూ ఫాసిజాన్ని, కుల అణచివేతలను ఎండగట్టగల్గాం. సాంస్కృతిక రంగంలో పనిని అభివృద్ధి చేసే యత్నాలు సాగుతున్నాయి. మహిళా ఫ్రంట్‌ను తిరిగి పట్టాల మీదికి తేవడం జరుగుతోంది. ఒక కేంద్రంలో మహిళల్లో కృషి నడుస్తోంది. విశాలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించడంలో, మిలిటెన్సీని పెంపొందించడంలో, పార్టీ కమిటీలకు పుష్టి చేకూర్చడంలో బలహీనత ఉంది. ఉత్తర గడ్‌చిరోలి-గోందియా ఉద్యమాన్ని, పట్టణ ప్రాంతాల ఉద్యమాన్ని మమేకం చేయడంలోనూ బలహీనత ఉంది.

రాబోయే కాలంలో పై బలహీనతలను అధిగమించుతూ విదర్భ పర్‌స్పెక్టివ్‌తో గెరిల్లా యుద్ధాన్ని ఉధృతం చేసి విస్తరింపజేయడమే ముఖ్య కర్తవ్యం. దీనితోబాటు మనం కార్మికవర్గ ఉద్యమాన్ని, విశాల ప్రజా పోరాటాలను అభివృద్ధి చేయాలి. పై కర్తవ్యాల సాధనకు పార్టీ నాయకత్వాన్ని అభివృద్ధి చేసుకోవాలి.

3యులో విలీనానికి మునుపు ఎం.సి.సి.ఐ. కేంద్ర కమిటీ నేపాల్ సరిహద్దునానుకొని ఉన్న ఉత్తర ప్రదేశ్, ఉత్తర బీహార్, ఉత్తరాఖండ్‌లలోని ప్రాంతంలో ఒక ప్రత్యేక ఏరియా కమిటీని ఏర్పాటు చేసింది. ఈ ప్రాంతం గంగానదికి ఉత్తరాన ఉంటుంది. విలీనం తర్వాత ఈ కమిటీని పునర్నిర్మించాం. జోనల్, సబ్ జోనల్ తదితర కమిటీలను కూడా పునర్నిర్మించాం. 2005 జూన్ 23 నాడు మధుబన్‌లో సాగిన చారిత్రాత్మకమైన బహుళా రెయిడ్ సి.పి.ఐ.(మావోయిస్టు) నాయకత్వం కింద నడిచిన ఒక ముఖ్య ఘటన. అది ఉత్తర భారతదేశమంతటా ప్రజాయుద్ధాన్ని వ్యాప్తి చెందించాలనే చైతన్యాన్ని సృష్టించింది. పాలకవర్గాలను వణికించింది. జోన్, సబ్‌జోనల్ స్థాయికి చెందిన నాయకత్వంతో సహా ఆరుగురు పి.ఎల్.జి.ఎ. కామ్రేడ్లను మనం కోల్పోయాం. పచ్చి అభివృద్ధి నిరోధకుడైన కేంద్రమంత్రి రాం విలాస్ పాశ్వాన్ సోదరుడి 'రంగమహల్'ను డైనమైట్లతో పేల్చివేయడం, జన్‌దహా బ్యాంకును స్వాధీనం చేసుకోవడం (ఇది విఫలమైనప్పటికీ) అనేవి ఆ తర్వాత జరిగిన ముఖ్యమైన రాజకీయ, సైనిక దాడులు.

శత్రువు ఎడతెగకుండా నడిపిన చుట్టుముట్టి మట్టుపెట్టే కేంపెయిన్‌లో కామ్రేడ్ రవి అమరుడయ్యాడు. పలువురు స్త్రీ పురుష కామ్రేడ్స్ అరెస్టయ్యారు. నిర్మాణపరంగా తీవ్ర నష్టాలను చవిచూశాం. అయినప్పటికీ మహాసభల క్రమం ద్వారా, జోనల్/రీజినల్ కమిటీలను, స్పెషల్ ఏరియా కమిటీని సంఘటితపర్చడంలో మనం సఫలీకృతులమయ్యాం. పార్టీ సభ్యులు పెద్ద సంఖ్యలోనే ఉన్నప్పటికీ మనం నిర్మాణపరమైన సుసంఘటితీకరణ అనే కర్తవ్యాన్ని సరైన తీరులో

చేపట్టలేకపోయాం. మన సెల్‌లను, ఏరియా కమిటీలను, సబ్ జోనల్ కమిటీలను ఇంకా పటిష్టపర్చి, సుసంఘటితం చేయడం, ప్రజా మిలీషియా బలగాలకు నిర్మాణ రూపాన్ని ఇవ్వడం, వాటికి ఎడ్యుకేషన్‌ను తర్ఫీదును అందించి సాయుధం చేయడం; ఎల్.జి.ఎస్.ల సంఖ్యను, నాణ్యతను పెంచడం, ప్లాటూన్లను నిర్మించడం, వివిధ స్థాయిల్లో వివిధ రకాల ప్రజాసంఘాలను (కెకెసితో సహా) అభివృద్ధి చేయడం, భూ పోరాటంలోనూ, ఉత్తర బీహార్‌లో రగులుతున్న సమస్యలైన వరదలు, భూములు ముంపుకు గురవడం, కరువు మొదలైన సమస్యలపై పోరాటాలను విస్తృత స్థాయిలో అభివృద్ధి చేయడం - ఇది పార్టీ ముందున్న తక్షణ కర్తవ్యం. జోన్ అంతటా ఎస్.ఏ.సి. నాయకత్వం కింద సాయుధ వ్యవసాయ విప్లవ పోరాటాన్ని, వివిధ సమస్యల మీద విప్లవ పోరాటాన్ని విస్తరింపజేయడం అన్నది కూడా మన తక్షణ కర్తవ్యమే. వ్యవసాయ విప్లవ గెరిల్లా యుద్ధాన్ని ఇంకా ఉన్నత స్థాయికి అభివృద్ధి చేయడం అనే ముఖ్య కర్తవ్యం మన ముందుంది. బలమైన ప్రజా పునాది పైనా, ఎంచుకున్న జి.బి. ప్రాంతంలో నిర్దిష్టమైన పని పైనా ఆధారపడుతూ మన లక్ష్యాన్ని సాధించాలి. దీనితో పాటు ఆర్థికం, స్వయం సమృద్ధిని సాధించడం కూడా ఒక ముఖ్య కర్తవ్యమే.

**హర్యానా** ఉత్తర భారత దేశంలోని ఒక చిన్న రాష్ట్రం. వ్యవసాయిక సమాజమే ప్రాబల్యంలో ఉన్న రాష్ట్రం. విలీనం తర్వాత కొన్ని మంచి పరిణామాలు చోటు చేసుకున్నాయి. ప్రస్తుతం దళితుల నుండి 35%, వెనుకబడిన కులాల నుండి 21.4%, మహిళల నుండి 29% రిక్రూటుమెంటు ఉంది. మొత్తం ప్రొఫెషనల్ రివల్యూషనరీలలో 20% మంది మహిళలే. నాయకత్వంలో కూడా చెప్పుకోదగ్గ సంఖ్యలోని వారు దళితుల నుండే వచ్చారు. హర్యానాలో, పోరాట రూపాలు, నిర్మాణ రూపాల గురించి ఇంకా స్పష్టమైన అవగాహన వచ్చింది. వాటిని అమలు చేయనారంభించాం. వర్గ-భూ పోరాటం గురించి కూడా మనకు ఇంకా స్పష్టమైన అవగాహన వచ్చింది. కొన్ని సందర్భాలలో మనం అభివృద్ధి నిరోధక భూస్వామ్య శక్తులతో సాయుధ ఘర్షణకు కూడా తలపడ్డాం. అందుచేత హరిత విప్లవ ప్రాంతాలుగా చెప్పబడే ప్రాంతాల్లో సాయుధ పోరాటానికి సంబంధించిన తొలి అనుభవం మనకు లభించింది. పార్టీ కేడర్లు రహస్య పని విధానం పట్ల మరింత శ్రద్ధ పెడుతున్నారు.

కొందరు కామ్రేడ్స్‌లో లీగలిజం ధోరణి ఈ పరివర్తనా క్రమంలో ఒక అడ్డంకిగా తయారైంది. ఫామ్ తప్పి చర్చలు జరపడం అనేది అనేకానేక కామ్రేడ్లను గందరగోళ పరిచిన మరో ధోరణి.

మన ఎత్తుగడలలో మార్పు మూలంగా శత్రువు కూడా అప్రమత్తుడయ్యాడు. మావోయిస్టు బెడదను ఎదుర్కోవడానికి కొత్తగా 9 ఇండియా రిజర్వు బెటాలియన్లను ఏర్పరుస్తున్నాడు. ప్రత్యేక గూఢచర్య విభాగం నెలకొల్పబడింది. 2005లో పలువురిని అరెస్టు చేసి బూటకపు కేసులు బనాయించారు. నేడు హర్యానా ఒక పరివర్తనా కాలం గుండా పయనిస్తోంది. పై పరిణామాల దృష్ట్యా బహిరంగ లీగల్ కార్యక్రమాల స్థానంలో చట్టబద్ధం కాని రహస్య కార్యకలాపాలను చేపడుతున్నాం. ఇది కొత్త సవాళ్లను ముందుకు తెచ్చింది. కొత్త పరిస్థితికి అనుగుణ్యంగా తమల్ని తాము మల్చుకోలేని కొందరు కామ్రేడ్స్ క్రియాశూన్యులుగా మారారు. ఈ క్రమం నడుస్తూనే ఉంది. అయితే కొత్త రిక్రూట్‌మెంట్ సాగుతూనే ఉంది. గత రెండేళ్లలో వంద గ్రామాలలో నిర్మాణాన్ని అభివృద్ధి చేయడానికి నిర్దిష్ట పథకాలు వేసుకున్నాం.

**2006 మహాసభ నిర్దేశించిన కర్తవ్యాలు :** 1) మరిన్ని ఎల్.ఓ.ఎస్.లను నిర్మించడం ద్వారా ప్రస్తుత ప్రాంతాన్ని ఎడతెగని భూభాగంగా (కంటిగ్యువస్ ఏరియా) మార్చండి, వ్యవసాయిక కార్యక్రమ ప్రాతిపదికపై వర్గపోరాటాన్ని అభివృద్ధి చేయండి, 2) పర్స్పెక్టివ్ ప్రాంతంలో గెరిల్లాజోన్‌ను నిర్మించడానికి మరిన్ని సన్నాహాలు చేయండి.

**ఒరిస్సాలో** విలీనం తర్వాత రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేశాం. రెండు ప్రాంతాలను గెరిల్లాజోన్లుగా అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. ఆ దిశలో కొంత పురోగతి ఉంది. ఈ కాలంలో, పోరాట క్రమంలో ఇద్దరు జోనల్ కమిటీ సభ్యులతో సహా తొమ్మిది మంది కామ్రేడ్స్ తమ జీవితాలను త్యాగం చేశారు. నిర్దేశించుకున్న వ్యవధిలో లక్ష్యాన్ని సాధించడం సాధ్యపడలేదు. అయినప్పటికీ కళింగనగర్ తదితర కొన్ని పట్టణాలలో పని విస్తరించింది. సల్వాజుడుంకు వ్యతిరేకంగా, కామ్రేడ్ల అరెస్టులకు వ్యతిరేకంగా పెద్దయెత్తున కార్యక్రమాలు చేపట్టాం. నిర్వాసితుల సమస్య, తదితర సమస్యలపై ప్రజా ఉద్యమాలను నడిపాం.

**పంజాబ్‌లో** విలీన ప్రక్రియ పూర్తయింది, రాష్ట్ర కమిటీ ఏర్పడింది. రాష్ట్ర కమిటీ కింద మూడు జోనల్ కమిటీలు, కొన్ని ఏరియా కమిటీలు పనిచేస్తున్నాయి. మరోవైపు పర్స్పెక్టివ్ ప్రాంతానికి కొన్ని శక్తులను పంపాం. రైతాంగం, వ్యవసాయ కూలీలు, విద్యార్థులు, మహిళలు, కార్మికవర్గం - ఈ రంగాలలో పని నడుస్తోంది. గ్రామీణ ప్రాంతంలో కొన్ని మిలిటెంట్ ప్రజా పోరాటాలు నడుస్తున్నాయి. పంజాబ్ చరిత్ర దృష్ట్యా, పంజాబ్‌లోనూ, దాని ఇరుగుపొరుగు రాష్ట్రాలలోనూ విప్లవోద్యమాలకు సాయుధ పోరాటానికి ఉజ్వల అవకాశం ఉంది.

**అస్సాంలో** ఉల్ఫా నాయకత్వాన సాగుతోన్న జాతి ఉద్యమం మూలంగానూ, ఈశాన్య ప్రాంతంలో నెలకొని ఉన్న సెన్సిటివ్ పరిస్థితి మూలంగానూ దమన యంత్రాంగం బాగా అభివృద్ధి చెంది ఉంది. నిరంతరం అప్రమత్తంగా ఉంటుంది. ఇక్కడ మనం మొదటి నుండి అత్యంత రహస్యంగా పనిచేయాలి. పార్టీ నిర్మాణాలను బలోపేతం చేసి సుసంఘటితం చేయడం పైనా, ప్రజా మిలీషియా, రెగ్యులర్ దళాల నిర్మాణంతో బాటు వివిధ ప్రజా సమస్యలపై పెద్దయెత్తున ప్రతిఘటనా పోరాటాలను నిర్మించడం పైనా కేంద్రీకరించాలి. ఇది చాలా ముఖ్య విషయం. ఇతర సమస్యలతోబాటు, జాతికి సంబంధించిన సమస్యలపై ప్రజారాశులను పెద్దయెత్తున రాజకీయ చైతన్యంతో సమీకరించాలన్నది కూడా చాలా అవసరం. మనం ప్రజాపునాదిని నిర్మించి ప్రజల్ని సమస్యలపై కదిలించడానికి కృషి చేస్తున్నాం. గత రెండేళ్లలో, ఒక్క ఆదివాసీ ప్రజారాశుల నడుమనే పనిచేస్తుండిన మనం ఇతర ప్రజలలోకి కూడా పనిని విస్తరించాం. మన కర్తవ్యాలు : వివిధ స్థాయిలలోని పార్టీ కమిటీలను సుసంఘటితం చేయాలి; ప్రజలతో మమేకమై వివిధ రూపాలలో వారిని సంఘటితం చేయాలి; పెద్దయెత్తున ప్రజా ఉద్యమాలను నడపడానికి కృషి చేయాలి; రాష్ట్రంలో ప్రజల తక్షణ సమస్యలపై విశాలమైన పునాది గల ఐక్యసంఘటన ఏర్పాటుకు కృషి చేయాలి; స్వయం నిర్ణయాధికార హక్కు కోసం సాగే పోరాటానికి మద్దతుగా సంఘీభావ ఉద్యమాన్ని సంఘటితం చేయాలి; రాజ్య దమనకాండకు వ్యతిరేకంగా పోరాటాన్ని నడపాలి; మత మౌఢ్యానికి, జాతుల మధ్య చిచ్చుకు వ్యతిరేకంగా వేదికలను అభివృద్ధి చేయాలి; భూమిపై హక్కులు, అడవిపై హక్కుల మీద ప్రజా ఉద్యమాలను నిర్మించండి, తేయాకు తోటల కార్మికులు, చమురుశుద్ధి కర్మాగార కార్మికులలో నిర్మాణాలను నిర్మించాలి.

**కేరళలో,** ఆగస్టులో కేరళ మొదటి మహాసభ జరిగింది. ఈ మహాసభ ఎస్.ఓ.సి.ని (రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ) ఎన్నుకొంది. మహాసభ ఉద్యమ సమస్యలనూ, పార్టీలోని అన్యవర్గ ధోరణులను సమీక్షించింది. ఎస్.ఓ.సి. స్థాయి నుండి సెల్ స్థాయి దాకా దిద్దుబాటు ఉద్యమాన్ని నడపాలని మహాసభ పిలుపునిచ్చింది. ఎస్.ఓ.సి. తొలి సమావేశంలో ఒక శ్రద్ధాపూరితమైన సమీక్ష జరిగింది. ఉద్యమాన్ని పురోగమింపజేయడంలో పార్టీకి ఎదురవుతున్న సమస్యలను ఆ సమీక్ష గుర్తించింది. అన్ని స్థాయిల్లోనూ సిద్ధాంత, రాజకీయ ఎడ్యుకేషన్‌ను నిర్వహించాలని కూడా నిర్ణయించింది.

మనం ఇప్పుడు కేరళ లోని మొత్తం 14 జిల్లాల్లోని 9 జిల్లాలలో పనిచేస్తున్నాము. ఆదివాసులు, విద్యార్థులు, యువజనులు, కార్మికవర్గం, దళితులు, సాంస్కృతిక రంగం వగైరా రంగాలలో మనం పనిచేస్తున్నాం.

**ప్రధాన బలహీనతలు :** రాజకీయ ఎడ్యుకేషన్, సుసంఘటితీకరణ - ఇది ఎస్.ఓ.సి. నుండి మొదలుపెట్టి ప్రజాసంఘాల దాకా ఎదుర్కొంటున్న ముఖ్య సమస్య అని మహాసభ, ఎస్.ఓ.సి. తొలి సమావేశం సరిగానే సమీక్షించాయి. ప్రజలపై రివిజనిస్టు పార్టీల బలమైన ప్రభావం, మూడు దశాబ్దాలకు పైగా కాలంలో అన్ని ఎం.ఎల్. పార్టీలు అనుసరించిన లీగలిస్టు పనిశైలి, వీటి కారణంగా ప్రొఫెషనల్ విప్లవకారులను అభివృద్ధి చేయడం అన్నది పార్టీ ఎదుర్కొంటున్న తీవ్ర సవాలు. నిలకడ, చొరవ గల నాయకత్వ టీంను అభివృద్ధి చేయడంలో పార్టీ తీవ్రమైన లోపాన్ని ఎదుర్కొంటోంది.

### కర్తవ్యాలు

1. ఎస్.ఓ.సి. నుండి మొదలుపెట్టి దిద్దుబాటు ఉద్యమం నడపాలి.
2. ఎస్.ఓ.సి.ని, ఆర్గనైజర్లను, ఏ.సి.ల నుండి సెల్లుల స్థాయి దాకా సుసంఘటితం చేయాలి.
3. ప్రజా ఉద్యమాలను నిర్మించాలి. అనుకూలమైన రాజకీయ పరిస్థితిని సృష్టించుకోవడానికై మిలిటెంట్ ప్రజా పోరాటాలను నడపాలి. వివిధ రకాల ప్రజాసంఘాలను నిర్మించాలి.
4. సరైన రహస్య పని విధానాన్ని అభివృద్ధి చేయాలి.
5. సామాజిక పరిశోధన నిర్వహించాలి.

**కర్నాటక :** మునుపటి పీపుల్స్‌వార్ యొక్క గత కాంగ్రెస్ నిర్ణయం ప్రకారం మనం కర్నాటక లోని పడమటి కనుమలలో పనిని మొదలుపెట్టాం. అక్కడ పని మొదలుపెట్టిన పిదప మితవాద అవకాశవాద విధానాలు ముందుకొచ్చాయి. అవి కొత్తగా చేపట్టిన కర్తవ్యాలకు, ఉద్యమాభివృద్ధికి ఎంతో ఆటంకాన్ని కలిగించాయి. అంతిమాన మితవాద అవకాశవాద విధానాలను సమర్థిస్తున్న నాయకత్వంలోని ఒక సెక్షన్, కొందరు కేడర్లు ఉద్యమం నుండి వెనక్కి వెళ్లిపోయారు.

వ్యూహాత్మక ప్రాంతం లోని ఉద్యమం ఇంకా బలహీనంగానే ఉంది. మన ప్రజా పునాది కూడా అంత బలంగా ఏమీ లేదు. ఆ ప్రాంతంపై కేంద్రీకరించడంలోనూ, సుసంఘటితం చేయడంలోనూ రాష్ట్ర కమిటీ తీవ్ర లోపాలు చేసింది. భూస్వాములకు, ఫారెస్టు డిపార్టుమెంటుకు వ్యతిరేకంగా ప్రజల్ని కొన్ని పోరాటాలలోకి సంఘటితం చేసినప్పటికీ దాన్ని ఒక శక్తివంతమైన

ఉద్యమంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. పట్టణ ప్రాంతాల్లో పని పద్ధతులకు సంబంధించిన సమస్య, సుసంఘటితీకరణ లోపించడం, వర్గపోరాటోన్ముఖం కాకపోవడం అనే సమస్యలను ఉద్యమం ఇప్పటికీ ఎదుర్కొంటోంది. ఇప్పుడు గణనీయమైన సెక్షనే చీలిక వాదులతో చేతులు కలపడంతో ఆ ఉద్యమం ఇంకా బలహీనపడింది. అందువల్ల పట్టణోద్యమాన్ని తిరిగి నిర్మించడం పార్టీ ముందున్న పెను సవాల్.

పర్స్పెక్టివ్ ప్రాంతంలో స్థావర ప్రాంతాన్ని నిర్మించే పర్స్పెక్టివ్‌తో గెరిల్లాజోన్‌ను నిర్మించే దిశలో సాయుధ పోరాటాన్ని పురోగమింపజేయడం అనే కర్తవ్యాన్ని రాష్ట్ర మహాసభ నిర్దేశించింది. ఈ కర్తవ్యాన్ని నెరవేర్చడానికి మహాసభ పర్స్పెక్టివ్ ప్రాంతంలో పార్టీని, మిలీషియాను, పి.ఎల్.జి.ఏ.ను, ప్రజాసంఘాలను, కవర్ సంఘాలను, పట్టణ ప్రాంతాలలో జాయింట్ ఫ్రంట్‌లను నిర్మించాలనే కర్తవ్యాలను నిర్దేశించింది. గ్రామీణోద్యమానికి పరిపూరకంగా పట్టణోద్యమాన్ని నిర్మించే కర్తవ్యాన్ని చేపట్టింది.

సి.పి.ఐ.(మావోయిస్టు) ఆవిర్భావం తర్వాత రాష్ట్ర కార్యదర్శితో సహా ఐదుగురు కామ్రేడ్స్ అమరులయ్యారు.

**తమిళనాడులో** ఉద్యమం ఒక గుణాత్మకమైన పురోగతిని సాధించలేక పోయింది. 2000లో జరిగిన రాష్ట్ర మహాసభ నాటికి స్టాగ్నేషన్‌కు గురైంది (గిడసబారి పోయింది). 9వ కాంగ్రెస్ తర్వాత దిద్దుబాటు ఉద్యమాన్ని నిర్వహించి వర్గపోరాటాన్ని, సాయుధ పోరాటాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించడం జరిగింది. కాని దిద్దుబాటు ఉద్యమం అంతిమ ఘట్టంలోకి చేరుకున్న తరుణంలోనే, 2002 నవంబర్‌లో మిలటరీ ట్రైనింగ్ క్యాంపు నిర్వహణలో చోటు చేసుకున్న తీవ్ర తప్పిదాల కారణంగా పార్టీకి పెద్ద నష్టం జరిగింది.

ఈ నష్టం తర్వాత ఎస్.డబ్లియు.ఆర్.బి. మార్గదర్శకత్వంలో కొత్త ఎత్తుగడలు చేపట్టడం జరిగింది. గ్రామీణ ప్రాంతంలో మన స్వీయాత్మక శక్తులను అభివృద్ధి చేసుకొని గ్రామీణ ప్రాంతంలో పనిని తిరిగి మొదలు పెట్టడానికి గాను పట్టణ కేంద్రాలలో కేంద్రీకరించాలని నిర్ణయించబడింది. వాటిని అమలుచేసే ఎత్తుగడలు, ప్రయత్నాలు పునరుజ్జీవనానికి దారితీశాయి. కొత్త రిక్రూటుమెంట్లు, కొన్ని ఫ్రంట్‌లలో సాధించిన పురోగతులు మన స్థితిని మెరుగుపర్చాయి.

గత రెండేళ్లకాలంలో వ్యూహాత్మక ప్రాంతంలో వర్గపోరాటాన్ని, సాయుధ పోరాటాన్ని తిరిగి చేపట్టేందుకు సన్నాహక కృషి పురోగమిస్తోంది. వ్యూహాత్మక ప్రాంతంలో రాజకీయ, సైనిక, నిర్మాణ సన్నాహాల ప్రణాళిక అమలుచేయబడుతోంది.

9వ కాంగ్రెస్‌లో గుర్తించిన పెడ ధోరణులతో బాటు, ఈ స్టాగ్నేషన్‌కు (గిడసబారడానికి), పురోగతిని సాధించలేకపోవడానికి ముఖ్య కారణాలేవంటే : రాష్ట్ర కమిటీలో సమిష్టి ఆలోచన, సమిష్టి పని విధానం లోపించడం; అది నాయకత్వ అంగంగా ఎదగక పోవడం; తప్పుడు పనిశైలి(సన్నిహిత మార్గదర్శకత్వాన్ని అందించక పోవడం, స్పాంటేనిటీ). ఇక పార్టీ అంతటా నెలకొని ఉన్న తక్కువ స్థాయి రాజకీయ అవగాహన.

2006 జులైలో జరిగిన 6వ రాష్ట్ర మహాసభ, తమిళనాడులో పురోగతిని సాధించడానికి ఈ కింది కర్తవ్యాలను నిర్దేశించింది.

గెరిల్లాజోన్‌ను అభివృద్ధి చేయాలనే తక్షణ లక్ష్యంతో వర్గపోరాటాన్ని, గెరిల్లా యుద్ధాన్ని అభివృద్ధి చేయడం.

పార్టీ చొరవతో ఒక రాజకీయ ఫ్రంట్‌ను ఏర్పాటు చేయడం, దానిని ప్రజల నడుమ సువ్యవస్థితం చేయడం

పట్టణ ప్రణాళిక గుర్తించిన విధంగా కార్మికవర్గంలో పనిని దృఢంగా చేపట్టడం.

దిద్దుబాటు ఉద్యమాన్ని నడపడం, ప్రత్యేకించి పార్టీ రాజకీయ, సిద్ధాంత స్థాయిని అభివృద్ధి చేయడం.

## ముగింపు :

నక్సల్బరీ తిరుగుబాటు ఆవిర్భావంతో మన దేశంలో మొదలైన సాయుధ వ్యవసాయ విప్లవం అంతస్సారంగా గల దీర్ఘకాల ప్రజాయుద్ధం, మన పార్టీ గత మూడు దశాబ్దాలకు పైగా కాలంలో అనుసరించిన మావోయిస్టు రాజకీయ, సైనిక వ్యూహం-ఎత్తుగడల యొక్క సవ్యతను నిర్ద్వందంగా రుజువు చేసింది. ఈ సుదీర్ఘకాలంలో సాగిన సాయుధ విప్లవ యుద్ధ క్రమంలో ఇవి ఇంకా సుసంపన్నమైనాయి.

దీర్ఘకాల ప్రజాయుద్ధ పంథాను అమలుచేయడం ద్వారా మనం స్థావర ప్రాంతాలను నిర్మించడం అనే పర్‌స్పెక్టివ్‌తో అనేక గెరిల్లాజోన్లను నిర్మించగల్గాం. పి.ఎల్.జి.ఏ. రూపంలో ప్రజాసైన్యం ఉనికిలోకి వచ్చింది. గ్రామీణ ప్రాంతంలోని కొన్ని పాకెట్లలో మనం ప్రజా విప్లవాధికార అంగాలను నెలకొల్పగల్గాం. మన కంటే ఎక్కువ రెట్లు బలవంతుడైన శత్రువును ఎదుర్కోవడం ద్వారా మనం ఎత్తుగడల పరమైన విజయాలను పెక్కింటిని సాధించాం. ఇది మన గెరిల్లా యుద్ధాన్ని చలన యుద్ధం అనే ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో మనకు తోడ్పడింది.

గత రెండేళ్ల కాలంలో మన ఐక్య పార్టీ మునుపటి రెండు పార్టీల విప్లవ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లింది. వ్యూహాత్మక ప్రాంతాలపై కేంద్రీకరించడం, ఎర్ర ప్రతిఘటనా ప్రాంతాలను, గెరిల్లాజోన్లను నిర్మించడం, స్థావర ప్రాంతాలను నెలకొల్పే లక్ష్యంతో గెరిల్లా బేస్‌లను ఏర్పాటు చేయడం అనే పార్టీ పంథాను అమలుచేసింది. గెరిల్లా యుద్ధాన్ని చలన యుద్ధంగానూ, పి.ఎల్.జి.ఏ.ను పి.ఎల్.ఏ.గానూ, గెరిల్లాజోన్లను స్థావర ప్రాంతాలుగానూ పరివర్తన చెందించాలనే దృఢసంకల్పంతో నడుస్తోన్న ప్రజాయుద్ధాన్ని ఉధృతం చేసేందుకు కృషి చేశాం. కొన్ని భారీ నష్టాలను చవిచూస్తూనే కొన్ని విజయాలు సాధించాం. మనకు తీవ్ర నష్టాలు వాటిల్లినప్పటికీ గెరిల్లా యుద్ధాన్ని ఇంకా ఉన్నత స్థాయికి అభివృద్ధి చేయడానికి మహదవకాశం ఉంది. మన విజయాల నుండి మనం ప్రేరణను పొందాలి. వైఫల్యాల నుండి గుణపాఠాలను తీసుకోవాలి. వస్తుగత పరిస్థితి, మన స్వీయాత్మక బలం, వీటికి అనుగుణ్యంగా నిర్దిష్ట కర్తవ్యాలను రూపొందించుకోవాలి.

నేడు, అద్భుతంగా ఉన్న అంతర్జాతీయ, దేశీయ పరిస్థితి నేపథ్యంలో నక్సల్బరీ ఆవిర్భవించిన నాటి నుండి మన నాయకత్వాన సాగుతోన్న సాయుధ వ్యవసాయ విప్లవ దీర్ఘచరిత్రతో బాటు గత రెండేళ్లలో మన ప్రజాయుద్ధంలో విజయాలు కలిగించిన పాజిటివ్ ప్రభావం నేపథ్యంలో విప్లవ

యుద్ధంలో ఒక గుణాత్మక గెంతును సాధించడానికి గొప్ప అవకాశం ఉంది. ప్రజాయుద్ధాన్ని పురోగమింపజేయడం ద్వారా నాలుగు వర్గాల మిత్రకూటమిని నిర్మించడానికి గాను, సామ్రాజ్యవాదం, దళారీ బ్యూరాక్రటిక్ బూర్జువా వర్గం, భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా సమస్త శక్తులను సమీకరించడం అనే కర్తవ్యంపై మనం కేంద్రీకరించాలి. మౌలిక వర్గాల నుండి అనేకానేక మంది యువజనులను రిక్రూటు చేసుకోవడంపై మన కేంద్రీకరించాలి. పి.ఎల్.జి.ఏ.ను పి.ఎల్.ఏ.గా పరివర్తన చెందించేందుకు కృషి చేయాలి. ఎత్తుగడలను సృజనాత్మకంగా అన్వయిస్తూనూ, శత్రు బలగాలపై ఎత్తుగడల ఎదురుదాడులను నిర్వహించడం ద్వారా మనం శత్రువు యొక్క ఎడతెగని ఎదురుదాడిని, ఏరివేత కార్యక్రమాలను, చుట్టుముట్టి మట్టుపెట్టే క్యాంపెయిన్‌లను, వివిధ విప్లవ ప్రతీఘాతుక క్యాంపెయిన్‌లను తప్పక ఓడించాలి. గెరిల్లా యుద్ధాన్ని చలన యుద్ధంగా అభివృద్ధి చేస్తూ ప్రజావిప్లవాధికార అంగాలను నెలకొల్పడం ద్వారా వ్యూహాత్మక ప్రాంతాలలోని గెరిల్లాజోన్లను స్థావర ప్రాంతాలుగా తప్పనిసరిగా పరివర్తన చెందించాలి. మనం తప్పనిసరిగా గెరిల్లాజోన్లను, ఎర్ర ప్రతిఘటనా ప్రాంతాలను అభివృద్ధి చేయాలి. గెరిల్లా యుద్ధాన్ని గ్రామీణ ప్రాంతమంతటా వ్యాపింపజేయాలి. దీని ద్వారా మనం తప్పనిసరిగా ఒక కొత్త విప్లవ వెల్లువను సృష్టించాలి. తక్షణ కర్తవ్యాలను అమలుచేస్తున్నప్పుడు మనం వ్యూహపరంగా దృఢసంకల్పాన్ని, ఎత్తుగడల పరంగా పట్టు విడుపులను తప్పనిసరిగా ప్రదర్శించాలి. నాయకత్వపు చైతన్యపూరిత కృషి ద్వారా మనం తప్పనిసరిగా అననుకూల అంశాలను అనుకూల అంశాలుగా పరివర్తన చెందించేందుకు కృషి చేయాలి. శత్రువును ఎత్తుగడల రీత్యా నిజమైన పులిగానూ, వ్యూహం రీత్యా కాగితపు పులిగానూ పరిగణిస్తూ మన ఎత్తుగడలను అభివృద్ధి చేసుకోవాలి. ఆ విధంగా మనం పార్టీ, సైన్యం, విప్లవ ఐక్యసంఘటన అనే మూడు అద్భుత ఆయుధాలను దేశవ్యాప్తంగా నిర్మించి బలోపేతం చేయడానికి తప్పనిసరిగా కృషి చేయాలి.

నేడు సామ్రాజ్యవాదం, రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ఎన్నడూ ఎరగని సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ప్రపంచంలోని సమస్త మౌలిక వైరుధ్యాలు ఇంకా సునిశితమవుతున్నాయి. సామ్రాజ్యవాదులు, అభివృద్ధి నిరోధక పాలకవర్గాల దోపిడీ, పీడన, కొల్లగొట్టుడులకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు, జాతి విముక్తి పోరాటాలు, విప్లవోద్యమాలు విజృంభిస్తున్నాయి. దేశంలో నడుస్తోన్న ప్రజాయుద్ధంలో ఒక గొప్ప గెంతును సాధించడానికి ఈ అనుకూల పరిస్థితిని ఉపయోగ పెట్టుకుందాం. తద్వారా సోషలిజం, కమ్యూనిజంల సాధనకు, భారత విప్లవాన్ని నూతన ప్రజాస్వామిక సమాజ స్థాపన దిశగా ఇంకా ముందుకు నడుపుదాం.

## పార్టీ ముందున్న తక్షణ కర్తవ్యాలు

### పార్టీ ముందున్న ప్రధాన, కేంద్ర కర్తవ్యం :

మన విప్లవపు మూడు ఆయుధాలను పటిష్టపర్చుకుంటూనే దండకారణ్యం, బీహార్-ఝార్ఖండ్ వ్యూహాత్మక ప్రాంతాలలో స్థావర ప్రాంతాలను నెలకొల్పడానికి గాను గెరిల్లా యుద్ధాన్ని గుణాత్మకంగా ఇంకా ఉన్నత దశయైన చలన యుద్ధంగా పురోగమింపజేయడం, పి.ఎల్.జి.ఏ.ను పి.ఎల్.ఏ.గా పరివర్తన చెందించడం అన్నదే ప్రధాన, కేంద్ర కర్తవ్యంగా ఉంటుంది. అంతేకాక, ఇతర గెరిల్లాజోన్లలో గెరిల్లా యుద్ధాన్ని ఉధృతం చేయాలి. పర్‌స్పెక్టివ్ ప్రాంతాలలో ఎర్ర ప్రతిఘటనా

ప్రాంతాలను అభివృద్ధి చేయాలి. ఈ ప్రాంతాలలోనూ, ఇతర ప్రాంతాలలోనూ గెరిల్లాజోన్లను నిర్మించడానికి సన్నాహాలను పరిపూర్తి చేయాలి. యావత్తు పార్టీని, పి.ఎల్.జి.ఏ.ని, ప్రజారాశులను ఈ కర్తవ్య సాధన వైపు నడపాలి. దీన్ని సాధించడానికి మనం ఈ క్రింది రాజకీయ, సైనిక, ఐక్యసంఘటనా కర్తవ్యాలను తప్పనిసరిగా రూపొందించుకోవాలి.

**రాజకీయ కర్తవ్యాలు**

1) జాయింట్ టాస్క్‌ఫోర్స్, జె.ఓ.సి.ల నాయకత్వం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశవ్యాప్తంగా నడుపుతున్న బహుముఖ ఫాసిస్టు సాయుధ దాడిని భగ్నం చేయండి. శత్రువు యొక్క విప్లవ ప్రతీఘాతుక ఎల్.ఐ.సి. వ్యూహాన్ని శ్రద్ధగా అధ్యయనం చేయడంపై కేంద్రీకరించండి. దాన్ని ఎదుర్కోవడానికి సరిపడే ఎత్తుగడలను, చర్యలను రూపొందించండి; వర్గ పంథా పైనా, ప్రజాపంథాపైనా దృఢంగా ఆధారపడుతూ, పి.ఎల్.జి.ఏ. బలగాలను, ప్రజారాశులను సమర్థవంతంగా కదిలిస్తూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ బలగాల విప్లవ ప్రతీఘాతుక దాడులను, రాజ్య ఆధ్వర్యంలో నడపబడుతోన్న సల్వాజుడుం, సేంద్ర, కోబ్రా తదితర ప్రైవేటు కిరాయి సాయుధ బలగాల దాడులను తిప్పికొట్టండి. గెరిల్లాజోన్లలోనూ, సాయుధ పోరాటం సాగుతోన్న ఇతర జోన్లలోనూ శత్రువును, ముద్ద తర్వాత ముద్దగా తుడిచిపెట్టేయడానికి ఎత్తుగడల ఎదురుదాడుల కేంపెయిన్లను నిర్వహించండి.

2) ఏ.ఓ.బి.లో గెరిల్లా యుద్ధాన్ని ఉధృతం చేయండి. శత్రు క్రూర ఎదురుదాడిని ఓడించి, యుద్ధంలో చొరవను తిరిగి చేజిక్కించుకోవడానికై సమస్త శక్తులను సమీకరించండి ! మన పార్టీని సుసంఘటితపర్చండి. పి.ఎల్.జి.ఏ.ను ఇంకా పటిష్టపర్చండి. మన రాజకీయాధికార అంగాలను విస్తరించండి. విశాల పునాది గల ప్రజా ఫ్రంట్‌లను నిర్మించి, మన మొత్తం స్వీయాత్మక బలాన్ని పెంపొందించండి. గెరిల్లాజోన్‌ను స్థావర ప్రాంతంగా పరివర్తన చెందించడానికి దోహదపడడానికి మన సాయుధ పోరాట ప్రాంతాన్ని విస్తరింపజేయండి.

3) ఆంధ్ర, ఎన్.టి.లలో ఉద్యమాన్ని నిలబెట్టి, తిరిగి వికసింపజేయడంపై కేంద్రీకరించండి. నేడు నడుస్తోన్న సర్వతోముఖ, క్రూర శత్రుదాడిలో ఒక వంక శత్రువును వీలైనంత మేరలో పథకం ప్రకారం ప్రతిఘటిస్తూనే మన బలగాలను కాపాడుకొని నిలబెట్టుకోవడంపై శ్రద్ధ పెట్టండి. ప్రజారాశులతో సంబంధాలను తిరిగి నెలకొల్పుకోండి. రాజకీయంగా కదిలించడం పైనా, సుసంఘటితం చేయడం పైనా కేంద్రీకరించండి. మన స్వీయాత్మక బలగాలను పెంచండి. ఈ జోన్‌లన్నిటిలోనూ ఖచ్చితంగా పక్కా రహస్య నిర్మాణ పద్ధతులనే చేపట్టండి.

4) బి.జె.ఓ.లో ఒక వంక వర్గశత్రువుల పైన, అభివృద్ధి నిరోధక వర్గాల పైనా దాడులు సాగిస్తూ గెరిల్లా యుద్ధాన్ని వీలైనంత మేరకు అభివృద్ధి చేస్తూనే స్వీయాత్మక శక్తులను ఇతోధికంగా పెంపొందించండి.

5) 3యు, ఉత్తర ఛత్తీస్‌గఢ్, ఒరిస్సాలలో వ్యవసాయ విప్లవయుద్ధాన్ని అభివృద్ధి చేయండి. ఒక బలమైన ప్రజాపునాదిని నిర్మించడంపై కేంద్రీకరించండి. ఒక వంక వర్గ శత్రువుల

పైనా, రాజ్యం పైనా దాడులను కొనసాగిస్తూనే నిర్మాణాన్ని సుసంఘటితం చేయండి. గెరిల్లాజోన్లను అభివృద్ధి చేయడానికి సన్నాహాలను పూర్తి చేయండి.

6) ఇతర రాష్ట్రాలు, పర్స్పెక్టివ్ ప్రాంతాలలో మన బలగాలను కేంద్రీకరించండి. వాటిని సాయుధం చేయండి. సాయుధ వ్యవసాయ విప్లవ పోరాటాలను ఉధృతం చేయండి, గెరిల్లాజోన్లను నిర్మించే లక్ష్యంతో సన్నాహాలను పూర్తి చేయండి. బలమైన సామ్రాజ్యవాద వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక, దళారీ బ్యూరాక్రటిక్ బూర్జువా వర్గ వ్యతిరేక పోరాటాలను నిర్మించండి.

7) గెరిల్లా యుద్ధపు ప్రధాన జోన్ల మధ్య వున్న వ్యూహాత్మక ప్రాంతాలను, ఒక నిర్దిష్ట కాలపరిమితిగల కార్యక్రమంతో కలిపివేయడం అన్నదాన్ని ప్రత్యేక వ్యూహాత్మక కర్తవ్యంగా చేపట్టండి.

8) సుసంఘటితీకరణ, విస్తరణల మధ్య సరైన సమతూకంతో గెరిల్లా యుద్ధాన్ని కొత్త రాష్ట్రాలకు వ్యాపింపజేయడం అనే దిశానిర్దేశాన్ని పెట్టుకోండి.

9) ప్రజాపునాదిని అభివృద్ధి చేయండి, ప్రగాఢం చేయండి, ఇంకా విశాలం చేయండి.

10) మొత్తం పార్టీ అంతటా సిద్ధాంత, రాజకీయ బోధనను గరపండి. పార్టీలో అన్ని స్థాయిలలో గల కార్మికవర్గేతర ధోరణులను సరిదిద్దడానికి సాగే పోరాటాన్ని ముమ్మరం చేయండి.

11) శత్రువు యొక్క విషపూరితమైన ప్రచార కార్యక్రమాన్ని, అసత్య ప్రచార కార్యక్రమాన్ని ఎదుర్కోవడానికి విస్తృతమైన విప్లవ రాజకీయ ప్రచార ఉద్యమాన్ని ఉధృతంగా నడపండి.

సైనిక కర్తవ్యాలు

1) దీర్ఘకాల ప్రజాయుద్ధానికి సంబంధించిన మావోయిస్టు సూత్రాలను, వాటికి తోడు ఇతర విప్లవ పోరాటాలు, జాతుల పోరాటాల అనుభవాలను అధ్యయనం చేయండి, వాటిని నిర్దిష్ట పరిస్థితులకు సృజనాత్మకంగా అన్వయించండి.

2) ప్రతి గెరిల్లాజోన్లోనూ గెరిల్లా యుద్ధాన్ని చలన యుద్ధంగానూ, పి.ఎల్.జి.ఏ.ను పి.ఎల్.ఏ.గానూ అభివృద్ధి చేయడానికై కమిషన్లను, కమాండ్లను ఏర్పాటు చేసి సుసంఘటితం చేయండి.

3) శత్రు ఎదురుదాడిని ఓడించడానికై మన బలగాలను యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి చేయండి, మన దెబ్బతీసే సామర్థ్యాన్ని అభివృద్ధి చేయండి.

4) పి.ఎల్.జి.ఏ.ను పి.ఎల్.ఏ.గా పరివర్తన చెందించడానికి గాను మనం ఇంటెలిజెన్స్, సప్లై, కమ్యూనికేషన్స్, తర్ఫీదు, ఉత్పత్తి మొదలైన సహాయక డిపార్టుమెంట్లను ఏర్పాటు చేసుకోవాలి.

5) దండకారణ్యం, బీహార్-ఝార్ఖండ్‌లలో బెటాలియన్‌లను ఏర్పాటు చేసే లక్ష్యంతో, పి.ఎల్.జి.ఏ. ప్రాథమిక యూనిట్లుగా కంపెనీలను విస్తృత స్థాయిలో అభివృద్ధి చేయండి.

6) మిలీషియాను విస్తృత స్థాయిలో నిర్మించండి. వాటిని సాయుధం చేసి, తర్ఫీదు నందించండి.

## ఐక్యసంఘటనా కర్తవ్యాలు

1) వ్యూహాత్మక, ఎత్తుగడల ఐక్యసంఘటనలను పటిష్టపర్చండి.

2) ప్రధాన జోన్లలో ప్రజాయుద్ధాన్ని పురోగమింపజేస్తున్నప్పుడు నాలుగు వర్గాల మైత్రి కూటమి రూపంలో ఐక్యసంఘటనను అభివృద్ధి చేయండి. విప్లవ ప్రజా కమిటీలను స్థానిక స్థాయి నుండి జోనల్ స్థాయికి సుదృఢపర్చండి.

3) నిర్వాసితులుగా చేయబడడానికి, దానితో ముడిపడి ఉన్న సామ్రాజ్యవాద అభివృద్ధి నమూనాలకు వ్యతిరేకంగా వీలైనంత విశాలమైన ఐక్యసంఘటనను అభివృద్ధి చేయండి.

4) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలోని దేశద్రోహులైన పాలకవర్గ పార్టీలు అనుసరిస్తున్న ప్రపంచీకరణ, ఉదారీకరణ, ప్రైవేటీకరణ అనే సామ్రాజ్యవాద నిర్దేశిత విధానాలను వ్యతిరేకించే శక్తులన్నింటితోనూ ఏకం కండి.

5) దీర్ఘకాల ప్రజాయుద్ధాన్ని, కాశ్మీర్, అస్సాం, నాగాలాండ్, మణిపూర్‌లలోనూ, ఈశాన్యంలోని ఇతర ప్రాంతాలలోనూ నడుస్తోన్న వివిధ జాతుల సాయుధ పోరాటాలతో సమన్వయించండి.

6) హిందూ ఫాసిజానికి వ్యతిరేకంగా, మైనారిటీల, ప్రత్యేకించి ముస్లిములతో విశాలఫ్రంట్‌ను నిర్మించండి.

7) కుల అణచివేత తాలూకు అన్ని రూపాలకు వ్యతిరేకంగా దళితులను సంఘటితం చేయండి.

8) పితృస్వామ్యపు సమస్త రూపాలకూ, భూస్వామ్య సామ్రాజ్యవాద పీడనకూ వ్యతిరేకంగా మహిళలను పెద్దయెత్తున కదిలించండి.

9) భారత పాలకవర్గాలు అన్ని రంగాలలోనూ ఏకధాటిన అమలుచేస్తున్న ఫాసిస్టు దమనకాండకు వ్యతిరేకంగా ప్రజారాశులను సమరశీల పోరాటాలలో కదిలించండి. అన్ని నిరంకుశ చట్టాలకు వ్యతిరేకంగా కృత నిశ్చయంతో పోరాడండి.

## నిర్మాణ కర్తవ్యాలు

1) పార్టీని సిద్ధాంతపరంగా, రాజకీయ పరంగా, నిర్మాణపరంగా బోల్షివీకరించండి, సమైక్య ఆలోచన, కార్యాచరణలను పెంపొందించండి. ఉక్కు లాంటి క్రమశిక్షణతో ఒక్కతాటిపై నడవండి.

2) పార్టీ కమిటీలను చొరవ కల్గి ఉండి, తమతమ ప్రాంతాలలోని ఉద్యమానికి విజయవంతంగా నాయకత్వం అందించే సామర్థ్యం గల స్వయం సమృద్ధ కమిటీలుగా తయారుచేయండి.

3) ప్రొఫెషనల్ విప్లవకారులు కేంద్రంగా గల, పార్ట్ టైమర్ యూనిట్ల విస్తృత యంత్రాంగంతో కూడిన బలమైన రహస్య పార్టీని నిర్మించండి. శత్రుదాడులకు అబేధ్యంగా ఉండే

రహస్య యంత్రాంగాన్ని నిర్మించండి. పార్టీ నుండి అన్యవర్గ ధోరణులన్నింటినీ ప్రక్షాళనం చేస్తూ దాన్ని బోల్షివీకరించండి. పార్టీ బలాన్ని పెంచడానికై పార్టీ సభ్యులు, పి.ఆర్.ల సంఖ్యను పెంచడానికి రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌పై కేంద్రీకరించండి. మౌలిక వర్గాల నుండి పార్టీ కేడర్లను రిక్రూటు చేసుకొని, కార్మికవర్గం, పేద భూమిలేని రైతుల నుండి ఆదివాసులు, మహిళలు, ముస్లిములు, దళితుల వంటి ప్రత్యేక సామాజిక గ్రూపుల నుండి ప్రమోట్ చేయడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి.

4) కేంద్రీకృత ప్రజాస్వామ్య పరిధికి లోబడి ఉంటూనే, అన్ని కమిటీలు కేవలం పై కమిటీల ఆదేశాలపై ఆధారపడి ఉండడం గాక, తమ స్వంత చొరవను ఉపయోగిస్తూ రాజకీయ, సైనిక ఎత్తుగడలను, సృజనాత్మకమైన, సజీవమైన తీరులో రూపొందించుకోవడానికి చొరవ చేయాలి.

## పట్టణ కర్తవ్యాలు

1. పట్టణ ప్రాంత పనిలో స్పెషలైజేషన్ పొందడం కోసం మన శక్తులను, నాయకత్వాన్ని ఒక పథకం ప్రకారం, నిర్దిష్ట కాల పరిమితి గల కార్యక్రమంతో ఆ పనికి కేటాయించాలి.
2. పట్టణ ప్రాంతాల్లో ప్రధానంగా కార్మికవర్గం పైనే కేంద్రీకరిస్తూ వర్గపోరాటాలను అభివృద్ధి చేయండి. పట్టణ ప్రాంతాల్లో రహస్య యంత్రాంగాన్ని అభివృద్ధి చేయండి. కార్మికుల, ప్రత్యేకించి కీలకరంగ కార్మికులతో శక్తివంతమైన ఉద్యమాన్ని నిర్మించండి.
3. ఒక విశాలమైన విద్యార్థి యువజనోద్యమాన్ని నిర్మించండి, అది పార్టీకి పెద్ద రిక్రూటుమెంటు కేంద్రంగా పనిచేస్తుంది.
4. ప్రజాయుద్ధోన్ముఖంగా ఉండే బలమైన పట్టణ విప్లవోద్యమాన్ని నిర్మించండి.

***